విప్లవ వైతాంగం

*

మూలం :

ఆచార్య రంగ

అనువాదం :

ఎన్. విజయ రాజకుమార్

*

విజయ ప్రచురణలు,

సంగారెడ్డి, (ఆం. ప్ర.).

విషయక్రమం

			పుట
తొలిపలుకు	....	....	
పీఠిక	....	....	
రైతును తృణీకరించ బడ్డారు	...	....	1
భారత రైతాంగ ఉద్యమాలు – విజయాలు	...	...	8
రైతు కాంగ్రెస్ - ఆంధ్రోద్యమం	...	....	60
చైనీయులు–తదితర ఆసియా రైతాంగం	....	....	110
పశ్చిమ ఐరోపా రైతాంగ పోరాటాలు	....	...	128
తూర్పు యూరప్‌లోని రైతులు	....	....	155
రష్యా రైతాంగం	...	....	180
ఆఫ్రికన్ రైతాంగం	....	....	203
అమెరికా సంయుక్త రాష్ట్రాల రైతులు	....	....	217
లాటిన్ అమెరికన్ రైతులు	...	....	234
ఆర్థిక మాంద్యం	...	...	244
ప్రపంచ రైతుల్లారా, ఏకంకండి!	....	....	250

1965 జనవరి

2000 ప్రతులు

ప్రతి. వెల రు 5/–లు.

అన్ని హక్కు-లు అనువాదకునివి.

'Viplava Ryotangam' translated and Published by N. Vijayaraja Kumar and Printed at Swarajya Printing Works, Secunderabad–25.

తొలిపలుకు

ఆచార్యరంగా ఇంగ్లీషులో వ్రాసిన రివల్యూషన రీ పెజంట్సు అన్న ఈ గ్రంథాన్ని 1948 లో న్యూ ఢిల్లీ అమృత బుక్ కంపనీ వారు మొదటిసారి ప్రచురించారు. ఇది రైతాంగ సిద్ధాంత గ్రంథం. ఆ మధ్య ఆంధ్ర రాజకీయ రంగంలో కలిగిన ఒడిదుడుకుల వలన దీనిని వెంటనే తెలుగులో తర్జుమా చేయక పోవటం జరిగింది. నేనీ గ్రంథాన్ని చదివి తర్జూమా చేయటానికి సంకల్పించానని రంగాజీకి తెలియ పర్చటంతోనే ఆయన ఆశీర్వాదాలు లభించినాయి. నాకు పుస్తకాన్ని తర్జుమాచేసే అదృష్టం కలిగినందుకు ధన్యుణ్ణి.

ఆధునిక ప్రపంచ వ్యవస్థ రూపొందేందుకు ప్రపంచ విప్లవ చరిత్రలో భారత విప్లవ చరిత్రలో రైతాంగ పాత్రను చరిత్ర రూపంలో పెట్టిన తొలి ఆంధ్ర గ్రంథమిది.

రైతులు యిసుక వంటి వారని, సంఘటిత శక్తి వారిలో మృగ్యమని కమ్యూనిస్టు నియంత లెనిన్ వక్కాణించిన అభిప్రాయాలను చారిత్ర కాధారాలతో తృణీకరిస్తూ, గర్భితంగా వున్న రైతుల ఐక్యతకు అవరోధాలు ఏమిటో రంగాజీ నితశింగా పరిశీలించారు.

మొట్టమొదటిసారిగా పారిశ్రామిక విప్లవం ప్రపంచ స్వరూపంలో బ్రహ్మాండమైన మార్పులు తెచ్చింది. అప్పటినుంచి అనేకమంది ఆర్థిక శాస్త్రవేత్తలు తత్వశాస్త్రవేత్తలు తమ దృష్టిని పారిశ్రామిక వ్యవహారాలమీద కేంద్రీకరించారు. నిరంతర ప్రవాహంగా వచ్చిన ఆధునిక సాహిత్యమంతా పారిశ్రామిక ప్రాధాన్యతా మయమైంది, మానవుడు నాగరికతా లక్షణాలను చేరుకోవడం మొదలుపెట్టి భూమిని సాగుచేసి పంటను పండించేవ్యవస్థను అందుకునే ప్పటినుంచీ ఈనాటివరకూ రాజులమీద, భూస్వాములమీద, పెట్టుబడి దారులమీద ఎన్ని రకాలుగా ప్రపంచమంతా పోరాటాలు సాగాయో, రైతాంగం యుద్ధాలు చేసిందో తిరుగుబాట్లు జరిపిందో ఆ సత్యాలు మరుగుబడి పోయినయ్. కార్మిక ఉద్యమాలు కార్మికసమ్మెలు ఆధారంగా చేసుకుని, కార్మికునికి సమాజంలో అగ్ర స్థానమిచ్చి మార్క్సు ఏంజిల్సులు తమ నూతన విధానాన్ని 1848లో ప్రకటించి

రైతాంగ గౌరవాన్ని శక్తిని నాశనంచేశారు. దానికి జవాబుగా వ్రాయబడినదే ఈ పుస్తకం.

"మధ్య తరగతి తన మనుగడను సుస్థిరంచేసుకునే ఉద్దేశ్యంతో విడబడి— దిగువ మధ్య తరగతి వాడు, చిన్న పరిశ్రమదారుడు, దుకాణదారుడు, కళాకారుడు, రైతు వీరంతాబూర్జువా వర్గంతో పోరాడుతారు. కాబట్టి వారు విప్లవకారులు కారు కన్సర్వేటివులు. మరోవిధంగా ప్రధాన విప్లవ ప్రతిఘాతకులు. ఎందుకంటే వారు చరిత్ర చక్రాన్ని వెనక్కు నడిపించేదానికి ప్రయత్నిస్తారు" అని సమాజంలోని వర్గాలను గురించి ఆ కమ్యూనిష్టు పితామహులు తీర్పిచ్చి, ఈనాడు బూర్జువా వర్గంతో ముఖాముఖిగా నిల్చున్న వర్గాలన్నింటిలోకి పారిశ్రామికకూలవర్గం ఒకటే నిజమైన విప్లవవర్గం మిగిలిన వర్గాలు ఆధునిక ప్రపంచ ధాటికి నశించి తుదకు అదృశ్యమైపోతవి. దాని నిర్నిబంధ ప్రత్యేక సృష్టే పారిశ్రామిక కూలీవర్గం" అని శాసించారు.

అంతేగాక "బస్తీలలోనూ, ఫ్యాక్టరీలలోనూ, పారిశ్రామిక కేంద్రాలలోనూ వున్నకూలీవర్గం ఒక్కటి మాత్రమే శ్రమజీవులందరినీ నడిపించశక్తిగల వర్గం. అదొకటే సామ్రాజ్య వాద దోపిడిని అంతంచేసే పోరాటంలో ముందుండి నడిపించగలదు. అదొకటే ఇటువంటి పనిచేసే దానిలోనూ విజయాన్ని సాధించటంలోనూ, సమీకరించటంలోనూ, నవీన సోషలిస్టు సమాజ నిర్మాణ సృష్టిలోనూ, వర్గాలన్నింటినీ సమూలంగా నాశనంచేసే విషయంలోనూ శక్తి కలిగిన వర్గం". అని లెనిన్ వ్రాశాడు. దీనికి మాస్కో ప్రచురణాలయం ఇలా వంతపాడుతుంది "కార్మిక వర్గం సమాజంలో చాలముందుకు వచ్చిన తరగతి. ఇది సమస్తశ్రామిక వర్గాలకూ నాయకత్వం వహిస్తుంది ప్రజలందరినీ ధనికవాదాన్ని రద్దుపరిచే పోరాంటవైపు నడిపించటమే దానికర్తవ్యం"

మరో సందర్భంలో కమ్యూనిష్టు పితామహులు "మధ్య తరగతిలోని దిగువ వర్గం, చిన్న వ్యాపారస్తులు, దుకాణ దారులు, వ్యాపారంతో సాధారణంగా విసిగివేసారిపోయినవారు, చేతి వృత్తులవారు, రైతులు మొదలైన వారంతా పారిశ్రామిక కూలీలలో ఏకమై పోతారు. ఎందుకంటే నవీన పరిశ్రమ నడుపుబడేంతపెద్ద పెట్టుబడులు వారి వద్దలేకుండా కొద్ది మొత్తాలతోనే వారుండటం, పెద్ద పెద్ద పెట్టుబడి దారుల ముందు నిలబడలేకపోవటం ఒక కారణం. ఈ

విధంగా అన్నివర్గాలలో నుంచి, పారిశ్రామిక కూలీలు సమీకరించబడుతారు" అని జోస్యంచెప్పారు.

ఈ అభిప్రాయాలన్నింటికి భారత కమ్యూనిస్టులు తంధానతాన అంటూనే వున్నారు.

కాబట్టి వ్యవసాయంతోపాటు పుట్టిన రైతాంగవర్గం యుగ యుగాల చరిత్రను దొర్లించుకుంటూ వచ్చి ఈ యుగంలో విప్లవ ఘాతకులుగా చిత్రించ బడిన దౌర్భాగ్య అభిప్రాయాన్ని సవాల్ చేస్తూ రంగాజీ ఈ గ్రంథంద్వారా చక్కని సమాధానమిచ్చారు. ఒక విధంగాచెప్పాలంటే కమ్యూనిస్టుల సిద్ధాంతానికి యిది ప్రతి సిద్ధాంతం. ఈ పుస్తకంచదివిన ఏ కమ్యూనిస్టు రైతును విప్లవ ఘాతకుడుగా చిత్రించలేడు. "రైతాంగ చరిత్ర కారుడులేడు" అన్న సెరిబియన్ రైతు పెద్దయిన వైతురచయిత ప్రిబిష్ విష్ బ్రతికుంటే వా పోవాల్సిన అవసరం లేదు. ఇదే సమగ్ర రైతాంగ చరిత్రకాదు. రైతాంగ చరిత్రకు పరిమితులు ఎల్లలూలేవు.

ఈ తర్జుమా సందర్భంలో నేను అనేక అవరోధాలను ఎదుర్కొ వలసి వచ్చింది. ముఖ్యంగా రాజమండ్రి జైలులో వున్నపుడు పుస్తకం రెండవ అర్ధభాగం లోని తుది అధ్యాయాల తర్జుమాకు శ్రీ పి. రాజగోపాల నాయుడు M. L. A. గా రిచ్చిన సహకారం అమూల్యమైంది. వారికి నాకృతజ్ఞతాభివందనములు.

ద్వితప్రతి, పునఃప్రతి తయారుచేసే సమయంలో నా అర్ధాంగి శ్రీమతి కన్యాకుమారి యిచ్చిన సహకారానికి ప్రత్యేక అభినందనలు.

ఈ గ్రంథాన్ని అతి త్వరలో ముద్రించి అందించిన స్వరాజ్య ప్రింటింగ్ వర్క్స్ వారికి కృతజ్ఞత.

ఈ పుస్తకాన్నితర్జుమాచేయటానికి, అచ్చువేయించటానికి అనుమతి యిచ్చిన శ్రీ రంగాజీకి నా భక్తి పూర్వకమైన ధన్యవాదాలు.

అక్కడక్కడ ఏవైనా కొన్ని లోపాలుకనుపించవచ్చు. అనేకమైన విషయాలు సామాన్యులకు అర్థంకాని వాటిని ఆయాపేజీలలో 'అనువాదకుడు' అన్న

పదంతో వివరించడానికి నాశక్తికొలది ప్రయత్నించాను. రంగాజీ ఇంకా ప్రపంచ రైతాంగ పోరాటాలను కొన్ని వదలివేశారు. వాటన్నింటిని గూడ క్రమేణ ఈ గ్రంథానికి కలుపుకు రావాలని వుంది. ప్రస్తుతానికి దీన్ని పెంచిందేమీలేదు. ఆంధ్ర రైతాంగ ఆదరణను బట్టి ద్వితీయ ముద్రణలో ఏవైనా క్రొత్త పరిశోధనా విషయాలను చేర్చగలనను కుంటున్నాను.


ఈ గ్రంథముద్రణకు తోడ్పడిన గ్రామీణ రైతాంగ మిత్రులందరికీ నా హృదయ పూర్వకమైన అభివందనాలు అర్పిస్తున్నాను.

నూతన సంవత్సర శుభాకాంక్షలతో,

అనువాదకుడు,
విజయరాజకుమార్.

సంగారెడ్డి
1–1–65

అంకితం



నిరంతర ప్రజాసేవకుడు, త్యాగధనుడు, ధైర్యశాలి, నైతులపాలిటి
కల్పవృక్షము, స్నేహపాత్రుడు, ప్రజా మిత్రుడుగా అసంఖ్యాక
ప్రాంతీయ ప్రజామన్ననలను నిరంతరం అందుకుంటున్న
నా మిత్రుడు శ్రీ ముప్పలనేని శ్రీనివాసరావుకు
హార్దంగా అంకితం

భావాలు తప్పుడువనీ బుద్ధి మాంద్యతా పూరితములని వారికి తెలుసు. ఏక వర్గ నియంతృత్వం స్థాపించబడాలనే పంథా తదితర శ్రామిక వర్గాలకు తీరని నష్టదాయకమనే పాఠాన్ని సోవియట్ రష్యా నుంచి వారు నేర్చుకున్నారు. అంతేకాదు ఇతర శ్రామిక వర్గాలన్నింటినీ అణగ ద్రొక్కి వారందరినీ తమ వర్గంతో సమ్మిళితం చేసే ఆలోచన అసంభవమైనదే కాక ఆయా వర్గాలు తమతమ న్యాయమైన బాధ్యతల్ని సంయుక్తంగా స్వీకరించకుండా నిరోధించే ఆ విధానంలో, సమస్త శ్రామిక ప్రజానీకానికి సంబంధించిన అభివృద్ధిని నిరోధించే దుష్టశక్తి ఒకటివుంది. కాబట్టి రైతులు, కూలీలు, కళాకారులు, బుద్ధి జీవులు, వృత్తి జీవులు మొదలైన వారంతా ప్రజాస్వామ్య భాగస్వాములు కావటానికి ఎంతో అభ్యుదయ కరమైన ప్రజాస్వామిక రాజకీయ పంథాని వారు అమలులో పెట్టుకోవలసివుంది. అదే మహాత్మగాంధీచే కనిపెట్టబడి, కిసాన్ సమ్మేళన్, యువజన సమ్మేళన్, విద్యార్థి సమ్మేళన్‌లచేత ఆమోదించబడిన విధానం; మన భారతదేశ ప్రజాస్వామిక లక్ష్యమైన "కిసాన్ మజ్‌దూర్ ప్రజా రాజ్యం". ఆగ్నేయ ఐరోపా జాతుల్లోని కమ్యూనిష్టులు వారి సంచలనాన్ని "జాతీయ సంఘటనలు" అని ఆయా వుద్యమాల్ని గురించి చెప్పుకుంటున్నా బలీయమైన అనేక రైతు ఉద్యమాలు అలాంటి ప్రజాస్వామిక భాగస్వామ్యాన్ని గుర్తించేట్లుగా ప్రబోధించి చూపెట్టినయ్. అయితే ప్రపంచమందంతటా కూడ వర్గాభిమానం, రాజకీయ చైతన్యత కలిగిన రైతాంగం కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్యానికి సంబంధించిన ప్రజాస్వామిక ఆశయంతో నిలబడాలంటే, రాజకీయంగా వున్న ఏ సమైక్యతా విధాన నిర్ణయంలోనైనా, వారి స్వంత సమర్థమైన నాయకత్వాన్ని నిలబెట్టుకోవాలి. బుద్ధి జీవులు ఉద్యోగులు ఒక వైపున, సర్వశక్తివంతమైన కమ్యూనిష్టుల శ్రామిక నియంతృత్వం వేరొక వైపున, బాల్కన్ రైతాంగాన్ని ముక్కలుముక్కలుగా పంచుకున్నారు, వారి ఐక్యత నశించిపోవడం ఒక దురదృష్టం. ఎర్ర ప్రభుత్వంచేత నడుపబడిన చైనా రైతాంగం శ్రామిక నియంతృత్వ పంథాలోనికి జారిపోయింది. ఈ దురదృష్టాల్ని, తొలగించటం వలన మైసు చెప్పిన ఆశయం జయప్రదమై తీరుతుంది.

అయితే ప్రస్తుత రైతాంగం పరస్పర విరుద్ధమైన రెండు శక్తులకు కట్టుబడిపోయింది; అవే కాపిటలిజం, సోషలిజం. ప్రపంచ మార్కెట్లు అనే సాధనాల ద్వారా, వారిమీద ధనిక వాద ఆయుధాలైన యంత్రాలు, కొత్తగా తెచ్చిపెట్టిన వత్తిడి ఫలితంగా, ఉదృతంతో ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్థిక మాంద్యం, మొట్ట మొదటసారి వారి కనువిప్పుకు హేతువైంది. ఆ తదుపరినవీన ఆర్థిక విషయాల లోతుపాతుల్ని ఆలోచించేట్లుగానే కాక, తమ కాళ్ళ మీద తాము నిలబడి తమని తాము రక్షించుకునే భావ ఆవస్యకతని గుర్తించేట్లుగాకూడ ఆ ఆర్థిక మాంద్యం దోవచూపింది. తాము ఇతరులకంటే తక్కువకాదనే భావం కొద్దిగానో గొప్పగానో రైతులలో వున్నది. తమ హక్కుని గురించి వున్న అభిప్రాయాన్ని, తమ తమ దేశ పరిపాలనలో సముచిత పాత్రని గ్రహించేశక్తిని, రాజకీయ అధికారాన్ని హస్తగతం చేసుకునే బలీయమైన ఆవస్యకతని సోవియటీజం పటాపంచలు చేసింది. అయినప్పటికీ కార్మికులు, ఉద్యోగులు, బుద్ధి జీవులు, ఆధునిక రాజ్యంలో, సమాజంలో ఆర్థిక–రాజకీయ అధికార భాగస్వామ్యాన్ని సాధించుకునే నిమిత్తం వారివారి వర్గ సంస్థల్ని అభివృద్ధి చేసుకునేటంతగావుద్ధృత పంథాని మన రైతులు వెతకలేకున్నారు. తమ ఉద్యమ మందు ఆసక్తి కలిగిన రైతులు ఈ సందర్భంగా ఆధునిక ప్రపంచ రాజకీయాలలో సముచిత పాత్రని తీసుకోలేని బలహీనతకు కారణాలేమిటో గ్రహించటం తమ విద్యుక్త ధర్మంగా భావించాలి.

సాధారణంగా ఉద్యోగస్తులు, బుద్ధిజీవులు, పట్టణ ప్రజల హక్కుల కోసరం నిలబడే లిబరల్స్, రాడికల్ డెమోక్రాట్లమోసంలో రైతులు సులభంగా పడిపోవటం మనం చూస్తున్నాం. లేక, బస్తీ కార్మికవర్గానికి, నవీన పారిశ్రామిక కేంద్రాల్లో వారి అనుయాయులుగా వుంటున్న సాంకేతిక నిపుణులకు, యంత్రనిపుణులకు, అండగా నిలబడిన కమ్యూనిష్టు సోషలిష్టుల మాటల గారడీలో సులభంగా పడిపోతున్నారు. ఈ ఉభయ ముఠాల రాజకీయవాదులు కూడ మన రైతుల్ని సంఘటితపరిచే దానికి ఆసక్తివున్నట్లుగా ప్రదర్శిస్తారు. వారిని ప్రజాస్వామిక హక్కుల సాధన పేరుతో, ప్రజాస్వామ్య సంస్థల పేరుతో, ప్రజలకే అధికారం అనే పేరుతో విప్లవమార్గాల్లో నడపిస్తారు. అయితే, వారు చెప్పే ప్రజాస్వామ్యంలో

ఉద్యోగరంగాల్లో, చక్కగా నిర్వహించబడే పెద్ద పెద్ద పారిశ్రామిక కేంద్రాల్లో వారి నాయకత్వలక్షణాల్ని అమలు పెట్టే దానికి ఉన్నమంచి సావకాశాల్ని—అవకాశాల్ని వ్యవసాయరంగం కల్పించలేక పోతుంది. జోరుగా సాగిపోతున్న ఈ పద్ధతి అరికట్టబడకపోతే మన గ్రామాలు రైతాంగం అతివేగంగా ఎడారులలోని ఎండమావులుగా తయారైతే, మొత్తం మీద, వారిలోని సాహసం, ఉత్సాహం, నాయకత్వ లక్షణాలు వట్టిపోవటమేకాక, గ్రామాలు అప్పుడు అధోగతికి దిగజారుతవి. వాస్తవానికి బస్తీలలోని పారిశ్రామిక కేంద్రాలలోని నాయకులలో, మేధావులలో, అధిక సంఖ్యాకులు గ్రామాల నుంచి రైతాంగం నుంచి ఆదళకు వచ్చిన వారే! కానీ వారు వారి మనసుల్లో గ్రామీణ అవసరాల్ని మరుగు పర్చుకుని అదే సందర్భంలో పట్టణ క్షేమాల్ని కాంక్షిస్తున్నారు.

మనం అభివృద్ధిదాయకమైన రైతాంగాన్ని విజ్ఞానవంతులజేసే సంస్థలనీ, విద్యాలయాలనీ, నిర్మాణం చేసుకోవాల్సి వుంది. వాటి ద్వారా గ్రామీణ రైతాంగ విజ్ఞానుల్ని, బస్తీల ధోరణిలో పడకుండా, కాపాడుకోగలం. అటువంటి విజ్ఞానం, శక్తి సామర్థ్యాలు కలిగిన వారి శక్తిని రైతులకు సేవచేసేట్లుగా మళ్ళించుకోగలం. కేవలం గ్రామాలకు రైతులకు సేవచేసేటట్లుగా వారిని తగినంతగా ప్రోత్సహించటంగానీ, ఉత్సాహపర్చటంగాని కాకుండా కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య ఆశయాన్ని సాధించుకునే సేవనిమిత్తంగూడ వారు ఉద్యుక్తులయ్యేట్లు చేయాలి. రైతాంగ గ్రామీణ సమూహంనుంచి కొద్దిమంది రైతాంగ విజ్ఞానుల బృందంయొక్క శక్తి సామర్థ్యాలను సుస్థిరపరచాలి. అటువంటి ప్రజా కార్యక్రమం, సేవ అనేవి, వారిని ఒక భావానికి కట్టుబడేట్లుచేసి ఉత్సాహాన్ని కల్పించగలవు.

విద్యావంతులకూ, ఆపేశపూరితులైన రైతాంగ యువజనులకూ, బుద్ధిజీవులకు, బస్తీలకు తీసిపోని సరైన అవకాశాల్ని రైతాంగ ఆర్థిక విధానంద్వారా కల్పించినట్లయితే; లేక, సమగ్రంగా అన్ని విషయాలలో సేవా సహకార సంఘాల నిర్మాణానికి కావలసిన అవకాశాలన్నింటినీ కల్పించినట్లయితే, మహోన్నత సుస్థిర జాతీయతా నిర్మాణం అభివృద్ధి

చెంది, తద్వారా అనేకమంది రైతాంగ యువకులకు బస్తీల ఉద్యోగాలకు తుల్యమైన అవకాశాలు కల్పించే జీతభత్యాలు లభించగలవు. ఈ విధంగా వారు స్వవిషయాన్ని చూచుకోవటమేకాకుండా రైతాంగ కోర్కెలను సేవిస్తూ వారి పురోభివృద్ధికి తోడ్పడగలరు.

అటువంటి సహకార సంఘాలద్వారా, రైతులుపొందే మరో లాభం ఏమంటే, తమ స్వంత యువకులు—నాయకులు వారి కున్న శక్తి సామర్థ్యాలని, చక్కగా, కార్య నిర్వాహణలో సంస్థరూపేణ అమలు జరుపుతూ వ్యవసాయ వ్యవహారాలతో సన్నిహితంగా ముడిపెట్టబడిన వివిధ సహకార విధానాల్ని నిర్వహిస్తూ, అభివృద్ధిచేసుకునే విస్తృత అవకాశాలన్నీ, వారి నాయకత్వంద్వారా లభిస్తవి. వారావిధంగా రైతుల్ని ఈ సేవా సహకార సంఘాలద్వారా నడుపుతూ వానిలోనికి సమీకరిస్తూ వారు రైతులకు తద్వారా సహకారాన్ని ఇవ్వగలరు. వాటి కార్యక్రమాల్లోని జయాపజయాలు వారు చేసే సేవా పరిమితినిబట్టి వుంటుంది. అటువంటి నాయకులు నిరంతరము రైతాంగ బృందానికి నమ్మకమైన వారుగా వుండగలరు. అమెరికా యునైటెడ్ స్టేట్సులో, ఆస్ట్రేలియాలో, కెనడాలో, న్యూజిలాండులో రైతుల సేవా సహకార సంఘాలలోనికి స్థానిక రైతులనుంచి మంచి సమర్థమైన అనుభవజ్ఞులైన నాయకులు తయారై రైతుల పురోభివృద్ధి కార్యక్రమం తమ కర్తవ్యంగా క్రమేణ భావించుకున్నారు. ఆఫ్రికా రాజ్యాలలో సహితం, కోకో, కాఫీ, టీ ఉత్పత్తిదార్ల కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు చక్కని నవీన నాయకత్వానికి దోహదం కల్పించాయి. ఇండియా చైనా జపాన్‌లలో కూడా అనేకమంది రైతులు సేవా సహకార సంఘాలద్వారా నాయకత్వానికి వున్న ప్రాథమిక అవకాశాల్ని చవిచూశారు. వాస్తవానికి డేనిష్ రైతులు ఇటువంటి సేవా సహకార సంఘాల్ని అభివృద్ధిచేసుకుని వాటిలో అనేకమంది తమ విజ్ఞానులకు ఉద్యోగాలు కల్పించుకుని, ఆవిధంగా విజ్ఞానులకు—రైతాంగ బృందానికి చక్కని సన్నిహితత్వాన్ని భాగస్వామ్యాన్ని సాధించుకుని, ఆర్థిక రంగంలో సహకార ప్రజాతంత్ర స్వపరిపాలనను మాత్రం సాధించుకోవటమేగాకుండా, రాజకీయ జీవితంలో రైతాంగ మంత్రివర్గాన్నికూడా నిర్మించుకోగలిగారు. యుద్ధాత్పూర్వ


బాల్కన్ రాజ్యాల్లో స్థానిక రైతాంగ పార్టీలు సేవా సహకార సంఘాల ద్వారా సాధించుకున్న ఆర్థికస్తోమతనీ రాజకీయ నాయకత్వాన్ని చూచి ఆయా ప్రభుత్వాలు భయపడటంకూడా అందువలననేనని గుర్తించుకోవాలి.

ఆధునిక రైతాంగ ప్రపంచానికి వున్న ఒక పెద్ద బలహీనత ఏమంటే ఉద్యోగులు కార్మికులు ఏ విధంగానైతే అమిత వేగంగా సమ్మె కార్యక్రమాన్ని సులభంగా నిర్వహిస్తారో అటువంటి కార్యక్రమమేవారు తీసుకునేటందుకు తమకున్న బలాన్ని సమీకరించుకోలేక పోవటమే! కార్మికులు—ఉద్యోగులు బస్తీ ప్రజలు మొదలైన వర్గాలు సమ్మె అనే ఆయుధాన్ని ఉపయోగించినట్లుగా రైతాంగం ఇప్పటికీ దాన్ని ఒక ఆయుధంగా స్వీకరించలేదు. ఆ విధంగా ఎందుకు జరిగిందంటే రైతాంగపు సహకార సేవలు ఆధునిక ధనిక విధానంలో కాక, సోవియట్ నిరంకుశ విధానంలో మూల స్థానాన్ని సంపాదించుకోలేక పోయినవి. దానికి కారణం ఏమంటే రైతాంగ క్షేమ దృష్ట్యా మూల స్థానాన్ని ఏ విధంగా పొందుకోగలరో తెలుసుకోలేక పోయారు.

అలా ఎందువలననో తెలుసుకుందాం. లక్షలాది సమీకరించబడని చిన్న రైతులు లేక చక్కని పద్ధతిలో ఉత్పత్తి సాధనాలని వినియోగించుకోలేని కొద్ది వారిమీద రైతాంగ ఆర్థిక విధానం ఆధారపడివుండిన ఫలితంగా ఆధునిక ఆయుధమైన సమ్మె యొక్క ప్రయోజనాన్ని రైతులు ఉపయోగపెట్టుకోలేక పోయారు. ఆయితే సేవా సహకార సంఘాల ద్వారా ఎక్కడైతే—ఎప్పుడైతే రైతాంగ ఆర్థిక విధానం ద్విగుణీకృతంగా బలపర్చబడుతుందో అప్పుడు—అక్కడ రైతుల ఉత్పత్తి కృషి ఒక నూతన శక్తిగా తద్వారా సహజ మార్పును పొందుకోగలదు. సేవా సహకార సంఘాల రైతులు ధనిక వాదానికొక తలకొరివి వంటివారు. రైతాంగ సేవా సహకార సంఘాలు సమర్థమైన ప్రజాస్వామిక నాయకత్వం క్రింద మంచి ఆర్థిక బలాన్ని రైతులకు చేకూర్చగలవు. ఆర్థిక సాంఘిక సంబంధమైన వ్యాపారస్తుల బస్తీ ప్రజల అభిరుచులకు అనుగుణ్యంగానున్న వత్తిడిని అవి నిలువరించగలవు. నిజం చెప్పాలంటే నవీన ఆయుధమైన సమ్మెను చేపట్టే దానికి దోహద మివ్వగలవు. రైతాంగ సేవా సహకార

సంఘాలు మాత్రమే ప్రస్తుత ప్రభుత్వాలు అనుసరిస్తున్న పరోక్ష లేక ప్రత్యక్ష పద్ధతులలో నిర్బంధంగా కానీ లేక మధ్యవర్తిత్వంతోగానీ లేక సుస్థిరంగాని ధరల ప్రమాణంతోగానీ వ్యవసాయోత్పత్తుల్ని సేకరించటాన్ని నిలుపు చేయగలవు. పంటల ప్రణాళికా యుక్తమైన శక్తిని నిలబెట్టుకునే దానికి ఆధునిక రైతాంగాన్ని వెనుకటి సమగ్ర స్వతంత్ర ప్రతిపత్తి పునరుద్ధరించే దానికి అవి మాత్రమే తోడ్పడగలవు. ఉత్పత్తిలో ఏదైనా ఒకటిగానీ లేక అన్నింటినిగానీ ఒక సంవత్సరానికిగానీ లేక ఎక్కువ సంవత్సరాల వరకుగానీ ఒక ప్రదేశంలోగానీ అన్ని ప్రదేశాల్లోగానీ అవి మాత్రమే నిలువగలవు. పంటలకు తగిన ధరల్ని అవి మాత్రమే నిలుపగలవు. భూమినిదున్నే సమూహంలోని అన్ని ముఠాలకు వర్గాలకు సమాన పరిహార స్థాయిని అవి మాత్రమే కల్పించగలవు. అయినప్పుడు ప్రతి రైతాంగ విజ్ఞాని, కార్యకర్త, సేవా సహకార సంఘాల ద్వారా బలాన్ని ఇనుమడింపచేసే విషయంలోనూ తిండిగింజలు, జనపనార, నూనె గింజలు మొదలైన ఉత్పత్తుల సంబంధంగా సమ్మెలను నడుపటం అనేది తన విద్యుక్త ధర్మంగా పెట్టుకోవాలి.

పరిస్థితులు ఇలావుంటే, అనేక మంది రైతులు తమకున్న చిన్న చిన్న భూఖండాలలో అంతులేని బాధ్యతగా అష్టకష్టాలు పడుతూ సతమతమౌతున్నారు. తమ జీవితాన్ని తీర్చి దిద్దగలిగిన పరిసరాల్ని అవగాహన చేసుకుని నూతన పరిస్థితులకు అనుగుణ్యంగా తాము విషయాల్ని అన్వయించుకునే దానికి పై విషయం ఆటంకంగావుంది. వారు నష్టదాయకమైన ఒడిదుడుకుల ప్రకృతికి బానిసలు. అంతేకాదు, దురదృష్టకరమైన ఋతు మార్పుల ముందు నేరస్తులు కూడాను. కాబట్టి, ఈ పరిస్థితులలో వారి బాధలకు అంతులేదు. వారికి సాంస్కృతిక ప్రదర్శనల చూచి ఆనందించే అవకాశాలు గానీ లేక తగినంత విశ్రాంతి తీసుకునే అవకాశాలు గానీ ఉండవు. ఆ కారణాన అనేక మంది రైతులు రాజకీయాలలో చైతన్య యుతమైన పాత్ర తీసుకునే దానికి అసమర్థులుగా వున్నారు. అదే మాదిరిగా అధికారంలో సముచిత భాగస్వామ్యం పొందుకోలేకున్నారు. సేవా సహకార సంఘాలు రైతుల్ని ప్రకృతి దుందుడుకుల నుంచి, పంటల నష్టాల నుంచి, ఋతు కష్టాల నుంచి తప్పించే చక్కని సాధనాలే



అనువాదకుడు యస్. విజయ రాజకుమార్, వారి సతీమణి కన్యాకుమారి, అభ్యాగతి గార్లతో
గ్రంథకర్త, భారత రైతు ఉద్యమ పితామహుడు, రంగాజీ

కాక; వారికి అవి పై విషయాలలో హామీ నివ్వగలవు. ప్రకృతి వలన కాలం వలన వారికి కలుగుతున్న నష్టాల కష్టం నుంచి సేవా సహకార సంఘాలు, సహకార భీమాలు ఇవ్వటం వలన వారిపై నందిన దుఃఖం నుంచి అవి విముక్తి పర్చగలవు.

ధనవంతులు పారిశ్రామికులు, పారిశ్రామిక కూలీలు పొందే సౌకర్యాలకు తుల్యమైన విధంగా వ్యక్తిగతమైన బాధల నుంచి – బరువు నుంచి రైతాంగాన్ని తప్పించి స్వేచ్ఛను ప్రసాదించ గలిగినవి సేవా సహకార సంఘాలు మాత్రమే! ఈనాటి దుఃఖపూరిత అవినీతికి హేతువైన దాని నిర్మూలనమే సామాన్య రైతు జీవితం ముందు తాండవించే ఆద్యతన భవిష్యత్తు; అవే మన రైతాంగం మానసిక స్వేచ్ఛపొందేందుకు, రైతాంగ ఆర్థిక విధానం వైపు దృష్టిని ప్రసరింప చేసేందుకు, నిరంతర కష్టాలనుంచి విముక్తి పొందేందుకుగల ప్రప్రథమ అవకాశం. అటువంటి స్వేచ్ఛకు హామీ వ్యవసాయ సేవా సహకార సంఘాల ద్వారా లభించ గలదు. రైతాంగం తద్వారాపై సందిన భయ దుఃఖాల నుంచి విముక్తి పొంద గలదు. అంతేకాక, రైతాంగ ఆర్థిక విధానం ద్వారా అతిసమర్థనీయమైన చక్కని పాత్రని తమ రాజకీయ జీవిత మందు కూడా సాధించుకోవటమే కాకుండా, ఆ విధంగా, దేశ రాజకీయ ఆర్థిక జీవిత రంగాలలో బలాన్ని రాజ్యాంగ నైపుణ్యతను పొందుకోగలరు. అయినప్పుడు ఎవరైతే "రైతు కూలి ప్రజారాజ్యా" ఆశయాన్ని నమ్మి ఆ ఆవస్యకతను గుర్తిస్తున్నారో వారు అభ్యుదయ కరమైన వ్యవసాయ సేవా సహకార విధానార్థం అత్యంత ఉత్సాహకరంగా, ప్రోత్సాహకరంగా పని చేయాలి. యదార్థానికి అన్ని రంగాలలోనూ వ్యవసాయ సేవా సహకారత్వాన్ని సాధించు కోవట మనేదే ఆధునిక రైతాంగం చేతుల్లో వుండ గలిగిన ఒక పెద్ద వజ్రాయుధం; అది రాజకీయ ఆర్థిక సంస్థల్లో, రాజ్యాంగాధికారంలో తమ సమగ్ర సంపూర్ణ పాలుపంచుకునే నిమిత్తం, ఎంతో సహకారంగా వుంటుంది.

రైతులు ఉద్యోగస్తులు బుద్ధిజీవులు తదితరుల మధ్య శరవేగంగా, చక్కని నిరంతర భాగస్వామ్యతను, కలిగించేదానికి అప్రమత్తతతో వర్గ

తత్వం కలిగిన రైతులు రైతాంగంలోని తదితరులు ప్రయత్నించాలి. దీనికి తోడుగా డెన్మార్కులో, తదితర స్కాండినేవియా రాజ్యాలలో మాదిరి రైతాంగ యువకులకు వ్యవసాయ సంబంధమైన తరిఫీదు ఇవ్వటం వయోజన విద్యావకాశాలు కల్పించటం; అలాగే డేనిష్ పద్ధతులవలె వ్యవసాయ ఉన్నత పాఠశాలలు వైజ్ఞానిక పాఠశాలలు స్థాపించబడటం, జరగాలి.

ఇవన్నీకూడా రైతాంగ యువకుల్ని విద్యావిషయకంగానున్నూ రాజకీయ ప్రవర్తనాభివృద్ధికిన్నీ, మరో అడుగు ముందుకు వేసేదానికి దోహదం కల్పిస్తయ్. మరో అడుగు నిడుబ్రోలులోని భారత రైతాంగ విద్యాలయాలలాంటి విద్యాలయాలు, ఖాయంగా నూటికి నూరుపాళ్ళు రైతాంగ రాజకీయాలతో దేశమంతటా రాజకీయ పరిజ్ఞానానికి నిండుగా అవకాశం కల్పిస్తయ్. అందులో రైతుల్ని దృష్టిలో పెట్టుకుని వారి ప్రజాస్వామిక లక్ష్యమైన రైతుకూలి ప్రజారాజ్య ఆశయంతో ఆర్థిక రాజకీయ మనుగడలో సమానత్వాన్ని, తదితర శ్రామికవర్గాలతో సమానంగా, పొందుకునేదానికి—అభ్యుదయకరమైన బాహ్యతత్వం కలిగిన తమ రైతాంగ తరగతిని గురించి నమ్మకంతో—ఆధునిక ప్రపంచ ఆర్థిక రాజకీయ సిద్ధాంతాలకు సంబంధించిన పాఠాలు నేర్పబడుతయ్.

క్రమశిక్షణా రహితంగా చక్కని సమీకరణ లేకుండా బాధ్యత లేనట్లుగా ప్రజా తిరుగుబాట్లను నడిపే రోజులు ఏనాడో గతించి పోయినయ్. గతంలో జరిగినట్లుగానే ప్రస్తుతం గూడ ముఖ్యంగా రైతాంగం తమ విప్లవానికి నాందిగా భారత దేశంలో కూడ కొన్ని భాగాలలో ప్రయత్నాలు చేయటం జరిగింది. ఉదాహరణకు 1947 వ సం॥ జనవరిలో బొంబాయి రాష్ట్రంలోని భిల్లుల తిరుగుబాటు. గతంలోని అలాంటి తిరుగుబాట్ల విఫలత, ప్రస్తుతానికి వాటి నిస్సహాయత—అటువంటి పద్ధతులనుండి రైతాంగం ఆధారపడకుండా; దూరంగా ఉండేట్లు అవి చక్కని హెచ్చరికలు. నిర్లక్ష్యంగా, ఇళ్ళను, వస్తుసామగ్రిని, గిడ్డంగుల్ని - భూస్వాములకు ధనికులకు సంబంధించినవనే మిషతో తగులబెట్టటమనేది వారిలో కొద్దిమందిని చంపట మనేది; మరికొద్ది కవెల కట్టలు

తగుల బెట్టుట మనేది గతంలో జరిగిన కార్యక్రమం. అయినప్పటికీ ప్రస్తుత రైతాంగానికి ఉన్నటువంటి సమస్యల్లో కొన్నింటిలో కొన్నింటినైనా అది పరిష్కరించలేకపోవటం గమనార్హం. ధనిక—సామ్రాజ్యవాదులు ప్రపంచవ్యాప్తంగా బ్రహ్మాండమైన సమస్యలు సృష్టించి పెట్టినవి. అటువంటి వాటిని చెదురు చెదురుగా ఎక్కడికక్కడ, విడివిడిగా స్థానికంగా ఎదుర్కోకుండా దేశైకంగా వీలైతే ప్రపంచవ్యాప్తంగా విప్లవ కార్యక్రమంతో, సుసంఘటిత సుశిక్షితమైన పద్ధతులతో రైతుల విశ్వాసాన్ని చూరగొన్నటువంటి ఆయా దేశాలలోని రైతు సంఘాల ద్వారా ఎదుర్కోవలసి వుంటుంది. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మనల్ని ఎదుర్కొంటున్నటువంటి ధరలు వ్యాపారాలు మార్పిడి మొదలైనవాటికి సంబంధించిన విధానాలు అంతర్జాతీయ వ్యాపారం ధన సంబంధమైనటువంటి ప్రణాళికలు, వాటికి సంబంధించిన క్లిష్టతర సమస్యల్ని ప్రతిఘటించేదానికి రైతాంగం సుసంఘటితమగుటకు ఇదే మంచిసమయం. కాబట్టి అటువంటి సమస్యల్ని కత్తిరింపు పద్ధతుల్ని ధైర్యంగా ఢీకొన గలిగిన ఒక క్రొత్తరకపు నాయకత్వాన్ని రైతాంగం వాంఛిస్తుంది. అలా వాంఛించబడిన నాయకత్వం, మన రైతాంగ సేవా సహకార సంఘాల్ని అభివృద్ధిచేసుకున్నట్లయితే, వానిలో తమ యువకులకు పని కల్పించినట్లయితే, నాయకత్వానికి కావలసిన 'తర్ఫీదు' ఇవ్వగలిగినట్లయితే, మొత్తంమీద నూతన పారిశ్రామిక-ఆర్థిక-వ్యాపార సంబంధమైన సాంకేతిక విషయాలకు చెందిన విజ్ఞానాన్ని వ్యవసాయ సేవా సహకార సంఘాలు సమకూర్చుకునేట్లుగా చేస్తే, లభిస్తుంది.

రైతులు ప్రపంచ స్థాయిలో తమ లక్ష్యమైన రైతు కూలి ప్రజా రాజ్య ఆశయాన్ని అభివృద్ధి చేసుకుంటూ ఏమాత్రం సంఘటితపడినా, కనీసం ప్రపంచంలోని కార్మిక పార్టీల స్థాయికి సమానంగా, అన్ని దేశాలలోని రైతాంగ రాజకీయ పార్టీలు పెరిగినా, యుద్ధకాలంలో తమ రాజకీయ శక్తిని అమలులో పెట్టుకొనిన, ఆగ్నేయ ఐరోపా దేశాలలోని రైతుల రాజకీయ పార్టీలని, సంఘాలని, సోవియట్ రష్యా అణగద్రొక్కే విషయంలోనూ నాశనంచేసే విషయంలోనూ జయప్రదం అయివుండేదేనా? టర్కీలోనూ అరేబియన్ రాజ్యాలలోనూ, ఈజిప్టు-ఇరాన్-ఆఫ్ గనిస్తాన్‌ల

లోనూ, భారతదేశం-బర్మాలలోనూ, ఆగ్నేయ ఆసియా రాజ్యాలలోనూ చైనాలోనూ ఉన్న జాతీయ ఉద్యమాలు ఇప్పుడు చేసినట్లుగా రైతాంగం చేతుల్లోనికి రాజకీయ అధికారంపోకుండా ఆటంకపరచిఉండే వారేనా? ఈ కారణాన, ప్రపంచ రైతాంగం తమ సంఘాల్ని తమ రాజకీయ పార్టీలని వర్గ మనస్తత్వాన్ని చురుకుగా పెంపొందించుకోవలసి నటువంటి అవసరం ఎంతైనా వుంది. ఆ విధంగా ఆధునిక రైతునిమిత్తం అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదారుల ఫెడరేషన్‌ని పొందుకోవటమే కాకుండా చాల బలీయమైన అభివృద్ధిదాయకమైన ప్రపంచ ఆహార వ్యవసాయ సంఘాన్ని స్థాపించుకోగలిగాడు అనే నమ్మకంతో ఈ ముందుమాట మీద సంక్షిప్త పరిశీలనను ముగిద్దాం. ఈ ప్రపంచ ఆహార వ్యవసాయ సంఘముండే, అది అంతర్జాతీయ కూలీ సంఘం ఏ విధంగానైతే కూలీ ప్రపంచంలో తన పాత్రను తీసుకుంటుందో అదేమాదిరిగా రైతు ప్రపంచంలో తన పాత్రను నిర్వహిస్తుంది.

కార్మిక నియంతృత్వంతో ప్రగుడ్డిగా స్నేహాన్ని వాంఛించే కమ్యూనిష్టుల కృత్రిమ మార్గాల ఆకర్షణలోనికి ఇక ఏ మాత్రం మన రైతాంగ యువకులు పడిపోకుండా రైతుకూలి ప్రజారాజ్య ఆశయంతో వున్న రైతు సమ్మేళనానికి రైతాంగపు సేవా సహకార సంఘాలకు, విప్లవాత్మకంగా ముందుకు ముందుకు ఉరకలు పెడుతున్న రైతాంగ ఉద్యమానికి, ఉత్సాహంతో మద్దతిస్తూ బాధ్యత స్వీకరిస్తారని ఆశిద్దాం.

సెర్బియన్ రైతాంగ విజ్ఞాని అయిన "ప్రిబిష్ విచ్" బాధలు పడినట్లుగా, ఇక రైతాంగ ఉద్యమమందు ఆ శక్తి కలిగిన ఉత్సాహ పూరితులు ఎన్నటికీ బాధలకు గురికావలసిన ఆవశ్యకత ఏ మాత్రం లేదని నేను హామీ నివ్వగలను. 1934 లో మహాత్మగాంధీచే ప్రారంభోత్సవం జరుపబడిన భారత రైతాంగ విద్యాలయం, దినదినం, భారత రైతు కూలీ విద్యా పీఠంగా అనేక రాష్ట్రాలలో పౌర కళాశాలలు, రైతాంగ విద్యాలయాలు అనే శాఖోపశాఖలతో ప్రవర్ధమానమౌతుంది. వీటిలో తర్ఫీదుపొంది యోగ్యతా పత్రాలివ్వబడిన వందలాది రైతులు పాశ్చాత్య కార్మిక సామ్యవాదానికి భిన్నంగా అభ్యుదయకరమైన ప్రాచ్య

రైతాంగ సిద్ధాంతాన్ని ప్రబోధంచేసుకుంటూ, భారత రైతాంగ హృదయాల్ని చూరగొంటున్నారు. అంతేకాదు; కమ్యూనిష్టుల పోటీ రైతు సంఘాలని, రైతాంగ వర్గాలని విచ్ఛినం చేసే వారి కార్య క్రమాన్ని, కమ్యూనిష్టు పార్టీ దౌర్జన్య పూరితమైన దొందుడుకు విధానాన్ని, తమ కాళ్ళమీద తాముగా నిలబడి, ఎదుర్కొనేస్తోమతను గూడా వారు కలిగి వున్నారు. జాతీయ సామ్రాజ్య వ్యతిరేక విప్లవంలో స్వతంత్రంగా సమానమైన పాత్రని తీసుకుని రైతాంగానికి సహాయం చేయటానికి ఈనాడు వారు సిద్ధంగా వున్నారు. అన్ని వలస రాజ్యాల లోని రైతాంగ శ్రమజీవుల సంఘటిత సంస్థ లోనికి రైతాంగాన్ని తీసుకుని వచ్చి నడిపేశక్తిని వారు కలిగి వున్నారు. అందుకని తమ ఉత్సాహాన్ని, ఒక వైపున పాన్ ఆఫ్రికన్ కాంగ్రెస్‌తో, మరొక వైపున పాన్ ఆసియన్ కాన్ఫరెన్సుతో సన్నిహిత సంబంధాలు కలిగిన "వలస రాజ్య రంగు జాతుల స్వాతంత్ర్య సంఘటిత సంస్థని" నిర్మాణం చేసుకుని ప్రదర్శించుతున్నారు.

నేను 1943 లో మధ్య రాష్ట్రంలోని 'అమరోతి' జైలులో నిర్బంధితుడనై వుండగా సిద్ధాంతానికి సంబంధించిన ముసాయిదా ప్రణాళికని తయారుచేశాను. క్రమేణ తొలి సిద్ధాంతాలకు చాల కలుపు కొంటూ దీనిని అధునాతనంగా చేయగలిగాను.

భారత రైతాంగ విద్యాలయం,
నిడుబ్రోలు, సౌత్ ఇండియా
26–5–49.

యన్. జి. రంగా

రైతులు తృణీకరించబడ్డారు

ఒకవిధంగా చరిత్రకారులు వంశపారంపర్య స్పర్థలనిమిత్తం, రాజ పుత్రులు నిమిత్తం,యుద్దపిపాసకుల మధ్యజరిగిన సంఘర్షణల నిమిత్తం, తమ విజ్ఞానాన్ని వెచ్చించి ఒక సందర్భం నుంచి మరోసందర్భం వరకూ, రైతులు తదితర కష్టజీవులు తమస్థానాన్ని సుస్థిరంచేసుకునే దానికి చేసిన ప్రయత్నాలు వారు బుద్ధిపూర్వకంగా వదిలివేశారు. వారంతా రాజరికాసికో లేక మతైక విషయాలకో కట్టుబడటమేకాక. జాతుల్ని తీర్చిదిద్దింది సంఘంలోని ఉన్నత వర్గాలనో లేక ఉద్యోగవర్గాలనో ఏదో ఒక తప్పుకభిప్రాయానికి బద్ధులైపోయి, సమాజంలో, తమ సహజ స్థానాన్ని సముపార్జించుకోవటానికి వివిధ దేశాలలోని రైతాంగ భావాలకు, భావనినాదాలకు, ప్రయత్నాలకు, పోరాటాలకు అనుగుణంగా, అరుదుగా అసంతృప్తికరంగా తమ కలాన్ని ఆడించారు.

గ్రామ ప్రణాళికల స్వరూపాన్ని నిర్ణయించే విషయంలోనున్నూ. గ్రామ పంచాయితీ విధానాన్ని తయారుచేసే విషయంలోనున్నూ సమాజానికి ఒక సమతను ప్రసాదించిన విషయంలోనున్నూ సాంఘిక సంస్థ సృష్టింపచేసే విషయంలోనున్నూ తదితర అసంఖ్యాక సామాజిక క్రమత్వాల లోని అనేక సందర్భాలలో రైతులు వెనుక నిండైన పాత్రని స్వీకరించారు. గ్రామ స్వప్రభుత్వ ప్రజాతంత్రకు పునాదులువేసిన వారిలో వారు ప్రప్రథములు. పట్టణాలతో విలసిల్లిన గ్రీకు రాజ్యాలలో ఏర్పడిన గ్రామ పరిపాలనా వ్యవస్థకు పునాదులువేసిన నిర్మాతలు నిజంగా వారే! గిర్కీ లాంటి ఐరోపియా రాజకీయవేత్తలు, భారత రాజకీయ నిర్మాత మహాత్మా గాంధీ, ఎంతో గొప్పగా పొగిడిన సామాజిక ప్రజాతంత్రతకు "కేంద్రీకృత విశాల దృక్పథం", మహోన్నత ఆదర్శం, అనే భావాన్ని కలిగించిన దానికి కారణభూతులు వారే!! ఈ కేంద్రీకృత విశాలత్వం, ప్రతి జాతి, ప్రతి రంగుజాతి ప్రజలలోని; గృహ పరిశ్రమని కళని వృత్తిని ఆధారంగా పెట్టుకుని స్వతంత్ర సామాజిక భాగాలుగా ఏర్పడేట్లుగానే కాక, ప్రతి భాగమూ ఎన్నుకోబడిన నాయకులచే, స్వపరిపాలన

ఆధారంగా, సాంఘిక ఆర్థిక విషయాలలో స్వంత చట్టాలతో, తమ కులాన్ని లేక పారిశ్రామిక ముఠాని లేక పంచాయితీని, ఆ యా సభ్యులు బాధ్యతలు హక్కులకలిగి, పరిపాలించుకునేట్లుగా చొచ్చుకుపోయింది. ఈ పరిపాలనక్రింద గ్రామ ప్రజాతంత్ర పంచాయితీలో గృహ పారిశ్రామిక లేక, జాతి సంబంధమైన ప్రతిపత్తితో, పంచాయితీ వ్యవహారాలు నడిచే విధంగా దోహదం కల్పించబడి, తద్వారా సర్వాంగ సుందరమైన సమాజ నిర్మాణం జరిగింది. ఈ ప్రజాస్వామ్యం కష్టతరమైందైనా, క్రమ పరిపాలనతో వుండటంవలన, ఆసియా ఐరోపా ఉభయ ఖండాలలో ప్రస్తుత సమాజంయొక్క సాంఘిక వ్యవస్థత, అటువంటి కేంద్రీకృత నిర్నిబంధ ప్రజాస్వామ్య సువిశాల రాజకీయ సిద్ధాంతాలనీ భావాలని గుత్తగా పుచ్చుకొంది. అయినప్పటికీ మన చరిత్రకారులు ప్రపంచ రైతాంగ ప్రజల, ఈ ఘనకార్యాలకు సంబంధించిన భావాల విషయంలో, బహు స్వల్పంగా పోయారు.

వంశ పారంపర్య ఆచారాలూ అలవాట్లూ ప్రదర్శించిన చరిత్రకారులందరూ. సాంఘిక ఆర్థిక రాజకీయ శక్తులకు సంబంధించిన రంగంలో ప్రజాస్వామిక రైతాంగం కంటే రాజులూ—మతాధికారులు, గొప్ప వారైనట్లుగా ఆయా కుటుంబాలకు—వ్యక్తులకు సంబంధించిన గాథలు గురించి విపరీతంగా చెప్పుకున్నారు. అలెగ్జాండరు, నెపోలియన్, మంచూలు—మొఘలులు మొదలైన యోధులు—వంశాలు, సాధించిన కార్యక్రమాలకే ప్రాధాన్యత ఇచ్చినందు వలన ప్రజలు సాధించుకున్న నూతన అభివృద్ధికర విషయాల్ని వారు మరుగు పరిచారు. దైవాంశ సంభూతులుగా భావించబడిన రాజులు—మతాధికారులు పరిపాలించే పద్ధతి ఏనాడో నిరాకరించబడి, అనేక జాతుల ప్రజలు రాజదైవాంశ సంభూత పూరిత హక్కులనుంచి, బైటపడేదానికి, ఆ ధోరణిని పునాదుల కంటా కదిపివేసే దానికి, అసంఖ్యాక యుద్ధ భూములలో కార్చిన రక్త ధారలు మనకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నప్పటికీ రాజరిక—మతైక విధానాల్ని, పొగుడుకుని తృప్తిపడే ధోరణి నుండి, మన చరిత్రకారులు విముక్తిపొందలేక పోవటమే అసలు దౌర్భాగ్యం. అటు వంటప్పుడు

రైతులు-కార్మికులు ప్రపంచ చరిత్రలో తీసుకున్న పాత్ర విషయంలో వారు చూపిన అలక్ష్యం తుమింపరానిది.

మరొక మారు రైతాంగం తమ శక్తిని కోల్పోయి ఆఫ్రికన్ రిజర్వు ప్రాంతాలలో, భారత దేశపు కొండలలో ప్రతిచోటా బానిసత్వానికీ, దాసత్వానికీ దాసోహమంటూ దినదినం పెరిగిపోతూవున్న ఆర్థిక వత్తిడికి లొంగిపోతే, సాంఘికంగా కృంగిపోతే, రాజకీయ హక్కులు కోల్పోతే, భూస్వామ్యం వారిమీద స్వారీ చేస్తుంది. ప్రపంచంలోని విశాల భాగంలో, వారి గ్రామపంచాయితీల్లో సహితం తుదకు వారికున్న హక్కులు గుంజుకోబడినయ్. సమిష్టిగా గానీ వ్యక్తిగతంగా గానీ భూమి మీద వారికున్న హక్కు తొలగించబడింది. సామాజిక జీవితాన్ని క్రమ బద్దంగా నడుపుకునే దానికి వారి కున్న హక్కు భగ్నపర్చబడింది. ఎన్నో సంవత్సరాలనుంచి అనుభవిస్తున్న అసలు పంచాయితీ ప్రజాస్వామ్యాన్ని ఇండియాలోనూ చైనాలోను మాత్రమే వారు నిలుపుకోగలగటమే కాక, గ్రామీణ ప్రజల సాంఘిక-పౌర హక్కుల్ని నాశనం చేసే బలవత్తరమైన భూస్వామిక విధానానికి పోటీగా నిల్చారు.

అయితే రాజకీయ నిష్టబ్ధతనుంచి మతసంబంధంగా అనుభవించిన మాంద్యత నుంచి బైటపడి, జాతీయంగా రాజకీయఆందోళనను తిరిగి ఉజ్వలంగా ప్రారంభించుకునే దానికి రైతాంగ జనాలకు చాలకాలం బట్టింది. కొందరు పలుకుబడి కలిగిన పెద్దమనుష్యులు ప్రొటెస్టంట్ మతంతీసుకోవటం, బైబిల్ను తర్జుమా చేయటం ఈరెండు విషయాలు జాతీయంగా తిరుగబడేదానికి లేకసమ్మెచేసే దానికి,వారికి హక్కున్నట్లుగా కండ్లు తెరిపించి గుర్తింపజేసినయ్. రాజకీయ ఆధిక్యత ఐరోపాలోని రైతాంగం పొందేదానికి బలీయమైన జాతీయవ్యాప్తమైన పోరాటం విజయవంతమయ్యే అవకాశాలులేవు. ఎందుకంటే భూస్వామ్య సైనిక రాజ్యంలో ఊపిరి సలుపకుండా వారిపోరాటం అణచబడింది.

కాబట్టి ఐరోపాలోని రైతాంగం రాజకీయ ఆవేశాలకు రష్యా పారిశ్రామిక కూలీ విజయం రెక్కలిచ్చేంతవరకు చేతులు ముడుచుకు

కూర్చోవలసివచ్చింది. ఇక హిందూదేశంలో అతిదీర్ఘకాలంగా ప్రజాస్వామ్య పద్ధతులలో నడుస్తున్న పంచాయితీ విధానానికి, వైశ్యాంశ సంభూత రాజకీయ పరిపాలనా ఆధిక్యతా పతనానికి ధన్యవాదాలు. పదకొండు–పన్నెండు శతాబ్దాల నుంచి ఆంధ్ర శైతవంశాలు దక్షిణ భారతదేశంలో ఆరు శతాబ్దాల పాటు ఆధిక్యత సంపాదించి పెత్తనం చెలాయించాయి. మొఘలులు, మహారాష్ట్రీలు, బ్రిటీషువారు తుదకు వారిని జయించి తిరిగి వారిని గ్రామాలకు పొలాలకు పోయేట్లు చేయగలగటం గమనార్హం. ఉత్తరభారతదేశంలోగూడ వివిధ రాష్ట్రాలలో వివిధ సందర్భాలలో జరిగిన తిరుగుబాట్లలో అనేక శైతాంగ తరగతులు, కొంతకాలం వరకు ఆధిక్యతను పొందుకున్నయ్.

ఈ చరిత్రాత్మకమైన ఆయాకాలాలలో శైతు కూలీ తదితర శ్రామిక జీవులకు సంబంధించిన సాంఘిక ఆర్థిక స్వేచ్ఛా సమత్వం. రాజకీయ ఆధిక్యతలకు ఉన్న అవసరాన్ని వారి హక్కును సమర్థించే దానికి రాజకీయ శాస్త్రజ్ఞులు కరువైపోయారు. క్రైంచి విప్లవకారులు, వారికి ప్రక్కనే వున్న సంకుచిత వాదులు, అభివృద్ధి చెందుతున్న యాంత్రిక ధనికుల నిమిత్తంసేవచేశారే కానీ, విశాల ప్రజానీకాన్ని ఉత్సాహపరిచి చైతన్య వంతులుగా చెయ్యలేక పొయ్యారు. మార్క్సిజం ప్రారంభమైన ప్పటినుంచి మాత్రమే ఆధునిక సమాజంలో శ్రామిక జీవుల రాజకీయ ఆధిక్యత తిరిగి పొందేందుకు అనుగుణంగా ఖచ్చితమైన క్రమబద్ధమైన ప్రయత్నంచేయటం జరిగింది. దురదృష్టవశాత్తు పారిశ్రామిక కూలీలు మాత్రమే విప్లవకారులనీ, ఆ వర్గంమాత్రమే అభివృద్ధి కాముకమైందనీ, తది తర శైతులు–కళాకారులు-ఉద్యోగస్తులు-చిన్న వ్యాపారస్తులు విప్లవ వ్యతిరేక పాత్రని తీసుకుంటారని మార్క్సు ఒక తప్పుడు అభిప్రాయానికి వచ్చాడు. అందుకని ఐరోపా సోషలిస్టులు, కమ్యూనిస్టులు పారిశ్రామిక కూలీలు కాని, ఇతర ప్రజలకు సంబంధించిన విషయాలలో తమ ధర్మాల్ని విస్మరించారు. అంతేకాకుండా శైతాంగ ఆర్థిక-సాంఘిక-రాజకీయ సంస్థల ఉద్యమాల అభివృద్ధిని అరికట్టి హతమార్చే తప్పుడు పంథాను కూడా స్వీకరించారు. యూరోపియన్ సోషలిజపు శైతాంగ వ్యతిరేక బంధాలలో

ప్రపంచ శ్రామిక వర్గం కోసరమే మోనన్నట్లు బంధీ కృతం కాకుండా, అదృష్టవశాత్తు అభివృద్ధి నిరోధక తత్వంలో పడకుండా స్వేచ్ఛగా నున్న భారత శ్రామిక వర్గం అమిత బలవత్తరమైన జాతీయ కాంగ్రెస్, దాని నాయకుడైన మహాత్మా గాంధీచేత మేల్కొల్పబడి, పురికొల్పబడి రాజకీయ కార్యక్రమాలలోనికి ప్రవేశించింది.

మరోమాటు ప్రపంచ శ్రామిక వర్గం ఆధునిక సమాజంలోని వివిధ భాగాలలో తమ అధికార భాగాన్ని పునరుద్ధరించుకునేందుకు, పొందేందుకు, కావలసిన సాధన సంపత్తినిగురించి ఆలోచించ ప్రారంభించారు. రష్యా అనుభవంలో వారికి కావలసిన పాఠాలన్నీ నేర్పింది. వారు ఒక క్షణం కూడా ఇతరుల పెత్తనాన్ని వాంఛించటంలేదు. కాస్తోకూస్తో స్నేహంగా వుంటున్న పారిశ్రామిక కూలి వర్గంచేతగానీ, ప్రజాస్వామిక తత్వం గలిగిన ఉద్యోగస్తులచేతగానీ, ఉదారస్వభావం గలిగిన మధ్య తరగతిచేత గానీ వారు పరిపాలించబడేదానికి యిష్టపడటంలేదు. పోనీ తమ నియంతృత్వాన్ని ఇతరులమీద రుద్దాలని ప్రయత్నిస్తున్నారా, అంటే అదీలేదు. పారిశ్రామిక కూలీలతో కళాకారులతో, ఉద్యోగస్తులతో పాటుగా అధికార భాగస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య పద్ధతులద్వారా పొందాలని కాంక్షిస్తున్నారు. శ్రామికులీ ప్రజాస్వామ్య ఆశయమే ఒక విప్లవం. ఆ ఆశయ లక్ష్యంగా జాతీయ రాజకీయ నాయకత్వ ఆవశ్యకత కొరకు, ఆ సత్యాన్నిమన శ్రామిక వర్గం గుర్తించేట్లుగా చేయాలి.

శ్రామిక వర్గం అనుకోనిగాని అనుకోకుండాగానీ తాము పోగొట్టుకున్న రాజకీయ ఆర్థికస్వాతంత్ర్యాన్ని, సామాజిక ప్రజాస్వామ్యాన్ని పొందే దానికి, ఏవిధంగా హక్కుల్ని వ్యక్తీకరించే వివిధ విప్లవపంథాల్ని త్రొక్కారో తుట్టతుదకు ఏవిధంగా ప్రపంచ శ్రామిక వర్గం విప్లవ పోరాటాలకు సంబంధించిన సిద్ధాంతాల్ని ఎత్తుగడల్ని అభివృద్ధి పరుచుకున్నారో, ఆ చిన్నా భిన్నంగావున్న వివిధ సంఘటనలన్నింటినీ ఇప్పుడు ఒకచోట ఏర్చికూర్చేపని ప్రారంభిద్దాం.

ప్రస్తుత శ్రామిక వర్గం, కార్మికవర్గం, తదితర శ్రమజీవులు ప్రపంచ మందంతటా ఎవరంతటవారే స్థిరపడే దానికి ఏ ప్రయత్నాలు చేస్తున్నారో

ఆ సంబంధంగా మన పెద్దలు నడిపిన విప్లవాలకు పోరాటాలకు అనుబంధించిన భోగట్టాని గురించి పరిశీలిద్దాం. అలా పరిశీలించటం ద్వారా వాసు ఏ యే మార్పులతో విశ్వాసాన్ని నిలబెట్టుకుని ధైర్యాన్ని ద్విగుణీకృతం చేసుకున్నారో అది తెల్సుకున్నందు వలన మనకెంతో ఉపయోగకరంగా వుండగలదు. కొన్ని రైతాంగ పోరాటాలకు సంబంధించిన భోగట్టా చరిత్రలో బహు స్వల్పంగా వర్ణించబడి నందున మనం ప్రస్తుతానికి యథావిధిగా సూక్ష్మంగానే గ్రహిస్తూ, విపులంగా చదివి పరిశీలించే మరో సదవకాశం కోసం నిరీక్షిద్దాం. గత మహోజ్వల సంఘటనలలో ఒక్కొక్కటి "ఇంగ్లండును వణికించిన ఏడుదినాల" వంటి రచనలను చదివి నందు వలన, సామాన్య ప్రజానీకంలోనుంచి తమను అన్యాయ అక్రమాలలోనుంచి, ముంచెత్తుతున్న సమస్యల్ని ఎదుర్కునే ధైర్యసాహసాలు కలిగిన రైతాంగ వీరులలో మంచి నమ్మకమైన గొప్ప నాయకులు తమతమ ఆశయాల్ని-భావాల్ని-సిద్ధాంతాల్ని-ఆవేశాల్ని-అభిప్రాయాల్ని ఏ విధంగా సాధించుకున్నారో ఆ వివరాల్ని తెల్సుకోవటం అవసరం. ఐరోపా దేశాలలోని కమ్యూనిష్టు-సోషలిష్టుల రైతాంగ వ్యతిరేక భావాలకు సంబంధించిన దుష్ప్రచారాన్ని అరికట్టేందుకు, రైతాంగం తమ స్థాయిలో-హోదాలో విప్లవకారులని నిరూపించేటందుకు, వాటికి మద్దతుగావుండే ప్రపంచ రైతాంగపు పోరాటాలకు-విప్లవాలకు సంబంధించిన అసమాన్యమైన ఈ పవిత్ర భావాన్ని. మనం, ఆధునిక రైతులోవున్న ఆశయాలకు అభిప్రాయాలకు అవసరపడే స్వరూప స్థిరీకరణ ఇస్తున్నాం.

అనేక మంది సమర్థులైన చరిత్రకారులు పారిశ్రామిక కూలి విప్లవాలని గురించి పోరాటాల్ని గురించి విశదంగా వివరించినందువల్ల మార్క్స్-ఏంగెల్స్-లెనిన్ లాంటి మేధావులు తద్వారా ఉత్సాహభరితులై చాల పాఠాలు నేర్చుకున్నారు. కానీ ప్రిబిచ్‌నిచ్ చెప్పినట్లుగా "రైతాంగానికి వారి చరిత్రకారుడు లేడు." రైతాంగపు దురదృష్టం ఇలావుంటే, పాశ్చాత్య సోషలిష్టులలో ఎవరూ గూడ రైతాంగాన్ని బంధించేదానికి దట్టంగా చుట్టుముట్టిన సామ్యవాద పొగమంచునుగానీ, వారి మీద దట్టంగా వ్యాపించిన పారిశ్రామిక కూలీ దుష్టప్రాపకాన్ని గానీ తొలగించటం అవసరమని భావించలేక పోయారు. వారు ప్రపంచం

లోని వివిధ రైతాంగ బృందాలు వుద్యమించిన విప్లవ కార్యక్రమాల్ని కనీసం చక్కగా తెలియజెప్పవలసిన ఆవస్యకతని మరుగుపర్చటమే కాక రైతాంగంలో అంతులేకుండా గుప్తంగా దాగివున్న విప్లవ అవకాశాల్ని సహితం మభ్యపెట్టారు. ఇంకొక వైపున "మతాధికారులు ఉన్నత కుటుంబ సభ్యులు, మతాధికారులకోసరం ఉన్నత కుటుంబీకులకోసరం 19 వ శతాబ్దం వరకూ చరిత్రను వ్రాసుకుంటూ వుంటే ఇక రైతాంగానికి చరిత్రలో తావెక్కడుంటుంది?" (లివింగ్ స్పేస్. పే. 200) ఒక విధంగా విప్లవ పోరాటాల్ని గురించి సమగ్రాధారాలతో సంపూర్ణభోగట్టాను సేకరించటం కూడా కష్టంతో కూడిన పనే! కానీ అవి మహత్తరమైన పునీతమైన వీరోచిత కర్తవ్యాలకు, చైతన్యాత్మక భావాలకు అనుకోని విధంగా ద్రోహదమైనయ్. అయితే మానవత్వంలో దాగి తొంగిచూస్తున్న అనుకరణ నవీన ప్రపంచంలో ఆధునిక రైతాంగ యుగోదయానికి స్వాగత మిచ్చింది.

భారత వైతాంగ ఉద్యమాలు-విజయాలు

క్రీస్తుపూర్వం చాలాకాలానికి ముందే చైనా భారత ప్రజానీకం తమ హక్కుల్ని సజీవంగా నిలబెట్టుకున్నారనే విషయం మనం చరిత్రని చక్కగా చదివితే తెలుస్తుంది. బుద్ధ భగవాన్, కన్ఫ్యూషియస్, అశోక చక్రవర్తి మొదలైన వారు ఆర్థిక న్యాయానికి, ప్రజాస్వామిక సంఘాలకు సంబంధించిన విషయాలలో కష్టజీవుల అవసరాల్ని గుర్తించి ప్రత్యేక శ్రద్ధనికన పరిచారుకూడ. ఉదహరణకు కన్ఫ్యూషియస్ వైతాంగానికి అనుకూలంగా అసంఖ్యాకమైన సంస్కరణల్ని తెచ్చాడు. "ఆయన వస్తువులధరల్ని నిర్ణయించాడు. దేశ ఆదాయాన్ని వ్యాపార అభివృద్ధి నిమిత్తం వుపయోగించాడు. రాక-పోకల సౌకర్యాలు అభివృద్ధిచేయ బడ్డాయి. రహదార్లు వంతెనలు బాగుపర్చ బడినవి....." ఉన్నత సైనిక పాలకుల దురహంకారం దగ్ధం చేయబడింది. అణచబడిన సామాన్య ప్రజానీకం విముక్తి పొందారు. చట్ట దృష్టిలో మానవులంతా సమానంగా ప్రకటించబడింది. ఇదంతా కూడ క్రీస్తుపూర్వం ఐదువందల సంవత్సరాలనాడు జరిగింది.

మహోజ్వల భారత చరిత్ర బ్రహ్మాండమైన నిరంతర ఒడుదుడుకుల ఫలితంగా కనుపిస్తుంది. బుద్ధభగవాన్ బ్రతికున్న సమయంలో ఆయనకు ముందు సహితం ఒకవైపున దేశంలోని కొన్ని ప్రాంతాలలో ప్రజాతంత్ర రాజ్యాలు అసంఖ్యాక ప్రజానీకానికి ప్రజా స్వామ్యతను ప్రసాదిస్తున్నా, దేశంలో మరోవైపున అధికార దురహంకార రాజ్యాలకు ప్రభు తత్వ రాజ్యాలకు సంబంధించిన విధానంకూడ వుండేది. ఈ అధికార దురహంకార రాజ్యాలలో ఈనాడు మనం అనుభవంలో చూస్తున్న కులతత్వకుళ్ళు ఆనాడుకూడ వుండేది. రాజులు దైవాంశ సంభూతులైన హక్కుదారులని తమ సర్వాధికారత తమ జన్మహక్కని, పైకులాల పవిత్ర హక్కులనీ ప్రత్యేకంగా బ్రాహ్మణులు, క్షత్రియులు, రాజ్యాంగ నిపుణత వ్యవహారాల్లో, రాజ్య పరిపాలనా వ్యవహారాల్లో తమ హక్కు భుక్తమైన పెత్తనాన్ని నిలబెట్టుకోవటం అనే ఈ మొదలైన అభివృద్ధి నిరోధక భావాలు పరిపాలింప బడే ప్రజానీకం మీద తమ ప్రభావాన్ని వ్యాపింపచేసుకుని

తిష్ట వేసుకుని కూర్చున్నందువలన ఇకను నిర్భాగ్య ప్రజానీకమంతా సామాజిక తిరోగమన మార్గాలకు దాసోహమనక తప్పలేదు.

బౌద్ధ యుగం :—

భగవంతుని దృష్టిలో, ధర్మందృష్టిలో స్త్రీ-పురుషులు యావన్మంది సమానమని బుద్ధభగవానుడు ప్రకటించాడు. సమస్తకులాలు సమానమన్న దృష్టిలో కులతత్వాన్ని నశింపచేసేటందుకు సమతను ప్రబోధించే సంఘాల్ని నిర్మించి అందులోనికి ప్రజల్ని అసంఖ్యాకంగా చేర్చాడు తద్వారా ప్రజాస్వామ్య మనే అభ్యుదయ ద్వారాన్ని తెరిచాడు. అంతస్తులంతస్తులుగా పర్వడి వున్న హిందూ సామాజిక ఆర్థిక తరగతుల మీద నిరంతరంగా పెరుగు తున్న నిరుత్సాహ నిస్పృహల్ని ఆయన సమకాలికులలో ఈగొప్ప ప్రబోధకుని విప్లవాత్మక సిద్ధాంతం అరికట్టి, మరో స్వరూపాన్ని చ్చింది. బుద్ధుడు తన సమకాలిక రాజకీయంలో ప్రత్యక్షంగా ఘర్షణ పడే కార్యక్రమం ఏదీ తీసుకోక పోయినప్పటికీ, కులతత్వాన్ని రద్దుచేయటం; మహా పవిత్రమని భావించి చేసే బ్రాహ్మణుల యజ్ఞయాగాది క్రతువుల్ని వాటి వాదోపవాదాల్ని—నిరాకరించటం; ప్రజాస్వామ్య యుతంగా స్త్రీ పురుష భేదంలేకుండా; వేద పెన్నిధి తారతమ్యత లేకుండా సమస్త మానవుల్ని తన సంఘంలోనికి ఆహ్వానించటం; వారిని సమానంగా ఆదరించట మనేవి; సమాజంలోని కొద్ది మంది పరిపాలకులు బ్రాహ్మణులు సామాజిక పెత్తనాన్ని చేజిక్కించుకున్న వ్యవస్థ మీదకు విప్లవ తరంగాలు వేగిరంగా చొచ్చుకు పోయేదానికి అవకాశాల్ని కల్పించినవి.

అలా బుద్ధ భగవానునిచేత ప్రేరేపితమై ప్రోత్సహించబడి ప్రారంభించబడిన సామాజిక విప్లవ ఫలితంగా అమాయక, అవిద్యాపరులైన ప్రజలలోనుంచి ఒక వైపున బ్రాహ్మణుల నిరంతర వ్యతిరేక వత్తిడి వున్నప్పటికీ విశాల భారత దేశంలో విస్తృత ప్రదేశంలో వైశ్యాంగ వంశస్థులని గర్వపడదగిన శూద్ర జాతికి చెందిన పాటలీపుత్ర మౌర్య చక్రవర్తులు అధికారంలోనికి వచ్చారు. ఆ బౌద్ధ సాంఘిక విప్లవం, భారతదేశంలోని అనేక భాగాలలో ప్రజల సాంఘిక పురోభివృద్ధికి సంబంధించిన మహోన్నత అధ్యాయానికి చరిత్రలో సింహద్వారమైనది.

ఆ విధంగా దాదాపు ఇరు శతాబ్దాలపాటు అనేక మంది కొండ జాతుల వారు, అప్పటి వరకూ బ్రమగిపోతున్న బానిసలు, బానిసభావాలతో నున్న వారు, వ్యవసాయ ప్రజలు, అంటే, భూములున్నటువంటి లేనటువంటి రైతులు కూడ, చిరకాల బానిస బంధాలనుంచి తమకు తాముగానే విముక్తి పొందటమే గాక, పవిత్ర గ్రంధాల పేరుతోటి, కత్తి భయం తోటి, అప్పటి వరకు నిరంకుశంగా పరిపాలించిన ఉన్నత తరగతులకంటే తాము అధములని భ్రమింపజేసే నిర్వచనంనుంచి సైతం బైటబడగలిగారు. గ్రామ స్థానిక మండల ప్రాంతీయ కామన్ వెల్తుల ద్వారా తమ సంపూర్ణ పౌర సత్వ హక్కుల్ని ప్రజలు గుర్తించుకొని అనుభవించ ప్రారంభించారు.

అశోకునిచేత కట్టబడిన బౌద్ధస్తూపాలు తదితర స్మారక చిహ్నాలు చరిత్రలో ప్రజలు దేశ వ్యాప్తంగా విస్తృతంగా నవయుగంలో ప్రవేశించారనే విషయాన్ని సుబోధం చేస్తున్నాయి. అశోకుడు చక్రవర్తి ప్రఖ్యాతవంతమైన సాంఘిక పునర్నిర్మాణ కార్యక్రమాన్ని ప్రజల సాంఘిక జీవితంలో కుటుంబ వ్యవస్థలో, మహోన్నత ఆదర్శాలతో ప్రారంభించాడు. ప్రజలకు సంబంధించిన వ్యవహారాల్లో రాజ్యాంగ విద్యుక్తధర్మాన్ని సక్రమంగా సమగ్రంగా గుర్తించి ఎడ్వారా తరతరాల వారికి మార్గదర్శకుడయ్యాడు. తన తాత చంద్రగుప్త చక్రవర్తి చేత అమలు పెట్టబడిన దుర్భరమైన రైతాంగ విరుద్ధమైన విధానాల్ని చక్కబరచి తన క్రిందనున్న ఉద్యోగుల్ని ప్రజావసరాలకు అనుగుణ్యమైన విధంగా వ్యవహరించుకునేట్లు చేశాడు ఎనిమిది (అష్టాంగాలు) విధాలైన మానసిక కట్టుబాట్లకు సంబంధించిన నడవడికలను, వాటికి అనుబంధమైన నిర్వచన తత్వాన్ని, ప్రోత్సహించే దానికి ప్రబోధించే దానికి, ప్రసిద్ధమైన భారతీయ సాంప్రదాయాలకు ప్రతివాదూ చేయగలిగిన ప్రజోపయోగమైన సేవ చెట్లునాటే దగ్గరినుంచి చెరువులు త్రవ్వేంత వరకూ, వేదలకు సత్రాలు చలివేంద్రాల ఏర్పాట్ల వరకూ, ఉన్న సమస్త విషయాలకూ పునాదులు వేశాడు. నిరంకుశుల మీద ప్రజా తిరుగుబాట్లు రాజకుటుంబీకుల, లేక రాజులకు, తప్పొప్పులకు సంబంధించిన విపరీత వాదోపవాదాలు, పౌరునికి సంబంధించిన విషయాలు, దేశబాధ్యతలు, ప్రత్యక్షంగా రైతులకు సంబంధించిన వాటిని, ఇంకా తదితరమైన అనేక విషయాలకు

సంబంధించిన పాటిని మహా భారతం అసంఖ్యాకమైన ముజుఘట్టాలలో చూపిస్తుంది. క్రీస్తుకు పూర్వం ఆయిదాను వేల సంవత్సరాలకు చెందిన చరిత్రలో కష్టజీవుల స్థానాన్ని సమగ్రంగా అర్థం చేసుకునే నిమిత్తం, ఒక ప్రత్యేక సుదీర్ఘ పరిశీలన ఎంతో అవసరమైంది.

ఈ భారత ఇతిహాసం నిజమైన అనేక రాజకీయ పోరాటాలతో నిండి వుంది. అంతేకాక రాజరిక వ్యవహారాలకు సంబంధించిన విషయాలలో సమగ్రమైన పాత్ర తీసుకుని తర్కించిన వాదోపవాదాలకు సంబంధించిన భోగట్టా కూడ వుంది. అయితే, వృత్తి ధర్మాలలో, ఆచరణ విధానాలలో బౌద్ధ సన్యాసుల పవిత్రత క్రమేణా ఓడిపోయేకొలది, ఏకొద్ది మందికో సంబంధించిన స్వార్థనిమిత్తం, వారిలో వారి మతాలలో స్వార్థపూరిత వ్యక్తిత్వ ఆధిక్యత పెరిగేకొలది ప్రజారాజ్యాలలోని ప్రజా స్వామిక సాంఘిక వ్యవస్థకున్న గొప్పతనం కోల్పోవటం వలన బ్రాహ్మణ వ్యవస్థ తిరిగి ఆధిక్యత సాధించుకుంది. ఈ విధంగా మరో మారు భారత కష్టజీవులు శక్తిహీనులై అధోగతి పాలైనారు.

గ్రామీణ ప్రజా సంస్థలు :

సామ్రాజ్యాలు పుట్టి అవి తమ సర్వాధిపత్యాన్ని చూపించుకోక ముందే కొన్ని శతాబ్దాలకు పూర్వం, భారతీయులు—చైనీయులు గ్రామ పంచాయతీ రాజ్య పరిపాలనా జీవితాన్ని అనుభవించారు. కనీసం ద్రావిడులు, ఆర్యులు భారతదేశంలోకి గుంపులు గుంపులుగా ప్రవేశించని కొన్ని వేల సంవత్సరాలకుపూర్వం భారత ప్రజలు అధికంగా దైనందిన గ్రామీణ ప్రజా సంఘాల చల్లని విధానాల ఛాయల్లో జీవించారు. అటు వంటి ప్రజా పరిపాలనా సంఘాలు అప్పుడప్పుడు ఒకదానికొకటి సహకరించుకుంటూ సమ్మిళితమై బైటనుంచి వచ్చే దండయాత్రికుల బారినుంచి రక్షించుకునే స్తోమతను ప్రదర్శించుకున్నట్లు ముజువౌతుంది. ప్రపంచ చరిత్రలో ప్రసిద్ధికెక్కిన అలెగ్జాండరు మహాపురుషుని, భారతదేశం నుంచి సింధుదేశంలోగుండా తిరిగి వెళ్లుతున్నపుడు "జాట్లు" ఎదిరించి చూపించిన బలమే దీనికి నిదర్శనం. బుద్ధ భగవానుని రోజుల్లో వున్న ఆచార అలవాట్లను బట్టిచూస్తే రైతాంగ కుటుంబ పెత్తనదార్లను "రాజులు"

అని పిల్చినట్లు వ్యక్తమౌతుంది. తమ ఆస్థిపాస్తులమీద రైతాంగ హక్కులు, భూసాగు విషయంలో భూకామందుకు భూమి దున్నే వారికి వున్న సంబంధాలు, కులానికి సంబంధించిన హక్కులు ఈ మొదలైనవన్నీ ఇటీవల గుర్తించబడినట్లు మనుధర్మశాస్త్రం, కౌటిల్యుని అర్థశాస్త్రం వలన తెల్సుకోగల్గుతున్నాం.

ఆరు శతాబ్దాల భారత కిసాన్ రాజ్యం :

బౌద్ధమత పతన వ్యవస్థ నుండి, కణచూర్య వంశానికి చెందిన మహారాష్ట్ర ప్రధాన మంత్రి బసవుని వీరశైవ మత విజృంభణ వరకు, బ్రాహ్మణ కల్పితమైన చతుర్వర్ణాలలోని పై రెండు కులాల "పవిత్ర హక్కు" పలుకుబడి భారత ప్రజలమీద సవారి చేసింది. విదేశ విజేతలు-వారి అనుచరులు, మరికొందరు బలీయమైన భారతవీరులు, బ్రాహ్మణ గురువుల మన్ననలను సంపాదించారు. తద్వారా పురాతన రాజుల వ్యవస్థకు, హోదాకు తుల్యమైన విధంగా వివిధ ప్రాంతాల్లో పరిపాలకులుగా రాజులుగా క్షత్రియులనే పేరుతో వారిచేత ఆమోదముద్ర వేయించుకుని నిలబడ్డారు.

కాని బ్రాహ్మణ్యం సృష్టించిన పురాతన కుల అంతస్థులను వీరశైవం సవాలు చేస్తూ ముందుకొచ్చిన ఫలితంగా, ప్రజానీకం కోల్పోయిన కొంత రాజ్యాంగ పెత్తనం, కనీసం దేశంలోని కొన్ని భాగాలలోనైనా, పునఃప్రతిష్టించుకునే అవకాశం కల్గింది అయినప్పటికీ గొప్ప వీరత్వం, సహనం కలిగిన రైతాంగ బృందాలలో నాయకులు అనేక స్థానిక రాజ్యాంగ యంత్రాలలో రాజుల వద్ద ప్రధాన మంత్రులుగానున్నా, సమర్థులైన సర్వసేనాధిపతులుగానున్నా మాత్రమే వుండగలిగారు. ఎప్పుడైనా ప్రస్తుతం వున్న రాజ్యాంగ భాగానికి వెలుపల మరో రాజ్యాంగభాగాన్ని సంపాదించాలన్నా, కలుపుకోవాలన్నా, రాజ కుటుంబాల కలతల వలనగానీ, లేక ప్రజాందోళన ఫలితంగా కాని వచ్చిన తిరుగుబాట్ల ఆసరాగా, వెనుక బోగొట్టుకున్న భాగాన్ని కలుపుకోవాలన్నా, సాధారణంగా రైతాంగ వంశాలకు ప్రధాన నాయకులుగా నున్న వారిచేతగానీ లేక తిరుగుబాట్ల నాయకులచేత గానీ ఆ కార్యక్రమం జరిపించబడేది.

ఇంతేగాక, ఈ ముఠానాయకులచేత చుట్టుపట్లనున్న తదితర రాజ్య భాగాల్ని ఆక్రమించుకుంటే, అది తమ హక్కుభుక్తమైనట్లు ఇతరులు గుర్తించే కార్యక్రమం కూడ జరిపించబడేది.

అయితే పదకొండవ శతాబ్దంలో రెండు క్షత్రియ కులాల మధ్య ఆధిక్యతకోసం, ఆంధ్ర దేశంలోని పల్నాటిలో యుద్ధం జరిగింది. ఆంధ్ర వైతాంగ వర్గాలు కేవలం సైనిక నాయకత్వంలోనే కాక, రాజ్యాంగ నిపుణత విషయంలో కూడ వారికున్న శక్తి సామర్థ్యాలు ఎలా వ్యక్తమైనవో ఈ యుద్ధం చక్కగా రుజువుచేసి చూపించింది. మొత్తం దక్షిణ భారత దేశంలో పరిపాలించే టటువంటి రాజులు—వారి సైన్యాలు, ఈ యుద్ధంలో పాల్గొన్నయ్. ఉభయ పక్షాలలోనూ వున్న సైనిక నాయకులు యథార్థానికి రెడ్డి నాయుడు అనే రెండు పరస్పర వ్యతిరేక వైతాంగ కులాలకు చెందిన వారు. ఈ యుద్ధ అంత్యం క్షత్రియ పాలనకు స్వస్తివచనం పాడింది. అంతేకాక దేశంలో సమాజంలో వైతాంగ ఆధిక్యతకూ, ఆత్మవిశ్వాసానికి హేతుభూతమైంది కూడ. ఒక పక్షానికి చెందిన ప్రధాన మంత్రి బ్రహ్మనాయుడు వీరవైష్ణవీయ మతస్థుడు. ఆయన దాన్ని ప్రోత్సాహపర్చి, వైతాంగంలో కులతత్వాన్ని రద్దుపర్చి, అంటరాని తనాన్ని రూపుమాపాడు. అంతేగాక కన్నమ నాయుడు అనే హరిజన వీరుణ్ణి సర్వ సేనాధిపతిగాచేసి ఆ యుద్ధంలో విజయాన్ని సాధించాడు. మరో పక్షానికి రెడ్డి యువతి అయిన వైతు నాగమ్మ ప్రధాన మంత్రిణిగా వుంది. యుద్ధంలో ధైర్యంగా పోరాడి తానే స్వయంగా సైన్యాన్ని రణరంగానికి నడిపి ఆ వీరోచితమైన పోరాటంలో తుదకు మరణించింది. ఆ విధంగా ఆమె తదనంతరం తరతరాల వరకు వైతాంగ మహిళలకు యుద్ధం—కళ—రాజ్యాంగ నైపుణ్యతలంటే, పమిటో తెల్సుకుని అనుసరించ దగిన చక్కని పునాదులు వేసింది.

ఈ విధంగా తాము పరిపాలించే దానికి హక్కులేదని, పవిత్ర హక్కు ప్రకారంగా క్షత్రియులు మాత్రమే పరిపాలించాలనీ, రాజుల్ని బ్రాహ్మణులు మాత్రమే నడపాలనీ ప్రచారం చేసిన తప్పుడు అభిప్రాయాలనుంచి వారు తమంతట తాముగానె బైటపడటమే కాకుండా,

తమ శక్తిసామర్థ్యాలని గురించి, పోరాట దక్షతను గురించి, పునఃపరిశీలించుకుని హక్కులనేవి తమ శక్తిసామర్థ్యాలను బట్టి ఉద్భవిస్తాయని గ్రహించి వాటిమీదే సాధన గూడ ఆధారపడి వుంటుందే కాని శాస్త్రీలు ద్యోషించే పవిత్ర హక్కుల ద్వారా మాత్రం కాదని గ్రహించినందు వలన, ఆంధ్ర రైతాంగ జనాలకు, అధికారానికి అభ్యుదయానికి సంబంధించినంత వరకు ఒక మహత్తర నూతనాధ్యాయం ప్రారంభమైంది.

వరంగల్ కాకతీయ వంశావళి ప్రారంభంతో ఎల్నాటి యుద్ధాలంత మొదినయ్. కాకతీయ వంశం రైతాంగ నిజస్వరూపం. వారి మంత్రులూ ప్రధాన మంత్రులూ, సైన్యాధిపతులు మొదలైన వారంతా రైతులే! స్థానిక బ్రాహ్మణ గురువుల అభిమానం పొంది తమకు తాము క్షత్రియుల మనే ఆమోదముద్ర వేయించుకునే విషయంలో వారెప్పుడూ అవ్యక్తంగా అర్రులు చాచుకుని చూడలేదు. వారికున్న రాజ్యాంగ నైపుణ్యతతో ఆయుధబలంతో ఆత్మ విశ్వాసంతో దక్షిణ భారత దేశాన్నంతా తమ అదుపాజ్ఞాల్లో పెట్టుకునే నిమిత్తం ముక్కుకు సూటిగా పోగలిగిన స్తోమత వారికుంది. దాదాపు మూడు వందల సంవత్సరాలపాటు ఉత్తర భారత దేశాన్నంచి దండయాత్రలు చేస్తున్న విదేశీయ మహమ్మదీయుల బారి నుండి గోదావరికి దక్షిణ భాగాన వున్న ప్రాంతాన్నంటినీ, రక్షించే విషయంలో శాతిభద్రతల్ని నెలకొల్పే విషయంలో విజేతలయ్యారు. ఈ మహత్తర కాలంలోనే రైతాంగ బృందాలు ప్రఖ్యాతి వహించిన రుద్రమదేవిని తమ రాణిగా అంగీకరించి కిరీటం పెట్టారు. ఆమె 50 సంవత్సరాల పాలన దేశ సౌభాగ్యాన్ని గొప్పతనాన్ని ఎలా ప్రబలమున్న నలపొంది ప్రతిబింబింప చేసి, చీనా వరకు వాణిజ్యాన్ని విస్తరింప చేసిందో, దక్షిణ భారత దేశానికి 'మార్కొపోలో' వచ్చి చూచి వ్రాసిన వ్రాతలు మనకు ఆధారాలుగా వుండి చూపిస్తు య్. ఆమె రాజ్యాంగ నైపుణ్యత అసమాన్యమైంది. ఆమె తన నలుగురు కూతుళ్ళను నాలుగు ప్రముఖ రైతాంగ కులాల్లోని మేధావంతులైన యువకుల కిచ్చి తద్వారా అన్ని వర్గాల వారిని దేశ గౌరవానికి దేశానసరాలకు వినయ విధేయతలు చూపించేట్లుగా చేయగలిగింది. రణరంగంలోని ఆమె శక్తి సామర్థ్యాలు వర్ణనాతీతమని ఆమె నాయకత్వం బుజువు చేసింది. ప్రజల మాతృభాష

అయిన తెలుగు, గద్య విధానంలోని వాడుక భాష, పరిపాలకులచేత, సైనికాధికారులచేత నాయకులచేత విపరీతంగా ప్రోత్సహించబడింది. అసంఖ్యాకమైన బ్రాహ్మణేతర సైతాంగ రచయితలు ఆ స్థానంలో వుండే వారు. ఆ విధంగా మరోమారు సాంఘిక రాజకీయ జీవితాలకు సంబంధించిన మహోన్నత ఆశయాలను తీర్చిదిద్దే మహత్తర పాత్ర గ్రహించే దానికి, అసంఖ్యాక ప్రజానీకానికి అవకాశం లభించింది.

దురదృష్టవశాత్తు సైతాంగ వర్గాల్లో ఒకర్ని చూస్తే ఒకరికి అసూయ అభివృద్ధయింది తమలోతామే పోరాడుకోవటం ప్రారంభించారు. ప్రస్తుత దౌలతాబాద్‌గా వ్యవహరించబడనున్న ఆనాటి దేవగిరి–మధ్య భారత్‌లోని ఇతర సైతాంగ వర్గాలకు అంతఃకలహాలతో కాకతీయ రాజధాని సతమతమైంది. తమలో తమకున్న అభిప్రాయ భేదాలు, అంతఃకలహాలతో పాటు దేవగిరి కాకతీయ రాజ్యానికి చుట్టుపట్ల నున్న దేశాలతో ఏర్పడిన తగాయిదాలు తోడైనందున, ఢిల్లీ ముస్లిం పరిపాలకులు సైతాంగంలో అనైక్యత లేవటానికి, రాజకీయ సైనిక స్థైర్యాన్ని బల్లాలతో పొడువటానికి అవకాశం కల్గింది.

ఆంధ్ర సైతాంగం, వారి సైన్యం, వారి రాజకీయ నాయకులు ఉత్తర భారత సుల్తానుల దండయాత్రల్ని తీవ్రంగ ఎదుర్కొన్నారు. వారి వీరోచితమైన మహా నాయకుడు ప్రతాపరుద్రుడు రెండు సార్లు ఉత్తర భారత ముస్లిం ఆక్రమణదారుల దండయాత్రల ఉధృతాన్ని, తీవ్రంగా ఎదుర్కొగల్గిన సామర్థ్యాన్ని నిర్మాణయుత పద్ధతుల్లో ఆ తుది దశలో సాధించాడు. ఒక్కమారు కూడ ఆ దండయాత్రికులు గోదావరి పరిసరాల్ని తాకలేక పోయారు.

మూడవ మారు విజృంభిస్తున్న బలవత్తరమైన శత్రువుల ఆక్రమణ ధాటికి, అంతఃకలహాలతో ఆంతరంగిక వైషమ్యాలతో ఆనాటి కానాటికి తీసికట్టై బలహీన పడిన సైతాంగ రక్షణ దళాలు, పటాపంచలైనయ్. ఈ విధంగా మూడు శతాబ్దాలపాటు ఒకే పరిపాలకుల వంశవృక్షం అభివృద్ధికరమైన పరిపాలనని దక్షిణ భారత దేశంలో విస్తృత ప్రదేశంలో సాగించిన సైతాంగ నాయకత్వం తాత్కాలికంగా ఆగిపోయింది.

కాకతీయ సామ్రాజ్య పతనానంతరం, ఒక వంద సంవత్సరాల పాటు రెడ్డి రాజులాలలో ఒక రెడ్డి మహా నదినుంచి పెన్నవరకువున్న మొత్తం తూర్పు కోస్తా ప్రాంతాన్ని పరిపాలించారు. స్థానిక వ్యాపారం, పరిశ్రమ విదేశవాణిజ్యం, నావికాబలం ఈ మొదలైన కాకతీయ సాంప్రదాయాల్ని అభివృద్ధిచేస్తూ విదేశాలతో సత్సంబంధాల్ని కూడా అభివృద్ధి చేశారు. వారు అభ్యుదయ తెలుగు రచనను కూడ ప్రోత్సహించారు. కాకతీయుల మాదిరిగా కాక బ్రాహ్మణుల్ని మంత్రి వర్గాల్లోనికి ఆహ్వానించి పరిపాలనలో భాగస్వామ్యాన్నిచ్చారు. అయితే ఇతర రెడ్డి రాజ్యాంగ పాలనా వంశాలతో నిరంతరం యుద్ధాలు చేస్తున్న కారణాన, తుదకు వారు కూడ దేశం మీద తమకున్న పెత్తనాన్ని వదులుకోవాల్సివచ్చింది. మహమ్మదీయ విజేతల చేతుల్లో దేశం పడింది.

దక్షిణ భారత పీఠభూమికి హృదయ మనదగినది హంపిపట్టణం. ఇది తుంగభద్రానదికి ఒడ్డున వుంది. గొప్ప బ్రాహ్మణ రాజకీయ దురంధరుడైన విద్యారణ్య స్వామి ప్రోత్సాహం వలన, మరో రెడ్డి వంశీకులైన బోయీలు ఈ పట్టణాన్ని కేంద్రంగా జేసుకుని రాజ్యాన్ని స్థాపించారు. కాకతీయ-రెడ్డి సామ్రాజ్యాల్లో తలెత్తిన ఆంతరంగిక నిరంతర పోరాటాలు తిరిగి ఇక్కడ రేకెత్తకుండా చేయాలని విద్యారణ్యుడు సంకల్పించాడు. అందుకని ఇంతకు ముందెన్నడూ అధికారాన్ని చేబట్టని బోయీలకు నాయకత్వ అవకాశాల్ని కల్పించాడు. అయినా ఇతర రెడ్డి రాజ్యాంగకులాల సహకారాన్ని, దేశాన్ని రక్షించే విషయంలో రక్షక దళాల్ని నడిపే విషయంలో ఆహ్వానించాడేకాని వారిని రాజకీయ భాగస్వామ్యులుగా రాకుండా, తన నైపుణ్యతనంతా వినియోగించి చేయగలిగాడు. ఈ విధంగా తుంగభద్రకు దిగువన వున్నటువంటి దక్షిణాపథాన్నంతటినీ నిర్విఘ్నంగా పరిపాలించిన విజయనగర సామ్రాజ్యాన్ని అవతరింప జేశాడు. రెడ్డి రాజ్యాంగ వంశాలు ఈ మూడు శతాబ్దాలవ్యవధిలో కేవలం ఆయుధ సంపత్తిలోను రాజ్యాంగ నైపుణ్యతలోనెగాక, నిర్మాణాత్మక కృషి సాధన వలన కూడ తమ ప్రత్యేకతను ప్రపంచానికి వ్యక్తపర్చుకున్నారు. వారు తమిళనాడు ప్రాంతానికి కూడావెళ్లి, చిట్టిఅడవుల్ని నరికివేసి పర్వత ఆటవిక ప్రదేశాల్ని సాగులాయికీ అయిన భూములుగా మార్చి

వండలాడ గ్రామాల్ని నిర్మించి అభివృద్ధి లేకున్న ఆ ప్రాంతాల్ని ఒక ప్రత్యేక వలస ప్రదేశంగా చేశారు. కరువు నివారణకు ప్రధానమైన వ్యవసాయాభివృద్ధి పిలుపెంతో గ్రహించి, వండలాది చెరువుల్ని వేలాది బావుల్ని త్రవ్వించి గొప్ప నీటి వనరులను (రిజర్వాయిర్లను) ఏర్పాటు చేశారు. వారు పురాతన ఆనకట్టల్ని బాగుచేయించటమే కాకుండా నూతన ఆనకట్టల్ని నిర్మించారు కూడ. ఆధునిక శాస్త్రయుక్తంగా సర్ ఆర్థర్ కాటన్ వ్యవసాయానుకూలమైన నిర్మాణాల్ని సాధించిన పంథాలోనే వారు వ్యవసాయ ప్రాజెక్టులను శాస్త్రీయంగా అభివృద్ధి చేశారు. అయితే వారందరు కూడ ఒక బ్రహ్మాండమైన పొరపాటు చేశారు. అదే దినదినం పైబడివస్తున్న ఉత్తరాది సుహమ్మదీయుల విధిలేని వత్తిడిని ఎదుర్కునేటందుకు వెనుకటి గ్రామ ప్రజాపాలన పద్ధతిలోని కేంద్రీకృత సైనిక క్రమశిక్షణని అలక్ష్యం చేయటం – లేక నిరుత్సాహ పర్చటం. ఒకమారు గ్రామీణ ప్రజాపరిపాలనా జీవితం ఎప్పుడు పతనమైందో అప్పుడే వారి ఘన కార్యాల సాధన పతనమైంది. విజ్ఞానం వట్టిపోయింది. సుస్థిర పునాదులతో నిజంగా నిలబడి వున్న చైతన్య జీవితం నశించింది.

తమ ఆరు శతాబ్దాల పరిపాలనలో, రాజకీయ నాయకత్వంలో, సాంఘిక–ఆర్థిక రంగాలలో ఏ విధంగా ప్రవర్ధమానమయ్యే క్రమబద్ధమైన నిర్మాణ శక్తి ఇమిడి వుందో, ఎంతటి సాహిత్య పిపాస వుందో, లలితకళల మీద ఎంతటి శ్రద్ధ వుందో, ఆధునిక నవనాగరిక రాజ్యాంగంగా మార్చే సత్తా ఎంతటిదో వ్యక్తం చేసుకోగలిగారు. అదే సందర్భంలో భూమితో, వ్యవసాయంతో, తదితర రైతాంగ వ్యవహారాలతో, వృత్తి విద్యలతో ఎంతటి నిరంతర సంబంధం ఏర్పర్చుకోవాల్నో అంతా పెంచుకున్నారు. తమ సామ్రాజ్యాల పతనానంతరం, అభివృద్ధికరమైన పారంపర్య అనుకరణతో చూడిన, వ్యవసాయ పద్ధతులతో కొన్ని సారవంతమైన ప్రదేశాలలో, వ్యవసాయం చేసుకునేదానికి తిరిగి తయారుకావటం వారికి అంత కష్టమనిపించలేదు.

ఈ ఆరు శతాబ్దాల పర్యంతరం తమ నాయకులు వల్నాటిలో, దాని యుద్ధభూమిలో చూపించిన అద్భుత వీరత్వ పంథాలో, రైతాంగ

వంశాలు, వివిధ యుద్ధాల్లో తమ వీరుల ప్రత్యేకమైన వీరోచిత పాత్రల్ని స్మరించుకుని, ఆ భక్తి ప్రపత్తుల్ని వీరపూజ ద్వారా వ్యక్తంచేసుకుంటూ వచ్చారు. ఈ వీరపూజ వారిలో, పూర్వుల్లోని ఆత్మవిశ్వాసాన్ని వీరోచిత గుణగణాల్ని జొప్పించగల్గింది. అంతేకాక బ్రాహ్మణులచేత, పరిపాలకులుగా ప్రత్యేకింపచేయబడిన క్షత్రియుల వలె తమలో గూడ తమ పూర్వుల ధోరణిలో క్షాత్రాన్ని బహూకరించింది. ఆ పూజా సాంప్రదాయాలు ఈనాటికీ దక్షిణ భారత రైతాంగంలో ప్రతిబింబిస్తూనే వున్నయ్. అంతేకాదు. ఆ ఆత్మవిశ్వాస అనుకరణ కూడ స్థిరపడి వుంది. ఆనాటి ఆరు శతాబ్దాల దక్షిణ భారత పరిపాలనా సాంప్రదాయాలు ఇప్పటికీ రైతాంగ జనాల్ని పురిగొల్పుతున్నాయి. తిరిగి కోల్పోయిన రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించుకునేదానికి జనుపవలసిన మరో పోరాటం నిమిత్తం ఆ ఘట్టాలు ప్రోత్సహిస్తున్నయ్.

విజయనగర రైతుల తిరుగుబాట్లు :—

ఇటీవల చరిత్రని చూస్తే నిరంకుశాన్ని వ్యతిరేకించే దానికి రోమన్ ప్లెబియన్స్ ఏవిధంగానైతే బలహీన పడిన రాజ్యాన్నుంచి ప్రజా ప్రకోపితాన్ని సమీకరించుకునే వారో, అదేమాదిరి భారత రైతాంగం నిరంకుశాన్ని వ్యతిరేకించే దానికి సాధనగా పెట్టుకున్నట్లు మనకు తెలుస్తుంది. అటువంటి అసఖ్యాకమైన ఉదాహరణలలో 15వ శతాబ్దంలోని విజయనగర చక్రవర్తుల పరిపాలనలో జరిగిన సంఘటన ఒకటి. ఒక గ్రామ ప్రజలందరు కూడ తమ గ్రామాన్ని వదలిపెట్టి ఇతర సామ్రాజ్యంలో వలసదారుగా నివసిస్తున్నప్పుడు ఒకానొక విజయనగరచక్రవర్తి పదేపదే పాతసన్నుల వ్యవస్థ తొలగిస్తామని, స్థానిక ఉద్యోగుల దుష్ప్రవర్తన ఇక అరికడతామని బకాయి పడిన శిస్తులు చెల్లింపు మినహాయిస్తామని, కాబట్టి తిరిగి గ్రామానికి వెళ్ళవలసిందని వారికి నచ్చ చెప్పేదానికి తన వార్తాహరుల్ని పంపించాడు ఆ విధంగా గ్రామస్తులు తిరిగి వచ్చినపుడు చక్రవర్తికి—రైతులకు మధ్య కుదిరిన అంగీకార ముసాయిదాను ఒక రాతి మీద చెక్కించి బహిరంగ స్థలంలో పెట్టిన విషయాన్ని ఇప్పటికీ హైద్రాబాద్ సంస్థానంలో రాయచూరు జిల్లాలో చూడవచ్చు. (Third Dynasty of Vijayanagara Venkata Ramanaiah 241.)

గుంటూరు రైతుల తిరుగుబాటు :—

16వ శతాబ్దపు ఆఖరిదశాబ్దంలో ఒరంగల్ నవాబ్ చేత నియామితుడైన గవర్నర్ రుసులును సవాల్ చేస్తూ భరించరాని పన్నులవిధానాన్ని వ్యతిరేకిస్తూ గుంటూరు జిల్లా రైతాంగం తిరుగు బాటుచేసింది. "నాదిక" గ్రామ కాపురస్తుడైన నల్లమోతు సోమయ్య అనే ఒక ధైర్య సాహసాలు కలిగిన రైతు వీరుని నాయకత్వం క్రింద వారంతా నడిచారు. ఆయన నాగలి సమ్మెను నడిపి రైతులు తమభూములన్ని దున్నకుండా వుండేటట్లు జేయగలిగాడు. అంతేగాక వరంగల్ నవాబు దగ్గరకు రైతుయాత్రను జయప్రదంగా నడిపించాడు. తప్పలితంగా వేయబడినపన్నులు రద్దయినయ్. స్థానిక గవర్నర్ వెనక్కు వెళ్ళాడు. ఆయన చేసిన ఆ అమోఘసేవను గుర్తిస్తు రైతులు తమ ఇళ్ళలో జరుపుకునే ప్రతి శుభకార్యానికీ తొలి గౌరవ తాంబూలం సోమయ్య కుటుంబీకులకు ఇవ్వడానికి నిశ్చయించుకున్నారు.

అల్లా ఉద్దీన్ ధరల నిర్ణయాలకు, మార్కెట్టు నిబంధనలకు చంద్రగుప్త చక్రవర్తి పద్ధతులకు అట్టే తేడాలేదు. ఒకరు పురాతన భారత రాజ్యానికి చెందినా, మరొకరు మధ్యయుగ భారత రాజ్యానికిచెందినా, పై ఇద్దరుకూడా, బస్తీమార్కెట్లను గురించి ఆలోచించకుండా వుండి తమ అదనపు ధాన్యాల అమ్మకానికి తగిన విలువ ఇచ్చినట్లయితే మార్కెట్లలో ధాన్యాన్ని నిర్ణీత ధరలకు అమ్ముతామని చెప్పే రైతులు ఎవరైతే వున్నారో; వారిమీద వత్తిడి తేవడానికి, అభిలషించారు. అదేమాదిరి 17వ శతాబ్దంలో ఇంగ్లాండులో కూడ పెనాలిటీల బెడదను కల్పించి వారి ధాన్యాన్ని దోపిడీ చేసేటందుకు, చెప్పిన నిర్ణీత ధరలకు మించి అమ్మగూడదని, బస్తీ ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రైతుల మీద వత్తిడి పెట్టే దుర్భర విధానాలే అమలు జరుపబడినయ్—ఇప్పుడిక్కడ కూడ అమలులో వున్నయ్. అటువంటి దుర్భర విధానాలు ఒకప్పుడు, సర్వాధికార బలాన్ని దుర్వినియోగం చేసి, రైతుల మీద రుద్దారు, రాజులు. కానీ ఇప్పుడుకూడా అమలుజరుపటం సహించరానివిషయం. ఈ విధంగా చంద్రగుప్తుని కాలంనుంచి ఈనాటివరకూ ప్రభుత్వాలు బస్తీ ప్రజల కనుకూలంగా పక్షపాతం చూపిస్తూనే వున్నయ్.

అక్బర్ రైతు హక్కుల్ని స్థిర పర్చటానికి వారి హక్కులకు సంబంధించిన భోగట్టాను తయారు చేయటానికి కౌలుధరల్ని, భూమి శిస్తును నిర్ణయించటానికి పూనుకున్నాడు. అంతేకాక జాగీర్దార్ల హక్కుల్ని కుదించివేయటానికి, చౌకీదార్ల దుష్టశక్తిని అణచి వేయటానికి, అలా పెచ్చుమంది రైతులకు చక్రవర్తితో ప్రత్యక్షసంబంధాన్ని కల్పించటానికి కూడ పూనుకున్నాడు. ఈ సమస్యలన్నింటి పరిష్కారానికి ప్రముఖ భూశిస్తు నిర్ణేత, పాలనాదక్షుడు అయిన ఆర్థికమంత్రి రాజాతోడరమల్ అక్బరుకు ఎంతో తోడ్పడ్డాడు. ఆ తరువాత వచ్చిన మహమ్మదీయ పాలకులు అనుసరించిన దుర్భర విధానాల ఫలితంగా అక్బరు అమలు పెట్టిన విధానాలు తారుమారైపోయి దినదినానికి రైతులు కృంగిపోయి ఆ తాత్కాలిక విశ్రాంతినుంచి తిరిగి దౌర్భాగ్యస్థితికి దిగజారిపోయారు. వారిలో పెల్లుబికిన నిరుత్సాహంలోనుంచి సాయుధపాణులైన వ్యక్తులు సమీకరించబడిన అనంతరం భయంకర హింసాచర్యలకు దోహదమిచ్చే శక్తి ఉద్భవించింది. ఇప్పటి మన నిరాయుధ పరిస్థితితో పోల్చిచూస్తే అది ఎన్నో రెట్లు మెరుగనిపిస్తున్నట్లు తోస్తుంది. ఔరంగజేబు పరిపాలనలో ఇలాంటి రైతాంగ తిరుగుబాట్లతోనే కాలంగడిచింది. జహంగీర్ షాజహాన్ పరిపాలన కాలంలోకంటే, రైతాంగంమీద అంతులేని పన్నులను విధించి నికృష్ట పద్ధతుల్ని అనుసరించిన ఔరంగజేబ్ పరిపాలన ఏహ్యమైనదనటంలో సందేహంలేదు.

ఔరంగజేబ్‌మీద రైతాంగ తిరుగుబాట్లు :

మొగలాయి వంశీకులలో తుదివాడైన ఔరంగజేబు, హద్దు పద్దులు లేని విధంగా పరిపాలనలో బహిరంగంగా హిందూమత వ్యతిరేక పద్ధతుల్ని అనుసరించే కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశాడు. అతడు జిజియా (తలపన్ను) విధించటమేకాక యాత్రీకులమీద కూడ పన్ను విధించాడు. అంతేకాక మహమ్మదీయేతరుల్ని క్రూరంగా చంపించి ప్రజల్ని భయపెట్టి బలవంతంగా మహమ్మదీయులుగా మార్చటానికి పూనుకున్నాడు. ఈ విధమైన పరిపాలనమీద వారు హిందువులుగానీ, సిక్కులుగానీ మొత్తంమీద గంగ-

సింధుమైదానాలలో నివసిస్తున్న జాట్లు, మహారాష్ట్ర రైతాంగం, రాజ పుత్రులు వారి విశ్వాసపాత్రులైన రైతాంగం తిరుగుబాట్లు చేశారు.

అదృష్టవశాత్తు వారికి నాగరికత-సంస్కృతి కల్గిన బ్రాహ్మణ నాయకత్వ సహకారం లభించింది. పారంపర్య హక్కుతో నిలబడిన క్షత్రియుల సైనిక నాయకత్వం తోడైంది. సిక్కుల మతభక్తి, జాట్ల ధైర్య సాహసాలు, మహారాష్ట్రీల విజ్ఞానం, నిర్మాణ కౌశల్యం, యువక రక్తం ఈ మొదలైనవన్నీ కలసి మహా విప్లవానికి మద్దతిచ్చి రైతాంగానికి రక్షణ కల్పించినయ్. ఒక్కజాట్లు తప్ప మిగతావారంతా మత సంబంధమైన, సంస్థాన ప్రభు సంబంధమైన నాయకత్వాన నడువటానికి ఆమోదించారు. ఒక్కజాట్లు మాత్రమే స్వచ్ఛమైన రైతాంగ నాయకత్వాన్ని వరించారు. అయితే వీరంతాకూడా మధ్యయుగ పంథాని అనుసరించిన ఫలితంగా ఐరోపీయ మత హత్యాకాండకు తుల్యమైనవిధంగా పరిస్థితులు పరిణామంచెంది విప్లవం ఆ ధోరణిలో నడచింది.

ఔరంగజీబు అతితీవ్రంగా, అమితంగా అసభ్యంగా విప్లవాల్ని అణగగొట్టేందుకు, తనకున్న సర్వశక్తినీ దాదాపు తన హయాంలో సగం కాలమంతా వినియోగించి, వున్న సైనికబలాన్నంతటినీ ఉపయోగించి, పట్టణాలకు పట్టణాలనేదహిస్తూ దారుణమైన రక్తపాతాన్ని సాగించాడు. కానీ ఆ శ్రమంతా వృధా అయింది. తుదకు అతని మరణ సమయానికి సామ్రాజ్యాన్ని అరాజక, నిరుత్సాహ, నిస్పృహ, నిస్తబ్ధతలలో అట్టి పెట్టి పోయాడు. ఎందుకని ?

భారత రైతాంగ జనాలే అందుకు కారణ భూతులు. అద్భుతమైన వారి ధైర్యస్థైర్యాలు, అమోఘమైన వారి చిత్తస్థైర్యం అసామాన్యమైన వారి త్యాగాలు అక్కడక్కడ తిరుగుబాట్లకు దోహదం కల్పించి ఆ ఏటికాయేటికి సామ్రాజ్యంలో విస్తృత ప్రదేశాన మహావిప్లవానికి దోహదం కల్పించాయి. ఇంతకు ముందు సింధు దో ఆబ్‌లోని జాట్ రైతాంగంగా వున్న సిక్కులు పంజాబ్‌లో జాతీయ శక్తిగా, ఔరంగజీబ్ నిరంకుశ చర్యల ఫలితంగా, విజృంభించి ఒక మహాశక్తిగా పెంపొందారు. వారి

సైనిక నిర్మాణ పద్ధతికి, నూతన మత కట్టుబాటుకు ధన్యవాదాలు. మహారాజ్ ఛత్రపతి బిరుదు వహించిన మహారాష్ట్ర మహానాయకుడైన శివాజి నాయకత్వాన, మహారాష్ట్రులు అద్భుతమైన గెరిల్లా యుద్ధాన్ని, పశ్చిమ కనుమల్లోనూ, వెలుపలా, మధ్యభారత్‌లో దక్కను పీఠభూమిలో, జరిపి ప్రభుత్వ సైన్యాల్ని వాటి రక్షకదళాల్ని సహితం వత్తిడి పెట్టి, తాము యుద్ధం వలన పొందుతూవున్న నష్టాల్ని భర్తీ చేసుకునే నిమిత్తం "చౌతు" పన్ను వసూలు చేశారు. అంతటి సుసంఘటితమైన సైనిక బలం, ఉద్రేకోత్సాహాలు కలిగిన సామాన్య ప్రజానీకం, మెరుపు యుద్ధాలు చేయగలిగిన నిష్ణాతులవంటి నిర్భయ వీరులు ఉండబట్టి, చక్రవర్తి సైన్యాలు, వారి ఆకస్మిక భయంకర దాడుల్ని చూచి అప్పుడప్పుడు గజగజలాడటం కూడా కద్దు. అందుకే ఒక్కొకప్పుడు వారి నెదుర్కొవటం శత్రువుల కసాధ్య మనిపించేది. మహారాష్ట్రులు భక్తుల మత ప్రబోధంతో ఉత్తేజితులయ్యారు. అంతేకాక భక్త తుకారాం, భక్త రాందాసులవంటి, మహాత్ములు చేసే మతబోధలతో, భజన గీతాలతో చైతన్య వంతులయ్యారు. దీనికి తగినట్లుగా ఔరంగజేబ్ అనుసరించిన మత పాఠిక విధానాలు అగ్నిలో ఆజ్యం పోసినట్లయింది.

వారి శారీరక మానసిక శక్తులు కూడ విప్లవయుత చర్యలను ప్రోత్సహించినవి. తమ దుర్భర ఆర్థిక విధానం, తిరుగుబాటుకు దోహదం కల్పించింది. శివాజీ వంటి ఒక మహానాయకుడు. రామదాస్‌వంటి మరో మహాభక్తుడు, వారి నాయకులుగా లభించినపుడు, సుసంఘటిత నిర్మాణాత్మక సంస్థ వున్నపుడు, సమర్థనీయమైన మత సంబంధమైన కారణాలున్నపుడు, హిందువుల సాధారణ కోర్కెల కనుగుణ్యంగా వచ్చిన ఆ మహావిప్లవానికి, వారు తోడ్పడ్డారు. అదే మాదిరి కారణాల వలన మరికొన్ని తిరుగుబాట్లు, పంజాబ్‌లో శిక్కులచేత రాజపుతానాలో రాజపుత్రులచేత, దోఆబ్‌లో జాట్లచేత జరుపబడినవి.

జాట్ల తిరుగుబాట్లు :

ఒక శతాబ్దంపాటు బాహాటంగా జరిగిన అసంఖ్యాక సైతాంగ తిరుగుబాట్లన్నీ గంగామైదానంలో రాజపుతానాలో వున్న జాట్

రైతాంగ జనాలచేత జరిగినయ్. ప్రముఖ ఆధారాలతో ఔరంగజేబ్ చరిత్ర (5 భాగం) అనే, యదునాథ్ సర్కార్ చే వ్రాయబడిన గ్రంథంలో, సైనిక నిర్మాణంలో, నాయకత్వంలో, రాజకీయ ప్రజ్ఞలో, భారత రైతాంగానికున్న శక్తి సామర్థ్యాల్ని ఈ క్రింద కొన్ని పేరాలలో వివరించారు.

16 వ శతాబ్దపు ప్రారంభంనుండి మధుర, ఆలీఘర్ జిల్లాలలోని గ్రామికులు రైతులు జమీందార్లకు తుల్యమైన హోదాల్ని పెంచుకుని షాజహాన్‌కు పన్ను చెల్లించ నిరాకరించారు, 1660 సంవత్సరంలో మాత్రం వారు ఓడించబడ్డారు. (పే. 295)

సిన్‌సానీ కోటకు చెందిన రాజారాం, సోగార్ కోటకు చెందిన రామచంద్ర అనే ఇద్దరు నాయకుల అడుగుజాడల్లో తిరిగి వారు 1662 వ సంలో తిరుగబడ్డారు. వీరిద్దరూ "తమ ప్రజల్ని ముఠా సంఘాలుగా ఏర్పాటుచేసి ప్రత్యక్ష యుద్ధం చేయగలిగిన తరిఫీదు ఇచ్చారు. ప్రతి జాట్ రైతుకూడ కత్తి పట్టటంలో; సాముచేయటంలో నేర్పరి అయ్యాడు. వారు దళాలుగా మాత్రం విభజించబడి సైనికాధికారులకు వినయ విధేయతలు ప్రదర్శించే విధానాలు నేర్చుకున్నారు. ఎప్పుడు అవసరమొస్తే అప్పుడు యుద్ధానికి సిద్ధమయేట్లుగా, సదా ఆయుధపాణులై వుండే వారు. దట్టమైన అడవుల్లో కాల్బలానికి దుర్భేద్యమైన మట్టిగోడలతో అసంఖ్యాకంగా కోటల్ని నిర్మించుకున్నారు. ఇక అక్కడినుండి రాజ మార్గాలమీదకు అప్పుడప్పుడు మెరుపుదాడులు జరిపేవారు.

ఈ విధంగా రెండేండ్లపాటు రాజారాం బలాల్ని జయించలేక ప్రభుత్వబలాలు హతమైపోయాయి. తుదకు రాజపుత్రులు-తాము, సంయుక్తంగా ప్రభుత్వబలాల్ని ఎదుర్కొంటున్న ఒక యుద్ధంలో రాజారాం ఆకస్మిక దుస్సంఘటనవలన మరణించాడు.

అయితే ఆయన అనుచరులు ప్రభుత్వ బలాల్ని ఒకసంవత్సరంవరకు ముప్పు తిప్పలు పెడుతూనే వచ్చారు. ప్రభుత్వ బలాలచేత సిన్‌సాన్ కోట కూల్చ బడిన అనంతరం, తుట్ట తుదకు "జాట్లు తమ భూభాగంలోని ప్రతి

అంగుళాన్ని రక్షించుకునే నిమిత్తం సత మతమై పోరాడి 1500 ల మంది వీరుల్ని అందుకు పణంగా పెట్టారు". ఆ తరువాత "ఈ పర్వత ప్రజలు ప్రశాంతమైన వ్యవసాయక పద్ధతుల్ని అవలంబించారు."

వారి తదుపరినాయకుడు "భజ్జా"కుమారుడు, రాజారాం సోదరుడు అయిన "చురామన్" ఈరాజుకీ భారత్‌పూర్ ను పరిపాలిస్తున్న వంశాన్ని స్థాపించటంలో ఈయన విజయుడయ్యాడు. అవకాశాల్ని ఉపయోగించుకోవటంలో, సంఘాల్ని స్థాపించటంలో ఆయనకున్న తెలివి తేటలు అద్భుతమైనవి." "అతడికి ముందు పరిపాలించిన వారందరికంటే, చురామన్ బలాఢ్యుడేకాక, ధనవంతుడుకూడ. కేవలం తన సైనిక బలాన్ని పెంపొందించటమే గాకుండా ప్రత్యేక కాల్బలాన్ని ఫిరంగి దళాన్ని ఆ బలానికి జోడించాడు. తద్వారా రాజమార్గంలో పోతూవున్న, న్యాయ శాఖామాత్యుల్ని, రాష్ట్రాలనుంచి కేంద్రానికి పోతున్న ప్రభుత్వ ధనాన్ని, తదితర ప్రభుత్వ సంపదనీ అనేక మారులు దోచాడు" (పే. 302)

దీని వలన మనకర్థమౌతున్నదేమంటే, ఎడతెగని నిరంతర ఉద్యమాలు రాజకీయ భావాలు కలిగిన రైతాంగం నడిపారనీ, సైనిక నాయకత్వంలోనూ సంఘసంస్థాపనలోనూ వారు తగిన సమర్థత కలిగినవారనీ తేలుతుంది. ఈ విధంగా వారు చరిత్రలో ఒక చక్కని స్థానాన్ని సంపాదించి పెట్టారు.

అధికారానికి దూరమైన రైతాంగం :

జాట్లు మహారాష్ట్రులు ఉభయులుకూడా ఒక రాజ్య స్థాపన జేసే విషయంలో, రాజకీయాధికారాన్ని హస్తగతం చేసుకునే విషయంలో తమ ఆ కాంక్షను ప్రదర్శించారు. అంతేగాక, తమ రాజ్యస్థాపన నిమిత్తం లేక తమ సాంఘిక విధాన స్థిరీకరణ నిమిత్తం తమ అభీష్టాన్ని వ్యక్తపరిచారు. ఎప్పుడైతే వారు పురాతన మహాభారత కాలం నాటి రాజకీయ విద్యాలయ ఉద్బోధల్ని అనుకరించి వ్యవహరించారో అప్పుడు వారి దృక్పథం రాజరిక వ్యవస్థను అంటి పెట్టుకుని ఉండటం సహజం. అయితే దీనికి తోడువారు ఒక మంత్రి మండలితోపాటు మరొక పెద్దల సలహా

సంఘాన్ని కూడ జోడించి ధర్మశాస్త్ర చట్టపూర్వకంగా పరిపాలన జరుగటాన్ని వాంఛించారు. ఆ విధంగావారు సైతాంగ నాయకత్వంతో, మహారాష్ట్ర – భారతపూర్ సామ్రాజ్యాన్ని సాధించుకున్నారు.

సిక్కులు కూడా సకాలంలో తమ సామ్రాజ్యాన్ని నెలకొల్పారు. అభినందనీయుడైన గురుగోవిందసింగ్ విజ్ఞత పలన వారు మరో విధమైన విప్లవాత్మక ఆయుధాన్ని స్వీకరించారు. వారు తమ మనుష్యుల్నందర్ని సర్వకాల సర్వావస్థల్లోనూ యుద్ధానికి సిద్ధమయ్యే యోధాన యోధ సిపాయిలుగా తరిఫీదు చేసుకున్నారు. అలా సిక్కు జాతి అంతాశాశ్వత సైనిక వృత్తిని స్వీకరించేట్లు చేసుకున్నారు. వారు మహారాజ్ రంజిత్ సింగ్ అధ్వర్యాన తమ సామ్రాజ్యాన్ని స్థాపించుకుని వాయవ్య మూల నుంచి గంగాతీర ప్రజలమీదకు వచ్చేదండయాత్రల్ని నిలువరించే బ్రహ్మాండమైన ఘనకార్యాల సాధన భారాన్ని స్వీకరించారు. ఈ రోజుకు కూడా ఈ ప్రముఖ సైతాంగ జాతి చక్కని క్రమశిక్షణ, జాగృతి, సైనిక తత్వం కలిగినదిగా మనగలుగుతుంది.

ఒక విధంగా ఆ రోజుల్ని ఏవో కొన్ని నూతన రాజ్యాల స్థాపనను గురించి మాత్రమే కలలుగంటూ వైనందిన రాజకీయాల ప్రసక్తిని ప్రజలు మర్చిపోయారు. హక్కుల సాధన నిమిత్తమైన కార్యక్రమమేదీ చేపట్ట లేదనుకోవటం పొరపాటు. ఈ దిగువన తల పన్నును గురించి వారుచేసిన ప్రకటన చూడండి :—

"ఈ జిజియా పన్ను న్యాయ విరుద్ధం. పైగా జాతీయ సంపదని కొల్లగొట్టే ఒక సవతితల్లి ప్రేమభిక్ష. అంతేకాక ఇది ఒక హిందూస్థాన్ చట్టాల్ని ధిక్కరించి వ్యవస్థను తారుమారు జేసే విధానం. మహాఘనత వహించిన మీ పరిపాలనకాలంలో, అనేకమంది సామ్రాజ్యాన్ని వదలిపెట్టి పోతున్నారు. ఒకవైపున తలదాచుకునేందుకు స్థానంలేనప్పుడు మీప్రత్యక్ష దౌర్జన్య హింసాకాండవలన, ఆస్థుల ఆక్రమణవలన సస్యశ్యామల ప్రదేశాల్ని బంజర్లుగా వదిలేసి ఎక్కడికో పోవలసిన దౌర్భాగ్యం పట్టింది. మీ ఇనుప పాదాల క్రింద పౌరులు నలిగిపోతున్నారు. మీ సామ్రాజ్యంలోని ప్రతి

రాష్ట్ర సంపదంతా దోచుకోబడటంవలన వట్టిపోయింది. జనాభా సన్నగిల్లి పోతుంది. కష్టపరంపరలు పెరిగి పోతున్నాయి. తాను జుమ్మామసీదు ప్రార్థనలకు వెళ్తున్నపుడు, ఢిల్లీలోనూ పరిసర ప్రదేశాల్లోనూ వున్న ప్రజలు చట్టాన్ని ధిక్కరిస్తూ చేసిన పై ప్రకటనతో బ్రహ్మాండమైన ప్రదర్శన జరుపుకుంటూ ఔరంగజేబ్ వద్దకు వెళ్ళి మార్గమధ్యంలో కలుసుకున్న పుడు చక్రవర్తి ప్రదర్శకుల్ని సమాధానంగా కాల్చి చంపించాడు. ప్రభుత్వ ఏనుగులబెట్టి గుంపును పిసురెల్ల తొక్కించాడు. ఇదంతా 17 వ శతాబ్దపు భారత దేశపు మహోత్తిగుబాటుకు నిదర్శనమైన జాతీయ రాజకీయతత్వం.

స్వాతంత్ర్య సమరం :

1857-60 సం॥రాల మధ్య అన్ని ప్రాంతాల్లోనూ ప్రధమ భారత స్వాతంత్ర్య సమరం ప్రజ్వరిల్లుతున్న తరుణంలో రైతాంగం సముగ్రమైన వీరోచిత పాత్రను గ్రహించి, చక్కని సైనిక ప్రజ్ఞనిచూపి, యుద్ధాల్లో ప్రత్యేక ధైర్యసాహసాల్ని ప్రదర్శించి విజయాల్ని సాధించటమే కాకుండా విపరీతమైన కష్టనష్టాలకు గురిఅయ్యారు. కేవలం దేశభక్తితోనే ఆ ఆవేశాన్ని ప్రదర్శించారు. మీరట్ ప్రదేశంలోని రైతాంగం ఆ విప్లవంలో పాల్గొన్న కారణాన ఈ రోజుకు కూడా, ఆనాటి నేరాపరాధం క్రింద విధించబడిన కొన్ని దుర్భర జరిమానాల్ని చెల్లించుకో వలసిన దౌర్భాగ్యంతో కృంగిపోతున్నారు.

ఈ పోరాట సందర్భంలో అసంఖ్యాకమైన రైతాంగం రణరంగంలో తమకు తాముగానే పాల్గొనే నిమిత్తం తయారై తమ భూములిన్ని తది తర ఆస్థిపాస్థుల్ని స్థానిక భూస్వాముల భద్రతక్రింద సంరక్షణక్రింద పెట్టే విషయంలో ఏమాత్రం సంకోచించలేదు. ఇంతకుముందు అనేకమంది భూస్వాములు తమకుచేసిన అన్యాయాల్ని సైతం ఆ సందర్భంలో మర్చిపోయి స్వాతంత్ర్య సముపార్జనా పోరాటం నిమిత్తం, అది సమిష్టి బాధ్యతతోకూడిన కార్యక్రమంగా గుర్తించి వారితో కలిసి పోరాడారు. తుట్టతుదకు శత్రువులైన బ్రిటీషువారే జయించినపుడు పాపం వారి భూములిన్ని జమీందార్లు అన్యాయంగా ఆక్రమించుకుని తమ స్వంతమై నట్లుగా ప్రకటించుకుని వారిని భూకామందుల హక్కుకు దూరంచేశారు.

తమ స్వంతభూములు అన్యాక్రాంతమైనపుడు, ఇకను ఆ యజమానుల దయాదాక్షిణ్యాలపైన ఆధారపడి, కౌలుదార్లుగా బ్రతుకవలసివచ్చింది. ఇంతటి నికృష్టత్యాగాలకు వారు ఆహుతికావలసి వచ్చింది. బ్రిటీషువారి సహకారంతో వారి ఆస్థిపాస్థుల్ని తమవిగా ప్రకటించుకుని, రైతాంగానికి ద్రోహంచేసే విషయంలో, తాము ఘనకార్యం చేశామని గర్వపడే విషయంలో జమిందార్లు కొంచెమైనా సిగ్గుపడలేదు.

వారి దురదృష్టవశాత్తు జమీందార్లు ఫ్యూడల్ హద్దుల్ని మించలేక పోయినందున బ్రిటీషు ఆయుధాలముందు ఘనీభవించిన జమీందారీ రాయి పిండై పోయింది. అటువంటి దశలోకూడా, యావద్భారత ఋజు దృష్ట్యా రాజకీయ దృక్పథాన్ని, సాంస్కృతిక సాంప్రదాయాలరీత్యా ఐక్యతను పెంపొందించలేకపోయారు. కాక కనీసం ఇరవైయవ శతాబ్దంలో వచ్చిన సంయుక్త దేశభక్తియుత చైతన్యాన్ని గురించిగానీ, జాతియ వ్యాప్త మైన ఒక సంఘ వ్యవస్థాపనను గురించి గానీ ఆలోచించలేకపోయారు. తుదకు ఆ ఆకాంక్షనైనా ప్రదర్శించలేకపోయారు.

వ్యక్తిగతంగా కానీ సమిష్టిగా కానీ భారత రైతాంగం, ఏమహోన్నత పారంపర్య హక్కుల సంరక్షణ నిమిత్తం బ్రిటీషువారితో యుద్ధం చేయ సిద్ధమయ్యారో గుర్తించుకుంటేనే గాని ఆ పోరాటంలో రైతాంగం చేసిన త్యాగాల్ని అర్థం చేసుకోలేం. "ప్రభుత్వాలన్నీ అదృశ్యమైనప్పటికీ వారు తమ కుల లేక సంఘ సభ్యులతో రాజ్యాంగ కార్యకలాపాలు జయప్రదంగా నడిపించుకో గలిగిన స్థోమతతో తమ గ్రామ పరిపాలనా సంఘాల్ని నిర్మించుకున్నా"రని ఎలిఫెంట్ స్టోన్ చెప్పినట్లు వారు గ్రామ వృత్తి సంఘాల్లో అలాంటి ప్రధాన సభ్యులుగా వున్నారు.

భూములు రైతుల హక్కు భుక్తాలని మొగలాయీలు కూడా గుర్తించినట్లు అక్బరు ఔరంగజీబు వ్యవసాయదారుల వద్ద అవసరానికి డబ్బిచ్చి భూములు కొన్న ఉదంతాలే నిదర్శనంగా వున్నయ్.

అక్బరు ఉత్తరువు ప్రకారం రాజాతోడరమల్ ప్రవేశపెట్టిన రెవిన్యూ సెటిల్ మెంట్ రైతుల వ్యక్తిత్వాన్నిబట్టి నిర్ణయించబడింది గాని

జమిందార్లనుబట్టి గాని లేక గ్రామ తలమానికల్నిబట్టి గానీ జరుగలేదు. హోల్ట్ మెకంజీ రైతుల శాశ్వత హక్కుల్ని స్థిరపర్చాడంలో ఆశ్చర్యపడ వలసిందేమీ లేదు. "గ్రామ జమిందార్లు... భూముల్ని దురాగతంగా ఆక్రమించుకున్నవారు... తమకు బుద్ధిపుట్టినప్పుడు వాటిని రైతులకు అమ్ముకున్నారు; లేదా, తాకట్టుపెట్టారు. మామూలుగా చెల్లించవలసిన అద్దెను చెల్లిస్తూ చాలాకాలంపాటు భూముల్ని సాగుచేసుకునే హక్కు పొందివున్నపుడు గానీ లేక ఏవో ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా భూమిని తమ స్వాధీనంలో అట్టిపెట్టుకున్నపుడు గానీ, కొన్ని కొన్ని సందర్భాలలో దిగువ తరగతి వ్యవసాయదార్లకు సైతం వారు లొంగి వుండవలసివచ్చేది. గ్రామ జమీందార్ల భూకామందు అధికారాన్ని అప్పుడప్పుడు రైతాంగ దౌర్జన్యం సవాల్ చేస్తూ వుండేది. ఎందుకంటే, రైతు లేప్పుడైనా ప్రవాసానికి వెళ్ళినపుడు లేదా మరింకే కారణాల వలననైనా తమ భూమితో తనుకున్న సాన్నిహిత్య సంబంధాన్ని సుదీర్ఘకాలం కోల్పోయినపుడు, తమ తాత ముత్తాతల నుంచీ తమకు దానితో వున్న హక్కు భుక్త సంబంధం, మరొకరి హస్తగతమైనట్లు కనిపిస్తుంటే, తిరిగి స్వాధీనం నిమిత్తం అలాంటి దౌర్జన్యం జరుగటం సహజం" అని అతడు పరిశీలించి వ్రాశాడు.

బ్రిటీషువారు దీనినంతా తారుమారు చేయటానికి వచ్చారు. తమ రాజకీయ లక్ష్యాల్ని కాపాడే తొత్తులుగా, ఇంగ్లీషు భూస్వాముల ప్రతిబింబాలుగా వారు మన తాలూకాదార్లని గుర్తించారు. అయితే ఈ తాలూకాదార్లమీదకూడా ఆధారపడటం సబబుకాదని వారు గుర్తించుకున్నపుడు లార్డు డల్హౌసి ఈ విధంగా తీర్పిచ్చాడు. "ప్రతి గ్రామంలో కూడా భూమి నిజంగా ఎవరి స్వాధీనం క్రింద వుందో వారి పరంగా సెటిల్ మెంట్ జరుగాలి. అయితే మామూలుగా గానీ లేక పరోక్షంగా గానీ భూమిని స్వాధీనంలో పెట్టుకున్నవారి ఆస్థి హక్కును గుర్తించకుండా వారితో వ్యవహారం చేయటం సాధ్యం కాదు."

ఈ విధంగా సంయుక్త రాష్ట్రాల రైతాంగం తమ పారంపర్య హక్కుల సంక్రమణలో, స్వాధీనాలతో తిరిగి కోలుకుంటున్నపుడు

భూ కామందుల పెత్తనం రాజకీయ వ్యవస్థను స్థిరీకరిస్తుంది అనే విశ్వాసం బ్రిటీషు వారు తొలగించుకుంటున్నారు. రైతాంగ మిత్రుడు కానటు వంటి లార్డుకానింగ్ సైతం ఆ విషయాన్ని ఇలా ఆమోదించాల్సి వచ్చింది. "న్యాయానికి ఈనాడు తాలూకాదార్ల దగ్గరినుంచి గుంజ బడుతున్న గ్రామాలు గానీ భూములు గానీ వీరు ఒకప్పుడు అక్రమంగా దౌర్జన్యంగా సంక్రమింప చేసుకున్నట్టివే"!

సహజంగా బ్రిటీషువారు సంయుక్త రాష్ట్రాల రైతుల కృతజ్ఞత వుంటుందని ఊహించారు. ఒకప్పుడు తాలూకాదార్లచేత బలవంతంగా గుంజుకోబడిన భూములన్ని తిరిగి రైతులకు సంక్రమించేటట్లు చేయటం వలన జాతీయులకు రైతాంగం వెన్నుపోటు పొడిచి, తమ నూతన పరిపాలనా విధానాన్ని శిరసావహించి, తమ పక్షంగా ఉంటారని ఆశించారు.

"మొట్టమొదట అయోధ్య ప్రాంతంలో విప్లవ బీజాలు మొలక లెత్తినపుడు బ్రిటీషు ప్రభుత్వంచేత మన్ననలు పొందిన గ్రామీణ రైతాంగానికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థని తారుమారు చేయగలిగిన శక్తి సామర్థ్యాలు గల భూస్వాములన్ని త్రోసి రాజనిపించే వారి వంశపారంపర్య హక్కు ప్రకారంగా భూమి సంక్రమించేటట్లు చేశాం కాబట్టి, వారి తోడ్పాటే మనకు ముఖ్యమని భావించాం కాబట్టి, వారు ఈ సందర్భంలో ప్రభుత్వానికి అండగా వుంటారని ఊహించటం జరిగింది. అయితే అనుకున్నట్లు మాత్రం జరుగ లేదనేచెప్పాలి. తనకంత సహాయపడిన ప్రభుత్వానికి ఏ ఒక రైతు విశ్వాస పాత్రుడుగా వుండే ధైర్యాన్ని ప్రదర్శించ లేకపోయినట్లు నాకు అందిన సమాచారాన్ని బట్టి అర్థమౌతుంది." అని లార్డుకానింగ్ 1858 లో పరిశీలించి వ్రాశాడు.

మరోవైపున రైతాంగం ఆ స్వాతంత్ర్యయుద్ధాన్ని సమిష్టి బాధ్యతగా స్వీకరించారు. "మనకు వ్యతిరేకంగా వ్యవహరించిన వ్యక్తులకు సంబంధించిన ఆస్థిపాస్తుల్ని, అనుభూతులైన వారికి యోగ్యత కల్గినవారికి బహూకరించే టందుకు, ఇంకా మరికొన్ని ఇతర కారణాలవలన, భారీఎత్తున స్వాధీనంచేసు కోవాల్సివుంది." అని బ్రిటీషువారు సహజంగా నిర్ణయించుకున్నారు.

"అయోధ్యప్రజలకు గవర్నర్ జనరల్ జారీచేసే ఉత్తరువు ఏమంటే, రాష్ట్రంలోని భూఖండాలమీద వ్యక్తులకున్న హక్కుని బ్రిటీషు ప్రభుత్వం స్వాధీనం చేసుకుని తదుపరి దానికి ఉచిత మనుకున్నరీతిని అది వ్యవహరించగలదు."

ఫలితం ఏమంటే రైతాంగవర్గం అణగారిపోయింది. ధీమాదార్లు దొంగలు అయిన తాలుకాదార్లు తలలెత్తారు. ఒక సంవత్సరం గిర్రున తిరిగొచ్చేలోపల "హక్కులు గుంజుకోబడినయ్. లేదా, కుదించబడినయ్. రైతులు పూర్తిగా తాలూకాదార్ల పెత్తనం క్రింద ప్రమగ్గవలసవచ్చింది. అంతేగాక అన్నివిధాలైన బాధ్యతలకు, గాడిద చాకిరీకి దోపిడీకి గురి కావలసివచ్చింది."

ఆ ప్రథమ ప్రపంచ సంగ్రామంలో తాలూకాదార్లతో కలిసి సమిష్టిబాధ్యతను నిర్వహించినందుకు ఇంత దారుణమూల్యాన్ని చెల్లించుకోవాల్సి వచ్చింది రైతాంగం. అదేమాదిరి బ్రిటీషువారికి వ్యతిరేకంగా నడిపిన తిరుగుబాటులో ఏమాత్రం విశ్వాసంలేని తాలూకాదారులు పరాయి ప్రభుత్వానికి అడుగులకు మడుగులొత్తే తొత్తులుగా తయారయ్యారు. స్వాతంత్ర్యానంతరం యు. యస్. ఎ.లో "క్రాంవెల్ యెుమెన్స్" విప్లవం వచ్చిన తరువాత ఇంగ్లాండులో జరిగిన సంఘటనతో; 1917 రష్యా విప్లవం, 1920-21 ప్రతివిప్లవం అనంతరం యు. యస్. యస్. ఆర్.లో జరిగిన సంఘటనలతో పోల్చిచూస్తే ఇది దుర్భరంగా గోచరించటం లేదా? ఎప్పుడైనా ఎక్కడైనా సరే రైతాంగం ఏ విప్లవంలోకైనా తమ స్వంత నాయకత్వం లేకుండా, ఆశయ స్థిరత్వం లేకుండా, రాజకీయ లక్ష్యాలు స్థిరపర్చుకోకుండా, తదితర వర్గ నాయకత్వం క్రింద నడిచినప్పుడు, విప్లవానంతర సత్ఫలితాల్ని పొందే విషయంలో సంయుక్తంగా మోసం చేయబడ్డారు లేదా విప్లవ విఘాతమైతే నీచమైన నేరస్తులకంటే హీనంగా చూడబడ్డారు.

సంతాలుల విప్లవం :

తరువాత 1855–73 మధ్యకాలంలో సంతాల్‌లో, బెంగాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. ఈమారు కేవలం బ్రిటీషువారిమీదనే కాదు;

అనేక తరాల నుంచి పారంపర్య హక్కును అనుభవిస్తూ, తమ స్వంతమనే ఆశతో భూసాగు చేసుకుంటున్న రైతుల్ని అన్యాయం జేసి మోసం జేసి భూమిమీద ఊహించరాని అధికారాలతో పెత్తనం చెలాయిస్తున్న జమీందార్లమీద; బాకీలు ఇవ్వనందుకు రైతుల్ని జైలులో పెట్టే అధికారాల్ని పొంది నానా విధాల హింసిస్తున్న పెట్టుబడిదార్లమీద; వీరందరికి మద్దతిస్తూ నిరంకుశంగా ప్రవర్తిస్తున్న తదితర ఉద్యోగస్తులమీద కూడా ఈ తిరుగు బాట్లు నడిచాయి. తమ పూర్వులు సంపాదించిపెట్టిన ఇల్లు వాకిలి పొలమూ పుట్రా చెట్టు చేమ యావత్తూ కూడ దుర్భరమైన "బాకీలు చెల్లించలేదు- పన్నులు కట్టలేదు" అనే నేరం క్రింద, వదలిపెట్టి దిక్కులేని పశువు లౌతారని వారెన్నడూ ఊహించుకోలేదు; కానీ, అది జరిగింది.

సుసంఘటితుడు కాకపోయినా, ఆత్మగౌరవం స్వాభిమానం కలిగిన భారత రైతు తన పశువుల్ని ఇతరులు హరించేదానికి, ఆస్థిని స్వాధీన పర్చుకునేదానికి, పచ్చపచ్చగా పెరిగి కళకళలాడుతున్న పైరుల్ని భుక్తం చేసుకునేదానికి బ్రిటీషు ప్రభుత్వం జమీందార్లకిచ్చిన అధికారాలకు ఏనాడూ బుద్ధిపూర్వకంగా, తన హక్కుల్ని పణంగాపెట్టేదానికి సిద్ధంగా లేడు; కానీ, ఆనాడు ఎదంతా బలవంతాన జరుగుతూనే వుంది. కాబట్టి బ్రిటీషు ప్రభుత్వం తన సన్నిహితులైన జమీందార్ల పెట్టుబడిదార్ల ద్వారా తమమీద రుద్దిన అన్యాయ–అక్రమ–అవినీతికర విధానాలపై తిరుగుబాటు చేశారు.

"ప్రత్యేకంగా పాట్నా జిల్లాలో తప్పుడు కొలతల్ని నిరోధించే దానికి, అక్రమ పన్నుల్ని అరికట్టేదానికి, అన్యాయపు కౌళ్ళను చెల్లించే దానికి అనుకూలంగా చేయబడిన ఉత్తరువుల్ని తొలగించుకునేదానికి ప్రత్యేకంగా రైతాంగం తమకు తామై ఒక చక్కని సంఘాన్ని స్థాపించుకున్నారు." "తమకు న్యాయమనితోచినదానికి మించి చెల్లించ వలసిన అవసరం లేదనే ఆశయంతో తూర్పు బెంగాల్ రైతులు సమీకరించబడ్డారు."

వ్యాపారస్తుల కుతంత్రాల్ని, ఉద్యోగస్తుల జులుంని అరికట్టి ప్రజలకు రక్షణ కల్పించే నిమిత్తం ప్రత్యేకంగా భగవంతుని ఆశీర్వాదాలు

పొందామని చెప్పుకునే ఇద్దరు సోదరుల నాయకత్వం లభించింది సంతాల్ ప్రజలకు. వీరిద్దరికీ సహకారంగా 35000 మంది సంతాలులు ఒక సంఘంగా ఏర్పడ్డారు. వారికి అలవాటులో వున్న విల్లు, అంబులు, గొడ్డళ్లు, కత్తులు ఆయుధాలుగా ధరించి; అక్కడి నుంచి తమను దోపిడీదార్లనుంచి రక్షించమని గవర్నర్ కు నివేదించుకునే నిమిత్తం కలకత్తాకు కాలినడకన బయలు దేరారు. కానీ ఒక ప్రభుత్వోద్యోగి వారిని ముందుకు సాగకుండా 7–7–1855 తేదీన మార్గమధ్యంలో నిరోధించి హింసాచర్యలకు వారు పూనుకునేట్లు రెచ్చగొట్టాడు. ఇలా బ్రిటీషువారి చేతుల్లో నిర్దాక్షిణ్యంగా ఊచకోతకు ఆహుతి అయిపోయినవారి తిరుగుబాటు ప్రారంభమైంది. నిరపరాధుల్ని త్వరపడి రెచ్చగొట్టి తొట్టతొలుత చెయ్యిచేసుకున్న బ్రిటీషు ఉద్యోగులు కొందరు "అది యుద్ధం కాదు; బలిస్వీకారం. అడవిలో వున్న ఏ గ్రామం నుంచైనా పొగ వస్తున్నట్లు కనిపిస్తే మేం తక్షణం అక్కడికి వెళ్లేటందుకు ఉత్తరువులు మా కివ్వబడినయ్. స్థానిక మాజిస్ట్రేట్ కూడా మాతో వస్తుండేవాడు. నేను నా సిపాయిలతో గ్రామాల్ని చుట్టముట్టేవాడిని. మాజిస్ట్రేట్ తిరుగుబాటుదార్లని లొంగిపోవలసిందిగా హెచ్చరించేవాడు" అని ఆమోదించారు. అంతటి అన్యాయ అక్రమాలతో కూడిన ఉత్తరువుకు సంతాలులకు తెలిసిన జవాబు ఒకటే ఒకటి వుండేది. అదే ఎదురుతిరగటం. అంతటితో కాల్పులు సాగించి పట్టపగలు అమాయక-అభాగ్యుల రక్తాన్ని కండ్లచూచేవారు ఉద్యోగులు.

సంతాలులు తమకున్న ప్రత్యేక సైనికశిక్షణతో ధైర్యసాహసాలతో బ్రిటీషు తుపాకీగుండ్ల పరంపరల్ని నిశ్చితంగా, నిర్భయంగా నిలుచున్న పాటిగానే ఎదుర్కునేవారు. పాపం ఆ తిరుగుబాట్లన్నీ పౌరంగజేబు అనుసరించిన నికృష్ట పద్ధతులతో కాకపోయినా, అందుకేమీ తీసిపోని క్రూరత్వాన్ని, కాఠిన్యాన్ని ప్రదర్శించినందున అణగిపోయినయ్.

స్వాతంత్ర్య యుద్ధానికి తీరని ద్రోహంచేసిన బెంగాల్ జమీందార్ల మీద ఎంత మక్కువ ప్రభుత్వానికివున్నా రైతులకు లొంగి, భూస్వామ్య దోపిడీని అరికట్టి, రైతులు పోగొట్టుకున్న భూహక్కును కల్గించే నిమిత్తం తిరిగి బెంగాల్ టెనెన్సీయాక్టు ప్రవేశపెట్టక తప్పిందికాదు.

మహారాష్ట్ర రైతాంగ చైతన్యం :

ఒకేతరంలో అలాటి సాధక బాధకాలతో సతమతమౌతున్న మహారాష్ట్ర రైతాంగం పెట్టుబడిదార్ల దోపిడీమీదకు తిరుగబడ్డారు. ఏ పెట్టుబడిదారుడైనా నిర్దాక్షిణ్యంగా తమకు అప్పుపడిన రైతుని కోర్టు కీడ్చి జైలుకు పంపేదానికి అధికారాన్ని సంక్రమింపజేసిన నూతన చట్టానికి ఏమాత్రం విధేయత చూపలేదురైతులు. ఆ విధంగా వారు తిరుగబడి, పెట్టుబడిదార్ల ఇళ్ళు తగులబెట్టి వారి ఇతర సొత్తునంతా నాశనంచేసి దిట్టమైన పెట్టుబడీ దోపిడీదార్లను చంపటమేకాక, వారికి మద్దతిస్తున్న ప్రభుత్వ దోపిడీ ఉద్యోగస్తుల్ని సైతం హతమార్చారు.

1871–75 బొంబాయి రైతాంగ తిరుగుబాట్లు :

ఈ తిరుగుబాట్లు చక్కని వ్యూహా ప్రణాళికతో జరుగలేదు సరికదా అవి రాష్ట్ర వ్యాప్తంగానైనా జరుగలేదు. కైరా, అహమ్మద్‌నగర్, పూనా మొదలైన జిల్లాలలో ఒకదాని కొకటి సంబంధంలేకుండా చెదురు చెదురుగా ఈ తిరుగుబాట్లు సంభవించినయ్. రైతులు తమ లక్ష్యాన్ని ప్రభుత్వంవైపే కాకుండా కేవలం పెట్టుబడిదార్లమీదనే కేంద్రీకరించారు. ఒక్కొక్కప్పుడు గ్రామాలకు గ్రామాలే తిరుగబడినప్పుడు కూడా, కేవలం ఒక్క మార్వాడీ పెట్టుబడిదార్లమీద తప్ప తదితరులమీద దృష్టి పెట్టుకోలేదు. సాధారణంగా, "ఈ తిరుగుబాటుదార్ల అభిప్రాయం, తమమీద అప్పుదార్లు పొందివున్న డిక్రీల్ని, తమను బంధించినబాండ్లను తగులబెట్టటం, ప్రధానంగా పెట్టుకున్నారు. ఎప్పుడైనా తిరుగుబాటుదార్లకు ఇవిగనుక ప్రశాంతంగా పెట్టుబడిదార్లు అప్పగించినట్లయితే, ఇక తరువాత ఏమీ జరిగేదికాదు. అలాగాక, పెట్టుబడిదారు అవియివ్వ నిరాకరించిన పక్షంలో లేక తలుపులు రక్షణకోసరం వేసుకున్నపుడు ఆ కాగితాలు తమకు స్వాధీనంచేసే నిమిత్తం అతడ్ని భయపెట్టే దౌర్జన్యం జరిగేది."

తిరిగి బ్రిటీషు పెనుభూతం పైబడి వచ్చివారిని అణగగొట్టేది. అయినప్పటికీ వారి కష్టాల్ని తొలగించటంలో కొంతలో కొంతైనా శ్రద్ధ తీసుకోక తప్పేదికాదు. దక్కను వ్యవసాయదార్ల విముక్తిచట్టం చేసేంత వరకూ, అందులో మహారాష్ట్ర రైతాంగాన్ని పన్నులు చెల్లించలేని

పరిస్థితిలో నిర్బంధించకూడదనే ఒక మినహాయింపు సివిల్ ప్రొసీజర్ కోడ్‌తో సంబంధం లేకుండా చేసేంతవరకు ఆ ఉద్యమాలు సాగినయ్. అది ఆ పరిస్థితుల్లో ఒక చక్కని ఉపులుబాటే !

పంజాబ్ అసంతృప్తి :

బాకీలు యివ్వలేక పోయిన నెపంతో బస్తీ పెట్టుబడి దార్లకు భూముల్ని భుక్తం చేసే కార్యక్రమం అలాగే సాగిపోయే పక్షంలో తిరుగుబాటు చేస్తామని పంజాబ్ రైతాంగం కూడా బెదరిస్తూ ఆందోళన ప్రారంభించింది. అందుకని బెంగాల్-మహారాష్ట్ర తిరుగుబాట్లను అతి కష్టంగా ఎదుర్కున్న తరువాత, ఆ అనుభవాలు పొందిన బ్రిటీషు ప్రభుత్వం యుద్ధపిపాస నై పుణ్యత కలిగిన సిక్కులతో కోరి శాశ్వత విరోధం పెట్టుకునే దానికి సిద్ధంగాలేదు. మరో విప్లవం పంజాబ్‌లో కూడా రాకుండా తీసుకోదగు తక్షణ చర్యలు పరిష్కార మార్గాలేమిటో ఆలోచించ మొదలు పెట్టింది. వ్యవసాయదారులు కాని వారికి భూములు సంక్రమించకుండా వుండేటందుకు పంజాబ్ లాండ్ ఎలిమినేషన్ చట్టాన్ని అమలులోనికి తేవటానికి ప్రభుత్వం తహతహలాడింది.

దక్షిణ ఇండియాలో ఆందోళన :

అదే మాదిరి కృష్ణా గోదావరి డెల్టా రైతాంగం, కర్నాటక-రాయలసీమ రైతాంగం 19 వ శతాబ్ది ప్రారంభం నుంచి అనేక మార్లు ఆకాశ మంటుతున్న భూశిస్తు విధానానికి నిరసనగా, తరహాలవారీ పన్నులు వసూలుచేసే పద్ధతికి విరుద్ధంగా, తిరుగుబాట్లు జరిపారు. మద్రాసు టార్చ్‌రు యాక్టుకు భిన్నంగా జి. లక్ష్మీనర్సు చెట్టిగారు ఒక చక్కని రాజ్యాంగయుతమైన ఆందోళనని లేవదీశాడు. ఫలితంగా దాన్ని మూలనపెట్టించాడు. తద్వారా దక్షిణ భారత రైతాంగాన్ని పన్నులు చెల్లించలేకున్నందుకు అంతులేకుండా నిర్దాక్షిణ్యంగా పెట్టే బాధల నుంచి విముక్తి కలిగించాడు. దక్షిణ భారత రైతాంగం తమ పూజ్యుల సత్యాగ్రహ పంథాని భూముల్ని గ్రామాల్ని వదలిపెట్టటం ద్వారా పునరుద్ధరించారు. (1936లో 'లోహా' రైతులు ఆ పద్ధతిని అనుసరించికొద్ది పాటి విజయాన్ని సాధించారు) అవసరమనుకుంటే వారు పరిసర సంస్థానా

లకుగానీ బ్రిటీషుజిల్లాలకుగానీ లేచిపోయేవారు. రైతాంగంలోవున్న గొప్ప ఐక్యత వలన గానీ లేక ఆనాటి కృంగదీసే పన్నులభారంవలన గానీ వారి ఇళ్ళనుగానివారి భూముల్నిగాని ఇతరులు ఎవ్వరూ కూడ ఆక్రమించుకోవటం తెలివి తక్కువనిపించేది. తుదకు ప్రభుత్వమే దిగివచ్చి పన్నులభారం తగ్గించే హామీనిచ్చి, ఒడంబడికలు కుదుర్చుకుని ఆతరువాత గ్రామాలకు ఆహ్వానించి భూములలో తిరిగి ప్రవేశించే ఏర్పాట్లకు బాధ్యత తీసుకోవలసి వచ్చేది.

భారత జాతీయ కాంగ్రెస్ వాటా :

20 వ శతాబ్ద ప్రారంభంలో భారత జాతీయ కాంగ్రెస్ అణగారిపోయిన రైతాంగాశయాలకు ప్రాతినిధ్యం పుచ్చుకుంది. సమిష్టి సమస్య అయిన భారత జాతీయ స్వాతంత్ర్య సముపార్జన, సామ్రాజ్య వ్యతిరేక ధోరణితోపాటు, అది ప్రతిపోరాటంలోనికీ రాజకీయ ప్రాముఖ్యతను ప్రవేశపెట్టి, నూతన పెట్టుబడిదార్లు నెత్తినరుద్దేయాంత్రిక ధోరణికి విరుద్ధంగా రైతాంగం చేయవలసిన ఆందోళనకు నాయకత్వం స్వీకరించింది. జాతీయత వారి 'డైనమో'గా, ఆర్థిక వత్తిడి వారి 'ప్రొపెల్లర్సు'గా, నికృష్ట కూలి పద్ధతికి విరుద్ధంగా ఇండియాలోనూ, బ్రిటీషు సామ్రాజ్యంలోనూ వున్న ఐరోపీయ తోట యజమానుల దోపిడీకి నిరసనగా దేశ వ్యాప్తంగా ఉద్యమాలునడిపించింది. ఆ రాజకీయ చైతన్యత, సంఘబలం, ఇవి రెండూ కూడ, ఆర్థిక ఇక్కట్లులకు జోడించబడినందున భారత రైతాంగానికి భావిభాగ్యోదయ విజయ కిరణాలు సోకుతున్నాయి. తోటల కూలీలకు 'ఇండెంచర్' విధానం రద్దయింది. కొంత లాభం కలిగింది. గత శతాబ్దం ప్రస్తుత శతాబ్దంలో కూడ మలబారులో అనేక ఉద్యమాలు నడిచినయ్. అవి కుల తిరుగుబాట్లుగా పోరపాటుగా భావించటం జరిగింది. స్థానిక భూస్వాముల ఎదురులేని దోపిడీ క్రింద పీల్చిపిప్పి చేయబడిన వారి ఆర్థిక రాజకీయ విధానాలు అందుకు మూల కారణాలుగాని మరింకొకటి కాదు. కుల నాయకులకు ఈ ప్రధాన విషయాన్ని స్వార్థానికి ఉపయోగించుకునే ఒక తత్వం అక్కడ ప్రబలి వుండకపోలేదు. 'మొపిల్లా' (ముస్లిం) రైతులు చేసిన త్యాగాలకు ధన్యవాదాలు. ఎందుకంటే మద్రాసు ప్రభుత్వం విధిలేక "మలబార్ కౌనెన్సీ యాక్టు" అమలు జరుపవలసి వచ్చింది. రైతాంగంలోని అధిక సంఖ్యా

కుల శాశ్వత కౌలు హక్కుల్ని ఇది కాపాడిందనటంలో ఏ మాత్రం సందేహం లేదు.

రైతాంగ సత్యాగ్రహం—గాంధీజీ :

1916 వ సంవత్సరంలో భారత రాజకీయ—ఆర్థిక వేదికమీదకు మహాత్మా గాంధీ రావటంతో రైతాంగ పోరాటాల్లోకి సుస్పష్టమైన ఒక సరికొత్త రాజకీయ విప్లవ తత్వం చొచ్చుకుని వచ్చింది. బీహార్‌లోని చంప్రాన్ రైతాంగానికి, గుజరాత్‌లోని ఖైరా కృషీవలులకు వారు బాహాటంగా, చక్కగా, అహింసాత్మకంగా, సజీవ రాజకీయ ధోరణితో; నీలితోటల యజమానులు, పన్ను వసూలుచేసే బృందం చూపే అన్యాయం మీద తిరుగుబాటు చేస్తూ నడిపే పోరాటాలకు ఆయన సత్యాగ్రహం అనే నూతన ఆయుధానికి వున్న శక్తిని జోడించి. ఆ పోరాటాల ప్రాశస్త్యాన్ని నిలబెట్టాడు. ఆయన మొట్టమొదటగా రైతుల సాధక బాధకాలకు సంబంధించిన, ప్రముఖ కారణాల గురించిన భోగట్టా సేకరించే పద్ధతిని ప్రారంభించి, తరువాత వాటిని క్రమపద్ధతిలో పెట్టి తక్షణ అత్యవసర కోర్కెల్ని-సమస్యల్ని, అర్థం చేసుకునేటట్లుగానే కాక, అంతర్గత స్వయంపోషకత్వం-ఆర్థిక సంబంధమైన సంకటం, ఒకవేళ అధికార్ల ధృక్పథాన్ని మార్చే పోరాటం సుదీర్ఘమైనట్లయితే, దుర్భరమైన జైలు శిక్షలు అనుభవించవలసివస్తే, ఇంకా ఇతర విధాలైన సామ్రాజ్యవాద దుష్టశక్తుల్ని ఎదుర్కోవలసివస్తే- తమ కాళ్ళమీద తాము నిలబడగలగిన స్థైర్యత నిమిత్తం, అలాంటి తర్ఫీదు ఇచ్చాడు. తక్షణం పరిష్కృతం కావలసిన అత్యవసర కనీస కోర్కెల్ని తీర్చి సంతృప్తిపర్చవలసిన విషయం ఏదైనా వుంటే దాన్ని, రైతులకు ఆయన "ధర్మమని" లేక "సాంఘిక న్యాయ"మని ఉద్బోధించాడు. అధికార్లు ఈ 'ధర్మ' రీత్యా తమ పవిత్ర కనీస కోర్కెల్ని తీర్చటానికిగాను వారిని రైతులు ఒత్తిడిపెట్టేందుకు ఇది తోడ్పడింది. ధర్మబద్ధంగా నిర్వచించబడిన ఈ ఉత్సాహపూరితమైన ప్రబోధం వారి అన్యాయ అక్రమాలమీద తిరుగబడేటందుకు, అలా తమ కష్టాల్ని తగ్గించుకునేందుకు వారు వెనుకటినుంచీ అనుసరిస్తున్న హింసాత్మక పోరాట పంథాలను తొలగించేటందుకు రైతులకు ఇదొక మందుగా

ఉపయోగపడింది. తమ లక్ష్యం ఎడల చిత్తశుద్ధి కలిగి నిర్భయంగా నిర్మొగమాటంగా శత్రువుల్ని ఎదుర్కుంటూ రైతులు 'ధర్మ' సంరక్షకులుగా ముందుకుపోయేందుకు, ధర్మరీత్యా తమ అధికారాన్ని, విధిని; వ్యతిరేకులు ఏ విధంగా వ్యవహారంలో అమలు పెట్టవలసివుందో తెలియజేశారు. తమకు తాము సహాయపడటం వలన బూర్జువా తరగతి ఎలా పరోక్షంగా సమాజానికి సహాయపడుతుందని కార్ల్‌మార్క్స్ బుజువు చేస్తున్నాడో, డెం చారిత్రక సత్యాల ననుసరించి ధనికవాదులకు తామే వారసులమని వాదించే కార్మిక ప్రదర్శనలలో నూతన శక్తిని ఏ విధంగానైతే మార్క్స్ కలిగించాడో, అదేమాదిరి మహాత్మా గాంధీ వలస ప్రజలతోపాటు రైతులు కూడా పవిత్రమైన సత్యాగ్రహ బృందం ద్వారా తమ ధర్మాన్ని సంరక్షించుకునే నిమిత్తం తమ శత్రువులు సైతం ధర్మానికి కట్టుబడితే, తద్వారా మానవత్వాన్ని, అన్యాయాల నుంచి ఉద్ధరించే నిమిత్తం ఈ పద్ధతిని సాధనగా పెట్టాడు.

బార్డోలీ సత్యాగ్రహం :

మహాత్మాగాంధీ ఆశీర్వాదాలందుకున్న ఆయన ప్రముఖ రైతు శిష్యుడైన సర్దార్ వల్లభాయిపటేల్, ప్రభుత్వం పన్నులు అభివృద్ధిచేసే పునఃపరిశీలనా విధానానికి వ్యతిరేకంగా బార్డోలీ రైతాంగాన్ని సమీకరించి పోరాటం నడిపించారు. ఆయన చైతన్యపూరితమైన పర్యవేక్షణక్రింద రైతులు తమ చేతుల్తో బిడ్డలమాదిరి పెంచి పోషించిన పశువులు పోతున్నా, తరతరాలనాటి భూములు భుక్తం చేసుకుంటున్నా తుదకు గ్రామాల్ని వదలుకోవాల్సివచ్చినా, ఇంకా తదితరమైన ఎన్ని కష్టనష్టాలు సంభవించినా అమిత ధైర్యసాహసాల్ని ప్రదర్శించి ఎదుర్కొని నిలబడ్డారు. తుదకు వారు ప్రభుత్వాన్ని లొంగదీశారు, ఇదంతా కూడ 1929 వ సంవత్సరంలో జరిగింది.

తిరిగి 1930 వ సంవత్సరంలో జాతీయ స్వాతంత్ర్య సముపార్జన నిమిత్తం సామ్రాజ్యవాదాన్ని సవాల్ చేస్తూ మహాత్మాగాంధీ పోరాట పిలుపునిచ్చినపుడు, బార్డోలీ రైతాంగం ఒక్కమ్మడిగా పన్నులు చెల్లించ నిరాకరించారు. భూముల్ని వేలం వేస్తున్నా లెక్కచేయలేదు.

తమ భూములకు సంబంధించిన అన్నివిధాలైన నష్టాల్ని భరించారు. తుదకు ప్రభుత్వంతో ఎలాంటి రాజీ బేరానికీ ఒప్పుకోలేదు. అదంతా కూడ సర్దార్ నాయకత్వాన నడిపించబడిన రాజకీయ తిరుగుబాటులోని అద్భుత సామర్థ్య ఫలితం. 1937–39 లో కాంగ్రెస్ దేశమంతా మంత్రి స్థానాల్ని స్వీకరించినపుడు కైతాంగ నమ్మిపబంటు అయిన సర్దార్ పటేల్, ప్రభుత్వంచేత ఆక్రమించుకోబడిన భూముల్ని తిరిగి వారికి సంక్రమించేటట్లు చేశాడు.

విశాఖ విప్లవంలో రాజు నాయకత్వం :

విశాఖపట్టణం జిల్లా ఆటవిక జాతులవారు, శ్రీ సీతారామరాజు విశిష్ట విప్లవ పూరిత నాయకత్వ తోడ్పాటుతో బ్రిటీషు సామ్రాజ్యం మీద రెండేళ్ళు యుద్ధాన్ని సాగించారు. యుద్ధ నైపుణ్యతకు సహజానుకూలంగావున్న పర్వతాల్లో — లోయల్లో — చొరరానికనుమల్లో, సంచరిస్తూ సంపాదించిన అనుభవాలతో వారు తమ సైనిక శక్తిని కావాల్సినంతగా కేంద్రీకరించుకున్నారు. అంతేకాదు. వారు ఒక విధంగా హింసను ద్వేషించేవారే! కానీ, సాంప్రదాయంగా వాడుకలో వున్న ఆయుధాల్ని సద్వినియోగం చేసుకున్నారు. కానీ, విచిత్ర మేమంటే, వా స్తవగతమైన శత్రువుల్ని హిందూ ధర్మ శాస్త్రరీత్యా, ఋజుమార్గానికి తీసుకోరితే వదలివేయటం పరిపాటి కాబట్టి అలా వదలివేసినందు వలన వారి రహస్య గృహాలు, వారి నిర్మాణ పద్ధతులు శత్రువులకు సులభంగా తెలిసిపోయినవి.

వారు దేనికోసరం పోరాడారు? మొట్టమొదట అడవిలో సాగు లాయకి భూముల్ని ఉచితంగా సాగుచేసుకోనివ్వాలని, ఫలితాన్ని స్వేచ్ఛగా అనుభవించుకోనివ్వాలనీ కోరారు. క్రమేణ వారి లక్ష్యం, సంపూర్ణ భారత స్వాతంత్ర్య సముపార్జన కాకపోయినప్పటికీ, ఏజన్సీ ప్రాంతాని కంతటికీ, స్వాతంత్ర్యం కావాలనేంత వరకైనా పరిమితమైంది.

1920–22 సహాయ నిరాకరణోద్యమానంతరం, ఒక సంవత్సరం పాటు, మహా ఉధృతంగా పడిచిన వారి ఉద్యమం ముగిసింది. భారత

జాతీయ తత్వంతో ప్రతీఘాత చర్యలు జరిపిన ఫలితంగా తగిలిన గాయాల నుంచి అప్పుడే దేశం కోలుకుంటుంది. బ్రిటీషు ప్రభుత్వం ఆ ఆటవిక ప్రజల విషయంలో అమిత కౄరంగా ప్రవర్తించింది. తన కందుబాటులో వున్న సమస్త ఆధునిక ఆయుధాల్నన్నింటినీ, కోయల మీద, సవరల మీద ప్రయోగించి వేలాది అమాయకుల్ని తన పొట్టన బెట్టుకుంది.

వారి ప్రేమపాత్రుడైన, ప్రతిభావంతుడైన సీతారామరాజు చని పోయిన అనంతరం, ఇక వారి కష్టగాథలు వర్ణనాతీతం. అనేక మంది వారి ఉప నాయకులు కూడా తుపాకి గుండ్లకు ఆహు తయ్యారు. ఇంకా అనేకమంది దుర్భరమైన జైళ్ళల్లో పెట్టబడ్డారు. వారి దగ్గరున్న కాస్తో కూస్తో ఆస్థిపాస్తుల్ని దోచుకుపోయారు. అయినప్పటికీ వారి ప్రతి రక్తాణువులోనూ జీర్ణించుకుని వున్న వారి ప్రతిఘటనా శక్తిమాత్రం నశించలేదు. అది మరొక ఉత్తేజ నాయకుడ్ని, తగిన సమయాన్ని ఆహ్వానిస్తూ ఎదురుచూస్తుంది. తిరిగి ఈ ప్రజలలోని సామ్రాజ్య వ్యతిరేక శక్తి 1942 సం॥ ఆగస్టు విప్లవం ద్వారా వారు చేసిన పనుల వలన చక్కగ వ్యక్తమైంది.

అయితే మన్యప్రాంతంమీద పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినందువల్ల కాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమంలోని ఒక సూత్రమైన నూలుతీయటం సైతం అక్కడ నిరోధించబడింది. ప్రభుత్వం ముఠాదారుల్ని ఆటవిక గ్రామపెద్దల్ని రైతుల్ని అణగగొట్టేటందుకు ప్రోత్సహించింది. అలా వారిలోని తిరుగుబాటు శక్తి నశిస్తుందని భావించింది. ఇంతటి ఘోరమైన పద్ధతిని విధానం అనుసరించబడుతున్నప్పటికీ శ్రీ టి. కోదండ రామయ్య, ఆర్. యం. శర్మ అనే కాంగ్రెస్ వ్యక్తులు ఆ ప్రజలకు అమోఘమైన సేవ చేశారు. వారు చేసిన కృషి ఫలితంగా తాత తండ్రుల దగ్గరి నుంచి, ముఠాదారులకు, తదితరులకు 'గోతి' విధానం ప్రకారం, ఆటవిక జాతులవారు, విధిలేక, పారంపర్యంగా సేవచేస్తూ వుండటం ఆచారంలో వుండేది, ఈ నిర్భాగ్య నిరుపేద ప్రజానీకానికి వివాహ సందర్భంగా కానీ, ప్రాగుడు నిమిత్తంగా కానీ కొద్ది కొద్ది మొత్తాలు పెట్టుబడిపెట్టి, వారిని బానిసలుగా చేసుకునే పద్ధతికి 1940 లో స్వస్తి

చెప్పబడింది. అయినప్పటికీ ఈ అవకాశాన్ని వినియోగించుకునే దానికి వారిలోని అధిక సంఖ్యాకులు ఈ రోజుకీ అసమర్థులుగానే వున్నారు. మరొక విషయమేమంటే, గత కాంగ్రెస్ మంత్రివర్గం వారి భూములు ఏ పరిస్థితుల్లోనూ మరొకరి చేతుల్లోనికి పోకుండా తగు చట్టం చేసింది. అయితే గత యుద్ధ సమయంలో సలహాదార్ల గవర్నర్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ అనుమతితో, వారి భూములు అన్యాక్రాంతమయ్యేదానికి తరిగి ఆమోదించింది.

ప్రస్తుత కాంగ్రెస్ మంత్రివర్గం ఈ ఆటవిక ప్రజలకు సహాయ పడేందుకు ప్రయత్నిస్తుంది. "అఖిలభారత ఆదివాసి మన్య ప్రాంతాల సంఘం" అనేది 1936 లో స్థాపించబడింది. ఈ దేశంలోని రెండుకోట్ల ఆది వాసులకు రాజకీయ పరిజ్ఞానం కలిగించుకుంటూ ఇది దిన దిన ప్రవర్ధమాన మౌతుంది.

1921–30 మధ్య సత్యాగ్రహం :

సహాయ నిరాకరణోద్యమ ప్రారంభంతో, అసంఖ్యాకమైన సత్యా గ్రహోద్యమాలు అన్యాయ అక్రమపురితాలైన చట్టాలకు విరుద్ధంగా దేశమంతటా నడిపించబడినవి. భూసిస్తుకు నిరసన 1921 లో బొంబాయి లోని 'బార్డోలి' తాలూకాలోనూ, ఆంధ్రలోని 'పెదనందిపాడు-దుద్దు కూరు'లోనూ చూపబడింది. 1921 లో 31-34 మధ్యకాలంలో "కర్నాటక ఆటవిక చట్టాల"కు వ్యతిరేకంగా పోరాటాలు నడిచాయి. సంయుక్త రాష్ట్రం, బీహార్ లలో అక్రమ కౌలుపద్ధతిని నిరోధించే దానికి 1921లోనూ, 1931-33 మధ్యకాలంలోనూ పోరాటాలు నడిచాయి. పన్నుల పునర్విచా రణను వ్యతిరేకిస్తూ గోదావరి-కృష్ణా తీరప్రాంతాల్లో అసంఖ్యాకమైన పోరాటాలు—వెంకటగిరి భూస్వాములమీద 1931లో, మునగాల జమిందార్ల మీద 1939 లో అనేక పోరాటాలు దక్షిణాదిన మాలో కొంతమందిమి నడిపాం. 1939 వ సంవత్సరపు భూసత్యాగ్రహం, బెంగాల్—ఆంధ్రజమిం దారీల వ్యతిరేకోద్యమం, 1939 వ సం॥లో పంజాబ్—బెంగాల్ కాలువ 'డ్యూటీల' పోరాటం, 1937–42 సంవత్సరాలమధ్య జనపనార ఖరీదు

నిర్ణయాలకు సంబంధించిన పోరాటం, బెంగాల్ అప్పుల విముక్తి ఆందోళన అనేవికూడా జరిగినయ్. ఈ ఉద్యమాలన్నీ ఏదో ఒక నూతన స్వరూపం ధరించి అంతమైనవి.

ఆదివాసీ రైతులు :

భారత దేశంలో ఈ ఆదివాసీ రైతాంగం దాదాపు రెండు కోట్లకు మించి వున్నారు. గత శతాబ్దంలోని సంతాలుల తిరుగుబాటు ఈ శతాబ్దంలోని మూడవ దశాబ్దంలో కోయల తిరుగుబాటు, ఇటీవల 'ధానూ' ప్రాంతంలోని భిల్లుల ఆందోళన, "మైమన్ సింగ్"—"మయూర భంజ్" ఆటవిక జాతుల ఉత్సాహం; ఇవన్నీ కలసి, ఆధునిక ధనికవాదుల ప్రభావాన్ని పునాదులంతా కదలించగలిగిన, అమోఘమైన శక్తి-తిరుగు బాటుతత్వం ఆటవిక జాతులలో సైతం కావలసినంత వున్నదని మనకు చూపిస్తున్నవి.

సంతాల్ ఆటవిక ప్రజలు "ఛోటానాగపూర్ టెనెన్సీ యాక్టు" ద్వారా సంక్రమించిన న్యాయబద్ధమైన సహజ హక్కుల్ని నిలబెట్టుకోలేక పోవటం, దౌర్భాగ్యమనే చెప్పాలి. "వారు ఒకవేళ నిలబెట్టుకోగలిగినా కనీసం వెయ్యింటికి ఒక్కడైనా, రాజుగారి అడక త్తెర నుంచి తప్పించుకో గలిగిన ధైర్యం లేదు. అయినప్పుడు రాజులు భూస్వాములు ఈ నిస్సహాయ రైతాంగాన్ని నిర్దాక్షిణ్యంగా నలుపుకు తినటం కద్దు." అని 1936 లో సెవరెండ్ కాంజియా పరిశీలించి "మోడరన్ రివ్యూ" పత్రికలో వ్రాశాడు.

ఈ సంతాలులు తమ భూములన్ని షెట్టుబడిదార్లకు గాని, ధనిక వర్గానికిగానీ, తదితర దోపిడీగాండ్రకు గానీ, అప్పజెప్పి నీళ్లు నమలుతూ కూర్చుంటున్నారు. దీనికి కారణాలు కూడా అనేకం వున్నాయి. 1947 ఫిబ్రవరి "న్యూ రివ్యూ" పత్రికలో 'ఇసిమెయుల్టర్' వ్రాసిన వ్యాసం ద్వారా ఆ కారణాలేమిటో ఈ దిగువన ఉదహరించబడినవి.

(1) కాలు దావాలు—స్వాధీనాలు (2) అప్పులు (3) మోసంతో లొంగదీయటం (4) బుద్ధిపూర్వకంగా తప్పుడు పరిష్కారాలు చేయటం

(5) భూస్వాముల–ఉద్యోగుల, దౌర్జన్యం–జులుం (6) భూస్వాముల "రిజిష్టర్లు"లో అన్యాయంగా రైతుల పేర్లు తుడిచివేయటం (7) న్యాయ స్థానాలద్వారా నిర్దేశించబడిన ఆటవిక ప్రజల హక్కుల్ని అపార్థం చేయటం (8) ఆదివాసుల భూముల్ని ఆక్రమించుకుని చిన్న దుకాణంపెట్టి ఆ తరువాత నెమ్మదిగా గానీ అకస్మాత్తుగా కానీ, వాటిని పక్కా భవనాలుగా మార్చటం (9) ఆదివాసుల భూముల్లో బావులు చెరువులు తదితర వ్యవసాయానుకూలమైన సౌకర్యాలు కల్పించేదానికిబదులు సారా దుకాణాలు తెరిపించటం (10) అడవుల్ని–సాగుభూముల్ని, పెట్టుబడిదార్ల కంపెనీలకు బ్యాంకులకు అద్దెకివ్వటం లేక తెగబరికివేయటం.

భూములు లేనటువంటి రైతులసంఖ్య, పెట్టుబడిదార్లు, భూస్వాములు, లంచగొండి ఉద్యోగులు అనుసరించే విధానాలవలన, పెరుగుతున్న ఫలితంగా ప్రతి మన్యగ్రామంలో ఋక్తంచేసుకున్న బకాయీ భూముల విస్తీర్ణంకూడా పెరిగిపోతుంది. దానిమీద కొత్త రైతుల్ని నియమించే హక్కు భూస్వామికి సంక్రమిస్తుంది.

భారతదేశంలో ప్రతి ఆటవిక ప్రాంతంలోకూడ ఇలాంటి ఫిర్యాదులే వెల్లువగా వస్తున్నవి. నేను 1927లో హైద్రాబాద్‌లోనూ–నీలగిరిలోనూ, 1931–33 మధ్యకాలంలో ఆంధ్రపర్వత ప్రాంతాల్లోనూ, తిరిగి 1936లోనూ నన్నూ ఈ ఆటవిక జాతుల స్థితిగతుల భోగట్టాను సేకరించే నిమిత్తం, విచారణలు జరిపాను. ప్రతిచోటకూడా ఆర్థిక సంబంధమైన దుష్టశక్తులు రైతాంగాన్ని వారి న్యాయమైన కనీస హక్కులకు, దూరంచేస్తూ చెలగాటం ఆడటం చూచాను.

భారతదేశంలోని ఇతర భాగాలలోని ప్రజలు అనుభవించే రాజకీయ స్వాతంత్ర్యం, ప్రతిపత్తి వీరికి కూడా లభించేటట్లు చేసేదానికి 1936 సం॥లో "అఖిల భారత వెనుకబడిన ప్రాంతాల–ఆటవిక ప్రజల సంఘం" స్థాపించ బడింది. అప్పటినుంచీ దీని నిర్వాహణ మేధగా శ్రీ పి. కోదండరామయ్య గారు వ్యవహరిస్తున్నారు. అసంఖ్యాకమైన రాష్ట్ర సభలు కూడా జరుప బడినవి. ముఖ్యంగా ఒరిస్సా, బొంబాయి, అస్సాం రాష్ట్రాల్లో కాంగ్రెస్

మంత్రివర్గాలు ఈ ఆటవిక ప్రజల విద్యా విషయకమైన సౌకర్యాల అభివృద్ధికోసరం పాటుబడుతున్నాయి. కొన్ని సహకార సంఘాలుకూడా స్థాపించబడినవి. రాజులకు ముఠాదార్లకు-ప్రాంతీయ సర్దార్ లకు వ్యతిరేకంగా, ఆటవిక ప్రజాస్వామిక సంఘాల ద్వారా స్వాతంత్ర్య సముపార్జనా నిమిత్తం పోరాడి, అమరజీవులైన వారివీరుల పూజించే సహజ ప్రేమముందు మా నూతన సంఘాల నిర్మాణం చొరవ చేసుకోలేక పోయిన కారణాన వారికి సన్నిహితంగానూ, వారికి ప్రేమపాత్రంగానూ పనిచేయలేకపోయాం.

ఇటీవల మా అంతటమేముగా ఈ ఆటవిక జాతుల నాయకులైన సమంత్, జైపాల్ సింగ్, నిఖోలాస్ రాయ్ మొదలైన వారితో ప్రత్యక్ష సంబంధాల్ని ఏర్పర్చుకోగలిగాం. ఆటవిక లేక ఆదివాసీ సంఘాలతో సంబంధాలు పెట్టుకుని, నిర్మాణాన్ని వీరు సాగిస్తున్నందువలన, కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య ఆశయ సాధన నిమిత్తం మేము సాగించే విప్లవాత్మక పోరాటాలతో చేయి-చేయి కలిపి త్వరితంగా ఆటవిక ప్రజలు కూడా ముందుకు రాగలరని ఆశిస్తున్నాం.

ఈ ఆటవిక ప్రజలలోని కొంత మంది విప్లవాత్మకమైన అలవాట్లని జానపద గాథలుగా ఇటీవలనే మేము తెలుసుకున్నందువలన మా ఆశ ఇనుమడిస్తున్నది. ఉదాహరణకు మణిపూర్ సంస్థానానికి చెందిన ఒక స్త్రీకి ఆధునిక మార్కెట్లలో వ్యవసాయోత్పత్తికి న్యాయంగా రావలసిన ప్రతిఫలాన్ని ముట్టచెప్పకుండా మణిపూర్ టోకు చిల్లర వ్యాపారస్తులు నిరాకరించి స్వార్థపూరితంగా వ్యవహరించి సరైన ధరల్ని యివ్వనందున స్త్రీలందరూ కలిసి నిరసనగా సమ్మెను ప్రారంభించారు. కొన్ని వారాలపాటు ఆ సమ్మె అలానే సాగింది. ఏ పరిస్థితుల్లో కూడ సమ్మె విచ్ఛిన్నం కాకుండా జాగ్రత్తలు తీసుకోబడినవి. చిట్టచివరకు ప్రపంచజ్ఞానం కలిగినవారికి ఏ మాత్రం తీసిపోని ఈ ఆటవిక స్త్రీల న్యాయమైన కోర్కెల్ని మణిపూర్ వ్యాపారస్తులు ఆమోదించక తప్పిందికాదు.

రెండవది నేను 1945 లో 'అకోలా'ని, 1946 లో ఉదయపూర్‌ని సందర్శించి నపుడు జైపూర్ ఉదయపూర్ మహారాణాల నిరంకుశత్వంమీద వెనుకజరిపిన పోరాట ధోరణిని ఒక భిల్లుల ఆటవిక పైతు ఉత్తేజవంతంగా ప్రదర్శించటం చూచాను. ఈ ప్రదర్శన ద్వారా అర్థమయిందేమంటే, ఒక భిల్లు కవిచేత కొన్ని శతాబ్దాల వెనుక మహారాణాలు, భిల్లులమీద అంతులేని పన్నులువేసి అణగగొట్టటం, వారి ఇళ్లను బలవంతంగా స్వాధీనపరుచుకోవటం, వారి స్త్రీల మృదుత్వాన్ని భంగపరచటం, అందువలన ఆ వత్తిడిమీద తిరుగుబాటు చేయటం ఈ మొదలైన ఆధారాలుగా ఆ పాటను అతడు ప్రారంభించాడు. వారి నాయకుడు రాంగోపాల్ వారిని సాయుధ విప్లవానికి తయారుచేశాడు. కొన్ని వారాలపాటు ప్రభుత్వ బలాలమీద భిల్లులు గెరిల్లా పోరాటం సడిపించారు. తుదకు వారి నాయకులు ఇంకా అనేక మంది ఇతర ప్రముఖులు యుద్ధభూమిలో మరణించారు. అందుకు భిల్లులు నిరుత్సాహ నిస్పృహలతో సంస్థానాన్నంతా ఖాళీచేసి ఒక్కుమ్మడిగా ఇతర ప్రాంతానికి తరలిపోయారు. అయితే కొంత కాలం గడిచిన తరువాత, మహారాజు కొడుకు పెత్తనానికి వచ్చి తండ్రి చేసిన పాపాలన్నింటికీ పశ్చాత్తాపపడి భిల్లుల్ని తిరిగి సంస్థానానికి రావలసిందిగా ప్రార్థేయపడ్డాడు.

ఈ వాస్తవిక గాథ చక్కని జానపదగేయంగా ప్రాయబడి మంచి రాగంతో, అద్భుతమైన నృత్యం ద్వారా భిల్లులు తమ గత ఉత్సాహాన్ని ప్రదర్శించుకుంటూ పుంటే, ఈ రోజుకు కూడా వారి చైతన్యం, ఉద్రేకం, ఉత్సాహం ప్రతిబింబిస్తున్నాయి. ఏదో ఒక రోజున వారి విప్లవం చక్కని ప్రజాపోరాటంగా ప్రజ్వరిల్లవచ్చునని దీనిద్వారా మనకు గోచరిస్తుంది.

ఆదివాసులు అటువంటి తమ ఉద్యమ నిర్మాణాన్ని తమ వీరోచిత ప్రదర్శనల్ని భిల్లుల నాయకత్వం క్రింద కేవలం భిల్లుల ప్రాంతంలోనే కాకుండా, దానికి చాల దూరంలోనున్న మణిపూర్ ప్రాంతంలోని స్త్రీల ఆధ్వర్యాన, ఆంధ్రలోని కోరాపుట్ పర్వత ప్రాంతాల్లో ఆదివాసి కాని సీతారామరాజు నాయకత్వాన నిర్మాణాత్మకమైన పంథాలో వ్యవహారాలు జరుపుకున్న దాన్నిబట్టి ప్రస్తుతానికి మన విప్లవాత్మక

పోరాట ఆశయమైన ప్రజాస్వామిక రైతుకూలి ప్రజారాజ్య స్థాపన కార్యక్రమంలో తిరిగి చూసి తమ సముచిత పాత్రను గ్రహించి తమ స్థానాన్ని నిలబెట్టుకోగలరని ఆశలు కలుగుతున్నాయి.

ఛోటానాగపూర్ ఆదివాసుల "జుమీన్ బచ్చాయీస్ సభ" (ఆగ్రేరియన్ లీగ్)కు ఈ ఉద్దేశాలతోనే వేయబడిన పునాదుల ప్రాముఖ్యత మాటలతో చెప్పేదానికి వీలులేదు. అది కేవలం శాసన సభా ధృక్పథంతోనే కాక "భవిష్యత్తును, ఉత్సాహాన్ని, నాయకత్వాన్ని, సేవా సక్తిని, ఆదివాసుల పౌర సత్వ హక్కుల్ని ఆదివాసి నాయకులు నిలబెట్టుకోవలసిన ఆవస్యకతని కూడా నొక్కి చెప్పింది. స్ఫూర్తిదాయక నాయకత్వం ప్రసాదించలేని విద్య వారిపట్ల విద్యేకాదు."

అది "వ్యవసాయ సంబంధంగా విస్తృతంగా, విప్లవంగా జీవన ప్రమాణం అభివృద్ధి చెందేదానికి, వేదతనానికి ఒకే ఒక ప్రధాన్ కారణమైన దోపిడి విధానం మీద పోరాటం జరిపే పద్ధతిని ప్రభోదించుకుంటూ వచ్చింది." అంతేగాక, "వెనుకటి గ్రామ పంచాయితీ విధానాన్ని అధునాతనంగా పునరుద్ధరించేదానికి అభ్యుదయకరమైన సహకార సంఘాల వ్యవస్థాపనకు" అది తన సముఖతను తెలియజేసింది. వైద్య కళాశాలలు, వృత్తి విద్యాలయాలు, చట్ట ప్రభోధంతో కూడిన విద్యా సౌకర్యాల్ని గురించి "గాలి-నీరు" ఎంత అవసరమో అదికూడ అంత అవసరమని నొక్కి చెప్పింది.

"ఆదివాసీ, రైతుల ఇండ్లు ఆరోగ్యవంతమైన కొద్దిపాటి భూమిలోనే చక్కగా కట్టుకుని అవి తమ స్వంతమని భావించుకునేవారు. ఆ మాత్రం ఇండ్లు వారి ఆర్థిక పరిస్థితి రీత్యా పరిమాణంలో తగినంత విస్తృతంగానే వున్నయ్. అటువంటి భూమి ఆదివాసి రైతాంగం పోగొట్టుకోవటం అంటే వారి అదృష్టాన్ని మరొకరికి అమ్ముకోవటమన్న మాట. ఆదివాసుల చావుగానీ బ్రతుకుగానీ ఆ భూమిమీదనే ఆధారపడి వుంది."

భూస్వామ్య విధానం పోవాలి. తిరిగి సంక్రమించే భూములు "గ్రామాల్లోని సమిష్టి స్థలాలు గ్రామ స్వపరిపాలన సంస్థచేతుల్లో ఉండాలి"

"సైనికశక్తివలన గాని, యంత్రాలచే సాగుచేయబడే క్షేత్రాల వలనగానీ, ఒక దేశంలోని పురాతన అధికార దురహంకారం నుంచి ఆ దేశాన్ని-ఆ రైతాంగాన్ని రక్షించటం అసంభవం."

"ఒక గ్రామం మొత్తంగా గాని, లేకకొన్ని గ్రామాల సమాఖ్యగా గానీ, అగ్రేరియన్ లీగ్ ద్వారా ఆ ప్రాంతాల్లో అభుద్యయ కరమైన సహకార సంఘాలు స్థాపించబడి సమైక్యత సాధించబడవలసి వుంది."

వ్యాపారంలో దళారీల బెడదనుంచి స్వాతంత్ర్యం, భూమిమీద హక్కు, ఆదివాసీలకు వంశ పారంపర్యంగా ఆస్తులకు సంక్రమించిన చట్టాలుచేయటం, ఇంకా కొన్ని రాజకీయాలతో ప్రమేయంలేని కోర్కెల్ని కూడా, ఈ సంఘం కోరింది. రాజకీయ ఆర్థిక సంబంధమైన సంస్థలో నిరంకుశంగా సర్వాధికారాన్ని ప్రయోగించే ధోరణిని వ్యతిరేకించి, గ్రామ స్వపరిపాలనకు ప్రజాస్వామ్యానికి అండగా ఈ సంస్థ నిలబడింది.

భారత సంస్థానాల రైతాంగం తిరుగుబాటు:

1937–46 మధ్యకాలంలో అసంఖ్యాక భారత సంస్థానాల్లోని రైతాంగం తమ దైన్య దౌర్భాగ్య దుస్థితిని తొలగించుకునే నిమిత్తం తిరుగుబాట్లు చేసింది. "చార్లిమాగ్నె" రోజుల్లో 'ఎలియన్ పవర్' చే ప్రవాయబడిన మధ్యయుగపు చరిత్రలోని "రైతులబోడ్" అనే శీర్షికక్రింద రైతులగోడును వర్ణించినదానికి ఈ దేశంలోని రైతాంగదుస్థితి ఏమాత్రం తీసిపోదు.

ఆ కవయిత్రి వ్రాసిన "బోడో" జీవితాన్నుంచి ఈ క్రింద ఇవ్వబడిన కొన్ని వాస్తవిక పరిస్థితులు, ఈరోజుకూ మనదేశంలోని భారత సంస్థానాలన్నింటిలో, అసంఖ్యాకమైన జమీలలో, కొంతమట్టుకు బ్రిటీషు ఇండియా భాగంలో ప్రగ్గిభోతున్న రైతుల స్థితిగతులకు పోలివున్నయ్.

"ప్రతి మనిషీ ప్రతి సంవత్సరంకూడా, భూస్వాముల పొలాల్లో ఒక నిర్ణీత మేరకు భూమిని దున్ని పెట్టాలి. అంతేకాక "కార్వీ" కూడా చెల్లించాలి. అంతేకాక ఒక్కొక సందర్భంలో వారికి అవసరమైనంతవరకు తమ స్వంత బాధ్యతతో ప్రతివారం, భూమిని దున్ని పైరువేసి పెట్టాలి."

దీనికితోడు "ఇళ్లు బాగుచేసే కార్యక్రమంలో సహాయపడటం, చెట్లు నరికిపెట్టడం, పండ్లు సేకరించటం, వస్తువులు మోయటం ఈ మొద లైన కాయకష్టమంతా చేస్తూవుండాలి. ఇలాంటి సేవలు పొందే, మఠ సన్యాసుల హఠమాన్యాల్ని సాగుచేయించుకునేవారు." (పే. 16)

రైతులు "భూస్వాములకు సంబంధించిన పెద్ద పెద్ద ఇళ్ళకు అడవుల నుంచి అసాధారణ దూలాల్ని మోసుకుపోయి అప్పగిస్తే ఎప్పుడైనా చెలిగిన పుల్లల్ని వంటచెరుకుగా తెచ్చుకునేదానికి అవకాశం కలిగేది. ఆ అడవుల్లోనే పందులను మేపుకునేందుకుగాను కొన్ని రమ్ముల సారాయిని బహుమతిగా వారికి చెల్లించుకోవాలి. భూస్వామి భూముల్లో రైతుల గొర్రెల గుంపులు మేత మేశాయనే కారణాన, ప్రతి మూడేళ్ళకూ ఒక గొర్రెను బహుమతిగా యివ్వాలి. ప్రతి రైతూ పండిన పంటలో కొంత భాగాన్ని కౌలుక్రింద జమకట్టాలి. వారి భవనాల మరమ్మతు నిమిత్తం మూడు కోడిపెట్టల్ని, పదిహేను కోడిగ్రుడ్లని, అసంఖ్యాకంగా ఇతర మోయిన్లను ప్రతి సంవత్సరం కూడా సమర్పించుకోవాలి. తరచు ఒక్కొక్క జత పందుల్ని కూడా అప్పజెప్పాలి. మరికొన్ని సందర్భాలలో ధాన్యం, ద్రాక్ష సారాయి, తేనె, మైనం, సబ్బు లేక నూనె మొదలైనవి ముడుపు చెల్లించుకుంటుండాలి. ఒకవేళ బానిసలుగా భావించబడినట్లయితే ఆ రైతుల భార్యలు సైతం వారి కుటుంబాల్లో నిత్యం సేవ చేస్తుండాలి. ముఖ్యంగా బానిసస్త్రీలైతే మాత్రం ప్రతిపటా వారి ఇంటి అలంకారాన్ని తీర్చి దిద్దేదానికి, సంవత్సరం పొడవునా వారికి సరిపడే బట్ట నిమిత్తం నూలు తీసేదానికి పనిచేస్తుండాలి." (పే-16-17)

భారత సంస్థానాల్లోని రైతాంగ బాధలు అంతకంటే భరించ రానివిగా వున్నవి. అన్యాయపు పన్నులతోపాటు అడ్డంపచ్చిన గాడిద

J. K. B. M. FREE HOSTEL LIBRARY Date.....

చాకిరిని, సదా దాసోహమనుకుంటూ చేసుకోవటం తప్ప వారికి మరో గత్యంతరం లేదు. మొఘల్ సామ్రాజ్యం ప్రారంభమైనప్పటినుంచి బాని సత్వానికి ఉండవలసిన సమస్త లక్షణాలు మొలకలై క్రీ పారంపర్యంగా పెరుగుతూ వస్తుంటే, బ్రిటీషువారి ఆయుధాలు, భారత సంస్థానాధిపతులు వాటిని పోషించుకుంటూ వచ్చారు.

ఈ దుర్భరమైన విధానానికి భారత రైతాంగం తీవ్రమైన నిరసన తెలియజేయ ప్రారంభించారు. మొట్టమొదటగా 'లోహారు', 'పాటియాల', 'నాభా' రైతాంగం తిరుగుబాటు చేశారు. వారు క్షేత్ర సమ్మె (form Strike) ను ప్రారంభించి గ్రామాల్ని వదలిపెట్టి సమీప అడవులకు వెళ్ళి కాపురాలు పెట్టారు. సంస్థానాలకు సంబంధించినటువంటి సాయుధ పోలీస్ సైనికులు గుర్రాలమీద అడవులకు వెళ్ళి కనపడిన ప్రతి రైతునూ, తిరిగి గ్రామాలకు వెళ్ళి వ్యవసాయం చేసేటందుకుగాను హింసిస్తూ వేటాడ మొదలుపెట్టారు. కొంతకాలం ఇలానే పోరాటం నడిచిన తరువాత రైతులు బలవంతాన సత్యాగ్రహాన్ని వదలుకోవాల్సి వచ్చింది. ఆతరువాత భూసిస్తు తగ్గించమని దీర్ఘకాలంపాటు "మాన్సా" రైతాంగ సత్యాగ్రహం నడిచింది. మూడు మాసాల పోరాటానంతరం కొంతవరకు విజయాన్ని సాధించగలిగారు.

మైసూరు, తిరువాన్కూరు సంస్థానాల్లోని ప్రజలు బాధ్యతాయుత మైన ప్రభుత్వాల సంస్థాపనకు, విస్తృతంగా పోరాటాలు నడిపారు. ప్రభుత్వాలు అసంఖ్యాకంగా ఘోరకృత్యాలకు పూనుకున్నవి. అవి చేసిన కాల్పుల ఫలితంగా వందలకొలది రైతులు—కార్యకర్తలు తుపాకిగుండ్లకు బలియైపోయారు. తదుపరి కొద్దిపాటి రాజకీయ సౌకర్యాలతోపాటు అప్పులు కూడ కొంతవరకు తగ్గించబడినవి.

పోరాటం 'వలిస్సా' సంస్థానాలకు వ్యాపించింది. కొంత కాలం పాటు రాజులు సంస్థాన ప్రజల చేతుల్లో చిక్కుకున్నారు. ఎటు చూచినా రైతాంగ తిరుగుబాట్లే! వారి ప్రతాపం ముందు స్థానిక పోలీస్ సైనిక శక్తులు నిలువలేక పోయినాయి. తత్ఫలితంగా, అప్పుల

బాధల నుంచి విముక్తిచేస్తామని ఆటవిక పద్ధతుల్ని రద్దు చేస్తామని, వంట చెరకును కలపను పెచ్చి గడ్డిని ఉచితంగా అనుభవించే ఏర్పాట్లు చేస్తామని బలవంతంగా వెట్టిచాకిరీ చేయించటం మానుకుంటామని పశువుల్ని కూడ సరఫరా చేస్తామని ఇలా గాభరాతో రైతులకు హామీలిచ్చుకోవాల్సి వచ్చింది. కౌళ్ళు కూడా తగ్గించేదానికి ఆమోదించారు. కానీ బ్రిటీషు పటాలాలు రైతుల చేతుల్లో చిక్కుకున్న తమ తొత్తుల్ని రక్షించుకునే దానికి ప్రతీకారచర్యగా పరుగుతు తీశాయి. ఈ అదను చూచుకుని ఇంతకుముందు చేసిన ప్రమాణాలన్నిటినీ చాల వరకు రద్దుచేసుకున్నారు. అంతటితో రైతులు మరొకమారు తిరుగబడి, వారి ముఖ్యపట్టణాలకు యాత్రలు నడిపి వివిధరకాలైన ఆర్థిక రాజకీయ హక్కుల సాధన నిమిత్తం ప్రదర్శనలు జరిపారు. అయితే పొదలోపొంచి చూస్తున్న పులిమాదిరిగా తెరవెనుక నున్న బ్రిటీషు పటాలాలు వారి మీద కాల్పులుపాగించి అంతులేని రక్తపాతాల్ని జరిపి అనేకమంది అమాయక ప్రజల్ని పొట్టనబెట్టుకుని వారి ఉద్యమాల్ని అణచివేశారు. ఇకను సంస్థానాధిపతులు కృత్రిమైన పద్ధతులతో వ్యవహరించ మొదలుబెట్టారు. ఋణంలో నేరస్తులుగా మారిపోయిన ఆ అసంఖ్యాక రైతాంగాన్ని ఆ సందర్భంలో చూచే అవకాశం నాకు కలిగింది. వారు ఆస్థితికి దిగజారిపోయినందుకు హేతువైన రాజుల్ని వారి సంరక్షకులైన బ్రిటీషువారిని చూడటానికి వారు సిగ్గుపడుతున్నారు. కారణం? స్త్రీలు మానభంగాలకు గురిఅయ్యారు. యువకుల్ని మెత్తని భాగాలమీద, నిలబెట్టి కొరడాలతో మోదారు. రైతుల్ని కాళ్ళు కట్టి నదుల్లో పారవేశారు. ఇళ్ళని తగులబెట్టారు. గ్రామాలకు గ్రామాల్నే బూడిదపాలుజేశారు. పశువుల్ని జప్తుచేసి ధాన్యాన్ని దోచుకపోయారు.

ఈ అవమానాల్ని నష్టాల్ని భరించలేక దాదాపు ముప్పై వేల పైచిలుకు రైతాంగం అనేక సంస్థానాల్లో—తుదకు నీలగిరి, ధేన్ కెనాల్ ప్రాంతాల్లో సైతం-గ్రామాలకు గ్రామాల్నే ఖాళీ చేసి అడవులకు వెళ్ళి అడవుల్లోని కొమ్మా రెమ్మా, ఆకు అలంతో చిన్న చిన్న గుడిసెలు నిర్మించుకుని కొన్ని మాసాలపాటు ఆ దుర్భర ప్రదేశాల్లో జీవితాన్ని గడిపారు. తుట్టతుదకు, ఇక ఎన్నడూ అలాంటి అవమానాలకు గురిచేయమనీ, కష్టనష్టాలకు లూటీలకు దోహదం కల్పించమనీ,

J. K. O. Date GUNTUR-4.

బలవంతపెట్టి పనిచేయించమనీ, ఇంకా తదితరమైన వత్తిడి కార్యక్రమమేదీ తీసుకోమనే, గ్రామాలకు వారు గ్రామాలకు వెళ్ళటందుకు సరిస్థానాలు సిగ్గుపడుతూ హామీ లిచ్చుకోవాల్సి వచ్చింది.

నేను వారు నివసించే ప్రదేశాల్ని సందర్శించి ఆ స్త్రీ పురుషుల్ని నాయకుల్ని చూచి మాట్లాడాను. వారి పరిస్థితి మా కనువిప్పుకు దోహదమైంది. అక్కడ అడవుల్లోవున్నా వారివలస నివాసాలు క్రమబద్ధంగానే వున్నవి. రైతుల గ్రామ నిర్మాణ పద్ధతుల ప్రకారంగానే వారు అక్కడ ఇండ్లను కట్టుకున్నారు. అవన్నీ రైతాంగ పంచాయితీల ఆధీనంలో వుండేవి. వారికి నాయకత్వం వహించిన వారిలో ధైర్యసాహసాలు కలగిన వృద్ధ తల్లులు కూడ వున్నారు. ఐక్యత–క్రమశిక్షణ–సంఘ నిర్మాణం–నాయకత్వం మొదలైన విషయాలకు, పుట్టుకనుంచీ వస్తున్న వారి గుణగణాల్ని జోడించారు. ఈ విప్లవ ఆవశ్యకతలో పారంపార్యంగా వారి మధ్య తిష్టవేసుకున్న కుల విభేదాలు సమసి పోయాయి. అంటరానితనం అదృశ్యమైంది. ఇలా వారు ఐక్యతతో సమాన సాంఘిక ప్రతిపత్తితో సమిష్టిగా నివసించే పద్ధతుల్ని అక్కడ నేర్చుకున్నారు.

ఈ విప్లవ ఉదరతాల్లోనే మహారాష్ట్ర–కర్నాటక సంస్థానాల్లోని రైతాంగంకూడా చెలరేగింది. వారుకూడా కొన్ని విజయాల్ని సాధించి, కొన్ని సౌకర్యాల్ని పొందుకున్నారు.

తరువాత జైపూర్–ఉదయపూర్–గ్వాలియర్ రైతాంగం స్థానిక రాకూర్లు ఇతర భూస్వాములు జరిపే దురాగతాలకు వ్యతిరేకంగా పోరాటం లేవదీశారు. అక్కడవారు జైపూర్ రాకూర్లకు–రాకూర్లకు మధ్య, సంస్థానాధీశులు–సంస్థానాధీశులమధ్య, సంస్థానాలకు–సంస్థానాలకుమధ్య వున్న అంతర్గత విభేదాల్ని, ఆంతరంగిక పోరాటాల్ని చక్కగా ఉపయోగించుకున్నారు. మహాత్మాగాంధీ శిష్యులలో ఒకడైన, వ్యాపార చక్రవర్తి అనేబిరుదుకు అర్హుడైన సేట్ జమ్నాలాల్ బజాజ్ నాయకత్వాన వారు నడిచారు. ఆర్థికరంగంలో ఘనవిజయాన్ని సాధించారు. అయితే,

ఒక్క జైపూర్ తిరుగుబాటు మాత్రం కృూరంగా అణచబడింది. కాని, నిర్బంధకూలి (Forced Labour) విధానం రద్దుచేయక తప్పిందికాదు.

1946 జులై ప్రాంతంనుంచి ఆ సంవత్సరమంతా హైద్రాబాద్ రైతాంగం స్థానిక భూస్వాములమీద, దేశముఖ్‌లమీద పోరాటం లేవదీశారు. కాంగ్రెస్ వారు కమ్యూనిస్టులు ఉద్యమాలకు నాయకత్వం వహించారు. కమ్యూనిస్టులకు సంబంధించినంతవరకు వారు మామూలు ధోరణిలో, కాంగ్రెస్ వ్యక్తుల్ని నాయకత్వంనుంచి త్రోసివేసి అంతా తాము ఆక్రమించుకునేదానికి ప్రయత్నించారు. తమ పార్టీ అభివృద్ధి నిమిత్తం పోరాటాన్ని ఉపయోగించుకోజూచిన ఈ ప్రయత్న ఫలితంగా రైతాంగశక్తి ఉభయులచేతా పంచుకోబడింది. అందుకని కమ్యూనిస్టుల చర్యలనుంచి తమను తాము రక్షించుకునే నిమిత్తం, వ్యాపారుల్లోని మధ్య తరగతుల్లోని అధిక సంఖ్యాకులు ప్రభుత్వోద్యోగులతో చేతులుకలిపి విధిలేని పరిస్థితుల్లో సహకరించవలసి వచ్చింది.

ప్రభుత్వోద్యోగులు, స్థానిక భూస్వాములు, ఇంకా వారి ఇతర మిత్రులు వరంగల్, నల్లగొండ, బీదర్ జిల్లాల రైతాంగంపట్ల ఘోరాతి ఘోరంగా ప్రవర్తించారు. లూటీలు, మానభంగాలు, హత్యలు, గృహ దహనాలు—ఇవి ఆనాటి రైతాంగంపట్ల వారనుసరించిన విధానాలు. సంస్థాన ప్రజాసంఘం స్థాపించిన అనంతరం, మరోవైపున ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్, వారి ఉద్యమాలయందు ఆసక్తి చూపి సానుభూతితో కృషిచేసినందువలన, సంస్థాన ప్రభుత్వం ఆ దౌర్జన్య హింసాకాండకు స్వస్తి చెప్పించింది. అయితే భూస్వాములనుంచి సంపాదించుకున్న ఈ స్వాతంత్ర్యం కేవలం మాటలతో లభించలేదు. దాని విలువ ఇంతఅని ఖరీదుకట్టలేం. అలాగే రాజస్థాన్ సంస్థానాలన్నింటిలోకూడ, 1947 ఆగస్టునుంచి, నిర్బంధపనినుంచి, జాగీర్‌దారీ శాకూర్‌దారీ విధానాన్నుంచి, విముక్తి పొందేందుకు రైతాంగం కొన్నిమాసాలపర్యంతం సతమతమై పోరాడవలసి వచ్చింది.

హైద్రాబాద్ రైతాంగబాధలు చాల విచిత్రంగా కనుపిస్తవి. నైజాంనవాబ్‌కు మంత్రివర్గానికీ మధ్య పొత్తు కుదరనందున అధికార

పిపాసకలిగిన ముస్లిం రజాకార్ల నాజీపైశాచిక కృత్యాల్ని నైజాం ప్రజలే అమితధైర్యంగా ఎదుర్కొవాల్సి వచ్చింది. 'పాల్వంచ' తాలూకా లోని ఆటవికజాతికి సంబంధించిన కోయలు; నల్లగొండ, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన రైతాంగం, సంస్థాన అధికార్ల దౌర్జన్యాల్ని దుష్టశక్తుల్ని అమితసాహసంతో ఎదుర్కొన్నారు. గోదావరి నది కిరువైపుల పర్వతప్రాంతాల్లోని కోయలు అనేక సందర్భాల్లో తీవ్రంగా పోరాడారు.

1928 బార్డోలీ రైతాంగ సత్యాగ్రహ నాయకుడైన సర్దార్ పటేల్ రాజకీయ విజ్ఞతవలన, అదృష్టవశాత్తు, తీవ్రమైన సమయోచిత పోలీసు చర్య తీసుకోబడింది. అది నైజాం నవాబ్ లొంగుబాటుకు దారి తీసింది. నైజాం పతనం, రజాకార్ల వినాశనానికి, భూస్వాముల కోరలు పీకేదానికి దోహదమైంది.

భారతదేశ విభజనానంతరం, దాదాపు 70 లక్షల మంది ప్రజల్ని సంస్థానాధిపతుల నిరంకుశత్వాన్నుంచి విముక్తిచేసి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టటమనేది ఒక బ్రహ్మాండమైన అద్భుత కార్యసాధననే చెప్పాల్సి వుంది. దీనికి మరో ప్రత్యేక విశిష్టత ఏమంటే, ఈ మహత్కార్యం, రైతాంగ రాజకీయ ప్రజ్ఞాదురంధరుడైన సర్దార్ పటేల్‌చేత జరుప బడటం. సంస్థాన రైతాంగం జరిపే ఆర్థిక రాజకీయ పోరాటాల వెనుక, రహస్యక దళంగా భారత రైతాంగం పరోక్షంగా వుంది. 1947 ఆగస్టు 15 తో భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించింది. దానికి మన జేజేలు. సర్దార్ వల్లభాయి పటేల్ విప్లవాత్మకమైన ఘనకార్యాలు సాధించాడు. ఆయనకు మన ధన్యవాదాలు. ఇక ఇంతటితో జమీందారీ, జాగీర్‌దారీ, భూస్వామ్య వత్తిడి నుంచి సంస్థాన ప్రజలు విముక్తి పొందారు.

భారత జాతీయ కాంగ్రెస్ దారి చూపెట్టింది :

భారత జాతీయ కాంగ్రెస్ - మహాత్మా గాంధీ, 1921 లో 1930-34 సంవత్సరాల్లో, 1940-43 సంవత్సరాల్లో-ఇటీవల ఏ శతాబ్దంలో

కూడ ఎవరూ తేలేకపోయినంతటి -— మహోధృతమైన చైతన్యాన్ని భారత ప్రజల్లో, ముఖ్యంగా రైతాంగంలో, వివిధ విధాలైన విప్లవయుత పోరాటాల ద్వారా, తెగలిగారు. అంతేకాక, వీటన్నింటినీ కలిపి, దేశీయ సాంస్కృతిక వైభవాన్ని, ఉజ్వల సామాజికోన్నత్యాన్ని, దేశవ్యాప్తంగా వాస్తవిక పరిస్థితుల దృష్ట్యా పెంపొందించేదానికి కూడా కృషి చేశారు. సాధారణంగా మనం రైతుల్ని సమీకరించటానికి పూనుకుంటే, వారిలో ఇంతకుముందే పాతుకుని వున్న—బ్రిటీషు సామ్రాజ్యవాదాన్ని సమూలంగా నాశనం చేయాలనే భావాలు; నవీన జాతీయ మనస్తత్వం, సత్యాగ్రహం ద్వారా స్వాతంత్ర్యం సంపాదించుకోవచ్చుననే విశ్వాసం, మనకు ప్రస్ఫుటంగా కనిపిస్తూనే వుంటవి. కాబట్టే, కార్యభారం కొంత సులభంగానే కనుపిస్తుంది.

కిసాన్ కాంగ్రెస్ బహూకృతులు :

మా హయాంలో, అభివృద్ధి చెందుతున్న జాతీయ మనస్తత్వాన్ని ధృవపర్చటం, రైతాంగ కాంక్షలు తీర్చుకునే దానికి దేశవ్యాప్తంగా రైతాంగ ఐక్యతావస్యకతని నొక్కి చెప్పటం, విప్లవాత్మకమైన వారి వర్గ ధర్మాన్ని ఆహ్వానించటం, కార్మికుల సహకారాన్ని తీసుకోవాల్సిన ఆవశ్యకతని నచ్చచెప్పటం, స్థిరపడివున్న వర్గ పోరాటాన్ని గుర్తింప చేయటం, వర్గతత్వాన్ని రూపుమాపాలంటే, ముందు తమనితాము బల పరుచుకోవాల్సిన సత్యాన్ని తెలియజేయటం, మొదలైన విషయాల గురించి మేంచేసిన కృషిని సగర్వంగా చెప్పుకోగలం. ప్రస్తుత సంపద లోనూ, ఆదాయంలోనూ కనిపిస్తున్న తర తమభేదాల్ని, రైతాంగవర్గ 'ధర్మ' యుక్తంగా కనిపెట్టి, సాంఘిక—సాంస్కృతిక సంబంధమైన ఘన కార్యాల సాధన విషయంలో, వ్యవసాయదారులకూ—వ్యవసాయేతరులకూ మధ్య, అదేమాదిరి, మత గురుత్వంలోనుంచి భూస్వామ్యంలోనికి తద్వారా ఉద్భవించిన ధనిక వాదానికి కష్టజీవులకూ మధ్యనున్న అసమత్వ వ్యవస్థను కనిపెట్టి; దోపిడీ తరగతుల్నుంచి దేశాన్ని రక్షించే నిమిత్తం, ప్రజాయుతమైన ప్రజాస్వామిక పద్ధతిలో వుంచేటందుకూ,యుద్ధాల నుంచి ఆర్థిక మాంద్యాలనుంచి అప్పుడప్పుడూ ప్రజలకు కలిగే

సంకటాల్ని; ధనిక ఫాసిస్టు విధానాల ఫలితంగా కలిగే ఘోర అన్యాయాల్ని—మహాత్మాగాంధీచే అమలులోనికి తేబడిన విప్లవ యుతమైన ధర్మ పంథా ద్వారా మానవత్వాన్ని ఉద్ధరించుకోవచ్చుననే నమ్మకం రైతాంగానికి కలిగించ గలిగాం.

దాదాపు ముప్పై సంవత్సరాలపాటు జాతీయ పోరాటాల్లో భాగ స్వామ్యాన్ని పంచుకొని, ఇరవై సంవత్సరాల ఉద్యమ చరిత్ర కలిగిన భారత రైతాంగం, ప్రస్తుతం భారత జాతీయ విప్లవ శక్తుల సంరక్షక దళంగా వుండి 1942 లో దేశంలోని తదితరమైన ఏ వర్గ ప్రజ కూడా, ప్రదర్శించనటువంటి—సువర్ణాక్షరాలతో లిఖించ దగిన విప్లవ కార్యక్రమాల్ని తీసుకుని అమోఘమైన త్యాగాల్నిచేసి అద్భుత ఘన కార్యాల్ని సాధించినందుకు మన ధన్యవాదాలు వారికి అర్పించవలసివుంది. మహాత్మాగాంధీ ఈ ఆధునిక భారత రైతాంగాన్నిచూచి ఎంతగానో గర్వించాడనటంలో నాకే మాత్రం సందేహం లేదు.

వీరగున్నమ్మ :

మందసా నివాసిని అయిన శ్రీమతి వీరగున్నమ్మ సత్యాగ్రహంలో సాటిలేని తిరుగుబాటు చాతుర్యాన్ని ప్రదర్శించింది. మద్రాసు ప్రభుత్వంచే నేను నిర్బంధితుడుగా జైలులోవున్న రోజుల్లో 1940 మార్చి 31 వ తేదీన మాజిస్ట్రేటు వుత్తర్వులతో స్థానికపోలీసులు అసందర్భకారణాల నాధారంగా తీసుకుని అనేకమంది 'మందసా' రైతునాయకుల్ని బంధించ ప్రారంభించారు. మగవాళ్ళంతా పొలాల్లో పనిచేసుకుంటున్నపుడు గ్రామంలోఉన్న కొద్దిమందిని బంధించే దుమారం చెలరేగితే, మగవాళ్ళ కంటే ఆడవాళ్ళే రైతాంగంలో ఎక్కుమంది పోగయ్యారు. వారిని అన్యాయంగా అరెస్టుచేసే పోలీసుచర్యల్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అందుకు పోలీస్ జోక్యం కల్పించుకుని వారిని అవమానపర్చటం జరిగింది. గున్నమ్మ వారి ప్రవర్తనని అసహ్యించుకుంటూ వరుసబెట్టి చివాట్లు పెడుతూంటే, ఆమెమీద తుపాకులు కాల్చారు. సివంగిమాదిరి ఆమె వారి నెదుర్కునేదానికి అప్పటికీ సాహసించింది. ఆమెను ఆడుమార్లు పోలీసులు కాల్చి చంపుతూవుంటే, కొనవూపిరి వున్నంతవరకూ పోలీస్ వారి

అన్యాయ అక్రమాల్ని ఎదుర్కుంటూనేవుంది. ఆమెమాదిరి ఈనాటికీ నిరాయుధులైవున్న విశాఖపట్టణం రైతాంగం, తాము బ్రతికుండగా, జంతు సభ్యతతో బ్రిటీషు సామ్రాజ్యవాదం ఆమె ఒళ్ళంతా తూట్లుపడేట్లు, కాల్చి చంపినందుకు తాము సిగ్గుపడుతూ, ఆ వీరవనిత జ్ఞాపకార్థం భక్తి శ్రద్ధలతో స్మారకదినోత్సవం జరుపుకుంటారు. 1941 సెప్టెంబరు 1 వ తేదీన అప్పటి భారతరైతాంగ అధ్యక్షురాలు శ్రీమతి భారతీదేవి వీరమరణం పొందిన అమరజీవి గున్నమ్మ సమాధివద్ద పుష్పమాలలు సమర్పించేందుకు వెళ్ళినపుడు అక్కడికి దాదాపు ఒక లక్షమంది రైతాంగం తమ భక్తి ప్రపత్తుల్ని చూపించేదానికి వచ్చారు. రైతులు మహోన్నతంగా—వీరోచితంగా చావటం నేర్చుకున్నారు. అంతేగాక, వారి అమరజీవుల్ని గౌరవించటంకూడా నేర్చుకున్నారు. పెరుగుతూవున్న అమరవీరుల సమాఖ్యకు ఆమె అధ్యక్షతవహిస్తున్నట్లుటతుఆం ద్వారా మనకు తెలుస్తుంది.

రాజకీయ కార్యరంగంలో సహితం, లుప్తైఘఅసంఖ్యాకమైన ఘన కార్యాల్ని సాధించారు. 1937–40 మధ్యకాలంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు, గ్రామీణ ప్రజల అప్పుల విముక్తికి రైతులందరికి అప్పుల బెడద తగ్గించేదానికి, జమీందార్లక్రింద మ్రగ్గుతున్న కౌలుదార్ల హక్కుల్ని సంరక్షించేదానికి ఆదివాసుల భూములు అన్యాక్రాంతం కాకుండా ఉంచే దానికి, ఇంకా తదితరమైన అనేక కార్యక్రమాల్ని గురించి "మారిటోరియం" ప్రకటించినవి.

ఆగస్టు విప్లవం—రైతాంగం :

1942 ఆగస్టు విప్లవ సందర్భంలో సుసంఘటిత అద్భుత వీరోచిత పాత్రని తీసుకున్నది ఎవరో కాదు; రైతులు. బస్తీలలోని మధ్యతరగతి ప్రజలు, విద్యార్థులు కూడా తమ పాత్రని తగినంతగానే స్వీకరించారు. కానీ రైతాంగం వీరిని అధిగమించింది. వారు ఒక్కుమ్మడిగా బ్రిటీషువారి రాకపోకల్ని బంద్ చేయగలిగిన సత్తా సామర్థ్యాలతో కార్యరంగంలోనికి దుమికారు. పోలీస్ కార్యాలయాల్ని, స్థానిక ప్రభుత్వోద్యోగుల్ని తమ అధీనంలో పెట్టుకున్నారు. ఎక్కడైతే వారు ప్రభుత్వ బలాల్ని దాని

తాబేదార్లని లొంగదీసుకున్నారో అక్కడ తమ పంచాయితీ రాజ్యాన్ని నెలకొల్పారు. సంయుక్త రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో, బీహార్, బెంగాల్, మహారాష్ట్ర తమిళనాడు ప్రదేశాల్లో పోటీ ప్రభుత్వాల్ని కూడా ఏర్పరిచారు. అన్నింటిలోకీ ముఖ్యమైన ప్రత్యక్ష సాధన మిడ్నపూర్ సతారా జిల్లాలలో జరిగినది. రైతాంగ ప్రదేశాల్లో ఆ తరువాత బ్రిటీషువారు తమ యావత్తు బలాన్ని ఉపయోగించినా, సంవత్సరాల పాటు కృషిచేసినా వారిని బ్రిటీషువారు ఉన్నంతకాలం అదుపులోనికి తెచ్చుకోవటం దుస్సాధ్యమైపోయింది.

ఈ విధంగా ఇరవైయవ శతాబ్దపు రైతాంగం, ముఖ్యంగా ఆగస్టు విప్లవానంతరం రైతాగం, తాము రాజకీయాధికారాన్ని సముపార్జించుకోవటమనే లక్ష్యంతో వున్నామని, కేవలం నిరాశ, నిస్పృహలతో వెనుకటిమా దిరి, ఇకముందు అప్పుడప్పుడు లూటీలు చేసి సంతృప్తిపడే స్థితిలో లేమని స్పష్టంగా వ్యక్తం చేశారు. ఆగస్టు విప్లవానంతర రైతాంగ పరిపాలనలో ఒక చెప్పుకోదగిన విశేషమేమంటే, ఏ వ్యక్తిగత ఆస్తులకు గానీ, లేక వ్యక్తులకు గానీ, లేక వారి అభీష్టాలకు గానీ, ఎలాంటి నష్టమూ కలిగించ లేదు. అయితే, ప్రభుత్వ ఏజంట్లని ఉపేక్షించలేదు; ప్రభుత్వ ఆస్తుల్ని మాత్రం చూస్తూ ఊరుకోలేదు. రహస్య ఉద్యమ కార్యక్రమాలు భారీయెత్తున కొనసాగినవి. విముక్తిపొందిన రైతాంగం చేతుల్లోని భూభాగంలో శాంతిభద్రతల్ని కాపాడే నిమిత్తం, పంచాయితీ రాజ్య స్థాపనలో సివిల్–క్రిమినల్ అధికారాల్ని పెంచారు. ఈ విధంగా 1942 ఆగస్టు విప్లవంలో రైతాంగం కేంద్ర శక్తిగా వ్యవహరించింది.

భారత స్వాతంత్ర్య సముపార్జనా నంతరం, రైతాంగ బలంతో పెంపొందిన భారత జాతీయ విప్లవ ప్రాముఖ్యత ఉధృతంగా ప్రదర్శించ బడుతుంది. ఆరు వందల భారత సంస్థానాల్లో తిష్టవేసుకుని వున్న రాజరికం, రాజరికంమీద ఆధారపడి జీవిస్తున్న భూస్వామ్య బహద్దూర్లు, జాగీర్దారులు, దేశముఖ్‌లు, ఇంకా తదితరులు ఇప్పుడు చరిత్రలో మొదటి సారిగా మంచు కరిగిపోయినట్లు కరిగిపోతున్నారు. భారత ఉప ప్రధాని అయిన సర్దార్ పటేల్ రాజకీయ ప్రజ్ఞావిశేషాలకు అభివందనలు తెలుపాల్సి

వుంది. దాదాపు సంస్థానాలన్నీ సమీప రాష్ట్రాల్లో విలీనమైపోవటం కానీ, లేక సమాఖ్యగా ఏర్పడటం కానీ జరిగింది. మొత్తంమీద వారికి కూడా భారతదేశ ప్రజాస్వామిక పంథా వర్తించేట్లు చేయబడింది. ఈరోజు 70 లక్షల మంది సంస్థాన ప్రజలు ప్రజాస్వామిక పరిపాలన అనుభవించ గలిగిన స్వేచ్ఛ లభించింది. భూస్వామ్య చట్టం సంకెళ్ళ నుంచి అతి విచిత్రంగా రైతాంగం పైటపడటమే కాకుండా, సంస్థానాధిపతి–భూస్వామి నిరంకుశత్వం క్రింద ప్రమగ్గిపోతున్న వారంతా కూడా విముక్తి చెందారు. ఇది వాస్తవానికి, గాంధేయ మార్గంలో సాధించబడిన ఒక గొప్ప సామాజిక విప్లవ పరిణామం. రక్తపాతం జరిపి సాగించే విప్లవం ద్వారా ఇంత కంటే వేగంగా, సులభంగా కార్యసాధన సాధ్యం కాదు.

రైతాంగ విప్లవవాదుల శక్తిసామర్థ్యాలు, రాజకీయ పరిపాలన, న్యాయ సంబంధమైన పనుల నిమిత్తం ప్రత్యేక పంచాయితీలను ఏర్పాటు చేసుకుని అవన్నీ సంయుక్తంగా, ఐక్యతతో చక్కగా నడుపుకోగలిగితే రైతాంగ విప్లవానికి మునుముందు ఒక ఉజ్వల భవిష్యత్తు ఆ సూత్రంలో ఇమిడి వుంది. 'సతారా' జిల్లాలో గ్రామాల దగ్గర నుంచి జిల్లా స్థాయి వరకు, ఈ పంచాయితీ క్రమాల నిర్మాణం జరిగింది. అది చరిత్రాత్మకమైన కార్యసాధన. వారు చట్టాల్ని చేసేటందుకుగానీ, లేక చట్టాల్ని అమలులో పెట్టేటందుకుగానీ తగిన సమర్థులుగా వ్యవహరించారు. వారు పన్నులు–సెస్సులు వసూలుచేసి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్ట గలిగారు. గత మహోజ్వల పంచాయితీ రాజ్యపు అలవాట్లు–ప్రజాస్వామ్యం వారి వారసత్వ హక్కులు కాబట్టి ఆ విధంగా చేయటం వారికేమాత్రం కష్టంకాదు. తమ సామాజిక కట్టుబాట్లతో పైనందిన వ్యవహారాలకు సంబంధించిన తగాయిదాలను పరిష్కరించే గ్రామీణ సత్తా సామర్థ్యం వారిలో గొప్పగా వుంది. ఇవే వారి వ్యవహారాలకు పునాదులుగా పనిచేసినవి. కాబట్టి ప్రజాస్వామిక పంచాయితీల ద్వారా, రాజకీయాధికారాల్ని చెలాయించటం గానీ, లేక పరిపాలనా నిర్వాహణం గానీ, వారు క్రొత్తగా నేర్చుకోవాల్సిన అవసరం లేదు. భారత–చైనా–ఆఫ్రికా దేశాల రైతాంగం ఎప్పుడైనా ఆర్థిక – రాజకీయ సంబంధమైన పెత్తనాన్ని హస్తగతం

చేసుకుంటే, ఆచరణలో చక్కగా పరిపాలించి చూపెట్టిన చరిత్ర ఒకవేళ బుజువు కావలసివస్తే వుంది.

రష్యాలో లెనిన్ మహాశయుడు వేరుచేసినట్లుగా, ఇతర భాగాలలోని శ్రామిక పోరాటాలతో మన శ్రామిక సత్యాగ్రహోద్యమాల్ని వేరుచేయటం ఇకను సాధ్యపడదు. ఎక్కడైతే పోరాటం జరుగుతుందో అక్కడకు, యావద్భారత దేశ శ్రామికం తమ దృష్టిని కేంద్రీకరించి, చందాలు వసూలుచేసి, అఖిలభారత వ్యాప్తంగా సానుభూతి దినాల్నిజరిపి, సాధ్యమైన సమస్త విధాల, ఆ బాధితులకు అనేక సందర్భాలలో సహాయ పడ్డారు. ఆ విధంగా మండసా సంస్థాన ప్రజలు, ఒరిస్సా సంస్థానాల ప్రజలు, శిబిర వాసులైన శరణార్థులు, బెంగాలీ వరదబాధితులు, రాయల సీమ కరువుబాధిత శ్రామికులు, మలబార్ శ్రామికులు, ఇంకా అనేకమైన ఇతర ప్రజలు అఖిలభారత సహాయాన్ని కష్టసమయాల్లో పొందారు. అఖిలభారత శ్రామిక కాంగ్రెస్, సమస్త శ్రామికాంగాన్ని, జాతీయ శ్రామిక ఐక్యత నిమిత్తం, సమీకరించగలిగిందని చెప్పటం సత్యదూరం కాదు.

బర్మాలో కూడా, 1925-27 మధ్య దాదాపు నాలుగోవంతు బర్మా వైశాల్యానికి మించి వున్న ప్రదేశంలో, ప్రసిద్ధి చెందిన 'ఐరావతి' విప్లవంలో శ్రామికాంగం ప్రముఖ పాత్రని తీసుకుంది. సాంఘిక అవిధేయతోద్యమం, పన్నుల నిరాకరణోద్యమం, సుసంఘటితంగా నడిపించబడినవి. ఈ విప్లవంలోని ప్రాముఖ్యత ఏమంటే, బర్మా శ్రామికులు తిరుగుబాటు చేసి ఒక పోటీ ప్రభుత్వాన్ని స్థాపించటం. అయితే పాపం, అది బ్రిటీషువారి బ్రహ్మాండ సామ్రాజ్యం ముందు నిలువలేక పోయింది. ఈ బర్మా విప్లవం, బర్మాకి భారత దేశంతో వున్న సంబంధమే కారణమని భావించి, అది ఇంకా విజృంభిస్తుందేమోననే భయంతో, భారత దేశాన్నుంచి బర్మాని విడగొట్టారు. అయితే ఆ ఎడబాటు, బర్మా విప్లవ ప్రజలకేమాత్రం అడ్డురాలేక పోయింది. నేనూ నా భార్య 1939 లో బర్మాని సందర్శించ బోయినపుడు బర్మా శ్రామికులు వారు ఏ విధంగా భారత శ్రామికాంగ ఉద్యమాల్ని అనుసరించి పోతున్నారో, బర్మా ప్రజలకు వారు కూడా ఎలా శ్రామిక కూలి ప్రజారాజ్య ఆశయాన్ని సాధించిపెట్టేటందుకు కృషి

చేస్తున్నారో వివరించారు. జపాన్ వారి చేతుల్లో బ్రిటన్ ఓడిపోయిన సందర్భంలో 1942 లో వారికి ఆ అవకాశం చిక్కింది. బర్మా ప్రజలు వారి జాతీయ ప్రభుత్వాన్ని వేరే స్థాపించుకున్నారు. అంతేకాక రాజ్యాంగ వ్యవహారాల్లో, యుద్ధాల్లో తమ నేర్పు ద్వారా, నూతన సమస్యలు ఎలా ఉత్పన్నమౌతవో అవగాహన చేసుకోగలిగారు.

ఇండియా, బర్మాలు స్వాతంత్ర్యం పొందిన తరువాత, ఈ ఉభయ దేశాలలోనూ రైతు ఉద్యమం పెరిగి ముందుకు పోతున్నది. భారత దేశం లోని రైతాంగం మీద ఎక్కువగా ఆధారపడిన కాంగ్రెస్ మంత్రి వర్గాలు. భూస్వామ్య విధానాన్ని రద్దుపరిచే చట్టాలు చేసే కార్య క్రమాన్ని చేబట్టినాయి. ప్రతిచోట భూస్వాములకు నష్టపరిహారం ఇవ్వ బడుతుంది. అంతేకాక, ముఖ్యంగా జమిందారీ ప్రాంతాల్లో వారికి చెల్లించవలసిన నష్టపరిహారం పెద్దు మొత్తాలు కావటం వలన పూర్తిగా జమిందారీని స్వాధీనం చేసుకునే దానికి ఆలస్యం జరుగుతున్న విషయం యదార్థమే! అయితే, అసలు ఆచరణలో భూస్వామ్యం అదృశ్యం అయిందనే చెప్పాలి. బర్మాలో కూడా కౌళ్ళు తగ్గిస్తూ, కౌలు రేటు స్థిరీకరిస్తూ కొన్ని చట్టాలు చేయబడటంతో త్వరలోనే తానొక వర్గ సభ్యుడుగా భూస్వామి ఇకను మచ్చుకైనా కనుపించటానికి వీలులేదు. ఈ ఉభయ దేశాలలో కూడా, రైతాంగ సంఘాలు తగిన బలాన్ని సంపాదించుకొనివున్నవి. తన మరణానికి ఒక్కరోజు ముందు జాతిపిత మహాత్మాగాంధీ స్వరాజ్య భారత దేశంలో నిజమైన పాలకులుగా రైతులు వుండి, తదితరులంతా వారి తరపున పరిపాలన జరుపుకోవలసి వుంటుందని ప్రకటించాడు. రైతుల, తదితరుల రాజకీయ స్వాతంత్ర్యం కోసరం పోరాడుతున్న మాకు ఆయన దీవెనలు యిచ్చాడు. వాస్తవానికి 1945 లోనే స్వరాజ్య భారత దేశంలో "ప్రజాస్వామిక కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్యం" కోసరం కాంగ్రెస్ పోరాడ గలదని ఆయన మన ప్రజలకు హామీ యిచ్చాడు కూడ.

ఈ రోజు మనం పూర్వకంగా కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య స్థాపన కోసరం రైతాంగ ఉద్యమం పాటుబడుతుంది.

రైతు కాంగ్రెస్–ఆంధ్రోద్యమం

అఖిల భారత రైతాంగ ఉద్యమ జన్మ స్థలం ఆంధ్రలోని "నిడుబ్రోలు" గ్రామం. పది శతాబ్దాల వెనుక కులోత్తుంగ చోళ చక్ర వర్తి బ్రహ్మాండమైన శివాలయానికి పునాదులు వేసినందు వలన, తదుపరి ఒక శతాబ్దానికి, చోళ సామ్రాజ్య ప్రధాన మంత్రులలో ఒకడుగా అక్కడి రైతు ఉండటం వలన అదిచాల ప్రముఖమైన ప్రదేశంగానే పూర్వంనుంచీ వుంటూవచ్చింది. ఈ గ్రామమే "అఖిల భారత చేనేత కాంగ్రెస్"కు ప్రధాన కార్యాలయం. అక్కడే 1933 లో మహాత్మాగాంధీ చేత ప్రారంభించబడిన "భారత రైతాంగ విద్యాలయం" కూడా నెలకొల్పబడి వుంది.

1923 లో ఆధునిక భారత రైతాంగ ఉద్యమం పుట్టింది. రష్యా వారి పరిశోధనల పట్ల, పూర్తినమ్మకంతో, ఉత్సాహంతో మన కష్టజీవుల్ని కూడా చైతన్య ప్రపూరితుల్ని చేసే సంకల్పంతో, అటువంటి సాంఘిక విప్లవం ఇక్కడ కూడ తేగలందులకు, నేను ఐరోపా నుంచి తిరిగి వచ్చిన వెంటనే అసంఖ్యాకంగా రైతు సమావేశాలు జరిపించబడినవి. నా సహచరులైన సోదర రైతుల్లోనుంచి అనేక మంది అమిత బాధ్యతాయుత ఉత్సాహంతో ఉన్నా నేను వారి వృత్తిలోను సంఘంలోనూ అన్ని విధాల భాగస్వామిని అయినప్పటికీ, వారు నాయందు ఆసక్తిని ప్రదర్శిస్తున్నప్పటికీ మహాత్మాగాంధీ చేత నడిపించిన సహాయ నిరాకరణోద్యమం విప్లవ చైతన్యాన్ని కలిగించేటందుకే కాకపోయినట్లయితే,దీనికి అనుబంధంగానే గుంటూరు జిల్లా పెదనందిపాడు–దుద్దుకూరు గ్రామాల్లో పన్నుల నిరాకరణోద్యమం ప్రారంభించ బడకున్నట్లయితే, వారినుండి నా కంత బాధ్యతాయుతమైన సహకారం లభించివుండేది కాదేమో! కానీ వ్యవసాయ కూలీల్ని సమీకరించి సంఘాల్లోనికి చేర్చేపని ప్రారంభించినపుడు, రాజకీయంగా రైతులంత చైతన్యంగా అభివృద్ధి పొందని హరిజనుల ఆ మనస్తత్వాన్ని తెల్సుకున్నపుడు పై విషయం నాకు స్పష్టమైంది.

1923–28 మధ్య హరిజనుల నుంచి గూడూరు రామచంద్రుడు, రైతుల నుంచి శ్రీ బాపినీడు, నేను, ఇంకా కొంతమంది స్థానిక సంఘాల్ని పెంపొందించే విషయంలో తీవ్రంగా కృషి చేస్తుంటిమి. 1928 లో ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం రైతు సమావేశాన్ని గుంటూరులో జరిపిన వెంటనే స్థాపించబడింది. అదే యావద్భారత దేశంలోనూ మొట్ట మొదటగా ఏర్పడిన రాష్ట్ర రైతు సంఘం. శ్రీ బాపినీడు, 'ఆలమూరు' సహచరుడైన యన్. సత్యనారాయణ నేను కార్యదర్శులుగా ఎన్నుకోబడ్డాం.

ఈ ఉద్యమానికి శాస్త్రీయ పునాదులు వేసే నిమిత్తం, "భారత గ్రామీణ ఆర్థిక సంఘం" అనే రెండు భాగాల ఇంగ్లీషు గ్రంథం ప్రచురించబడింది. రైతాంగానికి సంబంధించినన్ని సిద్ధాంతాలు 'ఆంధ్ర పత్రిక'లో ప్రచురితమైనాయి. అప్పటి వరకూ మేమురూపొందించిన కార్యక్రమమంతా, గ్రామ పునరుద్ధరణ, శాస్త్రీయ వ్యవసాయం. మంచిమంటలు. అధికోత్పత్తి చిన్నచిన్న భూఖండాల సమీకరణ, రైతు సంఘాలలో, వ్యవసాయంలో రైతుల మధ్య ఐక్యత, తక్కువ ఆర్థిక ఇబ్బందుల తొలగింపు అనే విషయాలను గూర్చి మాత్రమే పరిమితమై వుండేవి. ఒక విధంగా ఇటువంటి నిర్మాణాత్మక పద్ధతులతో అధికంగా భూమిని సాగుకు తేవడం, భూమిలేని వ్యవసాయదారులకు భూవసతులు కల్పించటం, గ్రామ—ఆటవిక పంచాయితీల నిర్మాణం కోసరం కృషిచేయటం ఈ మొదలైన వ్యవహారాలతో మా కృషి మిళితమై వుండేది.

1929 భారత రైతాంగ ఉద్యమంలో ఒక ప్రత్యేక సంవత్సరం ఎందుకంటే, ఆ సంవత్సరంలో, బెజవాడలో జరిగిన రెండవ రాష్ట్ర రైతు మహాసభ అధ్యక్ష స్థానాన్నుంచి, మొట్టమొదటగా నేను భారతదేశంలో "రైతు రాజ్యం" అనే నినాదం ఇవ్వగలిగాను. సంయుక్త రాష్ట్రంలోనూ బెంగాల్‌లోనూ కొద్దిమంది సోషలిస్టు భావాలు కలిగినవారు అప్పుడే రైతాంగ పార్టీల్ని స్థాపించుకుంటున్నారు.

ఈ "రైతురాజ్య"మనే నినాదం ఆంధ్ర రైతాంగ మనస్తత్వాన్ని ఆకర్షించింది. అందుకు కారణం లేకపోలేదు. వారు చాల కాలంపాటు

బ్రిటీషువారి పంథాలోనే నడిచి విప్లవాత్మకమైన జాతీయ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తున్నందున, వారు ఆధారంగా పట్టుకున్న బ్రాహ్మణేతరోద్యమం, దాని విలువని కోల్పోయింది. వారు యథార్థానికి దేశభక్తులే! అయితే, లభించే స్వరాజ్యం తమకు దక్కాలని వాంఛ. ఇతరులకు లొంగి వుండే స్వాతంత్ర్యాన్ని వారెన్నడూ వాంఛించలేదు. వారికి రాజకీయాధికారం కావాలని మనసులో వుంది. దానికోసరం నిరీక్షిస్తున్నారు కూడ. అది ఈ నినాదంలో వుందని వారు గ్రహించారు.

అయితే ఈ రాజకీయ నినాదం అనేక మంది ఇతర రాష్ట్రీయ కాంగ్రెస్ హృదయాల్ని ఆకర్షించలేకపోయింది. దానికి కారణం వారిలో తగినంతగా రాజకీయ చైతన్యం లేకపోవటమే! 1928 లో సర్దార్ వల్లభాయి పటేల్ చేత విజయవంతంగా నడిపించబడిన పన్నుల నిరాకరణోద్యమం ద్వారా, రాజకీయ చైతన్యానికి కావలసిన చిత్తు కార్యక్రమం తయారు చేయబడింది. ఆ కాంగ్రెస్ సత్యాగ్రహంలోని ఘన విజయం, అసంఖ్యాక కాంగ్రెస్ కనువిప్పుకు దోహదమైంది. అంతేగాక దేశమంతటా తమ రాజకీయ సజీవత్వాన్ని తరతరాల నుంచి అనుభవిస్తున్న జాతి బంధాల నుంచి విముక్తిపొందే నిమిత్తం, ఆ ఉద్యమం ద్వారా దానిని నిలబెట్టుకునేదానికి అవకాశం లభించటమేకాక, వారి రాజకీయ ఆకాంక్షలకు రెక్కలు కూడా వచ్చినవి. అయితే, బార్డోలీ సత్యాగ్రహం నుంచే పాఠాలు నేర్చుకోవాల్సినంతగా ఆంధ్ర కాంగ్రెస్ వెనుకబడిలేదు. వారు కాంగ్రెస్ రాజ్య నినాదంతో ప్రజా చైతన్యాన్ని ప్రజ్వలింప చేయ ప్రారంభించారు. అందుచేత అది ప్రధాన రాజకీయ శక్తిగా మసగలిగింది.

1930–34 ఆర్థిక మాంద్యం, కాంగ్రెస్ ఆదాయం క్రమంగా పడిపోవటం, వారి భూములకు తదితర వస్తువులకు విలువ తగ్గిపోవటం, అప్పుల భారం విపరీతంగా పెరిగిపోవటం. ఫలితంగా తమ భూవసతిని కోల్పోవటం, ఇవన్నీ కలిసి కాంగ్రెస్‌గానికి ప్రపంచమంతటా కళ్ళు చెరిపించి, ప్రపంచ మార్కెట్ల ద్వారా ప్రపంచ ధనిక వాద దోపిడీ విధానాన్ని చక్కగా చూపెట్టినవి. భారత కాంగ్రెస్ తమ సహజ విప్లవ ధోరణిలో ఈ వినాశనాన్ని ఎదుర్కునేందుకు ఎప్పుడూ తయారే!

అయితే, మళ్ళీ ఆంధ్ర రైతాంగమే సుసంఘటితమైన పంథాలో అఖిల భారత వ్యాప్తంగా నాయకత్వం వహించగలిగింది. పంజాబ్‌లోని సిక్కు రైతాంగం తమకు తాముగానే "అప్పుల విముక్తి సంఘాల్ని" స్థాపించుకున్న విషయం, బెంగాల్ ముస్లిం రైతులు కాలు అప్పులు, కాళ్ళ బకాయిలు చెల్లించ నిరాకరించటమే కాక, జైలుకు పోవటానికి కూడా తయారవటం, యదార్థమే! కానీ, అన్ని విధాలైన వ్యవసాయ అప్పుల విముక్తికి, 'మారిటోరియం' ప్రకటించమని ఆందోళన ప్రారంభించి విప్లవాత్మకమైన ఆంధ్ర రైతాంగం, ఆ మాంద్యంలో, ఒక పంథా చూపించి, తన మార్గదర్శకత్వాన్ని నిలబెట్టుకుంది. ఈ ఆందోళనవెనుక దాని రాజకీయ ప్రాముఖ్యతకూడా వుంది. దానితోపాటుగానే శిస్తు తగ్గింపుకు—మినహాయింపుకుకూడా ఆందోళన కొనసాగింది. ఈ ఆందోళనలన్నిటికీ చక్కని సుశిక్షిత కార్యక్రమమిచ్చే నిమిత్తం, మొట్టమొదటగా భారత దేశంలో, రైతుయాత్రలకు, రాజకీయ ఆర్థిక సంబంధమైన ఆయుధంగా ఉపయోగపడిన "రైతురక్షణ సంఘం" అనేది 1931 లో తెనాలిలో స్థాపించబడింది.

రెండువిధాలైన ఆర్థిక ఆందోళనా సమ్మేళనం, రైతుయాత్రల్ని ఆశీర్వదించటమేకాక రాజకీయ మనస్తత్వం కలిగిన, నిరుత్సాహ నిస్పృహ పూరితులైన, రైతాంగ సమీకరణకు, ఆ విధంగా దేశమంతటా తోడ్పడి నందున ఆంధ్రరైతు ఉద్యమం అఖిలభారత ప్రాముఖ్యత దృష్ట్యా వారిని ఆకర్షించింది.

జమిందారి వ్యతిరేకోద్యమం :

తిరిగి మరోమారు 1931 లో జమిందారీ విధానానికి వ్యతిరేకంగా ఆంధ్ర రైతాంగ ఉద్యమం నడువటంవలన, అది భారతప్రజల దృష్టిని ఆకర్షించింది. 1931 లో రైతు సంఘంచేత నియమించబడిన "ఆర్థిక విచారణ కమిటీ" జమిందారీ పరిపాలనలోని అవకతవకల్ని, ముఖ్యంగా "వెంకటగిరి" జమిందారీలోని స్థితిగతుల్ని వివరించింది. తద్వారా, మధ్య యుగపు ప్రజల బ్రతుకుకంటే ఆధునిక జమిందారీ ప్రాంతాల్లోని ప్రజల బ్రతుకు దుర్భరంగా వున్నదన్న నగ్నసత్యం భారత హృదయాల్ని కదిపి

వేసింది. స్వతంత్ర రాజులకున్న సమస్త అవకాశాల్ని జమిందార్లు ప్రజల రక్తాన్ని పీల్చుకుని అనుభవిస్తూ, ప్రజలయెడ తమ బాధ్యతల్ని మరిచి పోయారని తేలిపోయింది. ఇదికూడా అఖిలభారత దృక్పథానికెక్కింది. ఆంధ్రరైతాంగ స్థితిగతుల్నే ఆధారంగా పరిస్థితుల్ని తిలకించమని సంయుక్త రాష్ట్రాల రైతాంగానికి అలహాబాద్ నాయకుడు పిలుపిచ్చాడుకూడ.

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు, సత్యమూర్తి (మద్రాసు) శ్రీయుత విశ్వనాథదాస్ (మాజీ ఒరిస్సా ముఖ్యమంత్రి అయినాడు) నెల్లూరి వెంకట్రామా నాయుడుగార్ల సమక్షంలో జరిగిన "వెంకటగిరి జమిందారీ రైతాంగ" మహాసభలో చరిత్రాత్మకంగా, "జమిందారీ విధానం నశించాలి" అనే నినాదం ఆమోదించబడింది. ఆ నినాదానికి ప్రాతినిధ్యం వహించేదానికి, ఆ సమావేశానికి అధ్యక్షత వహించేదానికి నాకు అదృష్టం కలిగినందుకు ధన్యుడ్ని. ఆ తరువాత నాలుగేళ్ళకే అఖిల భారత నినాదంగా అది వ్యాపించింది. ఈరోజు భారతజాతీయ కాంగ్రెస్ సైతం దీన్నే మంత్రోచ్చారణగా స్వీకరించింది. అన్ని రాష్ట్రాలలోని తమ తమ శాసన సభలలో కాంగ్రెస్ మంత్రివర్గాలు జమిందారీ రద్దు బిల్లుల్ని తయారుచేసే విషయంలో—అమలు జరిపే విషయంలో తీవ్రంగా పనిచేస్తున్నవి.

నెల్లూరి వెంకట్రామానాయుడు :

జమిందారీ రైతుఉద్యమానికి తండ్రి, జమిందారీ విధానం నశించాలి అనే నినాదానికి మూలపురుషుడు, ఆంధ్రరైతాంగ విప్లవ తలమానిక, ప్రముఖ భారతీయవాది అయిన మన నెల్లూరు వెంకట్రామానాయుడు ఒక వేదరైతు. అంతేకాదు. స్వయంకృషితో, స్వానుభవవిద్యను పొందిన ఒక గ్రామస్థుడు. ఆయన ఒక ప్రముఖ రైతు నాయకుడు. వాస్తవానికి ఆయన భారతరైతు ఉద్యమానికే పితామహుడు. వెనుకటి ఆంధ్ర రైతు రాజులైన కాకతీయ— మనుమసిద్దులకు వారసుడు. ఆయన మహా భారతాన్ని రచించిన తిక్కన్న పుట్టిన ప్రదేశంలోపుట్టి, మహాత్మాజీ శక్తిని జీర్ణించుకున్నాడు. అటువంటి చైతన్యం కలిగిన విప్లవ కార్యకర్తని రైతాంగభక్తుని మరెవరినీ నేను చూడలేదు.

ఐరోపీయ సామ్యవాద పాఠశాలకుచెందిన మార్క్సుభావాలు మాబోటివారిమీద తమ ప్రభావాన్ని నిలబెట్టుకోవచ్చు. ఏవో కొన్ని సిద్ధాంతాలు చదివిన మాకు జమిందారీ రద్దువిధానాన్ని గురించి పోరాటం సృష్టించగలిగిన శక్తివుంటే వుండవచ్చు. మేము రైతురాజ్య సాధనగూర్చి కలలుగనటం కూడా సహజం. కానీ ఆంధ్ర సాహిత్యానికి–సంస్కృతికి–రైతాంగానికి నిజమైన ఈ ప్రతినిధి, భారతదేశ సుగుణ సంపదలకు పెట్టని కోట అయిన ఈ వ్యక్తి, 1926 లోనె, ఏ విధంగా విశాలదృష్టితో–అమిత ధైర్యంగా ఈ బలీయమైన దుర్భర విధానం, త్వరగా రద్దుకావలసిన ఆవశ్యకతని గూర్చి నినాదం ఇవ్వగలిగాడు? దీనికి నా సమాధానం: రెండు వేల సంవత్సరాల స్వాతంత్ర్య సంప్రదాయం, అధికారం, ఆత్మ గౌరవం, పంచాయితీ రాజ్యం, వెయ్యేండ్ల వీరపూజా సంప్రదాయం, యుద్ధసుసుకారం, మొదలైన దక్షిణభారత రైతాంగానికున్న లక్షణాలు; అనుమానాస్పదం లేకుండా మనదేశ పత్రికా స్వాతంత్ర్యానికి, రైతాంగానికి ప్రాతినిధ్యం వహించగలిగిన రామానాయుడువంటి వాడిని సృష్టించుకొని వుంటవి.

మతగురువులు, బుద్ధిజీవులు, వ్యాపారస్తులు, పారిశ్రామికులు, రాజులు, భూస్వాములు తమ మామూలు ఆచార అలవాట్లతో దేశాన్ని, సంఘాన్ని తమ చెప్పుచేతల్లో–అదుపాజ్ఞల్లో పెట్టుకున్న వ్యవస్థను, లెనిన్ రష్యన్ ప్రజల విజయసాధనద్వారా పటాపంచలుచేసిన కార్య విధానం నాపై ఎంతప్రభావాన్ని ప్రసరింపచేసినా: ఆంధ్రులకు సంబంధించిన మహోన్నత వీరోచిత–సత్సంప్రదాయపూరితమైన–అమరావతి, నాగార్జున, అజంతా శిల్పంద్వారా బుద్ధుని ప్రబోధాలతో, ప్రజాస్వామ్య ఆచరణకు సంబంధించిన సుస్థిర పునాదులు వేయకున్నట్లయితే; పది–పన్నెండవ శతాబ్దాల్లో, మత–సాంస్కృతిక–సాంఘిక సంబంధమైన వ్యవహారాల్లో, వీరశైవం–వైష్ణవీయం ఒకదాని నొకటి అధిగమించే విప్లవాత్మక పోటీ లేకపోయినట్లయితే; పదకొండునుంచి పదహ్నాలుగు వరకు, రాజ్యాంగ నైపుణ్యతలో సంఘ నిర్మాణ కార్యక్రమ సాధనలో సైనిక–సాంఘిక–ఆర్థికవిషయాలలో కాకతీయుల ప్రతాపం ప్రదీప్తిచెందక పోయినట్లయితే; పదహ్నాల్గవ శతాబ్దంనుంచి పదిహేడవ శతాబ్దంవరకు విజయనగరసామ్రాజ్యం,

యుద్ధభూమిలో సైనికసాహసం స్వాతంత్ర్యకాంక్ష, రాజకీయ ప్రజ్ఞల్ని గనుక చూపెట్టకపోయినట్లయితే; కనీసం చిట్టచివరకు పల్లెలు—చోళులు—చాళుక్యులు—సూరదృష్టితో అభివృద్ధిపరచివున్న పంచాయితీరాజ్యంలో, ప్రతి కులానికి—జాతికి వారి ప్రత్యేక పంచాయితీరాజ్య ప్రతిపత్తినిగురించి హామీ యిచ్చినందువలన, సమిష్టి వ్యవహారాలలో సమైక్యరాజకీయ తత్వంతో, సామాజిక పెత్తనంక్రింద ఆ ప్రజలు సంయుక్తంగా నివసించి వుండకపోయినట్లయితే; నేను యిన్ని సంవత్సరాలబట్టి, భారతజాతీయ కాంగ్రెస్‌చేత, దాని నైతిక మేధ అయిన మహాత్మాగాంధీచేత, ఆధునిక రాజ్యంలో—సమాజంలో, కష్టజీవులు అధికభాగాన్ని పొందే హక్కును, ఏకాంతంగా పోరాడి ఆమోదింపచేసివుండక పోయేవాడినే!

యదార్థానికి అధికారం—హోదా—స్వాతంత్ర్యం — దృఢనిశ్చయం, అనే వాటిని గతంలో అనుభవించిన ఫలితంగా ఉద్భవించిన సమిష్టిజీవితం—ఆత్మవిశ్వాసం—ఆత్మగౌరవం—ప్రజాస్వామ్యాల సుస్థిర సంప్రదాయాలు, వారికి గమనంలో లేకపోయినట్లయితే, నిరంతరం, క్షణక్షణం, నా కార్య రంగంలో ఆంధ్రరైతాంగ సహకారం బలమేగనుక ఆధారంగా లేకుంటే—నిత్యంకలిగే ఆటంకాల్ని ఉత్సాహంతో ఎదుర్కొగలిగే వాడినికాదు.

తమిళనాడు సిక్కు రైతాంగానికి సంబంధించిన భోగట్టాకూడా అలానే వుంది. మిగిలిన అన్ని రాష్ట్రాలవారికంటే కూడా మేమిచ్చిన కిసాన్ రాజ్య పిలుపుని తమిళనాడు—సిక్కు రైతాంగం, వారి నాయకులు అందుకొని, సమస్త దోపిడీ విధానాల్ని తొలగించుకునేదానికి, ఉద్యోగ, ఆర్థిక, అవకాశ—హోదాలకు సంబంధించిన విషయాలలో సాంఘిక సమానత్వాన్ని పొందేదానికి నేను చేసే కృషికి ఉత్సాహపూరితమైన మద్దత్తిచ్చారు. తమిళ రైతులకు సంబంధించినంతవరకు రాజ్యాంగనైపుణ్యతకు—వీరోచిత సైనిక సాధనలకు, పంచాయితీరాజ్యానికి, సంబంధించిన వ్యవహారాల్లో ఆంధ్రులమాదిరిగానే చక్కని పారంపర్య అలవాట్లని—అభిరుచుల్ని కలిగివున్నారు. కొన్ని విధాలవారు పంచాయితీరాజ్యానికి రాజకీయ సామాజిక స్వతంత్ర ప్రతిపత్తులతోవున్న సమాఖ్యకు ఆంధ్రుల కంటే గర్వించదగిన ప్రాతినిధ్యం వహించారనే చెప్పాలి.

ఆత్మ గౌరవ సంరక్షణ విషయంలో సైనిక చర్యల అభిరుచివిషయంలో ధైర్యసాహసాల విషయంలో సిక్కుల గొప్పతనం ఎవరికీ తెలియందికాదు. వారి సంఖ్యాబలం చాల ఎక్కువైనా, రాజకీయాల ప్రసక్తిలో చాల గొప్పవారుగా కనుపిస్తారు. ఎందుకంటే వారి శారీరక మానసికబలం అంత గొప్పది. గురుగోవిందసింగ్, ఆయన తదనంతరం వచ్చిన సిక్కు నాయకుల ఉద్బోధల ఫలితంగా వారికది సంక్రమించింది. ఎలాగైతే పర్వతాల్లోని అడవుల్లోని జంతుసముదాయంలో సింహం రాజుగా వుంటుందో, అదేమాదిరి తన సహచరులమధ్య సిక్కు సింహబలుడుగా వుండాలని వారి ప్రబోధం చేశారు.

దక్షిణభారత రైతాంగంలోకూడా, గుంటూరు జిల్లాలోని నాగులేరునది ఒడ్డున కారెంపూడివద్ద జరిగిన పలనాటి యుద్ధసమయంలో వీరపూజ సాంప్రదాయంద్వారా అదేమాదిరి ధైర్యసాహసాలకు సంబంధించిన ప్రబోధాలు చేయబడ్డాయి. ఆ ప్రబోధ సాంప్రదాయం దక్షిణభారత రైతాంగం స్వాతంత్ర్యాన్ని అధికారాన్ని, సామ్రాజ్య నిర్మాణాల్ని సాధించుకునేశక్తికి దోహదమైంది. పదాన్నవ శతాబ్దంలోనూ ఆతరువాత కూడా తిరిగి పదహారవ శతాబ్దంవరకు తమ పవిత్ర కృష్ణా–తుంగభద్రా నదులకు దిగువవరకు ఉత్తర హిందూదేశ పరిపాలకుల దండయాత్రల్ని దక్షిణ భారతరైతాంగం అడ్డుకోగలిగిన బలసంపత్తుల్ని ఆ వీరోచిత సాంప్రదాయమే కలిగించింది.

అటువంటప్పుడు ధైర్యం–ఆత్మ విశ్వాసంకలిగిన, దక్షిణ భారత దేశంలోని ఆంధ్ర–తమిళనాడు-మలబార్-కర్నాటక-రాష్ట్రాలరైతుల్లో, ఉత్తర భారతదేశపు పంజాబ్ – గంగాలోయలోని సిక్కు రైతాంగాల్లో, మన రైతుకూలి ప్రజారాజ్య నినాదం వెనువెంటనే చొచ్చుకుపోయిందంటే, ఆశ్చర్యపడవలసిందేమీ లేదు.

ఇలా చెప్పింతమాత్రాన ఇతరరైతులు ముఖ్యంగా ఆటవికజాతులు– ఆదివాసీ – హరిజనులు – ఉత్సాహవంతంగా రైతుకూలీ ప్రజారాజ్య ఆశయాన్ని ఆమోదించేదానికి తయారుగా లేరని చెప్పటంకాదు. వారికి

కూడా పంచాయతీ రాజ్యానికి సంబంధించిన సాంప్రదాయాలున్నయ్. ఈరోజుకూడా, తమ మన్య—లేక కుల సంబంధమైన సమస్యలలో పేచీలు రావటం తటస్థిస్తే, వారి ప్రజాస్వామికయుతమైన ప్రత్యేక పంచాయితీల ద్వారా తమకు తామునే పరిష్కరి చుకోవటం అలవాటులోవంది అంతేగాక, ఆటవికజాతులు, తమకుతాము స్వతంత్రులుగా భావించుకుని· వారి పర్వతాల్ని—లోయల్ని—అడవుల్ని—భూముల్ని తమ స్వంత మన్య· రాజ్య భాగాలుగా నిర్ణయించుకుంటున్నారు ఏదో ఒకరోజున ఆ ఆటవిక ప్రజాతంత్ర భాగాలను వారు నిజమైన పరిపాలకులు కాగలిగిన శుభ ఘడియలకోసరం నిరీక్షిస్తున్నారు. అదేమాదిరి మన హరిజనులుకూడా పంచాయితీ రాజ్యాన్నిగురించి ప్రత్యేక శ్రద్ధని చూపెడుతున్నారు. పశ్చిమ కనుమల్లో మంచి బలీయులైన మహారాష్ట్రీ రైతాంగం, కనీసం తమ స్వంత పెత్తనాన్ని పరిమితంగా, మహారాష్ట్ర వరకైనా పరిమితంగా చెలాయించుకునే నిమిత్తం కలలు·ంటున్నారు. ఎందుకంటే రాజకీయ ఆధిక్యత సాధించుకునేందుకు, వారు బ్రాహ్మణేతరోద్యమాన్ని తమ ఆత్మీయశక్తిగా భావించుకుని దానిలో కొంతకాలం ఉన్నారు కానీ, ఎప్పుడైతే అది మంచిదికాదని గుర్తించుకున్నారో ఇక అప్పటినుంచి ప్రజాధికారసాధన నిమిత్తం నిజంగా, దేశభక్తితో, సమర్థంగా పోరాడే సంస్థ భారతజాతీయ కాంగ్రెస్ అని గుర్తించుకుని జాతీయ కాంగ్రెస్‌ను బల పర్చే నిమిత్తం ముందుకు వచ్చారు. అదేమాదిరి ఆకాంక్షను, జాతీయ కాంగ్రెస్‌లో ఆధిక్యత సంపాదించుకునే నిమిత్తం గుజరాత్ రైతాంగం సంతృప్తికరంగా వచ్చి చేరింది. మన భారత జాతీయోధ్యమ పితామహులైన మహాత్మాగాంధీ భారత జాతీయ కాంగ్రెస్ పేరుతో ఈ నూతన ప్రజాస్వామిక రైతుకూలి ప్రజారాజ్య ఆశయాన్ని తమ ముందుంచారు. దాన్ని అమలుపెట్టేదానికి ఇక వారు ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు.

అయితే ఈ రోజుకుకూడా అనేక రైతాంగ సమూహాలు భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరకపోవటానికి కారణం వారిలోని రాజకీయ అసమర్థతకాదు. కాంగ్రెస్ వారుకానీ, కిసాన్ కాంగ్రెస్ కార్యకర్తలు కానీ ఈ ఇరవైయవ శతాబ్దంలో నూతన సిద్ధాంతాల్ని అభిప్రాయాల్ని

వారి సాంప్రదాయాలతో—అభిరుచులతో సమన్వయించి సమీకరించలేక పోవటమే! ఒకమారు ఈ సంబంధం చక్కగా నెలకొన్నదంటే, ఇక తదితరమైన ఏ వర్గాలుకూడా భారత రైతాంగమంత బలీయమైన రాజకీయశక్తిగా, భారత దేశంలో ముఖ్యుడుచేసుకోవటం అసంభవం.

కిసాన్ రాజ్యమనే ఈ చరిత్రాత్మక నినాదంతో ప్రజలలో చైతన్యాన్ని కలిగించుకుంటూ, వారినుంచి తిరిగి బాధ్యత తీసుకుంటూ 1936—38 సంవత్సరాల్లో నేను ప్రచారంచేస్తూ సర్యటిస్తుంటే, సోషలిస్టులు కమ్యూనిస్టులు, తమ మార్క్స్ సాంప్రదాయాల్ని దృష్టిలో పెట్టుకుని, వాటికి విఘాతం కలుగుతుందేమోననే బయంతో, నేను బస్తీ కార్మికుల్ని వ్యవసాయ కూలీల్ని మర్చిపోతున్నానని ఫిర్యాదులు మొదలుపెట్టారు. భారతీయ పంథాలో నేను సోషలిజంకోసరం పాటుబడుతున్నానని, మార్క్సిస్టు ధోరణి సాకంత పట్టుబడలేదని వారు కొంతసరకు గ్రహించగలిగారు. పాశ్చాత్యదేశాలవారు ఏ విధంగానైతే కార్మికుల్ని గురించి ప్రధానంగా ఆలోచించారో అదేవిధంగా నేను రైతులగురించి ప్రాధాన్యత ఇవ్వటం న్యాయమూ ధర్మమూను. నూరేండ్ల బూజుపట్టిన పాశ్చాత్యుల కార్మిక నియంతృత్వమనే నినాదాన్ని గురించి వారు చిలుకపలుకులు బలుకుతూవుంటే నేను ప్రజలకు రైతుకూలి కష్టజీవులకు స్వరాజ్యం దక్కాలని దానికి సంబంధించిన హామీ లిచ్చుకుంటూ వస్తున్న సత్యం వారికి అవగాహనకాలేదు. ఏమైనప్పటికీ దక్షిణ భారతదేశంలో, పంజాబ్‌లో కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య ఆశయ సాధనకోసరమై పోరాటం సాగించేందుకు నిశ్చయించుకున్నాం.

మద్రాస్, అఖిల భారతరైతు మహాసభ:

ఆంధ్ర దక్షిణభారత, రైతాంగపు ఈ సందేశాన్ని అందుకున్న అనంతరం వివిధరాష్ట్రాల్లో రైతాంగశాఖలు ప్రతి కార్యరంగంలోకి రెక్కలుకట్టుకుని చొచ్చుకుపోతున్న దేశైకమైన ఒక సంఘ నిర్మాణ ఆవశ్యకత అనేది మిగిలిపోయి వుండటంవలన, దానిని గురించిన ఆలోచన హెచ్చుగా అందరిలోనూ కలిగింది. తత్ఫలితంగా అఖిలభారత రైతాంగ

కార్యకర్తల సమావేశం మద్రాసులో 1936 అక్టోబరు మాసంలో నా అధ్యక్షతన జరిగింది.

అప్పుడే అఖిలభారత రైతు కాంగ్రెస్ సంఘాన్ని స్థాపించుకోవాలని తీర్మానించబడింది. కానీ కమ్యూనిస్టులు, సోషలిస్టులుకూడా కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్య ఆశయంతో ఉరకలుపెడుతూ పెంపొందుతూవున్న ఈ అఖిలభారత రైతు సంఘాభివృద్ధిని గురించి తీవ్రంగా భయపడి ఇటువంటి నిర్మాణం జరుగకుండా వుండాలని వాంఛించారు.

ఈ సందర్భంలో శ్రీగిరి, శ్రీమతి కమలాదేవి దక్షిణభారత పంచాయతీ రాజ్య సాంప్రదాయాన్ని గౌరవిస్తూ నా కార్యక్రమానికి అండగా నిలబడ్డారు. ఈ సందర్భంలోనే సోషలిస్టు పార్టీ మా కార్యక్రమాన్ని స్తంభింపచేసేదానికి పూనుకొన్నది. కొంతమంది వారి బీహార్ నాయకులు మద్రాసు సమావేశాలు జరుగుతున్న సందర్భంలోనే రాష్ట్ర విధానానికిమించి మా కార్యక్రమం విస్తృతంగా పోవటాన్ని గురించి మమ్మల్ని హెచ్చరిస్తూ ఒక ప్రకటన చేశారు. తరువాత రైతు లంతా భక్తిశ్రద్ధలు కలిగిన కొంతమంది వ్యక్తులకు వారి రాష్ట్ర సంఘాలకు సంబంధించిన వ్యవహారాల్లో ఎక్కువ ఉపయోగకరంగా కృషిచేసేటందుకుగాను నేను వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్న సందర్భంలో, నా నిర్మాణాత్మకకృషికి, ఎలాంటి సహకారం ఇవ్వకూడదని కాంగ్రెస్ సోషలిస్టుపార్టీలోనున్న సభ్యుల్ని సోషలిస్టుపార్టీ ఎంతో ఆదుర్దాతో హెచ్చరించింది. అయినప్పటికీ మా కృషి జయప్రదంగానూ విజయవంతంగానూ సాగింది. 1936 సం॥ డిసెంబరులో వారి కార్యదర్శిని మేము కాశీలో కల్సుకున్నపుడు "కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ మీరట్‌లో సమావేశమయ్యే సందర్భంలోనే రైతు సంఘాల ప్రతినిధుల సమావేశంకూడా, మరొకసారి మీరట్‌లో జరిపే అవకాశాలు వున్నట్టయితే" అనే ఒక షరతుతో సహకరించేదానికి ఆమోదించాడు. అటువంటి కోర్కెలోవున్న ఎత్తుగడల ప్రాధాన్యత నాకు తెలుసు. ఐనా అఖిలభారత ఉద్యమాన్ని బాహాటంగా నిరోధించేటటువంటి బాధ్యత తీసుకోగలిగినవారు చరిత్రలో ఎవరూలేరని నమ్ముతూ నేను వారి సూచనను, ఆమోదించాను. మేము

మీరట్‌లో సమావేశమై తిరిగి అఖిలభారత సమావేశాన్ని 1936 ఏప్రియల్‌లో లక్నోలో జరిపించేదానికి నిర్ణయించుకున్నాం. ఆ సమావేశం జరిగింది. అందులో అఖిలభారత కిసాన్ కాంగ్రెస్‌ని స్థాపించే నిమిత్తం, ఒక నిర్మాణ సంఘాన్ని ఏర్పాటు చేసేదానికి నిర్ణయించటం జరిగింది. అఖిలభారత రైతు సంఘాన్ని ప్రారంభించాలని మేము మద్రాసులో అనుకున్నవిధానానికి వ్యతిరేకంగా సంతకాలు పెట్టిన ఒక బీహార్ పెద్ద మనిషి ఈమారు తన తప్పును సరిదిద్దుకుని కమ్యూనిస్టు సోషలిస్టుపార్టీ వారుభయులూ కలిసి లక్నో సమావేశానికి అధ్యక్షత వహించవలసిందిగా ఆయనను కోరితే, విధిలేక ఆమోదించటమేకాక, తదుపరి నిర్మాణ సంఘానికి ఉన్న ముగ్గురు కార్యదర్శులలో తానొకడుగా వుండేటందుకు కూడా ఆమోదించాడు.

మొట్టమొదటగా 1936 డిసెంబరులో స్థానికంగా ఎన్నుకోబడిన రైతు ప్రతినిధులతో ఫైజ్‌పూర్ సమావేశం జరిగింది నన్ను దానికి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. తిరిగి మరోమారు ఈ సమావేశం జరుగకుండా, నిరోధించేదానికి కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ పూనుకుని దాన్ని విచ్ఛిన్నంచేసేటందుకుకూడ ప్రయత్నించింది కానీ వారి ప్రయత్నాలు నిష్ఫలమయ్యాయి. ఈసారి ఈ క్లిష్టసమయంలో కమ్యూనిస్టులు మాపక్షం వహించారు. ఈ విధంగా అఖిల భారత రైతు కాంగ్రెస్ తన భౌతిక స్వరూపాన్ని పొందుకుంది. కానీ, కాంగ్రెస్ సోషలిస్టులకు కమ్యూనిస్టులకు మధ్యవున్న వైరుధ్యాల్ని ఆధారంగా పెట్టుకుని, రైతాంగవేదికను తమ స్వప్రయోజనాలకు వినియోగించుకోవటానికి చేసిన సర్వప్రయత్నాలు భగ్నమైనాయి.

ఆంధ్ర రైతాంగోద్యమం పుట్టినప్పటినుంచి తనమట్టుకు తాను ఏకాంతంగా అప్పటివరకూ కృషిచేసుకుంటూ అఖిలభారత ఉద్యమానికి కాపరిగావున్న ఆంధ్రోద్యమం, దేశీక ఉద్యమం ప్రారంభంకావటంతో, దానిలో విలీనమైపోయింది.

ఆంధ్ర రైతాంగ ఉద్యమం తనకు తానుగా ఎన్నడూ జాతీయ స్వాతంత్ర్య సముపార్జనకు చుక్కానిగావున్న భారతజాతీయ కాంగ్రెస్

అనుసరించే జాతీయ, రాజకీయ విధానాలకువిరుద్ధంగా వ్యవహరించకుండా అది ఆ గురుతర బాధ్యతను తనపాలుగా కొంత పంచుకుంది. ఫైజ్‌పూర్ సమావేశానికి అధ్యక్షత వహించిన నేను భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వాన స్వాతంత్ర్యాన్ని సంపాదించుకునే నిమిత్తం, అన్ని రకాలైన వర్గ ఉపసంఘాలు దానితో సహకరించుకుంటూ, దాని వేదికమీద సమావేశమై తర్కించి నిర్ణయాలుచేసుకుని దాన్ని మాతృ సంస్థగా గుర్తించటం అవసరమని అప్పుడే ప్రకటించాను.

అయితే మార్క్సిస్టు విధానానికి బద్ధులైవున్న కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ—కమ్యూనిస్టు పార్టీలవారు ప్రతి ప్రజావేదిక మీద, తమ మధ్యనున్న వైరుధ్యాల్ని ఆధారంగా తీసుకుని, ఒకరికంటే ఒకరు ఆధిక్యత సంపాదించాలని తాపత్రయపడి, ప్రతి అవకాశాన్నికూడా తమ పార్టీ రాజకీయ స్వప్రయోజనాలకు వినియోగించుకోచూచిన ప్రయత్న మంతా 1942 లో ఉన్నత స్థాయికి చేరుకుంది. ఈ విధంగా అఖిలభారత రైతు ఉద్యమం ఒక మెట్టునుంచి మరోమెట్టుకు ఎక్కుతూవున్న తరుణ మది. ముందుగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీని, ఆ తరువాత ఫార్వర్డ్ బ్లాక్‌ని త్రోసిరాజనుకుంటూ కమ్యూనిస్టుపార్టీ అన్ని రాష్ట్రాల్లోనూ అతి జాగ్రత్తగా కీలకస్థానాల్ని తన చేతుల్లో పెట్టుకోగలిగింది. ఎప్పుడైతే ప్రజాయుద్ధ నినాదంతో రైతాంగ వేదికల్ని భారత వ్యతిరేక విధానాన్ని అనుసరిస్తూ 1942 ఆగస్టు ఉద్యమాన్ని కిసాన్‌సభ ద్వారా వెన్నుపోటు పొడుచటానికి కమ్యూనిస్టులు పూనుకున్నారో అప్పుడు ఆంధ్ర—తదితర దక్షిణ భారత రైతు కాంగ్రెస్ కమిటీలు కమ్యూనిస్టులచేత ఆక్రమించ బడిన, అఖిలభారత కిసాన్ సంఘంనుంచి విడిపోయి అఖిలభారత రైతు కాంగ్రెస్‌గా ఏర్పడ్డారు. ఈ విధంగా అసలైన రైతు కాంగ్రెస్ వాదులకు, ఇటీవలే తమతో పొత్తుకలిసిన, ఐరోపా రైతాంగ వ్యతిరేక విధానమైన కార్మిక నియంతృత్వానికి—భారత రైతాంగ విధానానికి విరుద్ధంగా—సన్నిహితమిత్రులైవున్నారని ఋజువుచేసుకున్న కొంతమంది మార్క్సిస్టు మిత్రుల దృతరాష్ట్ర హస్తాలనుంచి బయటపడేదానికి ఆరు సంవత్సరాల కాలం తీసుకుంది.

కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య ఆశయం :

రైతు ఉద్యమం, కేవలం రైతు రాజ్యమనే నినాదంతోనే, సుస్థిరంగా–ధృఢంగా నిలబడలేక పోయింది అది కిసాన్ మజ్‌దూర్ రాజ్యం అనే ఆశయానికి అభివృద్ధి చెందింది. అది కూడా చాలదు. ఉద్యోగస్తులతో విజ్ఞానులతో కళాకారులతో కూడిన విప్లవాత్మకమైన మధ్యతరగతి సవాల్‌కు అభ్యుదయకరమైన సమాధానం చెప్పుకోవాల్సి వుంది. కమ్యూనిస్టులకు ఆ సమాధానమే దొరకదు. వారి కార్మిక నియంతృత్వ విధానం, కిసాన్ మజ్‌దూర్ రాజ్యాన్నే ఆమోదించేదానికి వారి ఉత్సాహాన్ని వెనక్కు లాగుతుంది. 1938 లో జరిగిన అఖిల భారత కిసాన్ గయ సమావేశంలో దాన్ని ఆమోదింప చేసే దానికి తీర్మానం చేసేటప్పుడు వారి అస్పష్టసహకారం తెల్సిపోగుంది. తిరిగి 1940 లో పలాసా సమావేశంలో, దాన్ని తుదిసారి ఆమోదించ వలసి వచ్చినపుడు వారు తీవ్రంగా వ్యతిరేకించారు. అటువంటప్పుడు ఇక ఉద్యోగస్తుల్ని కళాకారుల్ని గురించి, మార్క్సు గీసిన హద్దుల్ని దాటి ఏవిధంగా బలపర్చ గలరు? ఆ ప్రముఖ పాత్రను తీసుకోవలసినటువంటి సందర్భంలో సోషలిస్టులకు అసలు ఏ అభిప్రాయాలూ లేవు. అయితే, మాకు సంబంధించినంత వరకు అటువంటి బాధలు లేవు. మేం ఏ ఐరోపీయ సిద్ధాంతాలకూ. విద్యాలయాలకూ దాసోహమని ఆ హద్దుల్లో నడువ వలసిన స్థితిలో లేము. మాకు సంబంధించిన మా విధేయతంతా మా విప్లవానికే! వాస్తవానికి అదే మా దృఢ నమ్మకం కూడా. అదే మాకుండవలసిన లక్షణమని కూడా క్రమేణా బుజువుపడింది. గాంధేయ విధానం, గాంధేయ ఆచరణ, భారత వ్యవహారాల్లో మా కార్యాచరణకు ఎంతో తోడ్పడి ముందుకు నడిపించాయి. కాబట్టి, ఉద్యోగస్తుల్ని కళా కారుల్ని రైతు కూలీ నాయకత్వాల్ని ఆమోదించేట్లుచేసి ఆ ఆశయం ప్రకారంగా వారి ఉత్సాహపూరితమైన సహకారాన్ని విశ్వాసాన్ని ఈ నూతన నాయకత్వం విధిగా పొందవలసిన అవసరాన్ని మేం గుర్తించాం. ఈ విధంగా మా రైతాంగ ఆశయం "కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య" ఆశయానికి చేరుకుంది. ఈ యుద్ధం ప్రజాస్వామిక విప్లవ ఉత్సాహానికి స్వేచ్ఛని కల్పించడమేకాక, భారత ప్రజారాజ్యంలో ఏ ఒక కష్టజీవుల

ఒరగతి కూడా తదితర తరగతుల మీద నిరంకుశత్వాన్ని చెలాయించ కూడదనే అభిప్రాయానికి మేం బద్ధులై వున్నందు వలన కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్య ఆశయమే ప్రజాస్వామ్యానికి శరణ్యమని నిర్ణయించుకున్నాం.

1942 ఏప్రియల్ మే నెలల్లో ఆంధ్ర రైతాంగ కాంగ్రెస్ వాదులు భారత రైతాంగ విద్యాలయంలో సమావేశమై ఈ ఆశయాన్ని ఆమోదించారు. వారు తమ సిద్ధాంతాల్ని 1942 మే నెలలో ప్రకటించారు కూడ. స్వరాజ్య భారత దేశంలో కష్టజీవులకే రాజకీయాధికారం సంక్రమిస్తుందని మహాత్మాజీ నుంచి, హామీలు పుచ్చుకునేందుకు అప్పుడు వారితో సంభాషణలు జరిపాను.

అదృష్టవశాత్తు అది ఒక స్వరూపంలోనికి వస్తున్న సందర్భంలోనే, మరోవైపున మమ్మల్ని జాతీయ క్లిష్టపరిస్థితులు తీవ్రంగా ఎదుర్కొన్నాయ్. 1942 ఆగస్టులో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ బొంబాయిలో సమావేశమై జాతీయ పోరాటాన్ని ప్రారంభించేదానికి తీర్మానించింది. మన ప్రజల్ని ఉత్తేజితుల్ని చేసేటందుకు భవిష్యత్ జాతీయ ప్రభుత్వంలోని, అధికారం పొలాల్లోనూ, ఫ్యాక్టరీల్లోనూ ఇంకా తదితరమైన వాటిలోనూ పనిచేసే కష్టజీవులకే సంక్రమిస్తుందని ప్రకటించారు. వెంటనే ఇదితమ ఆశయానికి అనుగుణ్యమైన హామీ అని ఆంధ్ర రైతాంగం అమితంగా సంతోషించింది. తుదకు మన రైతాంగానికి మహాత్మాగాంధీ ప్రజాస్వామికమైన కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్య ఆశయానికే కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహిస్తుందని నా ద్వారా ఆంధ్ర రైతాంగానికి హామీ ఇచ్చినపుడు దీన్ని సంతోషంగా సమర్థించ వునుకోవటమేకాక స్పష్టంగా తమ సిద్ధాంతాలేమిటో రూపొందించుకో మొదలుపెట్టింది. ఏ ఇతర ప్రభుత్వాల ఆధిపత్యం క్రింద గానీ, వారి ఆశయాల క్రిందగానీ బానిసలుగా వుండటానికి వారిష్టపడ లేదు. పాశ్చాత్య సోషలిజం లేక కమ్యూనిజం గిరిగీసి చూపెట్టే చారిత్రక నిర్వచనల్లో – హద్దుల్లో వారు ప్రమగ్గేదానికి తయారుగా లేరు. పన్నెండవ శతాబ్దంలో వారు భారతదేశానికి ప్రదానంచేసిన వినూతన వీరపూజ అనే ఒక విప్లవ సాంప్రదాయాన్ని ఏవిధంగా సృష్టించి

పెట్టారో, అదే మాదిరిగా ఈ ఇరవైయవ శతాబ్దంలో—తమ తీవ్ర పోరాటాల ద్వారా-అదృష్ట రేఖలు తీర్చిదిద్దుకునే నిమిత్తం, ఈ విప్లవాత్మక మైన ప్రజాస్వామిక కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య ఆశయాన్ని ఎంతో ఆశ ఆవేశాలతో స్వీకరించారు. ఒక విధంగా ఈ ఆశయం కాంగ్రెస్ వాదులందరికీ సమానంగానే వర్తిస్తున్నప్పటికీ కాంగ్రెస్ సోషలిష్టుపార్టీ అని కాంగ్రెస్‌లోని ఒక వర్గాన్ని పిలుస్తున్నట్లుగా, సంయుక్త రాష్ట్రాల్లోని అధిక సంఖ్యాక కాంగ్రెస్ వ్యక్తులు, తాము కూడా "కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య ప్రతినిధులు" అని పిలిపించుకోవటానికి కుతూహల పడుతున్నారు.

రైతులు పొందిన మరో విజయమేమంటే, మహాత్మాగాంధీ నిర్మాణ కార్యక్రమంలో ఆయా తరగతులకు సంబంధించిన కాంగ్రెస్ వర్గ సంస్థలలోనికి రైతుల్ని—కూలీల్ని, కాంగ్రెస్ వారు సమీకరించాల్సిన విధిని ఒక అంశంగా చేర్పించుకోవటం. నేనూ గిరిగారు 20 సంవత్సరాల నుంచీ చేస్తున్న నిర్మాణాత్మకమైన కృషే ఇది. ఈ విధంగా రైతులు, కూలీలు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, వారికి సంబంధించిన కాంగ్రెస్ వర్గాలతో, మన జాతీయ విప్లవాన్ని—కాంగ్రెస్ ఉద్యమాన్ని బలపర్చేటందుకు ముందుకు వచ్చారు.

కాంగ్రెస్ నాయకత్వం మహాత్మాగాంధీ బ్రిటీషు సామ్రాజ్యం మీద అహింసాత్మకంగా జరుపవలసిన పోరాటాన్నిగురించి మన రైతులు ఇచ్చిన తక్షణ సహకారం ప్రదర్శించిన వీరత్వం—ఆనందించవలసిన 'విజయాలు'. జాతీయ విప్లవానికి చక్కని విధేయతచూపి భారత రైతాంగం కమ్యూనిస్టుల మోసాలకు లొంగక పోవటం ముఖ్యంగా వర్గమనస్తత్వం కలిగిన ఆంధ్రులు, మహాత్మాజీ హృదయాన్ని చూరగొని తమ వర్గసంఘాలకు కూడా ఆయన నాయకత్వం వహించి చక్కని రక్షణ కల్పించేట్లు ప్రోత్సహించారు.

ఇక మన ఆంధ్ర రైతు ఉద్యమానికి సంబంధించిన ఘట్టాలకువస్తే అవకాశాలు కలిగిన రైతు కుటుంబాలలో నుంచి కమ్యూనిస్టులు—

సోషలిస్టులుగా పెరిగి వస్తున్న రైతాంగ యువకుల్ని బస్తీలలోని ఉద్యోగుల్ని రైతు ఉద్యమానికి అండగావుండేటందుకు వారి హృదయాల్ని చూరగొనే ప్రయత్నాల్ని చేశాం. రైతులకు విరుద్ధమైన మార్క్సిస్టు భావాలకు లొంగిపోయిన వారి మనస్తత్వాల్ని మార్చుకుంటూ కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య ఆశయానికి కట్టుబడేట్లు మా మాదిరిగానే వారు నిరంతర దీక్షతో సేవా తత్పరతతో వుండేట్లు చేయగల్గుతున్నామని భావిస్తున్నాం. ప్రముఖ కిసాన్ కాంగ్రెస్ వాదులు మాతోపాటువున్న నాల్గు సంవత్సరాలు, ఇంకా మేము ఎన్నో సంవత్సరాలపాటు కష్టనష్టాల కోర్చి త్యాగాలుచేసి పోరాటాలు జరుపవలసి అవసరాన్ని గుర్తించుకున్నారు.

రైతు యాత్రలు :

ఆంధ్ర రైతాంగ ఉద్యమం 1933 లో రైతు యాత్రలు నడుప ప్రారంభించింది. 1937 నాటికల్లా రైతాంగ ఉద్యమ అంబుల పొదిలో బ్రహ్మాస్త్రంగా మారిపోయింది. 25 జిల్లాలతో వున్న రాష్ట్రమంతటా కనీసం సంవత్సరానికి ఒక్కమారైనా ఈ యాత్రని మేము నడిపిస్తుండేవాళ్ళం. ప్రతిచోటకూడ రెవిన్యూ ఉద్యోగులు, మేము రైతుదినంగా ప్రకటించిన రోజుకోసం– మా యాత్రలకు సమాధానం చెప్పేటందుకు– ఏ గంటలోనైనా, తుదకు రాత్రి పన్నెండు గంటల సమయంలోనైనా తమ కార్యాలయాల్ని కనిపెట్టుకుని ఉండేవారు. 1939 లో భారతదేశానికంతటికీ ఈ బ్రహ్మాస్త్రం అద్భుతంగా ఉపయోగపడింది. బీహార్, సంయుక్త రాష్ట్రాల రైతాంగం, ఆ ఆయుధాన్ని ఎంతగా ఉపయోగించారో అంత విప్లవాత్మకమైన ఫలితాలు వారికి సిద్ధించాయి. దురదృష్టవశాత్తు ఇక్కడ కూడా ఈ నిర్మాణాత్మకమైన ఆయుధాన్ని కాంగ్రెస్ మంత్రివర్గాలమీద కమ్యూనిస్టులు విధ్వంసక పంథాలో చీటికి మాటికి ప్రయోగించి దుర్వినియోగం చేస్తుండేటప్పటికి మహాత్మా గాంధీ దీన్ని ప్రయోగించే విషయంలో రైతుల్ని తీవ్రంగా హెచ్చరించవలసి వచ్చింది.

మేం మాత్రం ఆంధ్రదేశంలో మరో అడుగు ముందుకు వేయవలసి వచ్చింది. కాబట్టి ఇచ్చాపురం నుంచి మద్రాస్‌కు ఈ రైతు యాత్ర నడిపించాం. కమ్యూనిస్టులు కూడా మాలో కలిశారు. అయితే వారి గడబిడకు తావులేని విధంగా మేం యాత్రని చక్కగా మద్రాసు వరకూ నడిపించి నాచే రూపొందించబడిన హక్కుల ముసాయిదాని, మధ్య మధ్య అందిన మరికొన్ని వివరాల్ని జోడించి అప్పటి ప్రధాన మంత్రి రాజాజీకి అందజేస్తే అహింసాత్మకంగా ఈ విప్లవం చక్కగా నడిచినందుకు ఆయన, ఆయన మంత్రివర్గం ఎంతో తృప్తిపడి మా కార్యక్రమాన్ని అమలు జరుపుతామని హామీ ఇచ్చారు. ఈ చరిత్రాత్మకమైన యాత్రలో కమ్యూనిస్టు కార్యకర్తల్ని కొద్ది శ్రమతోనే అనుపులో పెట్టగలిగాం. అది మాటగా, అది నిజమైన రైతుయాత్రగా ముజువుపర్చుకుంది.

1942 చివరి దశలో ఇతర దక్షిణ భారత రాష్ట్రాలలాలె ఆంధ్ర రైతాంగ ఉద్యమం కూడా నూటికి నూరు పాళ్లు జాతీయభావాలు కలిగిన పదఘోరణాల రైతాంగంతో పర్పడి, కాంగ్రెస్ కాసివారు, కాంగ్రెస్ వ్యతిరేక రాజకీయ పార్టీలు తమమీద చెలాయించే పెత్తనం ద్వారా అనుభవించవలసిన అసౌకర్యాల నుంచి బైటపడ్డారు. మేమప్పుడు అఖిల భారత కిసాన్ కాంగ్రెస్‌ను స్థాపించాం.

నేను చెబుతూ వున్న "కాంగ్రెస్ వాదులమైన మేమంతే ఎవరు? ఈరోజు వారున్న స్థితికి కిసాన్ కాంగ్రెస్ వారు ఎలా రాగలిగారు? వారి రాజకీయ లక్ష్యం ఏమిటి?"

కిసాన్ కాంగ్రెస్‌వాదులు—రైతాంగ విద్యాలయం :

మొట్టమొదటి నుంచి ఈ కిసాన్ సంఘ కార్యక్రమాల్లో రామానాయుడు, నేను ఒక గొప్ప ప్రతిబంధకాన్ని ఎదుర్కోవలసి వచ్చేది. పుట్టుకరీత్యా, వృత్తిరీత్యా రైతులైన అనేక మంది కాంగ్రెస్ వాదులు రైతు కాంగ్రెస్‌ని—కార్మిక సంఘాల్ని బలపర్చినంతగా సమిష్టి (అన్ని వర్గాలతో కూడిన ప్రజా సంఘాల్ని) ప్రజా సంఘాల్ని బలపర్చే విషయంలో అనుకున్నంత శ్రద్ధ చూపేవారు కాదు. అయినా మేమీ

సమిష్టి ప్రజా సంఘాల నిర్మాణ విషయంలో వారి మీద ఆధారపడలేక పోయాం. అందుకని రైతుల్ని సమీకరించి రైతులకు కార్మికులకు సంబంధించిన ఆర్థిక రాజకీయ సాధారణ సూత్రాల్ని జాతీయ విప్లవానికి సంబంధించినంత వరకూ భారత జాతీయ కాంగ్రెస్ ఆశయాలు—అభిప్రాయాలు-కార్యసాధన-కార్యవిధానం ఈ మొదలైన వాటికి సంబంధించినంత వరకూ రష్యా విప్లవం మీద దృష్టిని కేంద్రీకరించి నంచిన వివిధ ప్రపంచ జాతీయ—సామాజిక విప్లవాల భోగట్టా—చరిత్రగురించి పాఠాలు చెప్పవలసిన ఆవశ్యకత కనుపించింది. అందుకోసరం మా కుటుంబపు 75000 రూపాయల ఆస్తితో ప్రసిద్ధిచెందిన 'నిడుబ్రోలు' 'భారత రైతాంగ విద్యాలయం' స్థాపించబడింది. 1934 నుంచి, అక్కడ మేము మూడు నెలలకు, ఆరు నెలలకు కొన్ని రోజులపాటు విద్యాలయాన్ని నడుపుతున్నాం. మొట్ట మొదటినుంచి కూడా యువజనుల్ని—హరిజనుల్ని—ఇతర వ్యవసాయ కూలీల్ని ఆహ్వానిస్తూనేవున్నాం. అంటరాని తనాన్ని పోగొట్టటం, అందరం సహపంక్తి భోజనాలు చేయటం, కులభేదాలు పోగొట్టటం మొదలుగాగల విషయాల గురించి చాల శ్రద్ధ తీసుకునే వాళ్ళం, ఈ విద్యాలయంలో దాదాపు రెండువేల మందికి తరిఫీదిచ్చిపంపాం.

యదార్థానికి ఈ తరహా విద్యాలయాల్లో భారత దేశమంతటికీ ఇదే మొట్టమొదటిది. తరువాత కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ బీహార్ ఆంధ్రాలలో తన తరిఫీదు కేంద్రాల్ని ప్రారంభించుకుంది. ఇటీవలే అసంఖ్యాక కాంగ్రెస్ విద్యార్థులు, వివిధ రాష్ట్రాల్లో పౌర కళాశాలలు స్థాపించుకునే దానికి తగిన సహాయంచేసే అవకాశం నాకు లభించింది. దురదృష్టవశాత్తు ఈ విద్యాలయాన్ని నడుపుతున్న మేము మన జాతి—జాతీయ కాంగ్రెస్, విప్లవ జీవితానికి సంబంధించిన యుగసంధ్యిలో నివసించాల్సి వచ్చింది. మహాత్మాగాంధి తన మనసును తాను తెల్సుకోవడమేకాక, తన లక్ష్యాన్ని చేరుకునే మార్గాన్నికూడా తెల్సుకున్నాడు. పండిత నెహ్రూకి పాశ్చాత్య సోషలిస్టు సిద్ధాంతం తెల్సు. ఆయనకు మహాత్మాగాంధీ ఆశయాలు—అభిప్రాయాలు కూడా తెల్సు. అంతే కాదు—వాటి ప్రభావాన్ని తాను స్వయంగా చూచి. అనుభవించాడు,

అయితే, ఇప్పుడాయన 1920-40 సంవత్సరాల గాంధేయవాదాన్ని కానీ, లేక పాశ్చాత్య సోషలిస్టుల కార్మిక వాదం కానీ పూర్తిగా అనుసరించ లేదు. అటు గాంధేయానికి ఇటు సోషలిజానికి చెందని మరో వక్రగతిని బట్టి పోతున్నాడాయన. అందుకని భారతజాతీయ విప్లవ సాంప్రదాయంలో తయారైన మాలో కొందరు, రైతాంగ భారతదేశంలో మా అభిప్రాయాలతోనున్న మరి కొందరు మా పరిణామ ధోరణిలోని పంథాని చేపట్టటానికే నిర్ణయించు కుంటున్నారు. సహజంగా మా సిద్ధాంత సంబంధమైన విషయం అందరికీ సుబోధం కానందున భారతదేశపు ప్రాముఖ్యత కమ్యూనిస్టు పార్టీ సుస్థిర పునాదుల వైపుకుపోతుంది. అందుకనే మాలో నూటికి ముప్పై మంది, కాంగ్రెస్ సోషలిష్టు పార్టీ నుండి 90 మంది ఆంధ్ర యువజనులు కమ్యూనిష్టు పార్టీ సభ్యులై పోయారు.

మా దగ్గర తరిఫీదు పొందినవారిలో అధిక సంఖ్యాకులు, భారత రైతాంగానికి కమ్యూనిస్టుల విధానం ఆత్మహత్యా హేతువని గ్రహించి అంతకంటే రైతులకు భారత జాతీయ కాంగ్రెస్ వలననే క్షేమమని భావించినవారు, సోవియట్ రష్యానుంచి లండన్ మీదుగా బొంబాయికి దిగుమతి అయ్యే సిద్ధాంతాల సముదాయాన్ని చేబట్టటానికి వారు నిరాకరించారు. ఈ విధమైన నూటికి నూరుపాళ్ళు రైతాంగతత్వం కలిగిన వ్యక్తులు, ఆంధ్ర రైతాంగ ఉద్యమానికి-రైతు కాంగ్రెస్‌కు, విధేయతగా వుండి దానిని ఆంధ్రలో ఒక బలీయమైన ప్రధాన శక్తిగా నిలబెట్టారు.

ఈ కిసాన్ కాంగ్రెస్ కార్యకర్తలే రైతు సంఘాల్ని, గ్రామాలు-తాలూకాలు-జిల్లాలవారీగా నిర్మాణం చేసుకుంటూ ఆంధ్ర ప్రాంతాల్లోని రైతాంగాన్ని మేల్కొల్పుతూ, వార్షిక సమావేశాన్ని జరుపుకుంటూ పని చేశారు. రైతు యాత్రలు నడిపించబడినవి. దినదినం పెంపొందుతున్న రైతు యువకుల్లో రైతాంగ నినాదాలు--రైతుగేయాలు వ్యాప్తి చేయబడినవి. తద్వారా ఉత్తేజితులైన యువకులు తమ జీవితమంతా రైతుసేవకు వినియోగించటానికి విప్లవాత్మకమైన కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య ఆశయాన్ని వ్యాప్తిచేసేదానికి కంకణధారు లయ్యారు.

అటువంటి నినాదం, కార్యక్రమం, సుశిక్షణే గనుక వారికి లేక పోయినట్లయితే పాతబడిన కాంగ్రెస్ వృద్ధులు, పైబడి వచ్చే కమ్యూనిస్టు ప్రమాదాన్ని ఎలా ఎదుర్కోగలరు ? అందుకనే గత 18 సంవత్సరాల నుంచి ఆంధ్రలో రైతాంగతత్వం కలిగిన యువక బృందాలు నాయకత్వం స్వీకరించే నిమిత్తం తయారు చేయబడినవి. వీరే ఈనాడు కాంగ్రెస్ కమిటీలలో ప్రధాన పాత్రల్ని తీసుకుని వ్యవహారాలు నడుపుకుపోతున్నారు.

ఆంధ్ర రైతాంగానికి జాతీయ కాంగ్రెస్-రైతు కాంగ్రెస్ నాయకత్వాలు పొందకుండా కమ్యూనిస్టులు వేసిన పాచికలు (పాపం) ఒకటి కూడా పారలేదు. వారి కృషి అంతా వృథా అయింది. మేమంతా జైలులో వున్నపుడు నిర్లజ్జగా డబ్బు ఖర్చుపెట్టి, యుద్ధకాలపు ఫొటోగ్రాఫర్లని రప్పించి, దేశమంతటా తమ నాయకుల్ని మిత్రుల్ని ముందు బెట్టుకుని, ప్రభుత్వ సొమ్మును రాబట్టి తమకు చేతనైనంతవరకూ అసందర్భ పనులు చేసుకుంటూవచ్చారు. కానీ తుదకు వారు పప్పులో కాలువేశారు. 1944 బెజవాడ అఖిల భారత రైతు సమావేశం, 1945 ఆంధ్ర సమావేశం ఈ రెండూ రైతుల పేరుతో, మామీద విరుద్ధ ప్రచారం చేసే వేదికలుగా మాత్రమే ఉపయోగపడ్డాయి. వారి రాజకీయ నాయకులు సహితం మమ్మల్ని దుయ్యబట్టే కార్యక్రమం తప్ప మరొకటి తీసుకోలేదు. మాకు విరుద్ధంగా ప్రజామనస్తత్వాల్ని విషపూరితం చెసేదానికే ఆ సమావేశాలకు ప్రజల్ని పిల్చారేమో ననిపించింది. అయితే వారు కృతకృత్యులు కాలేక పోయారు.

ఇక ఆంధ్ర రైతు కాంగ్రెస్ చేసే దినచర్యకు వస్తే; ప్రధాన అవసరాలకు సంబంధించిన మూల సూత్రాల్ని అర్థం చేసుకుని సాధ్యమైనంత వరకు వాటి పరిష్కార మార్గాల్ని గురించి అది కృషి చేస్తూ వుంది.

గ్రామ పంచాయితీలు :

వారు కోరుతున్న వాటన్నింటిలోకీ అతి ముఖ్యమైందేమంటే, గ్రామ పంచాయితీలను సంస్కరించి, కొన్ని శతాబ్దాలుగా వస్తున్న గ్రామ

స్వప్రభుత్వ సాంప్రదాయాల్ని వ్యవస్థీకరించాలని. కాబట్టి శ్రీ పి. వి. బి. నరసింహారావుగారు ప్రధాన కార్యదర్శిగా 1931 లో గ్రామ పంచాయితీ సంఘాన్ని గుంటూరుజిల్లా రైతు కాంగ్రెస్ స్థాపించింది. అనేక మంది నమ్మకమైన సహచరుల సహకారంతోనూ మేముభయులం రెండేళ్ళపాటు కష్టపడి పనిచేసి మొత్తం జిల్లాలోని 960 గ్రామాలకుగాను 700 ల గ్రామాలలో పంచాయితీలు ఏర్పడేట్లు చేయగలిగాం. ఆ విధంగా ప్రతి గ్రామానికి దాని స్వపరిపాలనా హక్కు సంక్రమించటంతో ఒక విధమైన ప్రత్యేకత కూడా వచ్చింది.

ఈ పంచాయితీల నిర్మాణం జరిగిన అనంతరం మొట్టమొదటగా లభించిన ప్రతిఫలం ఏమంటే రైతులవద్దనుంచి ప్రభుత్వం వసూలుచేసే భూశిస్తు ఆదాయంలోనుంచి రూపాయికి అర్ధణా చొప్పున ఆయా స్థానిక పంచాయితీలకు ప్రభుత్వం ఇచ్చే ఏర్పాట్లు జరిగాయి. గ్రామ సంపదని కొల్లగొట్టి తీసుకుపోతున్న మొత్తం నుంచి ఈ మాత్రమైనా గ్రామాలకు సంక్రమించేదానికి ఈ విధంగా దోహదం కలిగింది.

రెండవది : అనేక రహదార్లు, కొలతలు, వాటిపైన వంతెనలు, చెరువులు, బావులు అనేక గ్రామాల్లో ఏర్పాట్లు చేసుకోగలిగాం. వాటి మొత్తం ఖరీదు ఏడులక్షలైతే, ఇందులోనుంచి మూడున్నర లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. మిగిలింది గ్రామ ప్రజల కష్టం.

అటువంటి నిర్మాణాత్మకమైన కృషి పశ్చిమ గోదావరి జిల్లాలో శ్రీ నాగరాజు, కీ॥ శే॥ ఎన్. సుబ్బారావుగార్ల పర్యవేక్షణ క్రింద, తూర్పు గోదావరి జిల్లాలో ఎన్. సత్యనారాయణగారి ఉత్సాహం ద్వారా, అనంతపురం జిల్లాలో శ్రీ వి. వి. రావుగారి ద్వారా జరిగింది. ఈ పంచాయితీల ఉద్యమం ప్రారంభించబడినప్పటి నుంచీ దాదాపు ఆంధ్ర దేశంలో సగం గ్రామాలు, అనేక జిల్లాలు, స్వతంత్ర ప్రతి పత్తితో స్థానిక పౌర సంబంధమైన విషయాల్ని పంచాయితీల ద్వారా పరిష్కారం చేసుకో గల్గుతున్నారు.

యుద్ధ సమయంలో ఏర్పడిన కలహాల్ల ప్రభుత్వం ఈ పంచాయితీలని గ్రామోద్యోగులకు, ప్రభుత్వోద్యోగులకు అప్పగించాలనిచూచింది. అప్పటి అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ ఈ ప్రజాస్వామిక విరుద్ధ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఒక ప్రత్యేక సమావేశం జరిపించిన ఫలితంగా, అదృష్టవశాత్తు ఆ నిర్ణయం రద్దుచేయబడింది.

రైతు ఉద్యమం రైతుల క్షేమం నిమిత్తం, సహకార సంఘాల అభివృద్ధి చేసేటందుకు కూడా కృషి చేస్తుంది. మన రైతు కాంగ్రెస్ కార్యకర్తల్లోని పెచ్చు మంది సహకార బ్యాంకులు, మార్కెటింగ్ ఫెడరేషన్స్, భూ తనఖా బ్యాంకులు, సహకార సంఘాలు కన్సాలిడియేషన్ సొసైటీలు నిర్మాణం చేసుకునే విషయంలో ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారనటం అనుమానాస్పదం కాదు. ఈ యుద్ధం సహకారానికి ఎంతో దోహదం కల్పించింది. అటువంటప్పుడు రైతులు ఈ సహకారాన్ని వినియోగించుకునేట్లు చేసే విషయంలో మేం వెనుకంజ వేయాల్సిన అవసరం లేదు.

మేము సహకార భూసాగు విధానానికి కూడా ప్రాతినిధ్యం వహించాం. భూవసతి లేని వ్యవసాయదారులకు సహాయపడే నిమిత్తం అసంఖ్యాకంగా భూసంఘాల్ని స్థాపించాం. సహకార వ్యవసాయం ద్వారా, సాముదాయక స్వామ్యం ద్వారా వ్యక్తిగతమైన ఆస్తులు, ప్రభుత్వ ఆస్తులు అదనంగా వారు సాగుచేసుకునేదానికి అవకాశాలు లభించగలవు.

ఈ రైతు ఉద్యమం, రైతులు తమ ఇండ్ల స్థలాల్లో, దొడ్ల స్థలాల్లో, పొలాల్లో ఆహార సంబంధమైన కూరగాయలు అధికంగా పండించి ఉత్పత్తిని పెంచేదానికి రైతులకు స్వయంపోషకత్వాన్ని నేర్పుతూవచ్చాం. ఇది అంత విజయవంతం కాకపోయినా, చాల ప్రదేశాలలో కార్యాచరణ జరిగింది.

నీటి వనరులు కల్పించటమనేది రైతుల నిమిత్తం మొట్టమొదటగా తీసుకోవలసిన చర్య. ఆరు సంవత్సరాలపాటు తీవ్రంగా చేసిన కష్టం ద్వారా గుంటూరు జిల్లాలో 65000 ఎకరాల భూమిలో, అటువంటి సౌకర్యం

కలిగినందువలన నా కష్టం ఫలించింది. కీ॥శే॥ రైతు సోదరుడు మన పింగళి నిర్మాణాత్మక విజ్ఞతకు, దానికి సహకార మిచ్చిన అనుభవజ్ఞులైన ఇంజనీర్లు శ్రీ రామలింగయ్యర్, కీ॥ శే॥ ఆరోగ్యస్వామి మొదలియార్ గార్లకు ధన్యవాదాలు. వీరి సహకారంతో మేం గురుతరమైన బాధ్యతని చక్కని ఇంజనీరింగ్ పద్ధతిలో ప్రణాళికలు తయారుచేసి ప్రభుత్వంచేత ఆమోదింపచేశాం. రైతులు నీటి వనరులకు సంబంధించిన ప్రణాళికల్ని ప్రభుత్వం, సులభంగా—జాగ్రత్తగా పరిశీలించి ఆమోదించేదానికి, ప్రజ్ఞావంతులైన ఇంజనీర్ల సహకారం రైతు ఉద్యమానికి ఎంత అవసరముందో పై విషయం వివరించి చూపిస్తుంది. ఇంగ్లాండ్—డెన్మార్క్—స్వీడన్ మొదలైన ఐరోపా దేశాల్లో కూడా రైతు సంఘాలు, అటువంటి ప్రజ్ఞావంతుల్ని నియమించుకుని సత్ఫలితాల్ని పొందటాన్ని ఆయా దేశాల్లో పర్యటిస్తూ గ్రహించాను.

మేము తుంగభద్ర-సంగమేశ్వర, రామపాదసాగర ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంతోకాలంనుంచి ఆందోళనచేస్తూ వుంటే, చిట్టచివరకు, తుంగభద్ర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణానికి, ప్రభుత్వం పూనుకుంది. ఉత్తర విశాఖజిల్లా వాస్తవ్యుడైన కీ॥ శే॥ శ్యాంబాబు, నాగావళి, వంశధార, మహేంద్రతనయ ప్రాజెక్టుల అభివృద్ధికోసరం తీవ్రంగా ప్రచారం ప్రారంభించాడు. కానీ, ఈరోజుకుకూడా ప్రభుత్వం ఆ పనుల్ని నెరవేర్చలేదు. అదేమాదిరి శ్రీయుతులు కోటిరెడ్డి, ఓబులరెడ్డి, బాలిరెడ్డిగార్లు, ఇంకా అనేకమంది రాయల సీమవాసులు, మేజర్—మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు, రైతు వేదికలనుంచి ఆందోళన చేస్తున్నారు. తరచు కరువులకు దురదృష్టానికి గురిఅవుతున్న ఈ ప్రాంతానికి నీటి వనరుల సౌకర్యార్థం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలసివుంది. అయినప్పటికీ ఇంతవరకూ దాని అవసరమేమీ తీర్చబడలేదు. అందుకోసరం రైతు కాంగ్రెస్, శీఘ్రంగా సమస్యల్ని పరిష్కరించే నిమిత్తం, ప్రభుత్వదృష్టిని మరలించేటందుకు, ప్రత్యేకసాధనగా ఇరిగేషన్ మహా సభల్ని ప్రారంభించింది. ఇటీవల కొన్ని మాసాలనుంచి, కాంగ్రెస్ మంత్రివర్గాలు ఈ పంథాలో ఉత్సాహాన్ని చూపిస్తున్నయ్. ఇటువంటి ప్రదేశాల్లో ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు వ్యవసాయ సౌకర్యాల నిమిత్తం ఖర్చుపెట్టినప్పటికీ అది చాలదని నా విశ్వాసం.

అడవులు :

కొల్లగొట్టబడుతున్న ఆటవిక సంపదని రక్షించుకొని, అభివృద్ధి చేయటమనేదికూడా, మన రైతు ఉద్యమానికి, ప్రధాన కార్యక్రమంలోని ఒకభాగం. 1935 లో కంభంలో జరిగిన ఆటవిక రైతుల మహాసభకు ప్రత్యేకశ్రద్ధ పూనుకొని తయారుచేసిన నివేదికను శ్రీ బాలరెడ్డిగారు రూపొందించిరి. ఆ తరువాత దాన్ని మేము ప్రభుత్వానికి నివేదించాము. ప్రభుత్వంకూడా ఆ నివేదికలోని అంశాలకు తృప్తిపడింది. ఫలితంగా అడవులలో పశువులు మేపుకునేదానికి వేస్తున్న పన్నును తగ్గించింది.

నిత్యం నాశనమైపోతున్న అడవుల్ని గురించి ప్రత్యేకశ్రద్ధ తీసుకుని, వాటిని రక్షించుకోవలసిన ఆవస్యకతని గుర్తించుకొని ఆ విధంగా అడవుల పెంపుదలను, ఆటవిక సౌభాగ్యాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవస్యకతని మన రైతులమధ్య విరివిగా ప్రచారం చేయాలి. ప్రభుత్వం తెలివితక్కువగా మోటార్లకు, లారీలకు, ఇంకా తదితర విషయాలకు కావలసిన బొగ్గును తయారు చేసేటందుకు, గుత్తదార్లకు అమూల్యమైన అడవుల్ని అప్పజెప్పి నాశనం చేస్తున్నపుడైనా రైతులు తమ బాధ్యతల్ని గుర్తించుకోవాల్సిన అవసరంవుంది.

పశువులు :

మనం మన పశుసంపదని రక్షించుకోవలసిన అవసరంకూడా ఎంతో వుంది. పశు వైద్యశాలల గురించి మనమెంతో ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఈ విషయంలో తన అసమర్థతను తెలియజేస్తూనే వుంది. కాబట్టి, మనరైతు యువకుల్లో ఒకరైన డాక్టరు వేజండ్ల శ్రీరాములుగారు ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకుని అనేకమంది రైతులు ఉపయోగిస్తున్న పశుసంబంధమైన ఆయుర్వేద మందుల స్వభావాల్ని, విధానాల్ని చక్కగా తెలుసుకోవటమేగాకుండా, ఆ సంబంధమైన వైద్యాన్ని బాగా పరిశీలించి; తన మేధాశక్తినంతా ఉపయోగించి స్వంతమైన సమన్వయ విధానం వాటన్నింటినుంచి సాధించి, ఆయుర్వేద పశువైద్య సంబంధమైన కొత్తమందుల్ని తయారుచేసే నూతన పద్ధతులు కనిపెట్టాడు. ఈ పంథా

తెలుసుకునే నిమిత్తం, రోగ నిదానం-మందుల విధానం తెలుసుకునే టందుకు ఒక కాలేజీని స్థాపించి ప్రతి సంవత్సరం అనేకమంది యువకులకు తరిఫీదిచ్చి పంపించాడు. రైతు ఉద్యమం ఆయన ప్రజ్ఞా-చైతన్యాలతో సంబంధం పెట్టుకుని సాధ్యమైనంత ప్రోత్సాహాన్ని ఇచ్చింది.

ఉపవృత్తి :

ఇటీవల మనం రైతాంగానికి ఉపవృత్తుల ఆవస్యకతని గుర్తించాం. అప్పటినుంచి వడకటం-నేయటం ధాన్యం దంపటం, వివిధ గ్రామ కళలకు సంబంధించిన చేతిపనులు అలవాటు చేసుకోవాల్సిన ఆవస్యకతనిగురించి ప్రచారం చేస్తూనేవున్నాం. అంతేగాక, అభివృద్ధికరమైన వ్యవసాయ సాధనాల్ని-మేలురకాలకు చెందిన విత్తనాల్ని-మంచి ఎరువుల్ని-పంటల రక్షణ విధానాన్ని-పంటల ఉపయోగాన్ని ఈ మొదలైనవాటిని వారికి వివరించేదానికికూడా పాటుబడుతున్నాం.

కరువు నివారణ కృషి :

ఈ దేశంలో కరువు నివారణకు సంబంధించిన కృషి మన రైతు ఉద్యమంలో తీసుకోవలసిన అత్యంతప్రధానమైన సమస్య. ముఖ్యంగా రాయలసీమంతటా, సర్కారు జిల్లాలలోని మెట్టప్రాంతాల్లో, తరచు సంభవించే ఈ కరువుల్ని ఎదుర్కోవాలి. 1927 లో ఒంగోలు తాలూకాలో వచ్చిన విపరీత కరువునివారణకు పని ప్రారంభించి, మొట్ట మొదట అనుభవాల్ని సంపాదించాను. ఆ తరువాత కరువు రావటానికిగల ప్రధానకారణాలు ఆర్థికరీత్యా ఏమిటో గుర్తించి ఆ కరువు నివారణకు ప్రభుత్వంచేయవలసిన తక్షణకార్యక్రమం,రైతులఅవసరాలబట్టిఎటువంటిదై వుండాలోకూడా గుర్తించాను. ఈ కరువు నివారణకు, ప్రజలిచ్చే ఉదార విరాళాలు బహుకొద్దిగా మాత్రమే తోడ్పడుతాయి. మిగిలిన నీటివనరుల సౌకర్యాలు, కరువునివారణ పనులు. తక్కావి అప్పులు, శిస్తు మినహా యింపులు, ప్రభుత్వం తీసుకోవలసిన బాధ్యతలు, 1925–26 లో వచ్చిన నెల్లూరు తుఫాన్ వలన ప్రత్యక్ష కరువు నివారణ పనులు ఇంకా ఇతర విధంగాకూడా ఎన్ని జరుగవలసివుంటాయో గమనించాను.

కాబట్టి, ఒంగోలు అనుభవాల్నిబట్టి, 1935–39–43 సంవత్సరాల్లో రాయలసీమలోవచ్చిన దారుణ కరువుల్ని 36–40 సంవత్సరాల్లో ఉత్తర విశాఖలో సంభవించిన ఘోర కరువుల్ని ఎలా ఎదుర్కొని ఆ ప్రజలకు సమయోచిత సహాయం చేయవచ్చోకూడ అర్థం చేసుకున్నాం. అదేమాదిరి 1946 లో కిసాన్ కాంగ్రెస్ సహాయంతో ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ కమిటీ ఈ కరువుకు ప్రధానకారణాలేమిటో — ప్రజల అవసరాలేమిటో — వాటిని తీర్చి బాధితులకు ఎలా తోడ్పడవచ్చో మొదలైన విషయాల్ని ప్రభుత్వదృష్టికి తెచ్చేదానికి "ఫామిన్ ఫుడ్ కమీషన్" అనే ఒక సంఘాన్ని ప్రారంభించింది. వ్యక్తుల దగ్గరనుంచి చందాల్ని కాంగ్రెస్ పార్టీ సేకరిస్తుంటే ప్రత్యేకశ్రద్ధతో రైతు కాంగ్రెస్ మాత్రం సమగ్రమైన అత్యవసర కార్య నిర్వాహణలు ప్రభుత్వం జరిపేదానికి తన సంఘంద్వారా కృషి చేసింది.

అయితే, మన మెదుర్కొవలసిన మరో ముఖ్యమైన సమస్య ఒకటి వుంది. అనేకమంది రైతాంగ కార్యకర్తలకు ఆర్థిక విచారణా పద్ధతులు నిర్వహించటం, కరువు నివారణ సంబంధంగా ప్రభుత్వచట్ట నిబంధనల్ని తెలుసుకోవటం, బాధితులు విముక్తి పొందేట్లు చూడటం, అనే విషయాల గూర్చి తరిఫీదు ఇచ్చుకోవాలి.

భూశిస్తుభారం :

ఆంధ్ర కిసాన్ కాంగ్రెస్ ప్రారంభమైనప్పటినుండీ. భూశిస్తులు-కొళ్ళు తగ్గించుకునేదానికి విపరీతమైన ఆందోళన చేస్తూనేవుంది. ప్రస్తుత భూశిస్తువిధానం మార్పిడీ చేయవలసిన ఆవస్యకతని ఆధారంగా తీసుకుని, అది ఈ పోరాటం ప్రారంభించింది. భూశిస్తుపెంచే నిర్ణయాల్ని అది నిరాకరించింది. నూటికి 18–120 లు అదనంగా — పునర్నిర్ణయంచేసి — ఇప్పటికే భారమైన పన్నుల విధానానికి జోడించి, రైతులమీద రుద్దేందుకు ప్రభుత్వంచేసిన ప్రయత్నాల్ని అది తీవ్రంగా ఎదుర్కుంది. పశ్చిమగోదావరి జిల్లా వాస్తవ్యుడైన కీ।। శే।। డి. సత్యనారాయణగారుచేసిన విపరీత ఆందోళన ఫలితంగా "రీసెటిల్‌మెంట్ ఎంక్వయిరీ కమిటీ" అనేదాన్ని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ నూటికి 18–120 ల పెరుగుదల

గురించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా సలహాచెప్పింది. ఈ అన్యాయపు అదనపు పన్నుని ప్రభుత్వం బలవంతంగావేసే ప్రయత్నాలు ఒకవేళ చేసినప్పటికీ; రైతులు ఒక్కుమ్మడిగా ఎదుర్కునేందుకు సిద్ధంగానే వున్నారు. నేను స్వయంగా ఈ ఉద్యమంలో పాల్గొన్నాను. శ్రీ డి. బి. ఆర్. కృష్ణయ్య, శ్రీ బాపినీడు, కీ॥ శే॥ రాజు, శ్రీ కె. యస్. యన్. మూర్తి గారలు ఈ సందర్భంలో నా సహచరులు. మేము దాదాపు 300 గ్రామాల్లో రైతు సంఘాల్ని స్థాపించి పన్నుల నిరాకరణోద్యమాన్ని వ్యూహంలో పెట్టి వుంచాం. అందుకు ప్రభుత్వం మమ్మల్నందరినీ బంధించిజైళ్ళలోపెట్టి ఉద్యమాన్ని దారుణంగా అణచివేసింది.

కానీ నేను 1933లో విడుదలైన అనంతరం, రైతు యాత్రలు ప్రారంభిస్తే రైతులు ప్రవాహంమాదిరి, ఈ యాత్రల్లో పాల్గొంటుంటే, ఆ అదనపుపన్ను వసూలుచేయకూడదనే నిర్ణయానికి ప్రభుత్వం విధిగా వచ్చింది. యథార్థానికి ఈ అదనపు పన్ను వసూలుచేయబడనేలేదు. అంతటితో ప్రభుత్వం పన్నుల పునర్విచారణ సంబంధమైన కార్యక్రమాన్ని రాష్ట్రమంతటా కూడ రద్దుచేసుకుని అదనపుపన్ను వసూలుచేయటం నిలిపి వేసి పైగా "మార్జోరీ కమిటీ" సిఫార్సులప్రకారం నూటికి 25 వంతులు భూశిస్తు తగ్గించేదానికి, లాంఛనంగా ఆమోదించింది. వాస్తవానికి మా ఉద్యమానికే ఇది ఘనవిజయం. ఇదే సందర్భంలో సర్వేచేసే నిమిత్తం, భూహక్కులకు సంబంధించిన రికార్డుల నిర్వాహణ నిమిత్తం తప్ప; మరొక విధంగా పన్ను వసూలు చేయగూడదని, భూశిస్తు అంతాకూడా రద్దు కావాలని ఒక బ్రహ్మాండమైన నినాదం లేవదీసి వ్యవసాయాన్నికూడా వ్యాపార పరిశ్రమలతో సమానంగాచూచి; వ్యవసాయ ఆదాయంమీద కావాలంటే ఆదాయపువన్ను వేసుకోవచ్చునని సూచనలు చేశాం.

ఆ రోజుది ఒక కొత్త సిద్ధాంతంగా కనుపించినప్పటికీ, దానే్న కొంతవరకు తిరువాన్కూరు, పంజాబ్ ప్రభుత్వాలు అమలులోపెట్టాయి. అయితే మద్రాసు ప్రభుత్వం మాత్రం ఇప్పటికీ దాని ఉపయోగాల్ని గుర్తించలేకుండా వుంది. శ్రీ ప్రకాశంగారు తొలికాంగ్రెస్ మంత్రివర్గంలో

రెవిన్యూ మంత్రిగా వున్నపుడు 70 లక్షల రూపాయల భూశిస్తు మొత్తం మీద తగ్గించారు.

రైతులమీద పడుతూవున్న ఈ శిస్తుల బరువునుంచి వారిని విముక్తి చేసేదానికి సంతృప్తికరమైన చర్యలు భారతదేశంలోని ఏ కాంగ్రెస్ మంత్రి వర్గంకూడా తీసుకోలేకపోయింది. యుద్ధసమయంలో సలహాదార్ల ప్రభుత్వం రైతులమీద అదనంగా మరొక పన్నుల ముండ్లకిరీటం పెట్టింది. కొన్ని విధాల అమ్మకంపన్నునుంచి మినహాయించబడుతున్నటువంటి రైతాంగం యుద్ధసమయంలో విధిలేకుండా దానికి ఆహుతికావలసివచ్చింది. ఈవిధంగా ప్రభుత్వానికి కావలసినంత డబ్బు సమకూరుతుంది కాబట్టి, తన రెవిన్యూ సంబంధమైన అంశాలలో ఏ ఒక్క భాగాన్నీ తీసివేయటానికి అది ఆమోదించటంలేదు.

ఇదే సందర్భంలో రైతు కాంగ్రెస్ తన కార్యక్రమంలోని ఒక భాగమైన మద్యనిషేదాన్ని గురించి కొంత తృప్తిపడింది. ప్రస్తుత మంత్రివర్గం మద్యనిషేధాన్ని రాయలసీమతోసహా మద్రాస్ రాష్ట్రమంతటా అమల్లోపెట్టటం వాస్తవానికి విస్మయం కలిగించిది.

మన రైతు కాంగ్రెస్ తూకాలు, కొలతల్ని గురించి ఒక నిర్ణిబంధ చట్టం చేయాలని కోరుతూవున్నా అది జయప్రదంకాలేదు. ఈ సంబంధంగా తెనాలిలోని స్థానిక వ్యాపారస్తులు తప్పుడు తూకాలతో కొలతలతో కొల్లగొట్టటాన్ని వ్యతిరేకిస్తూ 1942-43 లో తెనాలిలో అనేక పోరాటాలు నడిచినయ్.

రైతులు ఉత్పత్తిచేసి ఏ పంటనైనా అమ్మే సందర్భంలో వ్యాపారస్తులు ధర్మంపేరుతో కొంత వసూలుచేయటం జగమెరిగిన సత్యం. అయినప్పటికీ రైతులకుమాత్రం ఆ వసూలుచేసిన సొమ్మును, ఖర్చుపెట్టే విషయంలో ఎటువంటి అజమాయిషీ వుండదు. కాబట్టి అటువంటి వసూళ్ళ గురించి ఒక స్థిరమైనచట్టం చేసేటందుకు రైతు కాంగ్రెస్ ఆందోళన చేసింది.

యుద్ధసమయంలోని ప్రభుత్వంచేత కొన్ని తాత్కాలిక అవకాశాలు కల్పించబడినయ్. ప్రస్తుత కాంగ్రెస్ మంత్రివర్గం మధ్య దళారుల దోపిడిని అరికట్టేందుకు కృషిచేస్తుంది. యుద్ధంలో అమలులోనికి తెచ్చిన కొన్ని కంట్రోళ్ళవలన ఉత్పత్తిదారుల్ని-వ్యవసాయదారుల్ని విపరీతంగా బురిడీ కొట్టి లాభాలుపొందే మరొక దోపిడీవర్గం వెలిసింది. ప్రభుత్వశాఖల్లో విపరీతంగా వ్యాపించివున్న అవినీతివలన దీన్నెదుర్కునేదానికి కిసాన్ కాంగ్రెస్ ఎంతో శ్రమతీసుకోవాల్సి వస్తుంది.

యుద్ధం—రైతుల ఆర్థికదుస్థితి :

యుద్ధం ప్రారంభమైన వెనువెంటనే వ్యవసాయ సంబంధమైన ఉత్పత్తుల ధరల్ని అదుపులోపెట్టి అవి పెరుగకుండా చూడాలని కేకలు—బొబ్బలు వినిపించాయి. బస్తీప్రజల ఈ అరుపుల్ని అరికట్టేందుకు, పారిశ్రామిక ధరలతోపాటు న్యాయంగా వ్యవసాయధరలు అభివృద్ధి చెందేట్లు చూచేదానికి కిసాన్ కాంగ్రెస్ తన కృషిని ప్రారంభించింది. సమాజంలో అత్యంత స్వల్పసంఖ్యతోవున్న బస్తీలోని కార్మికుల్ని, వారి భద్రతల్ని దృష్టిలోపెట్టుకున్న కమ్యూనిస్టులకు, సోషలిస్టులకు ఇది మనసుకు పట్టలేదు. 1943 వరకూ ప్రభుత్వాన్ని వత్తిడిపెట్టే విషయంలో రైతు కాంగ్రెస్ నిరాటంకంగానూ, నిర్భయంగానూ వ్యవహరించింది.

అయితే ఎగుమతిచేయవలసిన ఉత్పత్తుల ధరలు క్రమేణా పడిపోసాగినయ్. ఉదాహరణకు నూనెగింజల విషయంలో, ఎగుమతి మార్కెట్లు పొందిన నష్టాన్ని దృష్టిలోపెట్టుకుని, తుదకు కనీస ధరనైనా ప్రభుత్వం నిర్ణయించలేకపోయింది. రైతు కాంగ్రెస్ ఈ విషయంలో సతమతమై పోరాడింది. రైతాంగ యం. యల్. ఎ. లు ప్రభుత్వం ఏదో ఒక చర్య తీసుకోవాలని వత్తిడిపెట్టారు. ప్రత్యేకంగా జి. వి. దేశముఖ్ తగురతుణ సాధించే నిమిత్తం ఒక శాసనం చేయించటానికి ఎంతో శ్రమ పడ్డాడు. ఇకను, ప్రత్తి నూనెగింజల ఉత్పత్తిదార్లకు అండగా ఆంధ్ర దేశంలో శ్రీ కె. ఓబులరెడ్డిగారు ఆందోళన ప్రారంభించారు. తుదకు, విధిలేక భారతప్రభుత్వం ఉత్పత్తిదారుల్ని పడిపోకుండా రక్షించేదానికి, కనీసధర కంటేకూడా పడిపోయినపత్తిని ఖరీదుచేసేనిమిత్తం, ఒక నిధిని ఏర్పాటు

చేసేదానికి అంగీకరించింది. నిర్ణయించినధరలు ఈవిధంగా అమిత తక్కువగా వుండటంవలన, ఈ పద్ధతికూడా మన రైతులకు తగినంత సహాయంచేయ లేకపోయింది.

మరోవిధంగా ఈ యుద్ధం రైతుల్ని హీనాతిహీనమైన పరిస్థితికి తెచ్చి వదిలింది. ద్రవ్యోల్బణం వారిని నిరుపేదలగా మార్చివేసింది. వారి ఆహారధాన్యాలు మూనెగింజలు ప్రభుత్వ మద్దతుతో ఏరి ఏరి నిర్బంధంగా తక్కువధరలకు వ్యాపారస్తులు సేకరించుకునిపోతుంటే, మరోవైపున అన్యాయంగా అక్రమంగా వ్యవసాయదారులకు కావలసిన ఇసుప సనిముట్లు-ఎరువులు—విత్తనాలు మొదలైనవి నిర్ణీతధరలకుగాక హెచ్చుధరలకు వారు అమ్ముకునేట్లు నిర్భయంగా ప్రయత్నాలు చేస్తూవుంటే ఈ మార్కెట్ దార్లు కుతంత్రాలనుంచి రైతాంగాన్ని రక్షించలేకపోయింది, ప్రభుత్వం. రైతాంగానికి కావలసిన ప్రతి వస్తువూ దారుణమైన బ్లాక్ మార్కెట్ ధరకు మాత్రమే దొరికింది. ఈవిధంగా వెనుక నుయ్యి—ముందు గొయ్యి అన్నట్లుగా వుంది వారి స్థితి.

ఈ అన్యాయపు దోపిడికి విరుద్ధంగా ఆంధ్రరైతు కాంగ్రెస్ అధ్యక్షు. కార్యదర్శులు 1942 వరకూ తమ శక్తికొలది వీరోచితంగా పోరాడుతూనే వున్నారు. మాలో అధిక సంఖ్యాకులు జైలుపాలు కావలసివచ్చినందున, కమ్యూనిస్టులవలన 1943 లో రైతు ఉద్యమంలో చీలిక లేర్పడి నందున, రైతుల విషయంలో కమ్యూనిస్టులు కపట హృదయంతో వ్యవహరిస్తున్నందువలన రైతాంగ ప్రజల రక్షణ సాగించే దానికి వీలులేకపోయింది.

మేము తిరిగి బైటకువచ్చిన తరువాతకూడా రైతు కాంగ్రెస్ రైతులకు రక్షణ కల్పించలేకపోయింది. కారణమేమంటే, బస్తీల్లోనిమధ్య తరగతి ప్రజలు, వ్యాపారస్తులు దురదృష్టవశాత్తు లంచగొండి తత్వానికి అల వాటుపడిన ప్రభుత్వోద్యోగులమీద అమితమైన పలుకుబడిని సంపాదించారు.

ఈరోజుకుకూడా కేంద్ర జాతీయ ప్రభుత్వం రైతులకు న్యాయమైన ధరలు యిప్పించేదానికి, కనీసం ఈ స్వల్పమేలు చేసేదానికి సైతం

వెనుకంజ వేస్తున్నందువలన, మా బాధ్యతలు గురుతరమైపోతున్నయ్. శ్రీ ప్రకాశం మద్రాసులో మంత్రివర్గానికి ప్రధానిగావుండి రైతులమీద చూపించిన సానుభూతికి ధన్యవాదాలు. ఆహారధాన్యాలకు తగినంత కనీస బోనసును రైతులకు సాధించిపెట్టే విషయంలో కిసాన్ కాంగ్రెస్ కృషి ఇక్కడ జయప్రదమైంది. అయినా అది చాలదు. రైతులకు హామీని కల్పించే న్యాయమైన ప్రాథమిక ధరను మనం సాధించుకోవాలి. ఒక వైపున పారిశ్రామికుల వస్తువులకు న్యాయమైనధరల్ని—వ్యాపారస్తులకు లాభాలు చూపించి, కార్మికుల జీతభత్యాల విషయంలో గ్యారంటీ ఇస్తూ, మరోవైపున అటువంటి న్యాయమైనధరను రైతాంగానికి యివ్వనిరాకరిస్తుంచే ఆంధ్ర రైతాంగం "ఆహారసమ్మె" చేసేదానికి సహితం తయారైంది. అఖిలభారత రైతు కాంగ్రెస్ ఆంధ్ర రైతాంగాన్ని ఉద్యమంలో నడిపించటానికి పూనుకుంది.

ఏడు సంవత్సరాల నిరంతర దోపిడీవలన రైతాంగంపొందిన కష్టనష్టాలు అంచనావేసి చెప్పలేం. చాక ఆహారవిధానాల్ని కోరుతూ కార్మికుల్ని సేవించేనిమిత్తం కమ్యూనిస్టులు రైతాంగ వ్యతిరేక ధోరణిని అనుసరించారు.

పశు సంపద :

ఇదంతా చాలక వ్యవసాయానికి పాలకు పనికివచ్చే పశువుల్ని, రక్షకదళాల్ని మేపే నిమిత్తం, విపరీతంగా చంపిసందువలన ఫలితంగా దేశంలో ఎద్దులకు ఆవులకు ఆకాశమంచే ధరలు పెరిగినయ్. తద్వారా వ్యవసాయపు ఖర్చులుకూడా విధిగా పెరిగినయ్. ఈ విషయమై మేము కేంద్రశాసన సభలోచేసిన ఆందోళన ఫలించలేదు. మన పశు ప్రదర్శనల్ని జరుపుకుంటున్నాం. అవి ఎంతవరకు తోడ్పడతాయి? ఏదో కొంత, మేలు రకమైన పశు సంతతిని అభివృద్ధిచేయాలనే ఉత్సాహానికి మాత్రమే అవి తోడ్పడగలవు.

పరిస్థితుల్ని ఇంకా క్లిష్టం చేసేటందుకేమో మార్కెట్టులో నెయ్యితో పోటీచేస్తూ 'వనస్పతి' వచ్చింది. దీని ద్వారా రైతులకు పాడి సంబంధమైన

ఆదాయం పడిపోయింది. ఈ ఘోరాలన్నింటినీ ఎదుర్కునేదానికి మహాత్మాగాంధీ "గోసేవ సంఘాన్ని" ప్రారంభించారు. పశు సంరక్షణ గురించి మేలురకమైన పశువుల్ని గురించి కిసాన్ కాంగ్రెస్ కూడా తగినంత ప్రచారంచేస్తూ వారికండగా నిలబడింది. ఆరోజుకారోజుకు "నేషనల్ స్టేట్ ఇన్సూరెన్సు స్కీం" పశువులకు పైరులకు వర్తింపచేయాల్సిన ఆవస్యకత పెరిగిపోతుంది. ఎంత త్వరగా ఈ ప్రణాళికలు అమలులోనికివస్తవో ఇప్పుడప్పుడే చెప్పలేం.

ఆహార కరువు :

మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఈ యుద్ధంవలన, సామ్రాజ్యవాదం వలన అంతులేని క్లిష్టపరిస్థితు లేర్పడినయ్. ఆహార ఉత్పత్తుల విషయంలో భారతదేశ స్వయంపోషకత్వానికి ఇదొక గొడ్డలిపెట్టు. అంతేగాక వ్యాపారపంటల ఉత్పత్తిని పెంచుకుని ఎగుమతి మార్కెట్ల దయాదాక్షిణ్యాలకు అర్రులుచాచుకుని నిరీక్షించవలసి వచ్చింది రైతులు. దేశ సౌభాగ్యం ఎంతవేగంగా వట్టిపోతుందో మహాదారుణమైన బెంగాల్ కరువే మనకు నిదర్శనం. వ్యాపార పంటలు రైతుల చేతుల్లోనికి డబ్బుని మాత్రమే తెచ్చిపెట్టగలవు. శాంతికాలంలో, ప్రపంచమార్కెట్ల అజమాయిషిదారులైన ధనికవాదుల కుతంత్రం, భారతదేశంలోనికి పరదేశాల ధాన్యాన్ని ఇంకొకవైపున దిగుమతిచేస్తూ వుంది. అంతర్జాతీయ మార్పిడీ దోపిడికి, సామ్రాజ్యవాదుల చేతుల్లోపడిన భారతదేశ విదేశీ వ్యాపారానికి, రాకపోకల రవాణామీద నిర్బంధాలు విధించినందుకు— మన రైతులు ఆహారకొరతకు గురియై పస్తులుండవలసిన దుస్థితి ఏర్పడింది.

ఆవిధంగా బెంగాల్ జపాన్ ప్రభుత్వపు చేతుల్లోపడకుండా వుంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చక్కని రవాణాకు అధిక ఉత్పత్తికి ఎలాంటి హామీలు ఇవ్వకుండానే హెచ్చుధరల ఆశలు చూపెట్టి రైతులవద్ద సున్న అదనపు ధాన్యాన్నంతా దోచుకుపోయారు.

అప్పుడు ఎలుగెత్తి హెచ్చరికలు చేస్తూవుండే గొంతులు రెండే రెండు వినిపించినయ్. ఒకటి మహాత్మాగాంధీ. రెండు కిసాన్ కాంగ్రెస్. 1942

మార్చిలో నేను విడుదలైన వెంటనే, అధిక ఆహారోత్పత్తి ప్రణాళిక జయప్రదమయ్యేందుకు న్యాయమైన ధరలు నిర్ణయించబడేందుకు ఆందోళన చేస్తే కిసాన్ కాంగ్రెస్ కూడా ఈ విధానాన్నే అనుసరించింది. అయితే ప్రభుత్వం అధిక ఆహారోత్పత్తి ప్రణాళికల్ని మాత్రమే ఆమోదించి ఏదో కొంతవరకు కృతకృత్యమైంది కాని న్యాయమైన ధరల విషయంలో అసలు మొండిచేయి చూపెట్టింది. దీని ఫలితంగా భారతదేశం ఆహారధాన్యాల దిగుమతుల నిమిత్తం, నిరంతరం విదేశాలమీద ఆధారపడవలసి వచ్చింది. 1948–49 సంవత్సరాల్లో 40 లక్షల టన్నుల ఆహారధాన్యాల్ని దిగుమతి చేయించుకుని ఆహారధాన్యాలు చౌకగా అందరకూ అందుబాటులో వుండేందుకు "సబ్సిడీల" క్రింద సంవత్సరానికి రెండు కోట్ల రూపాయలు ఖర్చుచేసింది.

ఇలా ఏడేండ్లపాటు అష్టకష్టాలు అనుభవిస్తున్న సందర్భంలోనే రైతుకాంగ్రెస్, ధరల నిర్ణయం విషయంలో, కనీసవేతనాల విషయంలో అటు వ్యవసాయదారుల్ని ఇటు వ్యవసాయకూలీల్ని కష్టాలుపాలు గాకుండా తప్పించే నిమిత్తం, చట్టాలు చేయాలని "కిసాన్ కాంగ్రెస్" నిరంతరం పోరాడుతూనే వుంది. అయితే ఎంత ఆందోళనచేసినా ప్రభుత్వం ఏమాత్రం చలించనందున అటు రైతులకు ఇటు కూలీలకు వ్యవసాయ వేతనాల్ని, ఉభయులూ సుహృద్భావంతో ఆమోదించుకుంటే–పెరిగే ధరల్ని అరికట్టుకోవచ్చునని వారికి నచ్చచెప్పుకుంటూ వచ్చాం. ఈవిధమైన కృషి కొంతవరకే ఫలించింది.

భూవసతి ఉన్నటువంటి–లేనటువంటి రైతులు :

1933 వ సంవత్సరంలో రైతాంగ విద్యాలయం ప్రారంభించబడినప్పటినుంచి వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు–వ్యవసాయ వేతనాలకు, అటు రైతులు ఇటు కూలీలు పరస్పరం, చక్కని సుహృద్భావ పూరితంగా ఇరువారికి ఆమోదయోగ్యమైనరీతిగా సమన్వయమైన నిర్ణయాలు చేస్తున్నట్లయితే; వారిమధ్య స్నేహం–సత్సంబంధాలు సుస్థిర మయ్యే సావకాశంవుందని; తద్వారా సమానస్థాయిలో పెరుగుతున్న జీవితప్రమాణాన్ని నిలబెట్టుకోవచ్చునని, భారత రైతాంగ విద్యాలయం

ఉద్భోదిస్తూనే వుంది.భూమి ఉన్నా లేకపోయినా రైతుల సంయుక్త పోరాట సంఘటనా సంస్థని 1935 వ సంవత్సరంలోనే కీ॥ శే॥ దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారి అధ్యక్షతన ఏర్పాటు చేసుకోవటం కూడా జరిగింది. ఈ సంఘం తయారుచేసిన కనీసవాక్కుల ప్రణాళిక ఈరోజు కూడా తృప్తికరంగానూ అభ్యుదయకరంగానూ ఉండటమే కాకుండా ఇంతవరకు వ్యవసాయ కూలీలకు అంతకంటే మించిన ప్రణాళికల్ని ఎవరూ తయారు చెయ్యలేకపోయారు.

గ్రామీణ ప్రజా సంఘం :

ఈ యుద్ధంలో ప్రభుత్వచర్యల మూలంగా గ్రామీణ ప్రజలలోని అన్నివర్గాల కష్టాల్ని విపరీతంగా పెంచింది. భూములున్నటువంటి లేనటువంటి రైతులు చేతివృత్తులవారు ప్రత్యేకంగా చేనేతవారు చిన్న వ్యాపారస్థులు, ఉద్యోగస్థులు మొదలైనవారంతా ఆ బాధలకు గురి అయ్యారు. బస్తీప్రజలకు, వారు తయారుచేసే వస్తువులకు న్యాయమైన ఉన్నతధరలకు సంబంధించిన హామీ లివ్వబడినయ్. వారి ఉద్యోగాలకు కూడా ఆ హామీ లిస్వబడినయ్. కానీ, వ్యవసాయోత్పత్తులకు మాత్రం తక్కువధరలు నిర్ణయించబడినయ్ బస్తీలలో బ్లాక్ మార్కెట్‌దార్లకు చక్కగా కాలుకుదిరింది. ఉత్పత్తిదారుల సరకుల రవాణా పెచ్చుగా బస్తీలకు నడిచింది. ప్రత్యేకంగా 1940 వ సంవత్సరంనుంచి పల్లెటూళ్ళ విషయంలో ఇలాంటి నిర్లక్ష్యతే ప్రదర్శించబడుతూ వచ్చింది. అందుకోసరం, మన ఆంధ్ర రైతులు గ్రామీణ ప్రజలకు సంబంధించిన "సమిష్టి సంఘాల" నిర్మాణ ఆవస్యకతని గుర్తించి, వాటిని గురించి దీర్ఘంగా ఆలోచించ మొదలుబెట్టారు. నేను 1944 అక్టోబరులో విడుదలైనతరువాత "ఫెడరేషన్ అఫ్ రూరల్ పీపుల్సు ఆర్గనైజేషన్స్" అనే సంస్థని 1945 మార్చిలో— ప్రజలకు సంబంధించిన వాంఛకు ఒక రూపాన్నిచ్చే నిమిత్తం—ఢిల్లీలో స్థాపించటం జరిగింది. రాజకీయ సంబంధాలతో ప్రమేయంలేకుండా వివిధ వర్గాల గ్రామీణప్రజల సంయుక్త కేంద్రవేదికగా మాత్రమే అది వుంటుంది.

రైతుల భాషారాష్ట్ర నిర్మాణ వాంఛ :

ఆంధ్ర రైతాంగం తమను మొట్టమొదటగా రాజకీయ రంగంలోనికి దింపిన ఆంధ్రోద్యమంపట్ల ఎంతో ఆసక్తిని ప్రదర్శించారు. ఆంధ్ర రాష్ట్రం గనుక లభించినట్లయితే వారెన్నో ఘనకార్యాల్ని సాధించుకోగల మనే విశ్వాసం వుంది. ఎందుకంటే, సాంస్కృతిక సామాజిక జీవితంలో ఇప్పుడు ఏకొద్దిమంది ఇంగ్లీషు చదువుకున్న విజ్ఞానులమీద ఆధారపడినట్లుగా లేదు తమ మాతృభాషైన తెలుగు, ప్రభుత్వభాషగా వచ్చినపుడు వారి మీద ఆధారపడవలసిన అగత్యం వుండదు. సులభంగా తమ రాజకీయాలతో వ్యవహారాలు నడుపుకునే అవకాశం లభిస్తుంది. ఈ ఉద్యమం ఎంతోమంది ఉద్యోగస్థుల సహకారాన్నికూడా పొందవలసివుంది. ఇది వారి హృదయ పూర్వక వాంఛ. ఎందుకంటే ఇది ప్రజా ఉద్యమం. వారి జీవితాలు కిసాన్ మజ్‌దూర్—ప్రజారాజ్య ఆశయంతో ముడిబడి వున్నయ్. ఆంధ్రదేశం, ఆంధ్రప్రజ, ఆంధ్రభాష, ప్రజల ప్రజాస్వామిక విధానం, అభివృద్ధిచెందే దానికి దోహదంగా వున్నయ్. అందుకోసరం ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి వారి హృదయపూర్వకమైన సహకారం వుంది.

వయోజన విద్యాఉద్యమం :

ఆంధ్ర గ్రామ గ్రంథాలయోద్యమం, వయోజన విద్యాఉద్యమం ఈ రెండింటి విషయంలో రైతు ఉద్యమం సత్ఫలితాలు చూచేదానికి ఉవ్విళ్ళూరుతూవుంది. ఈ ఉద్యమాల విషయంలో దేశానికి మార్గదర్శకులు కాగలిగారనే ప్రతిష్ట ఆంధ్రులు సంపాదించుకున్నందుకు గర్విస్తున్నారు. శ్రీ అయ్యంకి, సానివరపుగార్ల ఉత్సాహానికి మన ధన్యవాదాలు. కాబట్టి ఎక్కడైతే రైతు కాంగ్రెస్ సంఘం వుంటుందో, విద్యా—సంస్కృతుల్ని అభివృద్ధిచేసేదానికి, రాత్రి పాఠశాలలతోపాటు ఒక గ్రంథాలయంకూడా ఏర్పాటౌతుంది. ప్రస్తుతం ఆంధ్ర గ్రంథాలయోద్యమానికి రైతుబిడ్డ అయిన శ్రీ పి. నాగభూషణంగారు కార్యదర్శిగా ఉండటంలో ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.

సాహిత్యావశ్యకత :

అయితే ఈ ఉద్యమాలన్నీకూడ నిరంతరం కొనసాగుతుండాలంటే వాటికి సంబంధించిన సాహిత్యంకూడా అవసరం. మాలో కొంతమందిమి ఈ విషయాలన్నింటినీ గుర్తించాం. అందుకని సానివరపువారు "హిందూ స్థాన్ పబ్లిషింగ్ కంపెనీ"ని ప్రారంభించారు. మా "రైతాంగ భజనావళి" విపరీతమైన చైతన్యాన్ని కల్గించినట్లు నిదర్శనం అది పదిసార్లు అచ్చు పడటమే! ఇంగ్లీషులోనూ తెలుగులోనూ కమ్యూనిస్టుల సాహిత్య ప్రవాహంతో దీన్ని పోల్చి చూచినట్లయితే ఈ రంగంలో మాకంటే కమ్యూనిస్టు పార్టీయే ప్రజల్లో హెచ్చు సాహిత్యాన్ని వెదజల్లిందని ఆమోదించక తప్పదు. గాంధీ–వంటి జాతీయ నాయకుల సాహిత్యాన్ని, కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య సాహిత్యాన్ని మనం ఎంతో అభివృద్ధి చేయాల్సిన అవసరం వుంది.

తమకున్న వివిధ అవసరాల్నిబట్టి ఆంధ్రరైతాంగం వివిధ సంఘాల్ని నిర్మాణం చేసుకోవటంలో చాలవుత్సాహాన్ని ప్రదర్శించింది. ఉదాహరణకు ఇలా ప్రత్యేకంగా ఏర్పాటుచేసుకున్న సంఘాలు. ధాన్యం-నూనెగింజలు. పొగాకు ఉత్పత్తిదారుల సంఘాలు; ఈనాందారీ—జమీందారీ—ఇరిగేషన్–అటవిక–ఆదివాసి రైతుసంఘాలు; వ్యవసాయ కూలి సంఘం.

వ్యవసాయ కూలీలు :

ఇది వ్యవసాయ కూలీలకు సంబంధించిన సమస్య. అనేకమంది వివిధ కోణాలతో వారి సమస్యల్ని కొల్చిచూడటానికి ప్రయత్నించారు. ఉదాహరణకు వ్యవసాయకూలీల్లోని అధిక సంఖ్యాకులైన ఆది ఆంధ్రులు తమ కులసంఘం క్రింద సమీకరించబడ్డారు. అయితే ఆ వ్యవసాయకూలీలకు ఆహారాన్ని సాధించిపెట్టేదానికి అనేక ఆర్థిక సంబంధమైన వాంఛల్ని ముందుపెట్టింది. నెల్లూరు వాస్తవ్యులైన శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య గారి కృషివలన 'యానాది' సంఘం ప్రారంభమైంది. వారు నెల్లూరు జిల్లాలోని పోలీస్ జులుంను, నిర్బంధకూలి పద్ధతిని, తప్పుడు కొలతలకు

తూకాలకు వ్యతిరేకతని అనేక వ్యవసాయకూలి సమ్మెలద్వారా ప్రదర్శించారు కానీ ఒక్కదానిలోనూ కృతకృత్యులు కాలేకపోయారు. కొన్ని కోస్తా జిల్లాలలో ఈ సంఘాలన్నింటికీ కమ్యూనిస్టులు వారి మామూలు ధోరణిలో పోటీ సంఘాల్ని స్థాపించారు. నిర్మాణరంగంలో మంచి సమర్థులైన చైతన్యవంతులైన హరిజనుల్ని ఇలా చీలగొట్టే కార్యక్రమంలో వారెప్పుడు తీరకలేని కార్యక్రమంతో వుంటారు. ఇటీవలే పొలాల్లోని కూలీల్ని సమీకరించే పనిని వ్యవసాయకూలి కాంగ్రెస్ ప్రారంభించింది.

భూమి ఉన్నవారికి, భూమి లేనివారికి ఇంతకుముందునుంచే ఒకరి కొకరికి పరస్పరంగా నెలకొనివున్న సత్సంబంధాల్ని—సహకారాల్ని పెంపొందించే నిమిత్తం కిసాన్ కాంగ్రెస్ ఈ వ్యవసాయ కూలి సంఘాలన్నింటికీ ఉత్సాహంతో మద్దతివ్వటానికి సిద్ధంగావుంది. వీరిమధ్య కొన్ని కొన్ని ఆంతరంగిక విభేదాలున్నప్పటికీ, ఉభయులకున్న కష్టనష్టాలు పరస్పరమైనవని గ్రహించి, ఉభయులూ సంయుక్తంగా ఎదుర్కోవలసిన శత్రువులున్నారని ఏకంగానే ఆమోదిస్తారు. వ్యవసాయోత్పత్తులకు రాబట్టుకోవాల్సిన ధరల విషయంలో ఉన్న క్లిష్టపరిస్థితులు కేవలం రైతులకే కాకుండా కూలీలకు తదితర అన్ని రైతాంగ వర్గాలకు వర్తిస్తవనే సూత్రాన్ని గమనించుకోవటం అవసరం. ఇలా భూమి ఉన్నటువంటి వారికి లేనటువంటివారికి వచ్చిన తగాయిదా, వ్యవసాయోత్పత్తుల ప్రతిఫలాన్ని ఏనిష్పత్తిలో తమలో తాము పంచుకోవాలనేదే కాని మరొకటి కాదు. ప్రస్తుతానికి వారుభయులకు ముట్టుతుందే బహుతక్కువైనప్పుడు, అది గ్రహించకుండా ఘర్షణ పడేదానికంటే, జాతీయ ఆంతర్జాతీయ సౌభాగ్యంలో హెచ్చు సమిష్టిభాగాన్ని సంయుక్తంగా పొందగలిగితే, ఆ తరువాత తమలోతాము పంచుకోవాల్సిన మొత్తంకూడా ఎవరికివారు హెచ్చుగానే పొందవచ్చు. అందుకనే న్యాయమైన ధరల విషయంలో, వ్యవసాయోత్పత్తుల ధరలస్థాయి విషయంలో, పారిశ్రామిక—వ్యవసాయక వస్తు ధరలమధ్యనున్న తారతమ్యాన్ని పోగొట్టే విషయంలో, భూములున్నటువంటివారు, లేనటువంటివారు ప్రత్యేకంగా వుండేదానికంటే సమిష్టిగా వుండవలసిన ఆవస్యకతని గురించి నచ్చచెప్పి సామరసాన్ని సుహృద్భావాన్ని పెంచేటందుకు రైతు కాంగ్రెస్ కృషిచేసింది.

ఇదే సందర్భంలో వ్యక్తులమధ్య అసమంగా పంపిణీ అయివున్న భూసమస్యనుగురించి కిసాన్ కాంగ్రెస్ తీవ్రంగా ఆలోచించింది. కాబట్టి భూవసతిలేని రైతాంగ సంఖ్యను—సాధ్యమైనంత ఎక్కువగా కృషిచేసి పెద్ద మొత్తాలుగా ఒకరిచేతుల్లోవున్న భూమిని ఒక క్రమనిర్ణయానికి మించకుండా వుండేట్లుచేసి సహకార భూసంఘాలద్వారా భూమిలేనటువంటి వ్యవసాయదారులమధ్య పంపిణీచేసి-సాధ్యమైనంతవరకూ తగ్గించాలనికూడా వాంఛిస్తుంది.

ప్రభుత్వ సహాయంతోకూడ ఈ విధానాన్ని త్వరగా అనుసరించి అభివృద్ధిచేసినట్లయితే భూమిమీద హెచ్చుమంది వ్యవసాయకూలీలకు తృప్తికరమైన సాముదాయక పెత్తనం లభిస్తుంది. ఈ దృష్టితోనే వివిధ జిల్లాలలోని భూవసతిలేని వ్యవసాయకూలీల నిమిత్తం, ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ కమిటీ సహకార భూసంఘాల్ని ఆయా ప్రాంతాల్లో స్థాపించటంకూడ జరిగింది.

రైతువారీ కౌలుదారులు :

రైతువారీ పట్టాదార్లక్రింద వుంటున్న కౌలుదార్ల సమస్య వుంది. వీరు జమీందారీప్రాంత కౌలుదార్ల మాదిరిగానే అనేక కష్టాల ననుభవిస్తున్నారు. వారు చెల్లించవలసిన కౌలు నిర్ణయం 'ఇంత' అని వుండదు. వారు ఇచ్చుకోవాల్సిన కౌళ్ళు హెచ్చు మొత్తాల్లోనే వుంటయ్. పంటలు పాడైపోయినప్పటికీ వారికి రక్షణంటూ వుండదు. అందుకోసరం పట్టాదార్లకు తీవ్రమైన నష్టం కలుగకుండా మరోవైపున ఈ రైతులకుకూడా తగు రక్షణ కల్పించాలని కిసాన్ కాంగ్రెస్ కోరుతూంది. బాంబే కాంగ్రెస్ మంత్రివర్గం, వారి రక్షణకోసం, ప్రయత్నించింది. మద్రాస్ కాంగ్రెస్ మంత్రివర్గంకూడా ఈ విషయంలో "రక్షణ బిల్లు" చిత్తుప్రాసే కార్యక్రమంలోనే వుంది.

మహాత్మాగాంధీ—రైతు కాంగ్రెస్ :

గత నాలుగేళ్ళలోనూ, మాకు సహాయపడే నిమిత్తం రెండు ప్రధానమైన మార్పులు సంభవించాయి. (1) భారత కాంగ్రెస్‌తో

1782

నిమిత్తంలేకుండా రైతులు తమ వర్గానికి ఒక ప్రత్యేకసంఘాన్ని స్థాపించుకునేందుకు మహాత్మాగాంధీ ఆమోదించటం; (2) జాతీయ కాంగ్రెస్ రాజకీయ నాయకత్వాన్ని, నేషనల్ కాంగ్రెస్‌తో సమానంగా కిసాన్ కాంగ్రెస్ సంఖ్యాబలం వున్నప్పటికీ-ఈ రెండు పెద్దసంస్థలమధ్య అభిప్రాయ భేదాలు పొడసూపకుండా వుండేదానికి ఆమోదించటం, స్వేచ్ఛా స్వాతంత్రాల విషయంలో జాతీయవిప్లవంలో భారత కాంగ్రెస్ అనుసరించే విధానాలకు రైతు కాంగ్రెస్ అదనపుబలాన్ని చేకూర్చేందుకేగాని దాన్ని త్రోసిరాజనేందుకు కాదు.

రైతులు గ్రామపునరుద్ధరణ ప్రణాళికను ప్రారంభించారు :

మరోముఖ్యమైన దినదినం పెరుగుతున్న కిసాన్ వాదుల ఆశయం: గ్రామీణ ప్రజల—రైతులకు సంబంధించిన గ్రామాభ్యుదయానికి, గ్రామ పునరుద్ధరణ కార్యక్రమానికి కిసాన్ కాంగ్రెస్ వివిధ ప్రణాళికల్ని తయారు చేసి అమలుపెట్టే విషయంలో శ్రద్ధతీసుకునే వుత్సాహాన్ని ప్రదర్శించటం మనం గుర్తుంచుకోవాలి. రైతాంగ చైతన్యానికి అనుగుణంగా, తమకు తాముగానే నిర్మాణ కార్యక్రమంలో సాటిలేని వ్యక్తులనిపించుకున్న సర్దార్ శాస్త్రి, శ్రీ వై. సుబ్రమణ్యం ఆ కార్యక్రమాల్ని అమలు పెట్టేందుకు—పరిశోధించేందుకు, గృహపరిశ్రమల కనుగుణ్యంగా కావలసిన ముసాయిదాను తయారుచేశారు. అయితే దీనిని సుస్థిరంచేసే నిమిత్తం, ఉత్తర విశాఖ, చిత్తూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి రైతులు మరోమారు కార్యాచరణకు పూనుకున్నారు. 1942 లో మమ్మల్ని బర్మా ఆంధ్ర కాందిశీకులకు సంబంధించిన సమస్య ఎదుర్కున్నపుడు కిసాన్ కాంగ్రెస్ వాదులు, కరువు నివారణపనులు ప్రభుత్వం ప్రారంభించేదానికి అలవెన్సులు పంచేదానికి అధికార్లవద్దకు యాత్రలు నడిపించారు. ఇలాంటి తాత్కాలిక ప్రభుత్వ సహాయంతోపాటు వారికి అనేక కేంద్రాల్లో సహకార సంఘాల్ని కొయ్య-చేనేత, తాళ్ళ పరిశ్రమలకు సంబంధించిన స్థాపించి కొన్ని వేలమందికి జీవనభృతిని కల్పించారు. ఇంతకంటే అదనమైన కృషికి సంబంధించిన [illegible] యువరైతు విద్యాధికులైన శ్రీరాములు రెడ్డి, రాజగోపాల్ [illegible] చిత్తూరు జిల్లాలో జరిపారు.

1881

ఒక తాలూకాలోని అన్ని గ్రామాల్లోనూ వారు, గ్రామ సహకార సేవకు సంబంధించి, గ్రామనిర్మాణ సంఘంతోపాటు, నాలుగువందల కార్య కర్తలతో కూడిన సేవా మండలాలు స్థాపించారు. వారు తమ తమ గ్రామాలకు సంబంధించిన రోడ్ల నిర్మాణానికి, తమ యువ గ్రామగోడ్లని రాచబాటలతో కలుపుకునే నిమిత్తం, అసంఖ్యాకంగా కుల్ని సమీకరించే విషయంలో కృత కృత్యులయ్యారు. వారు పాడుబడిన భావుల్ని బాగుచేసుకుంటూ కొత్తభావుల్ని త్రవ్వుకున్నారు. మేము 1930–35 లో గుంటూరు గోదావరి పంచాయితీల నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమంలో నూటికి 50 వంతులు కృషిచేసి మిగతా 50 వంతులు ప్రభుత్వసహాయం పొంది పంచాయితీలను ప్రభుత్వంచేత రిజిష్టరు చేయించినట్లుగాక, చిత్తూరు రైతులు తమస్వంత ఉత్సాహ చైతన్యాల వలన పంచాయితీలను నిర్మాణంచేసుకుని తమ స్వంత బాధ్యతలమీదనే నిర్మాణాత్మకమైన, కార్యక్రమం తీసుకోవటం ఈ కృషిలోని ఒక ప్రత్యేకత అని చెప్పాలి. ఇక రెండవది: వారు తమ గ్రామ పునరుద్ధరణ ప్రణాళికల్ని తయారుచేసుకుని తామే స్వంతంగా తమ స్వంత పంథాలో నిర్వహించుకుంటున్నారు. ఈ విధంగా సేవాదళాల సహకారంతో. సంఘాల నిర్మాణం విషయంలో–సమిష్టి బాధ్యత విషయంలో ఉత్సాహాన్ని చైతన్యాన్ని ప్రదర్శించటం, కేంద్రీకృత పరిపాలననుంచి రైతాంగం తమకు తాముగానే విముక్తిమార్గాన్ని అన్వేషించటం వారి ఉజ్వల భవిష్యత్‌కు ఆశలు కల్పిస్తుంది.

ప్రత్యక్ష చర్యకు సంబంధించిన పరిశోధనలు:

ఈ విధమైన వివిధ ప్రశాంత నిర్మాణాత్మకమైన ఆశయాలకు, అభిప్రాయాలకు సంబంధించినంతవరకే ఆంధ్ర రైతాంగ ఉద్యమం పరిశోధనల్ని చేసిందనుకోవటం పొరపాటు. అనేక సందర్భాలలో ప్రత్యక్ష చర్యలకు కూడా తలపడ్డారు. మహాత్మగాంధీ, రాజేంద్రప్రసాద్, సర్దార్ వల్లభాయిపటేల్, చంపారన్ – కైరా – బార్డోలీలలో విజయవంతమైన పరిశోధనలు జరిపిన విషయాలకు సంబంధించిన భోగట్టానుంచి నేను కొంత తెల్సుకున్నప్పటికీ ఈ ప్రత్యక్షచర్య ఆ సంబంధంగా ఒక కొత్త ప్రంథా అనే

చెప్పాలి. అయితే, మా సంబంధమైన పోరాటాలు రైతాంగ సంఘాల పరంగా సాగాయి.

1923 ప్రాంతంలో రైతాంగ కార్యకర్తలు, వ్యవసాయకూలీల్ని భూసంబంధమైన రైతుల్ని సమీకరించే విషయంలో శ్రద్ధతో కృషిచేస్తున్న సందర్భంలో గుంటూరు జిల్లాకలెక్టరు ఆటంకపరిచేదానికి విశ్వప్రయత్నం చేయటం, అప్పుడే ప్రభుత్వం అమానుష చర్యలకు సంబంధించిన చర్యలకు పూనుకోవటం, జరిగింది. ఈ కలెక్టరు తదుపరి బెంగాల్–బీహారులకు గవర్నరుగా పనిచేశారు. అతడే "థామస్ రూథర్ ఫర్డు". అయితే మేము కూడా అఖిలభారత కిసాన్ ఉద్యమ నిర్మాత స్థాయికి పెరిగాం. ఆటవిక సత్యాగ్రహం జరిగిన సందర్భంలో పలనాటి వాస్తవ్యులైన అమరజీవి హనుమంతు ఆదర్శజీవితం, పన్నులనిరాకరణోద్యమంలో జైలుకు వెళ్లిన గుంటూరుజిల్లా వాస్తవ్యులు శాస్త్రి, ఉన్నవ, ఆచారిగార్లు చూపినమార్గం మాకు ఆదర్శపూరితాలయినాయి. 1927 లో ఒంగోలు కరువుబాధితుల సహాయార్థం కృషిచేస్తున్నపుడు మద్రాసు ప్రభుత్వం మామీద క్రిమినల్ చర్యలకు పూనుకుని బెదిరించ మొదలుపెట్టింది. అయినా ఆ ఆదర్శ పురుషుల్ని దృష్టిలో పెట్టుకుని మా కార్యక్రమాన్ని నిరభ్యంతరంగా సాగించాం. ప్రభుత్వంకూడా సమయోచితంగా ప్రజలకు తోడ్పడే విషయంలో, ఇంకోగత్యంతరంలేక లొంగిపోయింది.

మేము తిరిగి 1931 లో ద్వితీయ ఆంధ్ర జమీందారీ రైతు మహా సభను జరపాలని నిర్ణయించుకున్నపుడు ఈ సమావేశాన్ని నిషేధిస్తూ 144 వ సెక్షన్ విధించబడింది. అయినప్పటికీ మేము సమావేశం జరిపాం. జిల్లా అధికార్లు ప్రజా చైతన్యాన్ని కండ్లారచూచిగూడ మమ్మల్ని అరెస్టు చేయటానికి సాహసించారు. మాకు లభించిన ప్రజాసహకారం అంత గొప్పగా వున్నందుకు మద్రాసు ప్రభుత్వం మహా ఘనతగా వెనక్కు తగ్గాల్సివచ్చింది. మేమిచ్చిన జమీందారీ వ్యతిరేకపోరాట పిలుపుని ప్రజలు అందుకుని ముందుకు వచ్చారు.

వెంకటగిరి పోరాటం :

తరువాత ఆ సంవత్సరంలో, ఒకవైపున రైతులు తమ సాంప్రదాయ ప్రకారంగా ఆ యా స్థానిక అడవులలో మామూలుగా పశువులు మేపుకునే దానిక్రింద ఇచ్చే రుసుం, ఇస్తున్నప్పటికీ, పుల్లరిని పెంచేదానికి వెంకటగిరి జమీందారు నిర్ణయించుకున్నపుడు, జమీందారీ విధానాన్ని వ్యతిరేకిస్తూ విజయవంతంగా మేము జరిపిన సమావేశ ఫలితంగా రైతు ఉద్యమబలం ఇనుమడించింది. కానీ మా వ్యతిరేకత వృధా అయింది. భూస్వామికి రైతులకూ మధ్యపర్వడిన ఈ తగాయిదాలో బోక్యం కల్పించుకోగూడదని ప్రభుత్వాన్ని మేమర్ధించాం. అంతేగాక, ఆటవిక సత్యాగ్రహం చేయాలని కూడా మేము నిర్ణయించాం. అయితే పన్నుల పునఃవ్యవస్థీకరణను నిరశిస్తూ బెజవాడలో సత్యాగ్రహంచేస్తున్న సందర్భంలో నేనరెట్టయ్యాను. వెంకటగిరి రైతు సమ్మేళనం ఆ సత్యాగ్రహాన్ని అలానే సాగించింది. ఒక వైపున ప్రభుత్వాన్నుంచి, మరోవైపున జమీందారునుంచి అడకత్తెర్ల వత్తిడి వచ్చింది. ఈ విధంగా ఒక సామాన్యరైతు అయిన శ్రీ గోవిందరెడ్డి గారి నాయకత్వాన ఆరుమాసాలు అష్టకష్టాలనుభవించి తుదకు వారు విజయాన్ని సాధించారు.

ఆ పోరాటం జరుగుతున్నటువంటి సందర్భంలోనే మునగాల–బొబ్బిలి జమీందార్లు, తమ సంస్థానరైతులు సంఘాలుగా ఏర్పడుతున్నందుకు దారుణంగా ప్రవర్తిస్తున్న తరుణంలో ఆ రైతులు వారి కష్టపరంపరల్ని పరిశీలించేనిమిత్తం నన్ను రావలసిందిగా ఆహ్వానించారు. మునగాల పరగణాలో వెలిదండ శ్రీ రంగారావు అనే ఆకుపాముల గ్రామాధికారి కరణంమీదనున్న ద్వేషంతో, ఆయన్ను ఉద్యోగంనుంచి ఊడబెరికి, ఆస్థిపాస్థుల్ని స్వాధీనపర్చుకుని మునగాల జమీందారు ఆయన్నాగ్రామాన్నుంచే వెళ్ళగొట్టాడు. మునగాలబస్తీకి సమీపంలోవున్న ఆరెకరాల భూమి జమీందారుకు సమర్పించుకుని ఒక చిన్న వ్యాపారస్తుడు నిస్సహాయుడై —మరోచోటకు వెళ్ళిపోవాల్సిన గతి పట్టిందికూడ. శ్రీ జి. యస్. ఆర్. స్వామి అనే ఒక బొబ్బిలిరైతు నాయకుడు కోర్టులకు లాగబడి విపరీతమైన కష్టనష్టాలకు గురి అయ్యాడు.

1931వ సంవత్సరంలో ప్రభుత్వం వ్యవసాయ అప్పులకు సంబంధించిన ఋణగ్రస్తులకు "మారిటోరియం" ప్రకటించనందుకు వ్యతిరేకంగా ధైర్యంతో జైలు శిక్షలను సైతం అనుభవించేదానికి సిద్ధంగా వుండాలని మేమిచ్చిన పిలుపును రైతాంగం అందుకుంది. కొన్ని వందలమంది రైతులు జైళ్ళకు వెళ్ళారు. తత్ఫలితంగా ఋణగ్రస్థులకు కొన్ని సౌకర్యాలు కల్పించబడినయ్.

ఆంధ్ర రైతాంగంలోవున్న విప్లవశక్తి ఘనీభవించేదానికి రైతులు అనుభవించిన ఈ బాధలు తోడ్పడినయ్. కాబట్టి 1933 లో ఆంధ్రదేశ మంతటా వారి కష్టాలనుగురించి నటువంటి భోగట్టా సేకరించే నిమిత్తం, ప్రారంభించిన కార్యక్రమం జయప్రదమై మా నిర్మాణాత్మకమైన కృషిలో ఒక నూతనత్వం ఉప్పొంగటమేకాకుండా ఆంధ్రదేశంలోనూ ఇతర రాష్ట్రాల్లోనూ మేము ప్రారంభించిన సత్యాగ్రహోద్యమాలకు అది ఎంతో దోహదమైంది.

1934-37 సంవత్సరాలలో శ్యాంబాబు, డి. యస్. రెడ్డి లచ్చన్న గార్ల నాయకత్వాన ఉత్తర విశాఖ అంతటా కౌలుదారీ సత్యాగ్రహోద్యమాలు అసంఖ్యాకంగా నడిచినందున విజయం సిద్ధించింది. కీ॥ శే॥ యస్. సూర్యనారాయణ అనే ఒక విద్యావంతుడైన బొబ్బిలిసంస్థానపు రైతు నాయకుడు గెరిల్లాతరహా సత్యాగ్రహాన్ని ప్రారంభించి దుర్భరమైన జమీందారీ విధాన వత్తిడిని ఇరవై సంవత్సరాలపాటు వ్యతిరేకించి స్థానిక రైతాంగానికి కొంత సౌకర్యాన్ని కలిగించాడు.

1938 లో నూజీవీడు జమీందార్లు హద్దుమించిన ఉద్ధృతాన్ని ప్రదర్శించారు. గంపలగూడెం జమిందారు మరీ తీవ్రంగా పోయాడు. అలా వారు ఎంతవరకు వెళ్ళారంటే ప్రముఖరైతు నాయకుడైన బుచ్చయ్యను విపరీతంగా కొట్టి తీవ్రంగా గాయపర్చి ఆ గ్రామస్థులందరినీ భయపెట్టేంతవరకు. అప్పుడు ఆ పరిసరప్రాంతపు రైతాంగం తమను తాము రక్షించుకునేందుకు సమీకరించేపనిని మేము ప్రారంభించాం. రైతుల్ని రక్షించేదానికి తానుగా పూనుకోకుండా, రైతుల రక్షణకు మేంగా తీసుకున్న చర్యల్ని ఆమోదించకుండా, వున్నందువలన మద్రాసు

కాంగ్రెస్ మంత్రివర్గంతో మాకు అభిప్రాయభేదాలు కలిగినయ్. అదే విధంగా మహాత్మాగాంధీ అయిష్టానికి కూడా మా కృషి గురి అయింది. తుదకు ఆయనే కొంతకాలమైన తరువాత ఇలాంటి విధానాన్ని సమిష్టి చర్యగా అనుసరించాడు. అయినా అప్పటికి మేమా అగ్నిపరీక్షకు నిల బడ్డాం. జమీందారీజులుం పోయేంతవరకూ మన రైతులు స్థిరంగా తమ కాళ్ళమీద తాముగా నిలబడగలిగారు. తదుపరి మేం ధైర్యంతో ఈ రైతాంగ ఉద్యమాన్ని నడిపినందుకు, మా కృషిలో మాకుగల విశ్వాసానికి మహాత్మాగాంధీ తన సానుభూతి చూపించటమేగాక కాంగ్రెస్ వ్యతిరేకమైన మా చర్యనిగూడ మన్నించాడు. ఈ పరీక్షాఫలితమే బీహార్ లోకూడా సహజానంద నాయకత్వం క్రింద రైతాంగం భూసత్యా గ్రహాన్ని ప్రారంభించేందుకు దోహదమైంది.

ఆ తరువాత స్వామీ ప్రేమానంద నాయకత్వాన "త్యాదుం" లో కిసాన్ కాంగ్రెస్ జాతీయ కాంగ్రెస్ నాయకులైన కె. వి. అప్పయ్య, పి. బాపయ్య, రంగారావు 1931వ లో మునగాల భూసత్యాగ్రహాన్ని ప్రారంభించి విపరీతమైన కష్టనష్టాలకు గురి అయ్యారు. రెండు సందర్భాల లోనూ మునగాలలోకమ్యూనిష్టులు తీవ్రమైన ఉద్రేక విద్వేషాలు పెరిగి పోయేటందుకు కృషిచేశారు. అయితే కాంగ్రెస్ నాయకులు, మంత్రి వర్గం, సమయానికి జోక్యం కల్పించుకుని రాజీపరచి, పరిస్థితుల్ని అదుపులోనికి తెచ్చారు. 1931 లో జమిందారుచేత బలవంతంగా వ్యాపారస్తుని ఆరెకరాలభూమిని ఆక్రమించుకున్న విషయంలో, తిరిగి భూస్వామి ఆ ఆరెకరాలు వ్యాపారస్తునికి ఇచ్చివేసేట్లు ఆ తరువాత అతడు దాన్ని అమ్మకానికి పెట్టేట్లు మునగాల రాజీ జరిగింది. ఈ రాజీ జరిగిన తరువాతకూడా, రైతులుగానీ కూలీలుగానీ ఇకనేమాత్రం కష్టాలుపడే స్థితిలోలేకున్న తరుణంలో కమ్యూనిష్టులు తమ మామూలు ధోరణిలో పనులు సాగించేటందుకు ప్రయత్నించారు. మొత్తంమీద ఆ ఉద్యమంలో కొన్ని వందలమంది జైళ్ళపాలయ్యారు,

రైతుల్ని, కూలీల్ని తమ స్వార్థం నిమిత్తం ఉద్రేకపర్చి అంచే తమ పార్టీ అభివృద్ధి నిమిత్తం ప్రజల్లో అసంతృప్తి రేకెత్తించి, తద్వారా

వారు తమమీద విశ్వాసాన్ని ప్రదర్శించేట్లుగా మార్చుకునేందుకు, ఎవరితోనూ ప్రమేయం లేకుండా, అచ్చంగా కమ్యూనిస్టులే కాళీపట్టణం పోరాటాన్ని ప్రారంభింప చేయటమే ఒక ప్రధానమైన ప్రత్యక్ష నిదర్శనం. రైతాంగ ఉద్యమంలో వున్న మాలో ఎవరికీ కూడ కమ్యూనిస్టులు మాటమాత్రమైనా తెలుపకుండా అమెరికా సమ్మె పద్ధతులతో అచ్చంగా తమకుతామె పోరాటాన్ని ప్రారంభించి కాంగ్రెస్ మంత్రివర్గాన్ని బలవంతపెట్టే కార్యక్రమం తీసుకున్నపుడు అది కొద్దికాలంపాటు కొంత మంది రైతుల్ని నిర్బంధించి జైళ్ళలో పెట్టింది. పారంపర్యంగా రైతులకు వ్యవసాయం చేసుకునేదానికి, చేపలు పట్టుకునేదానికి వున్న హక్కుల్ని కాదని జమిందారు లేనిపోని హక్కుల్ని తనకున్నట్లుగా ప్రదర్శించటం వలన, ఒకటి రెండు వేల ఎకరాలకు సంబంధించిన భూమిని గురించి ఈ పోరాటం జరిగింది. జమిందారు రైతాంగ హక్కులకు విరుద్ధంగా ఆ భూమి అంతటినీ తన స్వంత ఆస్తిగా చేసుకునేదానికి ప్రయత్నించాడు. అటువంటి సందర్భంలో కమ్యూనిస్టులు రాజీని గురించి ఆలోచించలేదు. జమిందార్లకు, రైతులకు వున్నటువంటి హక్కుల్ని గురించి ప్రభుత్వం కూడా జాగ్రత్తగా పరిశీలించవలసిన బాధ్యతల్ని తీసుకోలేదు. కాబట్టి కమ్యూనిస్టుల విధానాలు ఉధృత పరిస్థితులకు, రైతుల నిరంతర బాధలు పెచ్చు పెరిగేదానికిమాత్రమే దోహదమైనయ్. రైతు కాంగ్రెస్ జాతీయ కాంగ్రెస్ ఈ జమిందారు అన్యాయపు చర్యల్ని అరికట్టి కొంతవరకు పరిస్థితుల్ని చక్కబరిచాయి.

యుద్ధం — రైతాంగం :

కొద్దిగా రైతాంగపు రాజకీయ చర్యలవైపుకు దృష్టిని మళ్ళిద్దాం. ఎప్పుడైతే యుద్ధం ప్రకటించబడిందో అప్పుడు మాలో కొంత మందిమి ఈ యుద్ధంలో ప్రభుత్వానికి సహాయపడగూడదని ప్రచారం ప్రారంభించాం. 1940 లో యుద్ధ వ్యతిరేక ప్రచారం చేసినందుకు, కాంగ్రెస్‌లోనూ రైతుల్లోనూ జి. యల్. నారాయణ మొట్టమొదటి వాడుగా అరెస్టయి ఒక సంవత్సరం జైలుశిక్ష అనుభవించాడు. అహింసాత్మకమైన సహకారం కమ్యూనిస్టులు ఇస్తామని హామీ

యిచ్చినట్లయితే, మహాత్మాగాంధీ ఆశీస్సులు లభించినట్లయితే కనీసం రైతాంగపక్షంనుంచైనా, ఒక స్వతంత్రమైన యుద్ధ వ్యతిరేక జాతీయోద్యమాన్ని ప్రారంభించాలనే అభిప్రాయం కూడా మాలో హెచ్చుగా వుండేది. అయితే దేశవ్యాప్తంగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని మేం ప్రారంభిస్తే ఆ వాతావరణాన్ని తమ పార్టీ స్వప్రయోజనానికి వినియోగించుకునేందుకు కమ్యూనిష్టులు తయారుగా వున్నారని మా కర్థమైన వెంటనే, మాకుమేంగానే స్వతంత్రించి నడపాలనుకున్న పోరాట కార్యక్రమం రద్దు చేసుకున్నాం.

ఇక అంతటితో మహాత్మాగాంధీ నాయకత్వాన నడిచే నిమిత్తం రైతుల్ని రైతు కార్యకర్తల్ని సమీకరించ పూనుకున్నాం. చక్కని ఫలితం కనుపించింది.

క్రిప్సు రాయబారం విఫలమైపోయిన తరువాత ప్రభుత్వానికీ కాంగ్రెస్‌కు మధ్య ఏ విధమైనటువంటి సంధి కుదురుతుందని నాకే మాత్రం ఆశలు లేవు. కాబట్టి దేశంలోని ఏ ఇతర ప్రాంతాలలోని ప్రజల కంటే కూడ, మనల్ని ఆగష్టు విప్లవ సమస్య ఎదుర్కున్నపుడు, ఆంధ్ర రైతాంగమే చక్కగా తయారై వున్నారు పోరాటానికి. కాబట్టి ప్రతి జిల్లాలో కూడ ఆంధ్ర రైతాంగం ఒక్కుమ్మడిగా తమకుతామై విపరీతమైన ధైర్య సాహసాల్ని ప్రదర్శించి, యదార్థానికి, తామే జాతీయ సంరక్షకులుగా వున్నామని నిరూపించుకున్నారు.

ఆ విపరీత విపత్కర పరిస్థితుల్లో ఒకవైపున కమ్యూనిష్టులు ఆంధ్ర దేశంలో దేశద్రోహకరమైన పాత్రను తీసుకున్నప్పటికీ ఆంధ్ర రైతాంగం దేశమిచ్చిన ఈ పిలుపుని శిరసావహించి, ఉద్యమం పట్ల అద్భుతమైన సహకారాన్నిచ్చింది. రైతాంగంలో పెల్లుబికిన విప్లవ తరంగ ఉద్భృతాన్ని ఆంధ్ర కమ్యూనిష్టులు కానీ, బీహారులోని స్వామీజీ కానీ గుర్తించుకోలేక పోయారు. ప్రతి సందర్భంలో కూడా రైతాంగ జనాలు విజ్ఞతాపూర్వకమైన విప్లవ నాయకత్వానికి పరిపూర్ణ సహకారం ఇచ్చారు.

ఈ విధంగా ఆంధ్ర దేశంలోని రైతాంగం గ్రామీణ ఆర్థిక సంబంధమైన సమస్యల విషయంలో, రాజకీయ రంగాల్లో, సమస్తమైన అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో, ప్రచారం విషయంలో తను సంపూర్ణ బాధ్యతల్ని తీసుకున్నారు. వారి రకంగా తమ ఉత్సాహ చైతన్యాల్ని ప్రదర్శిస్తున్నందువలన, యావద్భారత దేశం కూడా వారినుంచి ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవాలని కుతూహల పడుతుంది. అన్ని రంగాలలో కూడ, వారంతటి ఉత్సాహాన్ని ప్రదర్శించటానికి కారణం ఆర్థికంగా విద్యా విషయకంగా వారెంతో ఉన్నతస్థాయిలో వుండటమే!

లోపాలు :

అయితే ఆంధ్ర రైతాంగ ఉద్యమం ఇప్పటికీ అనేకమైన లోపాల్ని ఎదుర్కునే విషయంలో సతమతమౌతూవుంది. భారత రైతాంగ విద్యాలయం తప్ప, జిల్లాలకుగానీ రాష్ట్రానికిగానీ, ఈ ఉద్యమానికి సంబంధించిన ప్రత్యేక కార్యాలయాలేమి లేవు. ఉద్యమం స్వయం సమృద్ధం కాగల ఆర్థికస్థోమతని ఇంతవరకు పెంపొందించుకోలేదు. ప్రభుత్వంతో మంత్రివర్గంతో దైనందిన సంబంధాలు కల్పించుకుని వ్యవహారాలు నడిపేటందుకు కావలసిన బృందాన్ని అది ఇప్పటికీ పెంపొందించుకోదు. ఆ విధంగా దైనందిన ప్రజావసరాలను తీర్చే నిమిత్తం చొచ్చుకుపోవటానికి అవకాశం కలుగటంలేదు. అంతేకాక, రాజకీయ స్వతంత్రులుగా, నైతిక సలహాదారులుగా, ప్రశస్తరచయితలుగా, వ్యక్తి గత సాంకేతిక నిపుణులుగా ఈ ఉద్యమం రైతుల్లో నుంచి తయారుచేయలేక పోతుంది. వ్యవసాయ-అహారశాఖలకు సంబంధించిన ఉద్యోగులు, పి.డబ్ల్యు.డి. ఉద్యోగులు అన్యాయంగా, అక్రమంగా రైతుల వద్దనుంచి అదనపు ధనాన్ని వసూలుచేసే విధానాల్ని, రంగాల్లోనికి వెళ్ళగలిగిన తన స్వంత మనుషులు లేనందు వలన, ఎదుర్కోవటానికి శక్తిచాలటం లేదు. పోనీ, జిల్లా రాష్ట్ర సంఘాలకు సంబంధించిన కార్యదర్శులలో కనీసం ఒక్కొక్కరికైనా గౌరవభృతిని కల్పించలేక పోతుంది. ఈ విధంగా కార్యాలయాలు లేకపోయినప్పటికీ ఈ ఉద్యమం చక్కని యువక బృందాన్ని కలిగివుండంలో ఆశ్చర్యపడవలసిందేమిలేదు.

భారత రైతాంగోద్యమానికి సంబంధించిన ఆంధ్ర భాగానికేకాదు ఈస్థితి వుంది. దేశమంతటాకూడ అంతే. ప్రత్యేకంగా భారత ఉద్యమాల తరహాయింతే ననుకోవటం కూడా పొరపాటే! ఫ్రాన్సు దేశంలో ఇంత కంటే మరీ అధ్వాన్నంగావున్నయ్ పరిస్థితులు.

అయితే ఇంగ్లాండ్, డెన్మార్కు, స్వీడన్, ఆస్ట్రేలియా, కెనడా, అమెరికా దేశాల రైతాంగం తదితర సంస్థలమాదిరిగానే సంఘ కార్య కలాపాలు జయప్రదంగా సాగించుకునేందుకు తగినంత ఆర్థికస్తోమతను కలిగివున్నారు. 1923 లో నేను ఇంగ్లాండులో ఆక్స్‌ఫర్డు పరిసరప్రాంతాల్లో వున్న రైతులకు సంఘాల్లో. చేరమని ప్రబోధించవలసి వచ్చినంత శ్రేష్ఠావస్థలో వున్నయ్. ఆతరువాత నేను భారత ఉద్యమాన్ని ప్రారంభిస్తే, ఇంగ్లీషురైతుల వెనుకబడిన విషయంతో పోల్చినప్పుడు, మన రైతులు ఎంతో గొప్పగా సహకరించారని తేలింది. అయినప్పటికీ, 1946 మే నెలలో తిరిగి నేను ఇంగ్లాండువెళ్ళి రైతు సంఘ నిర్మాతల్ని కల్సుకున్నపుడు వారి శక్తినిచూచి, నిధుల్ని చూచి, సభ్యత్వాన్ని చూచి, వారికున్న అసంఖ్యాకమైన న్యాయవాదుల్ని చూచి, ఆర్థిక శాస్త్రవేత్తల్ని చూచి, సాంకేతిక నిపుణుల్ని చూచి, శాస్త్రీయ వ్యవసాయనిపుణుల్ని చూచి ఆశ్చర్యపోయాను. కేవలం యాభై లక్షల జనసంఖ్య కలిగిన డేనిష్ అనే చిన్నజాతికి సంబంధించిన రైతు సంఘ ప్రధాన కార్యాలయం కోపెన్‌హాగెన్‌లో ఒక సుందరమైన పెద్ద భవనం, సహకారోద్యమానికి చక్కని సన్నిహిత సంబంధం వున్నందువలన వారి కటువంటిశక్తి—నిర్మాణ సామర్థ్యం—నిధులు లభించటానికి ఒకవిధంగా కారణమని కొంతవరకు ఒప్పుకోవాల్సి వుంది. అయినా మనతో పోల్చి చూచుకుంటే వారి సంఘం, నిధులు, శక్తి, క్రమత్వం, వ్యవసాయ ప్రజలకుచేసే సేవ ఎంత గొప్పవైనప్పటికీ వారు మనలనుంచి నేర్చుకోవాల్సింది కొంత వుంది.

రైతులకు వ్యవసాయ సంబంధమైన ఆర్థిక శాస్త్రాన్ని సహకార పద్ధతుల్ని, ప్రభుత్వ యంత్రాంగంతో వ్యవహరించాల్సిన సాంప్రదాయాల్ని, వ్యవసాయ సంబంధమైన లెక్కలని, మార్కెట్లభోగట్టాని అవగాహన

చేసుకునేందుకు తరిఫీదు నిచ్చేటందుకు మనం కూడా ప్రత్యేక విద్యాలయాల్ని-కళాశాలల్ని స్థాపించుకున్నాం.

అన్నింటికంటే కిసాన్ కాంగ్రెస్ వాదులు తీసుకోవాల్సిన ముఖ్య విషయం రైతుల మధ్య సహకార తత్వాల్ని అభివృద్ధి చేయటం. గ్రామాల్లో నివశించవలసిన పద్ధతుల్ని గురించి, రాజకీయ విద్యనుగురించి, ఐక్యత పునఃప్రతిష్టించుకోవాల్సిన ఆవశ్యకతని గురించి రైతాంగ ఉద్యమం, రైతాంగ జనాలకు పెచ్చుగా కేంద్రీకరించి చెప్పవలసివుంది. క్రమబద్ధమైన–నిర్మాణాత్మక అభివృద్ధిని ప్రస్తుతం చేస్తున్న ప్రచార కార్య క్రమానికి జోడిస్తే చాలు.

దీన్ని సమాప్తి చేయబోయేముందు, స్వయం పోషకత్వాన్ని, విప్లవ సామర్థ్యాన్ని మన రైతాంగం ప్రదర్శించిందని మాత్రం చెప్పగలం. తను రక్తంలోని భాగమైన వ్యక్తుల నాయకత్వం క్రింద, తమ మీద పెత్తనం చెలాయించాలని, కమ్యూనిష్టు పార్టీ ద్వారా, బస్తీప్రజలు చేసే కృషిని, తనకు తాముగానే ఏకోన్ముఖంగా ఎదిరించి భగ్నంచేసి, వారి చేతుల్లోనికి పోకుండా నిలబడిగలిగారు. నూటికి నూరుపాళ్ళు, గాంధేయ భారతీయ శాస్త్రీయ ఆశయాలతో నిలబడి, కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య ఆశయానికి సహాయభూతులుగావుండి భారత జాతీయ నాయకులైన గాంధీ పట్ల తమ భక్తి ప్రపత్తుల్ని మన రైతాంగం ప్రదర్శించారు గాని మరే విదేశీయులకూ కాదు.

చైనీయులు - తదితర ఆసియా రైతాంగం

క్రీస్తు తరువాత మొదట వెయ్యేండ్లపాటు చైనాలో తమ మీద వేసిన పన్నుల భారాన్ని, తమకున్న తదితర అసమర్థతల్ని తొలగించుకునే దానికి చైనా రైతాంగం తమంతట తాము తీవ్రంగా కృషి జేశారు. ఈ రైతాంగ ఆందోళనను గ్రహించిన ప్రముఖ రాజకీయవేత్త 'వాంగ్ యాన్‌షి' అనేక విలువైన సంస్కరణల్ని ప్రవేశపెట్టాడు. "పేదల మీద పడిన పన్నుల భారాన్ని తగ్గించి దాన్ని ధనికుల మీద వేయటమే ఆయన పరమాశయం. ఆయన భూమి పన్ను తగ్గించాడు. అదైనా వారు డబ్బురూపేణ చెల్లించలేని పక్షంలో పంట రూపేణ చెల్లించే అవకాశాల్ని కల్పించాడు. ధనవంతుల మీద ఆదాయపు పన్ను విధించాడు. రైతులకు సహాయం చేసే నిమిత్తం ప్రభుత్వమే ముందుగా వారికి కావలసిన వ్యవసాయ ఖర్చుల నిమిత్తం డబ్బు పెట్టుబడిపెట్టి తదుపరి పంట సమయంలో దాన్ని తీసుకోవాలని వాంగ్ ఒక సూచనను ప్రతిపాదించాడు. ఆహార ధాన్యాలకు సంబంధించి అధిగమించవలసిన కష్టమేమంటే, ఆహార ధాన్యాలకు ధరలు నిలుకడలేకుండా పెరుగట—తరుగట, ఎప్పుడు మార్కెట్టులో పంట విలువ తగ్గించబడుతుందో అప్పుడు పేద రైతులకు తమ ఉత్పత్తికి అమిత తక్కువ ప్రతిఫలం మాత్రమే ముడుతుంది. అందుకని వారు దాన్ని అమ్మలేరు. ఆ కారణాన జీవితావసరవస్తువుల్ని కొనలేరు. ఇంకో వైపున చెల్లించవలసిన ప్రభుత్వ పన్నులు చెల్లించలేరు. "వాంగ్ యాన్‌షి" ఈ సమస్యను ఎదుర్కునేందుకు ధరలు పెరుగకుండా, తరుగకుండా నిలబెట్టేందుకు రైతులవద్దనున్న ధాన్యాన్ని ప్రభుత్వమే ఖరీదు చేయాలనే ఒక సూచన కూడ చేశాడు. ప్రజలకు సంబంధించిన పనులకు నిర్బంధ కూలి పద్ధతి లేకుండా చేశాడు. ప్రతి వ్యక్తికీ పని జేసిన కాలానికి పూర్తి కూలి యివ్వటమనేదే సాంప్రదాయం ఆయన స్థానిక సైనిక బృందాల్ని కూడా ప్రోత్సహించాడు. అటువంటి అభ్యుదయ కరమైన, సుస్థిరమైన, ఉన్నత రైతాంగతత్వంతో కూడిన కార్యక్రమం తీసుకోవటమనేది ఎంతో దీర్ఘకాలంగా రైతాంగం చేసిన ఆందోళన ఫలితంగా మాత్రమే జరిగివుంటుంది. అలాగాక

పోయినట్లయితే ప్రభుత్వదృష్టి ఈ రైతాంగ సమస్యలవైపు తిరుగటం అసంభవం." (గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, జవహర్‌లాల్ నెహ్రూ పే. 168)

ఇండియాలో మాదిరి చైనాలోకూడ, గ్రామాల్లో రైతాంగం నిమిత్తం కొన్ని శతాబ్దాలపాటు ప్రజాతంత్ర స్వపరిపాలనా విధానం కొన సాగింది. అనేకమంది యుద్ధపిపాసకులు నిరంకుశ గవర్నర్లు, లంచగొండి ఉద్యోగులువచ్చారు, పోయారు. కాని వైన ఎవరెవరు వచ్చారు పోయారో అనేదానితో నిమిత్తంలేకుండా, భారి పరిపాలనతో ప్రమేయంలేకుండా, తమ ధోరణిలో తాము వ్యవసాయక-సాంస్కృతిక విధానాల్ని ప్రజా తంత్ర స్వపరిపాలనద్వారా చక్కగా నడిపించుకున్నారు. అశోకుని సాంఘికభావాలతో కన్ఫ్యూషియస్-లియోత్సేల ప్రభోదాలతో, సమ్మిశ్రిత మైన బౌద్ధసామాజిక సేవా తత్పరతతో, ఆధారపడిన గ్రామపారిశ్రామిక విధానాన్ని ఏర్పాటుచేసుకున్నందువలన చైనా రైతాంగ ప్రజలు కొన్ని శతాబ్దాలపాటు పాశ్చాత్యప్రజలు అనుభవించ చేతగాని, సాంస్కృతిక సంతృప్తి, ప్రభుత్వాబంధాల విముక్తి వారనుభవించారు. అయితే ఐరోపా సామ్రాజ్యవాదం, ధనికవాదం, ఉరకలు పెడుతూ వచ్చినందువలన అదంతాకూడ తారుమారై పోయింది. అధికసంఖ్యాక చైనా ప్రజల్ని ప్రపంచమార్కెట్లు ప్రపంచ ధనికవాదానికి దాసులుగా జేసి వదలిపెట్టినయ్.

ఇండియాలో మాదిరిగా చైనాలో కూడా భూస్వామ్యం రైతాంగ జనాల్ని అణగగొట్టింది. ఫ్రాన్సులో కూడ రైతాంగాన్ని నిర్దాక్షిణ్యంగా నలిపివేసింది దాని ప్రతిస్వరూపమే! ఫ్రాన్సులో మాదిరి భూస్వాములు ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులు ఎగగొట్టారు. అంతటితో ఊరుకోక తాము కూడా అధికారవర్గంలోని భాగస్వాములనే ముసుగుతో పై పెచ్చు ప్రజలు కష్టపడి చెల్లించే పన్నుల సంపదమీద భోగలాలస జీవితం గడుప ప్రారంభించారు. ఈ విధంగానే చైనాలోని ధనిక తరగతులు ప్రజలవద్ద పన్నులు వసూలు చేసుకునేవారుగా తయారయ్యారు. అంతేగాక, "పెద్ద కుటుంబాలు" — 'చిన్న కుటుంబాల్ని' నలుపుకు తినటానికి మొదలు పెట్టాయి. ఫలితంగా అసంఖ్యాకమైన రైతాంగం చితికిపోయారు.

రైతాంగాన్ని పీడించుక తినే ఈ విధానం భరించరానంత ఘోరంగా వుంది. అందుకని చైనా రైతాంగం దేశమంతటా ఒక్కుమ్మడిగా మింగ్ వంశంమీద విరుచుకపడ్డారు. వారి నాయకుల్లోని ఒకడు "నిజంగా 'పెకింగ్'ను పట్టుకుని తుది "మింగ్ వంశ" చక్రవర్తి ఆత్మహత్యకు హేతువయ్యాడు. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం విచ్ఛిన్నమైన అవకాశాల్ని ఆధారంగా చూచుకుని "మంచూలు" దండయాత్రలు జరిపి శాశ్వత విజయాన్ని సాధించుకున్నారు."*

రైతాంగ విజయాలు :

"మంచూలు" తాము జరిపిన దండయాత్రల వలన చేజిక్కిన పెత్తనాన్ని సుస్థిరం చేసుకోవాలంటే తక్షణం పరిష్కరించవలసిన సమస్య రైతాంగ దుర్భర—మస్థితిని తొలగించటమేనని తెల్సుకున్న ఈ నూతన "మంచూ" పరిపాలకులు రైతులకు భూముల్ని పంచేదానికి, పన్నులు తగ్గించేదానికి, ఉద్యుక్తులయ్యారు. ఇందులో అత్యంత ప్రధానమైన దేమంటే 1713 సం॥లో రైతుల భూహక్కుల్ని ఖాయ పరుస్తూ చేసిన 'డిక్రీ,' "కాంగ్ షి" అనే చక్రవర్తి హయాంలో ఈ పనులన్నీ జరిగినయ్. అంతేగాక భవిష్యత్తులో కూడ భూమి పన్ను విషయంలోగానీ, తల పన్ను విషయంలోగానీ మార్పులేమీ చేయబడవని హామీలను కూడా చక్రవర్తియిచ్చాడు.

అయితే దురదృష్టవశాత్తు ఈ సంస్కరణలన్నీ కొద్దికాలం మాత్రమే నిలువగలిగినయ్. మంచూలుకూడా క్రమేణ దోపిడీ వర్గాలకు తలమానిక లాటమేకాక తామే ప్రధాన దోపిడీ మూకగా తయారై, తమకు ముందున్న "మింగ్" వంశస్థుల స్థానాన్ని ఆక్రమించారని మాత్రమే అర్థమైంది. ఆ విధంగా వారు, వారి ఉద్యోగులు వారి మీద ఆధారపడిన వారు అంతా కలసి దినదినం, అసలే మీదపడిన పన్నుల భారంతో కృంగి వంగిపోయిన రైతాంగం మీద, ఇంకా అనేక రకాలైన పన్నులువేసి

---

* 'వాంగ్ యుచున్' "ఫసిఫిక్ ఎఫెయిర్స్"లో 1938 జూన్‌లో ప్రచురిత వ్యాసం నుంచి ఈ రచనకు ఎంతో భోగట్టా సేకరించుకోగలిగినందుకు ఈ పత్రికకు నేనెంతో కృతజ్ఞుడ్ని.

ఆక్రమంగా వారి శ్రమని దోచుకోవటానికి మొదలుపెట్టారు. ఒక వైపున భూస్వాములు పన్నులు కట్టకుండా తప్పించుకుంటుంటే మరో వైపున పన్నులు వసూలుచేసేవాళ్ళు తాము అసలే కట్టకుండా పంగనామాలు పెడుతుంటే పెరిగిపోయే ప్రభుత్వ వ్యయమంతా ఇంకో వైపున అచ్చంగా రైతాంగం మీదనే వచ్చి పడుతుంది.

ఇలా అంతులేకుండా పెరిగిపోయే ఈ భారాన్నుంచి తప్పించుకునే దానికి రైతులు ఎన్నెన్నో ఎత్తుగడల్ని పన్నారు. కొంతమంది భూమిని అసలు వదులుకున్నారు. మరి కొంతమంది భూమిని సాగుచేయటం మానేశారు. ఇంకా కొంతమంది తమ భూమిని అమ్మి నూతన భూస్వాముల క్రింద కౌలుదార్లుగా వుండేందుకు పూనుకున్నారు. అయితే, నూతన భూస్వాములు అంత తెలివితక్కువగాలేరు. తాము రైతుల వద్ద కొన్న భూముల్ని రిజిష్టరు చేయించుకోకుండా, తమ క్రింద కౌలుదార్లుగా వుంటున్న పాత ఆసామీల పేరుమీదే భూమి వుంచి వారిచేతనే పన్నులు కట్టించే కొత్త పంథాను అనుసరించారు. అనేక మంది చిన్నచిన్న తరహా రైతులందరూ కలిసి ఒక పెద్ద సమిష్టి కుటుంబంగా ఏర్పడి, పన్నులు వసూలుచేసే లంచగొండి ఉద్యోగులు తమ దగ్గర అదనంగా వసూలుచేయకుండా తప్పించుకునేదానికి, పెద్దపెద్ద మొత్తాలు లంచాలుగా ఇచ్చుకోవటం ప్రారంభించారు. ఇలా తమ మీద విధించే అసంఖ్యాక అదనపు పన్నుల బెడదనుండి ఏ కొద్ది భాగమో తప్పుకునే నిమిత్తం ఇంతంత పెద్ద పెద్ద మొత్తాలుగా పన్నులు వసూలుచేసే ఉద్యోగులకు లంచాలు ముట్ట చెప్పుకోవాల్సి వచ్చేది రైతాంగం.

"సాధారణంగా భాగ్యవంతుడు కట్టవలసిన భూమి పన్ను చౌకబారుగానే వుండేది. అయితే, అసలు నిర్ణయించిన దానికి తరుగైనదంతా—పన్ను వసూలుచేసే వారి నుంచి ఉద్యోగులనుంచిగాక—భూమిలో కాయకష్టం చేసేవారి దగ్గరనుంచి దోపిడీచేసి, వీరు మాత్రం మహా నేర్పుగా పన్నుల భారాన్నుంచి తప్పుకునేవారు." ఈ విధంగా గత శతాబ్దం మధ్య భాగంలో ఒక ప్రముఖ రాజకీయవేత్త ప్రభుత్వానికి విషయాన్ని గుర్తుచేస్తూ ఇంకా "మామూలుగా నిర్ణయించిన ప్రకారం

చెల్లించవలసిన దానికంటే రైతు మూడురెట్లు అదనంగా చెల్లించుకోవాల్సి వస్తుంది" అని ఫిర్యాదు చేశాడు కూడ.

"ఫెంగ్ కూయిఫెఁ" అనే ఒక ప్రఖ్యాత రాజకీయవేత్త పన్నులు వసూలుచేసేవారిని గురించి ఈ విధంగా ఆరోపించాడు. "శిస్తు వసూలు జేసేవారు రైతునుండిపండిన మొత్తం ధాన్యాన్ని కొల్చినందుకు ముప్పై వంతులు బాహాటంగానే తీసుకుంటూ, అదనంగా దబాయించి మరో ఇరవై వంతులుకూడా గుంజేవారు. ఇదిగాక (అంతకుముందునుంచీ తల గొట్టి కొల్తగొలిచే ఆచారానికి భిన్నంగా) అంచుల పైదాకఅంటే నిండుగా కొలువటమేగాకుండా తిరిగి అంచులకొన అణగద్రొక్కి ఆపైన మళ్ళీ నింపుకునేవారు. శిస్తు చెల్లించే రైతుల్ని చూడటమేతడవుగా ఉద్యోగులు తమ తిండిభత్యానికయ్యే ఖర్చులు, రవాణాఖర్చులు, పట్టికలో పన్ను చెల్లించవలసిన పేరు కొట్టివేసినందుకురుసుం, పన్ను చెల్లించినట్లు మిగతా ధాన్యపుగోతాలమీద ముద్రవేసినందుకు రుసుం, ధాన్యం జల్లించినందుకు రుసుం, ధాన్యం నిల్వవుంచిన కొట్టుకు రుసుం, గాదె రుసుం ఇలా ఈ మొదలైనవన్నీ ముడుపుగట్టి చెల్లించుకునేవారు."

"ఈ విధంగా పన్నులు వసూలుజేసేవారిని రైతులు చూచినప్పుడు కటికివాడి చేతుల్లో ఈ ఋణమో మరుఋణమో చావనున్న 'పంధి' గిలగిల తన్నుకుంటూ ఆర్తనాదంచేసినట్లుగా ఈ రైతులు వలవల వాపోయేవారు పాపం."

కాళ్ళుగానీ, పన్నులుగానీ ధాన్యంరూపేణ చెల్లించవలసివస్తే ఆ తరువాత దాన్ని డబ్బుకుమార్చే సందర్భంలో నూటికి 20 లేక 30 పాళ్ళు కుంభకోణం జరిగేది. అందుకని తిరిగి అదనపుపన్నులు రైతాంగం మీద రుద్దబడేవి.

"ఒకవేళ ఎప్పుడైనా పన్ను చెల్లించటం ఆలస్యమైతే నెత్తురు కళ్ళ చూచిందాకా, ధారలు-వారలు కారిందాకా, రైతుల్ని చావచితుక గొట్టి అప్పటికీ చెల్లించలేనిపక్షంలో, అసలు మొత్తం ఆతరువాత చెల్లించే

షరతుతో, బ్రతికుంటే బలుసాకు తినవచ్చునని, తాత్కాలికంగా కొంత లంచాన్ని వారి మామూళ్ళ నిమిత్తం ఉద్యోగులకు సమర్పించుకుని ఆ గండాన్ని తప్పించుకోవాల్సివచ్చేది."

ఈ విధంగా "మంచూ" వంశం అంతమొందేంతవరకూ భూసిస్తే గాక దానిచుట్టూ అనేక రకాలైన పన్నుల్ని మొదట ఆ వంశం నిర్ణయించినదానికి భిన్నంగా 20-30 రెట్లు వసూలు చేస్తూనే వుంది.

రైతాంగ విప్లవాలు :

ఇంతటి దారుణమైన దోపిడీ విధానానికి చైనా ప్రజ ఎలా గురి కాకుండా వుండేది ? అని ఎవరైనా ఒకవేళ ఆశ్చర్యపోవచ్చు. యదార్థానికి ఈ బాధల విముక్తి నిమిత్తం అనేకమార్లు పోరాటాలు నడిపారు. అయితే అవన్నీ నిరంకుశంగా అణచబడినాయి.

ఉదాహరణకు : "స్థానిక ఉద్యోగులు రైతాంగపు నెత్తురు పీల్చుకోవటం వలననే విప్లవాలు సంభవిస్తున్నాయి" అని 1799 లో ప్రభుత్వమిచ్చిన డిక్రీ చక్కగా ఆమోదిస్తుంది.

"1821-50 మధ్య, "తావోకూంగ్" కాలంలో చెదురు చెదురుగా పరిపాలనమీద తిరుగుబాట్లు నడిచాయి. వీటన్నింటిలోకి ప్రధానమైంది 1844 లో 'హోనాన్' రాష్ట్రంలో జరిగింది. అదే సందర్భంలో చెదురుగా 'చెకియాంగ్' లో కూడ తిరుగుబాట్లు జరిగాయి. ఈ సందర్భంలో రైతులు తీసుకున్న నినాదం 'భూశిస్తు చెల్లించ నిరాకరిస్తున్నాం' అనేది. ఇదంతా కూడా మింగ్ వంశం ఇంకా రెండు శతాబ్దాలకు అంతమౌతు దనగా జరిగింది."

"1846 కల్లా రైతుల మీద వత్తిడి భరించరానంత ఘోరమైంది. ప్రభుత్వ డిక్రీలోనే "వారు తుకతుక ఉడికే హృదయాలతో గొణుక్కున్నారు. ఆ అసంతృప్తితోనె ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగబడ్డారు" అని ఆమోదించారు.

"కుంగ్సీలో 1851 లో వచ్చిన బ్రహ్మాండమైన 'తైపింగ్' తిరుగుబాటు; తిరిగి అది 1865 లో అణగిపోయే లోపున దేశంలోని మూడింట రెండు వంతుల స్థలాన్ని ఆక్రమించింది. 1853 లో 'నీయన్ మిన్' తిరుగుబాటు 'షాంటుంగ్'లో ప్రారంభమై నాలుగేండ్లు ఉత్తరాదంతటా వ్యాపించి ఉధృతులూపింది. తిరిగి 1871 లో భూశిస్తు వసూలుకు విరుద్ధంగా మరో తిరుగుబాటు 'షాంటుంగ్'లోనే బంపలుదేరింది. 1876 లోని రైతు ఈ పంథా అనుసరిస్తేనే తప్ప శిస్తు వసూళ్ళ పేరుతో తన ధాన్యాన్ని దోచుకుపోయే విధానం ఆగదని భావించాడు.

1900 సం॥లో "బాక్సర్" విప్లవం వచ్చింది. అప్పటినుంచి నిర్ణీత సాంప్రదాయ పంథాలో రైతాంగ విప్లవాలు నడువ ప్రారంభించినయ్. మొదట భూమిశిస్తు చెల్లించేదానికి నిరాకరించిన నిరుపేద బాక్సర్ రైతుల్లోనుంచి బాక్సర్ విప్లవానికి మనుషులు సమీకరించబడ్డారు.

విదేశీ దండయాత్రల వలన 'మంచూ వంశం' పడిపోలేదు కాని, "దాని పాలక వర్గం—ప వ్యవసాయ పునాదుల మీద తన సామ్రాజ్యాన్ని నిలబెట్టుకుందో, ఆ పునాదుల్ని పెకళించినందున" అది నాశనమైపోయింది. ఆ విధంగా పతనమైపోయే వంశం "అధికారమదాంధతను అదుపులో పెట్టలేక పోయింది." అయితే చావు పడక మీదనున్న సందర్భంలో పాశ్చాత్య సామ్రాజ్యవాదం దానికి తగిన మాత్రవేసింది.

చైనా రాజకీయాల్లో పాశ్చాత్య రాజ్యాల జోక్యం భూస్వామ్య దోపిడీ యంత్రాన్ని బోల్తాకొట్టిస్తుందనుకున్న పాశ్చాత్య సోషలిష్టుల అంచనాలకు భిన్నంగా పాశ్చాత్య శక్తులు "మంచూల సింహాసనాన్ని వాస్తవానికి నిలబెట్టినయ్. లేకపోతే అది కూలిపోవాల్సిందే! ఒక చేత్తో మంచూలు పడిపోకుండా పట్టుకుని మరో చేత్తో వారి లాభాల్ని కొంత తగ్గించటమనేది అనుసరించబడిన విధానం."

"19 వ శతాబ్దపు పాశ్చాత్యుల సామ్రాజ్యవాద దోపిడీకి మంచూ పరిపాలకులు మంచి తాబేదార్లుగా ఉపయోగపడ్డారు" అని వాంగ్ చక్కగా ఫిర్యాదు తెచ్చాడు.

కాబట్టి వ్యవసాయక విప్లవం వచ్చే ఆశలు అంతరించినయ్. 1911 విప్లవం జాతీయ విముక్తికి దోహదకరంగా వుంటుందనే భావం ప్రజా హృదయాల్లో స్పందిస్తున్నప్పటికీ, వారిలో ప్రజ్వలించిన భావాలు వారు కూలిపోవటానికి మాత్రమే తోడ్పడినయ్.

తిరిగి 1927 జాతీయ విప్లవం ఆ ఆశలు కల్పించింది. అయితే 'డాక్టర్ సన్యట్ సేన్' మరణానంతరం "కొమింటాంగ్" పార్టిలోని ఆయన అనుచరుల మధ్య ఆధిక్యతకోసరమై పెరిగిన వైరుధ్యాలతో ఆ ఆశలు అడుగంటిపోయినయ్. భూస్వాములకు లంచగొండి ఉద్యోగులకు వ్యతిరేకంగా కమ్యూనిష్టులొక్కరే పెద్దపెట్టున సవాల్ చేయగలుగుతున్నారు. అదే సందర్భంలో "కొమింటాంగ్ పార్టి" 'నవజీవన వుద్యమాన్ని' ప్రారంభించింది. ఇంకో విధంగా, వ్యవసాయ సంస్కరణలు చేసేటందుకు గానీ, రైతాంగపు అసంతృప్తిని తొలగించేందుకు గానీ, అది కృషి చేయటానికి వెనుకంజవేసింది.

ఎర్ర చైనా ప్రభుత్వం అసలు నెలకొనటానికి ప్రధాన కారణం రైతాంగ నాయకత్వం-మద్దత్తు. అయినా చింతించవలసిన విషయమేమంటే ఈ ఎర్ర చైనా ఉద్యమం కమ్యూనిష్టు సిద్ధాంతమైన కార్మిక నియంతృత్వానికి దోహదం కల్పించటమే!

చైనా ఎర్రసైన్యంలోని హెచ్చుమంది సేనాధిపతులు రైతు వంశానికి చెందినవారనటం సత్యదూరంకాదు. మొత్తంమీద సైన్యమంతా కూడ రైతాంగసభ్యులే! అంతేగాక కమ్యూనిష్టు పార్టీ నాయకుల్లోగూడ హెచ్చుమంది రైతుల్లోనుంచి వచ్చినవారే!! ఈ పార్టి నూరేళ్ళపాతబడిన కార్మిక నియంతృత్వ నినాదంతో, ఏకపక్ష పాలనా నినాదంతో, రైతాంగంమీద అసూయతో, అనవసరభయంతో ప్రపంచ కమ్యూనిష్టుల చెప్పుచేతుల్లో నడుపటంలోనే వుంది—ఉన్న దౌర్భాగ్యమంతా, కూలి రైతురాజ్యం సాధించటమే వారి లక్ష్యమని కమ్యూనిష్టు పార్టి ప్రకటించటంలో ఆశ్చర్యంలేదు. ఆ దేశంలో విపరీతంగా వ్యవసాయప్రజలున్నా, వారందరినీకాదని, వారిమీద కార్మికుల పెత్తనాన్ని ఆమోదిస్తూ,

ఆ కార్మికులు అత్యల్ప సంఖ్యాకులుగావున్నా వారందరినీ ఆ వర్గంలోనికి మిళితంచేసే ప్రయత్నమే ఆశ్చర్యమనిపిస్తుంది. ఒకవైపున భారత జాతీయ కాంగ్రెస్‌తో భారతపై తాంగ ఉద్యమం స్నేహంగావుండి ఆశాజనకంగా కనిపిస్తుంటే, మరోవైపున కమ్యూనిష్టులకు అడుగులకు మడుగులొత్తే వారుగా పై తాంగం ఉండటం, ప్రపంచ పై తాంగానికంతటికీ ఒక చక్కని పెచ్చరిక. యథార్థానికి ఒక విధంగా వ్యక్తిగత ప్రవర్తనగురించి ఆలోచన ముఖ్యమైందేకాక ప్రధానమైనదై నప్పటికి; సిద్ధాంతం, నాయకత్వం, రాజకీయ లక్ష్యం అనే వాటినిగురించి అంతకంటే అదనంగా ఆలోచించవలసి వుంది. ఒక పై తాంగ పార్టికి కానీ లేక ఒక కార్మిక పార్టికి కానీ ఇది చాల ముఖ్యం.

ప్రఖ్యాత నాయకుడైన డాక్టర్ సన్ యెట్ సేన్ చేత ప్రారంభించబడి పెంపొందిన జాతీయ ఉద్యమం నూతన పన్నుల రద్దును గురించి, ఆందోళన ప్రారంభించినపుడు, ఎప్పుడైతే "బ్రిటీషు జపాన్ వస్తువుల్ని బహిష్కరించండి"అని పిలుపు వస్తుందో అప్పుడు పై తాంగం ఒక్కుమ్మడిగా ఆ పిలుపునందుకునే దానికి సిద్ధమయ్యారు. వారు కొమింటాంగ్‌లోచేరి తమ జాతీయ నాయకునికి అండగానిలబడి జాతీయ సాంఘిక విప్లవసాధనకు చైనా ఏకీకరణకు, యుద్ధ పిపాసకుల నాశనం చేసేదానికి, అసంగత సంధుల్ని తొలగించుకునే దానికి ఇంకా తదితర సౌకర్యాలు కల్పించుకునే దానికి తగిన సహాయం చేశారు.

భారత దేశంలోనూ చైనాలోనూ 1923 లోనె నూతన పై తాంగ ఉద్యమం ప్రారంభంకావటం. ఒక అపూర్వ సమ్మేళనంగా కనిపిస్తుంది. ఇండియాలో మన మాదిరిగానే ఒక విధంగా చైనాలోగూడ ఈ నూతన పై తాంగ సంస్థలు స్థాపించుకునే ఉద్దేశ్యం వారి నాయకులకు కలుగటానికి ద్వితీయ ప్రపంచయుద్ధ ప్రభావం—యుద్ధానంతర ఆర్థిక మాంద్యం-రష్యా విప్లవం కారణాలు కావచ్చు. వారి ఉద్యమానికి ఆసంఖ్యాక చైనా ప్రజలనుంచి అమితంగా సహకారం లభించింది. ఎందుకంటే అంతకు ముందే "రెడ్ లాన్సెస్" అనే బలీయమైన సైనిక దళాలు పై తాంగ రక్షణ నిమిత్తం, వారి కుటుంబాల సంరక్షణ నిమిత్తం, ఆస్తుల భద్రత

నిమిత్తం, శత్రు సైన్యాలనుంచి గ్రామాలు దోపిడీకి గురికాకుండా కాపాడుకునే నిమిత్తం ఏనాటినుంచో ఏర్పర్చబడి వున్నయ్. కాబట్టి రైతుల సభ్యత్వం లక్షలకు లక్షలు పెరిగిపోయింది. 17 ఎకరాలు అంతకు తక్కువగావున్న భూమిగల వారి రుణము అది శ్రద్ధతీసుకుంది. అది భూస్వామ్యాన్ని రద్దుచేయాలని కోరింది. కొమింటాంగ్ ప్రభుత్వం రైతాంగపు శాశ్వత కౌలు హక్కు నిలిపింది. నూటికి 25 వంతుల భూశిస్తును తగ్గించింది. విద్యా సౌకర్యాల్ని పెంచింది. కొద్ది వడ్డీలతో అప్పులకు దోహదం కల్పించి పెట్టుబడీదార్ల దోపిడీని అరికట్టింది.

మొదటి కమ్యూనిష్టు పార్టీ నాయకుడైన "చెన్ మహిసిన్" అనుసరించిన మూఢ ఏకపక్ష కార్మిక రాజకీయాల గురించి "మావో" భావాల్ని పరిశీలించిన "ఎడ్గార్ స్నో" ఇలా వ్రాస్తున్నాడు. "అప్పటి పార్టీ విధానంతో నేనెంత విసిగిపోయానను. ప్రత్యేకంగా రైతు ఉద్యమానికి సంబంధించినంతవరకు రైతు ఉద్యమాన్ని చక్కగా నిర్మాణం చేసుకున్నట్లయితే భూస్వాములమీద సాయుధవర్గ పోరాటానికి ఆయత్తం చేసినట్లయితే దేశమంతటా సోవియట్లు ఎంతో బలపడివుండేవని నేను ఈరోజు అనుకుంటున్నాను."

జపాన్ వారి దురాక్రమణ సమయంలో వారెంత ప్రతిఘటనాశక్తి చూపారో ప్రపంచానికంతటికీ చక్కగా తెల్సు. "చీనామీద ఎర్రనక్షత్రం" అనే పుస్తకంలో "ఎడ్గార్ స్నో" వారి చక్కని సంఘ నిర్మాణాన్ని గురించి, అద్భుత త్యాగాల్ని గురించి అభ్యుదయ భావాల్ని గురించి, గ్రామపునరుద్ధరణలో హృదయపూర్వక కృషిని గురించి కొమింటాంగ్ కమ్యూనిష్టుల నాయకత్వంక్రింద ఎంత సుశిక్షితంగా నడచిందీ వివరించాడు. "చీనా ఐక్యతకోసం పోరాడుతుంది" అని 'మోవర్' వ్రాసిన మరో గ్రంథంలో వారి దేశభక్తియుత త్యాగాల్ని గురించి, సామ్రాజ్య వ్యతిరేక పోరాటాల్ని గురించి, చైనా ప్రజల విజయాల్ని గురించి చక్కగా వర్ణించి వ్రాశాడు. యదార్థానికి 1937 లోనే ప్రారంభమైన రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో చైనాప్రజలు తమకు తాముగానే పొందుపడి గౌరవాన్ని ఆభరణంగా ధరించారు. రష్యావారికి తదితరులకు వారెంతో

శ్రమజేసి యుద్ధ భాధ్యతల్ని తగ్గించారు. తమ భూములంచే ఇళ్ళంచే, గ్రామాలంచే తమ పూర్వులభావాల్ని ఆశయాల్ని కార్యసాధనల్ని మనసుకు తెచ్చుకుని వారి జాతీయప్రభుత్వం విదేశీదురాక్రమణని ఎదుర్కునే శక్తి పెంపొందించుకొంది. వారిపూర్వులు హృదయపూర్వకంగా గ్రామాల్ని రాష్ట్రాల్ని వదలి ఎక్కడో తెలియని నిస్సార భూములకు వలసపోయి సాముదాయక వ్యవసాయపద్ధతుల్లో మార్కెట్ విధానాల్ని తదితర సామాజిక వ్యవహారాల్ని అమలుజరుపుకున్నారు. యదార్థానికి వారిది ఒక మహోన్నత ఆశయాలతో కూడుకున్న జాతీయ విప్లవస్తోమత–బ్రహ్మాండమైన నిర్మాణ కార్యక్రమాల్ని నూతన జీవిత ఉద్యమంద్వారా ఎర్ర గ్రామపునరుద్ధరణ సాధించుకున్న నూతనజాతి.

''తుఫాన్‌లోని ఒక ఆకు'' అనే తన ఉద్గ్రింథంలో వృద్ధవనిత 'చావో' నోటినుండి వచ్చిన మాటల ఆధారంతో స్త్రీలలో దాగివున్న ఆత్మత్యాగం, దేశభక్తిని ఆ రచయిత ఎలా వర్ణించాడో చూడండి: ''నా దేశ సోదర సోదరీమణులారా! నేనొక పాత సమాజపు సభ్యురాలిని. నాకేమి తెలియదు. నేను చదువలేను, వ్రాయలేను. నాకు తెల్సినదంతా జపాన్ మన దేశాన్ని నాశనం చేయబూనుకుందనే! అందుకు మనం వారితో పోరాడాలి. ప్రతి సామాన్య మనిషి తన దేశాన్ని ప్రేమిస్తాడని నాకు తెల్సు. నేను కూడా దేశంలోని భాగస్థురాలుగా నా విధిని నేను నిర్వహిస్తున్నాను. నా భర్త మరీ ముసలివాడు. కానీ నా కుమారుడు నా యిద్దరు కుమార్తెలు పోరాటంలో వున్నారు. మంచూరియా ఈశాన్య భాగంలో నివసించే మాకు ''ఎలుకలు లేకుండా చేసేదానికి ఇల్లు పీకివేయమనే'' సామెత వుంది.''

లన్-లియాంగ్ మావో అనే విద్యార్థి నాయకుని ఆధ్వర్యాన నడిచిన చైనా దేశభక్తులు లక్షలాదిగా ఎలుగెత్తి పాడే పాటలలో ఒకటి ఇక్కడ వుంది చూడండి:

మనదీ భూమి - దీనిలో పుట్టాం
మనదే ఇక్కడి - ఒక్కొక్కంగుళం

మనల్ని కాదని - కాజేసే
మనిషెవడైన - అడ్డుంటే
తుదముట్టిస్తాం - తుదిదాక
తప్పదు మనకు - వానితో పోరు.

ఫిలిప్పైన్ రైతాంగపు రౌద్రం :

ఫిలిప్పైనులో నాకు తెల్సినంతవరకు రెండు బ్రహ్మాండమైన విప్లవాలు వచ్చాయి. స్పెయిన్ పరిపాలనమీద ఒకటి; అమెరికా ఆధిపత్యం మీద మరొకటి. ఈ రెండు విప్లవాలకు రైతులు ఎన్నో విధాల మద్దతిచ్చారు. మొదటసారి సంభవించిన విప్లవం "భాలంబాలయోసిండా" సంస్థానంలోని కాలురైతుల్లో ఒకడైన 'జోసీరీజల్' అనే అతని నాయకత్వాన నడిచింది. అతడు తన చుట్టూ వున్న రైతాంగాన్ని సమీకరించి స్పెయిన్ సామ్రాజ్య వాద ప్రభుత్వంమీద వారిని ఉసిగొలిపాడు. రెండవ సారి సంభవించిన విప్లవంలో "సాకిడాతిష్టా" ముఠావారు, జాతీయ సోషలిష్టు పార్టీవారు ఫిలిప్పైన్ ప్రజలలోని పెచ్చుమంది రైతుల జాతీయ సాంప్రదాయాల్ని అభిరుచుల్ని; "రైతాంగంలో తీవ్రంగా వ్యాపించివున్న దుర్భర పరిస్థితుల రీత్యా తిరుగుబాటుకు ప్రోత్సహించే తత్వాన్ని" ఆధారంగా తమ సంఘాల్ని బలపర్చుకుని అమెరికావారిని అణచేదానికి, జపాన్ వారి దండయాత్రల సందర్భంలో జపాన్ వారితో చేతులు కలిపారు. ఇలా రెండేళ్ళపాటు అమెరికా సామ్రాజ్యవాదంనుంచి వారు విముక్తిపొంది. కొంతవరకు జాతీయ విముక్తిని సాధించారు.

అమెరికా ప్రాబల్యపు దుష్టఫలితాలు :

ఫిలిప్పైన్ రైతు తన కాళ్ళమీద తాను ఆర్థికంగా స్వయం సమృద్ధితో నిలబడగలిగిన తొలి వ్యవస్థ కూలిపోయింది. అతడి స్వాధీనంలో వున్న భూఖండాల్ని ఆర్థిక సౌలభ్యం లేకుండా క్రమేణ పెద్ద పెద్ద క్షేత్రాలుగా మార్చివేశారు. వీటితోపాటుగా దేవాలయాల నిర్వాహణ క్రింద వున్న కొన్ని పెద్ద పెద్ద ఎస్టేట్లను కూడా ఒక్కుమ్మడిగా కొనివేసి, భూస్వాములు తమ ధనిక సామ్రాజ్యవాదాల్ని పెంపొందించుకున్నారు.

ఈ విధంగా ఫిలిప్పైన్ రైతులు "తమ పురాతన వ్యవస్థను తాముమారు చేసిన దుష్టశక్తులపైద తిరుగబడేదానికి 'పరిస్థితులు' అతన్ని ముందుకు నడిపించాయి.

ధనిక భూస్వామ్య దోపిడీ ఫలితంగా అసంఖ్యాక ఫిలిప్పైన్ రైతులు వ్యవసాయ కూలీలు దారుణమైన దుర్భర జీవితాన్ని గడుపుకుంటూ బ్రతుకవలసి వచ్చింది. "చెరుకుతోటల్లో పనిజేసే క్షేత్ర వ్యవసాయ కూలీల వేతనాలని బట్టి వ్యవసాయ ఆర్థిక విధానం ఎంత వెనుకబడివుందో తేలిపోతుంది.

రవాణా మీద నిర్ణయించిన దానికంటే హెచ్చు పన్ను వసూలు చేయటం మామూలు. చిన్న రైతులకూ కౌలు రైతులకూ సంబంధించిన పంటల మీద, కొనుగోలుదారునికి భూస్వామికి లాభకరంగా వుండేట్లు, కంట్రోలును అట్టి పెట్టుకున్నారు. ఆరు మాసాలకు మామూలుగా పుచ్చుకునే వడ్డీరేటు నూటికి ముప్పై" చొప్పున వుంది.

దీనికి తోడు "మోమాటానికి సంబంధించిన ఇతర పనులు కూడ న్యాయసమ్మతమనే చేయించుకునే వారు". తనకు బాధ్యత లేకపోయినా కౌలుదారుడు ఏ విధంగా యజమాని గృహకృత్యాల్లో పనిజేయాలో ఇంట్లో చెట్లు నాటాలన్నా, వంతెనలు–డాములు–కందకాలు మొదలైన వాటికి సంబంధించిన పనులలో పాల్గొనాలనో, ఇంకా ఆ సంబంధమైన భోగట్టానంతటినీ 'సత్య పరిశీలక సంఘం' సేకరించింది.

ఉదాహరణకు: ఒక భూస్వామి తన జన్మదినోత్సవ సందర్భంలో అనుమతిలేనిదే చేపలు పట్టకూడదని, స్వంత ఉపయోగానికి వెదురు నరుకకూడదని చెట్లపండ్లు ఏరకూడదనీ, లేక కౌలుదార్ల పశువులు మొక్కల్ని నష్టపర్చరాదనీ, ఇంకా ఇంకా ఏమేమో హుకుంలు జారీ చేశాడు.

సత్యపరిశీలక సంఘం ఈ విధంగా కనుగొన్నదంటే ఆశ్చర్యపడ వలసిందేమీలేదు. రైతాంగ ఆందోళనంతాకూడ ధనిక–భూస్వామ్య

తరగతుల దోపిడీపోయి, అభ్యుదయకరమైన నూతన మార్పులు రావాలనే పరిశీలన జరిపినంతవరకు అన్ని రాష్ట్రాల్లోనూ రాజ్యాంగరీత్యా తనకు సంక్రమించిన రాజకీయ పారహక్కుల్ని మొత్తంమీద ఏ కౌలుదారుడూ అనుభవించటంలేదు. తన అభివృద్ధినిమిత్తం ప్రారంభించబడిన ఏ వుద్యమానైనా హృదయపూర్వకంగా బలపరిచేదానికి లేక సంఘ సభ్యుడయ్యేదానికి, ధైర్యంగా ముందుకొచ్చేదానికి అవకాశాలు లేవు. కారణం? తాను సాగుచేసుకుంటున్న ఆ కాస్త భూమిని, భూస్వామి ఎప్పుడు దున్నుకునే అవకాశంలేకుండా చేస్తాడోననే భయం ఎప్పుడూ వెన్నాడేది.

(పసిఫిక్ ఎఫేయిర్స్ మార్చి 1931 పేజి 64)

యుద్ధాత్పూర్వపు క్వీజిన్ ప్రభుత్వం సంస్కరణ సంబంధమైన విషయాల్లో వ్యవసాయ విప్లవాన్ని దృష్టిలోపెట్టుకుని వ్యవహారంజేశారు. అయితే భూస్వాములపెట్టుబడిదార్లసుహృద్భావంకోసం అర్రులుచాస్తున్నా అది ఏవేవో కొన్ని అధునాతన కోర్కె-లరీత్యా పరిపాలించక తప్పిందికాదు. మతసంబంధమైన మతాతీతమైనకొన్ని సంస్థానాల్ని ఖరీదుచేసి చిన్నచిన్న వృత్తిదార్లు దోపిడీచేయబడటాన్ని అరికట్టగలిగిన మధ్యవర్తిత్వ పరిష్కారానికి సంబంధించిన విధానాన్ని మాత్రమే అది గ్రహించింది. "దేశంలోని అనేకమంది అభ్యుదయభావాలుకలిగిన నాయకులు-కౌలుదారీ సంఘాలు" వాస్తవానికి ఈ సంస్కరణలనేగాక ఇంకా తదితరమైన అనేక సంస్కరణల్ని సహితం కోరటం జరిగింది.

1938 జనవరి 24 వ తేదీన జాతీయ శాసనసభకు అధ్యక్షుడైన క్వీజిన్ ఇచ్చిన సందేశంలో "గతంలో న్యాయబద్ధమైన సూత్రాల ప్రాతిపదికమీద పన్నుల విధానం ఏర్పరచబడలేదు. యదార్థానికి అది ప్రజాభ్యుదయానికి ఏ మాత్రం అనుగుణ్యంగా లేదనే చెప్పాలి. అంతేగాక మరో విధంగా ప్రభుత్వాదాయాల్ని పెంచుకుని అసలే పన్నుల భారంతో కృంగికూలిపోయేవారి వీపులమీద అదనమైన బరువుపెట్టి వ్యవహారాలు నడిపారు. ఒక కూలి తరువాత ఒక రైతు, ఆ తరువాత ఒక మధ్యతరగతి రైతు, ఈ విధంగా ఒకరితరువాత ఒకరు అదనమైన బరువు మోస్తూ వుండాల్సి వచ్చేది. ప్రధాన అవసరాలకు సంబంధించిన వస్తువులమీద

అమ్మకపు పన్ను తొలగించేదానికి, వృత్తి పన్నులు తగ్గించేదానికి, చిన్న వ్యాపారస్తులకు లై సెన్సు, పన్నులు తగ్గించేదానికి సూచనలు చేసి కార్పొరేషన్, పెంచేదానికి దిగుమతులు అభివృద్ధిచేసేదానికి ఆదాయపు పన్నులు పెంచేదానికి సూచనలు కూడా చేశారు.

ధనిక భూస్వామిక తరగతులకు చెందిన ఉన్నత వర్గాలవారు ఈ విధంగా అణగద్రొక్కుతూవుంటే ప్రెసిడెంట్ క్వీజన్ సహితం వారిని చూస్తూ అలక్ష్యం చేశాడంటే జపాన్ వారి సహాయాన్ని కూడదీసుకుని, ఆర్థిక సాంఘిక స్వాతంత్ర్యాన్ని సాధించుకునే నిమిత్తం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయటం సమర్థనీయం కాదా? అమెరికా ప్రభుత్వం పడిపోయి లేక కోలుకున్న తరువాత ఏ విధంగా ఫిలిప్పైన్ రైతాంగం వ్యవహరిస్తున్నారో మనకంతగా తెలియదు.

ఫిజి రైతాంగం పంటలు దహించిన ధోరణి :

ఫిజిదీవుల్లోని ప్రజలలో సగానికి పైగా భారతీయులే వున్నారు. అందులో అధిక సంఖ్యాక రైతులు ప్రత్యేకంగా చెరుకు ఉత్పత్తి విషయంలో అమిత శ్రద్ధ చూపెడుతుంటారు. అయితే చెరుకుకొనుగోలు గానీ పంచదార పరిశ్రమగానీ—ప్రభుత్వాన్ని సహితం అదుపులో పెట్టగలిగిన ఒక ఆస్ట్రేలియా కంపెనీ అజమాయిషీ క్రింద వుండేది. 1942-43 సంవత్సరాల్లో కంపెనీ చెల్లించే ధరలు అన్యాయంగా వున్నవని భారత రైతాంగం అవగాహన చేసుకుని వారు కంపెనీకి తమ చెరకు ఉత్పత్తిని అమ్మ నిరాకరించారు. రైతులు అహోర విషయంలో ప్రభుత్వం మీద ఆధారపడి వున్నారు. కాబట్టి, ఒక వేళ రైతులు సమ్మెచేసినప్పటికీ ఖరీదు చేయటానికి వేరే కంపెనీ ఏదీలేదు కాబట్టి, ప్రభుత్వం తన అహోర ధాన్యాలదిగుమతుల్ని నిలుపుచేసినట్లయితే సమ్మె భగ్నమైతీరుతుందని కంపెనీ కలలు కన్నది. ఆ సందర్భంలో రైతాంగ సమ్మెదారులు రైతాంగ విప్లవతత్వంతో నూతన ఘట్టాన్ని—వినూతన అధ్యాయాన్ని సృష్టించే కొన్ని నవీన పద్ధతుల్ని అవలంబించారు. వారు తమ వద్దనున్న 9 లక్షల టన్నుల చెరకు పంటను తగుల బెట్టటానికి నిశ్చయించుకున్నారు.

ఎప్పుడైతే ఈ పంటలు దహించే కార్యక్రమం ప్రారంభమైందో ప్రభుత్వం రైతాంగ నాయకుల్ని బంధించ ప్రారంభించింది. అయినా రైతాంగం అందుకు ఏమాత్రం జంకక తమ పంటలు దహించే ధోరణిని సాగించుకుంటూపోయారు. అదే సందర్భంలో గోధుమ తదితర ఆహార పంటలు తమ పొలాల్లో చక్కగా పెరిగి అందుబాటులో కొచ్చాయి. తద్వారా వారికి తిండి భయం తీరిపోయింది. ఈ విధంగా వారు గుత్త పెట్టుబడిదారుల అర్రులు వంచారు. తద్వారా వారికి ఒక మణుగు చెరుకు ధర 45 షిల్లింగులు చొప్పున పెరిగి లాభించింది. ఈ విధంగా వారు ప్రస్తుత భారత రైతాంగ జనాలకు తమ వస్తువులకు న్యాయమైన ధరలు పొందే దానికి ఏ విధంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలమీద వత్తిడి తెచ్చేరైతు సమ్మెను చేయవచ్చా—అనే విషయాన్ని గురించి, ఆలోచించే దానికి దోహదం కల్పించారు.

మంగోలియన్ రైతాంగం :

స్థానిక ప్రజానీకంలో నూటికి 90 మందిగా వున్న ఔటర్ మంగోలియా రైతాంగం స్థానిక భూస్వామ్య-ధనికవాదుల మైత్రితో 1911 వ సంవత్సరంలో చైనామీద తిరుగబడి తమ జాతీయ స్వాతంత్ర్యాన్ని జయప్రదంగా సాధించుకున్నారు. కానీ, తదుపరి వారి స్థానిక ధనిక-భూస్వాములమీద తిరుగుబాటు చేయక తప్పిందికాదు. ఎందుకంటే, వారి పురాతన భోగలాలసతను అదుపులో పెట్టటం మాటలతో సాధ్యంకాలేదు. ఈ తిరుగుబాటులో సోవియట్ రష్యా సహాయం కావలసినంత తీసుకుని ధనిక భూస్వామ్య స్వరూపాల్ని నిర్మూలించే విషయంలో జయప్రదులై రైతురాజ్య స్థాపనలో ఎంతో కృతకృత్యులయ్యారు.

కొరియా రైతాంగం—జాతీయ పోరాటం :

కొరియా దేశపు రాజకీయ పెత్తనదారులైన జపాన్ వారు, తమ అదుపాజ్ఞల్లో ఇక ఏమాత్రం కొరియన్లను అట్టిపెట్టుకోగలగటం అసంభవం అనేంత ఉన్నత స్థాయిని ప్రజల జాతీయ చైతన్యం పెంపొందింది. రణ దళాల్లోనికి కానీ లేక పౌర పరిపాలనాధికారాల్లోనికి గానీ

జపాన్ పాలకులు కొరియా ప్రజల్ని విశ్వాసపాత్రులుగా భావించి తీసుకో లేకపోయారు. అసలు కొరియా ప్రజలు తిరుగుబాటుకు సన్నద్ధులై వున్నారు. అయితే "ద్వీపకల్పాంతర్భాగం నుంచి దాడి జరుపటం అసంభవం కాబట్టి అప్పటికే మంచూరియాలో ప్రవాస జీవితం గడుపు తున్న ఒక లక్ష మంది కొరియన్ల ద్వారా దండయాత్రలు ప్రారంభ మైనయ్."

"ప్రత్యక్ష సాయుధ పోరాటానికి సంసిద్ధంగా లేని కొరియా ప్రజలు గాంధేయ మార్గానుగుణ్యమైన ధోరణితో సాంఘిక అవిధేయతోద్యమాన్ని, సహాయ నిరాకరణోద్యమాన్ని జయప్రదంగా నడిపించగలిగారు."

(పసిఫిక్ ఎఫైర్స్. 1942)

ఈ జాతీయ ఉద్యమాలకు మూడు దశలున్నయ్. (1) 1919 నుంచి 1924 వరకు (2) 1924 నుంచి 35 వరకు (3) 1936 నుంచి కొరియా విముక్తికి సంబంధించిన జాతీయ పోరాట ప్రారంభం. సంఖ్యాబలం తక్కు వైనా మొదటి దశలో బలీయమైన పోరాటానికి మధ్యతరగతి నాయ కత్వం వహించింది. రెండవ దశలో సత్యాగ్రహ పోరాటం జరిగింది. ఇకను మూడవ దశలో కమ్యూనిష్టుల నాయకత్వాన కమ్యూనిష్టులు—జాతీయ వాదుల మధ్య ఐక్య సంఘటన ఏర్పడింది. అయితే రానురాను జాతీయ వాదులు కమ్యూనిష్టులు పరస్పర ఘర్షణలకు దిగారు. తిరిగి 1936 లో మరో ఐక్య సంఘటన నిమిత్తం కృషి చేయటం జరిగింది.

ప్రధాన సంఘటిత రాజకీయ పక్షం వ్యవసాయదారుల వర్గానికి చెందిన "చుండోక్యో" పార్టీ. "అది మానవత్వానుగుణ్యంగా తన ప్రబోధం ప్రారంభించి 'మానవుడే దేవుడు' అనే నినాదమిచ్చింది. చీనా దేశపు "తై పింగ్" ఉద్యమానికి తుల్యంగా 19 వ శతాబ్దపు మధ్యభాగంలో బ్రహ్మాండమైన వ్యవసాయదారుల తిరుగుబాటు లేవదీసింది. 1919 కి దాని సభ్యత్వం 20 లక్షలు.

ఈ దేశపు రైతాంగ కష్టాలు చైనా రైతాంగ కష్టాలకు ఏమాత్రం తీసిపోవు. ఒక వైపున భూములులేని వ్యవసాయ కూలీల

సంఖ్య అంతులేకుండా పెరిగి పోతుంటే, మరో వైపున భూమిపై స్వామ్యం కొద్దిమంది భూస్వాముల చేతుల్లోనికి కేంద్రీకృతమౌతోంది. దారుణమైన వడ్డీలు, భరింపరాని పన్నులబెడద, ఎలాంటి ఉపవృత్తి లేక పోవటం ఇవన్నీ రైతాంగంలో తీవ్రమైన అసంతృప్తికి హేతువైంది. జాతీయ స్వాతంత్ర్యం కోల్పోవటం, జపాన్ వారి నిరంకుశ పరిపాలనా ధోరణి, ఆ కొరియా రైతాంగాన్ని జాతీయ విముక్తి ఉద్యమంలోనికి సమీకరించింది.

పశ్చిమ ఐరోపా రైతాంగ పోరాటాలు

గ్రీసు – రోమ్ :

పురాతన గ్రీస్ దేశంలో "ప్లేటో", "అరిస్టోటిల్" అనే ఈ ఉభయ వేదాంతులచేత బానిసత్వమనేది సామాజిక వ్యవస్థలోని భాగంగా పరిగణించబడింది. గ్రీకులు ఎంత స్వాతంత్రేచ్ఛ చూపించినా వారి ప్రజాస్వామ్యం బానిసల కష్టఫలితంగా ఆచరణ సాధ్యమైంది. అయితే రోమన్ సామ్రాజ్యంలో మాత్రం అసంఖ్యాకమైన బానిస తిరుగుబాట్లు జరిగాయి. రెండు వేల సంవత్సరాల క్రితం "స్పార్టకస్" నాయకత్వాన బానిస యజమానులపై తిరుగుబాటు నిమిత్తం అసంఖ్యాక బానిసలు సైన్యంలోనికి సమీకరించబడిన అనంతరం, జరిగిన తిరుగుబాటు అందులో అత్యంత ప్రధానమైంది కానీ బానిసలు ఒక నిర్దుష్ట లక్ష్యం లేకుండా వ్యవహరించారు.

"తమలోతాము అంతఃకలహాలతో సతమతమౌతున్న యజమానులకు తరచు బానిసలు అడుగులకు మడుగులొత్తేవారుగా తయారుకావటం జరిగింది." (లియోంటివ్ పొలిటికల్ ఎకానమి – పే. 41-42) వారు నిర్దాక్షిణ్యంగా అణచబడ్డారు. అయినప్పటికీ వారి పోరాటం అనేక మంది బానిసలు స్వాతంత్ర్యం పొందటానికి, స్వతంత్ర సంఘాలు స్థాపించుకోవటానికి తదుపరి ఒక స్వతంత్ర రైతుగా, భూస్వామిగా, యజమానిగా తన హోదాను పెంపొందించుకునేదానికి దోహదం కల్పించింది. అంతకు ముందెప్పటినుంచో యజమాని తన బానిసను బలియిచ్చే హక్కు అంతటితో రద్దయిపోయి బానిసను పోషించటం – సంరక్షించటం అనేవి అతని బాధ్యతలు అయినయ్. అయితే ఈ భరించరాని దుర్భరమైన బానిసత్వం రైతాంగాన్ని సహనానికి దూరంచేసి, అనేక అనాగరిక కార్యక్రమాలు చేబట్టేదానికి దోహదమైంది. "పశ్చిమ ఐరోపాలో ఈ బానిసత్వం రద్దుచేయబడినపుడు రైతాంగం భూస్వాములకు 150 రకాలుగా కట్టుబడి పనులు చేయవలసి వుండేది. ఈ విషయంలో నేపిల్స్ రాజ్యం అందరినీ మించిపోయింది; అక్కడ 1395 రకాల అవకాశాల మధ్య

అప్పుల సాధక బాధకాల మధ్య, రైతుల్ని భూ సంబంధమైన విషయాల్లో బంధీకృతులుగా చేశారు" అని యం. ప్రిబిష్‌విచ్ చెబుతున్నాడు. అప్పటి నుంచి ఐరోపాలో ఈ దుర్భర విధానంమీద నిరంతర తిరుగుబాట్లు జరుగుతూ వచ్చాయి.

ఫ్రెంచి తిరుగుబాట్లు :

పదొన్నవ శతాబ్దపు ఫ్రెంచి-ఇంగ్లీషు సమాజంలో నిరంతరాయంగా పెరుగుతున్న భూస్వామ్య దౌష్ట్యం మీద అల లలలుగా తిరుగుబాట్లు జరిగినట్లు గోచరిస్తుంది. మత కలహాల వలన జరిగిన మానవ రక్తపాతం ద్వారా కొరవడిన మానవశక్తి, భూస్వాములిన్ని పరస్పరం హతమార్చిన యుద్ధాలు, బ్లాక్ డెత్స్ (ఒక భయంకర వ్యాధి వలన వచ్చిన చావులు) మొదలైనవన్నీ కలిసి సాంఘిక వ్యవస్థలో ఆందోళనకు హేతువౌటమే గాక, ఆ సమయంలో, బానిసలకు-బానిసభావాలు కలిగిన వారికి కూడ గిరాకి పెచ్చింది. ఫ్రెంచి రైతాంగం ఇంతవరకూ భూస్వామ్యం నుంచి బైటపడలేదు కానీ "1358 జాక్వయిర్" తిరుగుబాట్ల ద్వారా భూస్వామ్య ప్రభువుల హృదయాలలో భయోత్పాతాన్ని కలిగించారు.

ఈ విప్లవాల్ని గురించి : "వారెక్కడెక్కడికై తే వెళ్తూ వచ్చారో అక్కడకు వారితోపాటు అనేక మంది సన్నిహితులు సహచరులు తమ తమ భార్యా బిడ్డలేగాక పెండ్లిగాని యువతులతో సహా ముప్పైనుండి అరవై మైళ్ళ దూరం చొప్పున వెళ్ళటం జరిగింది.....తగిన ఆయుధాలు, నాయకత్వం లేని ఆ ప్రజలు వారు పోయిన ప్రతిచోటా ఉన్న ఇళ్ళన్నింటినీ దోచుకుని, తగులబెట్టి, పెద్ద మనిషి బురఖాతగిలించుకున్న ప్రతివ్యక్తినీ ఖూనీచేసి వదలిపెట్టారు.....ఎవడు ఎక్కువ భీభత్సకాండ జరిపించాడో వాడికి మన్ననలు కూడా పెచ్చుగా లభించాయి." అని ఈ విధంగా 'మధ్యతరగతి పైవర్గానికి చెందిన భావాల'తో ఫ్రాయిస్సార్ట్ వర్ణించి చెబుతున్నాడు.

అయితే వారలా ఎందుకు తిరుగుబాటు చేయవలసి వచ్చింది? కారణం—వారు జంతువుల మాదిరి, జంతువుల కంటే హీనంగా

బ్రతుకవలసిన దుస్థితిలో వున్నారు. కాబట్టి అటువంటి కార్యక్రమానికి ఉద్యమించారు. అయితే కొద్దిమంది స్థానిక నాయకులు వారి దైన్య దౌర్భాగ్య పరిస్థితులకు సరైన విముక్తికలిగించే ఆలోచనచేయకుండా అర్థహృదయాలతో వ్యవహరిస్తున్నపుడు ఆ తిరుగుబాట్లు సంభవించాయంటే ఆశ్చర్యమేముంది?

ఇంగ్లాండ్:

ఈ శతాబ్దంలోనే ఇంగ్లండులో చక్కగా సమీకరించబడి, సుసంఘటిత పర్చబడిన ప్రముఖ తిరుగుబాటు ఒకటి జరిగింది. "భూస్వాములను శాంతిపేరుతో నెలకొన్న కోర్టులను, కృత్రిమంగా ఎన్నికైన న్యాయాధిపతుల్ని ధిక్కరించి, అధికారం కేంద్రీకృతం చేయబడిన పార్లమెంట్ పండ్లచక్రాలనుంచి విముక్తిపొందే" కార్యక్రమాన్ని స్వీకరించి సందువలన, ఈ సమీకరణ, సుసంఘటిత తిరుగుబాటు నాయకత్వపు సత్తా–సామర్థ్యాలు వారికి లభించాయి. "అనేక సందర్భాలలో చట్ట విరుద్ధమైన సంఘాలు ఏర్పాటుచేయటం, సమ్మెలుచేయడం ద్వారా, స్థిరంలేకుండా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్ళి నివసిస్తుండే ప్రజల జీవిత కష్టాల ఫలితంగా" పై విషయాలు జరిగినట్లు స్పష్టపడుతుంది.

వైక్లిఫ్‌నాటి రోజులు: (1320–84)

ఒక మతాచార్యుడైన జాన్‌బాల్ నాయకత్వాన అనేకమంది విద్యార్థికులు, చినచిన్న పట్టణాలకు సంబంధించిన దిగువ మధ్యతరగతికి చెందినవారు, ముఖ్యంగా స్వతంత్ర రైతాంగానికి సంబంధించినవారు అంతా కలిసి "గ్రేట్ ఫెలో షిప్" అన్న సంస్థలోనికి సమీకరించబడ్డారు. ఇంగ్లండులో 'బ్లాక్ డెత్' దారుణరోగంవలన ఏర్పడిన తీవ్రమైన కూలీల కొరత, గ్రామీణ ఆర్థికరంగంలో తమకున్న ప్రాధాన్యతను రైతులు గుర్తించేట్లుగానేకాక, తమ సహకారంలేనిది కేవలం భూస్వాములు

---

* జాన్ వైక్లిఫ్ ఛకోస్లావేకియా అనుచరుడైన జాన్ హస్‌ను 1415 లో కాన్స్‌టన్ కౌన్సిల్ ముందుకు లాగి–విచారించి అయన చెప్పింది విన్నతరువాత బ్రతికుండగనే మంటవేసి కాల్చివేశారు. (1419–36 వరకు హస్స్ అనుచరులు యుద్ధాలు చేశారు)

నిమిత్తమాత్రులేనన్న సత్యాన్నికూడా గుర్తించేటట్లు చేసింది. చర్చి యొక్క మూఢవిశ్వాసంమీద వైక్లిఫ్ తిరుగుబాటు చేయడంవలన, బైబిల్‌ను ఇంగ్లీషులోనికి తర్జుమా చేయడంవలన ఏర్పడిన క్రైస్తవ సామ్యవాద భావ ప్రాబల్యం వారికి తోడుగా సిద్ధాంతబలాన్ని యిస్తే, జాన్ బాల్ వారికి ఉత్తమ ప్రచారకుడు, నాయకుడు అయినాడు.

అనేక దేశాలలో ఉవ్వెత్తున ఆ ప్రచారోద్యమం కొనసాగించబడింది. *జాన్ బాల్, వాట్ టేలర్, జాన్ షర్క్, ఆదమీక్లీమ్ లేగాక ఇంకా అనేకమంది ఉధృతంగా ప్రచారంచేసి, రైతాంగంలో చైతన్యాన్ని రగుల్కొల్పి, భూమి వారిదేనన్నభావం కలిగించారు. అసంఖ్యాక రైతులు "సాయుధపాణులై తిరుగుతూ ఆయుధాలను ప్రదర్శించారు." తమ స్వంత జండాలను ప్రతిష్టాపించుకున్నారు. సమావేశాలు జరుపుకున్నారు. ప్రభువుల సౌధాలను వారి రికార్డు కార్యాలయాలను తగులబెట్టేందుకు ఒక పట్టికను ప్రాశారు. విచారించి ఉరితీయబడటానికి అర్హులైన నిరంకుశ భూస్వాముల పేర్లపట్టికను కూడా తయారుచేశారు. వారు బహు జాగ్రత్తగా వ్యూహాలను పన్నారు. క్రొత్తగా అధికారానికి వచ్చిన యువ రాజు మంచివాడు గనుక, భూస్వామ్య కౌన్సిలర్లమీద తను ఆధారపడుతున్న తప్పును సరిదిద్దుకుంటాడని, నిరంకుశ భూస్వాములకు బదులు తన మీద భక్తి విశ్వాసాలు ప్రదర్శించే ప్రజలకు తానే అధినేతగావుండాలనీ, తమ వాదనలు విని సరైన మార్గానికి వస్తాడని వారికి ఆలోచనలు వుండేవి. రాజు మీద పెట్టుకున్న వీరి అమాయక విశ్వాసం నిరుపయోగమని ఋజువయింది. మరో విధంగా చెప్పాలంటే, వారి ఉద్యమం ఆశ్చర్యకర మైన నూతన డిమాండ్లుతోనూ, స్ఫురద్రూపక భావాలతోనూ, కార్య క్రమంతోనూ, సుసంఘటిత సంస్థ క్రింద చక్కని ప్రచారంతోనూ విప్లవాత్మకంగా రూపొందిందనే చెప్పాలి.

ప్రధానమైన, అటువంటి ఒకానొక సందర్భంలో' జాన్ బాల్ నోటి నుంచే వెలువడిన వాక్యాలనే మనమిప్పుడు విందాం :—

---

*"కెంట్ యొక్క పిచ్చి ప్రబోధకుడు" అనే వారు.

"ఎంతకాలమైతే ఇంగ్లండులో దుర్మార్గులు సన్మార్గులు అనేరెండు తరగతులు వుంటవో, ఎంతకాలమైతే వస్తు సముదాయం అసమత్వ ధోరణితోవుంటుందో, అంతకాలం పరిస్థితులు అధ్వాన్నంగానే వుంటవి. ఏ హక్కు ప్రకారం వారు ప్రభువులుగానూ, మనకంటే అధికులుగానూ నిరూపించుకోగలరు? మనల్ని ఎందుకు వారు జానిసలుగా అట్టిపెడు తున్నారు.....మనకంటే వారు ఉత్తములని ఋజువుచేసుకునే దానికి ఏం చెప్పగలరు? వారి స్వార్థంకోసరం మనల్ని, మన కష్టార్జితాన్ని పణంగాపెట్టి ఉపయోగించుకోవటం తప్ప వేరు విధంగా వారు గర్వ పడే దానికి వారు వెచ్చించిన మూల్య మెంత? వారు చీని చీనాంబరాలు ధరించి, ఉన్ని శాలువాలతో శరీరాల్ని కప్పుకుంటారు. వారి శత్రువుల మైన మనమో! ఈ బక్కచిక్కిన బడుగు దేహాలకు చింపిరిపాతల్ని తగిలిస్తాం. వారు సుగంధద్రవ్యాలు, ద్రాక్షసారాలు, మొదటి రకం రొట్టె ఉపయోగిస్తారు. మనం తృణప్రాయమైన రొట్టెతిని కడుపునిండా నీళ్ళు త్రాగుతాం. వారికి మహా సౌధాలలో తగినన్ని వసతులతో కావలసినంత సౌకర్యంవుంది. మనకో! పాలాలలోని బురదలో—చలిలో కావలసినంత కష్టం! అయితే, ఎమైనప్పటికీ మన మీద, మన కష్టార్జితం మీద ఆధారపడి ఉమనుషులు తమ గౌరవ ప్రతిష్టల్ని నిలబెట్టుకోగల్గు తున్నారు." ఈ పైన ఉదహరించిన భావాలు ఎంతో అధునాతనంగానూ, సమర్థనీయంగానూ కనుపిస్తున్నయ్. ఎందుకంటే జాన్ బాల్ తన తోటి సోదర రైతాంగ సాధకబాధకాల గురించి యదార్థాన్ని మాట్లాడు తున్నాడు. ఈ భావాలే క్రమక్రమేణ ఆధునిక రైతాంగ జనాలు తమ కష్టసుఖాలను గురించి సులభంగా చెప్పగలిగిన సత్తాస్తోమతలకు దోహదం కల్గించినయ్.

ఆసీజ్‌రోల్సు చేత వ్రాయబడి ఆర్ హెచ్ తావనీ చేత ప్రకటించ బడిన "ఇంగ్లీషు ఎకనమిక్ హిష్టరీ" అనే గ్రంథంలోని ఈ దిగువ ఇవ్వబడిన కొన్ని భాగాలనుబట్టి, పదొన్నవ శతాబ్దపు ఇంగ్లీషు రైతాంగం నడిపిన, బ్రహ్మాండమైన పోరాట స్వరూపాన్ని గురించి మనకు ఒక అభిప్రాయం కలుగుతుంది.

[10

రిచర్డ్ది లికాష్టి్ర ఆఫ్ ఇలి అనే ఆయన కొంతమంది తన మిత్రబృందాన్ని తీసుకుని "వారు తన కూడ రాగా, ఇలి దేవాలయంలో మత ప్రబోధం జేసే ప్రబోధకుని స్థానంలోనికి వచ్చి నిలబడి, సమస్త కార్యకలాపాలు దయామయుడైన రిచర్డు రాజుకు బదులుగానూ, ద్రోహులకు విశ్వాస ఘాతుకులకు భిన్నంగా సామాన్యుల పరంగానూ, జరగాలని" వారి నుద్దేశించి ఆదేశించినట్లు అతని మీద నేరారోపణ జరిగింది.....అంతేగాక వారు "ఇలిలోని ఇలి బిషప్ ప్రభువు జైలును సాహసోపేతంగా బ్రద్దలుగొట్టి అక్కడ నానావిధమైన నేరాల క్రింద బందీకృతులైన నేరస్తులను వదలివేశారు."

తననుతాను సమర్థించుకునే దానికి తానింకా చెప్పుకోవలసిందేమైనా వున్నదా? అని విచారణ సందర్భంలో అడిగినప్పుడు సగర్వంగా "ప్రభువైన రాజు తన పౌరహక్కుల కిచ్చిన రక్షణ అవకాశాన్ని బట్టి.... ఒక సంవత్సరం పాటు తనను కాపాడ"మని కోరాడు. అయినప్పటికీ రాజ్యాంగ రహితంగా, ద్వేష భూయిష్టులైన న్యాయాధిపతులు, చట్ట విరుద్ధంగా అతడ్ని ఉరితీశారు.

"చట్టవిరుద్ధంగా.....తలుపులు పగులగొట్టి 'థామస్ సెమినోర్' లోనికి ప్రవేశించి.....అక్కడవున్న పవిత్రమైన వివిధరకాలైన పచ్చ మైనపువత్తులను.....అనేకమైన ఇతర అమూల్య చిహ్నాలను ఎత్తుకు పోయి.....వాటన్నింటినీ తగుల బెట్టినందుకు కారకుడయ్యాడని" ఆ దం క్లిమ్మి మీద నేరారోపణ చేయటం జరిగింది.

"ఏ మనిషి అయినా, ఎటువంటి పరిస్థితుల్లో వున్నప్పటికీ, అతను స్వేచ్ఛగావున్నా, బానిసగావున్నా తన ప్రభువుకు చట్టబద్ధంగా ఆచార బద్ధంగా, తలవంచుకుని ఊడిగం చేయవలసిన పరిస్థితి, ఇకముందు లేకుండా చేసుకోవాలంటే 'గ్రేట్ ఫెలోషిప్'లో సభ్యత్వం తీసుకోవాలి" అని అతడు ప్రజల్ని హెచ్చరిస్తుండే వాడు. అటువంటి క్లిష్టపరిస్థితుల్లో ప్రభుత్వం చేతుల్లో పడ్డాడు. అతనిని ప్రశ్నించినప్పుడు నిశ్చలంగా సమాధాన మిచ్చాడు. తాను నేరస్థుడ్ని కాననీ, తన మీద మోపబడిన నేరాలు తనకు

వర్తించవనీ చెప్పాడు. రాజకీయాధికారాన్ని చేబట్టుకోవాలని పై తరగతులవారుకానీ, కార్మికవర్గంవారుగానీ అంతగావూహించడం లేదు. వెనుకటి కాలంలో మాదిరిగా, ఆత్మవిమర్శనతో రాజకీయాధికారాన్ని స్వీకరించాలని అవిద్యావంతులైన ఇంగ్లీషు రైతాంగం మాత్రమే కలలు గంటూవచ్చింది.

రైతాంగమంటే ఏ మాత్రం సానుభూతిలేని రైతాంగ వ్యతిరేకి అయిన 'ఫ్రాయిసార్డు' అనే రచయిత, చౌలర్ ప్రజల నుద్దేశించి చేసిన ఉపన్యాసాన్ని ఇలా వ్రాశాడు:—

"రాజు వలన మనకు సంక్రమించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అత్యంత స్వల్పమైనవి. కాబట్టి మనందరం ఒకే త్రాటిమీద నిలవాలి. లండన్‌లో వున్న ధనాన్నంతా మన హస్తగతం చేసుకుని మనం ప్రభువుల మయ్యేదానికి ఎవరూ చింతపడ పనిలేదు. రాజు కూడా బాధపడ పని లేదు. మనం రాజుతోనే వుండగలం. మనం అతనిని నడుపగలం. మన కున్న శక్తిసామర్థ్యాలతో అతనిని కాపాడగలం. ఈ విధంగా మనం నిస్సందేహంగా ప్రభువులం కాగలం." దురదృష్టవశాత్తు వారు చూపించిన ప్రభుభక్తి నిష్ప్రయోజనమైంది. కాబట్టి ప్రభువుల చేతుల్లో- రాజుచేతుల్లో వారు పడినప్పుడు వారి తలలు తీసివేయబడినయ్. వాట్ టైలర్‌కు (జాన్ బాల్‌కు) కూడ అదే దుర్గతి సంభవించింది. (1381) లండన్ బ్రిడ్జి ప్రక్కన శాశ్వతంగా వుండిపోయారు వారంతా. *

క్రీ. శ. 1549 లో నార్థోక్‌లోని రాబర్ట్ కేట్' థామస్ ఆల్డ్రిచ్ అనే నాయకులచేత నడిపించబడిన మరో రైతాంగ తిరుగుబాటు జరిగింది. అయితే ఈసారి రాజ్యాధికారాన్ని హస్తగతం చేసుకోవాలన్న అభి ప్రాయంతో రైతాంగం లేదు. అధునాతనమైన కొన్ని డిమాండ్లును మాత్రం వారు పెట్టారు. ఆ డిమాండ్లును పెట్టడంలో వాటిని తయారు చేయడంలో వారొక క్రొత్తదనాన్ని చూపెట్టారు. సాధారణంగా రైతులు రాజకీయ చర్యను తీసుకునే విషయంలో తగు మంచిని

* ఇదేమాదిరి ప్రబోధాన్ని అనాబాప్టిస్టులు సంస్కరణ అతివాదులు ఆ తరువాత కొనసాగించారు.

చూపించి చేసినట్లు కనిపించినా వారు పెట్టినటువంటి డిమాండ్లు నిస్సందేహంగా ఆచరణయోగ్యమైనవిగా, ఆడంబరరహితమైనవిగా వున్నయ్. 16 వ శతాబ్దపు ఇంగ్లీషు రైతాంగం ఆధునిక ఉద్యమ పరంగా ప్రత్యక్ష పంథాను అనుసరించారని చెప్పేదానికి తిరుగుబాటుదారుల డిమాండ్సులోనుంచి కొన్ని భాగాలు ఈ క్రింద యివ్వబడినవి:

1. "ప్రభువులు వసూలు చేస్తున్న కప్పులుకు మించి స్వంతభూములు కలిగినవారివద్ద అదనంగా పుచ్చుకొనడానికి వీలులేదు."

2. "ఇకనుంచి స్వతంత్రులవద్ద కాని, బానిసలవద్ద కాని భూములను మత గురువులు కొనగూడదు. ఇప్పటికే వారి చేతుల్లో వున్న భూములను ఏడవ హెన్రీ రాజు తొలి సంవత్సరం నుంచి సాగుచేస్తున్న వారికి ఒప్పగించాలి."

3. "బానిసలందరూ కూడ స్వతంత్రులే. ఎందుకంటే భగవంతుడు తన పవిత్ర రక్తాన్ని చిందించి వారిని స్వేచ్ఛాజీవులుగా చేశాడు."

4. "అన్ని నదులు అందరికీ చెందివుండాలి. చేపలు పట్టుకునేదానికి ప్రయాణంచేసేదానికి స్వేచ్ఛ వుండాలి."

5. "నిరుపేద జాలరులు తాము కష్టపడి పట్టుకునే చేపల ఫలితం వారికే దక్కాలి."

రైతాంగంలోని వివిధ బృందాలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందేటందుకు, అప్పుడప్పుడు సమిష్టిగా తమ గుడిసెలలో గాని, చెట్లక్రింద గాని సమావేశమై, సాధక బాధకాల నన్నింటిని చర్చించుకుని వాటిని పరిష్కారం చేసుకునేదానికి, రాజుగారికి సమర్పించవలసిన డిమాండ్ల నివేదికను, సంయుక్తమైన కనీస కార్యక్రమాన్ని తయారు చేసుకునే విషయాలను మనం ఎన్నింటినైనా చెప్పుకోవచ్చు. ఈ అభాగ్య ప్రజలు ఇటీవల విప్లవం వలన సంభవించిన విపత్తులను సమగ్రంగా పరిశీలించిన తరువాత ,సంపూర్ణ రాజ్యాధికారాన్ని పొందాలని ఆకాంక్షను చూపించలేకపోయారు. తమను అప్పటికప్పుడు ఎదుర్కునే తక్షణ ఆర్థిక,

సాధక బాధకాల నుంచి, చట్టాల బెడద నుంచి, అన్యాయపు జప్తులనుంచి తప్పించవలసిందిగా కోరుతూ వున్నప్పటికీ, ఆయా వర్గాల దోపిడీని అరికట్టుకునేదానికి అవసరమైన పరిపూర్ణ రాజకీయ చైతన్యాన్ని కేంద్రీకరించుకునే విషయంలో, వారు అసమర్థులుగా లేరు. ఈ విధంగా వారంత జాగ్రత్తగా వ్యవహరించినప్పటికీ వారిని తిరుగుబాటుదారులుగా, ద్రోహులుగా భావించుతూ వచ్చారు. రైతాంగ తిరుగుబాట్ల ఫలితాలను ఇలా క్లుప్తంగా చెప్పవచ్చు :

1. "మొదటి జేమ్సు కాలంలో ప్రతి ఇంగ్లీషు మానవుడు స్వతంత్రుడు అనే న్యాయ సూత్రం ఆచరణలోనికి వచ్చినప్పటినుంచి" విముక్తి పద్ధతి పెంచు చేయబడింది.

2. "బానిస విముక్తికి సంబంధించిన సర్వదయాళుత్వ శాసనం" జరుగనందుకు తాత్కాలిక అసంతృప్తి నెలకొన్నది.

3. "అయినప్పటికీ" భూస్వామి తన కౌలుదార్ల జూచి భయపడుతూండేవాడు.

4. "దారుణమైన రాజనీతికి రైతాంగం బ్రద్దలు కాలేదు."

5. "ఈ చైతన్యం జాతీయ శక్తికి సంబంధించిన మధ్యయుగ రైతాంగ ఆత్మగౌరవానికి నిదర్శనం. ఏ దేశంలోని ఏ వర్గంవారైనా ఆ సాంప్రదాయాలకు సంబంధించినటువంటి తరాలకు వారసులే."

(England in the age of Wicliffe P. 250)

డిగ్గర్సు :

1 వ చార్లెస్‌కు వ్యతిరేకంగా వచ్చిన ఇంగ్లీషు విప్లవం జయప్రదమైంది. ఎందుకంటే అప్పుడప్పుడే అభివృద్ధిజెందుతున్న పారిశ్రామికులు, పారిశ్రామికవేత్తలు కొందరు భూస్వాములు, కౌలుదార్లు, రైతులు దాన్ని బలపరిచారు. దాని ఫలితమేమంటే కామన్‌వెల్తు సుస్థిరంగా స్థాపించబడింది. మతాధిపత్యం వేరుచేయబడింది. వాటిక్రింద నున్న భూముల్ని భూస్వాములు తమ చేతుల్లో బిగించుకున్నారు. ఆ పాత విధా

నానికి ఒక క్రొత్త స్వరూపమొచ్చింది. ఆ సందర్భంలోనే సర్వసామాన్య మైన రైతు కూలీజనాలు తమకున్న సహజ అవకాశాన్ని గూడా కోల్పో వలసి వచ్చింది. అయితే నిరుత్సాహా నిస్పృహాపూరితులైన భూమిలేని రైతాంగం– అంటే, విముక్తిపొందిన విధిలేని దాస్యాన్ని అనుభవించే సాహసులు – క్రైస్తవ మత బోధల వలన, అసంఖ్యాకంగా చైతన్య ప్రపూరితులై, దున్నుకునే హక్కు, త్రవ్వుకునే హక్కు, పంటలు పండించే హక్కు తమకు జన్మతః వున్నదని ఎలుగెత్తి చాటారు. అయితే అనేక విప్లవాలకు సంబంధించినట్లుగానే విప్లవ ప్రభుత్వాలకు సంబంధించినట్లుగానే ''వెట్టు మినిష్టర్ రాజకీయాలు కూడా పల్లెలకు సంబంధించినవి గాక బస్తీలకు సంబంధించినవైనవి. విజేతలైన ప్రభువులు ప్రభుత్వాల్ని చేతుల్లో పెట్టుకుని సామాన్యుల్ని ముండ్లకంచెల్లో బిగించే పద్ధతినే అవలంబించారు. ఇక మధ్యస్థంగా వుండేవారు సైన్యంలో పొచ్చుగా వుండి, ఈ హద్దు లన్నిటినీ రద్దుచేసే విషయంలో శ్రద్ధచూపిస్తూ, కాని పక్షంలో– పేద ప్రజల ప్రయోజనాలకు తాము కూడ ఆహుతయ్యేదానికి సిద్ధపడ్డారు. కానీ దేశాన్ని గుప్పెట్లో పెట్టుకునే విషయంలో ప్రభువులే విజేతలై తదితరులు ఓడిపోయారు.

డిగ్గర్సు లెవలర్సు నాయకుడైన విన్‌స్టాన్లీ వృథా ప్రయాసపడి నప్పటికీ ఇలా వాదించాడు. ''మన నార్మన్ నిరంకుశుడైన మన చార్లెస్ ఇంగ్లండ్‌లోని సామాన్య ప్రజల వ్యక్తిత్వాన్ని ధనాన్ని గుప్పెట్లో పెట్టుకున్నాడు. తిరిగి యదార్థానికి విజేతలైన సామాన్యులకు సంయుక్తంగా భూమి ధనం హస్తగతం కావలసివుంది. ఎంత కాలమైతే రాజాధికారం క్రింద నిరంకుశ ప్రభువుల చేతుల్లో మనం బానిసలగావుండి పోతామో అంత కాలం మనం రాజుమీద విజయాన్ని సాధించలేకపోయి నట్లే'' ఈ విధంగా ఆయన ఉద్ఘోషపడి, ప్రజానీకం అత్యంత ప్రధానంగా సాధించుకోవలసింది రాజుకున్న అధికారమన్నాడు. అయితే లెవలర్సు డిగ్గర్సు తప్పుకోవడంవలన క్రాంవెల్ వారి ఉద్యమాన్ని దారుణంగా అణచి వేశాడు.

''గ్రామ విప్లవాలలో ఏర్పడిన స్తబ్ధత కేవలం తాత్కాలికమైనదే. ఏదో రాత్రిపూట భయంకరమైన కేక వినబడినపుడు క్షణమాత్రమైన

చైతన్యం ఉండి తిరిగి నిశీథం ప్రగాఢమైనట్లుగా దాన్ని పోల్చవచ్చు. నిరు పేదలకు పారంపర్యంగా వచ్చే ధనమేమీలేదు దాచుకోవటానికి. ఉండటా నికి ఇల్లులేక, నిలువనీడలేక నిరుత్సాహ నిస్పృహపూరితులైన సమయంలో, నిల్వచేసుకోవడానికి మొక్కజొన్నలు లేవు" నెపోలియన్ తరువాత ఇంగ్లండును పరిపాలించిన ప్రధానమైన పాలకవర్గం "సాహిత్యంలో, కళ లలో, రాజకీయ సాంప్రదాయాలలో, అనర్గళమైన ఉపన్యాసాలు చేయ డంలో, తర్క వితర్కాలు చేయడంలో అద్భుత ప్రజ్ఞా విశేషాలు చూపించిన వారి జీవిత భోగట్టా, రైతాంగం సగర్వంగా ఉండేదానికి, ఎంతో వున్నప్పటికీ, అదంతా దుమ్ములబట్టి జీర్ణావస్థలో వున్నది."

(హేమడ్డ ప్రాసిన 'విలేజి లేబర్' గ్రంథం రెండవ భాగం పే. 137)

120 సంవత్సరాల క్రితం ఇంగ్లీషు వ్యవసాయ కూలీలు బ్రతుకు దెరువుకు సరిపోయే కూలికోసం దేశవ్యాప్తంగా గ్రామాల్లో తిరుగుబాట్లు నడిపించటం గమనార్హం. అనేక ప్రాంతాల్లో విపరీతమైన త్యాగాలుచేసి, వందకుపైగా ఉరికంబాలకెక్కి, కొన్ని వందలమంది యావజ్జీవ కారాగార శిక్షకు గురి అయిపోయారు. "ఇంతకంటే గమనింపవలసిన మరో విశేష మేమంటే, చైతన్యవంతంగా కనుబడకుండా కౌలుదార్లు వారికిచ్చిన మద్దతు. తమ క్రిందవారు పనిచేస్తున్నప్పటికీ కౌలుదార్లు న్యాయస్థానాల్లో వారికి మద్దత్తునిచ్చి వారి సానుభూతి సహకారాల్ని పొందారు. మన కిసాన్ సమ్మేళనం, ఈ దేశంలో రైతాంగ వర్గాలైన ఈ ఉభయుల ఐక్య సంఘటనతో రైతులు ఆర్థిక స్థితిగతులమీద కూలి విధానం ఆధారపడి వుందనీ, ఈ ఉభయుల సంయుక్త చర్యలవలన అన్నివిధాలైన వ్యవసాయ వేతనాలు పెంచబడాలని కోరుతున్నట్లుగానే 110 సంవత్సరాల క్రితం ఇంగ్లీషు రైతుకూలీలు ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారు. అయితే అనేక విధాలైన వ్యవసాయ తిరుగుబాట్లకు ఉద్యమాలకు సంబంధించిన వ్యవహా రాల్లో జరిగినట్లుగానే "ఈ సందర్భంలో వీరి మధ్యకూడ ఏదో ఒక రకమైన సంయుక్తా భిప్రాయానికి వచ్చే అవకాశం లేకపోయింది."

(ది విలేజి లేబర్ 2వ భాగం పే. 48)

ఇది ఆ వ్యవసాయ తిరుగుబాట్ల ఫలితం. హామండ్ దంపతులు ది విలేజి లేబర్ అనే పుస్తకంలో ఇలా వ్రాశారు. "కూలీలు కోరినంత కూలీని రైతులు తరచు యివ్వడం సంభవించినప్పటికీ కాలు పదవభాగం గానైనా తగ్గించబడనిదే, వారు కోరినంత కూలీని నిరంతరాయంగా రైతులు యివ్వలేకపోయారు." ఈ విషయాన్ని గుర్తించిన వ్యవసాయ కూలీలు కాళ్ళు పన్నులు రైతులకు తగ్గించవలసిన అవసరాన్ని గ్రామాధికారులకు నచ్చజెప్పే నిమిత్తం మామూలుగా రైతులతో కలసి వారందరూ పన్నులను పదవ వంతువరకు త్రోసివేయాలని తమకు చెల్లించలేని దైన్యస్థితినుంచి రైతులు రక్షించబడాలని వారు కోరుతుండే వారు. (పే. 49)

బ్రడీహైలోని వ్యవసాయ కూలీలు తమకు దైనందినంగా సరిపడే వేతనాలను సులభంగా కాలు రైతులు చెల్లించాలి అంటే, రైతులు కాళ్ళను తగ్గించవలసిన ఆవశ్యకతనుగురించి ఒక సందర్భంలో రైతులతో వారు ఎలా సహకరించారో అన్న విషయాన్ని ఒక కూలి ఇలా వర్ణించాడు. "ఉద్యోగస్తులు సాంవత్సరిక లెక్కలను తనిఖీ చేయబోయే కొంచెం ముందుగా రైతులు కూలీలను సమీపించి, తమ కాళ్ళ బెడదను కొంత తగ్గించుకునే విషయంలో మాతో సహకరించడని కోరారు. అప్పుడు మేమా ఉద్యోగి దగ్గరకువెళ్ళి వేద పిల్లలు చదువుకునేదానికి, విద్యాలయం కట్టించుకునేదానికి, మా దైన్యస్థితి తొలగించుకునేదానికి రైతు బరువును కొంత తగ్గించమని ఎంతగానో ప్రాధేయపడ్డాం. (పే. 51)

1830 లో జరిగిన వ్యవసాయ హత్యలకు, రైతులు పిడి కొట్టుడు యంత్రాలను ఉపయోగించటంవలన ఆంగ్ల వ్యవసాయకూలీలు అసంతృప్తి పొందినారని చరిత్రకారులు చెప్పడం ఎంతమాత్రం నిజంకాదు అనేదానికి; ఆ పనికి భూస్వాములు మాత్రమే అలాటి యంత్రాలను అసంఖ్యాకంగా ఉపయోగించినారనీ, చాల సందర్భాలలో ఆ యంత్రాలు నాశనం చేయడానికి ఎలాటి అడ్డు చెప్పలేదనే విషయమే ముజువు చేస్తుంది. ఎందుకు? వారు ఆ కల్లోలాన్ని అణచివేయడానికి ఇచ్చగించలేదు కనుక. (పే. 67) ఎందుకు? కూలీలు గనుక పదోవంతు పన్నుల్లో కాళ్ళలో తగ్గింపు

సాధించటానికి చాలమంది రైతులు సిద్ధపడినారుగనుక. అందువలన యంత్రాలు విధ్వంసం చేయబడుతూవుంటే వ్యవసాయదారులు చూస్తూ వుండటంలో ఎలాటి ఆశ్చర్యమూలేదు.

అయితే ధనిక వర్గాలు, ప్రభుత్వం కూలీల కోర్కెలకు తలఒగ్గలేదు. అందువల్ల వారుచాల తీవ్రమైన దమన విధానాన్ని కొనసాగించారు. సైళ్ళు నిండిపోయినవి. తిరుగుబాటు దార్లను విచారించడానికి హ్యాంప్‌షైల్, ఎల్డ్‌షైల్, డార్‌సెట్, బెర్క్స్, కక్స్‌లలో ప్రత్యేక కమీషన్‌లను ప్రభుత్వం స్థాపించింది. (పే 72) 20 సంఘటనల్లో 19 సంద ర్భాలలో మాత్రమే వ్యవసాయదారులు కూలీలను ప్రోత్సహించినారని పార్లమెంటులో ప్రకటించబడినప్పటికీ.....వ్యవసాయదారులను శిక్షించడం మంచిదికాదని అధికారులు తలచటం జరిగింది.

రైతులతోపాటు గ్రామంలోని చేతివృత్తులవారు కూడా వ్యవసాయ కూలీల పక్షం వహించారు. ఆవిధంగా వారు గ్రామాల సాంఘిక ఐక్యత యొక్క సంప్రదాయ బలాన్ని ప్రదర్శించారు. ఆ కల్లోలాల్లో గ్రామ యాంత్రికులు, చక్రనిర్మాతలు, వడ్రంగులు, జాయినరు, చిన్న రైతులు, ఇటుకలు చేయువారు, చర్మకారులు, గొర్లకాపర్లులు. చిన్న రైతులు, ప్రధాన పాత్ర తీసుకున్నారు. న్యాయాధిపతులకు ఇదొక సమస్య. వీరిని నూర్పిడి యంత్రాలు ఏమీ గాయ పర్చలేదు. వారికి ఆకలి యొక్క బాధ తెలియదు. ఈహత్యలవరకు వారి గుణాలు దోషరహితమైనవి.

కానీ వారు కొంత హెచ్చుగా చదువుకున్న వారు. వ్యవసాయ కూలీల దురవస్థకు వారు కారణాలనర్థంచేసుకున్నారు. అభ్యుదయం దరిద్రం అవిభాజ్యమని వారు గుర్తించారు. ఉదాహరణకు : జోసఫ్ రాబర్, మేజర్ అనే ఇద్దరు సోదరులు జీవితాంత శిక్షవిధించ బడినా వారు హర్షించ దగిన గుణగణాలను కలిగివున్నారు. కానీ వారి అభిప్రాయాలు చాల అపాయకరమైనవి. వారు కాబెట్ రిజిష్టర్ తీసుకుని ప్రతిదినం 20–30 గ్రామస్తులకు దాన్ని గట్టిగా చదివి వినిపించారు. వ్యవ సాయ కూలీలను శ్రామిక వర్గాలకు సంబంధించిన 177 మంది దగ్గర ఒక

మహాజరు తీసుకుని బ్రైటన్ రాజు దగ్గరకు సంస్కరణలు చేయమని కోరడానికి జోసఫ్ కాలినడకన వెళ్ళాడు. (పే.86)

ఈ క్రూరమైన దమన విధానం ప్రజల మనో ధైర్యాన్ని నాశనం చేయలేదని, మరణదండన విధించబడిన వారియెడల కూడ తమ ప్రేమను చూపడం కొనసాగించినారనే విషయం, ఒక వంటవాడు ఉరి తీయ బడినప్పుడు ఆగ్రామస్థులు ఆశిశువును హత్యగా భావించి వార్తాపత్రిక లలో ఆవంటవానిని గూర్చి చేయబడిన అబద్ధప్రకటనను తీసివేయడానికై నిధిని వసూలు చేయడమనే విషయమై తెలియజేస్తుంది. ఉరితీత తరువాత అతని శవం ఇంటికి తీసికొని రాబడినప్పుడు గ్రామమంతా అతనికి ఎదురేగింది. మాజిస్ట్రేట్లు సైనికులే శాంతి భగ్న కారకులుగానీ ప్రజలుకారని ఒక లేఖ వ్రాసినట్లు ఒక ధనవంతుడైన (ఐసాల్ లూకర్ అనే) రైతుపై ఆరోపణ చేయబడటంలో ఏమాత్రం ఆశ్చర్యంలేదు (పే 198).

వ్యవసాయక తిరుగు బాట్లులాగే దీని స్వరూప స్వభావాలలో ధాన్యపు నిల్వలను—వాములను—ధాన్యపు కొట్లను కాల్చి వేయడం ఒకానొకటి. క్రమశిక్షణాయుతమైన తిరుగుబాటు ముందుకు సాగకపోయినా కౌంటీలలో మాత్రం మంటలు రగుల్కొన్నవి.

గ్రామీణ ప్రజల భావాలు :

ఈ తిరుగుబాటు కాధారభూతమైన సిద్ధాంత భాగానికి వచ్చినపుడు 1831 లో రిచర్డు కార్ వైల్ ఒకసిద్ధాంతాన్ని వ్రాశాడని దానికి అతడు విచారించబడి రెండేండ్ల శిక్షఅనుభవించాడని తెలుస్తుంది. "మీ రెంత సాధువులై తే మీరంతగా అణచి వేయబడుతారు-అసహ్యించుకో బడుతారు అంతగా నలిపివేయబడుతారు" అని అతడు వ్రాశాడు. తిరుగు బాటు చేసినందుకు వ్యవసాయ కూలీలను అతడు ప్రస్తుతించాడు.

సఫీల్డు ఇండియాలో వాంఛించిన సంస్కరణల్లాంటి ఆచరణ యోగ్యమైన వ్యవసాయ సంస్కరణా విధానాన్ని రూపొందించాడు. ఆ సిద్ధాంతం వ్రాసి శతాబ్దం ముగిసిపోయినప్పటికీ మనం ఇంకా దాన్ని

సాధించలేకపోవటం ఆశ్చర్యకరం. కూలీలకు భూమిని ప్రసాదించే అతని కార్యక్రమంలో; ప్రభుత్వ ధనంతో కూలీలను, స్వంత ఆస్థులు కలిగిన వారినిగా చేయగల ఒక గొప్ప సుగుణ మున్నది. ప్రస్తుత విధానంలో ప్రభుత్వ ధనం కూలీ తగ్గే విధంగా ధరలకు సబ్సిడీ లివ్వటానికి ఉపయోగింపబడుతున్నది. ఈ విధానంలో వారిని వ్యవసాయ కూలీలని, వ్యవసాయ దారులనుండి స్వతంత్రం చేసి అభివృద్ధి పొందించగల అవకాశమున్నది. అంతేగాక కూలీల మధ్యనున్న పోటీని నివారించి దానిస్థానే వారిని నియోగించే వారిమధ్య పోటీ కల్పించే అవకాశం కూడ వుంది.

వ్యవసాయదారుల నుండి కూలీలను రక్షించవలసిన అవసరాన్ని కూడా అతడు గుర్తించాడు. అందువల్ల అతడు కోళ్ళు పన్నులు తగ్గించేట్లయితే రైతు బాగుపడుతాడు గానీ అతడు మంచి కూలీ ఇచ్చేట్లు నిర్బంధింపబడడని వాదిస్తూ వచ్చాడు. కూలీల అవసరాలమీది పన్నులు తగ్గించబడేట్లయితే వారు తక్కువ కూలీలతో గూడ జీవించటానికి వీలుంటుంది. ఎంతవరకైతే వారు పనులకోసరం పెనగులాడుతుంటారో అంతవరకు కనీస వేతనాలు తీసుకునేట్లు నలిపివేయబడతారు అని అతడు వాదించాడు. అందువల్ల వారికి సహాయం చేయాలంటే రైతులమీద పెచ్చుగా ఆధారపడగూడదని ప్రభుత్వమే మత గురువుల్ని నిర్బంధించి తక్కువ వెలకు కొని ప్రభుత్వ ఋణ సహాయం ద్వారా కూలీలను వాటిపై నిలిపి అందులో వారికి ఒక నియమిత విస్తీర్ణం గల భూమినిచ్చి గుడిసెల్ని కట్టించాలని అతడు సలహా యిచ్చాడు. (125-6)

మన ఆశయాలు రైతుల దుస్థితిని, నివారించటానికి మనం రచించిన ప్రణాళికలఎడల ధనిక వర్గాల వైముఖ్యత, ఎలాగ మన హృదయాలు దెబ్బతిన్నవో, గాయపడినవో, అలాగే సఫీల్డు యొక్క విఫల ప్రయత్నాలు కూడ. అవే మన హృదయాలలో ప్రతిధ్వనించినవి. కొందరు వ్యక్తులకు మినహా ఈ సమస్య ప్రపంచానికే తలనొప్పిని బుట్టించింది. ఎవరైతే దాన్ని తాకారో వారికి కూడ చికాకు కలిగించింది. నేను శాసన సభ్యుల దృష్టిని కేంద్రీకరించటానికై ఈ సమస్యను తేవటానికి సాహసించినపుడెల్లా — దేశానికి దీని ప్రాధాన్యతను గురించి నాకున్న

బలీయమైన నిశ్చయం వలననే—నేను వారి వైముఖ్యానికి గురి కాగలుగుతున్నాను.

యుద్ధానంతరం చాల దేశాలలో వ్యవసాయ కూలీలకు అనుగుణ్యంగా శాసనాలు చేయబడటం వల్ల సఫీల్డు కృతకృత్యుడు కాగలిగాడు.

జర్మన్ రైతుల తిరుగుబాటు :

స్థానిక భాషల్లో బైబిల్ అనువదించబడినందున కలిగిన అద్భుతమైన ఉత్సాహం జర్మన్ రైతులను కూడా ఉద్రేకపర్చింది. లూథర్, హబ్స్‌లాంటి ప్రతిభావంతులైన మత గురువులు, రోమ్‌లో వున్న చర్చికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి, ప్రొటెస్టాంటిజానికి ప్రాభల్యాన్ని తీసుకు వచ్చి, చట్ట సమ్మతం చేసినప్పుడు; రైతులు కూడ అంతవరకు చర్చి ఆశీస్సుల వలన పవిత్రులుగా ఎంచబడిన భూస్వాములకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయటం న్యాయసమ్మతమేనని భావించారు. వారి బాధలు భరింపరానివి. బైబిల్ దృష్టిలో, ఇంతవరకు వారిపై ప్రయోగించబడిన దమన విధానం, న్యాయమైనదేనని ఋజువు చేయరానిది. లూథర్ చేత ప్రాతిపదికలు వేయబడి, సామంతులచేత బలపర్చబడిన తిరుగుబాటుకు, రైతుల తిరుగుబాటుకు ఏ మాత్రం వైరుధ్యం కనుపించలేదు. అందువల్ల జర్మన్ రైతులు కూడా ఒక్కుమ్మడిగా లేచి, భూస్వాముల భవనాలను, రికార్డులను కాల్చివేసి, వారి భూముల్ని, ఆస్థుల్ని ఆక్రమించి, వారిని వారి ఏజంట్లను చంపివేయటానికి ప్రారంభించారు. భూస్వామ్య వ్యవస్థను నాశనం చేసే విజయాన్ని సాధించటంలో వారు చాల దగ్గరకు వచ్చారు.

దురదృష్టవశాత్తు మార్టిన్ లూథర్ సాంఘిక విప్లవకారుడు కాదు. అతడు రైతు కుటుంబంలోనుంచి వచ్చినా, అభివృద్ధి నిరోధకత్వానికి భూస్వామ్య విధానానికి ఒకటో రకం భక్తుడుగా వుండేవాడు. అందువల్ల ఎవని పవిత్రమైన విప్లవకరమైన మహోద్ధృతమైన ప్రబోధాలలోనుండి ఆ రైతులు అంతటి ఉత్సాహాన్ని పొందారో, ఆ కృత్రిమ ప్రవక్త, వారికి వ్యతిరేకంగా తిరిగాడు. అతడు రైతులకు వ్యతిరేకంగా విరుచుకు

పడడంలోని హింసాత్మక అసహన పద్ధతులు, జర్మన్ రైతుల మహా విప్లవాత్మక తిరుగుబాటు యొక్క స్వభావానికి కొలతబద్దనే చెప్పవచ్చు.

లూథర్ కేకలు వేశాడు. చీదరించుకున్నాడు. బానిస విధానం రద్దు కావాలని, స్వేచ్ఛగా చేపలు పట్టడం వేటాడుకోవడమనే సామాజిక హక్కులు, పునరుద్ధరించబడాలనే రైతుల కోర్కెలు, "మానవులందరినీ సమానులు గావించి, క్రీస్తు యొక్క ఆధ్యాత్మిక రాజ్యాన్ని, పర ప్రపంచంగా మార్చేస్తున్నందు"వల్ల, అవి సాధ్యం కాదని అతడు వాటిని వ్యతిరేకించాడు. క్రీస్తు సామాజిక ప్రబోధాలకు ఎటువంటి తలక్రిందుల వ్యాఖ్యాన మిది! సాధ్యం కాదు అని అతడు అరిచాడు. అసమానత్వం లేని ఐహిక రాజ్యం ఉండజాలదు. కొందరు స్వేచ్ఛా జీవులుగా వుండాలి. కొందరు బానిసలుగా వుండాలి. కొందరు పరిపాలకులుగాను మరికొందరు పరిపాలితులుగాను ఉండాలి. ఇవన్నీ ఈనాటి అభివృద్ధి నిరోధకుల భావాలు మాదిరిగానె వున్నయ్. తరువాత అతడు తన క్రూరమైన రక్తదాహ యుక్తమైన నినాదాన్ని ప్రకటించాడు—

"ఎవరికి సాధ్యమైతే వారు తిరుగుబాటుదారులైన రైతుల్ని అణచివేయండి. బహిరంగంగానైనా, రహస్యంగానైనా వారిని పొడు వండి. నరికివేయండి. తిరుగుబాటుదారునకంటే విషపూరితమైన ఉపద్రవ కరమైన, క్రూరమైనవాడు మరొకడులేడని గుర్తుంచుకోండి. ఒక పిచ్చి కుక్కను ఎలాగ చంపుతారో అలాగ అతడిని వధించండి. నీవు అతడిమీద బడకపోతె అతడు నీమీద బడుతాడు. అప్పుడు భూమండలంలో తిరుగు బాటు చేసిన నేరానికి శిక్షించబడిన మనుష్యుడు దైవ దృష్టిలో బహిష్కృతుడు. సార్వభౌముడు, ప్రతి క్రైస్తవుడు అతడిని పశువులాగ వధించడం ఒక మహాకార్యం చేయడం వంటిది."

వారి విప్లవం ఒక మతనాయకుని కోపానికి గురిచేయబడినందున రైతులు విప్లవకారులు కాదని భావిస్తుండటం సహేతుకం కాదు. అలా భావిస్తే విద్వేషాన్ని ప్రదర్శించటమే అవుతుంది. ఆ మహావిప్లవం ఎన్నో కారణాలవలన విఫలమైపోయింది. రైతులు ఒక జాతీయ నాయకత్వాన్ని కలిగిలేరు. వారు చాలవరకు మతప్రభావం క్రింద వుండిపోయారు. వారు

ఒక క్రమబద్ధమైన చర్యను జర్మనీ మొత్తంమీద తీసుకోలేకపోయారు. వారికి చదువులు లేవు. ఒకవేళ వున్నా వారికి దారి చూపటానికి ముందటి విప్లవ పోరాటాల పరిజ్ఞానంలేదు, అందువల్ల వారు విజయానికి చాల దగ్గరకు చేరుకున్నప్పటికీ తుదకు చాల ఘోరంగా ఓడిపోయారు. ఆశ్చర్య కరమైన విషయమేమంటే వారి విప్లవం అణచివేయబడలేదు. వారిపట్ల మతగురుపులు గావించిన క్రూరమైన చిత్రవధలు పెచ్చుపెరిగినప్పటికీ, వారి తిరుగుబాటు తత్వంగానీ, వారికున్న స్వేచ్ఛాపిపాసగానీ ఆర్చివేయబడ లేదు. ప్రతి తరంలో జర్మన్ రైతులు తిరుగుబాటు చేస్తూనే వచ్చారు. 1618 నుండి 48 వరకు జరిగిన ముప్పైఏండ్ల యుద్ధంవలన కలగిన సాంఘిక సంక్షోభంలోనూ, ప్రజా వినాశకాలంలోనూ, భూస్వాముల శాసనాలను తప్పించుకోవడానికి వారివద్ద పనులుచేయటం మాని పట్టణాలకు పరుగిడి పోవటానికి రైతులు ప్రయత్నించారు. అక్కడ అవివాహిత గ్రామస్తులకు గదులు అద్దెకు ఇవ్వబడకుండా బహిష్కరించబడేంతగా ఈ బాధ అభివృద్ధి చెందింది. వారు వారి పనులలో చేర్చబడివున్నప్పటికీ, దిన వేతనాలమీద రైతులకు నాట్లు వేస్తున్నప్పటికీ, వారు వ్యాపారస్తులుగా వున్నప్పటికీ అలాంటి వ్యక్తులు సేవకులుగా వుండటానికి నిరాకరించినట్లయితే అధికారులకు తమనుగూర్చి ముందుగా నివేదించుకోవలసి వుండేది. లేకపోతే వారు ఖైదు చేయబడేవారు. మార్క్స్ కాపిటల్ రెండవ భాగంలో ఈ విధంగా చెప్పాడు: "ఒక శతాబ్దంలోని చిన్న జర్మన్ పరిపాలకుల తాఖీదులలో ఈ క్రూరమైన బాధ్యతారహితమైన అల్లరి మూకను గూర్చి చాల తీవ్రమైన దూషణలను మేం చదివాము. ఈ మూక తనకున్న స్థితితోటి సంతృప్తి చెందేదికాదు. శాసనాలు నిర్దేశించిన వేతనాలతో తృప్తిచెందేదికాదు."

జర్మన్ రైతుల కష్టాలు చాల వున్నవి. ప్రత్యక్ష పన్నులు నిర్బంధ సేవ అనేక విధాలైన బానిసత్వం అతడు కొనుగోలుచేస్తున్న ప్రతివస్తువు మీద పడుతున్న పరోక్షపు పన్నులతోపాటు, జర్మనురైతును కృంగ తీస్తుండేవి. నాశనం తరువాత వినాశనం రావడంవల్ల అత డిష్టమొచ్చిన చోట వస్తువుని అమ్ముకోవడానికి ధైర్యం చేసేవాడుకాదు. చాల తక్కువ ధరలకు సరఫరాచేసే వర్తకులనుండి అతనికి కావలసిన వాటిని

కొనటంలేదు.....అతడు నూలు వడుకకపోయేట్లయితే ప్రత్యక్ష పన్నులు కట్టలేకపోయేవాడు.....అందువల్ల చలికాలంలో అర్ధరాత్రికో నిశరాత్రికో నిద్రపోయి ఉదయం ఐదుకో ఆరుకో లేచేవాడు.....అంత పెచ్చుపని, అంత తక్కువ నిద్ర మనుష్యుల్ని పీల్చివేస్తుంది గనుకనే పట్టణాలలోకంటే పల్లెలలో స్త్రీలు–పురుషులు అంత త్వరగా ముసలివారవుతుంటారు. 1740 నుండి 86 వరకు పరిపాలించిన ఫ్రెడరిక్ ద్రిగేట్ కాలంలో వారు మరలా తిరుగుబాటు చేశారంటే అందులో ఆశ్చర్యంలేదు. అతడు వారిని అణచివేయడానికి చాల గట్టిగా పోరాడవలసి వచ్చింది. కానీ కొన్ని సంస్కరణలు చేయవలసిన అవసరాన్ని గుర్తించడంలో అతడు తగినంత దూరదృష్టిని ప్రదర్శించాడు. అందువలన అతడు గుడిసెలను ధాన్యపు కొట్టాములను పునర్నిర్మించమని పొలాలను పశువులతోనూ వ్యవసాయ పనిముట్లతోనూ సన్నద్ధం చేయమని భూస్వాములను నిర్భంధించాడు. రైతులకు ఆస్థి హక్కును ఇవ్వడంలో అతడే మొదటివాడు. 1790 లో శాక్జనీలో మరో తిరుగుబాటు కూడ జరిగింది. చాల బలహీనతలు కలిగినప్పటికీ, విఫలమైతే చాల భయంకరమైన బాధలు అనుభవించవలసి రావడం తథ్యమని తెలుస్తున్నాగూడ, జర్మన్ రైతులు స్వాతంత్ర్యాన్ని సాధించాలన్న ఆశతోటి పదేపదే తిరుగుబాట్లు జరిపారు.

రష్యా ప్రాబల్యం క్రిందకు వచ్చిన జర్మనీభాగం కడకు ఒక భూవిప్లవాన్ని రుచి చూస్తున్నది. దేశద్రోహులుగా ముద్రవైన, నాజీ భూస్వాములకు చెందిన భూములు, పశువులు అనే మిషతో ఆక్రమించబడినవి. 1945 నవంబరునాటికి "7747 భూస్వాములనుండి 50 లక్షల ఎకరాల పైగా తీసుకోబడి 2 లక్షల 70 వేల పేదరైతుల భూములులేని కూలీల కుటుంబాలకు పంపకం చేయబడింది." క్రైస్తవ దేవాలయాల విద్యాలయాల, ఆరోగ్యశాలల, సహకార సంస్థల స్థానిక సంస్థల, వైజ్ఞానిక సంస్థల ఆస్తులు వదలి పెట్టబడినవి. గ్రామాలలోని చిన్న రైతులనుండి వ్యవసాయ కూలీలనుండి ఎన్నుకోబడిన 5 నుండి 7 మంది సభ్యులుగల వ్యవసాయ సంస్కరణ సంఘాలకు భూముల పంపకం వాటి వ్యవసాయ నిర్వాహణాధికారం ఇవ్వబడింది. సహకార సంస్థలుగూడా ప్రోత్సాహపర్చ బడినవి.

స్వీస్ రైతులు :

17 వ శతాబ్దంలో స్వీడన్ దేశమందు ఇంతకంటే అదృష్టకరమైన రైతాంగ విప్లవం వచ్చింది. పెంపొందుతూవున్న బూర్జువాలు (ఆధునిక యంత్ర యజమానులు) రైతులతో కలసి పోరాడి రాజునుండి అమూల్య మైన అవకాశాలని సాధించుకోవడంలో విజయం పొందారు.

స్విట్జర్లాండ్ మార్గం చూపుతుంది :

స్విట్జర్లాండ్ తన స్వాతంత్ర్య ప్రియరైతాంగం ద్వారా స్వాతంత్ర్యాన్ని సంపాదించింది. స్వతంత్ర రైతాంగంతో కూడుకున్న 700 వందల సంవత్సరాల వయసుగల ఈ దేశం ఒక్కటే చరిత్రలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా రైతాంగ విప్లవాన్ని సాధించిన దేశాలకు మార్గదర్శకంగా వుంది. అప్పటినుండి రైతాంగ విప్లవాలు "స్విజ్జింగ్" అని పేరు పొందాయి.

యమ్.ప్రిబచ్‌విచ్ ఇలా అన్నాడు: "అసంఖ్యాక రైతాంగ ప్రజలతో కూడిన తిరుగుబాట్లు అనే కెరటాలు కొన్ని సందర్భాలలో ఎదిరింపరాని ఉధృతాన్నిపొంది 14వ శతాబ్దంలో ఉవ్వెత్తుగా ఎగసి 20వ శతాబ్దారంభం వరకు, అంతకంటే ఎక్కువ బలంతోనో తక్కువబలంతోనో కొట్టుమిట్టాడ సాగినవి". (*లివింగ్ స్పేస్ పే. 200*)

రైతులు విప్లవకర ప్రయత్నాలు చేయడానికి అసమర్థులని ఎవరైతే గట్టిగా వాదిస్తారో వారికి 16 వ శతాబ్దంలో రైతాంగ విప్లవ తరంగాలు లేచినవని, అందులో ఒకటి ఫ్రాన్సులోనూ నాలుగు ఇంగ్లండు లోనూ ఒకటి ఫ్లాండర్స్‌లోనూ, మరొకటి పియడ్‌మాంట్‌లోనూ ఇంకొకటి కెటలోనియాలోనూ, హాలెండ్‌లోని మెజోర్కాలోనూ, ఉత్తర జర్మనీలోనూ, ఆస్ట్రియాలోనూ పైకెగసినవని యం. ప్రిబిచ్ విచ్ చెప్పాడు.

Date .....
GUNTUR-4.

ఫ్రాన్స్ :

ఆధ్యాత్మిక, వైజ్ఞానిక నాయకత్వం పట్టణాల మధ్య తరగతుల ఆధీనమైవున్నప్పటికీ 1789 లో వచ్చిన ఫ్రెంచి విప్లవ విజయం పొందిందంటే అది అచ్చటి విప్లవకర రైతాంగానికి ఋణపడివుంది. ఆ రైతుల బాధలు హెచ్చుగా వున్నందున, చాలకాలం అలాగేవున్నందున, వారి హృదయాలు అనేక కోరికలమీద లగ్నమైనవి. కొళ్ళు రాబట్టటంలో మత గురువులు చాల కర్కారంగా దైవవ్యతిరేకులుగా కనుపడినందువల్లనూ, భూస్వాములతో పొత్తు కుదుర్చుకోవడం అవమానమని ఎంచకపోవడం వల్లనూ, రైతులకు వారిమీద గౌరవం పూర్తిగా పోయింది. నిరుపేదలైన పతితులైన గ్రామ మతబోధకులు కూడా రైతులతో కలసి పోరాడారు. అందువల్ల రైతులు, తాము ద్వేషిస్తున్న మతగురువులనుండి కాక బైబిల్ను తమతో కలసిన స్థానిక నిరుపేదలైన మతబోధకుల ద్వారా నేర్చుకోవడం తమ సంప్రదాయాలకు విరుద్ధం కాదనే భావించారు. వాల్టైర్, డిడొరాట్, రూసో తదితర ప్రతిభావంతులు సాంస్కృతిక జీవనరంగంలో ప్రాబల్యం వహించివున్నందున, వారు భూస్వామ్య పరిపాలనకు వ్యతిరేకంగా నడుపుతున్న విప్లవం దేవునికి మతానికి విరుద్ధమే మోనని భయాందోళనలు వదలిపెట్టారు. అందువల్లవారు గ్రామీణ ఆర్థిక విధానాన్ని విప్లవకరంచేసే ఆచరణ యోగ్యమైనపనితోనే ముందడుగు వేయసాగారు. పట్టణ ప్రజలు మైమరపించగల శాసనసభా ఉపన్యాసాలను నేరస్తుల శిరచ్ఛేదం చేయడంలోనూ రాజకీయ చర్చలలోనూ మునిగివుంటే, ఏ అత్యవసర వ్యవసాయ పరిస్థితి ఏర్పడినప్పటికీ ఎంత తెలివిగా దాన్ని ఎదుర్కొంటారో, అంత తెలివితో తమ విప్లవకర చర్యలను రైతులు జరిపింప సాగారు. స్వభావ సిద్ధమైన దృఢమైన స్థిత ప్రజ్ఞత్వం వారిని విడిచిపెట్టలేదు. స్వాభావికమైన హాస్యం వారితో నిలిచివుంది. జాన్ బాల్ నాటి ఆంగ్ల విప్లవకర రైతాంగంలాగ భూస్వాముల మతగురువుల పన్నుల పట్టికలను పట్టుకొని కాల్చివేశారు. బహిరంగ విచారణ జరిపి ద్రోహులను నాశనంజేశారు. లూథర్ కాలంలోని జర్మన్ రైతులలాగ నగరాలను దేవాలయాలను నేలమట్టం జేశారు. భూస్వాముల కోటల్ని బ్రద్దలుజేశారు. భూస్వాముల హక్కుల్ని

నిర్మూలనజేశారు. ఒక శతాబ్దం వెనుక రష్యన్ రైతులు ఏమి చేయనున్నారో ఊహించినట్లుగా ఒక క్రమపద్ధతి ప్రకారం పెద్ద భూస్వాముల ఎస్టేట్లను వారి మధ్య పంచుకోవడం ద్వారా 19వ శతాబ్ద ఫ్రాన్సు అభివృద్ధికి పునాదిరాళ్ళు వేశారు. భారమైన కౌళ్ళు పోయినవి. తదితర భూస్వామ్య సిస్తులు తీసివేయబడినవి. ఇలాగ ప్రతి గ్రామంలోనూ, జిల్లాలోనూ వారి స్థానిక దోపిడీదార్లకు వ్యతిరేకంగా ఒక మహాసముద్రంలాగ ఉప్పొంగారు. ఒక కొండపైనుండి దొర్లిపడుతున్న మంచుగడ్డల్లాగ వారిని ముంచివేశారు. దృఢ సంకల్పులైన వారి స్థానిక నాయకుల చేత నడుపబడి, భూముల పునర్విభజనోద్యోగాన్ని పూర్తిజేశారు. గ్రామీణ ఆర్థిక విధానాన్ని పునర్వ్యవస్థీకరించి భూస్వామ్యప్రాబల్యం నుండి తమ్ము తాము విముక్తినొందించు కున్నారు. నెపోలియన్, 18వ లూయీ, 10వ నెపోలియన్‌లు కూడా వారు సాధించుకున్నదానిని కదుపటానికి ధైర్యం లేని విధంగా తమ ధర్మాలను సక్రమంగా మారు మాటాడకుండా నిర్వహించారు.

ఐరిష్ పోరాటం :

కోటి జనాభాకూడ లేని ఐరిష్ ప్రజలు బ్రిటీషు సామ్రాజ్యంలో జరిగిన నాజీకృార కృత్యాలను మరపించే అవమానకరమైన అతిభయంకరమైన బ్లాక్, టాన్ దుండగాలకు వ్యతిరేకంగా సాధించిన విజయం, తరతరాల రైతులు ప్రదర్శించిన జాతీయ స్వాతంత్ర్య పిపాస బలమైన సామ్రాజ్య వ్యతిరేకతత్వం వల్లనే సాధించబడింది. జాతీయత ప్రబల ఆత్యవసర ఆర్థికావసరాలతో ముడిబడి దోపిడీని విడదీయలేని యంత్రంగా రూపొందిన బ్రిటీషు సామ్రాజ్యతత్వాన్ని, భూస్వామ్యాన్ని నిర్మూలన చేయడానికి ఐరిష్ చావో పోరాడేట్లు జేసింది. గ్రామ ప్రజలలో ఎవరి పురాతన సంబంధాలు ఇంతవరకు తెగగొట్టబడటానికి అంగీకరించలేదో ఆ బలహీన వీడని; నిరంతరం నిరుత్సాహపర్చబడిన తన్నుకులాడుతున్న బూర్జువాలు ప్రజల సమస్యనే తమదిగా చేసుకుని వారికి సాంస్కృతిక రాజకీయ నాయకత్వాన్ని అందించి విడగొట్టరాని మానిపోని జాతీయ సిద్ధాంతాన్ని ప్రసాదించ వలసివచ్చింది. ఏ జాతీయ విప్లవమైనా ప్రధానంగా, ఒక

I. K. O. Date

రైతాంగ విప్లవమయ్యేట్లయితే, ఐరిష్ స్వాతంత్ర్య సమరం గూడా గట్టిగా అలాంటిదేనని. ఐరిష్ రైతాంగ ఉద్యమం యొక్క విప్లవాత్మక శక్తి వంతమైన స్వభావాన్ని ఈ క్రింద ఇవ్వబడిన పార్నల్ ఉపన్యాసంలోని భాగాలలో చూడవచ్చు.

"కాలాన్ననుసరించి ఒక కౌలుదారు కట్టగలిగిన సహేతుకమైన పన్నే న్యాయమైన పన్ను." అయితే దీనికి భూస్వామిని ఎలా అంగీకరింప జేయటం? 1848 లో పార్నల్ దీనికిలా జవాబిచ్చాడు.

"నీవు నీ ఇండ్లను భూములను గట్టిగా నీ స్వాధీనంలో ఉంచుకొన గోరుతున్నానని భూస్వాములకు చూపాలి. వాటినుండి తొలగింపబడ టానికి నీవేమాత్రం వీలుకలిగించగూడదు."

(యన్. టి. జె. ఇరివిన్ వ్రాసిన పార్నెల్ నుండి. పే. 98)

ఐరిష్ భూమి సమస్యకు న్యాయమైన అత్యవసరమైన పరిష్కారం కోసరం పోరాడటానికి రైతులు చేసుకొన్న నిర్ణయాన్ని పార్నెల్ ఎలా కొలువగలడు?

నీవు అక్రమమైన పన్నులను చెల్లించకుండా నిర్ణయం చేసుకోవడం వలన.....నీ ఇండ్లను గట్టిగా నీ స్వాధీనంలో పెట్టుకోవడం వలన..... భూముల నుంచి తొలగించబడిన ఇతరుల భూములను వేలం అడగకుండా వుండటం వలననూ ప్రజాభిప్రాయం అనే బలమైన శక్తిని ఉపయోగించి మీలోని, అన్యాయస్తులైనవారిని.—అలాటివారు చాలమంది ఉన్నారు— భూములను వేలం పాడకుండా భయపెట్టి అడ్డుకొనడం ద్వారా అని పార్నెల్ జవాబిచ్చాడు.

కానీ, రైతాంగ ఆశయ విద్రోహులను ఏం చేయాలి? రైతు బాధ్యతను పార్నెల్ నిర్వచించాడు. అయితే అతడిని చంపటం కాల్చటం ద్వారా కాదు. అలాటి పద్ధతి రైతులను దోపిడీదార్ల చేతులలోకి శాసనాలనే వారి అస్త్రాలముందుకు త్రోసివేస్తుంది. అతడు అందుకని

చాల పటుత్వం కలిగిన కార్యక్రమాన్ని అనుసరించాడు. ఎవరికి వ్యతిరేకంగా అది ముందు ఉపయోగపడిందో ఆ భూస్వామి పేరుమీదుగా అది బహిష్కరణ అని వాడుకలోనికి వచ్చింది.

పార్నెల్ ఐరిష్ రైతులకు ఈ విధంగా ఆలోచన చెప్పాడు: "ఒక రైతు తొలగింపబడిన తరువాత, ఆ భూమిని మరొకడు తీసుకున్నపుడు పట్టణంలోని వీధుల్లో, అంగళ్ళ ముందర సంతలో, మార్కెట్టు స్థలంలో... పూజామందిరంలో గూడ అతడ్ని పూర్తిగా వదలివేసి ఎవరితోనూ చేర కుండా చేసి, దీర్ఘకాల కుష్టిరోగిలాగ చూచి అతడ్ని గూర్చి అందరికీ ఎలుగెత్తి చెప్పాలి. అతడు చేసిన నేరానికి వ్యతిరేకతను అతనికి చూపాలి. అంతకంటే లోభిలేడని, అవమానితుడు లేడనీ, నీవు భావించాలి. సక్రమంగా ఆలోచించే ప్రజల అభిప్రాయాన్ని వ్యతిరేకింగటానికి ప్రాత పూర్వకంగా లేని శాసనాలను ధిక్కరించటానికి అతనికి ధైర్యం చాలదు" అప్పటినుండి ప్రపంచంలోని విప్లవకర రైతులందరూ అమిత విజయోపే తంగా ఈ శక్తివంతమైన బహిష్కరణ అనే చర్యను కొనసాగిస్తూవున్నారు. ఈ కీర్తి అంతా ఐరిష్ రైతులకు వారి ప్రజాస్వామిక విప్లవ నాయకుడైన పార్నల్ కే దక్కుతుంది.

ఐరిష్ రైతులు ఎప్పటికప్పటిని నాయకుల్ని కలిగి వున్నారు. తరతరాలుగా నిలుపకుండా వారి రుధిరాన్ని ప్రవహింప జేశారు. వారి పోరాటాలకు తగు ధనాన్ని సమకూర్చటానికి ఎంతో కృషి చేశారు. సామ్రాజ్య వాదానికి ఫాసిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న వలస దేశాల రైతాంగ ప్రజల స్వతంత్ర ఉద్యమాలకు ప్రోత్సాహాన్ని కలిగిస్తూ ఉండే విధంగా వారు క్రమశిక్షణను ధైర్య సాహసాలను, రహస్యాందోళన జేయడంలో వారికున్న శక్తిని, వ్యవస్థీకరణలో వారికున్న సామర్థ్యాన్ని విప్లవాత్మక కార్యక్రమాన్ని, జాతీయ రైతాంగ ఆశయాల యడలచెరగి పోని భక్తిని వారు ప్రదర్శించటం ఒక చక్కని ఉదహరణగా ఈ నాటికీ మనముందువున్నది.

వారి పోరాటం ఒక ఆసక్తికరమైన ఉత్సాహకరమైన గుణ పాఠాన్ని బోధిస్తున్నది. జాతీయ సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలకు

దోహం చేసేట్లు, రైతులకు లంచం పెట్టే అవకాశం మీద ఆధారపడిన వారికి ఐరిష్ ప్రజలు పూర్తిగా జవాబు చెప్పారు. బాల్ ఫోర్ పరిపాలన దినాల నుండి రానురాను బ్రిటీషువారు భూస్వామ్యాన్ని రద్దు చేశారు. భూమిని ఐరిష్ రైతుల కిచ్చారు. సాంవత్సరిక వాయిదాల మీద వాటి అమ్మకపు ధరలను చెల్లించ గోరారు. బ్రిటిష్ ఐరిష్ మధ్య వర్తులనుండి రైతులను రక్షించటానికి వ్యవసాయ సహకారాన్ని గూడా వ్యవస్థీకరించారు. ఇంగ్లండులో ఐరిష్ వ్యవసాయ వస్తువుల దిగుమతికి ప్రాధాన్యత చూపబడింది. కథోలిక్ల విముక్తికి ఉత్తరవులు లభించినయ్. ఇంత చేసినా వారి జాతీయతను దిగమ్రింగి సామ్రాజ్య వాదంతో రాజీ చేసుకుని బ్రిటిషు బూర్జువాల ఇళ్ళ వెనుకనున్న తోట మాలీలుగా చేయబడటానికి తిరస్కరించారు. ప్రశాంత పర్చటానికి వారంగీకరించలేదు. వారి స్వాతంత్ర్య ప్రియత్వాన్ని మరపించేట్లు వారు రైతాంగ సంస్కృతి మీది అభిమానాన్ని మరిచి పోయేట్లు ఏదీ గూడ వారిని ఆకర్షించలేక పోయింది. దేశం నుండి వెళ్ళిన ఐరిష్–అమెరికన్ బిడ్డలు, మనుమలు ఐరిష్ పోరాటం లోనికి డబ్బును ఆయుధాలను రక్తాన్ని ధారావాహినిగా గుమ్మరింప సాగారు. ఏ. ఇ. ఈడ్స్, కనెన్స్లాంటి ఉత్సాహ పూరితులైన మహాకవుల యొక్క, గ్రిఫ్తెన్, కాలిన్స్ డివెలరాలలాంటి ప్రముఖ ఆర్గనైజర్ల సేవలకు ధన్యవాదాలు. పునర్జీవితమైన శక్తివంతమైన వ్యవహార భాష, జాతీయమైన ప్రజాయుతమైన అభివృద్ధిదాయకమైన భాషగా రూపొందించబడింది.

కడకు స్వాతంత్ర్యం సంపాదించబడింది. మరలా సిద్ధించిన సాంకేతికమైన విభేదాలవల్ల విడగొట్టబడటానికి చాలకాలం వరకు ఐరిష్ రైతాంగం ఒప్పుకోలేదు. బ్రిటీషు ప్రభుత్వంతో గ్రిఫ్తెన్, కాలిన్స్ చేసుకున్న సంధి వలన ఉదయించిన అంతర్యుద్ధాన్ని అంత మొందించటానికి కాస్గ్రేవ్ కుడివెలరాకు వారు సహాయం చేశారు. అధికారానికి వచ్చిన తరువాత బ్రిటీషు వారికి రైతులు చెల్లించ వలసిన భూమికి సంబంధించిన సాంవత్సరిక వాయిదాల డబ్బును ఆపివేయడమే డివెలరా చేసిన ఘనకార్యాలలో మొట్టమొదటిది.

వారి ఆర్థికావసరాలు పాక్షికంగా సంతృప్తి పర్చబడిన వెంటనే ఇతర విప్లవకర ప్రజలను అయోమయ స్థితిలో వారు వదలి వేయడం సంభవమని, రైతులు ఏ విప్లవోద్యమానికైనా కడవరకు విశ్వాస పాత్రులుగా వుండరని తప్పుడభిప్రాయాలను ఎంతో మంది మూఢనమ్మకం కలిగిన కమ్యూనిష్టులు కలిగివుండటాన్ని అధిక్షేపించటానికి ఐరిష్ స్వాతంత్ర్య పోరాటంలో రైతులు పాల్గొని సాధించిన ఘన విజయాలే మనకు ప్రబల తార్కాణాలు. జాతీయ ఉద్రేకత సామ్రాజ్య వాదవ్యతిరేకతతో గూడిన ఆసక్తి, ఆర్థికావసరాలు, రైతాంగ సంప్రదాయ క్రమశిక్షణ—విశ్వాసం—హృదయ పూర్వకమైన స్వాతంత్ర్యాభిప్రాయాలు ఇవన్నీ ముడిబడటం వలన, విప్లవకరపరిశోధనలో తేలిన ఫలితాలు జాతీయ తత్వం గ్రామ ఐక్యత వీటివల్ల ఏ యే అద్భుతాలు సాధించబడవచ్చునో నూరేండ్ల వయసుగల విజయవంతమైన ఐరిష్ పోరాటంలో ప్రదర్శించబడినవి. దాని విప్లవ వాత్మక స్వయం సత్తా చిహ్నాలన్నీ ఈనాటి విప్లవ రైతాంగ ప్రజలలో ప్రదర్శిత మౌతున్నది.

అభివృద్ధి నిరోధకులైన బోయరులు :

బోయరు యుద్ధం మరొక విధమైంది. బోయర్లు, పెంపొందుతూ వున్న బ్రిటీషు బూర్జువాలకు—పెట్టుబడి దారి విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఆ పోరాటం తెల్లవారి గనుల్లోనూ, పరిశ్రమల్లోనూ, నల్లవారికి భాగస్వామ్యం సంపాదించటానికి పారిశ్రామిక విధానం యొక్క దోపిడీకి వ్యతిరేకంగా గ్రామీణ ఆర్థిక విధానంలో తమ ఆధిక్యతను నిలుపుకోవడానికి—అంటే నల్లవారికి వ్యతిరేకంగా తెల్లవారి ఆధిక్యతను నిలుపుకోవటానికి జరుగుతుంది. అదే హెరన్ టక్ సిద్ధాంతం. వారిది జాతి—రంగుల కోసరం పెనుగులాట—ద్వేషంతో కూడిన భూస్వామ్యం. వారే మొట్టమొదట బ్రిటీషు సామ్రాజ్య వాద సైన్యాలకు గెరిల్ల యుద్ధమనే మంచి అనుభవాన్ని కలిగించారు. రైతాంగ ప్రజలు ఏమి చేయగలరో ఆలాంటి వ్యవస్థీకరణా శక్తిని—పోరాటాన్ని, ప్రతిభావంతమైన నాయకత్వాన్ని, యుద్ధకాలంలోనూ శాంతి కాలంలోనూ వారు చూప గలిగారు. చరిత్ర-న్యాయాలకు సంబంధించినంత వరకు వారు దురదృష్టవ

శాత్తు అక్రమమైన పథంలో వుండిపోయారు. ఆ యుద్ధ ప్రజ్వలన పెట్టుబడీదారీ విధానం, భూస్వామ్యం, జాతిద్వేషం, సామ్రాజ్య వాదం, అనే 20 వ శతాబ్దపు నాలుగు కీడుల కలయికకు కారణమైంది. యూరప్‌లోని నాజీయిజానికి, అమెరికాలోని కూక్లక్స్‌క్లా యిజానికీ, తెల్ల ఆస్ట్రేలియా యిజానికి, ఆ యుద్ధం కారణమైంది. పై పెచ్చు వాటికి మంత్రసాని అయినది. ఇండియా సరిహద్దులో వున్న ప్రశాంత పఠాన్ గ్రామాల మీద బాంబులు వేయడం లండన్ బెర్లిన్‌ల మీద ప్రళయ దీపావళికి ఎలా మార్గ దర్శకమైందో అలాగే దక్షిణ ఆఫ్రికా యిజం నాజీయిజ విజృంభణకు విత్తులు నాటింది.

తూర్పు యూరప్‌లోని రైతు

పోలిష్ రైతుల పోరాటం :

జర్మన్–ఆస్ట్రియన్-రష్యన్ దేశాలు పోలాండును ముక్కలుగా పంచుకుని పోలాండ్ ప్రజలను ఆమూడు సామ్రాజ్యాల భాషలను విధిగా నేర్చుకోవాలని దారుణంగా బలవంతం చేశారు. వారివిధానాల్ని పద్ధతుల్ని అనుసరించాలని వత్తిడి పెట్టారు. పోలిష్ వ్యవసాయమంతా విదేశీ భూస్వాముల ప్రాకార్యానికి గురి అయింది. అయినప్పటికీ పోలిష్ రైతులు అచటి మేధావులతో చేరి మూడు శతాబ్దాలపాటు స్వాతంత్ర పోరాట జ్యోతిని ఆలాగే నిలుపుకోగలగారు. అదివారి జాతీయ ఐక్యతకు-విధేయతకు-సంస్కృతికి. రైతాంగ జాతీయ వీరత్వానికి ఒక ఆశయం యెడల వారికున్న తీరని భక్తికీ అద్భుతమైన తార్కాణం. ఆమూడు సామ్రాజ్యాలలో ఏదో ఒకదానితో, ఎన్నో సందర్భాలలో, ఎన్నో విధాలవారు తమవిప్లవ పోరాటాన్ని కొనసాగించారు. వారు తమ పతనమైన జాతీయభాషను పునరుద్ధరించు కోవడంద్వారా, దానికి జీవం పోయడంద్వారా, సంస్కృతిని అభివృద్ధి చేయడంద్వారా, ప్రత్యేక విద్యాలయాలను స్థాపించడం ద్వారా, విశ్వ విద్యాలయోద్యోగాలలో ప్రవేశించడంద్వారా, ప్రాచీన గ్రామీణ గేయాలకు మెరుగులు దిద్దడం ద్వారా విద్యార్థుల హృదయాలు చూరగొనడం ద్వారా ధైర్యాన్ని నిలుపుకుని తమ సిద్ధాంత ప్రచారాన్ని కొనసాగించారు.

దీన్ని సాధించడంలో పోలిష్ రైతాంగ ప్రజలు వారితాత ముత్తాతల సంప్రదాయమైన ఉద్రేకాన్ని ప్రవేశ పెట్టుకున్నారు. ఉదహరణకు 1630–1738 మధ్య బోహీమియాలో 14 రైతాంగ విప్లవాలు, 37 అనంతరం మరొక విప్లవంజరిగాయి. ఈ కడపటి విప్లవంలో రైతులు ప్రేగ్‌పైకి పోయి కోటలపై దేవాలయాలపై దాడి చేశారు. కానీ వారు విఫలులయ్యారు. దారుణంగా చిత్రవధచేయబడ్డారు. అందు వల్లనే "అతడు క్లూమెక్ వద్ద రైతులు ఓడిపోయినట్లు ఓడిపోయాడు" అనే సామెతవచ్చింది.

కట్టకడకు మొన్నటి యుద్ధానంతరం రైతుల వారి జాతీయవీరుల కలలు ఆధునిక పోలిష్ స్టేట్ రూపంలో ఫలించాయి, చాలవరకు భూస్వామ్యవ్యవస్థ నిర్మూలించబడింది. మిగిలిన భూస్వాములు ఎవరైనా వుంటే వారి ఎస్టేట్లలో కౌలుదార్ల హక్కులు రక్షించబడి, సుస్థిరం చేయబడినాయి. రైతులు ఎక్కువగా రాజకీయ పార్టీలన్నిటికంటే పెద్దదిగా పెరిగింది. వారికి మంత్రి వర్గంలోగూడ స్వామ్యం లభించింది. కానీ వారి పొరుగున వున్న రష్యా అవలంబిస్తున్న రైతాంగ వ్యతిరేక కార్మిక నియంతృత్వవిధానాలను అర్థంచేసుకున్న వారు స్థానిక కార్మికుల కొగిలిలో పడటానికి ఇష్టపడలేదు. వారు రష్యాకు చాల దగ్గరగా వున్నందువలన ప్రతిదినం సరిహద్దులను దాటి వేలాది యూక్రేనియన్ రైతులు వస్తుండే వారు. సోవియట్ విధానంలో స్థానికంగా దమననీతిలేకుండా వున్నట్లయితే నిజంగావారి అనుభవాల పరిజ్ఞానం యూక్రేనియన్ రైతుల యెడల సోవియట్ చూపిన ఆదరణ ప్రోత్సాహకరంగా ఉద్రేక పూరితంగా ఉన్నట్లయితే వారు తమ స్థానిక భూస్వామ్య విధానాన్ని మార్చుకోవటానికి కుతూహల పడివుండేవారు. దురదృష్టవశాత్తు రైతులపట్ల రష్యనులు చూపినప్రవర్తన వారువిప్లవకారులు కావడానికి ఏమాత్రం తోడ్పడలేకపోయింది. అందువల్ల వారా మధ్యకాలంలో క్రొత్తగా సాధించిన జాతీయస్వాతంత్రాన్ని స్థిర పర్చుకుంటూ రైతు స్వామ్యాన్ని స్థాపించుకుని, భూస్వామ్య విధానంలోని లోపాలను చాలవరకు తొలగించుకుని మరొక మేలైన సిద్ధాంతం కోసరం ఎదురు చూడడంతో తృప్తిపడ్డారు. 1939 లో పోలాండ్‌లో అర్థభాగం ఆక్రమించుకున్న తరువాత పోలిష్ రైతుల విశ్వాసాన్ని చూరగొనడానికి ఐదెకరాలు ఒకపాడి ఆవు ప్రతి రైతు కుటుంబానికీ ఇవ్వబడుతుందని స్టాలిన్ ప్రకటించిన విషయమొక్కటే రష్యా కార్మిక నియంతృత్వం పోలిష్ రైతాంగం ఎదుట ఎలా మోకరించవలిసి వచ్చిందో తెలుపుతుంది. పట్టణాల కార్మికుల రక్షణ కోసరం, అభివృద్ధికోసరం, రుద్దబడిన పాశికవ్యవసాయవ్యవస్థ పోలిష్ రైతాంగప్రజలకు వ్యతిరేకతను కలిగించింది. 1929–39 సంవత్సరాలమధ్య విప్లవకర పాత్రకు భంగం కలిగించింది,

నీచమైన భూస్వామ్యానికి ఆటపట్టయిన పోలండ్ గూడ రెండవ ప్రపంచ యుద్ధానంతరం దానిపీడి పట్లనుండి కడకు విముక్తి పొందింపబడింది. ఆగులేల రెండువందల డెబ్భైనాలుగు పెద్ద భూస్వామి కుటుంబాలకు చెందిన నల్లభైలక్షల ఎకరాల విస్తీర్ణంగల 8832 పెద్ద ఎస్టేట్లు 302839 మంది భూములు లేని కూలీల పేద రైతుల కుటుంబాల మధ్య పంచిపెట్ట బడింది. సహకార సంఘాలు ప్రారంభించబడినవి. 1926 జులైలో 7000 సహకార సంస్థలు పనిచేయసాగినయ్.

బాల్కన్ రాజ్యాలు :

నిరంకుశులమీద రైతులు నిరంతరంగా తిరుగుబాటు చేసిన సుదీర్ఘ సంప్రదాయాలు బాల్కన్ రాజ్యాలయిన రుమేనియా, బుకోవియా, బెస్సరేబియా, చెకొస్లావేకియా, ఆస్ట్రియా, హంగరి, గ్రీస్, యుగొస్లావియాలలో వున్నవి. తమని దోచుకునే టర్కీ సామ్రాజ్యవాదులుమీద జరిపే ఆయా జాతీయ పోరాటాలలో ఒకరికొకరు మద్దత్తుగా వున్నారు. తమ సామ్రాజ్యవాద ప్రభువుపైన టర్కీవారి వలన, ఆంతరంగికంగా ఉన్న భూస్వాముల వలన వారు అసంఖ్యాకమైన కష్ట నష్టాలను భరించి విముక్తి నిమిత్తం అంతులేని త్యాగాలు చేశారు. అయినప్పటికీ వారు జాతీయ విప్లవాత్మక పోరాటాలలో సంపూర్ణమైన విశ్వాసం చూపి— తుదకు టర్కీవారు ఓటమిని గుర్తించి బాల్కన్ ప్రదేశాలను ఖాళీ చేసి వెళ్ళిపోయేట్లు చేయగలిగారు.

అయితే, ఆంతరంగికంగా ఆర్థిక అభ్యుదయాలను పూడ్చడం భూస్వాములను రద్దుచేయడం అనేవి బ్రహ్మాండమైన సమస్యలుగా మిగిలిపోయాయి. హంగరీ రైతాంగం పెచ్చుగా తమ భూస్వాములు, ఆస్ట్రియన్ చక్రవర్తికి సహకారంగా వున్నందువలన బాధలుపడ్డారు. అతడు అనేక సందర్భాలలో తిరుగుబాటు చేశాడు గానీ వృథా అయిపోయింది. ప్రతిసారి బానిస సంకెళ్లు పటుతరం చేయబడినయ్. కొసూత్ నాయకత్వాన హంగరీ జాతీయ స్వాతంత్ర్యం పొందిన తాత్కాలిక సమయంలో కూడ అతని అసంతృప్తి కొంతలో కొంతైనా తొలగిపోలేదు. అప్పటినుంచి గత ప్రపంచ యుద్ధ సమయం వరకు అతడు తన విముక్తి కోసం కాచుకొని

వున్నాడు. అయితే అతడనుకున్నంత విజయాన్ని పొందలేకపోయాడు. తిరిగి ఈ యుద్ధానంతరం మళ్ళీ మరోమారు తిరుగుబాటు చేశాడు.

యుగొస్లావియా :

తమకు తానుగానే యుగొస్లావియాలోని క్రోట్లు చాల పట్టుదల గలిగిన శక్తివంతమైన విప్లవకారులుగా ముందుకుసాగుకున్నారు. వారు రాడిచ్ సోదరులలో గొప్ప నాయకత్వ లక్షణాలున్నట్లు కనిపెట్టారు. పార్లమెంట్‌లో వుండగనే రాడిచ్ సోదరులలో పెద్దవాడు అభివృద్ధి నిరోధకులచేత కాల్చి చంపబడ్డాడు. కానీ రైతులు తమ ఉద్యమాన్ని మానుకోలేదు. వారు సహకార సంస్థల్ని స్థాపించుకోవడం ద్వారా తమ నిర్మాణాత్మకబలాన్ని పెంపొందించుకోసాగారు. వారు ఒక రైతాంగ విశ్వవిద్యాలయాన్ని, అనేక యితర విద్యా కేంద్రాలను స్థాపించుకున్నారు. వారెంతటి రాజకీయ చైతన్యాన్ని కలగివున్నారో తెల్సుకోవాలంటే వారి నాయకుడు డాక్టర్ రాడిచ్‌కి నూటికి 98 ఓట్లు ఇవ్వటమొక్కటే నిదర్శనం

రాడిచ్ గొప్ప విప్లవకారుడు. అతని ప్రబోధం ప్రపంచంలోని రైతులకందరికీ ఒక హెచ్చరికలాంటిది-సందేశంలాంటిది. "మానవులారా ! అజ్ఞానులై ప్రవర్తించకండి. మీకు ఒక చరిత్రలేదు. ఆ చరిత్ర రాజులది, సామంతులది, మీ యజమానులది. మీ తాత ముత్తాతల యమ యాతనలనుగూర్చి మాత్రమే చెప్పగలదు కానీ కీర్తి ప్రతిష్టలను గూర్చి గాదు. గతంలో మీకేమీలేదు. మీది భవిష్యత్తే," (*లివింగ్ స్పేస్ 196*)

ప్రజాస్వామిక రైతాంగ పార్టీలు పదేపదే ప్రభుత్వంచేత బహిష్కరించబడుతూ వచ్చాయి. అయినా వారు తమ ఉద్యమానికి విధేయులై నిలువగలిగారు. రాడిచ్ తరువాత డాక్టర్ మాజెక్ నాయకుడయ్యాడు. అతడుకూడా రైతుల విశ్వాసాన్ని ఎక్కువగా చూరగొన్నారు. "రైతుల్ని వ్యవస్థీకరించడం కార్మికుల్ని సంఘటిత పర్చడంకంటే కష్టం. ఒకసారి వారు సంఘటిత పడితే కార్మికుల కంటే శాంతియుత పోరాటం జరుపడంలో హెచ్చు సామర్థ్యాలను కలిగి వుంటారు. 1938 డిసెంబరులో

జరిగిన బహిరంగ ఓటింగ్ విధానం గల ఎన్నిక తరువాత డాక్టర్ మాచెక్ క్రోట్సు యొక్క దాదాపు అన్ని ఓట్లను నూటికి 95 వంతులు సంపాదించాడని యుగోస్లావ్ ప్రభుత్వం ఒప్పుకోవాల్సి వచ్చింది. ప్రత్యర్థి అయిన నియంతకు వ్యతిరేకంగా ప్రతి పక్షంలో వుండి బహిరంగ ఓటింగ్ ద్వారా నూటికి 95 వంతుల ఓట్లను తెచ్చుకోవడానికి స్టాలిన్-హిట్లర్ ముస్సోలినీలకు కలలోనైనా సాధ్యం కాదు." అని ఎ.యం. ప్రిబిచ్‌విచ్ అన్నాడు (పే. 288 లివింగ్ స్పేస్)

రెండవ ప్రపంచ సంగ్రామ కాలంలో రైతాంగ ఉద్యమం అజ్ఞాతంలోనికి వెళ్ళింది. రైతులు వారి దృక్పదంలో సామ్యవాదులయ్యారు. వారు మిత్రరాజ్యాలతో కలయిక జెందారు. వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎడతెగని తిరుగుబాట్లు సాగించే సంప్రదాయాన్ని కొన సాగించారు, ఈ దినం వారు సమాజంలో ఆర్థిక రాజకీయాధికారాలను సంపాదించ నున్నట్లు అగుపడుతున్నారు.

ఇటీవల పరిస్థితి :

కమ్యూనిస్టయిన మార్షల్ టిటో పరిపాలన క్రింద కొచ్చిన ఈ దేశం సహజంగా తీవ్రమైన వ్యవసాయ సంస్కరణలకు దారి తీసింది. దున్నే వారిదే భూమి అనేదే దాని నినాదం. బ్యాంకర్లు, మతగురువులు, వ్యాపారులు అనుభవిస్తున్న పెద్ద ఎస్టేట్లతోపాటు, ఎచ్చైతే యజమానులు భూమిని స్వంతగా సాగుచేయరో అచ్చెల్లా 50 నుండి 80 ఎకరాల వరకు లేక 110 ఎకరాలకు పైగా వున్న పంట భూములుగల ఎస్టేట్లన్ను లాగివేయబడినాయి. మతసంస్థలన్నీ వాటి నిర్వాహణ నిమిత్తం, లేక దానధర్మాధికాలకు, 12 ఎకరాల వరకు; అవి ప్రత్యేక చరిత్ర ప్రసిద్ధమైన పైతే 50 ఎకరాల వరకు అట్టి పెట్టుకోవచ్చు. అలాటి భూములు పరాధీనం గాకుండా చేయబడినవి. రైతులు గనుక కోరినట్లయితే భూమి సహకార సంస్థలకి ఇవ్వడం ద్వారా అవి ప్రోత్సహించబడినవి.

కమ్యూనిస్టునియంతఅయినమార్షల్ టిటోను, రైతులకనుకూలంగా అతడు తిరిగినందుకు, కొత్తగా ఏర్పడిన అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ

(అప్పుడు కొమిన్‌ఫారం—ఇప్పుడు కొమిన్‌టరన్) ఎలానిందించించో అది కొంచెం గమనార్హ విషయం. వారి రైతాంగ వ్యతిరేక విద్వేషాలకు అనుగుణ్యంగానే కొమిన్‌ఫారంలోని కమ్యూనిస్టులు టిటో రైతుల ఎడల చూపిన సహనాన్ని ప్రేమను దూషించారు. అతడు రైతులకు భూముల మీదనున్న ప్రేమను ప్రోత్సహించి, రైతుస్వామ్యాన్ని రద్దుజేయడంలో చాల తక్కువ ఆసక్తిని చూపాడని విమర్శించారు. టిటో యుగోస్లావ్ రైతుల ప్రేమలో, వారి జాతీయతలో, రక్షణ కల్పించుకున్నాడు గనుకనే అతడింత వరకు కొమిన్‌ఫారంను ఎదిరించగలిగాడు. రైతులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఎలాటి బెదరింపును చూపుతున్నారో, సోవియట్ అంతర్జాతీయ ఆధిపత్యానికి నిష్కల్మషుడైన ఏదేశ భక్తుడైనా విధేయుడై వుండటం ఎంత కష్టమో ఇది తెల్పుతుంది.

అతని రైతాంగ పక్షపాత విధానాలకు వ్యతిరేకంగా కొమిన్‌ఫారంచేసే అవినీతికరమైన ప్రచారానికి టిటో ఆగ్రహుడై, తప్పుడు విధానాలతో, విద్రోహ పద్ధతులతో మహాకార్యాలు ఎన్నడూ సాధించబడవని 1949 లో యిచ్చిన నూతన సంవత్సర సందేశంలో ఉద్ఘాటించవలసి వచ్చింది. "మార్క్సిస్టు లెనినిజం గురించి ఒక సామ్యవాద దేశంపైన మరొక సామ్యవాద దేశం అసత్యాలను, అపనిందలను, ఆర్థిక రాజకీయ నిర్బంధాలను ఉపయోగింపరాదు. కానీ దీనినే తూ.చ. తప్పకుండా కొమిన్‌ఫారం దేశాలు చేస్తున్నవి" అని అతని నౌకా శాఖ మంత్రి ఆరోపించాడు.

రుమేనియా :

రుమేనియాలో కూడా రైతులు విప్లవకారులుగానే ఉండినారు. వారు బల్గేరియా యుగోస్లావియా రైతులకంటే కొంత అదృష్టవంతులు. 1907 లో వచ్చిన ఆ మహా రైతాంగ విప్లవంలో రైతు బృందాలు తుపాకులు, గొడ్డళ్లు, ఈటెలు తీసుకుని భూస్వాముల ఎస్టేట్లను పంచిపెట్టమని కోరుతూ దేశమంతటా తిరిగారు. కానీ వారు కూడ ఓడించబడి క్రూరంగా చిత్రవధ చేయబడినారు. ఇటీవలి యుద్ధం తరువాత చాలమంది

భూస్వాములల్ని వారు తీసివేయగలిగారు. భూస్వాములలో చాల భాగం రైతాంగానికి పంచిపెట్టేట్లు ప్రభుత్వంమీద వత్తిడి తెచ్చారు. ఒకసారి నాయకుడైన 'స్టాంబోలిస్కి' ప్రధాని అయ్యాడు. అతడు గ్రామీణ పాఠశాలలను, గ్రామీణ రవాణ సౌకర్యాలను, సహకార ఋణ బ్యాంకులను స్థాపించటానికి ప్రయత్నించాడు. కానీ దురదృష్టవశాత్తు అతడు చంపివేయబడినాడు. అతని సహచరులు చాలమంది చిత్రవధ చేయబడినారు. అప్పుడు జరిగిన అంతర్యుద్ధంలో అతని పార్టీ బహిష్కరింపబడింది. ఈ తిరుగుబాటు ఫలితంగా 20000 ల మంది రైతులు తమ ఉద్యమాన్ని బలపర్చటానికై ప్రాణాల్ని అర్పించారు. రెండవ ప్రపంచ యుద్ధం ప్రస్తుతం ముగిసిపోయింది గనుక వారి నాయకుడైన 'డాక్టర్ మెనియా' అణచివేయబడినాడు. రైతు సంస్థలు, రైతు పార్టీ బహిష్కరింపబడినవి.

బల్గేరియా :

బల్గేరియా లో కూడ వారి యజమానులకు వ్యతిరేకంగా రైతులు నిరంతర తిరుగుబాటు చేస్తూవచ్చారు. ఇతర బాల్కన్ రాజ్యాలలో లాగే ప్రభుత్వమనే బలీయమైన శక్తివలన వారు పదేపదే అణచివేయబడినారు. ఇటీవల యుద్ధం తరువాత ఒక్కసారి మాత్రమే రైతుల చేత బలపర్చబడుతున్న మితవాద మంత్రివర్గం భూస్వాముల ఎస్టేట్లను పగుల గొట్టి వాటిని రైతులకు పంచిపెట్టటానికి ప్రయత్నించింది. కానీ ఆ మంత్రివర్గం కొద్దికాలంలోనె వెలసిన కమ్యూనిస్టు మంత్రివర్గం చేత పడగొట్టబడింది. కమ్యూనిస్టు ప్రభుత్వం భూమిని సమాజపరంచేయాలనే తప్పుడు ఉద్దేశంతో ముందు వారు చేసిన భూపంపిణీ విధానాలను రద్దు చేశారు. కానీ ఏదైనా చేసేలోపుగానే అది కూడా పడగొట్టబడింది. దాని ఫలితంగా రైతులు భూసామ్యవ్యవస్థ క్రింద నలిగి పోవలసివచ్చింది. రెండో ప్రపంచయుద్ధానంతంలో రైతులలో సంభవించిన సాంఘిక విప్లవ వివరాలను తెల్సుకొనడానికి ఇంకాకొన్ని దినాలు పోవాలి. కానీ ఇప్పుడు పూర్తిగా బల్గేరియా కమ్యూనిస్టు పార్టీ వశమైపోయింది. బల్గేరియా రైతులు రష్యన్ రైతుల కన్నా భిన్నంగా చూడబడగలరని ఎవరన గలరు ?

హంగరీ :

15 వ శతాబ్దంలో హంగరీ రైతులు వారిదోపిడీ దార్లకు వ్యతిరేకంగా ఎలా పోరాటం జరిపారో ఆ చరిత్రను గూర్చిన కొన్ని వివరాలు మాత్రమే ఇవ్వగలం. ఆ పోరాటంలో 73 వలస గ్రామాలు 45 సాయుధ ప్రత్యేక పోలీసు దళ సహాయంతో నాశనం చేయబడినవి. వారు అనామ ధేయులుగా చూడటం ఎలన వేలకొలది రైతులు నాశనం చేయబడినారు. ఆ పోరాటంలో అనుభవింపబడిన బైబిల్ విప్లవ కరపత్రను నిర్వహించింది. దాని మూలంగా దేవుడు మనల్ని బానిసలుగా ఉండమని కోరలేదు. క్రీస్తుమన కోసరమే ఉన్నాడు. అతని సాధారణ సంభాషణలో ఒక మహాశక్తి ఉద్భవించింది. అనికను గొన్నారు. ఒకా నొక గ్రామానికి మేయర్ గావున్న జేలాస్ అనే రైతు ఎదురు తిరిగి చాల మందిని తనతో చేర్చుకున్నాడు, హంగరీ అంతటా అతడు దెబ్బకొట్టగలిగాడు. మరొక గ్రామ మేయరైన 'మాటన్' అసంఖ్యాక బానిసలని తోడు చేసుకుని సామంతుల్ని చంపివేశాడు. "స్థానిక తిరుగుబాట్లు దేశమంతటావ్యాపించినవి. రైతులు తమరాయబారులుగా అనుదుగురు బానిసల్ని పంపారు. "మాచిన్న హక్కును కూడ ప్రభువులు తమకాల రాచివేశారు. మా మీద భరింపరాని బరువుల్ని ఎక్కించారు..... మేము మీతో పరస్పర మైన చర్చలు జరిపిన తరువాత మీబంధనాలన్నింటినీ విచ్ఛేదంచేయటానికే మేం చేరుకున్నాం కానీ అందులో ఒక ప్రతినిధి మాత్రమే తిరిగివచ్చాడు అతడు ప్రభువుల జవాబుగా వారు తరిగిన మిగిలిన నలుగురి తలలను తీసుకువచ్చాడు." (ఇన్ది డార్క్ట్లు హంగరీ పే. 42-3) తరువాత మేమందరంగూడ ఒక్కటిగా లేచాం. 1437 లో బుడాయినా నాయక త్యాన మేమొక ఘనవిజయాన్ని సాధించాం..... మాప్రతినిధులు ప్రభువులు సంధిపత్రాలమీద సంతకాలు జేశారు. దురదృష్టవశాత్తు రైతులు ఆ విజయపు లాభాన్ని పూర్తిగా అనుభవించలేదు.అందు వలన ప్రభువులు ఆ సంధిని భగ్నంచేసి రైతులకు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రారంభించారు. రైతులు చాల శక్తివంతంగా వున్నారు. ప్రభువులుకూడా అంతకంటే బలంగా వున్నారు. మేం 'ఎపతీ' వద్ద ఒక కొత్త సంధిని చేసుకున్నాం. మేం కోరినచోటికి వెళ్ళడమే ఈ సంధివల్ల

మేం సాధించుకున్న ఒకే ఒక హక్కు." కానీ ఈ సంధికి ప్రభువుల దృఢమైన ఆమోదాన్ని స్థిరపర్చుకోవడానికి రైతులు 'సిజ్ మెండ్' సార్వభౌముని అనుమతినికోరారు. కానీ ప్రభువులు పోరాటాన్ని ఆరంభించారు. ఆ పోరాటంలో పట్టుబడిన బానిసల కుడిచేతులు తరిగి వారిని ఇండ్లకు పంపారు. ఆ తరువాత ప్రభువులు మతకర్తలు శాక్సనులు దిక్కులేని రైతులతో సంధిచేసుకున్నారు. ప్రభువులమధ్య అంతర్వర్ణ సంబంధాలేర్పడినవి.

మిష్టర్ పాలొగ్జి హార్వాత్, 1514 వరకు డోజా ప్రభువులకు వ్యతిరేకంగా రైతులు సాగించిన మహా పోరాటాన్ని గురించిన వివరాలనిస్తున్నాడు. అతని ఉపన్యాసంలోని కొన్ని భాగాలను ఇవ్వడంలో మనం సంతృప్తి చెందుదాం. "బానిసత్వం సహజంకానేరదు. అది ప్రజలపైకి తనంవల్లనే ఏర్పడింది...హంగేరియన్ ప్రభువులు నిమ్మల్ని సహచర పౌరులుగా చూడక బానిసలుగా చూస్తున్నారు...మనం వారికి పంటలు పండించి ఇస్తున్నాం. పశువులను మేపుతున్నాం..... ద్రాక్ష తోటలను పెంచుతున్నాం...వారి బట్టల్ని యిస్తున్నాం.....మీరు బానిసత్వాన్ని, దురవస్థను మాత్రమే పొందుతున్నారు. ఒక ప్రభువు పుడితే, అతడి పెండ్లి అయితే, అతడు ఇండ్లు గడితే, అతడు చస్తే మీరు బలవంతంగా కానుకలు, మోయినులు యివ్వవలసి వస్తుంది.....ఎంతకాలం మన మీ అకృత్యాలకు గురికాగలం?"

అతడు రైతు రాజని పిలువబడి నాడంటే ఆశ్చర్యం లేదు. అతనికి లక్ష ఇరవై వేలమంది సాయుధులైన సుశిక్షిత అనుచరులున్నారు. కానీ విధివశాత్తు అతడు కడకు ఓడిపోయాడు. మొదట లతడు ఒక కాలుతున్న ఇనుప కిరీటం నెత్తిమీద పెట్టి అలంకరింప బడ్డాడు. తరువాత బ్రతికి వుండగానే ఒక ఇనుప యంత్రానికి బంధింపబడి ముక్కలు ముక్కలుగా చీల్చి వేయబడ్డాడు. కడకు అతని శరీరం నాలుగు భాగాలుగా తెగగొట్టబడి ఉమ్మిలో విసరి వేయబడింది. దేశంలో 70 వేల మంది రైతులు ఎన్నో క్రూర పద్ధతుల్లో చంపివేయబడ్డారు. ప్రభువులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయటం ఎంత మహాపాపమౌతుందో చూపేందుకు వీలుగా,

భూస్వాములకు రైతుల్ని ఆ చంద్రార్కం బానిసల్నిచేసే ఒక ప్రత్యేక విద్వేష పూరిత శాసనం, ప్రవేశ పెట్టబడింది. (పే. 47–48)

మేజయార్, రైతు నాయకుడైనా డోజా మరొక అధికార పత్రాన్ననుసరించి, కాలుతున్న ఒక రాజ దండాన్ని పట్టుకునేట్లు చేయ బడ్డాడు. మండుతున్న ఒక లోహపు సింహాసనం మీద కూర్చో పెట్ట బడ్డాడు. మహిషాకారంలో వున్న మండుతున్న ఇనుప కిరీటాన్ని రైతు రాజు కర్పించమని హేళన చేస్తూ అతని శిరస్సు మీద పెట్టారు. వారి రాక్షస సత్వమంతటితో ఆగలేదు. అతని సహచరులలో 9 మందిని దినాలతరబడి కూడు నీళ్ళు లేకుండా బాధపెట్టారు. డోజా శవం కుళ్ళి వాసన వస్తుంటే చుట్టూవిచ్చు కత్తులు పుచ్చుకుని దాన్ని తినమని వారిని నిర్బంధ పెట్టారు. మెజారస్ డోజా సేనానిని ప్రభువులు వికటాట్ట హాసం చేస్తుండగా ఉమ్మి బాండిలో పెట్టివేపించారు.

రైతాంగాన్ని అంతకాలం వేదరికంలో పెట్టి వుంచిన భూస్వామ్య విధానాన్నుండి హంగరీ కడకు స్వాతంత్ర్యాన్ని పొందగలిగింది. యుద్ధా నంతరం ప్రభుత్వం నూటయాభై ఎకరాలకు పైనున్న చర్చి మొదలైన రైతాంగేతర ఆస్థులను లాగివేసింది. 1500 ఎకరాలకుపైగా వున్న వ్యక్తుల ఎస్టేట్లను నష్టపరిహారమివ్వకుండా తీసివేసింది. ఆ విధంగా సంపా దించబడిన 58 లక్షల యకరాలు 7 లక్షల కూలీల వేద రైతుల కుటుం బాలకు, ప్రతి కుటుంబానికి సగటున 7.5 ఎకరాలు వచ్చునట్లు పంపకం చేయబడింది. వేద రైతులకు సాయం చేయటానికి సహకార సంస్థలు ప్రారంభింపబడినవి.

యుద్ధపు మధ్యకాలం :

రూసో జర్మన్ ఆస్ట్రో హంగేరియన్ సామ్రాజ్యాలు ఎప్పుడు ధ్వంసం చేయబడినాయో, అప్పుడు బాల్కన్ రైతులు అవకాశాన్ని శర వేగంగా ఉపయోగించుకుని ఆ సామ్రాజ్యాలు కూలిపోవడానికి వారెల్సు సంధి అమలుపర్చటానికి మధ్యనున్న అమూల్యమైన కాలంలో భూస్వామ్య విధానాన్ని నాశనం చేయటానికి ప్రయత్నించారు. ఇంతకు

ముందే తయారయ్యారేమోనన్నట్లు బహిరంగంగా వారు ముందుకు దూకారు. చాల మంది భూస్వాములిన్ని తరిమివేశారు. ప్రభుత్వపు కుటిల శక్తులచేత జటిలమైన మద్దత్తు పొందుతూ వచ్చిన వారి హక్కులు - అవకాశాలు రద్దయిపోయాయని ప్రకటించారు. భూములిన్ని పంచుకున్నారు. ఆ నూతన వ్యవస్థను నడుపటానికి పౌర రక్షణ దళాల్ని స్థాపించుకున్నారు. క్రొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలకు తామింతకు ముందు సాధించుకున్న వాటిని నివేదించారు.

ప్రశాంతంగా కనుపడుతున్న నిర్భయకరమైన గ్రామీణ రాజకీయ వాతావరణంలో, ప్రాథమిక చర్యల విధానాలలో, ప్రాథమిక అవసరాలలో నిర్మాణయుతమైన స్వరూపాల్ని ధరించగల రైతుల హృదయాలలో ఒక అస్పష్టమైన, అభాషితమైన, అవ్యవస్థీకరణమైన సద్యోత్పన్న విప్లవ కల్లోలం, నిరంతరం పెంపొందుతూ ఉద్భతంతో కొనసాగుతూనే వున్నదనడాన్ని ఇది ఋజువు చేస్తుంది. దురదృష్టవశాత్తు రాజకీయ ఆశయాలను, లక్ష్యాలను రూపొందించి ప్రచారం చేయగల శక్తి సమన్వితమైన, చైతన్యవంతమైన, విప్లవాత్మకమైన, ఏకమైన జాతీయ సంస్థచేత, లావా సదృశ విప్లవాత్మక ఉరవడిని గానీ, కల్లోలాన్ని గానీ బలపరచబడక పోవడంచేత, ఒక దారిలో పెట్టబడకపోవడంచేత తటాలున ఉద్భవించిన రైతాంగ ఉద్యమాలు, స్థిరమైన ఘనమైన జాతీయ విప్లవాలకు దారితీయలేకపోయినవి. వేల సంవత్సరాల నుండి వారి సంపదలను దోపిడీ చేస్తున్న వారిని అణచిపెట్టివుంచిన ప్రభుత్వాధికారాన్ని రైతులు స్వాధీనం చేసుకోలేకపోయారు.

ఉద్యమంలోని ఈ ప్రాథమిక లోపంవలననే సామ్రాజ్యవాద భూస్వామ్య ప్రభుత్వం కూలిపోయిన ఆ మధ్యకాలంలో కలిగించబడిన మహదవకాశాలను బాల్కన్ రైతులు పోగొట్టుకున్నారు. వారి అసంసిద్ధతకు ధన్యవాదాలు. స్థానిక కమ్యూనిస్టులు ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పటికీ వారి రైతాంగ వ్యతిరేక రాజకీయాల వల్ల వారు రైతుల తోటి సమర్థమైన, శక్తివంతమైన ఐక్యతను సాధించలేకపోయారు. అందు

వల్ల రైతులు, కార్మికులు కూడ ఆ గొప్ప అవకాశాన్ని జారవిడుచుకున్నారు.

ఒక సెర్బియన్ కథనం

రెండవ ప్రపంచ సంగ్రామానికిముందు సెరిబియన్ అయిన యం. ప్రిబిచ్‌విచ్ లివింగ్ స్పేస్ అనే తన పుస్తకంలో యూరప్ రైతాంగంయొక్క సమస్యను గూర్చి చాల బాగా వాదించాడు. క్రింద కొన్ని పేరాలు యథాతథంగా ఇవ్వటానికి అర్హమైనవి.

"చిన్న పెట్టుబడి పెద్ద పెట్టుబడిని పెంచుతుంది అని మార్క్స్ అభిప్రాయపడ్డాడు. అందువల్ల చిన్న రైతు కూడ భూమి అనే ప్రత్యేకమైన ఆస్థి కలిగివున్నాడు గనుక రైతు చిన్న పెట్టుబడిదారేనని రైతు అనుకున్నాడు. అయినప్పటికీ ప్రత్యేక వ్యక్తి యాజమాన్యాన్ని గూర్చి పెట్టుబడిదారు అభిప్రాయానికి విరుద్ధమైన అభిప్రాయాన్ని రైతు కలిగివున్నాడు. ఇతరులను నాశనంచేసి అయినా ఇష్టమొచ్చినంత సంపదను చేకూర్చుకోవడానికి ప్రతివానికీ హక్కు వున్నదని పెట్టుబడిదారు నమ్ముతాడు. ప్రతి రైతు అతనికి కావలసినదానికంటే పెచ్చు కోరడు. ప్రతి వారికీ ప్రత్యేక ఆస్థి అనేదానినే రైతు విశ్వసిస్తున్నాడు."

"పట్టణ మార్కెట్టులో కార్యాలయంలో రైతు వినమ్రుడుగా, పిరికివాడుగా కనుపడవచ్చు. అతని పొలంలో అతడ్ని చూడు. అచట అతడొక సామ్రాట్‌లాగ ప్రవర్తిస్తాడు."

"అతని భూమిమీద మానవుని సహజ తత్వాలలో ఒకటైన బలీయమైన అధికార పరిజ్ఞానాన్ని రైతు చూపెడుతుంటాడు. ఇతర విధాల అతనికి అవకాశాలు లేకపోతె లేకపోనీ, అచట మాత్రం అతడు తన వ్యక్తిత్వాన్ని పూర్తిగా ప్రదర్శిస్తాడు."

"ఎక్కువ ఆకాంక్షతో ప్రేమింపదగ్గది భూమికంటే మరొకటిలేదు. దేశభక్తి, ఇంటిమీద మనసు, స్వస్థల ప్రేమ మొదలైనవన్నీగూడ భూమిని గూర్చి కలిగే ప్రాధమిక భావాలనుండే పుడుతున్నవి."

"మానవ సమాజానికి సగం ఆవలనున్నట్టి అనాగరిక, సాంఘిక ఆచారాల మొరటుతనాన్ని నాగరిక దేశాల బాధలన్నిటినీ పెనవేస్తున్నట్టి ఒక అనాగరికుల ప్రత్యేక వర్గం రైతాంగమని చెప్పే మార్క్సు దృక్పథాన్ని గట్టిగా ప్రిబిచ్‌విచ్ అసహ్యించుకుంటున్నాడంటే అందులో ఆశ్చర్యం లేదు.

కమ్యూనిస్టులు పట్టణాల పరిశ్రమల బిడ్డలే గాని గ్రామాల వ్యవసాయాల బిడ్డలు కారు గనుకనే వారు రైతుల సహకార సంస్థల పట్ల వైమనస్యం చెందివున్నారని అతడు చెబుతాడు. ఒకసారి వారి సహకార సంస్థను పోగొట్టుకుంటే మరలా వాటిని అతడు పొందలేడు అనేదే పట్టణాలవారితో రైతులు వ్యాపారం చేయడంలో పూర్తి అసహాయులు గావటానికి ప్రధాన కారణాలలో ఒకటి. అతనికి ఆ క్రొత్త సాముదాయక సంస్థలను ఏర్పాటుచేసి యివ్వడం ద్వారా, ఆధునిక మార్కెట్ ఆర్థిక విధానానికి రైతు జీవితాన్ని సమన్వయం జేయటానికి వీలుగా రైతు పార్టీ సహకార సంస్థలతో ఈ అగడ్తను పూడ్చాలి. భారత సమిష్టి కుటుంబంలాంటి ప్రాచీన 'జాదృగా'లోని సాముదాయక కార్యక్రమ జీవితాలను జ్ఞప్తివుంచుకోవడం వలన బాల్కన్ రైతుచేత సహకారోద్యమం చాల ఆసక్తితో ఒప్పుకోబడింది.

"ఈ వయోపరిమితి లేని ప్రపంచంలో చాల కాలం నుండి వున్న అన్ని నాగరిక దేశాలకు ఉయ్యాలలాంటి ఈ వర్గం ఇక్కడ అక్కడ కొన్ని సెకండ్ల కాలం తప్పితే ఎప్పుడూ రాజకీయాధికారాన్ని నిర్వహించి ఉండలేదు" అని ప్రిబిచ్‌విచ్ ఫిర్యాదు చేశాడు.

కానీ "ఈ వర్గం వినాశనం పొందని విధానంలో ఏదో ఒక మహత్తర శక్తి వున్నది.....పట్టణాలులేకుండా గ్రామాలు వున్నాయి. కానీ గ్రామంలేకుండా ఏ పట్టణం కూడ లేదు. ఫ్యాక్టరీ లేకుండా నీవు నివసించవచ్చు. కానీ పొలాలులేకుండా నీవు నివసించ లేవు"

కానీ "ఎల్లపుడూ ప్రభువో, బూర్జువాలో, కార్మికులో అలాటి రైతాంగేతర ముఠాలే ప్రభుత్వాన్ని పరిపాలించాయి"

రష్యాని గూర్చి చెబుతూ "రైతు యొక్క పరిపాలకుడుగా లేక బోధకుడుగా భూస్వామికి బదులు కార్మికుడు వచ్చాడు. ప్రభుత్వ వ్యవహారాలలో రష్యన్ రైతాంగానికి మంచి ప్రాబల్యం ఉన్నదని పదహారణాల కమ్యూనిస్టు కూడా చెప్పలేడు"

కానీ ప్రస్తుతం పెచ్చునాగరికత గల యూరోపియన్ ప్రజాస్వామిక దేశాలలో, ఎక్కడో కొన్నిచోట్లతప్ప ఎక్కడ రైతులు వారికి అర్హమైన పూర్తిపరిపాలనా భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నారు?

"బలీయమైన తన మార్క్సిస్టు పార్టీల ద్వారా కార్మిక సంస్థల ద్వారా—పెట్టుబడిదారీతత్వం కలిగినాడని అనబడే ప్రెంచి రైతుల కంటే, ఈ పెట్టుబడీదారి (ప్రస్తుత సామ్యవాద) ప్రభుత్వం మీద ప్రెంచి కార్మికుడు ఎక్కువ ప్రాబల్యాన్ని కలిగివున్నాడు. మా కాలంలో వ్యవసాయం కంటే పరిశ్రమలే రాజకీయాధికార దృష్ట్యా బాగ వ్యవస్థీకరింపబడి ఉన్నవి గనుక ఈ విపరీతం కలిగింది."

"అన్ని వర్గాలకంటే రైతే పెచ్చుగా నిరాయుధుడై వున్నాడు. అందువలన అతడు వర్గ పోరాటంలో ఓడిపోతున్నాడు"

"అతడిప్పుడైనా విజయం పొందాలంటే ప్రభుత్వాధికారాన్ని గురించి అతనికున్న దృక్పథాన్ని పునఃపరిశీలన చేసుకోవాలి. నీకు ప్రభుత్వం రావాలని గుర్తించే సరికి, సమస్యలరీత్యా పోరాటం జరుపవలసినా, ప్రభుత్వాన్ని ఎవరు నడుపవలసివున్నదనేది తెల్సుకునే సరికి, చరిత్ర వేరువిధంగా ఉంటుంది"

"బాల్కన్ రైతుల మీద ఆధారపడి రెండు ప్రధానమైన సాంఘిక మతాలు బ్రతుకుతున్నవి. అల్పసంఖ్యాక పారిశ్రామిక వర్గం; వ్యక్తిగత పరిశ్రమలు ఈ రెండే అవి. అతని ఆదాయంలో నూటికి 35 నుండి 45 వరకు పన్నుల నిమిత్తం, 20 వంతులు స్థానిక పరిశ్రమల రుణ నిమిత్తం, దిగుమతి పన్నుల క్రింద మరికొంత నిర్ణయింపరాని శాతం, ప్రభుత్వం

చేత కంట్రోలు చేయబడిపోగా అతని జీవితావసరాలకు ఇవ్వబడుతున్న పెచ్చు ధరలకు సరిపోతుందని అంచనాలు వేయబడినవి.

"రైతుల్ని దోపిడీ జేయటంలో పట్టణం ప్రాచీన భూస్వాముల కోటలను బోలిన స్థానాన్ని ఆక్రమించింది.....ఈ దినాలలో నిజమైన సాంఘిక విభజన పట్టణ–గ్రామాల మధ్యనే వున్నది" ఈ రోజు రైతు "పట్టణ మార్కెట్టుకోసరమే ఉత్పత్తి చేయవలసివుంది. ఏదైతే అందు బాటో దానికే అమ్మవలసివుంది. దానినుండే అతనికి కావలసినది కొన వలసివస్తుంది. పట్టణంలో రైతును దోపిడీచేసే విధానాలు చాలరకాలుగా వున్నయ్. పట్టణంలో అమ్మే హక్కుకోసరం చెల్లించే పన్నే అందులో సర్వ సాధారణమైంది—ప్రాచీన భూస్వామ్య విధానంలోని సిస్తుకు పెట్టుబడీదారి అనువాదమే ఇది"

"బెగ్గ్సను (టర్కీలను) తొలగించుకున్నాం. కానీ వారికంటే క్రూరజాతి అయిన వర్తకుల క్రింద పడిపోయాం" అని రైతు ఇలా ఫిర్యాదు చేశాడు.

ప్రపంచంలో వున్న అన్ని పట్టణాలను ఏదో ఒకదినం దున్నివేయాలనె ఉద్దేశాన్ని బాల్కన్ రైతు కలగి వున్నాడు.

ప్రిబిచ్‌విచ్ పట్టణాలకు వర్తకులకు వ్యతిరేకమైన నినాదాలిచ్చాడు. అవి ఒక విధమైన నినాదాలే! రైతులు రాజకీయాధికారాన్ని స్వాధీనం చేసుకోవాలనేదే అతని నిర్మాణయుతమైన నాయకత్వపు వాంఛ. ఆ లక్ష్య సాధనకే సహకార రైతాంగ రాజకీయ పార్టీని వ్యవస్థను అతడు సిఫార్సు చేస్తున్నాడు. కానీ కమ్యూనిస్టులు అన్ని రైతు సంస్థల్ని బహిష్కరించి వేశారు. అతడు ప్రజాస్వామ్యంలో వున్న నమ్మకాన్ని కోల్పోయాడు.

గ్రీన్ ఇంటర్ నేషనల్ :

ఈ లోపాన్ని, దాని నివారించుకోవలసిన అవసరాన్ని తెల్సుకున్నారు గనుక ఆయాదేశాల రైతు పార్టీలన్నింటినీ ఐక్యం జేయడానికి

వీలుగా రైతు నాయకులందరూకలసి గ్రీన్ ఇంటర్ నేషనల్ స్థాపించారు. ఏవిధంగా అంతర్జాతీయ ట్రేడ్ యూనియన్ సమ్మేళనం, మూడవ ఇంటర్నేషనల్ కార్మికులను సేవిస్తున్నవో అలాగే ఇది రైతాంగానికి సేవచేయాలని భావించబడింది. కానీ అది ఒక రాజకీయ శక్తిగా రూపొందలేదు. అయినా బాల్కన్ రైతులు వారి విప్లవాత్మక ఆర్థిక రాజకీయ కార్యక్రమం వంకకు దారి తీస్తున్నారని ఈ ప్రయత్నం తెలియ జేస్తుంది. వారు ఎప్పుడో అకస్మాత్తుగా జరిగే తిరుగుబాట్లతో సంతృప్తి పడదల్చుకోలేదు. క్రమబద్ధమైన రాజకీయ చర్యల అవసరాన్ని వారు గుర్తించారు. వారు తమను రాజకీయ రైతాంగ పార్టీలుగా వ్యవస్థీకరించుకున్నారు. అనేక శాసన సభలలో రైతులకు మెజారిటీని సాధించటంలో యూరప్ మొత్తానికి మార్గదర్శకులయ్యారు. వారు తమ నిర్మాణ కార్యక్రమాన్ని పెంపొందించుకోసాగారు. "వారి దేశాల ప్రభుత్వాలలో వారి కర్తామైన ప్రాబల్యాన్ని స్థానాన్ని సాధించాలిన అవసరాన్ని గుర్తించారు" (అగ్రేరియన్ ప్రోబ్లమ్స్, ఫ్రంది బాల్టిక్ టు ది ఏజియన్ పే. 23)

'సోవియట్', కమ్యూనిస్టు ప్రభుత్వ స్వరూపమైతే 'కార్పోరేషన్' ఫాసిస్టు ప్రభుత్వ స్వరూపమైతే 'కో-ఆపరేటివ్' భవిష్యత్ రైతాంగ స్వరూప మౌతుంది. మొత్తం ప్రాంతానికి రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించటానికి సహకార గ్రామీణ ప్రజాస్వామికం ఒక సాధనమని ప్రచారం చేయబడింది.

"నిర్బంధంగా జాతీయం చేయడం ద్వారాగా, రైతుల సహకార సంఘాల మూలంగానే పెట్టుబడిదారుల్ని - దళారుల్ని — వ్యాపారుల్ని, ఋణదాతల్ని తీసివేయవలసి వుంటుంది. ప్రధానమైన పబ్లిక్ సర్వీసెస్ లోని ప్రభుత్వ కంట్రోలు—యాజమాన్యం స్థాపించ బడవలసి వుంటుంది. రాజకీయ ప్రజాస్వామ్యంతో పాటు సాంఘిక ప్రజాస్వామ్యం దీని నినాదాలు."

ఈ విధంగా వారు రైతు రాజ్యావ సరాన్ని గుర్తించారు. వారి సరిహద్దులకు చాల దగ్గరగా కార్మిక రాజ్యం వున్నందు వలన ఇది సహజ

మనే చెప్పాలి. పశ్చిమ యూరోపియన్ ఆర్థిక సామ్రాజ్య వాదానికి, ఆ గొప్ప ఆర్థిక మాంద్యం యొక్క కర్కార ప్రభావానికి ధన్యవాదాలు. అంతటితో ఆ రైతులు ప్రపంచ మార్కెట్ల మోసాన్ని గుర్తించటానికి ప్రారంభించారు. ప్రపంచ సంపదలో పట్టణాలకు గ్రామాలకు మధ్య జరుగుతున్న అసమత్వ పంపిణీ యొక్క దోషాలను వారు గుర్తించటానికి ప్రారంభించారు. కానీ పారిశ్రామిక-వ్యవసాయక ప్రజల మధ్య వున్న ఎడతెగని పోరాటాన్ని వారింత వరకు గుర్తించలేదు. అయితే, ఆ విధంగా రెండవ ప్రపంచ మహాసంగ్రామాంతంలో వారి మీద మోపబడనున్న క్రొత్త బాధ్యతల్ని స్వీకరించటానికై కావలసిన రాజకీయ - ఆర్థిక చైతన్యంతో బాల్కన్ రైతులు సన్నద్ధంకాసాగారు. వారు నిర్బంధంగా భూమిని జాతీయం చేసే పద్ధతికి వ్యతిరేకులు. వారి గ్రామీణ జీవితాన్ని రష్యా పరం జేయడం గూడ వారి కిష్టం లేదు. 1942 లో చాలమంది బాల్కన్ రైతాంగ నాయకులుచేత రచించబడి "రాయల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్ నేషనల్ ఎఫెయిర్స్" చేత ప్రకటించబడిన రైతాంగ కార్యక్రమాన్ని మనం పరిశీలించి నట్లయితే వారు వ్యవసాయాన్ని సహకారయుతం గావించి వారి దేశాల యుద్ధానంతర రాజ్యాలలో రైతును కేంద్ర శక్తిగా జేయడానికి ప్రయత్నించినట్లు తెలియగలదు.

1631 లో స్లావోక్ రైతాంగ నాయకుడైన జానోసెక్‌కు ఉరిశిక్ష విధించబడినా, మన్నింపు కోరడానికి నిరాకరించి, ప్రక్క-ఎముకల్లో గుండా బల్లెపు పోట్లు దిగితే — ఆ తదుపరి ఉరి తీయబడినాడనే విషయం, భూస్వామ్యంచేత యుగ యుగాల తరబడి రైతు ఒక సామాన్య మానవుని కంటే నీచంగా చూడబడినప్పటికీ — అతనిలోని రాజ సత్వం నాశనం చేయబడలేదనే సత్యాన్ని ఋజువుచేస్తుంది.

చాలకాలం నుండి యూరప్ రైతులు ముఖ్యంగా బాల్కన్ దేశాలవారు రాజకీయాధికారం కోసరం ప్రయత్నిస్తూ వుండినారు. కొందరు నాయకులు రాజులుగా నటించటం, కొందరు నాయకులు రైతుల చేతనే రాజులుగా పిలువబడటం, కొందరు నాయకులు వారి శత్రువులచేత కనీసం ఉరికంబాల మీద రాజులుగా చేయబడటం, దీనినే

ప్రతిబింబిస్తున్నది. రాజు కావాలని అనుకోవడం సహజంగా ఆలోచించే కోరికే అవుతుంది. ఇదే రైతులు రాజకీయాధికార అవసరాన్ని గుర్తించారని తెలుపుతుంది.

సోవియట్ రష్యా ఈ దేశాల మీద తన రాజకీయాధిపత్యాన్ని, ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం, స్థాపించచూచింది. అది తన కార్మిక నియంతృత్వ విధానాన్ని–మతాన్ని ఒప్పుకోమని బాల్కన్ రైతాంగాన్ని తరుముతుంది. గ్రీన్ ఇంటర్ నేషనల్ జండా క్రింద స్థానిక రైతు పార్టీలు వ్యవస్థీకరించుకునేట్లు, రాజకీయాధికారాన్ని సాధించేట్లు వారికి నిజంగా అది సహాయపడటం లేదు. మాకు తెల్సినంతవరకు రుమేనియా నాయకుడైన డాక్టర్ మెనియో రాజకీయాలనుండి విరమించబడేట్లు బలవంతంచేయబడి దేశంనుండి పరారై పోయేట్లు చేయబడ్డాడు. ఇతర రాజకీయనాయకుల పరిస్థితి ఏమైందో తెల్సుకోవడానికి మాకు వీలు కలిగించబడలేదు. రైతు సంస్థలు, పార్టీలు బహిష్కరించబడినవి. సోవియట్ ఆధిపత్యంలో రుమేనియా హంగరీ పోలిష్ రైతు పార్టీలకు చాల కష్టకాలం దాపురించింది. పోలిష్ ఉపప్రధానిగా రైతాంగ నాయకుడైన యం. స్టానిస్‌లా మైకలాజిక్ అయినప్పటికీ, సోవియట్ ప్రతిపాదిత పోలాండ్ తాత్కాలిక మంత్రివర్గం రైతుపార్టీకి వ్యతిరేకంగాజేసిన నేరాలను, హత్యాయుత దాడులను గూర్చి బ్రిటీష్ లేబర్ మంత్రి వర్గంలో విదేశాంగశాఖ కార్యదర్శి అయిన మిష్టర్ ఎర్నెస్ట్ బెవిన్ చక్కగా చెప్పాడు.

"చాల సందర్భాలలో పరిస్థితులు పోలిష్ రక్షణ పోలీస్‌ల దుష్కృత్యాన్ని వెల్లడిస్తున్నవి.....నిర్నిబంధ స్వేచ్ఛాయుత ఎన్నికలు త్వరగా జరగాలంటే పోలిష్ తాత్కాలిక ప్రభుత్వం ఈ నేరాలకు వెంటనే స్వస్తి చెప్పించడం విధాయకమని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ పోలీసు రాజ్యాలు అంతం గావాలని నే నెదురు జూస్తున్నాను." ఎచ్చటెచ్చటైతే శక్తివంతమైన రైతుపార్టీ లున్నవో ఆగ్నేయ రాజ్యాలకే అతడు సహజంగా అనువర్తించి మాట్లాడుతున్నాడు. యుద్ధంలో ఏ విధంగా చేశారో ఇప్పుడుగూడ ఆవిధంగానే రైతుపార్టీలన్నీ అజ్ఞాతానికి వెళ్ళి, రహస్య

కరపత్రాలు ప్రకటించి, వారి కార్యాలయాలమీద జరుపబడుతున్న దాడులను ఎదుర్కొని సోవియట్ నియంతృత్వ బానిసత్వాన్నుండి సంపూర్ణ విముక్తికోసం పాటుబడ్డారు. (ప్రైం. యు. యస్. ఎ. ఫిబ్రవరి 4,1964) సోవియట్ అధికారులచేత బెదరింపబడి మైకలాజిక్ కూడా తప్పించుకుని అమెరికాకు పోవలసివచ్చింది. ఆవిధంగా రైతులు తమ నాయకత్వాన్ని కోల్పోయారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ ఫలితాలు :

చాల దురదృష్టవశాత్తు రెండవ ప్రపంచ మహా సంగ్రామం ఆగ్నేయ ఆసియాలోని రైతు పార్టీలకు వినాశకరంగా పరిణమించింది. భయంకర మైన నాజీ యుద్ధం ఈ ప్రజల్ని జయించినపుడు రైతుపార్టీలు విభాగితమై పోయినవి. వారి మహానాయకులు చాలమంది చైతన్యరహితులుగా అయి పోయారు. లేక హిట్లరు పరిపాలనకు దాసోహమనైనా అన్నారు. అందువలన వారు వారి పార్టీలమీద వారికున్న నాయకత్వాలను కోల్పోయారు. ప్రతి ఘటనోద్యమంలో హృదయపూర్వకంగా ముందు కురికిన యువజన బృందాలమీద కూడ తమ ప్రాబల్యాన్ని కోల్పోయారు. ఈ ప్రతిఘటనోద్యమం సోవియట్ రష్యాచేత ఆయుధాలు యివ్వబడి ప్రోత్సహింపబడడం వలన స్థానిక కమ్యూనిస్టులు దానికి సహాయం జేయడం వలన యువజనులైన రైతు నాయకులు కమ్యూనిస్టు నాయకుల యెడల ఎక్కువ ఉత్సాహాన్ని కనబరుస్తూ రానురాను వారిపట్ల, పార్టీపట్ల మంచి సంబంధాలను పెంపొందించుకున్నారు. ఆ కారణంచేత, రష్యన్ సైన్యాలు ఈ దేశాలను జయించినపుడు, ద్వేషించబడుతున్న నాజీలను తరిమివేసినపుడు ప్రజల్ని విముక్తి పొందించినపుడు స్థానిక రైతులు ఒక మహా సందిగ్ధస్థితిలో పడిపోయారు. వారి సాంప్రదాయానుగుణ్యమైన మహానాయకులలో చాలమంది నాజీలతో కలయికవల్ల, లేక రహస్య పోలీస్ దళాలతో కలయికవల్ల అప్రతిష్ట పాలై పోయినందుచేత వారు వెనుకటి దళను మరలా పొందలేకపోయారు. ఫలితంగా అనేక దేశాలలో చిన్న రైతుపార్టీలు తలఎత్తినవి. చకోస్లావేకియాలోనున్న రైతులు మాత్రం పాతరైతాంగ సంస్థలను పార్టీలను తమ విజేతలకు చూపుతూనే

వున్నందున, రష్యా ఆధిపత్యంక్రింద వున్న క్రొత్తప్రభుత్వం, వైతు సంస్థలను పార్టీలను బహిష్కరించి వారి ఓట్లు ఇతర రాజకీయ పక్షాలమధ్య పంచబడేటట్లు వత్తిడి చేసింది. ఇది నిజంగా వైతులకు ఒక మహావిపత్తే. యుగొస్లావియావంటి దేశాలలో, ఎచ్చటైతే మార్షల్ టిటోలాంటి నవ వైతాంగ నాయకుడు అతి ప్రధాన ప్రతి ఘటనోద్యమ నాయకుడై వుండి కూడ కమ్యూనిస్టు అయ్యాడో—అచట వైతాంగోద్యమం తన వ్యక్తిత్వాన్ని కోల్పోయి కృత్రిమైన కమ్యూనిస్టు పార్టీచేత దాని రాజకీయ విధానంవల్ల క్రుంగివేయబడింది.

ఈ విధంగా ఆగ్నేయ యూరప్ అంతటా యుద్ధానికి ముందున్న వైతు ఉద్యమం ముందులాగ శక్తివంతంగా ఆత్మవిశ్వాసంతో పనిచేయడం లేదు. సెరిబియన్ చరిత్రకారుడైన యం. ప్రిబిచ్‌విచ్ వైతు ఉద్యమంలో తన విశ్వాసాన్ని కోల్పోయినాడు. ఇది నిజంగా ప్రధమశ్రేణికి సంబంధించిన విషాద ఘట్టం. సోషలిష్టులు వారి పట్టణాల పక్షపాతాన్ని విడువలేకపోవటం, పట్టణ మధ్య తరగతుల ఎడల—ఉద్యోగస్తుల మేధావుల ఎడల, కార్మికుల ఎడల, పక్షపాతాన్ని కలిగి ఉండడం వైతులయొక్క విప్లవాత్మక తత్వాన్ని శక్తిని వారి అవసరాలను గుర్తించక పోవడంగూడా మరొక దురదృష్టకరమైన విషయం. యుద్ధాత్పూర్వపు విద్వేషాలను మనసులో ఉంచుకోవడం ఇంకా వారు కొనసాగిస్తూనే వున్నారు. స్థానిక వైతు సంస్థతోటి, పార్టీలతోటి సోదర సత్సంబంధాలు నెలకొల్పుకోవడానికి ఇంకా విముఖులై వుంటున్నారు. ఇంకా వారు ఎర్రసైన్యంచేత, సోవియట్ రష్యాచేత, సోవియట్ ఆహారవస్త్ర సరఫరాలచేత బలపర్చబడుతున్న కలహకారకమైన కమ్యూనిస్టు పార్టికి వ్యతిరేకంగా నిలబడే సామర్థ్యంలేదని వైతుల్ని నిందిస్తున్నారు. వారింకా ఈ పరిస్థితియొక్క సిద్ధాంత బలహీనతను పరిశీలించ మొదలుపెట్టలేదు. ఎంతవరకు వారు ముందు అనుసరిస్తున్న కమ్యూనిస్టు సిద్ధాంతానికి, నిస్సారమైన నకలు కంటే భిన్నమైననిశ్చిత అభివృద్ధిదాయకమైన సిద్ధాంతాన్ని పెంపొందించుకొనలేదో అంతవరకు కమ్యూనిస్టు పార్టీకి వ్యతిరేకంగా బలీయమైన విధానాన్ని రూపొందించటం కష్టమని వారు గుర్తించలేదు.

వారిని 1946 జూన్‌లో లండన్‌లోనూ, సెప్టెంబరులో కోపెన్‌హేగన్‌లోనూ, కల్సుకునే అదృష్టం కల్గిందినాకు. వారి స్థానిక రైతులతో ప్రజాస్వామిక సామ్యవాద సహకార సంబంధాలు నెలకొల్పుకోవడం ద్వారా ఒక ఐక్య సంఘటనను రూపొందించుకోవలసిన అవసరాన్ని గూర్చి వారికి నేను సలహా యిచ్చాను. మా భారత ఆశయమైన ప్రజాస్వామిక రైతుకూలి ప్రజారాజ్య సిద్ధాంత ప్రాధాన్యతను నేను వారికి వివరించి అదొక్కటే సోషలిస్టులుగానీ లేక రైతులుగానీ లేక వారిద్దరినిగానీ, కమ్యూనిస్టుపార్టీ ఏది ప్రసాదిస్తున్నదో దానికంటే అభివృద్ధిదాయకమైన ఘనమైన అన్ని శ్రామికవర్గాల సంఘటనను ప్రదర్శించటానికి వీలు గలిగిస్తుందని నేను గట్టిగా వాదించాను. కానీ కోపెన్‌హేగెన్‌కు వచ్చిన చాలమంది రైతునాయకులు ఇంతవరకు యుద్ధాత్పూర్వపు దినాలలో యుద్ధకాలంలో పట్టణ సోషలిస్టులవల్ల వారుపొందిన చాల దారుణమైన అనుభవాలవల్ల, సోషలిస్టులు వారిపై చేసిన దాడులవల్ల, వారి పట్ల పెచ్చు విముఖతను ఇంతకుముందే పెంపొందించుకొని వున్నందువలన వారితో ఐక్య సంఘటనను నిర్మించడానికి వారు ఇష్టపడలేదు.

వారుభయులూ తమ్ముతాము అర్థంచేసుకోక పోవడంవల్లమా, వారిమధ్య అవిశ్వాసమునే దురదృష్టకర వాతావరణం ప్రబలి ఉండడంవల్లనూ రైతుల సోషలిస్టులమధ్య అపనమ్మకాన్ని పోగొట్టి కమ్యూనిస్టుల అవినీతికర ప్రచారంయొక్క దుష్ఫలితాలను జయించగలమని ఆశలను మేం ప్రవేశపెట్టుకోలేక పోయాం.

కమ్యూనిస్టుల ఎత్తుగడలు :

కానీ బాల్కన్ కమ్యూనిస్టులు మాత్రం మంచి సహచర్యాన్ని మంచి ఎత్తుగడలను ప్రదర్శిస్తూ వచ్చారు. బాల్కన్ ప్రజల పరిస్థితులకు, హృదయాలకు సరిపోయే మా ఆశయంలాంటి కిసాన్ మజ్‌దూర్ ప్రజాస్వామిక విధానాన్ని వారు అనుసరిస్తూ వచ్చారు.

వారు రైతులతో, కార్మికులతో, వృత్తిదారులతో, కూలీలతో, చిన్న చిన్న వర్తకులతో, చిన్న దుకాణదారులతో, చిల్లర వ్యాపారస్తు

లతో, బుద్ధిజీవులతో ప్రజా ఐక్య సంఘటనను స్థాపించటానికి ప్రారంభించారు. ఇది లెనిన్ నూతన ఆర్థిక విధానం లాంటిది. రైతాంగ మనస్తత్వం కలిగిన బాల్కన్ గ్రామీణ ప్రజానీకాన్ని వారి నాయకత్వంలోకి ఆకర్షించి ఆమీద వారు తప్పించుకొనిపోకుండా తమ పార్టీ నియంతృత్వం చేత, కార్మిక నియంతృత్వంచేత చుట్టివేయడానికి ఎత్తిన ఎత్తది. ఈ అపాయం రైతు నాయకులచేత, సోషలిస్టు నాయకులచేత గుర్తించబడింది. వారిద్దరూ ప్రజాస్వామిక రైతు కూలి ప్రజారాజ్య ఆశయ ప్రాతిపదికగా సంఘటితపడి ఈ మహా ప్రమాదాన్ని నివారించడానికి తమ శాయశక్తుల ప్రయత్నిస్తామని మాట యిచ్చారు.

ఈ మధ్యకాలంలో క్రిందటి రైతు పార్టీల వ్యవసాయ సంస్కరణల ప్రణాళికలను అమలుపరుస్తూ కమ్యూనిస్టులు ముందుకుపోయారు. ప్రారంభంలో వారు ఫాసిస్టులకు విశ్వాసపాత్ర పాత్రులైన వారి ప్రతిఘటనోద్యమ శత్రువులైన వారియొక్క భూమిని, ఆస్థిపాస్తుల్ని లాక్కున్నారు. తరువాత క్రొత్త పరిపాలకుల అభిరుచికి అందని రాజకీయాలు గల అసంఖ్యాక ప్రజలను నాశనం చేయకపోయినా వారి భూముల్ని, వారు ప్రజాద్రోహులని నేరమారోపించి లాగి పారవేశారు.

ఆ తరువాత రైతు సంస్థల్ని బహిష్కరించివేశారు. అందువలన రైతులు తమ నాయకత్వాన్ని కోల్పోయారు. దయాదాక్షిణ్యం లేని విధంగా వారు విభాగింపబడి బ్రద్దలు చేయబడ్డారు. అటుపిమ్మట భూస్వాముల ఎస్టేట్లు పగులగొట్టబడి రైతులకు పంపకం చేయబడినవి. పిదప పంట పండిస్తున్న భూ విస్తీర్ణాన్ననుసరించి పండుతున్న ధాన్యాల ననుసరించి వివిధ విధాలైన ధరలను పంటలకు నిర్ణయించారు. ఉదహరణకు చెకొస్లావేకియాలో పెద్ద రైతులకంటే చిన్న రైతులను ఉదారంగా చూచి రైతులను రైతు పక్షాలను విభాగించివేశారు. ఈ విధంగా స్మాల్ హోల్డర్స్ పార్టీతో కమ్యూనిస్టు పార్టీకి పొత్తు కుదుర్చుకున్నారు.

ఒక వాస్తవికమైన భూ పంపిణీ విధానం జరుగుతున్నది. భూస్వామ్య విధానం పోయిందనడం నిజమే! పెద్ద రైతులు తీసివేయబడినారనడం

గూడ నిజమే!! కానీ ఇది ఒక వ్యవసాయక విప్లవమేనా? యదార్థానికి కాదు. రైతులు రైతులుగా రాజకీయ ఆర్థిక నాయకత్వాన్ని సాధించి అధికారాన్ని స్వాధీనం చేసుకుంటేనే అదొక వ్యవసాయ విప్లవమని చెప్పాలి. హిట్లర్ బాల్కన్ రాజ్యాలలోకి వెళ్ళి అన్ని ప్రజాస్వామిక ఉద్యమాలను అణచివేసినపుడు అలాటి విప్లవం జరుగనుంది. సోషలిస్టులు తమ రాజకీయ వేతృత్వాన్ని ప్రదర్శించి ప్రజాస్వామిక రైతుకూలి ప్రజారాజ్య ఆశయం ప్రాతిపదికగా ఒండొరులు సహకరించి పని చేయడానికి సమ్మతించి వున్నట్లయితే హిట్లరు పతనానంతరం ఆ విప్లవం తప్పని సరిగా వచ్చివుండేది.

1946-49 మధ్య కాలంలో ఆగ్నేయ యూరప్ రైతుల పరిస్థితి చాల దారుణంగా దిగజారిపోయింది. కమ్యూనిస్టు పార్టీలు సోషలిస్టు పార్టీలు ధరించుకున్న నేషనల్ ఫ్రంట్-యునైటెడ్ ఫ్రంట్ అనే ముసుగుల్ని వదలించి వేశారు. ప్రతిచోట పార్టీలు అక్రమమైనవని ప్రకటించబడినవి. రైతులు శత్రువులని సందేహాస్పదులని భావించ బడ్డారు. వారి నాయకత్వం లాగివేయబడింది. ప్రతీపక్షాలకు వ్యతిరేకంగా నడుపబడుతున్న ఉద్యమం అన్న పేరుతో ఇవన్నీ చేయబడినవి. సోవియట్ లోవలె రైతు పార్టీలను అక్రమములని ప్రకటించటం, వారి నాయకుల్ని బంధించటం, రైతు నాయకత్వాన్ని విభజించి పోటీ రైతు పార్టీలను స్థాపించటం, రైతు నాయకుల మీద కుట్రనేరాలు మోపి వారిని చావమోదడం, రైతులను—రైతుల ఐకమత్యాన్ని, నాయకత్వాన్ని, వ్యవస్థను, నాశనంచేసి వారిని అసహాయులను జేయడం, ఇలాటి విధానాలను ఈ గోముఖ వ్యాఘ్రాలవంటి కమ్యూనిస్టు ప్రభుత్వాలు శాస్త్రీయంగా కొనసాగించినవి. చకోస్లావేకియాలో పెచ్చు బలీయమైన రైతు పార్టీని అక్రమ సంస్థ అని ప్రకటించడంతో తృప్తిపడక బెనస్ ప్రజాస్వామికాన్ని నాశనంచేసి కమ్యూనిస్టులు తమ పార్టీ ప్రభుత్వాన్ని స్థాపించుకున్నారు. హంగరీలో కూడా రైతు పార్టీ బహిష్కరింపబడింది. రైతుల్ని కలవరపరచి హారుతిన్నగా కమ్యూనిస్టులు స్థాపించిన స్మాల్ హోల్డర్సు సంస్థకు విశ్వాసాన్ని ప్రేమను కలిగివుండేట్లు త్రిప్పడానికి ఒక స్మాల్ హోల్డర్సు వ్యవస్థను రైతు పార్టీకి పోటీగా తెచ్చి

పెట్టారు. పోలెండ్‌లో ముందు ప్రధానిగానూ, యుద్ధానంతర కమ్యూనిస్టు ప్రాబల్య ప్రభుత్వంలో ఉపప్రధానిగనూ వుండిన యం. మైకలాజిక్ తన ప్రాణాన్ని కాపాడుకోవడానికి లండన్‌కు పరుగెత్తవలసి వచ్చింది. అతడు నాయకుడుగానున్న ట్రొత్సుపార్టీ కమ్యూనిస్టులచేత ప్రభుత్వం చేత శత్రువుగా చూడబడి ఒక సంవత్సరం కంటే హెచ్చుగా పోలీసుదాడులకు గురిచేయబడిందనే విషయం తెల్సుకోవడానికి కుతూహలంగా వుంటుంది. గత ఎన్నికలలో ట్రొత్సు అభ్యర్థులకు ఓటుచేసే పూర్తి స్వేచ్ఛావకాశాన్ని తృణీకరించారు. ఇక్కడ గూడ ట్రొత్సుల్ని సందిగ్ధస్థితిలో పడవేయడానికి "ఒక స్మాల్ హోల్డర్సు" పార్టీ సృష్టించబడింది.

ఇటీవలనే యూరప్ పర్యటన గావించిన హంగరీ మాజీ ప్రధాని ఫెరంస్ నాగీ ట్రొత్సుల మీదస్టాలిన్ యుద్ధం అనే పుస్తకంలోఇలా చెప్పాడు.

"ఆగ్నేయ యూరప్‌లోని మధ్యతరగతి ట్రొత్సాంగం విడిపించబడకుండా బానిసత్వంలోనికి తరుమబడినారు"

"తూర్పు ఐరోపాకు సంబంధించిన ప్రజాస్వామికయుతమైన మనసు కలిగిన ట్రొత్సులొక్కరే వ్యక్తిగత ఆస్థిని స్వాధీనం చేసుకుని, వ్యక్తి స్వాతంత్ర్యం నాశనం చేసే స్టాలిన్ నియంతృత్వాన్ని వ్యతిరేకిస్తూ ఇనుప తెరమాటున విపరీతమైన పోరాటాన్ని నడిపారు".

"స్వంత ఆస్థి కలిగిన ట్రొత్సాంగం ఇప్పటికీ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలలో ఒక రొట్టె ముక్కకు సమానమైన 'వారానికి రెండురోజుల పని చేయవలసిందిగా నిర్బంధించబడుతున్నారు."

ట్రొత్సాంగ నాయకత్వాన్ని నాశనం జేయటానికి ప్రయోగితమైన దౌష్ట్యం :

పోలిష్ ట్రొత్సాంగ అధ్యక్షుడైన మైకలాజిక్ ప్రవాసంలో వున్నాడు. దాదాపు 10 వేలకు పైచిలుకుగా పోలిష్ ట్రొత్సాంగ నాయకులను రష్యాలో నిర్బంధంలో పెట్టారు. రుమేనియాలో ట్రొత్సాంగ నాయకుడైన మెనియూ అతని అనుచరులైన 18 వేల మంది విచారణ

నిమిత్తం జైలులో నిర్బంధించబడ్డారు. వారిలో చాలమంది అదృశ్యమై పోయారు. బల్గేరియాలో రైతాంగ నాయకుడు డాక్టర్ జార్జి యం. డిమిట్రాఫ్ తప్పించుకుని పోవలసివచ్చింది. అయితే అతని కుడిభుజమైన పెట్కాఫ్‌ను ఉరితీశారు. 12 వేల మంది అతని అనుచరులను రష్యాకు తరలించారు. కమ్యూనిస్టులు ప్రభుత్వాన్ని ఆక్రమించుకున్న తరువాత రైతునాయకులైన బేలావర్గ నాగీలను, 1947 లో రాకోసీని ప్రవాసానికి వెళ్ళిపోయేట్లుచేశారు. మూడింట ఒకవంతు రైతాంగ ప్రతినిధులు రష్యాకు పంపించబడ్డారు. యువరైతాంగ నాయకులు బంధించబడ్డారు. వారిలో 8000 ల మందిని రష్యాలోని కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపులలో, నిర్బంధకూలి క్యాంపుల్లో పనిచేసేందుకు నియమించారు.

చిన్న రైతులకు పశువులని విత్తనాలని సహాయంచేసి ప్రభుత్వ ట్రాక్టర్లను ఉపయోగించేదానికి అవకాశమిచ్చారు. అయితే 15 ఎకరాలకు మించివున్న రైతుల మీద దుర్భరమైన పన్నులువేసి అణచివేశారు. పెద్ద రైతులకు సంబంధించినంత వరకు 100 కి 50 మంది 75 వంతుల వరకు, రైతులనుండి వారి ఆదాయంలో 50 వంతులవరకు, ప్రధానసిస్తు విధింపుల ద్వారా లాగి వేశారు. 10 ఎకరాల పైన అన్ని ఆస్తులమీదను సాంవత్సరిక భూమిశిస్తు, 5 ఎకరాలకు పైనవున్న భూముల మీద వ్యవసాయ అభివృద్ధిపన్ను భూములు కోల్పోవలసినంత భారంగావున్నవి.

కమ్యూనిస్టు లేబరు ఎక్ఛేంజి, వారి ఆధిపత్యానవున్న వ్యవసాయ కూలీలు ఎప్పుడు ఎచ్చట ఎవరివద్ద పనిచేయాలని ఆదేశింప బడుతుందో అచట పనిచేయవలసి వచ్చింది. రైతుల స్వేచ్ఛకు వ్యతిరేకంగా పంటల ప్రణాళిక రూపొందించ బడింది.

"సాముదాయక పొలాల యజమానులు పోలీస్ ఏజంట్లు సమాచార వాహకులేగాని రైతులుకారు. శిక్షించబడుదుమేమొననే భయంతో ఎవరు కూడ సాహసించేవారు కాదు. ఒక వ్యక్తి అట్టిపెట్టికోవలసిన గరిష్ట ప్రమాణమైన 200 ఎకరాల భూమి కలిగిన వ్యక్తి భూమిని జాతీయం

చేయడాన్ని ఎంత తీవ్రంగా వ్యతిరేకిస్తాడో రెండెకరాలు కలిగిన హంగరీ రైతు కూడ అంత తీవ్రంగా వ్యతిరేకిస్తాడు"

"1948 గ్రీష్మ ఋతువులో హంగరీలో విధింపబడిన ధాన్యపు లెవి 1949 జనవరి వరకు చాలినంత ధాన్యాన్ని రైతుకు విడిచి పెట్టింది. ఇక అప్పటి నుంచి ప్రభుత్వ సరఫరాకోసం నిరీక్షించవలసి వచ్చింది. ఎటువంటి రాజకీయదుష్ప్రవర్తనై నా రేషన్ కార్డు రద్దుచేయడం ద్వారా వెంటనే శిక్షాపాత్రమౌతుంది."

"నేనే స్టాలిన్ అయినట్లయితే మన ప్రధానమైన పీపుల్సు రిపబ్లిక్‌కు, ఏదై నా ప్రమాదంవాటిల్లినట్లయితే నేను మన విధేయతమీద గాని సహాయం మీదగాని ఎక్కువ విశ్వాసం ఉంచుకొనను" అని ఒక అసంతృప్తు డైన సమిష్టి వ్యవసాయ రైతు ఉద్ఘాటించాడు.

పట్టణాలస్తు వసూలు ఏజంట్లచేత తమ పంటలు తీసుకొని పోబడుతవనే భయంతో చాలమంది రైతులు సంప్రదాయాను గుణ్యమైన వ్యవసాయ తిరుగుబాట్లు లేవదీసి రాత్రుళ్ళలో వీలయినన్ని గోధుమ కంకుల్ని కోసు కొని వెళ్ళి మిగతా పంటను నాశనం చేసేవారు. చాల ప్రదేశాలలో వారు భూదగ్ధ విధానాన్ని కూడ అనుసరించారు. ఆలాటి నమ్మక ద్రోహులకు ఆస్తులు లాగివేయబడినవి కమ్యూనిస్టు ప్రభుత్వాలచేత వారు దేశ బహిష్కృతులయ్యారు. లేక ఉరి తీయబడ్డారు. రైతుల కార్మికుల బుద్ధి జీవుల కళాకారుల ఐక్యసంఘటన నేషనల్ ఫ్రంట్ పేరుతో ఏర్పడినప్పుడు ఆగ్నేయ యూరప్‌లో కమ్యూనిస్టు పరిపాలన చొచ్చుకొని వచ్చినది. ఒకసారి దాన్ని స్థాపించిన తరువాత అది రైతుల స్వాతంత్ర్యాన్ని నాశనం గావించింది. వారిని మధ్య యుగంలోని నికృష్ట మైన బానిస విధానానికి దిగజార్చింది.

ఎందువల్ల ఈ రైతు పార్టీలు చీల్చ బడ్డాయి? వాటి నాయకులు రూపుమాపబడ్డారు? కమ్యూనిస్టులు రైతుల కార్మికుల మధ్య ప్రభుత్వా ధికారములో ప్రజాస్వామిక భాగస్వామ్యానికి సమ్మతింప జాలరనే విషయం రానురాను స్పష్టమౌతున్నది. గనుక రైతులకున్న నాయకత్వం లాగివేయబడే వరకు వారి పార్టీలు వారు కమ్యూనిస్టు పార్టీకి పాదా

క్రాంతులయ్యే విధంగా విభజించబడి అయోమయ స్థితిలో పడేవరకు రైతులతో శాంతియుతంగా మనలేరుగనుక వారలా చేశారు. కమ్యూ పార్టీచేత రూపొందించబడిన రైతుపార్టీలకు, కమూనిస్టు పార్టీ విజ్ఞానులకు కళాకారులకు ఒక ప్రజాస్వామిక వేదికను అందిస్తుందనబడే నేషనల్ ఫ్రంట్ అనే ఐక్యసంఘటనతో ఆ దేశాల రైతులు ఎలాకలయిక చెందలేక పోయినారో వారు కోల్పోయిన రాజకీయాధిక్యతను మరలా సాధించు కునే దానికి ఏ విధంగా ప్రయత్నం చేస్తున్నారో డాక్టర్ మినూ మొదలైన వారి మీద కుట్ర చేశారని సాయుధ తిరుగుబాటును ప్రోత్సహించారని పెట్టబడిన ఆరోపణలే బుజువు చేస్తున్నాయి. కోర్టు విచారణలనే ముసుగులో చేయబడిన రాజకీయ ప్రచారమంతా కూడ ప్రపంచ రైతు ప్రజలను మోసగించ లేకపోయినది. బాద్వా తూర్పు ఫాసిస్టు ప్రభుత్వాలను అంత ధైర్యంగా ఎదుర్కొని పోరాడిన, నాజీ దురాక్రమణను అంతగా ప్రతిఘటించిన, ఫాసిస్టు సిద్ధాంతంవల్ల నైతిక పతనం చెందకుండా రైతుల హృదయాలను రక్షించిన యుద్ధానంతర దినాలలో రాజకీయ ప్రభుత్వాధికారాల యందు భాగం పంచుకొన వలసిందిగా ఆహ్వానింపబడడానికి అర్హులని భావించబడిన రైతు పార్టీలు వారి మహానాయకులు వారి దేశాలకే ద్రోహులు కాగలరని ఎవరైనా ఎలానమ్మగలరు? రైతు పార్టీలకు వారి మహానాయకులకు వ్యతిరేకంగా జరుపబడిన ఈ రాజద్రోహ విచారణలన్ను కమ్యూనిస్టు పార్టీనియంత్ర త్వానికి దారిని సుగమం చేయడానికి వీలుగా ప్రజాస్వామిక మహాసౌధాలని కమ్యూనిస్టుల చేత విధ్వంసం చేయబడుతున్నవని స్పష్టంగా తెలియ జేస్తున్నవి. ఫాసిస్టు ప్రభుత్వాలు పతనమైన తరువాత ఆ దేశాల పరిపాలనలలో ప్రధాన నాయకత్వం సాధించడానికి తప్పని సరిగా రైతులకు వారి పార్టీలకు వీలు కలిగించి వుండవలసింది. కానీ దానికి బదులు సోవియట్ ప్రభుత్వమే రైతులను తన చెంపుడు బిడ్డయిన – తన ఆశ్రితురాలైన, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం క్రిందికి బలవంతంగా త్రోసివేసింది. ఇపుడు కూడ కమ్యూనిస్టు నియంతృత్వ భారీ హస్తమే సుశిక్షితులైన అనుభవజ్ఞులైన నాయకుల ఆధ్వర్యాన రైతులు తమ రాజకీయ పార్టీలను ఉంచుకునే హక్కును నిరాకరిస్తున్నది. కొమిన్ ఫారం వలన మొదటి ఫలితాలు ఇవన్ని.

రష్యా రైతు

ఈనాడు విపరీతమైన ప్రచారంలో వున్న 1905–1907 విప్లవాలు తప్ప, రష్యాలో అంత భారీ ఎత్తుగా వాటికి ముందు మరియే విప్లవం రాలేదని, ఒక తప్పుడభిప్రాయం సర్వసాధారణంగా ప్రపంచమంతటా పాతుకుపోయింది. యదార్థానికి రష్యాలోని వివిధ ప్రాంతాల్లో అసంఖ్యాక రైతాంగ విప్లవాలు నడిచినాయి. వాటివెనుకవున్న ప్రధాన లోపం ఏమంటే దేశవ్యాప్తమైన నిర్మాణ పంథాలో అవి సాగలేదు.

1606–07 లలో బొలాట్నికోవ్, 1670–71 లో స్టెంకారజిన్, 1707-08 లో బులావిన్, 1773-75 లో పుగాచోవ్‌లాంటి రైతాంగ నాయకులచే నడుపబడిన రైతాంగ విప్లవాలు వాటన్నింటికంటే ప్రధానమైనవి. రైతాంగ తిరుగుబాట్ల గురించి బానిసల బాధల గురించి ప్రత్యేకమైన పరిశీలన జరిపిన మిష్టర్ యస్. యన్. హెచ్. సమ్నర్ "సర్వే ఆఫ్ రష్యన్ హిస్టరీ" (Ducky Worth 1944) అనే తన గ్రంథంలో ఇలా వ్రాశాడు: "సెర్ఫ్‌లతో, ఇతర రైతాంగ వర్గాలతో కొసక్కులు చేరటంతో విప్లవాలకు ఉధృత స్వరూపం వచ్చింది. ఇక్కడ ప్రధానంగా గమనించవలసిందేమంటే ఈ కొసక్కులకు సైనిక నిర్మాణ సామర్థ్యం, నాయకత్వ నైపుణ్యత వెన్నతో పెట్టిన విద్యలు." వీరే కాలక్రమంలో 'కులక్కు'లని బోల్షివిక్ కమ్యూనిస్టులచేత నేరారోపణలకు గురికాబడి బలవంతంగా రద్దుచేయబడ్డారు.

సమ్నర్ చెబుతున్నట్లుగా ఈ విప్లవాల స్వభావాలు "నాలిగింటి లోనూ భూస్వామ్యం, దురహంకారం రద్దుపర్చబడాలనే ప్రాథమిక తత్వంతో, నినాదాలలో నడవటం గమనార్హం."

"బస్తీలలోని పోలీస్‌ను తొలగించటానికి భూస్వాములను చంపటానికి మాస్కో పోవాలని" రజిన్ కోరాడు. "భూకామందులను, అక్రమార్జితులను ఊసకోత కోయాలని" బులావిన్ కోరాడు. అతడు రైతులను కాలినడక గానీ, గుర్రాలమీద గానీ రావలసిందని కోరాడు. ఎందు

కంటే "అక్కడ గుర్రాలు, బట్టలు, డబ్బు మీకోసం మూల్గుతున్నాయి" అన్నాడు కూడ.

పుగాఖోవ్ మూడవ పీటర్ చక్రవర్తేమొనన్నట్లు నటించాడు. ఆ ధోరణి వలన రైతులలో తమకు తెలియకుండానే తామె దేశానికి యజమానులమనే భావాన్ని రేకెత్తించింది. రష్యా రైతాంగపు ఆశ యాలు, అభిప్రాయాలు, అవసరాలు మొదలైనవన్నీ ఈ క్రింద ఇవ్వబడిన పుగాఖోవ్ శాసనతుల్యమైన మాటలలో వ్యక్తమౌతున్నాయి.

"ఇంతకుముందు నుంచి భూస్వాములక్రింద బానిస బ్రతుకుతో వున్న వారందరికీ ఇక్కడనుంచి మేం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ప్రసా దిస్తాం. వారెల్లప్పుడూ కొసక్కులుగానే వుండవచ్చు. వారు లెవీలు జమ కట్టాల్సిన పనిలేదు. తలకుమించిన ఏ ఇతర పన్నులూ కట్టవలసిన పని లేదు. భూములు, కలప, బీళ్ళు, చేపల చెరువులు, ఉప్పు సరస్సులు ఇవన్నీ కూడ అద్దెలు లేకుండానే పన్నులు చెల్లించకుండానే హక్కు భుక్తంగా అనుభవింప చేస్తాం. ఇప్పటివరకూ తప్పుడు పనులు చేస్తున్న భూస్వాముల క్రింద, లంచగొండి ఉద్యోగుల క్రింద, న్యాయాధిపతుల క్రింద అణగారి పోయే వారందరినీ స్వతంత్రం చేస్తాం." "సామ్రాజ్య నిర్మూలకులుగా, రైతుస్వామ్య వినాశకులుగా" భూస్వాములిన్ని చిత్రించాడు. అందుకని రైతుల్నిలా ప్రోత్సహించాడు. "వారిని బంధించండి. శిక్షించండి. ఉరి తీయండి. రైతాంగమా! మిమ్మింతవరకు ఏ మర్యాదలతోనైతే వారు చూచారో ఆ పద్ధతుల్నే వారిపట్ల చూపించండి." మూడవ పీటర్ భార్య అయిన కాథరిన్ చక్రవర్తిని పుగాఖోవ్‌ను నేరస్తునిగా ప్రకటించినపుడు సామాన్య ప్రజానీకం యావన్మంది "పుగాఖోవ్ మా మిత్రుడు, సంరక్ష కుడు" అంటూ తిరుగుబాటు చేశారు.

దురదృష్టవశాత్తు ఆ రైతులు జారిజానికి వ్యతిరేకంగా నిలబడే దానికి ఆలోచించలేదు. తమ కోసమై రాజ్యాన్ని ఆక్రమించుకోవాలనే భావం వారి కసలు స్ఫురించనేలేదు. జారిజం సృష్టించిన భాష - జాతి - రాష్ట్రంలాంటి సంకుచిత తత్వాలను త్రోసిరాజనలేకపోయారు. అయినప్ప

టికీ నిరంతర తిరుగుబాటు ధోరణి ప్రదర్శించి, కొన్ని హక్కులను ఆమోదించేట్లు ప్రభుత్వాన్ని ఒత్తిడి పెట్టగలిగారు. 1861 లో బానిస విముక్తిని సాధించారు. 1916 నాటికి మూడింట రెండు వంతుల సాగుబడి భూమి రైతుల హస్తగతమైంది. రైతాంగం రాజకీయ స్థాయిని పొందగలిగింది. వారి గ్రామ కుల సంఘాల సమావేశాలు తరచు రాజకీయ సమావేశాలుగా మారిపోయాయి. 1905 లో రైతు సంఘం సృష్టించబడింది. 1907 లో డ్యూమా (అప్పటి రష్యన్ పార్లమెంట్) లోని ఒక రైతు ప్రతినిధి సభ్యత్వం పిడుగుపాటు భయోత్పాతాన్ని సృష్టించింది. "నా ఉద్దేశ్యంలో ఆస్థి హక్కును పొందటం తప్పని సరైనట్టిది. ఒకమారు ప్రజలు దాన్ని సాధిస్తే అంతకంటే పవిత్రమైంది వుండబోదు. ఘనాన బాబుల్లారా ! మీరు మమ్మల్ని కుక్కల్లాగ పరిగణించి, మీ యిష్టంవచ్చినట్లు మమ్మల్ని ఉపయోగించుకున్న సత్యం మాకు తెలియదనుకున్నారా ? మీరు మా భూమిని దొంగలించారు. మేమిక్కడ కొచ్చింది దాన్ని కొంటానికి కాదు. లాక్కోవటానికి" అన్నాడా ప్రతినిధి.

1907 తరువాత మాత్రమే రష్యన్ రైతాంగం పూర్తిగా దాస్య విమోచనం పొందగలిగింది. వారిటీవలి బాధలను చాల సులభంగా ఊహించుకోవచ్చు. "రజిన్ జీవితకాలంలో, (అతడు 1671 లో హత్య గావించబడెను.) రైతాంగ బాధలు భరించరానంత దుర్భరంగా వున్న ఫలితంగా వారు తిరుగుబడి ఆ కోపోద్రేకంలో తమ దుష్ట యజమానుల్ని ఊసకోత కోసి, వారి భవనాలను తగులబెట్టి, తుదకు దేవాలయాలను కూడ దహించివేసి, వాస్తవిక మత దృక్పథానికి దూరమై దారుణ కృత్యాలకు పాలుపడే సంపన్న మత గురువులను సైతం, తెగనరికి, ప్రతి భూస్వామ్య దౌష్ట్యానికి లభించే వారి ఆశీర్వాదాలకు తావు లేకుండా చేసివేశారు" (జెన్నీలీ వ్రాసిన అపర్ ఎలీ రష్యా నుంచి పే.41)

1905 రష్యా విప్లవం రష్యా రైతాంగ పరిపక్వతను ప్రదర్శించింది. అయితే, యదార్థానికి వారి నాయకులు సంఘటననానుసారంగా వ్యవహరించనందున విప్లవానికి కావలసిన సంఘటిత శక్తిని సమకూర్చే విషయంలో వారు విఫలులై పోయారు. కాకపోయినట్లయితే రష్యా రైతాంగం

1905 లోనే తగినంత విజయాన్ని పొందివుండేది. ప్రపంచంలోని 16 అణాల కమ్యూనిస్టులు యావన్మందీ సై తాంగ వ్యతిరేకమై కార్మిక అనుకూలమైన భావాలతో, నినాదాలతో, కేవలం తమ చెప్పుచేతల్లోనే వుండేవారికి అనుకూలంగా, ముక్తకంఠంతో ఎలాగైతే వాస్తవికతకు ప్రతికూలంగా, సమస్యని నిర్వచిస్తారో; అదేమాదిరి బోల్షివిక్ పార్టి "సమ్మె ఉద్యమం సై తాంగాన్ని పురికొల్పింది" అన్న అభిప్రాయంతో ప్రపంచాన్ని తప్పుద్రోవలో నడిపించేదానికి ప్రయత్నించింది. *

వాస్తవానికి 1904-05 సంవత్సరాలలో భారీ ఎత్తున సమ్మెలు సాగక ముందు 1900 నుంచి 1905 వరకు, ఐదేండ్లపాటు సై తాంగ తిరుగుబాట్లు అనేకచోట్ల, ఒకదానికంటే ఒకటి మిన్నగా విజృంభించినందువలన పారిశ్రామిక కూలీలలో అంతులేని ఉద్రేకాన్ని రేకెత్తించి వారిలో విప్లవ తరంగాలు దేశవ్యాప్తమయ్యేందుకు తోడ్పడ్డారు. రష్యా జపాన్ యుద్ధంలో తమ ముద్దుబిడ్డలు ఆహుతి అయినందుకు పొందిన క్లేశంకంటే రూసో జపాన్ సంధి (భేటి) సై తాంగాన్ని హెచ్చుగా గాయపర్చింది. 1900 ల నుంచి 1904 మధ్యకాలంలో 670 సై తాంగ విప్లవాలు చెలరేగాయి. అందులో 440 స్థానిక భూస్వాములమీద, 196 ప్రభుత్వోద్యోగులమీద జరిగాయి. ఒక్క 1905 లోనే 20 లక్షలమంది కార్మికులు సమ్మె సాగిస్తుంటే, ఐదునుంచి 7 కోట్ల సంఖ్యదాక సై తాంగం విప్లవోద్రేకంతో లేచారు. మాస్కో, లెనిన్ గ్రాడ్ లలోనే కార్మిక కేంద్రాలను, పారిశ్రామికవర్గం కొద్ది వారాలపాటైనా తమ చేతుల్లో నిలుపుకునేదానికి యమ యాతనలు పడితే; మరో వైపున సై తాంగం తమ సహజ నిర్మాణాత్మక సుసంఘటిత విప్లవకర ధోరణితో రెండువేల భూస్వామ్య సౌధాలను నేలకూల్చి, వారికి చెందిన వివిధ ఆస్తుల్ని తగులబెట్టి అనేకమంది భూస్వామ్య ప్రభువుల్ని చిందరవందరచేసి వానిక్రిందవున్న అంతులేని

---

* బ్రిటీషు కమ్యూనిష్టు పార్టీ అంతర్జాతీయ విధానాన్ని సమగ్రంగా పరిశీలించిన విక్టర్ గోలన్ ఈ అభిప్రాయానికి వచ్చాడు: "ఎప్పటికెయ్యది ప్రస్తుతమో– అన్నట్లు వాస్తవిక విషయాన్ని సిద్ధాంత భాగంలో యథా ప్రకారం నిర్వచించకుండా, సత్యాలను తృణీకరించటమే అతి ముఖ్యమైన ప్రమాదమని మనం నేర్చుకోవలసి వుంది". (రష్యా అవర్ సెల్వ్స్ పే. 90)

భూఖండాలను తమ మధ్య పంపిణీ చేసుకున్నారు. "ప్రతాంగ ఉద్యమం ప్రభుత్వ రక్షకదళాల్లోకి చొచ్చుకుపోయి, తన ప్రభావాన్ని సైన్యాల్లోకి జొప్పించింది" ఆ కారణాన కొన్ని సాయుధ దళాలు ప్రతాంగానికి అనుకూలంగా తిరిగి ప్రభుత్వంతో ఎదురు పోరాటాలు ప్రారంభించాయి. "ఈ విధంగా ఉడికిపోయే దేశం.....విప్లవంలో కాలుపెట్టింది. అలా నిద్రాణమైనరష్యా, విప్లవాత్మక పారిశ్రామికవర్గ రష్యాగా విప్లవ ప్రజలకు ఆలవాలమైన రష్యాగా మారింది" అన్నాడు లెనిన్. అయితే దేశవ్యాప్త విప్లవంగా స్వేచ్ఛగా ప్రతాంగం విహరించిన ధోరణి గుర్తించకుండా వీరి మౌఢ్యాన్ని ఎలా వ్యక్తం చేసుకున్నారో ఇక్కడ గమనించండి. వీరో చితంగానూ, ఉన్నతంగానూ ప్రత్యేకంగా బ్లాక్ సండేలాంటి కొన్ని ముఖ్య సందర్భాలలో, కార్మికులుతీసుకున్న పాత్ర జ్ఞాపకంపెట్టుకోవలసిందే అయినా, అంతకంటే వీరోచితంగా ధైర్యంగా సాహసోపితంగా ప్రతాంగం తీసుకున్న పాత్రతో పోల్చితే అది ఏవిధంగానూ సరితూగదు. పది సంవత్సరాలకాలంలో సమ్మెల్లో పాల్గొన్న సగటు సంఖ్య కార్మికులు, 5 లక్షలు మాత్రమే ఆ సమ్మెలో బైటకు వచ్చారు. ఆ తరువాత కొన్ని వారాలకు ఇంకొంత సంఖ్య పెరిగింది. ఒక నిస్పాక్షికమైన రాజకీయ విద్యార్థి ఈ సంఘటనలను మాత్రమే గుర్తుపెట్టుకుని నల్లసముద్రంనుంచి బాల్టిక్ సముద్రంవరకూ ఇంకా ఆపైన చాలవరకు ఎంతో ఉత్సాహకర మైన, ఉద్రేకపూరితమైన, విస్తృతమైన ప్రతాంగ చైతన్య పోరాటాలను మర్చిపోలేడు. ఏమైనప్పటికీ 1905 లో మొట్టమొదటిసారిగా రష్యా విప్లవం ప్రతులలోనుంచి కార్మికులలోనుంచి సమంగా విప్లవ స్వభావాలను ప్రదర్శించి చూపెట్టింది, 1870-71 లో అదృష్టరాహిత్యాన్ని పొందిన ప్రెంచి కమ్యూన్ ద్వారా, బ్లాంక్వీ-అతని అనుచరులకు కలిగిన అనుభవాలు ఈ సందర్భంగా నిరుపయోగమైనాయి. ఆనాటినుంచి తాము స్వతంత్రంగా గానీ లేక బూర్జువాలతోపాటుగానీ సామాజ్యవాద నిరంకుశులమీదగానీ ప్రతాంగం దేశమంతటా తిరుగుబడుతూనే వచ్చింది. అనేక ఇతర వలస దేశాలలోని ప్రతాంగప్రజలు ఈనాడు ఎలాగైతే అణగారి పున్నారో, అలాగె రష్యా ప్రతాంగంకూడ సామ్రాజ్య వ్యతిరేక జాతీయ తత్వానుకూలురైన బూర్జువా భూస్వామ్యవర్గ సిద్ధాంత ప్రభావానికి దాసోహులై

పోయినందువలననే తిరుగుబాట్లలో సంపూర్ణమైన విప్లవశక్తిని ప్రదర్శించ లేకపోవటం జరిగింది. 1905 నాటి గుణపాఠాన్ని పూర్తిగా కార్మికులు అర్థంచేసుకుని వ్యవహరించ మొదలిడిన తరువాత రైతాంగం తమ అవకా శాన్ని కోల్పోయారు.

(హిస్టరీ ఆఫ్ రష్యన్ రివల్యూషన్, పేజ్ ఆర్నాల్డ్ పే. 56)

రష్యా నవంబర్ విప్లవ సందర్భంలో రైతులకే భూమి అన్న నినాదాన్ని లెనిన్ ప్రకటించినపుడు, రైతాంగం భూస్వాముల భూముల్ని ఎలా పంపిణీ చేసుకోవడమా అనే ధోరణిలో కేవలం ప్రభుత్వ చట్టంకోసం మితవాద ధోరణితో ఎదురుచూస్తుండక, రాజకీయ చైతన్యంగల ఆ రైతాంగం విప్లవాత్మకమైన నిర్ణయాలతోనే తమ ప్రతినిధుల్ని శాసన సభలకు పంపించటం జరిగింది. వాడు భూస్వామ్య రద్దును ప్రతిపాదించారు. యుద్ధం అంతం కావాలన్నారు. తమ ధాన్యంమీద సైనికపోషణ నిమిత్తం వేయబడిన లెవీ రద్దుచేయమన్నారు. దేశంలోని అనేక భాగా లలో భూస్వామ్యాన్ని 1917 మార్చి-నవంబరు మధ్యలోనే రద్దుపర్చారు. మాస్కోలో లెనిన్ ప్రభుత్వభారాన్ని స్వీకరించిన వెనువెంటనే, లోగడ ఆయన చేసిన ప్రకటనను పురస్కరించుకుని, ఫిబ్రవరి నుంచి ఇంకా అప్పటికీ రద్దుకాబడని కొద్దిపుంది భూస్వాముల్ని తరిమివేసి, వారి భూముల్ని ఆక్రమించుకో మొదలుపెట్టింది రైతాంగం. తాము సాగుచేస్తున్న భూములకు తామే యజమానులమని వారు ప్రకటించుకున్నారు. అప్పటి వరకూ ఆక్రమితంకాని భూస్వాముల భూముల్ని, స్వంతవ్యవసాయ క్షేత్రాల్ని తమ మధ్య పంచుకుంటూ అప్పటికి అసలు భూములు లేనటు వంటి వారికి ప్రథమ అవకాశమిచ్చారు. ప్రపంచమంతటా రైతాంగవర్గ సంప్రదాయ ధోరణిలో, స్థానిక భూములుమీద వారు హక్కును పొంది లెనిన్ బోల్షివిక్ పార్టీలు నిజమైన రైతుకూలీల సాధనంగా ప్రభుత్వాన్ని అట్టిపెట్టి తమమీద విశ్వాసం చూపగలరని రైతులు నమ్మారు.

రైతాంగ విజయాల గురించి ఇక్కడ జవహర్‌లాల్ నెహ్రూ సంతృప్తికంగా అన్న మాటలు చూడండి: ఈ పెద్ద పెద్ద ఎస్టేట్ల ఆక్రమణ ప్రధానంగా, రైతాంగ చైతన్య ఫలితమే! ఇది బోల్షివిక్ విప్లవానికి

అనేక మాసాలముందే జరిగింది. ఒక క్రమబద్ధమైన పద్ధతిలో రైతుల పరంగా ఈ భూమిని తక్షణమే మార్చే దానికి లెనిన్ అనుకూలంగా వున్నాడు. ఆ తరువాత బోల్షివిక్‌లు అధికారానికి రాగానే అప్పటికే రైతు స్వామ్యాన్ని వ్యవసాయదారులు సంపాదించుకున్న దృశ్యంగల రష్యా వారికి కనుపించింది. (గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ, ఇండియన్ ఎడిషన్, వాల్యూం 2 పే. 1013)

లెనిన్ స్టాలిన్‌లకు బాగతెల్సు. సోషలిస్టు పునాదుల మీద పునర్నిర్మాణం సాధించాలని అత్యంత ఆతురతను ప్రదర్శించే వారుభయులు రైతు మనస్తత్వంతో సతమత మయ్యేందుకు ఒప్పుకోలేదు. కాబట్టి 1917 ఫిబ్రవరి విప్లవం ప్రధానంగా కార్మిక నియంతృత్వ అంతర్గత పునాదులతో ముగిసినపుడు "రైతాంగం విచిత్రమైన పద్ధతిలో బూర్జువా నియంతృత్వానికీ సన్నిహితు లయ్యారు" అని స్టాలిన్ చెప్పాడు. సైనిక దుస్తుల్లో వున్న రైతు బిడ్డల కార్మికుల మధ్య పర్పడిన మైత్రి మీద ఆధారపడి నవంబరు విప్లవం బయలుదేరింది. 1917 విప్లవంలో యదార్థానికి కార్మిక నియతృత్వం ప్రతిఫలంగా మిగిలింది. నిరాభ్గ్య రైతాంగం అధికారాన్నుండి పూర్తిగా ఈడ్చివేయబడ్డారు. ఇదివారెలో చేయగలిగారో స్టాలిన్, ఆ వ్యూహాన్ని గురించి ఇలా చెబుతున్నాడు:

"ఒకమారు, 'రైతాంగ పార్టీ విప్లవాత్మక వాంఛల్ని—రైతులకే భూమి' అన్న నినాదంతో పాటు అమలు జరిపినట్లయితే తమపై నున్న రాజకీయాధికారాన్ని నిర్లక్ష్యం చేసి రైతాంగం తాము లాభాల్ని సృష్టించుకుంటూ, నెమరేస్తూ వుంటారనీ, ప్రత్యేకంగా ఫిబ్రవరి విప్లవం తరువాత వారికి భూముల నిచ్చే విషయంలో వారి నాయకులు విఫలులై ఎందుకూ పనికి మాలిన వారైనట్లు, నియంతృత్వాన్ని కూడ తల్లకిందులు చేస్తారని బోల్షివిక్ పార్టి గమనించింది" (స్టాలిన్ అక్టోబరు విప్లవం) ఇక్కడ రైతులకు స్టాలిన్ చేసిన బోధను చూడండి:

రైతాంగమా! మీ నాయకులు మీ ఆవేశాలను బలపర్చలేదు. వారు విప్లవ ప్రతీభూత ధోరణిలో పడిపోయారు. ఇకమీరో — భూములు

లేక, యథాతథంగానే వుండిపోయారు. ప్రతీఘాత విప్లవం పరిపాలించేంత కాలం ఎస్టేటు భూములు మీకు దక్కవు. కార్మికులు మీ నిజమైన మిత్రులు. వారితో మీకు కలిగి వుండే మైత్రిని బట్టి మాత్రమే మీకు స్వేచ్ఛగానీ, భూమిగానీ వుంటుంది".

(కాల్మిన్ ప్రాసిన స్టాలిన్ గ్రంథం పే. 63)

మొదటి దఫా వారికి భూములు యిచ్చినప్పటికీ బోల్షివిక్ పార్టి పారిశ్రామిక కూలి నియంతృత్వాన్ని పటిష్టం చేయడానికి పూనుకుంది. అంతటితో వారు నూతనంగా సాధించుకున్న స్వామ్యాన్ని కాపాడుకునే నిమిత్తం రైతాంగం ప్రతీఘాత విప్లవం మీద కత్తిగట్టి పోరాడవలసి వచ్చింది. ఒకమారు విప్లవం సుగమంకాబడి, సోవియట్ రాజ్యాంగం ఆమోదించబడిన తరువాత, ప్రతి కార్మిక వ్యక్తికీ ఓటు వుంటే రైతుల్లో ఐదుగురికి కలిపి ఒక ఓటు వుండటం వారు గమనించారు. ఆ సమయానికి వారి పూర్వ నాయకులు అదృశ్యమైపోవటమో లేక నోరు మెదపడానికి వీలులేకుండా చేయడమో జరిగింది. ట్రాటస్కి సైనికత్వం అతివిదారుణంగా వారి ధాన్యం మీద నిధించినలెవీ, అతిబలవంతంగా వారి వద్ద వసూలు చేయబడటం వలన, ప్రతి ఒక్కరూ ఈ కార్మిక నియంతృత్వం మీద తిరుగ బడకపోతే, ఎటువంటి భయంకర దుష్పలితాలకైనా గురికాక తప్పదని వారు గ్రహించారు.

అయితే బోల్షివిక్ పార్టి రైతాంగాన్ని ఎందుకిలా మోసపుచ్చింది అనేది ప్రశ్న. రైతాంగ మానవుల మీద వారికి సానుభూతి బొత్తిగా లేకననుకున్నారేమో—కాదు. ఆ పార్టీకి భారీ వ్యవసాయ విధానం మీద గ్రుడ్డి మమకారం వుంది కాబట్టి; మార్క్సు సిద్ధాంత మక్కువ ముదిరి పోయింది కాబట్టి; అఖిల రష్యా తిరుగు బాటును రైతాంగం నడుపలేరనే నమ్మకం వుంది గాబట్టి; కార్మికుల వైపు పక్షపాతం వుంది కాబట్టి; దానికి కావలసిన ముఠాను కార్మిక వర్గం మాత్రమే సృష్టించి పోషించ గలదు గాబట్టి; అదే చారిత్రక పాత్రను గలిగివుంటుందని మార్క్సు చెప్పాడు గాబట్టి; వారే సాంఘిక విప్లవ వారసులని కూడ ఆయన నిర్వచించాడు కాబట్టి; అది ఆ విధంగా రైతాంగాన్ని మోసపుచ్చింది. రైతులు

పూర్తిగా కష్టించి ధాన్యాన్ని దొర్లించందే బస్తీ ప్రజావసరాలకు కావలసిన ధాన్యం రాదని వారు గ్రహించారు. అంతేగాక రైతాంగ తృప్తి కోసరం, కావలసిన వస్తు పరంపర, పరిశ్రమల్లో సృష్టించబడాలన్నా రైతు శ్రమించక తప్పదనీ వారు గ్రహించారు.

రైతుల్ని సోవియట్ ప్రభుత్వం ఏ రకంగా చూస్తుందో అన్న అంశం మీద పాట్‌స్లోఆన్ అనే ఒక ఉమాభిజ్ఞ ప్రసాదించబడిన వ్యక్తి 1940 లో ఇలా వ్రాశాడు. ప్రతి రైతు కుటుంబం ప్రత్యేకంగా ఇప్పటికీ చిన్న చిన్న భూఖండాలను సాగుచేసుకుంటున్నారు. ఈ పద్ధతి ద్వారా ప్రతి రైతులోనూ అభివృద్ధికి సంబంధించిన ఆశ పుట్టుకోస్తుంది. తన అభివృద్ధి జరగాలంటే, తన భూ క్షేత్రం కూడ పెరగాలి. అప్పుడా స్థితిలో అతడు కూలీల నియమించే రైతు ఔతున్నాడు. ఎంత కాలమైతే ఈ రైతు వ్యక్తిత్వం సాగిపోతూ వుంటుందో అంతకాలం, సోవియట్ ప్రభుత్వం సోషలిస్టు మమకారంతో, కార్మిక వర్గాన్ని ప్రధానమైన అజమాయిషీ వర్గంగా సంఘటితంగా వ్యవస్థీకరించే అవసరం ఏర్పడుతుంది."

(హా సోవియట్ రష్యా ఈజ్ రన్ గ్రంథం నుంచి పే. 29)

భారత ముస్లిం లీగ్ అల్పసంఖ్యాక ముస్లిం వర్గానికి రాజ్యాంగ ప్రతిపత్తిలో అధిక సంఖ్యాకులతో సమాన ప్రతిపత్తిని సాధించాలని కోరినట్లు—ఐదు వందల మంది రైతులకిచ్చిన ఓటు హక్కుకు సమానంగా వందమంది పారిశ్రామిక కార్మికులకు యివ్వబడింది. ఎందుకిలా జరిగిందో ఈ క్రింది ధోరణి ద్వారా పాట్‌స్లో ఆన్ దాన్ని సమర్థిస్తున్నాడు: "సోషలిస్టు పంథాలో, కార్మిక నియంతృత్వం జయప్రదంగా అమలు జరిగేందుకు కార్మికవర్గ అధికారం ఒక్కటే నూతన రాజ్య వ్యవస్థను నిలబెడుతుందనే విశ్వాసంతో 1917 విప్లవంలో బస్తీలలోని కార్మికులు మాత్రమే, ముందుకు పోగలిగారు. ఒక వైపున మిల్లుల్లో ఫ్యాక్టరీలలో ఆయుధాలుతప్ప మరింకేవీ ఉత్పత్తిగాని తరుణంలో, సోవియట్ ప్రభుత్వం చక్కగా సాగేందుకు, ఆ బస్తీలను, ఆ సైనికులను ఆదరించి, పోషించి, అతి బలవంతులైన, రద్దుచేయబడిన భూస్వాములు ప్రారంభించిన ప్రతీ ఘాతుక విప్లవ చర్యల్ని ఎదుర్కొని, భూస్వామ్యాన్ని శాశ్వతంగా

పరిష్కరించింది రైతులు కారా? అయితే కార్మికనియంతృత్వం ఆ విషయాలనన్నింటినీ పరిగణించటానికి నిరాకరించింది. తుదకు, బస్తీలలోని కార్మికులు మాత్రమే ఆ చైతన్య బాధ్యతను స్వీకరించారు" అని తుది మాటగా చెప్పుకున్నారు. ఇదే యదార్థమైతే రైతులకు కార్మికులకు మధ్య శాశ్వతమైన మైత్రి సాధించబడాలని లెనిన్ స్టాలిన్‌లు పదేపదే అమిత ఆతురతను ప్రదర్శించి యిచ్చిన హామీలు ఏమైనాయి? 1917 లో వచ్చిన రెండు విప్లవాలు రైతు కార్మిక ప్రజలు సంయుక్తంగా జయించినవేనని చెప్పినవారి హామీకూడ ఏమైంది? అనేక వర్గ నియంతృత్వాలు రైతాంగాన్ని ఉపయోగించుకుని ముంచినట్లే 1917-21 మధ్య కార్మిక నియంతృత్వం కూడ రైతుల్ని నట్టేటముంచింది.

అయితే ట్రాటస్కి రెడాక్‌లు ప్రదర్శించే అతిదారుణమైన పతు పాతయుతమైన రైతాంగ వ్యతిరేక విధానాన్ని లెనిన్ స్టాలిన్‌లు ఎదుర్కొవలసి వచ్చిందనప్పుడు. సైనిక శక్తిని ఉపయోగించి రైతు అన్న మనిషిలేకుండా చేయాలని ట్రాటస్కి వాదన. ఎందుకంటే "కేవలం భూస్వామ్య ఆస్థిత్వం మీదనేకాక, ఆధునిక పారిశ్రామిక ఆస్థిత్వవర్గం మీదకు కూడ, కార్మిక రక్షణదళం, దాని పరిపాలనా ప్రాథమిక దళలో గండ్లుకొట్టి చొచ్చుకుపోవాలి. ఈ కార్యక్రమంలో కార్మిక విప్లవ ప్రాథమిక దళలో తోడ్పడిన ఆధునిక పారిశ్రామిక యజమాని బృందాలతోనే కాక, కార్మిక వర్గాన్ని పెత్తనంలో పెట్టటానికి, తోడ్పడిన విశృత రైతాంగాన్ని కూడ తీవ్రద్వేషంతో ఎదుర్కొని విడిపోవలసి వుంటుంది." అని అతడు అభిప్రాయపడ్డాడు. "లెనిన్ స్టాలిన్ మొదట్లో భావించినట్లు, కార్మిక–రైతాంగ సమిష్టి నియంతృత్వం మీదకాక, కార్మిక నియంతృత్వం రైతాంగం మీద ఆధారపడిన పద్ధతి మీద పోరాటం జరుపటం సముచితమ"ని ట్రాటస్కి మాదిరిగానే రెడాక్ కూడ రైతాంగ వ్యతిరేక ధోరణిని, పై మాటలలో వ్యక్తంచేశాడు. ట్రాటస్కి-యులకంటే లెనిన్-స్టాలిన్‌లు కొంత మెరుగని కాస్త తెలివిగల రైతులు ఆశ్చర్య పడవలసి వుంటుంది.

చూపులకు ఈ ధోరణి ప్రత్యేకంగా ట్రాటస్కికే వుందనిపిస్తుంది. కనీసం తమ ప్రాథమిక అవసరాలను తీర్చుకోవటానికికూడ చాలీచాలని

ప్రతిఫలం, తమ వ్యవసాయోత్పత్తులకు, సోవియట్ అధికారులు, సైనిక వర్గాలు చెల్లిస్తూ, దారుణమైన దుర్భరమైన పరిస్థితుల్లో, వారు తమ భూముల్లో, అహోరాత్రులు కష్టించేట్లుచేస్తూ వారి పంటల్ని బలవంతంగా తీసుకుపోతూ వుంటే, రైతులు ఆ హైన్యస్థితిని—భవిష్యత్ మీదనున్న ఆశతో తీవ్రంగా ఎదుర్కొవలసి వచ్చింది. సహజమైన రైతాంగతత్వం కలిగిన వారు ఈ దారుణ విధానాన్ని హెచ్చుకాలం సహించలేక పోయారు. ఉత్పత్తిని తగ్గించటం, తమ భూముల్లో చాలభాగం ఉట్టినే అట్టిపెట్టటం, ఉన్న ధాన్యాన్ని దాచటం, వీలులేకపోతే తగులపెట్టటం, అనే ఈ మొదలైన సంప్రదాయ పద్ధతులతో ఎదుర్కున్నారు రైతులు. రైతులు త్యాగభరితమైన భూదగ్ధ విధానాన్ని అనుసరించినపుడు వారిని లొంగదీసే నిమిత్తం ట్రాటస్కి తన సైనిక శక్తిని పూర్తిగా వినియోగించి సర్వనాశనానికి పూనుకున్నాడు. కానీ అంత విపరీత పక్షపాతంలేని లెనిన్, "ఒకడుగు వెనక్కువేసి రెండడుగులు ముందుకువేసే నిమిత్తం" నూతన ఆర్థిక విధానాన్ని ప్రవేశపెట్టాడు. అది ఒక విధంగా సుదీర్ఘ ప్రయోజనకరం కాకపోయినా విప్లవానంతర సోవియట్ రైతాంగం సాధించిన ప్రథమ విజయంగా భావించవచ్చు. అయితే దీనికి చెల్లించిన మూల్య మెంత? రెండేండ్లపాటు రష్యా అంతటా, ప్రపంచాన్నంతటినీ ఆశ్చర్యంలో ముంచితేల్చిన, అతిదారుణమైన, పసిపాపల ఆక్రందనల చావులు, లక్షలాది పస్తులతో మలమలమాడి ఘోరకరవు రాక్షసికి (14 లక్షలు) ఆహుతైపోవటం సామాన్యమైన విషయం. అప్పుడు యూరప్ ధాన్యాగారమని ప్రసిద్ధి చెందిన, యూక్రెయిన్‌కు, కరువులో నల్లులమాదిరి మాడిపోతున్న పసిపిల్లలరక్షణార్థం, నార్వేదేశశాంతి కాముకుడైన డాక్టర్ నాన్‌సెన్ 'పసిపాపల రక్షించండి' అన్ని నినాదంతో భిక్షెత్తి అనేక నావల ఆహారాన్ని పంపించాడు.

అందుకని ఇక అప్పటినుంచి ఒక తెలివైన విధానాన్ని అనుసరించాడు. పేద మధ్య తరగతి రైతాంగాన్నుంచి కులక్‌లు అనబడే అవకాశాలుగల రైతుల్ని వేరుచేయ మొదలుపెట్టాడు. ఈ కులక్కులనబడేవారు సైనిక నాయకత్వం గలిగి మంచి రాజకీయ అనుభవం కలిగి ధనిక మనస్తత్వం కలిగిన వ్యక్తులు వారికి రైతాంగంలోకూడ మంచి పలుకుబడి

వుండి వారికి చాలవరకు నాయకులుగా వున్నారు. అందువల్ల ఒకమారు వారిని రైతాంగాన్నుంచి విడగొట్టి, రైతులముందు వారిని విప్లవ ఘాతకులుగా చిత్రించి, ప్రజా శత్రువులని ప్రబోధంచేసి, వారిని నమ్మితే రైతులలోని సహజశక్తికి నిజమైన వెన్నెముకగావున్న ఈ వర్గం అంతరిస్తుందనీ, కార్మిక నియంతృత్వానికి ఇక అపాయం వుండదనీ భావించటం జరిగింది.

స్టాలిన్ ఈ పద్ధతికి వారసత్వం పుచ్చుకున్నాడు. నూతన ఆర్థిక విధానం కొన్ని పరిస్థితుల్లో జాతీయం చేయబడిన అంతర్జాతీయ వ్యాపారంలో, బ్యాంకుల్లో, గుత్త వ్యాపారంలో, నోట్ల చెలామణిలో, రవాణ వ్యవహారాల్లో ధనిక దోపిడికి సుదీర్ఘమైన రాజబాటను చూపిందని 1927 ప్రాంతానికి స్టాలిన్ గ్రహించాడు. ఇక అంతటితో తొలి పంచవర్ష ప్రణాళికకు కావలసిన హంగామ సమకూర్చుకో మొదలు పెట్టాడు. అది జయప్రదం చేయాలంటే సాధ్యమైనంత తొందరలో కులక్కులను రూపుమాపాలని నిర్ణయించబడింది.

1927 డిసెంబరు మాసంలో జరిగిన 15 వ సోవియట్ కాంగ్రెస్‌లో స్టాలిన్ ఈ విధంగా ప్రకటించాడు. "సోషలిస్టు పారిశ్రామిక విధానానికి రైతాంగ క్షేత్ర వ్యవసాయానికి మధ్య మేమొక సంబంధాన్ని స్థిరీకరించాం. కూలీకు మధ్యతరగతి రైతులకు మధ్య—మనదేశంలోని కార్మికుల స్తోమతమీద ఆధారపడిన—మైత్రిని మేం బలపరిచాం."

(కాల్విన్ ప్రాసిన స్టాలిన్ గ్రంథం నుంచి)

1927 నాటి 15 వ కాంగ్రెస్‌లోనె స్టాలిన్ సమిష్టి క్షేత్రాల్ని ప్రవేశపెట్టాడు. భారీఎత్తున సంఘటిత జాతీయపరమైన పరిశ్రమకు ఉన్నన్ని అవకాశాలు, సుగుణాలు, మన వికేంద్రీకరణ వ్యవసాయానికి లేవు....ఇందుకు దీని పరిష్కార చిట్కా ఎక్కడుంది?...రైతులక్రింద వున్న చిన్నచిన్న భూఖండాలను పెద్ద సంఘటిత క్షేత్రాలుగాచేసి, ఆ భూమిని సమిష్టి వ్యవసాయం క్రింద పెట్టటంలో; అధునాతన ఉన్నత పంథాలో సమిష్టి వ్యవసాయ పద్ధతిని అమలు పెట్టటంలో ఆ పరిష్కారం

ఇమిడి వుంది. సూటిగా క్రమేణ, చిన్నగావున్న రైతుల భూఖండాలను కలిపి బలవంతంగా కాకుండా ఆదర్శప్రాయంగా, ఉదహరణగా, సహకార పద్ధతిలో యంత్రాలద్వారా, ట్రాక్టర్ల ద్వారా, శాస్త్రీయ పద్ధతులద్వారా, సమిష్టిగా భూమినిసాగుచేసి భారీ క్షేత్రాలను సృష్టించ వలసి వుంటుంది" అని స్టాలిన్ ప్రత్యేకశ్రద్ధతో ఆ విధానాన్ని మెచ్చుకున్నాడు. తొలుత ఈ అభిప్రాయాన్ని బోల్షివిక్ కార్మిక సోదరుడు హృదయానికి హత్తుకుని క్రమేణ 'బలప్రయోగంవలన' అన్న స్టాలిన్ మాటలు మర్చిపోయి వ్యవహరించాడు. అప్పటికీ ప్రతిభూత రైతులకోసం ఎందుకింత సహృదయం చూపుతున్నారు అనే ట్రాటస్కీయుల విమర్శలకు వారు బెదరిపోతుండేవారు. తమకు కావలసిన ధాన్యాదులను రైతులు సరఫరా చేయలేక విఫలులౌతున్నందుకు కోపోద్రిక్తులయ్యారుకూడ.

అలా రైతాంగం మధ్య వారు అమలుజరుప దల్చుకున్న నూతన విధానంమీద బోల్షివిక్ విద్యా ప్రచారం ఫలాన విధంగా వుంటుందనే విషయం ముందుగా మాటమాత్రంగానైనా ఆ రైతాంగ జనాలకు చెప్ప లేదు. సమిష్టి వ్యవసాయ క్షేత్రాల ఉపయోగాన్ని గురించి వారికి నచ్చ చెప్పేందుగానీ, కులకిజం వలన కలిగే నష్టాలను తెలియజెప్పేందుకు గానీ వారేమాత్రం ప్రయత్నం చేయలేదు. అసంఖ్యాకమైన కార్మికులు వారి మనస్తత్వరీత్యా వున్న సహజ ద్వేషంతో విచ్చలవిడిగా గ్రామాలమీదపడి రైతాంగాన్ని వెన్నాడి, రైతాంగ ఆర్థిక విధానంమీద బయలుదేరిన కొత్త పోకడలకు రైతులు కట్టుబడేట్లు, వత్తిడిపెడుతూ, సాధ్యమైనంత వేగంగా వీలైతే బలవంతంతో, అవసరమైతే దౌర్జన్యంతో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల్లో, సమిష్టి వ్యవసాయ క్షేత్రాల్లో వారిని కలిపేందుకు పూనుకున్నారు. పైవర్గాలవారి దృష్టికి తెలియని బలవంతం మాత్రం కాదది. రైతులకు సంబంధించిన ధాన్యాన్ని, పశువుల్ని, పందుల్ని, కోళ్ళని తమ పారిశ్రామిక వస్తువులకు తుల్యమైన రీతిగా కాకుండా కార్మికులు సంవత్సరాల పర్యంతరం దోచుకున్నారు. సహజంగా రైతులు విపరీతమైన కష్టాలపాలు గావలసి వచ్చింది. రైతులకు భూమిమీద వున్న ప్రేమ అపారం. ఆ సందర్భంలో బోల్షివిక్ సిద్ధాంతకర్తలు దాన్ని

గుర్తించలేకపోయారు. పైపెచ్చు తమ రైతాంగ వ్యతిరేక ధోరణిని, బలప్రయోగపూరితమైన సమిష్టితత్వాన్ని విపరీతంగా పెంచుకున్నారు. రైతులు ప్రేమతో భూమిని సాగుచేస్తూ వదలిపెట్టినవాటిని తిరిగి వారు ఆ స్థాయిలో సాగుచేయలేకపోయారు. వారి మూఢనమ్మకాల ఫలితంగా విపరీతమైన ప్రకార్యం అసహనతలు పెరిగిపోయాయి.

తమ కాస్త పొలంలో చెప్పుకోతగినంత నికరాదాయం పొందలేని, ఏదో ఒక సందర్భంలో అరుదుగా తప్ప సాధారణంగా డబ్బిచ్చి కూలీలను నియమించే తాహత్తూ లేని, నిస్పృహా నిరాశాపూరితులైన, నిరుపేద రైతాంగం, తమల్ని ఎంతగా బానిసబ్రతుకు గురిచేసిన ప్రభుత్వంపైన తిరుగ బడింది. సహజంగా అనేక మంది కులక్కులు ఈ ఉడికిపోయే వాతావరణాన్ని ఆధారంగా చేసుకుని దాన్నింకా పెంచారు. అతడు పేదవాడైనా మధ్యతరగతివాడైనా, ఏ రైతైనా సమిష్టి క్షేత్రంలో నూతన నియంత పోకడల ప్రకారం, చేర నిరాకరించి దానికి భిన్నంగా మాట్లాడడంలేచాలు, బోల్షివిక్ సిద్ధాంతాన్ని నమ్మిన ప్రతి ఒక్క గూఢచారి చర్యకు అతడు గురికావలసిందే. ఒకమారు 'ఆగ్‌పూ' అనబడే భయంకర రహస్యోద్యోగ బృందంచేత కులక్‌గా ప్రకటించబడ్డాడంలే ఇక వాని భౌతికదేహం ఏమౌతుందో వానికే తెలియని పరిస్థితిని చూచి రైతాంగం విపరీతంగా భయపడింది. అట్టి సందర్భంలో కనీస దాక్షిణ్యమేదైనా ప్రదర్శించబడిందంలే, అది సైబీరియాలో నిర్బంధ కూలిక్యాంపులో కొన్నాళ్లు బ్రతుకనివ్వటమే. కాబట్టి ఒకవైపున సాయుధ శక్తియుతమైన కార్మిక ప్రభుత్వానికీ, మరోవైపున నిస్సహాయ రైతులకు మధ్య తీవ్రమైన ధోరణిలో, సుదీర్ఘకాలం దేశవ్యాప్తంగా భయంకరమైన పోరాటం సాగింది. విప్లవ ప్రతీభూత తాబేదార్లు; ట్రాటస్కేయులు, కొందరు కులక్కులు, ఆ కాగే భాండంలో చేపలైతే, బోల్షివిక్ కార్మిక భక్తులు నిప్పుల్లో నెయ్యిబోశారు. 1927–30 మధ్య రష్యాలోని అనేక రాష్ట్రాల్లో భయంకరమైన సాంఘిక పోరాటాలు చెలరేగాయి. లక్షలాది రైతులు ఆ భయంకర రక్తపాత సుడిగుండాల్లో చిక్కుకున్నారు.

ఇక అంతటితో 1929 లో 16 వ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో స్టాలిన్ పచ్చిగా వైఫల్యాన్ని ఆమోదిస్తూ ఇలా చెప్పాడు "ఒక్కే

సారిగా రైతాంగం సమిష్టీకరణలోనికి దూకలేకపోయింది.....
15 వ కాంగ్రెస్ సమావేశంలోనే ఈ సమిష్టీకరణ నినాదాన్ని పార్టీ ఇచ్చిన మాట వాస్తవమే. అయితే రైతాంగాన్ని సోషలిజం వైపు మొగ్గేట్లు చేయటానికి కేవలం నినాదం చాలదు (అసంఘటిత దృఢచిత్తు లైన రైతాంగం చేతుల్లో నియంత తానెలా ఓడిపోయిందీ గుర్తిస్తున్నాడు పాపం!) కనీసం ఇంకొక పరిస్థితి కూడ దీనికి తోడై రావాలి. ప్రకటించిన నినాదంలోని విశిష్టతను రైతాంగ జనాలు బుద్ధిపూర్వకంగా నమ్మాలి. అప్పుడు ఈ ఊపును క్రమబద్ధంచేసి.....మన పరిశ్రమ పెరిగే ధోరణిని బట్టి, ప్రత్యేకంగా ఆ పరిశ్రమల్లో వ్యవసాయానికి పనికివచ్చే ట్రాక్టర్లు, యంత్రాలు సరఫరా చేసే శాఖల్ని అభివృద్ధి చేయటానికి వీలుపడేది. నూతన పద్ధతిలో 1928-29 లో ధాన్య సేకరణోద్యమాన్ని మనం ప్రారంభించి, కులక్కులతో తీవ్రంగా సంఘర్షణపడి వారి క్షేత్రాల్ని ఛేద మధ్యతరగతి రైతుల అజమాయిషీ క్రింద పెడుతున్నపుడు ఆ విధానాన్ని మనం తయారుచేశాం. వ్యక్తిగత రైతును పరిస్థితులను సమిష్టి పెత్తనం ద్వారా, వ్యవసాయ సహకార పద్ధతి ద్వారా పోషించుకోవాలనే దృష్టితో అది తయారుచేయబడింది. సమిష్టిక్షేత్రాల ప్రయోజనాలను వ్యక్తిగతక్షేత్రాలతో పోల్చిచూచి, సమిష్టిక్షేత్రాల సత్ఫలితాల మీద ఆధారపడి అది తయారుచేయబడింది. యు. యస్. యస్. ఆర్ అంతటా వున్న, ప్రభుత్వక్షేత్రాలలోని నూతన పరికరాల నూతన పోకడల ద్వారా జరిగిన నిఖర కృషి ద్వారా, తుదకు అది తయారుచేయబడింది. ఈ నూతన పోకడలను అక్కడ చూచిన రైతు తనకు తాను అంగీకరించాడు"

(స్టాలిన్ పే. 125)

కులక్కులను ఒకవర్గంగా భావించి, సంపూర్ణ సమిష్టి విధానాన్ని అనుసరించి, వారిని విడదోక్కే పద్ధతి 1929 చివరి ప్రాతంలో అమలులో పెట్టబడినప్పటి నుంచీ స్టాలిన్ చేసిన పై ప్రకటన, వాస్తవంగా సాధించిన దానికంటే, కేవలం ప్రచారార్థంగా మాత్రమే ఉపయోగపడింది. ఆ ప్రకటన వెనుక ఎన్నో విధాలైన అన్యాయాలను అక్రమాలను, రాజ నీతికి విరుద్ధంగా బోల్షివిక్ కార్యకర్తలు జరిపారు.

అందుకని అనేక సమిష్టిక్షేత్రాలు దోచుకోబడినాయి. ప్రభుత్వ క్షేత్రాలు నాశనమైనాయి. రైలు మార్గాలు ట్రాక్టర్లూ ధ్వంసమైనాయి. పశువులు వధించబడ్డాయి. పంటలు రూపుమాసినాయి. కాలువలు తెగ గొట్టబడ్డాయి. ఇవన్నీ నిరుత్సాహ, నిస్పృహ పూరితులైన రైతాంగం చేసిన పనులు. తిరుగుబాటు దారులందర్నీ కులక్కులని నామకరణ చేశారు. ఉరికంబాలకు, సైబీరియాకు గురిచేశారు. గృహానికి, వ్యవసాయానికి సంబంధించిన వారి ఆస్తిపాస్తులను లూటీచేయటమో, స్వాధీన పర్చుకోవడమో జరిగింది. లేకపోతే సమిష్టిగా పరిగణించ బడినయ్. బోల్షివిక్‌లు వారి కుటుంబాలను చిందరవందర చేశారు. మారిన్ హిండస్ ప్రవాసిన 'రెడ్ బ్రెడ్' అన్న పుస్తకం, 'గ్రేట్ అఫెన్సివ్' అనే పుస్తకం, సాలోఖోవ్ ప్రవాసిన 'వర్జిన్ సాయిల్ అప్‌టరన్డ్' అనే పుస్తకం ఆ రైతాంగ ఘోర విపత్తుల గురించి, అనుభవాలను గురించి, నికృష్ట గాధల గురించి విపులంగా తెలియ జేస్తున్నయ్.

లెనిన్ తన హయాంలోని రష్యా ప్రదర్శించే ఎత్తుగడల బలహీన తల్ని అర్థం చేసుకున్నాడు. "రైతు తన స్వస్థలంలో ఉవ్వెత్తున విజృంభించే శక్తిని కలిగివున్నాడు. అయితే అతడు దేశ వ్యాప్తంగా సంఘటిత పడిలేడు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో తనకు ప్రియతమమైన అలవాట్లు–అభిరుచులమీద దాడి జరుగుతుంటే ఆ కారణాన ఆ స్థానిక వ్యక్తి అంత చురుకుదనం చూపించి పోరాడటానికి సంసిద్ధుడుగా వుండలేడు. అందుకని సోవియట్ ప్రభుత్వ బలాన్నంతటిని కేంద్రీకరించి మొదట ఒక రాష్ట్రంలో ఆ తరువాత ఇతర రాష్ట్రాల్లో, అలా రష్యా అంతటా నూతన వ్యవసాయ పునర్నిర్మాణాన్ని జయప్రదం చేయవచ్చు". ఈ సలహాను స్టాలిన్ పాటించాడు. రాజ్యాంగయుతంగా, ఆర్థికంగా, పార్టీ నిర్మాణయుతంగా వారికి ప్రత్యేక కృషి లేకపోయినప్పటికీ, రైతుల ప్రతిఘటన బలీయమైందిగా ఋజువుపడింది. మరోమారు వారు విజయాన్ని పొందారు. తనకుముందు లెనిన్ వలె స్టాలిన్ కూడ వెనుకంజ వేయాల్సివచ్చింది. తనకంటే ఉక్కు తత్వం తమకే వుందని రైతులు చూపెట్టారు. అయితే, ఈసారి మాత్రం, ధనికవాద సమతలంమీదకు కాక, సోషలిష్టు సమాజ నిర్మాణార్థం శాంతి విధానాన్ని స్వతః కోరుకోవడం జరిగింది.

ఒక రాజకీయవేత్తగా స్టాలిన్ ఎలా చమత్కరించి చెప్పాడో చూడండి : "సమిష్టి క్షేత్ర నిర్మాణంలో స్థానిక వై పరీత్యాల ప్రవేశాన్ని ఆమోదించే వాంటరీ పాలసీమీద ఆధారపడిన పార్టీ పాలసీకి- ఈ సెర్బియనైట్ ప్రిబిష్‌విష్ పాలసీకి మధ్య సామ్యతేముంది? ఈ అపార్థాల వలన కనుపడకుండా రైతుల్ని బాధపెట్టే ఈ విధానం వలన ఎవరు లాభం పొందేది? మన శత్రువులు దప్ప మరెవరూ కాదు..... ఈ అపార్థాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవట మొక్కటే, సమిష్టి క్షేత్రోద్యమాభిప్రాయానికి దారితీయించగలదు."... (పే. 127)... మిరీత అసూయతకు గురైన బోల్షివిక్‌కు చెప్పిన ఈ బుద్ధి పాఠం, అణగారిపోయిన రైతులపట్ల ప్రజాస్వామిక చర్యల కనుబంధమైన కొంత గుర్తింపుకు, కొంత హామీకి దోహదం కల్పించింది. రైతాంగ జన సామాన్యం సమిష్టీకరణ ప్రయోజనాలను తమకుతాముగా అర్థం చేసుకునేందుకు ఎంతో సహాయపడాలనుకున్నా, సమిష్టీకరణ తత్వాన్ని వారికి మానసికంగా కలిగించేదానికి ఎంతో జాగ్రత్తగా స్టాలిన్ ఆ విషయాన్ని విపులీకరించినప్పటికీ, పార్టీ వ్యక్తులు దానిని ఆచరణలో ఎంతో స్వల్పంగా చూచినపుడు, ఒక వ్యక్తి తీసుకోదలచిన జాగ్రత ఏం ప్రయోజనకరంగా వుండగలదు! అధిక సంఖ్యాక బోల్షివిక్ కార్మికులు, వారి నాయకులు తాము రైతులు కాకుండా సమిష్టీకరణోద్యమాన్ని నడుపటానికి ఎలా పూనుకోవటం సంభవమౌతుంది? ముక్తసరిగా కార్మిక నియంత్రత్వాన్ని ప్రోత్సహిస్తూ, బలప్రయోగాన్ని ఆధారంగా జేసుకుని కార్యకలాపాలు నిర్వహిస్తూ, రైతుల- కార్మికుల తదితరుల ప్రజాస్వామ్యాన్ని స్థాపించకుండా, ఒక వర్గంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ఎంత కాలమైతే వుంటారో, అంతకాలం ఆ లోటుపాట్లను సర్దుకోవటం అసంభవం. పారిశ్రామిక ధోరణితో, కార్మికులమయమై పార్టీ- దాని సమావేశాలు, ఇతరులకు చోటులేకుండా, అధికారాంధత్వంతో నిండి నిబిడీకృతమైనాయి. వారి నాయకుడు మెళుకువతో ఒక పంథా చూపించినప్పటికీ, సిద్ధాంత భాగమంతా రైతాంగానికి వారి ఆశయాలకు విరుద్ధంగా నడుస్తుంది. అందువలన కనీసం కొన్ని సంవత్సరాల సుదీర్ఘకాలంపాటు రష్యా రైతాంగం లక్షలాదిగా బలి అయింది.

మొత్తం రైతాంగంలో 20–30 లక్షల మందిని జాగ్రత్తగా కులక్ వర్గీకరణ క్రిందకు తెచ్చి సమిష్టీకరణ ఉన్నత ప్రయోజనాలను వారికి ఆచరణ ద్వారా అనుభవంలోనికి తెచ్చినట్లయితే ఏమంత నష్టం జరిగి వుండేది కాదు. కళాకారుల విషయంలో, బుద్ధిజీవుల విషయంలో, ఉద్యోగస్తుల విషయంలో వారికి విపరీత జీతభత్యాలను ముట్టచెప్పినప్పటికీ, తిరిగి అనేక విధాలైన పన్నులు విధించి, వారు ధనికవర్గంగా పెరుగటానికి అవకాశాలు లేకుండా చేసినట్లుగానే, ఈ కులక్కులను కూడ, నిరపాయకారులుగా చేసి క్రమేణ మిళితం చేసుకుంటే బాగుండేది. రైతాంగ బలంతో, వారి అజమాయిషీ క్రింద, వారి కనుకూలమైన పంథాతో వున్న ఒక సోషలిస్టు రాజ్యంలోనే గనుక అయితే పై విధంగా జరిగి వుండేది. కానీ, సహజ ద్వేషంతో నిర్మించబడిన కార్మిక నియంతృత్వ రాజ్యాంగంలో ఆ రాజనీతియుతమైన పంథాకు తావులేదు. స్టాలిన్ తెలివి తేటలతో ఉదారంగా చేసిన ప్రకటనలు కేవలం బుద్ధివాదం నిమిత్తమేనని మనం అభిప్రాయపడవలసి వుంది. సోవియట్ కార్మికరాజ్య ఉదృతం బలం యావత్తూ రైతాంగ వ్యతిరేకతతో నిండి నిబిడీకృతమై వుంది. అంతటితో వర్గ మనస్తత్వం కలిగిన కార్మికులకంటే సోవియట్ రాజ్యంపట్ల భక్తి శ్రద్ధలు కలిగిన అమాయక లక్షలాది రైతాంగం పట్ల భరింపరాని ఘోర దురంతాలు జరిపించారు. అందువల్ల ప్రపంచంలోని ఏ దేశంలోనైనా అటువంటి రాజ్య నిర్మాణం జరిగి తిరిగి అవే పొరపాట్లు సంభవించటానికి ప్రపంచ రైతాంగం కార్మిక నియంతృత్వాన్ని నిరసిస్తుంది.

కులక్కులని నామకరణ చేయబడినవారిమీద సాగించబడిన భయంకర దురంతాల భోగట్టాలను కొన్నింటిని చూద్దాం: కమ్యూనిస్టు భక్తుడు కాకపోయినా, బ్రిటీషు సోషలిస్టు మేధావి అయిన కోల్ "కులక్కులను బలప్రయోగం ద్వారా నాశనంచేసిన ధోరణి రష్యా విప్లవ అధ్యాయానికే ఒక తీరని కళంకం కాక; కమ్యూనిస్టు విధానానికి కూడ. ఆ పని వలన సోవియట్ ప్రభుత్వం ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రవేశపెట్టే సమయానికి పతన వ్యవస్థకు చేరుకుంది" అని వ్రాశాడు.

ఇక్కడ అతని పొచ్చరిక వుంది: "రష్యాలో మాదిరిగా కులక్కులు లేని ఏ ఇతర దేశంలోనైనా భూసమస్య ఎంత ప్రధానంగా

భేదించినప్పటికీ, మొత్తం రైతాంగంలోని ఒక అల్ప సంఖ్యాకవర్గం మినహా, మిగిలిన అధిక సంఖ్యాకవర్గ మనండి, లేక, స్థానికంగా స్వంత భూములు కలిగి వున్న ప్రధాన వ్యవసాయవర్గ మనండి, లేక రైతు స్వామ్యం కలిగినవారనండి. 'దేశంలోని తురుపు ముక్క' వంటివారు. ఈ పరిస్థితుల్లో, రష్యాలో మూకుమ్మడిగా కులక్కులను రద్దుచేసిన పద్ధతి మినహా, ఏ క్రమ సమిష్టీకరణ పద్ధతులతో వున్న సంస్థ మినహా, పరిస్థితులను క్రమబద్ధంచేసేదానికి ఇంకా ఇతరత్రా తగిన విధానం ఏదైనా వుండవచ్చు." (ప్రాక్టికల్ ఎకనమిక్స్ పే. 51–53).

స్టాలిన్ గోల్డు ట్రస్టులో చీఫ్ ఇంజనీర్‌గా 1928–37 మధ్య కాలంలో రష్యాలో పనిచేసిన అమెరికన్ ఇంజనీరైన జాన్ డి లిటిల్ పేజ్ ఇక్కడిచ్చిన కొన్ని అభిప్రాయాలను చూద్దాం.

"కొన్ని సంవత్సరాలపాటు, 'కులక్కులను రద్దుచేసే' విధానాల మధ్య మేమున్నట్లు గమనించాం. సైబీరియా గుండా ప్రయాణం చేస్తూ వుంటే, సాయుధ పహారాతో, కూర్చోవటానికి కూడ వీలులేనంత ఎక్కువ మందిని కార్లలో ఎక్కించి తరలించుకు పోతున్న వేలాది కుటుంబాలను మేము గణించాం. సాధారణంగా వారంతా కష్టపడే చిన్న రైతులే... సర్వస్వాన్ని కోల్పోయిన ఈ చిన్న రైతులు అమిత వేగంగా నిర్బంధ కూలీలుగా మార్చబడ్డారు. వారానికి ఒకమారు వారు తమ ఉనికిని గురించి పోలీసులకు తెలియజెప్పుకుంటూ కొన్ని మైళ్ళ పర్యంతరం పరిమితంగా సంచరించే దానికి వారికి అక్కడ స్వేచ్ఛవుంది." ఇటువంటి సంఖ్య ఎంతో చెప్పలేం. "రష్యా ప్రాంతంలోని తూర్పు జిల్లాలంతటా నా పర్యటనలో వారిని చూచాను. కేవలం గనులు, కర్మాగారాలు అడవుల్లోనే కాదు. రైలుమార్గాల నిర్మాణంలో కాలువల త్రవ్వకాలలో ఆనకట్టల కట్టడంలో వారు పనిచేస్తుండే వారు. ఎంత మంది కూలీలు అవసరమైనా పోలీసులు లెక్కబెట్టి ఇచ్చేదానికి తయారుగా వుంటారు. సాధారణంగా బ్రతికే దానికి తిండిపెట్టి పని చేయించుకోవచ్చు." పాట్‌స్లోఆన్ కూడా "కొంత కాలం కొన్ని వ్యవసాయ ప్రాంతాలు కూడా దాదాపు యుద్ధ భూములుగా కనుపించినాయ"ని ఆమోదిస్తున్నాడు (పే. 174).

ప్రతిఫలంగా "రష్యనులు కొన్ని సంవత్సరాలపాటు తిండి కొరతకు గురిఅయ్యారు. ఎందుకంటే, సమర్థులైన అసంఖ్యాక రైతాంగాన్ని భూముల నుంచి తొలగించి వేశారు. ఆ సందర్భంలో అనేక మంది కులక్కులు తాము పెంచుకునే పశువుల్ని చంపివేయటం జరిగింది. ఇప్పటికి దాదాపు పదేళ్ళు అయినప్పటికీ, ఆకారణాన, మాంసాదులు తదితర పశువులకు సంబంధించిన ఉత్పత్తులు విపరీతమైన కొరతగానే వున్నయ్."

(ఇకనర్చి ఆఫ్ సోవియట్ గోల్డ్, డాకలిల్ పేజి 1937)

కాబట్టి విశాల రష్యా ప్రజానీకానికి సంబంధించినంత వరకు "సోవియట్ అధికారాన్ని, సాముదాయక ఆర్థిక విధానాన్ని, భారీ ఎత్తున సాంఘిక అవసరాలకు సరిపడే వ్యవసాయోత్పత్తుల విధానాన్ని" వారు లొంగగొట్టబడిన తరువాత, అణచబడిన తరువాత, చిందరవందర యిపోయిన తరువాత ఆ విధంగా కనిపిస్తున్నారే కాని సుదృఢంగా, సానుభూతికరంగా, నిర్మాణాత్మకంగా లేక నిరంతరం వారి మధ్య జరిగిన ప్రచార ఫలితంగా మాత్రం ముమ్మాటికీ కాదని మనం భావించాల్సి వుంది.

కార్మికుని మాదిరిగా సమీపించకుండా, వారికి భిన్నంగా తమను చూడటం అవసరమనే విషయాన్ని రష్యా రైతాంగం — ఒక విధంగా ఓడి పోయినా—మెరుపు పద్ధతుల ద్వారా బోల్షి విక్కులు గుర్తించేట్లు చేయగలిగారు. నూతన ఆర్థిక విధానపు విరుద్ధ ఫలితాలను వారు జయించటమే కాక, 1937 రాజ్యాంగంలో అంతకు ముందు నుంచి కార్మికునికి అధిక ప్రాధాన్యతను కట్టబెట్టే ఓటింగ్‌కు భిన్నంగా సమ ప్రాతినిధ్యాన్ని కల్పించేట్లు స్టాలిన్ గుర్తించగలిగినంత 'అఖండ విజయాన్ని, కూడ వారు పొందారు.

కమ్యూనిష్టు పార్టీ ఎంతటి విశ్వప్రయత్నాలు చేసినా 1939 వ సంవత్సరానికి నూట పద్నాల్గు మిలియన్ల, ఆరు లక్షల రైతాంగం వుంది. సోవియట్ కార్మిక విధానం మీద రష్యా రైతులు జరిపిన సుదీర్ఘ పోరాటాల ఫలితాన్ని కొందరు సూక్ష్మంగా పరిశీలించి ఇలా చెప్పారు. "ప్రభుత్వాభిప్రాయాల పట్ల రైతు ప్రవర్తన ఎలావుంటుందో చూపించిన

అంశంగా మనం చర్చించటం మంచిది." ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల్ని ఎంత స్పష్టంగా రైతులు వ్యతిరేకించారో చూడండి. "బాగా వ్యవసాయం అభివృద్ధై, పశుగణం శుభిక్షంగా వున్న క్షేత్రాల్లోనే ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు పనిచేయటం జరుగుతుంది." ఇప్పటికీ గొప్ప అపోహావుందంలే ఆశ్చర్యపడ వలసినదేమీ లేదు, కాబట్టే "వ్యవసాయక మీసరియట్ 'కార్మిక నియంతృత్వాన్ని' సంరక్షించే మోమాటంతో, క్షేత్రాల పట్ల తీసుకోవలసిన శ్రద్ధను తుడిచి పెట్టేస్తుంది." భూముల్లో ఉత్పత్తి అయిన సరకులకు ఏ ధరలను చెల్లించటానికి ప్రభుత్వం ఉద్దేశపడినా, ప్రభుత్వం గ్రామాలకు వచ్చే బేరం సాగించాల్సి వుంటుంది.....వాస్తవానికి ప్రభుత్వం మధ్య ధరకు ఆహార పంటలను ఖరీదు చేసి, బస్తీ వినిమయ దారునికి దారుణమైన ధరకు అమ్మతుంది" అని మోరిస్ లెవెల్ "సోవియట్ వె ఆఫ్ లైఫ్" అన్న పుస్తకం ద్వారా వివరిస్తున్నాడు. (1948) సోవియటీజంలో రష్యా రైతులు సాధించుకున్న విజయం ఆ స్థాయిలో వుంది.

అయినా సోవియట్ రాజకీయల్లో వారు వెనుకబడిన స్థితిలోనే వున్నారు. 1938-39 సోవియట్ శాసనసభలో 45.2 శాతం ప్రాతినిధ్యం కార్మికులు పొందితే, 31.3 శాతం ప్రాతినిధ్యం గుమాస్తాలు, ఉద్యోగులు పొంది 23 శాతం ప్రాతినిధ్యాన్ని మాత్రమే రైతులు సంపాదించ గలిగారు. ఈ కారణం వలననే ఆధునిక ప్రపంచ రైతు కార్మిక నియంత్రత్వం పట్ల అంత వ్యతిరేకత చూపుతున్నాడు. సమిష్టి లేక సహకార వ్యవసాయాన్ని అతడు కూడ కోరక పోవడం లేదు.

ఆఫ్రికన్ వైతాంగం

యూరప్ మత ప్రచారకులకు, పత్రకులకు, బానిసవ్యాపారులకు, దాడులుచేసే వారికి వ్యతిరేకంగా, చాలకాలంపాటు ఆఫ్రికాలోని నీగ్రో ప్రజలు పోరాడిన విషయం జగద్విదితం. కానీ వారిశక్తులు చాల పరిమితమైనవి, వారు విభిన్న తరగతులుగా, పరస్పర వ్యతిరేకమైన చిన్న చిన్న ముఠాలుగా విడిపోయి వున్నారు. అందువల్ల యింతకంటే హెచ్చు సాయుధ సుశిక్షితులైన ఐరోపా విజేతలతో వారి పోరాటా లెప్పుడూ అసమానంగా, పరాజితంగా వుండేవి. ఇలా వున్నప్పటికీ జులుజాతి ప్రజలు బ్రిటీషు వారికీ బోయర్లకూ వ్యతిరేకంగా వీరోచితమైన పోరాటాలు నడిపి ఎన్నో పర్యాయాలు వారిని గట్టిగా ఓడించారు. తుదకు వారు కూడ ఓడిపోయారు. తెల్లవాళ్ళ చేతుల్లో నీగ్రో ప్రజలు అనుభవించిన బాధల కరుణా మయ గాథలు ఇంకా పూర్తిగా చెప్పబడవలసి వున్నవి. సహజ ప్రజ్ఞా దురంధరుడైన ఏ నీగ్రో విప్లవ కారుడో ఆపని చేయగలడని మనం ఆశిద్దాం.

నీగ్రోలు అదో ధోరణిలో తమ ఆటవిక జీవిత విధానాన్నే కలిగి వున్నారు. వారి ఆంతరంగిక ఆటవిక ఆర్థికవిధానం స్వయం పోషకత్వం మీద ఆధారపడివుంది. అందులో మెచ్చుకోదగిన సామాజికసూత్రాలు ఎన్నో వున్నాయి. వారి ఆంతరంగిక ఆర్థిక సంబంధాలలో లాభవాంఛకు చోటేలేదు. సమాజమంతా ఒకకుటుంబంగా చూడబడుతుంది. భూములు సాముదాయకంగా వుంటాయి. వ్యక్తిగత ఆస్థికి ఎక్కువ విలువ ఇవ్వబడటం లేదు. కూడబెట్టబడిన సొత్తుకు గానీ, ధన రూపంలోగానీ, వస్తురూపంలో గానీ వున్న సంపదకు అట్టే విలువలేదు. నిరుద్యోగానికి వస్తులకు, శీతల బాధకు ప్రతివారికీ రక్షణ కలిగించగల క్రమ బద్ధమైన ఆర్థిక విధానం వారిది. ఆనాటి సామాజిక వ్యవస్థను సోవియట్ రష్యా ఇంతవరకూ సాధించి వుండలేదు.

అందులో చాల లోపాలుండటం నిజమేకావచ్చు. ఉదహరణకు వ్యక్తిత్వం, పౌరస్వేచ్ఛ, ప్రజాస్వామిక పంచాయితీ పాలన అచట అంతగా

అభివృద్ధి పొంది వుండలేదు. అందుకువారి ముఠాధిపతుల వంశపారంపర్య హక్కులే కారణం. ఈ అధిపతుల ప్రాబల్యం, వారి మాంత్రిక వైద్యులు వారి ఇతర ఆశయాలు సాధారణంగా హానికరమైనవి. అభివృద్ధికి అవి ఏమాత్రం తోడ్పడ జాలవు.

ఈ ప్రజలు సాంఘిక ఆర్థిక సంస్థలకు శ్వేతాధిక్యత అమిత వినాశన కరమైంది. వారి ప్రజాస్వామిక సంస్థలను, సంప్రదాయాలను, అభివృద్ధి పర్చడానికి బదులు, వారి అధిపతుల, పంచాయితీ పెద్దల నియంతృత్వాధి కారాలను బలపర్చినవి. వారి సామాజిక ఆర్థిక వ్యవస్థల్ని ప్రోత్సహించ టానికి బదులు వ్యక్తిగత ఆస్థి అనే మత్తెక్కించింది. వారిఆటవిక క్రమబద్ధ ఆర్థిక విధానం ఆధునికం చేయటానికి బదులు దానిని బ్రద్దలు చేయడానికి ప్రయత్నించింది. వారిభూముల మీది సామాజిక ఆస్తిహక్కుల్ని రక్షించ టానికి బదులు, అందులోనుంచి భూ ఖండాలను, యూరప్ నుండి ఆసియా నుండి వలస వచ్చిన వారికి నామమాత్ర ధరలకు అమ్మివేసినవి. ప్రతివారికి సమానమైన గౌరవ నీయమైన జీవన భృతిని కల్పించే వారి సాంఘిక విధానాలను పటిష్టంచేయటానికి బదులు పట్టణాలలోని భయోత్పాతా లకు, నిరుద్యోగానికి, అస్థిరత్వానికి, పస్తులకు ఆహుతయ్యేట్లు హెచ్చు మంది నీగ్రోలు అచటికి తరుమబడ్డారు. వారి స్వయంపోషక ఆర్థికవిధా నాన్ని ధ్వంసంచేసి, దానిస్థానే ప్రమాదకరమైన, వినాశకరమైన, ప్రపంచ మార్కెట్ల మీద ఆ ప్రజలందరినీ ఆధారపడేట్లు చేసింది.

సామ్రాజ్యవాదంచేత, వారిమీద రుద్దబడిన ఈ అభివృద్ధి నిరోధక విధానం యొక్క భయంకర ఫలితాలను తెల్సుకోవడానికి నీగ్రోప్రజలకు సహజంగా చాలకాలం బట్టింది.

అయితే, సామ్రాజ్యవాదం వారి మధ్య ప్రవేశ పెట్టిన పెట్టుబడి దారీ వ్యతిరేక విప్లవకర శక్తులను, ప్రభవింపచేసింది. ఆవిధంగా గోల్డు కోస్టు, బెల్జియన్ కాంగో పట్టణాలలోని నీగ్రో కార్మికులు, క్రెడ్ యూనియన్ల క్రింద వ్యవస్థీకరించబడి స్థానిక సమ్మెలను, విస్తృత సమ్మెలను జరుపటం ద్వారా తమ ఐరోపా యజమానులను తీవ్ర భయాందోళనకు గురి చేయ మొదలిడినారు.

గోల్డు కోస్టులో, ఈవ్ట్ కోస్టులో ప్రవేశ పెట్టబడిన కోకో, కాఫీ లవంగం, పత్తి, నూనెగింజలు మొదలైన వ్యాపార పంటలను ప్రవేశ పెట్టడంవలన చిన్న చిన్న నీగ్రో రైతుల బృందాల సంఖ్య పెచ్చు పెరుగుతూ వచ్చింది. ధనరూపమైన ఆర్థికవిధానంలోని విడదీయరాని చిక్కులను, పెట్టుబడిదారీ కుతంత్రాలను అర్థంచేసుకోవడానికి వారు ప్రారంభించారు. ఆర్థిక మాంద్యంవలన వచ్చిన బాధల ఫలితంగా సహకారాన్ని పెంచుకోవలసిన అవసరాన్ని వారు గుర్తించారు. అందువల్ల వారు తమ సహకార సంఘాలు స్థాపించి అభివృద్ధి పొందించుకున్నారు. వాటిని సక్రమంగా నిర్వహించడంద్వారా ఆత్మ విశ్వాసాన్ని పొందగలిగారు. ఇలా వారు, తమ పంటల విక్రయ సందర్భంలో అడ్డువస్తున్న దళారీ వ్యాపారాన్ని నిషేధించమని అభ్యర్థింప మొదలుపెట్టారు. ఇది యూరప్ వ్యాపారుల్ని గానీ, సివిల్ ఉద్యోగుల్నిగానీ సంతోషపెట్టలేదు. కాబట్టి వారి దమన విధానం ప్రయోగించబడింది. దానికి వ్యతిరేకంగా నీగ్రోల సుసంఘటిత ప్రతిఘటనోద్యమం ప్రారంభమైంది. ఆ విధంగా తూర్పు-పడమర ఆఫ్రికా నీగ్రో ప్రజలలో ఆధునిక పద్ధతులమీద రాజకీయ ఆందోళనా ప్రేళ్ళు పాతుకుపోయినవి. భారత దేశంలోవలె ఆఫ్రికాలో కూడ నీగ్రో రైతు ప్రజల దినదిన ప్రవర్ధమానమౌతున్న పోరాటాలు, వారి స్వాతంత్ర్య రాజకీయోద్యమాలతో, విడగొట్టబడరాని రీతిగా పెనవేసుకుపోసాగినవి. కానీ అవన్నీ శైశవదశలోనే వున్నాయి. నైజీరియా ఆఫ్రికా ఇంతవరకు ఎలాగ, దక్షిణాఫ్రికావాసుల యొక్క, జాతి విచక్షణోన్మాదులైన తెల్లవారియొక్క దాడులను తప్పించుకోలేదో అలాగే నీగ్రో ప్రజలుకూడ ఇంతవరకు రాజకీయ సామ్రాజ్యవాద విస్తరణ అనే బెదరింపునుండి స్వతంత్రమై వుండలేదు. శ్వేతజాతుల చేతులలోనూ, నీగ్రేతర చేతుల లోనూ వ్యాపారమంతా కేంద్రీకరించబడి వుండటంచేత, నీగ్రోల జాతీయ పోరాటాలన్నీ విధిగా రైతాంగ పోరాటాలు కాకతప్పవు.

ఆఫ్రికన్ రైతాంగ తిరుగుబాట్లు :

ఎన్నో మారులు స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవటానికి, సాధించుకోవటానికి పోరాడకుండా ఐరోపా సామ్రాజ్య వాదానికి నీగ్రోలు అంత

సులభంగా లొంగిపోలేదని 'డ్యూబాయిస్' వ్రాసిన "నల్లమూక" అనే గ్రంథంలోని విషయాలు ఋజువు చేస్తున్నాయి.

"యూరప్ ఆదేశాలవల్ల ఆఫ్రికా రక్తప్లావితం అయిందనే చెప్పాలి. ఆఫ్రికాలోని బానిస వ్యాపారం వల్ల అసంతృప్తివుండటమేకాక 1659 నుండి 1893 వరకు దక్షిణ ఆఫ్రికాలో పదకొండు జులు యుద్ధాలు జరిగాయి. అశాంతికి వ్యతిరేకంగా ఇంగ్లీషువారు ఏడు యుద్ధాలు చేశారు. బెనిన్ చుట్టుపట్లకూడ యుద్ధాలు జరిగినాయి. డెహోమెసిలాంటి పశ్చిమాఫ్రికాలోని ఇతర భాగాలలోకూడ ఫ్రెంచి యుద్ధాలు జరిగినాయి. ఇథియోపియా, సూడాన్‌ల మీద ఇంగ్లీషువారి దాడి జరిగింది. దాని ఫలితంగా 'మాధి' ఉద్భవించింది. తూర్పు ఆఫ్రికాలో ఇంగ్లీషువారు జర్మనులు ప్రవేశించినపుడు ఎన్నో తిరుగుబాట్లు జరిగాయి. ఇక ఈజిప్టులో, ట్యూనిస్‌లో, ఆల్జిరిస్‌లో, మొరాకోలో జరిగిన విప్లవాలను; ఫ్రెంచి ఈక్వెటారియల్ ఆఫ్రికాలో, బెల్జియం కాంగోలో, జర్మన్ సైబుతి ఆఫ్రికాలో జరిగిన చిల్లర తిరుగుబాట్లను గురించి చెప్పనవసరమేలేదు. ట్రిపోలియాలో, ఎరిట్రియాలో, అబిసీనియాలో, ఇటాలియన్‌ల చిత్ర వధ ఇక వుండనే వుంది."

"1904-06 మధ్యకాలంలో బెల్జియం కాంగోలో జరిగిన తిరుగుబాటు, 1923-24 మధ్య డహోమీలో జరిగిన తిరుగుబాటు, 1916 లో సెనిస్సీ తిరుగుబాటు, 1923 లో ఫ్రెంచి కాంగోలో జరిగిన కల్లోలం... 1822 లో కెన్యాలో జరిగిన హ్యారీతుకు తిరుగుబాటు, ఇంగ్లీషు ఉద్యోగుల సంస్థ క్రిందవున్న సూడాన్ సైనికుల తిరుగుబాటు, జోర్డాన్ కాలేజీ విద్యార్థులు జరిపిన హత్యలు, 1920 లో దక్షిణాఫ్రికాలో జరిగిన పోర్టు ఆలీస్ దారుణాలు, 1925 లో బ్లోయం ఫాంటిన్ కల్లోలం, 1891 లో జర్మన్‌లకు వ్యతిరేకంగా జరుపబడిన వాహియా తిరుగుబాటు, 1905 లో తూర్పు ఆఫ్రికాలో జరిగిన 'మాగి-మాగి' ఉద్యయం, సైబుతీ ఆఫ్రికాలో హౌరోను రూపుమాపటం, ఉగాండాలో కాథలిక్కులు జరిపిన అమానుష చిత్రవధ.....1944 లో సియెర్రాలియోన్‌లో జరుపబడిన గుడిసెపన్ను తిరుగుబాటు, 1906 లో జులూ తిరుగుబాటు.....ఈ మొదలైన

వాటిలో లెక్కించటానికి వీలులేనంతగా అసంఖ్యాక ప్రజానీకం అసువులు గోల్పోయారు. ఈ యుద్ధానంతర సంవత్సరాలలో ప్రతి వలస దేశంలో కూడా చిన్నచిన్న తిరుగుబాట్లు, సమ్మెలు, ఆందోళనలు జరుగుతూనే వున్నవి."

అనేక దశాబ్దాలకు ముందుగానే రష్యనులు అనుసరించిన భూదగ్ధ విధానానికి ఆఫ్రికన్ నైతులు మార్గదర్శకులయ్యారని ఈ క్రింది సంఘటన తెలియజేస్తున్నది. 19వ శతాబ్దపు ఆరవ దశాబ్దంలో సోజా జాతి నుండి ఒక నాయకుడు బయలుదేరి "తమ పశువుల రక్తాన్ని దేవునికి బలిచేసినట్లయితే, తమ విలువైన ప్రియమైన ఆస్థిపాస్థుల్ని త్యాగంచేసినట్లయితే ఈ శ్వేతజాతి దోపిడీదారుల్ని ఆ మహాసముద్రంలోనికి తరిమివేసి కాఫర్ దేశాలనుండి మహావీరుల్ని భగవంతుడు తిరిగి రప్పించగలడు." వారు కండలు చెండి, రక్తాన్ని చిందించిన ఫలితం నల్లప్రజల ఆర్తనాదాలు, దారుణమైన కరువుకాటకాలు ఒక లక్షదాక మలమల మాడిపోయారు". విజేతలైన శ్వేతజాతుల ఆధిపత్యానికి లొంగకూడదని, తమకుతామేగానే నల్లజాతిస వంశీయులు కారిబియన్ సముద్రంలోనికి దుమికి పూర్ణాహుతి అయిపోయిన ఈ మహాత్యాగం అన్నింటినీ త్రోసిరాజంటుంది.

నూతనాఫ్రికా :

ఆఫ్రికాలోనూ, దాని విస్తరణలైన వెస్టిండీస్‌లోనూ, సంయుక్త రాష్ట్రాలలోనూ ఉన్న నీగ్రోలు తధితరులు తమనిగూర్చి తాము ఆలోచించుకో ప్రారంభించారు. అంతకుముందు యూరప్ వేషధారణ సాంఘిక జీవితంమీద వారికున్న మమకారాన్ని, అనుకరణ తత్వాన్ని క్రమేణ పదులుకోనారభించారు. ఇంగ్లీషులోనూ, వారి స్థానిక భాషలలోనూ ఎన్నో వార పత్రికలూ దిన పత్రికలూ ప్రారంభించి వాటిని ఆఫ్రికాలోనూ, వెస్టిండీస్‌లోనూ, సంయుక్త రాష్ట్రాలలోనూ ప్రచురిస్తున్నారు. అమెరికాలోని నీగ్రోలుకూడ శ్వేతజాతులవారిని అనుకరించడం మానుకుని, వారి మాటల్ని వినడం చాలించి, ఆఫ్రికా పద్ధతుల్ని భావాల్ని అనుకరించ మొదలుపెట్టారు.

డాక్టర్ డ్యూబాయిస్, జార్జి పెడ్ మోర జోమో కెన్యాటా, మెకనిక్, డాక్టర్ మెలియార్; పీటర్ అబ్రహాం, కాయినాంజ్ ఆదిగా గల నీగ్రో ప్రజ్ఞావంతుల ప్రాబల్యంతో వారు వారి స్థానిక జాతీయ సంస్థల నన్నింటినీ కలిపి పాన్ ఆఫ్రికన్ కాంగ్రెస్‌గా రూపొందించుకున్నారు.

ప్రతి సామ్రాజ్యవాద చిహ్నానికి వ్యతిరేకంగానూ, ప్రతి శాసన విధానానికి వ్యతిరేకంగాను వారు వ్యవహరించసాగారు. రాజకీయ ఆర్థిక రంగాల రెండింటిలోనూ వారు వలస విధానాన్ని అంతం జేయ నిశ్చయించుకున్నారు. "వలస రంగుజాతుల ప్రజల స్వాతంత్ర్య సంఘటన"ను ఏర్పాటు జేయాలనే మా ప్రతిపాదనను వారు ఆహ్వానించారు. జాతి-వర్ణ-విచక్షతకు వ్యతిరేకంగా మిత్రరాజ్య సమితి సమావేశంలో విజయవంతమైన పోరాటాన్ని కొనసాగించినందుకు వారు భారత జాతీయ నాయకుల్ని అభినందించారు. (నవంబర్-డిసెంబర్ 1946)

ఏ కొందరో వ్యక్తులు విజయాలు పొందిన మాత్రాన వలసదేశాల ప్రజా సమస్యలు పరిష్కరించబడజాలవని పాన్ ఆఫ్రికన్ కాంగ్రెస్ గుర్తిస్తున్నది. జాతి విచక్షణా ప్రాతిపదికలమీద విభజించబడిన ఈ ప్రపంచంలో ఒకరిపై ఒకరు విజయాలు సాధించామని జెప్పుకోవటం సహజమైంది. ఒకరకమైన సామ్రాజ్యవాద తత్వానికి బందీకృతులై, తమ స్వాతంత్ర్య సంపాదనకోసం పోరాడుతున్న ప్రజా సమూహం, ఇతర సామ్రాజ్యవాద దేశాలలో ఆ ఆశయంకోసరమే పోరాడుతున్న ప్రజలపై, యుద్ధానికి పంపబడుతారనే విషయం, ఈ ప్రపంచ యుద్ధాల అనుభవాల వల్ల స్పష్టపడింది, అందువల్ల, ఈ వెనుకబడిన-దిగజారిన-నలిపి వేయబడిన ఆఫ్రికన్ ప్రజలు, అందరి అభివృద్ధిని నిరోధిస్తారనే విషయం ప్రపంచం తెల్సుకోవాలని నిర్ణయించబడింది. కాబట్టి, ఏ జాతికి—ఏ దేశానికి సంబంధించి వున్నా, అందరి ప్రజల ఏకైక కలఫ్యాన్ని గూర్చిన, చైతన్యాన్ని రగుల్కొన్పవలసిన బాధ్యతను అది గుర్తిస్తున్నది. ఈ కారణాన ప్రఖ్యాత నీగ్రో రచయిత అయిన మిష్టర్ పీటర్ అబ్రహాం ఈ విధంగా అంటున్నాడు. "సమస్త ప్రజల సాంఘిక ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యాలకు ప్రపంచ వ్యాప్తంగా జరిగే పోరాటానికి ముందు, సామ్రాజ్య వాద నిర్మూలన మనే

ఆశయం వుండితీరాలి. మానవ స్వాతంత్ర్యానికి జరుపబడే ఆ పోరాటంలో వలస జాతి ప్రజల స్వాతంత్ర్య ఐక్యసంఘటన ప్రధానమైన ప్రత్యేకమైన పాత్రను నిర్వహించగల శక్తి గలిగివున్నది. అది 'వలసల నుండి వైదొల గండి' అనే నినాదాన్ని రేపింది. వలస జాతుల మధ్య సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో లండల్‌లో ఒక సమావేశం జరుపబడింది. 1945వ సంవత్సరంలో నిజమైన ప్రథమ పాన్ ఆఫ్రికన్ కాంగ్రెస్ ప్రపంచ నీగ్రో చైతన్యాన్ని గూర్చి మాంచెష్టర్ పట్టణంలో ప్రకటించింది. లండన్ సమావేశ లక్ష్యాలను అమోదించింది. వలసల – రంగు జాతుల ప్రజ' అనే నా సిద్ధాంతాన్ని గురించి చెబుతూ, "జాతీయ స్వాతంత్ర్య ప్రాంగ ణంలో నున్న భారత దేశం నుండి రంగా ఈ సహోద్యమానికి సిద్ధాంత ప్రాతి పదిక తీసుకు వచ్చాడు" అని ప్రకటించారు (1946)

1946-47-48 లో నా యూరప్ పర్యటనల రెండింటిలోనూ పాన్ ఆఫ్రికన్ కాంగ్రెస్ నాయకులను యూరప్‌లోని వారి పఱుల వారిని కల్సుకొని వారితో చర్చించి అనుభావాలను పరస్పరం చెప్పుకునే సదవ కాశం నాకు ఇటీవలనే కలిగింది. మా చర్చల ఫలితంగా ఏషియాటిక్-ఆఫ్రికన్ యునైటెడ్ కమిటీ, ఆఫ్రికకన్--ఏషియాటిక్—యూరోపియన్ పీపుల్సు కాంగ్రెస్, బ్రిటిష్ సెంటర్ ఫర్ కలోనియల్ ఫ్రీడంలాంటి అతి ప్రధానమైన సంస్థలు నెలకొల్పబడినాయని చెప్పడానికి నేను సంతో షిస్తున్నాను. పాన్ ఆఫ్రికప్ కాంగ్రెస్, ఆఫ్రికా ప్రజల నిత్యజీవితాన్ని ప్రతిబింబింపచేయటానికి, వారి సజీవవాణిగా "పాన్ ఆఫ్రికా" అనే పత్రికను ప్రారంభించనున్నట్లు ఇటీవలి భోగట్టానుబట్టి తెలుస్తున్నది.

కలోనియల్ అండ్ కలర్డ్ పీపుల్సు ఫ్రీడం ఫ్రంటుకు రంగుజాతుల వలస దేశాల ప్రజలలో మంచి ప్రాబల్యం వస్తున్నదని పాన్ ఆఫ్రికన్ ఫెడరేషన్‌కు సంబంధించిన మిష్టర్ పీటర్ అబ్రహాం ఉద్ఘాటించాడు. యూరప్‌లోని వామపక్షాల విధానాలను రూపొందించటంలో వలసదేశాల ప్రజలకు ఎలాటి ప్రాబల్యమూ లేదని అతడు గుర్తించాడు. పాశ్చాత్య దేశాల వామపక్షోద్యమం నిజంగా యూరప్ ఉద్యమమే! ధర్మక ర్తృత్వమనే ప్రత్యేకసాకుతో వలసదేశాలమీద ఏదో ఒకవిధమైన అంతర్జాతీయ ఆధి

పత్యం ఉండాలని సూచించడంవల్ల అచటి వాసుపత్యాలు సామ్యవాదసూత్రాలను ఏనాడో ఖూనీ చేసిన నేరానికి పాల్పడినవి. సోషలిస్టు చరిత్రయొక్క సుదీర్ఘ గమనంలో ఎక్కడో ఒక చోట మానవులందరికీ ఏ నిర్బంధాలూ లేని 'సత్వర స్వయం నిర్ణయం' అనే హక్కు ఇవ్వబడాలనే సూత్రం అదృశ్యమై పోయింది. అదే దీనికి కారణం. కలోనియల్ పీపుల్స్ ప్రీడం ప్రంటు జననమే దీని ఫలితం. వారి విముక్తి వారి చేతుల్లోనే వున్నదని, దానికి తగిన ప్రయత్నం వారే చేయాలనే వారి నిర్నిబంధ సమ్మతికి ఇది ప్రాతినిధ్యం వహిస్తున్నది... రంగా సిద్ధాంతవేదిక సవిమర్శకంగా వున్నదే కానీ స్వేతజాతికి వ్యతిరేకంగా లేదు. కానీ అది వలస దేశాల ప్రజలు వారి దేశ పరిస్థితుల ననుసరించి వారే తమ పోరాటాలను నడుపుకోవాలని మాత్రం గట్టిగా ఉద్ఘాటిస్తున్నది.

ఉదాహరణకు 1946 నవంబరులో జమైకాకు సంబంధించి మిష్టర్ నార్మన్ మాన్ లేకేసి ఈ విధంగా ప్రకటించాడు. "ప్రపంచ బానిస దేశాల ప్రజలు, స్వతంత్ర మానవులుగా ముందుకువచ్చి సామ్రాజ్యవాద విధాన దుష్పలితాలను రూపుమాపాలని కోరేరోజు వచ్చేంతవరకు, ప్రపంచ జాతులమధ్య నున్న సంబంధాలు సందేహాస్పదమనే బాంబులుంచబడి ఎప్పుడైనా ప్రేలగల పరిస్థితి కొనసాగగలదు. సామ్రాజ్యాలలో నాకెన్నడూ విశ్వాసంలేదు. అధికారాన్ని గట్టిగా కోరగల శక్తివున్న ప్రజలే వారిని వారు పాలించుకోగలరు. బైటనుండి అందివ్వబడిన ఏ అభివృద్ధిగానీ, ఏ విధానంగానీ, ఏ దయాదాక్షిణ్యంగానీ, ఏ దానాధర్మంగాని ప్రజలకు అభివృద్ధిని ప్రసాదింపజాలదు. అభివృద్ధి మార్గాలు దేశంలోనే వున్నవి. మన స్వాతంత్ర్య ప్రియమైన హృదయం తిరోగమనం లేని, అణచివేయరాని ఆత్మవిశ్వాసంగల కార్యక్రమంతో వుండటం, దాని కొక పరిశోధనే".

కార్యక్రమానికి సంబంధించి ఆయనిలా అన్నాడు, "మన కవసరమైన ఆత్మ త్యాగాభివృద్ధి హెచ్చి ఉద్రేకపర్చగల సామ్యవాద కార్యక్రమం కంటే వేరేమార్గం నాకు తెలియదు. ప్రతి వలసదేశ నివాసి అతనిశక్తినంతా ట్రేడ్ యూనియన్ల్లోకి కేంద్రీకరించాలి. అందులోవున్న ఆర్థిక

అవకాశాలకోసరమేగాక, తుదకు సాధారణ ప్రజానీకంలో, విశ్వాసం రూపొందించుకున్న అదొక మహోద్యమం గనుక, వలసదేశవాసి సహకారోద్యమాన్ని బలపర్చి పెంపొందించడానికి ప్రయత్నించాలి. ఒక సంస్థ వ్యవస్థాపన—అభివృద్ధి, ట్రేడ్ యూనియన్‌లు అసంఖ్యాక ప్రజానీకాన్ని ఉద్రేకపర్చినవి. అందువల్ల వారు పేదరికంతో, ప్రజానీకంలో కష్టపడి పని చేయడంలో, గల సౌకర్యాన్ని—సౌలభ్యాన్ని అనందాన్ని చూడగలిగి వాటిని కాగలించుకోవడానికి సమ్మతిస్తున్నారు."

సూడాన్‌లో కూడ యుద్ధ సమయంలో ఉమ్మా పార్టి వ్యవస్థీకరించ బడింది. తమ స్వతంత్ర ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని నిర్మించడానికిగాను సూడాన్ ప్రభుత్వం సూడాన్ వాసులకే యిచ్చివేయబడాలని ఇప్పుడది డిమాండ్ చేస్తున్నది.

*బెల్జియన్ కాంగో:

1944 లో బెల్జియన్ కాంగోలో 30,28895 మంది ప్రజలున్నారు. ఇందులో 6,91067 మంది అమితబలిష్టులైన కార్మికులు. వీరిలో 3,33433 మంది తమతమ ఇళ్ళకు చాల దూరంగా పనిపాటల్లో వున్నారు.

భౌతిక పథంలో పెచ్చు కోర్కెలను కోరుతున్నట్టి యూరోపియన్‌ల ట్రేడ్‌యూనియన్ డిమాండ్లచేత దెబ్బతినిన కార్మికుల హృదయాలలో విప్లవం చెలరేగుతూ వచ్చింది.

యుద్ధ ప్రయత్నానికి కానుకగా ఆఫ్రికన్ సబ్ జిల్లాలలో తమమీద రుద్దబడుతున్న పనిని తప్పించుకోవడానికి వీలుగా, యూరప్ దేశాల కేంద్రాలకు పెచ్చు మంది ఆఫ్రికన్‌లు వలసబోయారు. సాంఘిక దుస్థితికి వస్తువుల కొరతకుకూడ మరొక కారణం, 1941 లో యూరోపియన్ కార్మికుల సమ్మె అయినవెంటనే ఆసహనులైన కార్మికుల సాధారణసమ్మె ఒకటి ఏర్పడింది. ఆ తిరుగుబాటు యొక్క హింసాపూరిత విప్లవాత్మక స్వభావాన్ని చూచి సైనికులు రప్పించబడ్డారు.

---

*ఈ శీర్షికక్రింద తెలియ జేయబడిన సమాచారమంతా, 1945 మే, జూన్, "ఇంటిర్ నేషనల్ లేబర్ రివ్యూ" నుంచి తీసుకోబడింది.

18–19 శతాబ్దంలో రష్యాలో మాదిరి, 19వ శతాబ్దంలో ఇండియాలో మాదిరి, ఏ మతప్రవక్తో ప్రభవిస్తాడని విశ్వసించే ప్రజలను, వలసదేశాలలో, సాంఘిక రాజకీయ వ్యవస్థను కూలద్రోయటానికి, చాల మంది విప్లవనాయకులు ఉపయోగించుకుని, వారిని విప్లవధ్వజం క్రిందకు కేంద్రీకరించారు. ఈ తిరుగుబాటు చర్యలన్నీ కుహనాప్రవక్తల సామ్రాజ్య వ్యతిరేకులకు సంబంధించినవి. ముఖ్యంగా 'బ్లాక్ మిషన్'కు సంబంధించినవి. దక్షిణాఫ్రికాలోనూ, కొన్నేండ్లక్రితం కాంగోలో చేర్చబడిన రొడీషియాలోనూ ఒక బ్రహ్మాండమైన 'వాచ్ టవర్' ఉద్యమం నడిచింది. ప్రస్తుతం వున్న అన్ని అధికారాలకూ వ్యతిరేకంగా జరుగనున్న పోరాటానికి నాయకత్వం వహించటానికి 'ఎహోవా' భూమికి దిగి రానున్నాడని ఇది ప్రకటించింది. అతడు "శ్వేత జాతులచేత రుద్దబడిన బానిసత్వాన్నుండి, ఆర్థికత్వాన్నుండి ఆఫ్రికన్లను విముక్తిచేయగల"డని కూడ ప్రకటించింది. మిష్టర్ బుమ్‌రీ అనే ఒక నాయకుడు ఆ విధంగా మస్సిసిలాబాటు జాతులను తిరుగుబాటు చేయించాడు. అతడు పనులన్నీ నిలిపివేయమని ఆజ్ఞాపించాడు. గని కార్మికులు పనుల్ని వదలిపెట్టేట్టు చేయడం అతడు చేసిన ఘనకార్యాలలో ఒకటి. తరువాత అతడు అతని కార్మికులు అరెస్టు చేయబడినారు. వారి తిరుగుబాటు అణచివేయబడింది. లాలాబాగ్ సైనిక స్థావరంలో జరిగిన మరొక తిరుగుబాటు కూడ చాల దారుణంగా అణచివేయబడింది.

ఇటీవలి నివేదికలు ఇలా చెబుతున్నాయి. "ఎక్కడ చూచినా యుద్ధంనుండి తిరిగివస్తున్న వ్యక్తులలో, అధికారం చెలాయిస్తున్న శ్వేత జాతుల ఉనికికే భంగం కలిగించే దేశీయులకు కూడా, ఆశ్చర్యాన్ని కలిగించే ఉప్పొంగించే అభిప్రాయాలు మాకు కానవచ్చాయి."

ఆ విధంగా ఈ అంధకార బంధురమైన వలసదేశీయులు కూడ వినూతనాభిప్రాయాలతో అసంతృప్తితో, తిరుగుబాట్లతో, విప్లవాత్మక తత్త్వంతో అట్టుడికిపోతున్నారు. నవ్య వ్యవస్థను సమీపిస్తున్నది ఆఫ్రికన్ రైతుగాక మరెవడు?

ఉగాండ :

ఉగాండ బ్రిటిషువారి వలస దేశంకాదు. 1900 నాటి ఉగాండ సంధి ననుసరించి అది రక్షిత ప్రాంతమైంది. అందులో వున్న నీగ్రో ప్రజలు ప్రస్తుతం బ్రిటీషు సామ్రాజ్యాధిపత్యంనుండి విడివడి స్వతంత్ర ప్రభుత్వాన్ని స్థాపించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. 'మిష్టర్ సేమాకులం ములుంబా' "మాకు ప్రజాస్వామిక ఆఫ్రికన్ ప్రభుత్వం కావాల"ని చెప్పాడు.

టోటమిక్ సాంఘిక వ్యవస్థ క్రింద 'బటాకా' అంటే, అన్ని తెగల పెద్దల అధ్వర్యాన, ప్రజలందరూ ఏకమయ్యారు. ఉగాండ జాతీయ సంస్కృతికి, అభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలు ప్రజలచేత 'బటాకా'కు అంటే పెద్దలకు సమర్పించబడినాయి.

'మిష్టర్ సేమాకులా ములుంబా' "పరిపాలనా సౌలభ్యం కోసం, బ్రిటీషు ప్రభుత్వం మా దేశాన్ని ముక్కలు ముక్కలుగా విభజించింది. క్రైంచి- బ్రిటీషు మిషనరీల మధ్యనున్న వైరుధ్యాల వల్ల మత వైరుధ్యం ప్రజల్ని మరింత విభజించింది. ప్రభుత్వాలు పరస్పర జాతి ద్వేష జ్వాలలను రేపాయి. ఆ విధంగా గత 70 ఏండ్ల నుండి అనైక్యత అభివృద్ధి చెందింది" అని చెప్పాడు.

బటాక ప్రజలలో గొప్ప ప్రాబల్యాన్ని సంపాదించింది. బ్రిటీషు వారికి అది యిష్టం లేకపోయింది. దమన విధానోద్యమం ప్రారంభింప బడింది. బటాక నాయకులైన, శభాంక, కిబుక అనేవారిని, ప్రభుత్వం స్వాతంత్ర్యోద్యమాన్ని అణచివేసే ఉద్దేశంతో, 1948 ఆగస్టులో బంధించింది. ఇది పూర్తిగా రైతాంగోద్యమమే !

నైజీరియా :

ఈ వలసలో గూడ ప్రజలలో ఎక్కువ చైతన్యం వచ్చింది. ఇటీ వలనే బ్రిటీషువారు దమన విధానాన్ని ప్రారంభించారు. "విప్లవానికి ఒక పిలుపు" అనే రాజద్రోహకరమైన ఒక కరపత్రాన్ని ప్రచురించి పంచి పెట్టినందుకు, తదనుకూలంగా మాట్లాడినందుకు, రాజద్రోహ నేరం క్రింద

ప్రభుత్వం నలుగురు నాయకులమీద నేరాలు మోపింది. 'రాజకీయ నైజీరియా' నేడొక శిక్షరాన్నందుకుంది. సామ్రాజ్య శక్తులకు వ్యతిరేక పోరాట దళలో జాతీయత వుంది.

డాక్టర్ అజికియు చేసిన ఉపన్యాసానికి, అతడి నాయకత్వానికి, "రివార్డ్ అండ్ పెనాలిటీ" అనే శీర్షిక ఇవ్వడంలోనే ఆఫ్రికా ప్రజలు, వారి నాయకులు, కార్మికులు, నాయకత్వపు విలువను గుర్తిస్తున్నారని తెలుస్తుంది. భారత దేశపు విజయవంతమైన స్వాతంత్ర్య పోరాటాన్ని వారు చాల ఉత్సాహంతో పరిశీలిస్తున్నారు. మహాత్మాగాంధీ, పండిత నెహ్రూ ప్రబోధాలనుండి, విజయాలనుండి వారు పాఠాలు నేర్చుకోవటానికి ప్రయత్నిస్తున్నారు. ఒక నాయకుడు ధైర్య–స్థైర్యాలు, నీతి నియమాలు కలిగి వుండాలని తుదకు తన ఆత్మ విశ్వాసానికి కట్టుబడి వుండాలని... దేశ బహిష్కరణ– నాయకత్వానికి కలిగే ఒకానొక శిక్ష అని అజికియు చేసిన ప్రకటన వారికి వున్న బాధ్యతాయుత జ్ఞానానికి నిదర్శనం.

నవ్యాఫ్రికా సిద్ధాంతాన్ని ప్రచారం చేసినందుకు మేకస్‌గార్వే దేశం నుండి బహిష్కరించబడినాడు. ఆఫ్రికాలో ఎచ్చట చూచినా నీగ్రో ప్రజలు భారత స్వాతంత్ర్య సాధనను జూచి ఉద్రేకం పొందారు. వారందరూ గాంధీ పథాన్ని అవలంబించటానికి ఆసక్తులై వున్నారు. "సత్యమనే జ్యోతి ఒకమారు వెలిగించబడితే అది ఎల్లప్పుడూ జ్వాజ్వల్యంగానే వెలుగుతూ వుంటుంది. మార్గాన్ని చూపటానికి స్వతంత్ర వ్యక్తులు ఎప్పుడూ నడుస్తూనె వుంటారు. నవ్యాఫ్రికా మనస్తత్వం నిజంగా అలాంటిది."

(ఎంపైర్ జనవరి 1949)

1948 లో పారిస్‌లో సమావేశమైన పీపుల్సు కాంగ్రెస్ వలసదేశ ప్రజల తరఫున ఈ క్రింది సాంఘిక, ఆర్థిక వాంఛల్ని బహిర్గతం చేసింది. ఎ. సమగ్ర వ్యవసాయ సంస్కరణావసరం :

ప్రజలలో అధిక సంఖ్యాకులు రైతులు. కాని వారిలో లక్ష మంది ఆకలి దప్పులతో మలమలమాడే పరిస్థితుల్లో వున్నారు. భూతృష్ణ వర్ణింప

రానిది. భూమి సమస్య వారికి ప్రాథమికమైంది. భూమి బీటలు వారడం వలన నష్టపడుతుంది. జలాధారాలు ఎరువులు లాభదాయకమైన వ్యవసాయం లేవు. అచట యంత్ర సహాయ కొరత హెచ్చు. శాస్త్రీయ వ్యవసాయ విద్యలకు, సహకార వ్యవస్థల (ఋణ–విక్రయ–వ్యవసాయ) కు కూడ చాల కొరతగానే వుంది.

బి. గ్రామ ప్రాంతాలలో సహకార విధానం ద్వారా స్థాపించబడిన గృహ పరిశ్రమలతోపాటు పరిశ్రమాభివృద్ధి కూడ అవసరం :

ప్రత్యేక పరిశ్రమ, సమగ్ర పారిశ్రామికాభివృద్ధికి ఇకమీద దారి తీయదు. అది ఏ విధంగా చూచినా లాభేచ్ఛతో కూడుకుని వుంటుంది. ఏ భవిష్యదభివృద్ధి అయినా వలసదేశ ప్రజల ప్రతినిధులతో స్వేచ్ఛగా సహకరించి చర్చించినమీదటనే ప్రభుత్వంచేత చేయబడాలి. స్థాపించబడిన పరిశ్రమలు, స్వతంత్ర రాష్ట్రాలు స్థాపించబడిన వెంటనే వాటి ప్రభుత్వాలకు ఇచ్చివేయబడాలి. వాటికి, ప్రస్తుతమున్న పరిశ్రమల భావి ప్రతిపత్తిని నిర్ణయించే హక్కును వాటికి పుండేట్లు గుర్తించాలి. ఈ మధ్య కాలంలో యునిల్వర్ లాంటి గుత్త వ్యాపారాలను సమాజపరం గావించి ప్రజల లాభం కోసరం ఉపయోగించాలి. ఇతర పరిశ్రమల లాభాలమీద హెచ్చు పన్నులు వేసి, ఆ నిధిని ఆరోగ్య విద్యావకాశాలను పెంపొందించటానికి వినియోగించాలి.

సి. ఆర్థిక, సాంఘిక రాజకీయ న్యాయ రంగాలలో వర్ణభేద దమన శాసనాల నన్నింటినీ వెంటనే రద్దుచేయాలి :

స్వేచ్ఛగా వ్యక్తులు కలుసుకోవటం, స్వేచ్ఛగా ఆందోళన చేయటం, స్వతంత్ర ముద్రణ, అడ్డుకోబడని క్రెడ్ యూనియన్, రైతు సంస్థ కార్యక్రమం మొదలైన హక్కులు పునరుద్ధరించబడాలి. వయోజన ఓటింగ్ ప్రాతిపదికమీద శాసన–పరిపాలనా సంస్థలు వెంటనే ప్రజాస్వామికం చేయబడాలి.

డి. మతాలకు, జాతులకు, అల్ప సంఖ్యాకులకు సంబంధించిన అన్ని సమస్యలలోనూ సంపూర్ణ నిస్పాక్షికత :

సామ్రాజ్యవాదం దాని అధికారాన్ని అలాగే అట్టిపెట్టుకోవ డానికి, విభజించి పాలించే విధానం ద్వారా మతకుల జాతి వివక్షతలను ఉపయోగించింది. నేడు కూడ పశ్చిమాఫ్రికాలో ముస్లింలకు, ఇతర జాతు లకు మధ్య మత వైరుధ్యాలను రేపుతూనె వున్నది. తూర్పు ఆఫ్రికాలో హిందూ, ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలనే హానికరమైన సూత్రాన్ని ఇటీవలనే ప్రవేశపెట్టింది. అలాటి విభజనకు సంబంధించి వాటిని అంత మొందించటమే లక్ష్యంగా వుండాలి.

ఇ. ఒక సమగ్రమైన ఆరోగ్య ప్రణాళిక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు, కనీస స్థిర వేతనాలు, 1943 లో అంతర్జాతీయ కార్మిక వ్యవస్థచేత ఆమోదింపబడిన పనిచేసే పరిస్థితులు— వీటి ప్రవేశం— విస్తరణ :

ఆఫ్రికాలో బిడ్డల మరణం, సగటున నూటికి 50 వంతులని అంచనా వేయబడింది. నిద్రాజ్వరం, వరుసజ్వరం, క్షయ, సుఖవ్యాధి, ఎలిక పాములు, తదితర రోగాలతో ప్రజలు బాధపడుతుంటే, డాక్టర్ల, నర్సుల, మందుల, హాస్పిటళ్ళ కొరత చెప్పరానిది. నైజీరియాలో 1 లక్ష 33 వేల మంది ప్రజలుంటే అచట ఒక డాక్టరు మూడు పడకలు వున్నవి. ఈ పరిస్థితి పై విషయాన్ని బుజువు చేస్తుంది. ముదుసలితనపు వుచిత వేతనం, నిరుద్యోగ భీమా, తదితర సాంఘిక రక్షణలు ఏమీ లేవు. ఏవైనా వున్నా అవి చాల తక్కువ.

ఎఫ్. ప్రతి బిడ్డకూ ఉచిత విద్య :

వలస ప్రజల నెదుర్కొంటున్న ప్రాథమిక సమస్య అవిద్యకు వ్యతి రేకంగా పోరాటం, సాంస్కృతిక వెనుకబడినతనం, పాఠశాలలు వీటి భవ నాలు, పుస్తకాలు, విద్యా నిపుణులు మొదలైన సహాయం వారికి కావాలి.

అమెరికా సంయుక్త రాష్ట్రాల రైతులు

అమెరికాలోని ఆదిమ ప్రజలు రెడ్ ఇండియన్‌లు. వారు శక్తి వంతులైన, ధైర్య సాహసోపేతులైన, విశ్వాస పాత్రులైన, సామాజిక తత్త్వయుతులైన ప్రజలు. వారు అడవుల్లోనూ, మైదానాల్లోనూ నివసించి, వారి ప్రజాస్వామికం ప్రసాదించిన స్వాతంత్ర్యం, సంఘాలు మొదలైన వాని ప్రయోజనాలను అనుభవించారు. కానీ వారు హెచ్చుగా వారి ముఠాధిపతుల అధికారం క్రింద ఉండవలసి వచ్చింది.

తెల్లవారు అక్కడకు ప్రవేశించినపుడు, అలా వలస వచ్చిన చాల కాలానికి కూడ, వారు ఈ సహాసోపేతులైన సైనికతత్వం కలిగిన ఇండియన్‌లతో పోరాడవలసి వచ్చింది. ఈ మహాప్రజను స్వాధీనం చేసు కోవడానికి చేసిన ప్రయత్నాల్లో తెల్లవారు ఎలాటి క్రూరదమన దోపిడి విధానాలను అనుసరించారో వారి ఆంగ్లేయ గ్రంథాలే బుజువు చేస్తున్నాయి. ఏనాడు రెడ్ ఇండియన్‌లు లోబడటానికి నిరాకరించారో అపుడు కృత నిశ్చయంతో వారి నిర్మూలనా విధానం కొనసాగించబడింది.

యూరప్ ఖండంలోని స్వేతజాతులు—దక్షిణ అమెరికాకు వలస వచ్చిన వారు—ముఖ్యంగా స్పెయిన్ వారు, పోర్చుగీస్ వారు, హెచ్చు మానవత్వం ప్రదర్శించి రెడ్ ఇండియన్‌లను క్రైస్తవ మతస్తులుగా మార్చటానికి ప్రయత్నించారు. వారిని ఓడించిన తరువాత వారిని సేవకులుగా గ్రహించి వారి జాతిని నిర్మూలించడం మానివేశారు. నేడు సంయుక్త రాష్ట్రాల్లో ఎచ్చటగాని రెడ్ ఇండియన్‌లనే ఒక జాతీయ తెగ లేక పోవడం, దక్షిణ అమెరికా దేశాలు హెచ్చుగా రెడ్ ఇండియన్‌లతో నిండివుండటం, దీని ఫలితమే అనవచ్చు. సంయుక్త రాష్ట్రాలలో కూడ తెల్లవారు చొచ్చుకొని రావటానికి వ్యతిరేకంగా రెడ్ ఇండియన్‌లు చివరి వరకూ ఒక బ్రహ్మాండమైన పోరాటాన్ని నడిపారు. అందువలననే ఈనాడు విస్తృతమైన ఆ దేశం మొత్తంలో కొన్ని లక్షల మంది రెడ్ ఇండియన్‌లే మిగల్చ బడ్డారు.

దక్షిణ అమెరికా రాష్ట్రాలలో చాల ప్రాంతాలలో భయంకరమైన బానిసత్వం నుండి, వెట్టి చాకిరినుండి, విముక్తి సాధించుకుని, రాజకీయాధికారాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. మెక్సికోలో లాగ చాల ప్రధానమైన సందర్భాలలో భూస్వాములను తొలగించి వారి అక్రమార్జిత భూ ఖండాలను లాక్కొని, వాటిని లక్షలాది రెడ్ ఇండియన్ రైతులకు పంచపెట్టడానికి సాహసించారు. ఆ విధంగా ఒక దేశంలోని సాహసోపేతులైన రైతుల్ని పూర్తిగా తుడిచిపెట్టిన పాప భూయిష్టమైన ఘోర చరిత్రను ఆధునిక సంయుక్త రాష్ట్రాలు కలిగి వుంటే, రెడ్ ఇండియన్‌లను జీవింపనిచ్చి, స్వతంత్రులను కానిచ్చి ఈ ఆధునిక దుర్భర పారిశ్రామిక ఆర్థిక విధానంలో కూడ వారి రాష్ట్రాలను వారే పాలించుకునేట్లు చేయగలిగిన కారుణ్యమైన అభివృద్ధిదాయకమైన చరిత్రను దక్షిణ అమెరికా రాష్ట్రాలు కలిసివున్నాయి.

ఉత్తర ప్రాంతాల్లోని కోస్తా రాష్ట్రాల్లో పెంపొందుతున్న పారిశ్రామిక వాణిజ్య ఆర్థిక విధానాలకు తగ్గట్లు యూరోపియన్ సెటిల్‌మెంట్‌లోని రైతులు మొట్టమొదటి నుండి తమ ప్రాధాన్యతను పోగొట్టకుండా ఉండటానికే ప్రయత్నింప నారంభించారు. కానీ హెమిల్టిన్ వంటి రాజకీయ వేత్తలు అభివృద్ధి పొందుతున్న పట్టణ కేంద్రాలను పెంపొందించటంలో వాణిజ్య వ్యాపారాల ద్వారా సత్వరాభివృద్ధికి ప్రోత్సాహమివ్వడానికి ఎక్కువ ఆసక్తి చూపారు. ఇది రైతులకు వారి మహానాయకులైన జఫర్‌సన్‌కు ఏ మాత్రం ఇష్టం లేదు. అందువల్ల వారి రాజ్యాంగానికి తండ్రియై, వారి దేశానికి తొలి అధ్యక్షుడైన వాషింగ్‌టన్ జీవించి ఉండగానే జఫర్‌సన్ నాయకత్వాన డెమోక్రటిక్ పార్టీని స్థాపించుకొని రాజకీయాధికారం కోసం పోరాడసాగారు. ఒక ప్రక్క వైట్ హౌస్‌లో అధికారం కోసం రాజ్యాంగ బద్ధంగా పోరాడుతున్నప్పటికీ, వారిలో కొందరు కొన్ని రాష్ట్రాలలో శిస్తు బహిష్కరణోద్యమాన్ని (మెసాచుసెట్‌లో సారాయి దుకాణాల మీద పన్నుకు వ్యతిరేకంగా) నడుపటానికి, ఉద్యుక్తులయ్యేంత వరకూ వెళ్ళారు. ఆ ప్రత్యక్ష చర్య ఫెడరల్ సైన్యాల బలమైన హస్తంతో అణచి వేయబడింది. కానీ వారి రాజకీయ చర్య మాత్రం అంత సులభంగా అణచి వేయబడింది కాదు. కడకు జఫర్‌సన్

అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. అతడధ్యక్షుడుగా నున్న రెండు సార్లు కూడ పారిశ్రామికాభివృద్ధి అనే ఉద్భతాన్ని అరికట్టి అమెరికా వైతాంగ ఉత్పత్తులకు దేశీయ మార్కెట్లలో రక్షణ గలిగించి, చౌక ధరలకు లభిస్తున్న పారిశ్రామిక దిగుమతులకు ద్వారాలు తెరచి వుంచాడు. దీనిలో అంతర్భూతమై వున్న "వైరుధ్యం" అతని విధానంలోని "వైతాంగ పక్షపాతం" సహజంగా వ్యతిరేకతను కొని తెచ్చింది. అందువల్ల వైతులు మరల అధికారాన్ని పోగొట్టుకున్నారు.

కానీ అధికారమున్న ఈ కొద్ది కాలంలోనే వైతులు తమ పన్నుల భారాన్ని తగ్గించుకోవటానికి పట్టణ పారిశ్రామిక వర్గాలతో సమానమైన ప్రతిపత్తిని సాధించటానికి ప్రయత్నించారు. వ్యవసాయాభివృద్ధికి తగినట్లు దేశంలో పారిశ్రామిక వాణిజ్య ప్రణాళికలను వారప్పుడు తయారు చేయక పోవుటచేతనూ, వ్యవసాయ పారిశ్రామికోత్పత్తుల మధ్య వాణిజ్యానికి సంబంధించి న్యాయమైన నిబంధనలు ప్రాతిపదికగా ఒక సాలోచిత ఆర్థిక విధానాన్ని రూపొందించుకో లేకపోవడం వల్లనూ, వారు వేగంగా వైట్‌హౌస్ మీద తమకున్న ప్రాబల్యాన్ని ప్రభుత్వం మీద తమకున్న ఆధిక్యతను కోల్పోయారు. 1829 లో జాక్సన్ అను వైతు మరలా ఒకసారి అధ్యక్షుడయ్యాడు. అప్పటినుండి అమెరికా అధ్యక్ష పదవి మీద వైతులు కొంత ప్రాబల్యాన్ని కలిగివున్నారు. కానీ అమెరికా వైతులు ప్రభుత్వం మీద తగిన ఆధిక్యత తిరిగి సాధించటానికి ప్రయత్నించే ముందు 1932 లో ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్టు ప్రభుత్వ స్థాపన వరకు వేచివుండ వలసి వచ్చింది. ప్రజాస్వామికం ఎడల వైతాంగానికి వున్న ప్రేమ ప్రదర్శనకు అధునాతన పారిశ్రామిక సమస్యల కనుగుణమైన సమగ్ర విధానం అనుసరింపక పోయినప్పుడు వైతులు అధికారాన్ని కోల్పోక తప్పదని ఋజువు చేయడానికి జఫర్‌సన్–జాక్సన్ల పరిశోధనలు చాల ప్రధానమైనవి.

సంయుక్త రాష్ట్రాల నీగ్రో రైతులు

అమెరికా అంతర్యుద్ధ ఫలితంగా నీగ్రోలు విముక్తి చేయబడిన వెను వెంటనే "ఫ్రీడ్‌మెన్స్ బ్యూరో" స్థాపించ బడింది. స్వతంత్రమైన నీగ్రో సమాజంలో అవి గొప్ప నైతిక ప్రాబల్యాన్ని సముపార్జించింది. అందు వల్లనే 1865 లో కారల్ స్కుజ్, ఈ బ్యూరో స్థాపించబడకున్నట్లయితే సాంఘిక నిర్మాణం ఆహోరోత్పత్తి పూర్తిగా తలక్రిందులై వుండేవని ప్రకటించగలిగాడు. దాని ఆశయాలు :—

(1) స్వతంత్ర నీగ్రోలు వేతన ఒప్పందాలు చేసుకోవడం కానీ, అమలు పర్చడంగాని నిరోధింపబడటానికి;

(2) స్వతంత్ర నీగ్రోల స్నేహితుడుగా న్యాయస్థాన ప్రాతినిధ్యం వహించటానికి;

(3) కనీస పరిమితిగల భూమిని ధనాన్ని ఇవ్వడం ద్వారా స్వాతంత్ర్యాల్ని ఫలప్రదం చేయడానికి;

(4) విద్యాలయాలను స్థాపించడానికి;

(5) ఆరోగ్య సంక్షేమ కేంద్రాలు ఏర్పర్చటానికి, అది కొంత కార్యక్రమం నిర్వహించిన తరువాత ఫ్రీడ్‌మెన్స్‌బుక్ ప్రచురించబడింది.

క్రొత్తగా సాధించిన రాజకీయ హక్కులను స్వతంత్ర నీగ్రోలు దక్షిణ రాష్ట్రాలలో రాజకీయాధికారాన్ని సాధించటానికి ఉపయోగించారు. తమ ఓట్లు వేయడం ద్వారా స్థానిక ప్రభుత్వాలను పట్టుకోవడంలో వారు కృతకృత్యులయ్యారు. నీగ్రోల సాంస్కృతిక స్థాయిని పెంచించటానికి తీవ్రమైన కృషి చేయడంలో కూడ విజయాన్ని సాధించారు. "1887 లో దక్షిణాదిన చాల ప్రాంతాలలో నల్ల, తెల్ల కార్మికుల ఆధిక్యతతో కార్మిక నియంతృత్వం స్థాపించబడిందని" డ్యూబాయిస్ చెప్పాడు. కానీ అది కార్మికులది కాదు; నియంతృత్వం కాదు. నిజంగా అది నీగ్రో శ్వేతజాతి రైతాంగం చేత సాధించబడిన ప్రజాస్వామికాధికారం.

ఈ ప్రభుత్వాలు వేద ప్రజలకు ప్రభుత్వ సహాయాలను అందజేసే కొత్త సాంఘిక శాసనాలను చేయటానికి పూనుకున్నవి. ప్రాథమిక విద్యా విధానాన్ని ప్రారంభించినవి. నీగ్రో పరిపాలన దక్షిణానికి ప్రసాదించిన మూడు ఘన కార్యాలను మనం గుర్తించవచ్చు.

(1) ప్రజాస్వామిక ప్రభుత్వం (2) ఉచిత విద్యాలయాలు. (3) నవ్య సాంఘిక శాసనం. అని ఈ విషయాలను డ్యూబాయిసే చెప్పాడు.

అయితే శ్వేతులు దీనిలో చాల ప్రమాదాన్ని చూడగలిగారు. తెల్లవారి అజ్ఞానజాతి విద్వేషాలను సంకుచిత ఆర్థిక ప్రయోజనాలను కదిపి తెల్లనల్ల కార్మికులమధ్య జాతి విద్వేషాలను రేపారు. 1872 నుండి 1876 వరకు నీగ్రోలకు వ్యతిరేకంగా భయంకర చర్యలు కొనసాగించటం, దక్షిణాదిన వారి ప్రజాస్వామిక ప్రభుత్వాలను పడగొట్టటం ప్రారంభమైంది. ఒత్తిడివల్ల క్రూర కృత్యాలవల్ల నీగ్రోలు ఓటు చేయకుండా నిరోధించ బడ్డారు. తెల్లవారు వారి యజమానులచేత ప్రేరేపింపబడి జాతిద్వేష ప్రపూరితులై యజమానుల ఇష్టాయిష్టాల ప్రకారం ఓటుచేసే విధంగా లొంగిపోయారు. 1876 ఆ తరువాత నీగ్రోలకు ఓట్లుతీసివేయటం జరిగింది. అందువల్ల విపరీతమైన నేరాలు, అక్రమాలు జరిగాయి. దేశద్రిమ్మరుల సంరక్షకత్వం విషయంలోనూ కార్మిక ఒప్పందాల విషయంలోనూ చాల కఠినమైన శాసనాలు అమలులోనికి వచ్చాయి. చిన్న నేరాల విషయంలో కూడ న్యాయాధిపతులకు అసెసర్లకు స్వేచ్ఛ యివ్వబడింది దీని ఫలితంగా చిన్న సాకుదొరికినా నీగ్రోలు బంధింపబడేవారు. నేరస్తులశ్రమ కొందరు ప్రత్యేక వ్యక్తులకు కౌలుగా యివ్వబడేది.

వారి రాజకీయాధికారాన్ని బ్రద్దలు చేయటానికి కూడ శాసనాలు చేయబడినాయి. ఇలాంటి దమన విధానం సాగించబడుతున్నపుడే దక్షిణంలో తమ పెట్టుబడులకు రక్షణలేక పోతుందని భయపడి ఉత్తరాది తెల్లవారి తాటస్థ్యం కూడ సాధించబడింది.

"స్వేచ్ఛాపథం" అను నవలలో అణచివుంచబడిన నీగ్రో రాజకీయ వేత్తలు సాంఘిక విప్లవానికి ఎలా ప్రారంభోత్సవం జరిపారో 'మిష్టర్

హోవార్డు ఫాస్ట్' ఒక చక్కని ఉదహరణ యిచ్చాడు. అమెరికా నీగ్రో ప్రజాస్వామిక జయాపజయాల గాథను వివరిస్తూ; అతడు, నీగ్రోల స్వేత జాతుల ఎనిమిదేండ్ల స్వాతంత్ర్య సహకారాలు దక్షిణాదిన ఏనాడైతే నాశనం చేయబడినాయో ఆనాడె అవి పూర్తిగా ధ్వంసమైనాయి. భౌతిక సాధన సంపత్తి విధ్వంసం చేయబడటమేకాక, ఆ స్మృతులే తుడిచి వేయబడినాయి. అచట ఒక పరిశోధన జరిగిందనీ, అది జయప్రదమైందనీ, ఈ దేశంలో ఒక స్వతంత్ర వ్యక్తిగా బ్రతుకటానికి నీగ్రోకు హక్కు ప్రసాదించబడిందనీ, దాక్షిణాత్య నిరుపేద శ్వేత జాతులతో కూడి తమ లక్ష్యాన్ని రూపొందించుకునే హక్కు అతని కివ్వబడిందనీ, ఆ లక్ష్యాన్ని గూర్చి పనిచేసిన ఆ ఎనిమిదేండ్ల కాలంలో అతడు ఒక చక్కని న్యాయమైన నిజమైన ప్రజాస్వామిక నాగరికతను సృష్టించాడనీ అమెరికా ప్రజలు తెలుసుకోవడం మంచిదని బలీయమైన శక్తులు అనుకోవడంలేదు.

నీగ్రోలు నిరుపేదలైన తెల్లవారు నిర్మించుకున్న ఆ చక్కని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారెలాంటి మానవులు?

అచటనున్న మానవులు మనల్ని నాశనం చేయగోరుతున్నారు. వారు మనం అనుకున్న మానవులు కారు. వారికి ప్రపంచం అంటే మిథ్య. వారిదృష్టిలో మంచి చెడ్డలులేవు, వారితో నీవు వాదించలేవు, వారు వాదన్ని భుక్తం చేసుకున్నారు. మానవుల్నిబంధించే సూత్రాలచేత వారుకూడ బంధీకృతులైవున్నారని అనుకునే తెలివిమాలిన వారలంమనం గనుక, వారి ముందు, హక్కును—న్యాయాన్ని ఉంచాంగనుక మన మీ నాడు ఈ స్థితిలోవున్నాం. అందువలననే వారు జయిస్తున్నారు. కాబట్టి ఈ దక్షిణాపథంలో సూనృతులైన దయార్ద్రహృదయులైన స్త్రీపురుషులు బెదరింపబడి, విభజింపబడి అయోమయస్థితిలో ఉంచబడ్డారు." 1880 నాటి నీగ్రో సాంఘిక విప్లవ నాయకుడు భ్రమరహితుడై అలా ప్రకటించాడు.

అతడెందు కా నిర్ణయానికి రావాల్సి వచ్చింది? సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు దక్షిణ రాష్ట్రాలలో యూనియన్ సైన్యాన్ని పంచటానికి నీగ్రోలను కూక్లిక్స్‌క్లాన్ యొక్క సంఘటిత హింసాత్మక

చర్యలనుండి రక్షించటాకి నిరాకరించడంవల్ల అతడీ నిర్ణయానికి వచ్చాడు. తన కథానాయకుడైన గైడియన్ ద్వారా మిష్టర్ ఫాష్టు ఇలా అనిపిస్తున్నాడు.

"ప్రజాస్వామికం దక్షిణాపథాన పనిచేసింది. దేశచరిత్రలో మొట్ట మొదటి సారిగా నల్ల వారు తెల్ల వారు కలసి ప్రజాస్వామ్యాన్ని స్థాపించారు. విద్యాలయాలు, పాఠాలు, న్యాయస్థానాలు, విద్యానక్తులైన ప్రజలందరు దీనికి తార్కాణంగా నీవు చూడగలవు." "కానీ తోట యజమానులు సైన్యాన్ని నిర్మించుకున్నారు. తెల్లచొక్కాల సైనికులు వేల మంది వున్నారు. ఎక్కడా ఎరుగని హత్యలు, విధ్వంసన, దహనాలు, దోపిడీలు, మనం నిర్మించుకున్న ప్రజాస్వామికం యొక్క కడపటి చిహ్నం కూడ నాశనమయ్యేరీతిగా కొనసాగించబడినవి." (క్రీడం రోడ్ పే. *181*)

"ఇన్ని దుశ్చర్యలు జరిగినా భూమిని ఆస్థినీ పెంచుకోవడానికి సర్వ సమ్మతమైన వయోజనక ఓటింగుకు సంబంధించిన ప్రజాస్వామిక భావాలును ఆసక్తితో ఆమోదించి తత్ఫలితంగా సాంఘిక ఆర్థిక సమస్యలను ఓటు ద్వారా పరిష్కరించుకోవాలని "నీగ్రోలు నిర్ణయించారు. 1910 వ సం॥లో రంగు జాతి ప్రజలకు" "నేషనల్ అసోసియేషన్ ఫర్ ది అడ్వాన్స్ మెంట్ ఆఫ్ కలర్ పీపుల్స్" అనే సంస్థను స్థాపించుకోవడంలో వారు కృతకృత్యులయ్యారు. నీగ్రోలు ఓటుహక్కును పొందకపూర్వం, "గ్రాండ్ ఫాదర్స్ క్లాజ్" ప్రకారంగా ఎవరి తండ్రి తాతలు ఓటుహక్కు కలిగి వున్నారో వారికి మాత్రమే ఓటుచేసే హక్కు ఇవ్వబడిన విషయంమీద లూషయానా సుప్రీంకోర్టులో జయప్రదంగా పోరాటాన్ని సాగించారు.

శ్వేతు కూలీలకు సామాన్య శత్రువులైన తోట యజమానులు, పారిశ్రామికులు, అజమాయిషీదార్లు, జాతి విద్వేషకులు చూపే ధోరణి పట్ల తెల్ల అమెరికా శ్వేతులు కూలీలు ఏకంగా వుండక, పరస్పర విముక్తి ఉద్యమాలలో ఆత్మహత్యాసదృశాలైన విధానాల ననుసరించడం ఒకవిషాద కరమైన విషయం. ఈ విధంగా, ఉదాహరణకు, 1901లో ఆలబామాయందు 1909 లో జార్జియా యందు, 1898 లో లూషియానా యందు అధిక

సంఖ్యాకులై నీగ్రోల ఓటు హక్కును దోచే విధంగా చట్టాలు చేయబడు తున్న సందర్భంలో తెల్లరైతు కూలీలు సంయుక్తంగా ప్రతీఘాతకులతో చేరిపోయారు. "స్థిరపడి వున్న పరిస్థితులకు విరుద్ధంగా తెల్లకూలీలు" రాజ కీయ తిరుగుబాటు తెచ్చిన సందర్భంలో నీగ్రోలు ఉదాసీనులై వున్నందు వలన దానిని తెల్లయజమానులు అణిచి వేశారు.

ఆఫ్రో అమెరికన్ కౌన్సిల్, ఎన్. ఎ. ఎ. సి. పి. నుండి దాని కార్య కలాపాలకు సంబంధించిన సాంప్రదాయాలను వారసత్వంపొంది అమెరికా లోని నీగ్రో జాతియొక్క సాంఘికాభివృద్ధికోసం సమర్థంగా పోరాడే సంస్థలలో ఒకటని ఋజువు చేసుకొన్నది. ప్రథమ ప్రపంచ సంగ్రామం నీగ్రోల ఆర్థిక రాజకీయశక్తుల్ని పెంచింది రెండో ప్రపంచయుద్ధం అతణ్ణి కొంచం బలపర్చింది. "నీగ్రో అధికారుల్ని నియమించకూడదని ఎన్నడైతే యుద్ధశాఖ నిర్ణయించిందో అప్పుడు తమ ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించుకోవడానికి నీగ్రోలు దేశవ్యాప్తంగా ఆందోళనను ప్రారంభించారు. తత్ఫలితంగా 700 మంది నీగ్రో ఉద్యోగులను ప్రథమ ప్రపంచ సంగ్రామంలో నియమించడం జరిగింది."

1896 లో బూకర్ వాషింగ్టన్ విద్యాభివృద్ధికోసం, జాతీయ సమైక్యతకోసం, లేక కొన్ని ఓట్లను సంపాదించుకోవడం కోసం, చేసే ప్రబోధమే చాలదని, సంపద సృష్టిలోనూ, వినిమయంలోనూతన మాట చెల్లుబడియై తగినంత స్వాతంత్రత లభించినపుడే తనమనుగడకు స్థానముం టుందని నీగ్రో గుర్తించాడు. "వినిమయ దారుడుగా తన శక్తిని వ్యవస్థీ కరించు కోవడం ద్వారా దాని వంకకు ముందంజ వేయగల అవకాశం ఇప్పుడు తనకున్నదనీ, తమజాతుల సమ్మేళన సాంస్కృతిక సంబంధాల నుపయోగించి పారిశ్రామిక బంధాలనుండి విముక్తిని సాధించటానికికూడ అవకాశం కలిగిందని" డ్యూబాయిస్ చక్కగా చెప్పాడు.

ఆర్థిక దుస్థితిలో అమెరికా సంయుక్త రాష్ట్రాల రైతులు.

వ్యక్తిత్వం గలవారు సహాయ నిరాకరణులని సాధారణంగావున్నటు వంటి దురభిప్రాయాలకు విరుద్ధంగా అమెరికన్ రైతులు బైట బడుతూ,

1929–35 ఆర్థిక మాంద్యానికి విప్లవకరంగా సామ్యవాద యుతంగా వారు ప్రతికూలించారు. వారిలో లక్షలాది మంది కృూరంగా బ్యాంకుల చేత భూములు వేలంవేయ బడుతాయని భయపెట్టబడినపుడు, వారి ఋణాలను చెల్లించడానికై వారి ఆస్తిపాస్తులమీద దాడిచేస్తున్నపుడు గట్టిగా నిలబడి "మానవ హక్కులు–అంటే, న్యాయస్థానహక్కులు – ఆస్తి హక్కులు" అతీతమైనవని భార్యాబిడ్డలు తొలి తనఖా అని నిరుపేద భారత రైతులు గావించిన నినాదాలనే తాముకూడా గాలించారు. ఇండియా లోని తమ సోదరులలాగా సత్వరంగా వ్యవస్థీకరించబడిన సంస్థలలో చేరి వారిపశువుల, భూముల, వేలం–విక్రయం జరుగకుండా చూచారు. దాని ఫలితంగా ఏ వేలం లోకూడ ఏ రైతు ఆస్తినైనా ఎత్తుకోవడానికి ఎవరికీ ధైర్యం చాలలేదు, రైతులు పెట్టిన నిబంధనలను బ్యాంకులు బలవంతంగా ఆమోదించ వలసివచ్చింది. పట్టణాలకు ఆహారం పాలు మొదలైనవి అందివ్వ కుండా వుండే "ఫార్మర్స్ హాలిడే" అనేది రైతులకు మరో ఆయుధం సాధారణంగా పట్టణాలపట్ల పక్షపాతం చూపగలరని అనుకున్న హూవర్, రూజువెల్టు ప్రభుత్వాలు రైతులకులొంగి వారికి సత్వర సహాయంకొంత చేయవలసి వచ్చింది. మానిన బాహ్య పరిస్థితులకు జవాబుగా చాల దేశాల కార్మికులకంటె హెచ్చుగా విప్లవాత్మకపోరాటదృక్పథాన్ని అలవర్చుకోవడం ద్వారా అమెరికన్ రైతులు మంచి అనుభవాన్ని సాధించారు." (నెహ్రూ–గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ. పే. 1380.)

వ్లాడిమిక్ వాష్టిన్స్కీ అభిప్రాయాలు ప్రధానమైనవి. "ఆర్థిక మాంద్య పరిశ్రమలలో నున్న కార్మికుల మధ్య వైషమ్యాలను సృష్టించ టానికి కారణమైంది. దానికి వ్యతిరేకంగా వ్యవసాయంలో ఆర్థికమాంద్యం రైతులను సంఘటితం చేసింది. ప్రోత్సహించింది. ఆనేకవిధాల రాజకీయ ఆయుధాల ప్రయోగ విధానాల్ని నేర్పింది" అని అన్నాడతడు.

సంయుక్తరాష్ట్రాలరైతులసామాజిక భావాలు :

అమెరికన్ రైతులు మార్కెట్‌లోకల్సుకోవడం ద్వారా, రేడియో ద్వారా, క్లబ్‌లద్వారా, సంస్థలద్వారా, చర్చా సమూహాల ద్వారా కల్సు కుంటూ, కర్మాగారాలలో సమావేశమైన కార్మికులకు తమకున్న భేదం

లేకుండా చేసుకుంటున్నారు. చర్చా సంఘాలు చర్చ సమూహాలచేత స్థానిక జాతీయ రైతాంగ వ్యవస్థలచేత ప్రారంభింపబడుతున్నవని 'రూరల్ అమెరికా' అనే గ్రంథంలో ఆర్చిబాల్ట్ రాబర్ట్‌సన్ వ్రాస్తున్నాడు.

"గ్రామీణ అమెరికాలో ఎచ్చట చూచినా రైతులు కలిసి పని చేయడంద్వారా సామాజిక విశాలదృష్టిని అలవర్చుకుంటున్నారనుట సుస్పష్టం. వారు జాతీయ వ్యవసాయ ప్రణాళిక నములు పర్చడంలో భూసార రక్షణ ప్రాంతాలలో, గ్రామీణ విద్యుచ్ఛక్తి విస్తరణ సహకార సంఘాలలో, సహకార విక్రయ కొనుగోలు చర్యలలో తరచుగా కల్సుకుంటూ వుంటారు."

"రైతులు దేశవ్యాప్త సమైక్య వ్యవసాయ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇచట తెల్లవారు నల్లవారు, భూమి కలిగినవారు లేనివారు మన ప్రయోజనాలతో భయాలతో ఆశలతో నేడు కలుసుకుంటున్నాం." అని డాక్టర్ రేపర్ వ్రాస్తున్నాడు. ఈవిధంగా రాష్ట్రాలలోని నూతన రైతాంగమంతా ఒక గొప్ప విప్లవాత్మక సహకారశక్తిగా రూపొందించబడుతున్నది.

దక్షిణాపథాన పంట భాగస్తులు 1944 లో టెనెంట్ ఫార్మర్స్ యూనియన్‌ను స్థాపించుకున్నారు. తెల్లవారు నల్లవారు అనే భేదం లేకుండా కౌలుదారులందరూ దానిలో చేరారు. దాని ద్వారా కొందరు సభ్యులకు భూస్వాములవద్ద కొళ్ళను వ్రాయించి యివ్వగలిగారు. ప్రచురింపబడిన ధరలకు పంటలను విక్రయించి యివ్వగలిగారు. అది గ్రామాలలో మంచి ఇండ్లు కట్టించి యివ్వడానికి విద్యాభివృద్ధికి భూసార రక్షణకు పాటుబడింది. జీవితావసరాలను కొనడానికి విక్రయించడానికి రెండు రాష్ట్రాలు ప్రతిపాదిత సహకార సంస్థలను నడుపుతున్నది.

గ్రాంగె :

రైల్వేలు, ఎలివేటర్లు, బ్యాంకులు వీటి ప్రధాన స్థానాన్ని అవకాశంగా తీసుకుని 'ప్రధానోద్యోగ' సిద్ధాంతాన్ననుసరించి వారు చేసిన పనికి

అత్యధికమైన మూల్యాన్ని కోరుతుంటే, వాటిని తట్టుకోవడానికి అమెరికన్ రైతులు ఒక సంస్థను రూపొందించుకోవలసిన అవసరాన్ని గుర్తించారు. అందువల్ల వారు క్రిందటి శతాబ్దంలో ఆరవ దశాబ్దమందు 'గ్రాంగే' అను మహా సంస్థను స్థాపించుకున్నారు. అమెరికన్ సాంప్రదాయానుగుణ్యంగా చైతన్య ప్రపూరితులైన రైతులు ఆ సంస్థలోనికి ఉత్సాహంతో దూసుకుని వచ్చారు. దాని ఫలితంగా 1875 వ నాటికి గ్రాంగేలో 25 లక్షలమంది సభ్యులు చేరారు. వారు తమ సహకార సంస్థలను ఏర్పాటుచేసుకుని ధాన్యపు ఎలివేటర్లను, నాగేలు కర్మాగారాలను, గిడ్డంగులను, భీమా కంపెనీలను, బ్యాంకులను నిర్మించుకున్నారు. విశ్వసనీయులైన వుద్యోగులని నియమించుకుని రైల్వే కంపెనీల ఏజంట్లయిన వారిని తీసివేయడానికి ప్రారంభించారు. ఈ విధంగా మెట్టు మెట్టుగా అమెరికన్ రైతులు బలాన్ని సంపాదించుకుని చాల శక్తివంతులయ్యారు. గ్రాంగే ప్రస్తుతమున్న రైతుల ప్రాచీన సంస్థ అని నిజంగా చెప్పవచ్చు.

గ్రాంగే 8 వేల కౌంటీ శాఖలను కలిగివున్నది. అందులో 4 వేల శాఖలకు స్వంత భవనాలున్నవి. అందులో పది లక్షల మంది సభ్యులు, వున్నారు. ఇది కుటుంబంమీద, రైతుల పైతృక సంబంధాలమీన ఆధార పర్చబడినది. దానిలో చేరడానికి స్త్రీలు ప్రోత్సహించబడినారు. అది స్థానిక శాఖలను రాష్ట్ర శాఖలను కలిగివున్నది. దాని నాయకులు 'మాష్టర్లు' అని పిలువబడుతారు. వారు జాతీయ ప్రతినిధులు. అవి సాంఘిక విద్యా విషయక కార్యక్రమాలను నడుపుతుంది. రాష్ట్ర జాతీయ శాఖలు, శాసన సభా కార్యక్రమంలో శ్రద్ధ తీసుకుంటున్నవి. అందువల్ల వూహా గానాలు చేస్తుంటుంది.

ది ఫార్మర్స్ యూనియన్ :—

సంయుక్త రాష్ట్రాలలోని ఫార్మర్స్ యూనియన్ కుటుంబతత్వం గల రైతులసంస్థ. ఇది 1906 లో టెక్సాస్ రాష్ట్రంలో మొదటి వ్యవస్థీకరించబడింది. అప్పటినుండి ఆ సంస్థ 1 లక్ష 51 వేల రైతుకుటుంబాలకు సంబంధించిన నాలుగు లక్షల 60 వేల మంది సభ్యులను గలిగిన పెద్ద సంస్థగా పెంపొందింది. వ్యవసాయ వృత్తినుండి తిండిని సంపాదించుకొను

కుటుంబాల సంక్షేమాభివృద్ధికి పాటుబడటమే దాని లక్ష్యం. ఈ క్రింద యివ్వబడినది వారి కార్యక్రమం :

1. మేము రైతు కుటుంబాలకోసరం పని జేస్తున్నాం

2. సాగుచేసే వారికే భూమిపై యాజమాన్యం వుండాలని మా విశ్వాసం.

3. ఎల్లప్పుడూ మేము ఉత్పత్తిగావించిన ఆహారానికి అవసర ముంటుందని మాకు తెల్సుగనుక ఇతోధికంగా పంటలను పండించ టంలో మాకు విశ్వాసమున్నది.

4. జాతీయ వ్యవసాయ ప్రణాళికను అమలుపర్చడంలో స్వచ్ఛం దంగా ఎన్నుకోబడిన రైతు సంఘాలను వుపయోగించాలని మేము ప్రది పాదిస్తున్నాం.

5. వ్యవసాయ ధరలను రూపొందించటానికి న్యాయమైన మార్గమే ప్రాతిపదిక గాగలదని మేం నమ్ముతున్నాం, అందువలన వ్యవ సాయ ధరల నిర్ణయానికి వుత్పత్తిదారుల వినిమయదారుల మధ్య క్రమ బద్ధమైన రాయబార సరళిని ప్రతిపాదిస్తున్నాం.

6. జాతీయ ఆహార సరఫరాకు వ్యవసాయ మార్కెట్లను స్థిరపర్చ టానికి రైతులకు, వినిమయదారులకు రక్షణ గల్పించటానికి వీలుగా "ఏవర్ నార్మల్ స్టోర్ హౌస్" వుండాలని మేం కోరుతున్నాం.

7. మేము 'యూనివర్సల్ వెల్ ప్రీమియం' పంట భీమాకోసం పనిచేస్తాం. ఈ భీమా ఖర్చులను రైతులు, వినిమయదారులుగా ప్రజలు, భరించాలని మేం కోరుతున్నాం.

8. ప్రతి రైతు కుటుంబం కూడా పూర్తికాలం వ్యవసాయం చేయడం ద్వారా కానీ, వ్యవసాయంతోపాటు ఇతర వృత్తి చేయడం ద్వారా కానీ, చాలినంత కనీస ఆదాయాన్ని సంపాదించు ప్రాథమిక

హక్కు కలిగి వుండాలని మేం నమ్ముతున్నాం. ఈ హక్కును రక్షించ డానికి ప్రధాన సాధనంగా. వ్యవసాయ కూలీలకు ఒక మంచి కనీస వేత నాన్ని మేము ఆమోదిస్తున్నాం.

9. కుటుంబ వ్యవసాయానికి తక్కువ వడ్డీరేటుతో ఇవ్వబడగల పెచ్చు బుణం అవసరమని మాకు తెలుసు. అందువల్ల మేము సహకార వ్యవసాయ బుణ సంస్థలను, సంయుక్త వ్యవసాయ బుణ సంఘాలను బలపరుస్తాము

10. మాకు సహకార సంఘాలలో విశ్వాసముంది.

11. వ్యవసాయంలో పాల్గొంటున్న ప్రజలందరికీ సాంఘిక భద్రతా రక్షణను మేం సిఫార్సు చేస్తున్నాం.

12. కుటుంబ భూముల సత్తువను, సమర్థతను, సాధన సంపత్తిని అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని మేం గుర్తిస్తాం.

13. వ్యవసాయ యంత్రాలలో లాభేచ్ఛను సాహస వ్యాపారాన్ని మేం ఎదిరిస్తున్నాం.

14. సంయుక్త రాష్ట్రాలలో పూర్తి వుద్యోగం వుండాలని మేం కోరుతున్నాం.

14. ఇవ్వగల సత్తా ననుసరించి రూపొందించబడిన శిస్తు విధానాల్ని మేం ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ ఆదాయానికి క్రమాదాయ పన్ను ప్రధాన వుత్పత్తిగా వుండాలని మేం వాంఛిస్తున్నాం.

16. జాతి–మత–వర్ణ భేదాలవల్లగానీ, వ్యక్తిగత విశ్వాసాలవల్ల గానీ ప్రజలలో వివక్షత జూపటాన్ని మేం నిరసిస్తున్నాం.

17. మన సహకార సంస్థలకు వీలైనంత ప్రాముఖ్యం యివ్వడం, ప్రతి ఫార్మర్స్ యూనియన్ సభ్యుని కర్తవ్యమని మేం ప్రకటిస్తున్నాం. ఫార్మర్స్ యూనియన్ విస్తరణకు, కావలసిన ధనాన్ని సమకూర్చేవి గనుక మన భీమా సహకార సంస్థలను పోషించవలసిన ప్రాధాన్యతను గూర్చి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం.

18. ప్రజా క్షేమానికి లేక కుటుంబ రైతుల ప్రయోజనానికి పాటుబడకుండా కాంగ్రెస్‌లోనూ, శాసన సభలలోనూ వున్న చాల మంది మన ప్రతినిధులు ప్రత్యేక సంఘాలకోసరం పాటుబడుతుండటం మేం గమనించాం. అందువల్ల మన శాసన సభా విధానాన్ని పెంపొందించటానికి రాజకీయ రంగంలో మన కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని మేం ప్రతిపాదిస్తున్నాం. ప్రజా సంక్షేమం కోసరం ఫార్మర్స్ యూనియన్ కార్యక్రమాన్ని బలపర్చడానికోసమై పాటుబడేవారికే మా ఓటునిస్తాం. మేం వారి ఓటింగ్ ధోరణిని జాగ్రత్తగా కనిపెడతాం.

19. ఈ ఫార్మర్స్ యూనియన్ పట్టణ కార్మికవర్గంతో సహృదయకరమైన సన్నిహితమైన సంబంధాలను పెంపొందించుకుంటూ వారినుండి సాయాన్ని పొందుతూ ఎప్పుడెప్పుడు కార్మికులు సమ్మె చేస్తారో అప్పుడు వారిని బలపరుస్తూ వుంటుంది. 1939 లో న్యూయార్క్ రైతులు 'పాల సమ్మె' చేసినపుడు కార్మిక సంస్థల నుండి పదివేల డాలర్ల విరాళ మివ్వబడినది. ఈ యూనియన్ అన్ని రంగాలలోనూ సహకార సంస్థలను బలపరుస్తుంది. రూజువెల్టు ప్రభుత్వం దీని కార్యక్రమాన్ని పూర్తిగా అనుసరించాడు.

ఫార్మ్ బ్యూరో ఫెడరేషన్ :

ఈ ఫారం బ్యూరో ఫెడరేషన్ రైతులవలన రైతులకోసం ఏర్పడిన రైతుల సంస్థ. ప్రభుత్వం మానవ సంబంధాలను పెంపొందించేదానికి, సామాజిక ప్రజాస్వామ్యాన్ని కాపాడేదానికి ఇది ఒక గొప్పగా వుపయోగపడే సంస్థ. వ్యక్తిగత క్షేమంకోసరమే గాక, సమిష్టి క్షేమంకోసరం కూడా స్త్రీ, పురుషులు పనిచేయటం నేర్చుకోవడానికి అది సాధన భూతమైంది. మన సమస్యల్లో చాలవరకు ప్రాధమికంగా మానవ సంబంధాల సమస్యలే. మనము మన శాసనాలను తిరిగి రచించుకోవచ్చు. అందుకోసమై మనం జీవించటం లేదు. మనం మన వ్యాపారాన్ని పునరుద్ధరించుకోవచ్చు. కానీ, వ్యాపారం కోరికనే తీరుస్తుంది. మనం మన సంస్థల్ని పునర్నిర్మించుకోవచ్చు. కానీ, సంస్థలన్నీ ఒక చట్టాలు వంటివే ! ఇవన్నీ పరిశ్రమలు కావు. అవి సాధనాలు. ఈ సాధనాలు ఎంత బాగుగా నిర్మించ

బడినవైనా ఆంతరంగిక ఆధ్యాత్మిక శక్తి క్రమశిక్షణల నుండి ఉద్భిత మౌతున్న ధైర్య విశ్వాసాలు కల, దూరదృష్టిగల స్త్రీ పురుషులచేతుల్లో వుంటేనే తప్ప ఇవి ప్రయోజకరమైనవిలు కావు."

ఇలాంటి నాయకత్వాన్నే ఫారంబ్యూరో దేశమంతటా పెంపొందించింది. కౌంటిఫారం బ్యూరోలు మొట్టమొదట రైతుల ప్రతిపత్తిని పెంచించడానికి గ్రామీణ సామాజిక జీవితాన్ని అభివృద్ధి పొందించడానికి పూనుకున్నవి. మానవ కారుణ్యతత్వంతో కూడిన, ప్రజాస్వామిక ప్రాతిపదికలలో గొప్ప విశ్వాసాన్ని, దృక్పథాన్ని కలిగిన బలీయమైన నిస్వార్థ రైతాంగ నాయకులను వేలాది మందిని పెంపొందించడమే ఫారం బ్యూరో సాధించిన మహా ఘనకార్యం.

1920 లోనే ఫెడరల్ ఫారంబ్యూరో ప్రారంభింపబడింది. సంయుక్త రాష్ట్రాల మహానాయకులచేత ప్రతిపాదింపబడిన ఆశయాలను ఫారం బ్యూరో ప్రతిబంబింపజేస్తుంది. "ఎవరి ప్రయోజనాలు పూర్తిగా వ్యవసాయకమైనవో అలాటి రైతులే అమెరికన్ ప్రయోజనాలకు నిజమైన ప్రతినిధులు. సరియైన, అమెరికనుల అభిప్రాయాలను తెలియ చేయడానికి వారి మీదనే ఆధారపడాలి. (1797) ..... భూమిని దున్నే వారే అమూల్యమైన పౌరులు. వారు చాల చైతన్య వంతులు, అమిత సత్వంత్రులు, అతి పవిత్రులు. వారు గ్రామాలకు వాటి స్వాతంత్ర్య ప్రయోజనాలను తెంచరాని బంధనాలతో బంధించబడినవారు. (1785)" థామస్ జఫర్సన్ రైతులను గూర్చి అన్నాడు.

ఫారంబ్యూరో కార్యక్రమం ఎలాగ రూపొందించబడిందనే విషయం చాల ఆసక్తికరమైంది. వ్యక్తిగత రైతు తన పొరుగు వానితో కలసి తన ఫారంబ్యూరో ద్వారా సమాజానికి కావలసిన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటాడు. తన కౌంటీ రాష్ట్ర జాతీయ సంస్థల ద్వారా రాష్ట్రజాతీయ విధానాలను రూపొందించటానికి సహాయ పడుతుంటాడు. ప్రతి యూనిట్ తన స్థానిక కార్యక్రమాన్ని రూపొందించుకునే స్వాతంత్ర్యాన్ని కలిగివుంటుంది. కమ్యూనిటీ యూనిట్ తన కార్యక్రమాల్ని తయారు

చేస్తుంది. కౌంటీ రాష్ట్రీసంస్థలు తమ కౌంటీ రాష్ట్రీకార్యక్రమాలను రూపొందిస్తవి. తరువాత ఇతర రాష్ట్రాలతో కలిపి పనిచేస్తూ పరిశ్రమలో లాగా వ్యవసాయ లక్ష్యాలకు కార్యక్రమాలను సమ్మేళనం గావించి జాతీయ విధానాలు రూపొందించడంలో సమైక్యమౌతుంటవి.

ఫారంబ్యూరో వ్యాపార సంస్థకాదు. కానీ అమెరికాలో ఏ వ్యాపార సంస్థ కంటే గూడా హెచ్చుగా సాముదాయక కొనుగోలు విక్రయాలను సరైన ప్రాతిపదిక మీద ఈ సంస్థ గావించింది. ఇది ప్రాథమికంగా పౌరసంస్థకాదు. అయినప్పటికీ ఇది రైతుల వారి కుటుంబాల పౌర సంక్షేమానికి గొడ్డలి పెట్టుగాగల ప్రతి విషయాన్ని గూర్చి ఆందోళన జెందుతుంటుంది. సామాజిక జీవితాభివృద్ధికి సువిశాల పౌర కార్యక్రమాలను బలపరుస్తూ వుంటుంది. ఇది సాంఘిక సంస్థకాదు. అయినప్పటికీ మానవుల మధ్య సత్సంబంధాలను నెలకొల్పడానికి సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని న్యాయాన్ని పెంపొందించడానికి, వినోద సాంఘిక కార్యక్రమాలను అభివృద్ధి పర్చడానికి పాటుబడుతుంది. ఇది విద్యాసంస్థ కాదు కానీ ఇది అమెరికాలో వున్న విద్యా శక్తులలో ఒకటి.

ఇది నిజంగా రాజకీయ సంస్థకాదు. అయినప్పటికీ సరియైన రాజకీయ సంస్థలను స్థాపించడంలో, పోషించడంలో వాటి విధానాలను రూపొందించడంలో సాయపడటమే దీని గొప్ప ఆశయం. దాని నాయకత్వం అధ్యక్షునికి, గవర్నర్లకు, కాంగ్రెస్ సభ్యులకు, రాష్ట్ర శాసన సభలకు తదితర బాధ్యతాయుత ప్రభుత్వోద్యోగులకు సలహాలివ్వడం ద్వారా అది రాజకీయ విధానాల మీద హెచ్చు ప్రాబల్యాన్ని కలిగివున్నది. అది గడ్డి వేళ్ళనుండి తక్కిన వ్యవసాయక దృక్పథాన్నంతటిని ప్రతిబింబిస్తుంది. గనుక దాని సలహా ప్రభుత్వాధినేతలచేత చాల ఆసక్తితో కోరబడుతుంది.

ఈ సంస్థను, దీని కార్యక్రమాన్ని రూపొందించడంలో, అమలు పర్చడంలో పురుషులతో పాటు స్త్రీలు కూడా సమాన భాగస్వాములౌతారు. ఎలాగ రైతాంగన తన గృహ వ్యవసాయక కార్యకలాపాలలో తన భర్తతో భాగస్వామిని జౌతున్నదో అలాగే ఆమె అంతకంటే మంచి

గ్రామీణ నాగరికతను, బలీయమైన చైతన్యవంతమైన దేశాన్ని నిర్మిస్తున్న ఈ మహాసాంఘిక సంస్థలో భాగస్వామిని అవుతున్నది.

రైతుల సహకార సంస్థలు :

ఇతర జాతీయ రైతాంగ సంస్థలలో రైతులు వ్యక్తులుగా సభ్యులైతే జాతీయ రైతాంగ కోఆపరేటివ్ కౌన్సిల్‌లో రైతుల వ్యాపార సంస్థలు సభ్యత్వం కలిగివుండడమే వీటి మధ్యవున్న ప్రధాన తారతమ్యమని మిష్టర్ జాన్ హెచ్ డేవిస్ చెబుతున్నాడు.

"ఈ కౌన్సిల్ నాలుగు లక్షల రైతు సభ్యులు కలిగిన నాలుగు వేల ఎనిమిది వందల స్థానిక సహకార సంస్థలున్న, 105 కోఆపరేటివ్ అసోసియేషన్‌లను కలిగివున్నది. ఈ సంస్థలు అన్ని ప్రధాన వస్తువులను మార్కెటింగ్ చేయడంలోనూ భద్రపరచడంలోనూ అన్ని విధాలైన వ్యవసాయోత్పత్తిని కొనడంలోనూ నిమగ్నమై వుంటవి. నేషనల్ కౌన్సిల్, ఫార్మర్స్ కోఆపరేటివ్‌లు జాతీయ ప్రాధాన్యత గల తమ సమస్యలను పరిష్కరించుకునేట్లు గావించింది. వాషింగ్టన్‌లో ఈ కోఆపరేటివ్‌లు పెచ్చు ప్రాబల్యాన్ని కలిగివుండే వీలుగలిగించింది" అని అధ్యక్షుడైన మిష్టర్ క్వెంటిన్ బెనోడ్స్ అన్నాడు.

ఈ నాలుగు జాతీయ రైతాంగ సంస్థలు కూడా ఒక విధంగా రాజకీయేతర సంస్థలు. కానీ రాష్ట్రాల పెద్ద రాజకీయ పార్టీల రెంటిపై కూడ వత్తిడి తీసుకు రాగల మహాశక్తి కలిగివున్నవి. ప్రధానంగా వారి రాజకీయ ప్రాబల్యం వల్లనే రూజువెల్టు ప్రభుత్వం పారిశ్రామిక వస్తువులకు వ్యవసాయక వస్తువులకు కావలసిన సమానమైన ధరలను నిర్ణయించ ప్రయత్నించిన న్యూడీల్‌ను ఆమోదించింది. ఆ విధంగా 1932-34 మధ్య వ్యవసాయ ధరలు నూటికి 25 వంతుల కంటే పెచ్చుగా పెంచబడినవి. వ్యవసాయదారులకు పారిశ్రామికులకు మధ్య నిబంధనలు రైతులకు తక్కువ వ్యతిరేకంగా రూపొందించబడినవి.

లాటిన్ అమెరికన్ రైతులు

లాటిన్ అమెరికాలో రెడ్ ఇండియన్‌లు మొదలు ఒక కృత్రిమ సంధి ద్వారా మోసగించబడినారు. తరువాత వారి నాయకుడు కుట్ర చేత పచ్చిగా చంపబడినాడు. ఆ మీద వారొక పాలిత జాతిగా మార్పు చేయబడ్డారు. ఆ తరువాత వారి భూములు లాక్కోవడం. ఈ విధంగా వారికి తెలియకనే వారి దేశాన్ని దురాక్రమణ చేసిన స్పానిష్ భూస్వాములకు సేవకులుగా వారు మారిపోయారు. ఎవరైతే తిరుగుబాటు చేశారో వారు చిత్రవధ చేయబడటమో లేక అడవులలోనికి కొండల లోనికి తరుమబడటమో జరిగింది. మొదట వారు పనిచేయటానికి నిరాకరించారు. ఆ మీద వారు అడవుల్లో పట్టుదొరకని వ్యవసాయం వల్ల, దొరుకుతున్న దాన్ని తిని సంతృప్తిచెందారు. అలాగ వారు చేసిన బయలు వెడలని సమ్మె చాల విజయవంతమైంది. వారి యజమానులే దీన్ని చూచి కొంతకాలం పూర్తిగా స్తబ్దులయ్యారు. ఆ తరువాత వెట్టిచాకిరి ఒక శాసనబద్ధమైందిగా తయారుచేయబడింది. నికృష్టమైన ఆహారాన్ని ఎన్నుకుని యూరోపియన్ యజమానులను తమ విశ్రామకాల మంతా పనిచేసే రెడ్ ఇండియన్లకు, పరిశ్రమ–వేతన శ్రమల యొక్క పవిత్రతను గూర్చి 'రమ్' త్యాగటాన్ని గూర్చి, దిగుమతి వస్త్రాలధరించే సొగసును గూర్చి బోధించే నాగరికతల పట్ల తెల్లయజమానులు కొత్త బాధ్యతను వహించారు.

స్పానిష్ సార్వభౌముని సామ్రాజ్యవాద ఆధిపత్యం నుండి తమ్ము తాము విముక్తిపొందించుకో వలసివుందని, తెల్లవలస ప్రజలు కసుగొన్నారు. విముక్తి ప్రధాత అయిన బొలీవర్ విప్లవాన్ని నడిపాడు. స్పానిష్ కిరీటాన్నుండి ఆరు రాష్ట్రాలను అతడు విముక్తి పొందించాడు. ఆ ప్రయత్నంలో స్పానిష్, క్రోయలి, రెడ్ ఇండియన్ రైతులు ఆతనికి పెచ్చుగా సహాయం చేశారు. ఇది 1810-20 ల మధ్య జరిగింది.

1850 నుండి 1911 వరకు మెక్సికోలో ఎన్నో విప్లవాలు చెలరేగినాయి. ఇద్దరు రెడ్ ఇండియన్ నాయకులు అనేకమంది స్పానిష్

నాయకులు వాటి విజయానికి ఎంతో కృషి చేశారు. ఈ విప్లవాలను నడిపించినవారు జెస్, సాపేట్స్, కార్డినాడ్సు. ఈ రెడ్ ఇండియన్ అధ్యక్షులు "భూవిముక్తి—చర్చినుండి ప్రభుత్వానికి స్వాతంత్ర్యం" అనే నినాదాలిచ్చారు విప్లవంలో. ఇండియన్‌ల విద్యాభివృద్ధికి, వ్యవసాయ సంస్కరణలకు పనిచేసిన మొదటి మెక్సికన్ అధ్యక్షుడు జెస్. అతడు చర్చిని విమర్శించాడు. చర్చిని ప్రభుత్వాన్ని వేరుచేస్తున్న ముందటి శాసనాన్ని ఒకదానిని అవకాశంగా తీసుకున్నాడు. ఒపాట అనే మరొక ఇండియన్, నల్లని జవనాశ్వం మీద, సగర్వంగా వెడుతూ, రైతుల్ని విప్లవ నినాదాలతో ఉద్రేకపరిచాడు. "మీ మోకాళ్ళ మీద జీవించడాని కంటే మీ కాళ్ళ మీద చావడం మంచిది" అని ప్రకటించాడు. ఈ నినాదం చక్కని రైతు పలుకు. 1940 వరకు పరిపాలించిన కార్డినాజ్ కడపటివాడు. అతడు ఎన్నో పెద్ద ఎస్టేట్లను విభజించి లక్షల కొలది ఎకరాలను పది లక్షల మందికంటే హెచ్చు ఇండియన్ రైతులకు పంచి పెట్టాడు. నూనె బావులలాంటి విలువైన విదేశీపెట్టుబడికి సంబంధించిన వ్యాపారాలను లాక్కొన్నాడు. గిల్డ్ సోషలిస్టు పద్ధతిలో పరిశ్రమల మీద ఆచరణ యోగ్యమైన సామ్యవాద పెత్తనాన్ని ప్రవేశపెట్టాడు. అతడు సోవియట్ కార్మికుల్ని మెచ్చుకున్నప్పటికీ మెక్సికన్‌లకు రైతాంగ విప్లవమే, అంటే, సహకార సంస్థల ఉపయోగం, విద్య, రైతాంగ ఆర్థిక విధానం, మెక్సికో ఇండియన్‌లకు చాలభాగుగా సరిపోతుందని అతనికి విశ్వాసం కలిగింది. జాన్ గంథర్ "లాటిన్ అమెరికాలో ఈ దేశ మొక్కటే ఖచ్చితమైన సాముదాయక లక్ష్యాలతో సూత్రాలతో విజయాలతో కూడిన అభివృద్ధిదాయకమైన సాంఘిక ఆర్థిక కార్యక్రమాలను కలిగి వున్నది" అని అన్నాడు. లాటిన్ అమెరికాలలోని పరిస్థితులలో ఇది విప్లవకర చర్యకు సామ్యవాద నిర్మాణానికి ఒక మంచి రికార్డు కాదా?

దాని సాహసంతో, దాని సామర్థ్యంతో, దాని విఫలతలతో, దాని భయోత్పాతాలతో మెక్సికన్ ప్రజల జీవితాన్ని భావాలను తీవ్రంగా మార్చి వేసిన గొప్ప లాభదాయకమైన మార్పును, విప్లవాన్ని తీసుకొచ్చింది. కానీ అది చరిత్రలో ఒక గొప్ప అధ్యాయం కానేరదు. మడరో, సెపాట

లాంటి నాయకు లధైర్యసాహసాలు పట్టుదల లేక దేశ చరిత్ర, చరిత్ర కానేరదు. సెపాట జయించాడు. అతడు ప్రజల సామాన్య వాంఛితమైన భూసమస్య విషయంలో ఎలాంటి రాజీచేసుకోలేదు గనుక విప్లవం కూడ జయం పొందింది" అని ట్రెండ్ తన దక్షిణ అమెరికా అనే పుస్తకంలో వ్రాశాడు.

"రష్యా విప్లవానికి ముందే మెక్సికన్ విప్లవం ప్రారంభమైంది. అయితే ఇది కమ్యూనిష్టు విప్లవం కాదు. అది పూర్తి మెక్సికన్ విప్లవం" విప్లవం తేసుకొచ్చిన ఆధ్యాత్మిక పరివర్తనను, ఇండియన్ ఎడల కలిగిన కొత్త దృక్పథాన్ని బట్టి ఈ విషయం పరిశీలించ వచ్చు. పట్టణానికీ గ్రామానికి విభిన్న సంస్కృతిని, విలక్షణమైన జీవితాన్ని అవసరాలను వేదరికాలను కలిగిన భేదాన్ని కనుగొనడంలో స్పష్టపడుతుంది. ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా మెక్సికన్ ప్రభుత్వానికి ఒక గ్రామం ఆందోళనకర విషయమైంది. గ్రామ ప్రాధాన్యతను కనుగొనడమంటే బానిస మనస్తత్వం నుండి జాతీయ ఆత్మగౌరవానికి చారితీయడమే అనాలి.....విప్లవం ప్రాచీన పరిపాలక వర్గానికి వినాశనాన్ని కొని తెచ్చింది. జాతీయ ఆత్మగౌరవాన్ని జాతీయ చైతన్యాన్ని కలుగజేసిందది. కార్మికులకు శక్తిని ప్రసాదించి బానిసత్వాన్ని నిర్మూలించింది. కానీ భూ విధానంలో తేబడిన, మార్చబడిన సాంఘిక నిర్మాణం మీద ఈ మార్పులన్నీ ఆధారపడి వున్నయ్."

(అమెరికా – ట్రెండ్)

1917 రాజ్యాంగ చట్టంలో రెండు గొప్ప సూత్రాలున్నయ్. "అభివృద్ధిదాయకమైన దేశంలో కార్మికులు; సాధారణంగా అనుభవించే హక్కులను 123 వ సూత్రం గ్యారంటీ చేసింది. భూముల మీద, లోహాల మీద, నీటిమీద, యాజమాన్యం ప్రభుత్వాని దేనని, ప్రభుత్వం వ్యక్తులకు వీటిని పట్టాల ద్వారా యివ్వవచ్చునని, నష్టపరిహారమిచ్చి ప్రజోపయోగం కోసం ఆ పట్టాలను రద్దుపరిచే హక్కు ప్రభుత్వానికి వున్నదని 27 వ సూత్రం ప్రకటించింది. ఏ ఏ గ్రామాలు తమ సామాజిక భూములను పోగొట్టుకున్నవో ఆ భూములన్నీ తిరిగి యివ్వబడే హక్కు ప్రసాదించ

బడింది. ప్రభుత్వాసు మతితో గ్రామస్తు లందరూ భూములు పొందే హక్కు కూడ యివ్వబడింది."

"విస్మరించబడిన లాటిన్ అమెరికా ఇండియన్, ఇప్పుడిప్పుడే కొత్తగా చిత్రకారులచేత, కవులచేత నాయకులచేత, సాంఘిక తత్వవేత్తలచేత కడకు ప్రభుత్వంచేత గూడ గుర్తింపబడుతున్నాడు. ఇండియన్, మెష్టిజో ఈ ఇద్దరూ ఆఖండ భవిష్యత్‌లో అతి ప్రధాన ప్రాతను విధిగా నిర్వహింప గలరనే విషయం సుస్పష్టమే.

మెక్సికో :

లాటిన్ అమెరికన్ దేశమైన మెక్సికోలో రైతుల మనస్తత్వంతో ఒక గొప్ప విప్లవకర పునర్నిర్మాణం జరిగింది. దృఢ సంకల్పుడైనా నైనిక నాయకుడైన కార్డినజ్ రెడ్ ఇండియన్ ప్రజలను అభివృద్ధి పొందించడానికి అతని విప్లవకర చర్యల ద్వారా తెలియజేయబడిన ఒక సిద్ధాంతాన్ని వారి కందించాడు. 1934 నుండి 40 వరకు అతని అధ్యక్ష కాలంలో పెచ్చుగా ప్రభుత్వ చర్యల మూలంగా గణనీయమైన విప్లవాన్ని సాధించాడు. అతడు అక్రమ సంపాదితములైన "లెస్సీయండా" లను (ఏస్టేట్లను) పగులగొట్టి ముప్పైలక్షల ఎకరాలను 17 లక్షల రైతులకు పంచి పెట్టాడు. వందలాది మిలియన్‌లు గల డాలర్ల పెట్టుబడులు పెట్టబడివున్న, అంగ్లో అమెరికన్ పెట్టుబడిదారుల యాజమాన్యం క్రిందవున్న నూనె కంపెనీలను లాక్కోవడం ద్వారా రైతాంగ ప్రజలలో నిద్రాణమైవున్న న్యాయశక్తి యొక్క పరిమాణాన్ని ప్రదర్శించాడు. సాధారణ ప్రజతో అతని కున్న ప్రేమపూర్వక సంబంధాలు అతని ఆశయాలు, లక్ష్యాలు ఇండియన్ ప్రజల వ్యక్తీకరించబడని వాంఛల్ని ప్రకటించినవి. భవిష్యత్‌లో ఘనకార్యాలను సాధించే రీతిగా ప్రస్తుత విద్యాస ముపార్జనా శక్తి యుక్తులుగా వారి విజయాలను రక్షించుకొని, అభివృద్ధి పొందించు కొనడానికి దృఢ నిశ్చయులుగా, అశ్రద్ధాపరులైన, స్తబ్ధులైన రెడ్ ఇండియన్ రైతాంగ ప్రజల్ని ఆ స్థితినుండి అభివృద్ధిదాయకమైన, విప్లవాత్మకమైన సమాజంగా మార్చి వేసినవి. ఇండియన్‌కు ప్రాణాధారం భూమి అని, భూమిని కలిగివుండడం మీదనే జీవితాన్ని

గూర్చి ఇండియన్ యొక్క దృక్పథం ఆధారపడి వుంటనే విషయాన్ని అతడు గుర్తించాడు. 1856 నుండి జరిగిన సామాజిక భూముల దురాక్రమణలను రద్దుచేస్తూ 1915 లో ప్రెసిడెంట్ కరుంజా జారీ చేసిన డిక్రీని అతడు వేగంగా అమలు పరచ ప్రారంభించాడు. మరో అధ్యక్షుడైన ఒక మితవాది కార్డినాజ్ యొక్క విప్లవకర విజయాలను బలహీన పర్చలేక పోయాడు. ప్రాచీన సామాజిక భూములైన ఎజిడోలలో రైతుల భాగాల యాజమాన్యాన్ని, ప్రభుత్వానికి పరివేక్షణాధికారాన్ని మాత్రమే అట్టిపెట్టుకుంటూ, దాన్ని స్థిర పర్చటానికి అతడు పూనుకున్నాడు. ఆ విధంగా సామూదాయక సాంప్రదాయాల పాడగింపును స్థిరపర్చటానికి రైతుల సామర్థ్యాన్ని పెంచించటానికి జాగ్రత్త తీసుకోబడింది. సోవియట్ సమిష్టి క్షేత్రంలో ఏదైతే సాధించబడిందని చెప్పబడుతుందో దానినే రైతుల స్వంత ప్రయత్నం ద్వారా, వ్యవస్థీకరణ ప్రజ్ఞ ద్వారా ఆధునిక సామూదాయిక వ్యవసాయ పద్ధతులను ప్రవేశ పెట్టి అతడు సాధించగలిగాడు సోవియట్ కృత్రిమ నిర్మిత సమిష్టిక్షేత్రాల కంటే, ఈ మెక్సికన్ సంస్థలు పునర్వ్యవస్థీకరించబడిన ఈ 'ఎజిడోలు' ఎంత మానసనీయమైనవి! ఎంతో తక్కువ మానవ శ్రమతో ముందు ముందుకు అధిక శక్తివంతంగా పోతున్నాయి.

1911 విప్లవంలో కానీ, కార్డినాజ్ కొనసాగించిన విప్లవంగానీ ప్రభుత్వాధికారాన్ని శ్రామిక ప్రజల హస్తాలలో పెట్టలేకపోవడంవల్ల మెక్సికోలోవున్న మధ్య తరగతివారు పెట్టుబడిదారులైన తెల్ల వారు కార్మికుల అభివృద్ధిని నిరోధించటానికి, లేక బలహీనపర్చడానికి ప్రభుత్వాధికారాన్ని హస్తగతంచేసికొన్నా చేసికోవచ్చు. అక్కడ ఒక రక్షణమాత్రం వుంది. గంధర్ చక్కగా చెప్పినట్లు ఎజిడోల ఎడల ప్రజలకున్న ఆసక్తి ఎంత బలంగా వున్నదంటే మెక్సికన్‌గానీ వాటిని రద్దుచేయ సాహసింప జాలడు. అతడొక తత్త్వవేత్త కాకపోయినా ప్రజలలో సిద్ధాంత ప్రచారం చేయకపోయినా, కార్డినాజ్ ఒక నిజమైన విప్లవాన్ని సాధించాడు. కానీ ఒక విప్లవకర రైతాంగ సంస్థ లేకపోవడంచేత, రైతాంగాన్ని ఒక జాగృతమైన రాజకీయ సంస్థలోనికి సమీకరించకపోవడంచేత వారి ఎజిడోలకు ఆవల రాజకీయాలలో ప్రవేశించి ఒక ఖచ్చితమైన సిద్ధాంతంతో

లక్ష్యంతో జాతీయ జీవితంపట్ల వారికి తరతరాలబట్టి వున్న ఉదాసీనతనుండి విముక్తి పొందలేకపోయారు. మహాత్మాగాంధీ, డాక్టర్ సన్ ఎట్ సేన్‌లు లక్ష్యించినదాన్ని సాధించడంలో ఘన విజయాలు పొందిన మానసిక—భావ పునర్నిర్మాణ వ్యవస్థకు మెక్సికోలో తదితర లాటిన్ అమెరికన్ రాష్ట్రాలలో ఇంకా ప్రారంభోత్సవం జరుపబడవలసి వుంది.

అయినప్పటికీ మెక్సికన్ రైతు నేడొక నూతన జీవి. పెరుగుతున్న ఆత్మవిశ్వాసంలో, పెంపొందుతున్న ఆశాభావాలలో, ప్రజాజీవితంలోనున్న ఆసక్తిలో అభివృద్ధిదాయకమైన లక్ష్యాలలో అతడు ఇతర రాష్ట్రాలలోవున్న తన సోదరులకంటే చాల ఉన్నతంగా వున్నాడు. వారు పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా తమ పిస్టల్‌ను పట్టుకోగలరని, వాని కుతంత్రాలను బ్రద్దలు చేయగలరని, మెక్సికన్ రైతులు వారి నాయకుడు ప్రదర్శించారు. రైతాంగ ప్రజలమీద అవరోధం లేని పెట్టుబడిదారీ ప్రాబల్య ప్రాచీన యుగం అంతానికి వస్తున్నదని కూడా మెక్సికన్ విప్లవాలు నిరూపించినవి. మెక్సికన్ విప్లవం లాటిన్ అమెరికన్ రాష్ట్రాలమీద ఒక పవిత్రమైన ప్రభావాన్ని ప్రసరింపచేసింది. ముఖ్యంగా రెడ్ ఇండియన్‌లు విప్లవ నవ్య తత్వాన్ని ఆకళింపు చేసుకోవటానికి మొదలు పెట్టారు.

పెరు :

ప్రభుత్వాధికారాన్ని అధ్యక్షుడు పొందటానికి వీలుకలిగించని రాష్ట్రం పెరు. పెరు అధ్యక్షుడు మెక్సికో కార్డినాజ్‌కంటే చాల చిన్న వాడు. కానీ ఆక్స్‌ఫర్డ్ లండన్ విశ్వవిద్యాలయంలో చదివిన పెచ్చు విద్యావకాశాలు గలవాడు. రష్యాను సందర్శించాడు. యూరప్ ఖండంలో పర్యటించాడు. అతడు దేశవ్యాపితమైన, సుశిక్షితమైన 'ఎ.పి.ఆర్.ఎ' అనే పార్టీని స్థాపించాడు. ఒక సిద్ధాంతాన్ని సృష్టించి రెడ్ ఇండియన్‌లలోనూ తెల్ల కార్మికుల్లోనూ బ్రహ్మాండమైన విద్యాప్రచారాన్ని చేశాడు. అధ్యక్షుడైన హయడిలాతారి 'ఇనక్' సంస్కృతికి చెందిన భూగర్భ శిధిలాలను బాగుగా పరిశీలించి వారి వారసులైన పతితులైన రెడ్ ఇండియన్ రైతాంగంయొక్క అణచివేయబడిన బాధాకర పరిస్థితిని

విమర్శించాడు. దక్షిణ అమెరికాలోవున్న హక్కులన్నీ ఇండియన్‌లకే చెందుతాయని, లాటిన్ అమెరికా ఇండో అమెరికా అని పిలువబడాలని, నిర్ణయానికి వచ్చాడు. అలాగ అతడు ఇండియన్‌ల విద్యాభివృద్ధికి స్వాతంత్ర్యానికి ప్రభుత్వంలో వారు చేర్చబడటానికి....వ్యవసాయ సంస్కరణలకోసం, విదేశీయ స్థానిక పెట్టుబడులమీద నిర్బంధనలకోసం, పాటు బడ్డాడు.

అమెరికనులు బ్రిటీషువారు తదితర విదేశీయ పెట్టుబడిదారులు పెరూలోని అన్ని గనులమీద పరిశ్రమలమీద ఆధిపత్యాన్ని కలిగి వున్నందు వలన వారు అధికారంలోనికి రానివ్వకపోయారు. చాల ఏండ్లు అతడు అధికారానికి దూరం చేయబడ్డాడు. అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన పెట్టు బడీదారీ ప్రతిపాదితమైన స్థానిక నియంతృత్వంవల్ల అతడు దేశ బహిష్కృతుడై నాడు తుదకు. ఈ నవ్యమైన శక్తివంతమైన పార్టీ అమెరిక నిజంలో జాతీయతకువున్న స్థానానికి సంబంధించి, విదేశీ పెట్టుబడులకు సంబంధించిన పాత్రకు సంబంధించి, ఇది అతని దృక్పథాన్ని మార్చగలిగినట్లు తెలుస్తుంది. పార్టీ అమెరికనిజంమీదకంటే జాతీయతమీద అతడు మరలా పెచ్చు ఆసక్తి చూపలేదు. ఈ విధంగా అతని పార్టీకి అమెరికా సహాయం సంపాదించటమే బహుశా అతని ఆశ గావచ్చు. కంట్రోలు చేయబడటానికి సమ్మతించేట్లయితే విదేశ పెట్టుబడులను ఆహ్వానించేదానికి కూడ అతడు సిద్ధపడ్డాడు. ఏమైనా అధ్యక్షుడు 'హాయా' ఇండో అమెరికాలోని శక్తివంతమైన విప్లవాత్మకమైన ఆధునిక రైతాంగ తత్వంకోసమే నిలబడ్డాడు. రైతాంగానికి కార్మికులకు ఒక విప్లవాత్మక పార్టీని స్థాపించడంద్వారా అందులో రైతాంగానికి ప్రధాన భాగస్వామ్యాన్నివ్వడం ద్వారా ఇండో అమెరికాలో కమ్యూనిజం వర్ధిల్లదనే దృక్పథం కలిగి వుండటంద్వారా, పెట్టుబడి, రైతుల్ని కంట్రోలు చేయటానికి బదులు, రైతులే దానిని కంట్రోలు చేయాలని ఉద్ఘాటించడంద్వారా కార్డినాజ్ విప్లవాత్మక నిర్మాణంలోని ఖాళీలను హాయా భర్తి చేస్తున్నాడు. ఈ యౌవనుడు ఆ వృద్ధుడ్ని ప్రస్తుతిస్తున్నాడు. వారిద్దరూ గనుక ఒక ఐక్య రైతాంగ వేదిక నిర్మాణానికి గనుక పూనుకున్నట్లయితే ఇంకా ఎంతో సాధింపబడుతుందని ఆశించవచ్చు. కడకు హాయా అధికారంలోనికి

వచ్చాడు. అలాంటి ప్రపంచ పెట్టుబడిదారీ విధానానికి, పెట్టుబడిదారి ప్రభువాన్ని పాత అమెరికన్ లక్ష్యాలకు అతడుచేసిన సవాల్ మహత్తరమైంది. అది రైతాంగ తత్వంతో కూడుకొనివున్నది. అడుత మార్క్సిజాన్ని రైతులపట్ల సోవియట్ దృక్పథాన్ని సమానంగా వ్యతిరేకించాడు.

వెస్టిండీస్ :

ఆఫ్రికానుండి తెల్ల వ్యాపారస్థుల, తోట యజమానులచేత బానిసలుగాచేసి తీసుకురాబడిన నీగ్రో జాతీయులచేత, వెస్టిండీస్‌లోని చాల దీవులు హెచ్చుగా నింపివేయబడినాయి. ప్రెంచి విప్లవం తరువాత వచ్చిన చాల విప్లవాలు, సిటిజన్ టూస్ ఎంట్, క్రిష్టఫర్ లాంటి గొప్ప నీగ్రో నాయకుల ప్రతిభావంతమైన నాయకత్వంవల్ల ఈ దీవులలోని నీగ్రో ప్రజలు బానిసత్వాన్నుండి స్వాతంత్ర్యాన్ని పొందగలిగారు. బానిస విముక్తినిగూర్చి బ్రిటీషువారు చేసిన ప్రకటన ఇంతవరకు సాధించబడిన దానిమీద ఆమోదముద్ర వేయడంలాంటిదే అయింది.

కానీ బానిసత్వంనుండి పొందిన వారి రాజకీయ విముక్తి తరువాత యూరప్ తోట యజమానులమీద వారు ఆర్థికంగా ఆధారపడటం హెచ్చుగావించింది. బానిసల్ని పెంచి వారిని పోషించాలని పనినుండి విముక్తి పొందినవారిని తోట యజమానులు తమ బానిసలపట్ల హెచ్చు కాఠిన్యతను ప్రదర్శించారు. అందువల్ల నీగ్రో ప్రజలు కష్టాల్లో పడిపోయారు. అసంతృప్తి హెచ్చుకాజొచ్చింది. ఒక సమయంలో తీవ్రమైన తిరుగుబాట్లు లేస్తాయని భయం కలిగింది. వారి ఆందోళన అసంతృప్తివలన, నీగ్రో వ్యవసాయకులకు కొంత భూమినిచ్చి ఆ విధంగా వారు రైతులయ్యేట్లు ప్రోత్సహించే విధంగా, ప్రభుత్వం తోట యజమానుల్ని బలవంతం పెట్టింది.

జార్జ్‌టన్‌లోని సముద్ర గర్భంలోనికి పోయిన రాతిగుట్టపైనున్న స్థంభాన్ని లేపటమే, స్వాతంత్ర సముపార్జనసరం ఈ దీవుల నీగ్రోలు గావించిన భయోత్పాతకరమైన త్యాగాలు వ్యక్తీకరిస్తాయి. విజేతలైన

సామ్రాజ్యవాదులకు లొంగిపోకుండా తమ్ముతాము సముద్రంలోకి విసరి వేసుకున్న వందలకొలది నీగ్రో యోధుల వీరోచిత ఆత్మబలిదానమే ఆ ప్రదేశాన్ని పవిత్రం చేసింది,

1897 లో రాయల్ కమీషన్ ఈ దీవుల్ని సందర్శించినపుడు ఏ వలస ప్రాంతాల్లో రైతులు లేరో అచట ఆందోళనకర భయంకర పరిస్థితులను, ఎచటనైతే తగినంత మంది రైతులు ప్రభవించారో అచటనున్న స్థిర అభ్యుదయాలను, వాటి తారతమ్యాలనూ చూచి స్తబ్దులై పోయారు. (ది వెస్టిండీస్ టుడె.మే11)అలాటి రైతులే" జీవితావసరమైన ఆస్తివున్నపుడు స్వతంత్రాన్ని చూపగలరు."

కానీ కమీషన్ చేసిన సిఫార్సులు ఇంకా అమలు పర్చవలసివున్నవి. బానిస ఆర్థిక విధానాన్ని నాశనం చేయడానికి భూమి మీద రైతు స్వామ్యం ఇవ్వడం కంటే ఎలాటి వ్యవసాయ సంస్కరణ కూడ వెస్టిండీస్‌లో స్థిరవాస మేర్పర్చుకున్న కష్టజీవుల శాశ్వతాభివృద్ధికి అంత అభ్యుదయ కారికా జాలదు. వెస్టిండీస్‌లో రైతు సమాజం ఏర్పడాలంటే తోట యజమానులను రాజకీయాధికారం నుండి తీసివేయవలసిన అవసరం వుంది. అనినేడు కమ్యూనిష్టుతత్వంగల విప్లవకారులు కూడా చెబుతున్నారు.

వారికి వారే ప్రయత్నించక పోతే ఏమీ సాధింప లేరని తుదకు వెస్టిండీస్ వారు గుర్తించారు. 1939 లో జరిగిన చాల సమ్మెలలో రైతులు కూడ పాల్గొన్నారు. ఆ యుద్ధకాలంలో పెంపొందిన అశాంతికి వారు కూడ దోహదం చేశారు. జమైకా తదితర దీవులలో రాష్ట్ర స్వయం నిర్ణయ ప్రభుత్వాలు నెలకొల్ప బడినవి. రైతులు వారి నేషనల్ యూనియన్ ద్వారా సంఘటిత పర్చబడ్డారు. వారి వ్యవసాయ శాఖా విధానాలను కంట్రోలు చేయగలిగినంతగా వారి యూనియన్ శక్తివంత మైంది. కానీ రైతాంగ నాయకత్వంతో కార్మిక రాజకీయ వేత్తలు ఐక్యసంఘటన ఏర్పర్చటానికి ఇంత వరకూ పూనుకొన లేదు. సక్రమ నాయకత్వాన్ని గూర్చి వారి జాతీయ ని నాదమిది :

"పదవుల యాశ పైకొనని పానిస జేయగలేని మాన్యులన్
పదిలము మేలిగౌరవము భావములున్ ధృఢభక్తియుక్తులన్
హృదయము ప్రేమ పూరితము నోరిమి నమ్మిక గల్గుయోధులన్
కాదన కిచ్చు దైవతము కపము వచ్చిన యిట్టి వేళలన్"

ఆర్థిక మాంద్యం

1929–35 మధ్యకాలంలో ఏర్పడిన బ్రహ్మాండమైన ఆర్థిక మాంద్యం ప్రపంచ రైతాంగ చరిత్రలో ఒక అత్యంత ప్రధానమైన సంఘటన. ప్రధానంగా ఒకరికొకరు తీసిపోని యునైటెడ్ స్టేట్సు, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ కెనడా దేశాలలోని రైతాంగం విప్లవాత్మకమైన కార్య నిర్వాహణకు పూనుకోగలిగిన ఒక సుసంఘటిత ప్రపంచ రైతాంగ సంఘ నిర్మాణాన్ని, ప్రపంచ వ్యాప్తంగా సంభవించే ఆర్థిక మాంద్యాన్నుంచి, అంతర్జాతీయంగా ఎదుర్కొని, రైతాంగాన్ని సముద్ధరించుకోగలిగినట్లయితే, ఆయా ప్రదేశాలలో ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో రైతాంగం నిస్సందేహంగా దెబ్బతినకపోయేదే.

ఆ బ్రహ్మాండమైన మాంద్యం అమెరికా, ఆస్ట్రేలియాలలోని అభివృద్ధి పొందిన లక్షలాది రైతాంగాన్ని తనలో లీనం చేసుకొంది. వారికి సంబంధించిన వందల వేల యొకరాలలోని వ్యవసాయ క్షేత్రాల్లో పని చేస్తూవున్న ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, కంబైనర్లు, వందలాది గుర్రాలు, వేలాది గొర్రెలు మొదలైన సంపదే కాక బ్యాంకీలలో దాచుకున్న పెద్ద పెద్ద మొత్తాలు ఎన్ని వున్నప్పటికీ, ఆ బ్రహ్మాండమైన ఆర్థిక మాంద్యం నుంచి బైటపడేదానికి వారు చేసిన వీరోచిత ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. వారి అప్పులు, నిజమైన డబ్బు విలువలు, విపరీతంగా పెరిగిపోతుంటే, రాబడి ఆ నిష్పత్తిలోనే తగ్గిపోతూవుంటే వారి బంగారు పంటలన్నీ ఆశకు బదులు ఆందోళనను వారిలో రేకెత్తించడానికి కారణమైనవి. ధరలు పడిపోతున్నంత వేగంగా వారి అంచనాలను తగ్గించుకోవడం అసాధ్యమైంది. వారి బాకీలు పెరిగిపోతున్నంత వేగంగా వారు పండించిన ధాన్యాన్ని సొమ్ము చేసుకోవడం సాధ్యం కాలేదు. 1928–29 ఎంతో మోమాటం చూపించిన బ్యాంకర్లు దయాదాక్షిణ్యం లేకుండా వ్యవహరించ మొదలుపెట్టారు. వారు నమ్మిన ప్రపంచ బ్యాంకి అకస్మాత్తుగా భగ్నమైపోయింది. రైతు తనకు తానుగా పండించుకోవడానికి కూడ, వేలాది ఎకరాలు గలిగిన వ్యవసాయ క్షేత్రాలు నిరుప

యోగమైనాయి. ఇదంతా ఎలా కనపడిందంటే అమెరికా ఆస్ట్రేలియాల లోని, సుఖిక్షమైన రాష్ట్రాలలోని ప్రజలు దివాళతీసి నిరుద్యోగానికి గురియై కరువుకు కూడ ఆహుతయ్యారు.

ఈ దుర్భర స్థితికి ఆహుతై పోయిన లక్షలాది ప్రజలు రాజకీయ ఆర్థిక రంగంలో హుటాహుటిగా పవేశించి రాజకీయంగా ప్రత్యక్ష చర్యకు పూనుకునేట్లు దోహదమైంది. అమెరికా సంయుక్త రాష్ట్రాల లోని రైతాంగం బ్యాంకీలవారికి తాము చెల్లింపవలసిన అప్పులను చెల్లించ నిరాకరించారు. ఇక ఆస్ట్రేలియా కెనడా దేశాలలోని ప్రభుత్వాలు రైతుల దుర్భర స్థితిని తొలగించే నిమిత్తం ఎగుమతులమీద సబ్సిడీలివ్వడం దేశీయ వాడకంలో న్యాయమైన ధరను చెల్లించడం, వ్యవసాయ అప్పులకు మారుటోరియం ప్రకటించడంలాంటి అనేక విధాలైన మార్గాలను వెతకాల్సి వచ్చింది.

అదేమాదిరిగా ఆగ్నేయ ఐరోపా దేశాలలోని అట్టడుగున పడి పోయిన తమ రైతాంగం తిరిగి ఆర్థిక స్థోమత పొందేదానికి రక్షణ చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. అయితే యదార్థానికి ఏమంత అధికంగా సాధించబడలేదు. కానీ కౌలుదార్లకు రైతులకు ఒక విధంగా అటువంటి మార్గాలలో రక్షణ చూపించవలసి వచ్చింది. ఈ ఆర్థిక మాంద్యం రైతాంగపు కండ్లను తెరిపించి తమకు తాముగా తగినంత రక్షణ కల్పించుకునే నిమిత్తం కావాల్సిన సాధనమైన రాజకీయాధికారాన్ని పొందాలనే కాంక్షను కల్పించింది.

ఈ విధంగా వారు జాతీయ– అంతర్జాతీయ సహకార రాజకీయ చర్యను— గ్రీన్ ఇంటర్నేషనల్ సాధించినదానికంటే అదనంగా సాధించు కోవాలనే ఆకాంక్షతో— ఒక నూతన పంథాలో ప్రచారంచేసుకునే దానికి దోహదం కలిగింది. ఆనాడు క్రమంగా అభివృద్ధి చేయబడిన కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య ప్రజాస్వామిక ఆశయాన్ని గ్రీన్ ఇంటర్నేషనల్ ఆమోదించి అనుసరించివున్నట్లయితే ఆర్థిక మాంద్యం పర్వడిన తరువాత కలిగిన అవకాశం వలన ఇంటర్నేషనల్ ఫార్మర్స్ పొలిటికల్ అండ్

ఎకనమిక్ ఫ్రంట్ (అంతర్జాతీయ సైతాంగ ఆర్థిక రాజకీయ సంస్థ) ను స్థాపించవలసిన అవసరం వుండేది కాదు.

ప్రాచ్య ప్రపంచం కూడ బ్రహ్మాండమైన ఆర్థిక మాంద్యానికి దద్దరిల్లిందనే చెప్పాలి. భారత చైనా దేశాల సైతాంగం, దేశ వ్యాప్తం కాకపోయినా అతి తీవ్రంగా దీన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆర్థిక మాంద్యం వలన దెబ్బతినిపోయిన ఆ సమయంలో ఒక విధంగా నడిపించ బడిన సైతాంగపు ఉద్యమాలు మహోధృత స్వరూపాన్ని పొందినాయి.

రాజకీయంగానేకాక ఆర్థికంగానూ ఎంతో బలీయమైన స్థాయిని పొందిన అమెరికా సైతాంగం ఆ మాంద్యం సందర్భంలో విపరీతమైన ఒక నూతన ధోరణిలో పటిష్టంగా పోరాడారు. వారంతగా బాధపడవలసి వచ్చిన సమయంలో బస్తీల ప్రజలు స్వల్పంగా బాధపడిన విషయాన్ని వారి పంటలు దారుణంగా నష్టపడిన సందర్భంలో పారిశ్రామిక వ్యాపార సంఘాలు స్వల్పంగా నష్టపడటమే ఋజువు చేస్తుంది. మొత్తంమీద తామంత తీవ్రంగా బాధపడటాన్ని ఆ సైతులు అర్థం చేసుకున్నారు.

వారిని అంత హెచ్చుగా తిరుగబడేదానికి దోహదం కలిగించిన ఆధునిక అన్యాయపూరితమైన ఆర్థికతత్త్వం ఒక ప్రధాన కారణం. ఈ ఆర్థికతత్త్వం వారి కష్టాల్లోనూ, సుఖాల్లోనూ, మాంద్యాలలోనూ, మంచిలోనూ వారిమీద బలవంతంగా రుద్దబడటం వలన, బస్తీలలోని పారిశ్రామిక వ్యాపార వర్గాలవారు చాల హెచ్చుగా అవకాశాలను పొంద గల్గుతున్నారు. ఈ రకంగా వారెందుకీ నిర్ణయానికి వచ్చారు? వ్యవసాయ పారిశ్రామిక వస్తు మార్పిడీ వ్యాపారంలోని అన్యాయపూరిత విధానాలే పారిశ్రామిక ఉద్యోగ వర్గాల మూలస్థంభాల చేతుల్లోనికి తమ సంపదంతా పోయే ప్రమాదం వున్నదని వారు గ్రహించారు. అందుకని సక్రమమైన వ్యాపార పద్ధతులను ప్రభుత్వమే అమలుపెట్టాలని ఆందోళన చేశారు. అందుకని రూజువెల్టుకు సంబంధించిన యన్.ఆర్.ఎ. వీరు పెట్టిన ఆ యా డిమాండును ఆమోదింపచేయటానికి పారిశ్రామిక ధరలకు తోడుగా వున్న ధరలకంటే వ్యవసాయ ధరలను నూటికి 25 వంతులు;

1929 లో వ్యాపారంలో న్యాయమని భావించబడిన సమాన ప్రాతిపదిక ధరలను ఆధారం చేసుకొని—వ్యవసాయ పారిశ్రామిక ధరలను—సమాన స్థాయికి తీసుకురావడానికి పెంచాడు. ఒక విధంగా ఇదేమంత అదనం కాకపోయినప్పటికీ, పారిశ్రామిక విప్లవం వచ్చిన తరువాత, ఈ రెండు వస్తువుల మధ్య ఎన్నడూ సక్రమ పద్ధతిలో ధరలు లేకపోయినందున, వ్యవసాయ ఉత్పత్తికి, సమాన ధరను సాధించేదానికి ఇదొక విజయవంతమైన ప్రాతిపదిక అని అనుకోవాల్సి వుంటుంది.

ప్రపంచంలోని అన్ని దేశాలలోని ప్రజలు, ప్రధానమైన వ్యవసాయం ఎటు వంటి కీలక స్థానాన్ని ఆక్రమిస్తుందోననే విషయాన్ని, ద్వితీయ ప్రపంచయుద్ధం ద్వారా అర్థం చేసుకోగలిగారు. అందుకని అనేక దేశాలు వ్యవసాయోత్పత్తులకు న్యాయమైన ధరలు చెల్లించడానికి, వ్యవసాయ కూలీకి న్యాయమైన కూలి యివ్వడానికి ఒప్పుకున్నయ్. ఈ విధంగా ఒక సారికి మరొక సారికి పోల్చిచూచుకున్నపుడు అస్తవ్యస్తంగా వున్న మార్కెట్టు ధరలు—పెరిగిపోతున్న నిరుద్యోగాన్ని చూచి, పశ్చిమ దేశాలలోని సమస్తవ్యవసాయక ప్రజానీకం, యుద్ధానంతరం వ్యవసాయంలో మరొక మాంద్యం రాబోతున్నదని, ప్రపంచ మార్కెట్లు తారుమారు తథ్యమని, వ్యవసాయోత్పత్తుల నిల్వల ధరలు ఘోరంగా పడిపోవచ్చునని, భూముల ధరలు కూడ పడిపోవచ్చునని, భయపడ్డారు. మరో వైపున ధాన్యాదుల వినిమయదారులు, ఆహారకొరత తీవ్రమౌతుందని, తద్వారా యుద్ధానంతర సంవత్సరాలలో ఆహార వస్తువుల ధరలు పెరిగిపోతాయని భయపడ ప్రారంభించారు. కాబట్టి రెండు వైపులనుంచి, ఆహారోత్పత్తికి సంబంధించి, ప్రపంచ వ్యాప్తమైన ఒక ప్రణాళిక సిద్ధపర్చుకునే దానికి ఆతురతను ప్రదర్శించారు. అంతటితో ఆహారానికి సంబంధించి 'హాట్ స్ప్రింగ్' సమావేశం జరిగి, ఫలితంగా ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ఉద్భవించింది. ఈనాడు ఆ సంస్థ మూడు ఉన్నత సూత్రాలు కలిగివుంది. (1) ప్రపంచ ప్రజల ఆహార కొనుగోలు స్థాయిని పెంచేదానికి బలవర్ధకమైన ఆహార స్థాయిని సాధించడం (2) మానవులకు పధానంగా కావలసిన తిండి బట్టను సాధించిపెట్టే దానికి ఆహార

ధాన్యాలను, నూలు వస్తువులను అధికంగా ఉత్పత్తిచేయడం. (3) ఆహారోత్పత్తిదారులకు అభ్యుదయకరమైన జీవిత ప్రమాణాలని వారి ఉత్పత్తులకు ప్రతిఫలంగా న్యాయమైన ధరలను రాబట్టి పెట్టటం, వినిమయ దారులకు వారి కొనుగోలు శక్తికి తగినట్లుగా తిండి–బట్ట తగినంత మొత్తాలుగా సరఫరా చేయడం.

వినిమయదారులకు ఉత్పత్తిదారులతోవున్న లావాదేవీల ప్రకారం, వినిమయదారులకు ప్రపంచ మార్కెట్ల ద్వారా ప్రభుత్వాల ద్వారా తగినంత రక్షణ కల్పించబడిన విషయం ప్రతి ఒక్కరికీతెల్సు. ఇంతకు ముందు.వినిమయదారుల పలుకుబడి క్రింద వ్యాపార సంస్థల క్రింద ప్రపంచ మార్కెట్లు, ప్రభుత్వాలు వుంటుండేవి. ప్రపంచ ఆహార వ్యవసాయ సంఘం ప్రపంచ మార్కెట్లచేత, వాటి వ్యాపారులచేత పారిశ్రామిక వ్యాపార వర్గాలకు సంబంధించిన బస్తీ వినిమయదారుల కనుగుణ్యంగా మోసగించబడకుండావుండే నిమిత్తం, ప్రపంచ వ్యాప్తంగా తమనుతాము సంఘటిత పర్చుకోవాల్సిన బాధ్యత రైతుల మీదనే వుందని గుర్తించాలి. ప్రపంచ రైతాంగం కానీ, వ్యవసాయక్షేత్రాలలోని కాలుదార్లు కానీ గత ఆర్థిక మాంద్యంవలన నేర్చుకున్న పాఠాలను మర్చిపోయేస్థితిలో లేరు. ఇంతే గాకుండా యుద్ధానంతర పరిస్థితుల్లో నూతన సూచనలకు అనుగుణ్యంగా హక్కులను సాధించుకునే నిమిత్తం 1946 మే మాసంలో లండన్‌లో జరిగిన ప్రపంచ వ్యవసాయోత్పత్తిదారుల మహా సభను జరుపుకునేందుకు కూడ తయారైనారు. ఆ సమావేశంలో నాకు భారత రైతాంగానికి ప్రాతినిధ్యం వహించే అదృష్టం కలిగింది. మేమంతా అంతర్జాతీయ వ్యవసాయోత్పత్తిదారుల సంఘాన్ని స్థాపించాం. అయితే దురదృష్టవశాత్తు ఆ సమావేశానికి 10 ఆగ్నేయ ఐరోపా దేశాలలోని రైతు సంఘాలుగానీ పార్టీలుగానీ వ్యవసాయ సహకార సంఘాలుగానీ పాల్గొనే అవకాశం లేకపోయింది. కారణమేమంటే కమ్యూనిస్టుల ప్రాబల్యం కలిగిన ఆయా దేశాలలోని ప్రభుత్వాలు వారి రైతాంగం, కార్మిక బంధాలనుంచి స్వతంత్రంగా బైటపడి, వర్గ మనస్తత్వాన్ని పెంచుకొని, ఇతర ప్రపంచంతో సంబంధాలు పెట్టుకుంటారేమోనని భయపడి నందున వారి కటువంటి అవకాశాన్నివ్వలేదు. ఏమైనప్పటికీ

వారు ప్రత్యేకంగా గ్రీన్ ఇంటర్నేషనల్ సంఘాన్ని స్థాపించుకోవాలనే ప్రత్యేకోద్దేశ్యం వుండి ఈ సమావేశానికి హాజరుకాకపోవడం గమనార్హం.

అయితే లండన్‌లోనూ కోపెన్‌హాగెన్‌లోనూ మేం, కొంతమంది బాల్కన్ రైతాంగ నాయకులతో సంబంధాలు ఏర్పర్చుకోగలిగాం. అక్కడవున్న రైతులపార్టీలను కమ్యూనిస్టుల అజమాయిషీ క్రిందవున్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాలు నిషేధించినందు వలన పార్టీలకంటే నాయకులతోనే సంబంధాలు పెట్టుకోవలసి వచ్చింది. ఆ సందర్భంగా కమ్యూనిస్టుల ఉక్కు తెరను ఛేదించుకొని బైటపడి మా అంతర్జాతీయ సంఘంలో చేరగలమని వారు హామీయిచ్చారు. ఏమైనప్పటికీ ప్రపంచ ఆహార వ్యవసాయ సంఘ మహా సభ అంతర్జాతీయ ఆహార వ్యవసాయ ఉత్పత్తిదారుల మహా సభ, ఈ రెండూ కూడ కేవలం సలహా సంఘాలు మాత్రమే. ఆయా దేశాలలోని జాతీయ రైతు సంఘాలకే సంపూర్ణ స్వాతంత్ర్య ప్రతిపత్తి యివ్వబడింది. అవి రెండూ ఎంత మకు తోడ్పడి నాయంటే, ఆధునిక రైతాంగం ప్రపంచ మార్కెట్లలో ప్రపంచ వ్యాపారాన్ని సాగించేదానికి రైతాంగంలో బీజాలువేసేందుకు ఈ విధంగా ప్రపంచ రైతాంగంచేత ప్రపంచవ్యాప్తమైన విప్లవ కార్యక్రమానికి ప్రాతిపదికలు వేయబడినవి. ఇంతకు పూర్వం వంద సంవత్సరాల క్రితమే ప్రపంచ కార్మికులు ఇలాంటి ప్రాతిపదికను వేసుకొని, యదార్థం చెప్పాలంటే, ఎంతో అభివృద్ధిని సాధించుకున్నారు. ఆయితే అత్యంత ఉత్సాహవంతమైన కొన్ని విషయాలను మహోన్నతంగా సాధించి మరికొన్నింటిలో ఘోర పరాజయం పొందిన సోవియట్ రష్యా అనుభవాలను, వంద సంవత్సరాల కార్మికుల అనుభవాలను ఆధారంగా చేసుకుని మన రైతాంగం నేర్చుకోవాల్సిందెంతైనావుంది. కాబట్టి రైతాంగ ప్రజాస్వామికయుతమైన కిసాన్ మజ్‌దూర్ ప్రజారాజ్య ఆశయంతో సోవియట్ రష్యా వారి విచిత్ర ధోరణి తారుమారు చేసే నిమిత్తం ఆయా దేశాలలో స్థానికంగానూ దేశవ్యాప్తంగానూ సాగుతున్న విప్లవ ధోరణినుండి రాజకీయ ఆర్థిక పోరాటాల రూపేణా మరొక అడుగు ముందుకువేసి ప్రపంచ రైతాంగం ప్రపంచ వ్యాప్తమైన విప్లవాలను తేవలసిన సమయం ఆసన్నమైంది.

ప్రపంచ రైతుల్లారా, ఏకంకండి!

రైతు విప్లవకారుడు. తన స్థానాన్ని స్థిరపర్చుకునే నిమిత్తం అతడు విప్లవాన్ని కోరుతున్నాడు. అతడు తన స్వంత మార్గంలో విప్లవ సాధనాలను అన్వేషించ వలసివుంది. ప్రపంచ ధనిక సామ్రాజ్య వాదాలకు భిన్నంగా నడిచే విప్లవాలకు అతడు మూలస్తంభంగా నైనా వుండాలి. లేకపోతే అదృశ్యమైనా కావాలి. చరిత్రలో అతడి పాత్ర అలాంటిది. దీనినుంచి అతడు తప్పుకునేందుకు వీలులేదు. ఇకముందే మాత్రం ఆధునిక రైతు కేవలం పల్లెటూరి మనస్తత్వంతో గానీ లేక జాతీయ మనస్తత్వంతో గానీ ఉండట మనేది సాధ్యంగాదు. పరిస్థితులు అతన్ని ప్రపంచ మనస్తత్వాన్ని పెంపొందించుకునేందుకు ప్రోత్సహిస్తున్నాయి. ప్రపంచ మార్కెట్లు అతనిని ప్రపంచ రంగంలోనికి ఈడ్చుతున్నయ్. ధనికవాద దోపిడీ శక్తి ఆతడ్ని సోషలిష్టు అయ్యేందుకు అవకాశాన్ని కల్పిస్తుంది. సామ్రాజ్య వాద కుతంత్రం జాతీయ హద్దుల్ని అధిగమించి ప్రపంచ రైతుల్ని ఎదుర్కొనేందుకు తోడ్పడుతుంది. అతడు ప్రపంచ శక్తిగా రూపొందుతున్నాడు. ఈ విధంగా ప్రపంచ ధనిక వాదం సామ్రాజ్య వాదం అనే ఈ రెండు సిద్ధాంతాల్ని వెలుక్కునేందుకు కారణ భూతమౌతున్నాయి.

ఒక రైతు ప్రతీభూతకుడుగా వుండాలని ఎంత వాంఛించినా అది ఇక ఏ మాత్రం సాధ్యమయ్యే విషయం కాదు. ఎందుకంటే, తాను విప్లవ వ్యతిరేకుడుగా వుండాలి అంటే తనకు బద్ధశత్రువై నధనిక వాదంతో సన్నిహితుడుగా వుండవలసి వుంది. అయితే ధనిక వాదం అతడ్ని శాశ్వత ఆంతరంగిక మిత్రుడుగా — ఒకవేళ బుద్ధిమాలి—ఒప్పుకున్నా రైతును దోపిడిచేసి బ్రతుకుతున్నంత కాలం అతడిని ఎలా మిత్రునిగా ఆమోదిస్తుంది రైతాంగం? అటు ధనికవాదం కానీ ఇటు రైతాంగం కానీ ఒకదానొకటి అధిగమించవలసివుంది. ఈ మధ్య కనుపడే వ్యవస్థలన్ని కేవలం ఒక దానినుండి మరొక దానికి అస్తవ్యస్తంగా పరిమార్పు జెందుతుండేట్టివే. కాబట్టి విప్లవ రైతాంగపు యుగం, ఈ

విప్లవాత్మక ధోరణితో మహోధృతంగా అంతమ స్థాయిని అందుకోవాలంటే అన్ని విధాలైన ధనిక సామ్రాజ్యవాద నియంత్రుత్వాల వినాశనం మీద ఆధారపడివుంది.

కొన్ని శతాబ్దాల తరబడి రైతు విప్లవ యుగంలో జీవిస్తున్నాడు. తిరుగులేని చారిత్రక సత్యాన్ని వెదకుతూ చరిత్రలో తన విప్లవాత్మకమైన పాత్రను సమగ్రంగా స్వీకరించేదానికి అతడు పురోగమిస్తున్నాడు. క్లుప్తంగా చెప్పాలంటే ఆ పురోగమనమంతా ఈ నూతన సిద్ధాంతంతో పెనవేసుకొని వుంది.

నూరు సంవత్సరాలనాటి రైతు ప్రతిభూతకుడనే మూఢ విశ్వాసానికి, రోగానికి ఈ సిద్ధాంతం తిరుగులేని మందు. ఇది మార్క్సిస్టులెనినిస్టువాదులు రైతాంగం పట్ల చూపుతున్న అలక్ష్యమైన పక్షపాత ధోరణిని బద్దలు చేస్తుంది. చారిత్రకంగా పశ్చిమ దేశాలలోని సోషలిస్టుల రైతాంగ వ్యతిరేకమైన విధానాలు, సిద్ధాంతాలు ఎంత అసంబద్ధంగా వున్నవో బుజువు చేస్తున్నవి.

స్వచ్ఛమైన రైతు వంశంలో బుట్టిన సెరిబియన్ రచయిత ఫ్రిబిచ్ విష్ చెప్పినట్లుగా రైతాంగానికి తమవాడు అనుకునే ఒక చరిత్రకారుడు ఎన్నడూ లభించలేదు. విచిత్రమేమంటే ఎటువంటి విప్లవాలలోనైనా పోరాటాలలోనైనా రాజకీయ లక్ష్యాల సాధనలనైనా రైతాంగం ఎంత ప్రముఖ పాత్ర తీసుకుని నడిపినప్పటికీ ఆ ఫలితాలను ఇతర వర్గాలు తమ స్వంత ముల్లెగా భావించినాయి. అసలైన కమ్యూనిస్టులమని చెప్పుకునే వారు కూడ రష్యాలో రైతాంగ నాయకత్వం వహించి సాధించిన ఘన కార్యాలన్నింటినీ కార్మికవర్గ విజయాలని చెప్పుకోవడం జరుగుతుంది. సుదీర్ఘ కాలంగా విప్లవాత్మకమైన భావాలను, పద్ధతులను, పోరాటాలను, కార్యసాధనాలను రైతాంగం ఆచరణలోపెట్టి తన స్వభావాన్ని చరిత్ర నిండా వ్యక్తం చేసింది. ప్రస్తుత సిద్ధాంతం అటువంటి ప్రయత్నాలకు ఒక ప్రాతిపదిక మాత్రమే.

ఎందుకని రైతాంగ తిరుగుబాట్లను కార్యసాధనలను విస్మరించడం జరిగింది? ఈ సత్యం ఆమూలంగా పరిశోధించబడి బహిర్గత మైనట్లయితే ప్రపంచంలోని రైతాంగేతర వర్గాల వారి దుర్బలమన స్తత్వం ప్రతీఘాతుకత్వం స్పష్టంగా బైట పడగలదని చెప్పడానికి నాకెలాంటి సందేహమూ లేదు.

ఏ సామాజిక ఆర్థిక విధానంలో నైనా రైతుమూల స్థంభంగా వుంటున్నాడు. సంఖ్యలోకానీ, భూమికీ అతనికివున్న సంబంధాన్ని బట్టి గానీ రైతులు ఒక వర్గంగా ప్రాధమిక సామాజిక ఉపవృత్తులను సృష్టించే విషయంలో ఏ యుగంలో అయినా ఏ సమాజంలో అయినా రాజకీయ–సామాజక-ఆర్థిక వ్యవహారాల్లో వారు అత్యున్నతస్థానాన్ని పొందగలిగారు. ఎందుకంటే, అప్పుడు అన్నివర్గాలు ఈ వర్గానికి అనుబంధంగా వుండి సమాజంలో వారితో స్నేహంగాగానీ సహకారంగా గానీ వుండేదానికి విధిగా ఆమోదించవలసి వచ్చింది. అయితే అలావుండట మనేది వారి ఇష్టాను సారంగా బుద్ధిపూర్వకంగా జరిగినట్టిదికాదు. అందుకే వారందరు రైతు పతనంకోసం కృషిచేశారు.

అయిదే అదెలా సాధ్యమైంది? అనేకవిధాల మేధావంతులు ప్రతి చర్యనూ గౌరవించుటవలన; ప్రభుత్వాలను ఉన్నతస్థానంలో పెట్టుకోవడం వలన; పై పెచ్చు మేధావివర్గం చేసిన కుతంత్రం అందుకు మరీ దోహదం కల్పించింది. జీవిత విలువలను ప్రజలమధ్య తప్పుడుగా నిర్వచించి, తగినంత మూల్యాన్ని మేధావంతులు కీలకస్థానాల్లోవుండి చెల్లించనందున సమాజంలో వారు రైవాంశ సంభూతులుగా తమస్థానాన్ని పదిల పర్చుకున్నందువల్ల రైతాంగం ప్రపంచ చరిత్రకు సమర్పించిన అమూల్యమైన పాత్రకు వారు మసిపూసివేశారు. ఈ విధంగా ప్రజాజీవితంలో పతన వ్యవస్థ సంభవించి ఆచరణలో స్థిరపడపోయింది.

ఆరువందల సంవత్సరాలపాటు దక్షిణ భారత దేశంలో గోదావరి దిగువప్రాంతాన్ని రైతాంగ వర్గం, ఆటవికజాతులు స్వపరిపాలన కలగి వుండి, మహమ్మదీయ మతవిశ్వాస పరులైన పరాయి పరిపాలకులను,

జొరబడ కుండాచేశాను. గోదావరికి దిగువన దక్షిణ భారత దేశంలో ఆరు శతాబ్దాల పాటు రైతాంగ, ఆటవిక జాతుల సమర్థనీయమైన స్వపరిపాలన వలన, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లటమే గాక, సంస్కృతి సంరక్షించబడుతూ వచ్చింది. వారి వంశీకులే ఈనాటి రైతాంగ విప్లవకారులలో రైతాంగ ఉద్యమాల ద్వారా కిసాన్–మజ్‌దూర్ నినాదంతో ఆ విశ్వాసాన్ని పునఃప్రతిష్టంచుకుంటున్నారు. అయినప్పటికీ; 1925 వరకూ సమస్త భోగట్టాలు కలిగిన రైతాంగ ఉద్యమాలు కార్యసాధనాలగురించి నిజమైన చరిత్ర మనకులేదు.

కమ్యూనిష్టులు సోషలిష్టులు తమ డాంబికాన్ని నిలుపుకునే దానికి రైతాంగపు నిర్మాణాత్మకమైన కార్య సాధనాలను గురించి, విప్లవాత్మక పోరాటాలగురించి గృడ్డిగా నిర్వచిస్తూ, రైతులు సాత్వికులని, విప్లవ నిరోధకులని చైతన్య రహితులని చెబుతూ వున్నారు. ఆధునిక విప్లవ యుగంలో రైతాంగాన్ని లెక్కలో వేసుకోవలసినవారు కారని వారు నమ్ముతున్నారు.

నేనొకందుకు విచారించ వలసివుంది. వివిధ దేశాలలో వివిధ సందర్భాలలో, రైతులు నడిపిన విప్లవాల గురించి తిరుగుబాట్ల గురించి సంపూర్ణ భోగట్టాను సేకరించేందుకు, తద్వారా చక్కని విప్లవాత్మకమైన ఆశయాన్ని పద్ధతిని అన్నివిధాల ప్రవేశపెట్టేందుకు నాకువ్యవధి చాలటం లేదు. అయితే ఈ చిన్నపుస్తకం అనేకమంది ప్రపంచ రైతాంగ యువతీ యువకులు తమ సంపూర్ణ చరిత్రను వ్రాసుకునే ప్రోత్సాహాన్ని కల్పిస్తుందని నానమ్మకం.

మనం సంతోషదాయకమైక కాలంలో నివసిస్తున్నాం. రైతులు తమ అదృష్టాన్ని తామే తీర్చి దిద్దుకోగలిగిన చిత్రకారులు కావడమేకాక తమ దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవలసిన భారం కూడ వారిపైనే వుంది. ఒక్క శతాబ్దంనుంచి సోషలిష్టులు కమ్యూనిష్టులు, ప్రపంచ కార్మికుల్లారా ఏకంకండి, అనే నినాదాన్ని వ్యాపింప చేసుకుంటూ ప్రచారం చేస్తున్నారు. వారుచాల వరకు బలపడ్డారు. అయితే ప్రపంచ కార్మికులను

ఏకంచేయడానికి కానీ ప్రపంచ వ్యాప్తమైన విప్లవాన్ని ప్రారంభించేదానికి కానీ ఆ నినాదం చాలదు. వారి కెంతభయం వున్నప్పటికీ వారెంత సహాయ నిరాకరణ ధోరణితో వ్యవహరిస్తున్నప్పటికీ జాతీయ వ్యాప్తంగా రైతులు కూడ సంఘటితపడి ప్రపంచ రైతుల కౌలుదార్ల మహా సభలను తాము స్వంతంగా ఏర్పాటుచేసుకునే దానికి కతూహాల పడి ఇప్పుడు అంతర్జాతీయ వ్యవసాయోత్పత్తి దారుల సంఘాన్ని స్థాపించుకొని, 'ప్రపంచ రైతుల్లారా ఏకంకండి' అనే నినాదాన్నిస్తున్నారు. 20 వ శతాబ్దపు రైతాంగ బాంధవుడైన మహాత్మగాంధీ, ఇంకా మాస్కోని అనేకమంది రష్యాలోపల వెలుపల సోషలిస్టు ఉద్యమ జయాపజయాలను అర్థంచేసుకున్న తరువాత ఒకనూతన విప్లవాన్ని సృష్టించి నడుపుకోవలసిన ఆవస్యకతను; కేవలం ఒకేతరగతికి చెందిన కష్టజీవులతోనే కాక, అన్ని తరగతులకు చెందిన కష్టజీవులతో వున్నట్లు గుర్తించాము. అందుకని కార్మిక నియంతృత్వంపైనే దృష్టిని కేంద్రీకరించక అన్నిగ్రామీణ వర్గాల ప్రజా స్వామిక పోరాటాలకు సంబంధించిన కిసాన్ మజ్‌దూర్ ప్రజా రాజ్యాన్ని ఆదర్శంగా పెట్టుకున్నాం. అటువంటి రాజ్యంలో సహజంగా సంరక్షకులుగానున్నా ప్రధాన భాగస్వాములుగా నున్నా రైతులు వుంటారు. అయితే ఇతరులను దోచుకునేందుకుకాదు. సేవించడానికి. తమ నియంత్రత్వాన్ని ఇతరులమీదరుద్ది స్వార్థంతో బ్రతికే దానికి కాదు; సమస్త శ్రమ జీవులతో ప్రజాస్వామిక యుతంగా భాగం పంచుకునే దానికి మాత్రమే.

వ్యవసాయానికి సంబంధించినంతవరకు కమ్యూనిష్టు మానిఫెష్టోలో ఒక సందర్భంగా చెప్పిన మాటలు గమనార్హమైనవి. ధనికవాదమనేది ప్రపంచ ప్రజల్ని ప్రపంచాన్నంతటినీ తన దుష్ట కౌగిలిలో బంధించనున్నది. కేవలం పారిశ్రామిక వర్గాలలోనేకాదు, వ్యవసాయ ప్రజల్నికూడ: అభ్యుదయ ప్రజలనేకాదు, అట్టడుగున బడిన ఆటవిక ప్రజల్నిగూడ; తన వలయంలో పెట్టుకుని వారిమీద పెత్తనాన్ని పొంది క్రమబద్ధంగా తన లక్ష్యాన్ని సాధించుకుంటుంది. అని మార్క్సు చెప్పాడు. ఇవంతా ఆమోదించవలసిన విషయమే. దురదృష్టవశాత్తు ఆయన, యూరప్‌లోని ఆయన శిష్యులు ధనికవాదాన్ని కాపాడుతున్నటువంటి సూత్రాలను నిర్వచించే

సందర్భంలో నష్టమంతా పారిశ్రామిక కార్మికవర్గానికి మాత్రమే జరుగుతుందన్నారు. బహుకొద్ది మంది మాత్రమే ధనికవాద కబంధ హస్తాలలో రైతులు గ్రామీణ ప్రజలుకూడ పడిపోతున్నారని కొంచెం జాగ్రత్తగా చెప్పగలిగారు. ఇంకోవైపున మార్క్సిస్టు విజ్ఞానంతోవున్న ప్రపంచ మేధావులు రైతులను విప్లవ ప్రతీఘాతకులుగా భావించి, ధనికవాద తుది దశలోని వర్గంగా భావించి భయ–సందేహాలను ప్రకటించడం, ఇంకోవైపున ధనికవాద పురోగమనానికి సాధనమైన క్షేత్ర వ్యవసాయంలో రైతులను అభివృద్ధి నిరోధకులుగా గుర్తించి ఆ వర్గరాహిత్యతను జరిపే కార్యక్రమాన్ని ధనిక తత్వంగలిగిన లిబరల్సు అనుసరించడం జరిగింది.

ఎలాగ పెట్టుబడీదారి విధానం రైతాంగాన్ని రద్దుగావించి వారి ఆర్థిక విధానికి బదులు యాంత్రిక వ్యవసాయాన్ని ప్రవేశపెట్టడంలో విఫలమైపోయిందో ఆ రెండు యుద్ధాలు వారిని గుర్తింపచేసినయ్. ఎలాగ పెట్టుబడీదారి ఆర్థికవిధానం రైతుల సహకారంమీద ఆధారపడవలసి వచ్చిందో, ఏ విధంగా రైతాంగ ఆర్థిక విధానం త్రోసివేయబడటానికి వీలులేనిరీతిగా ప్రపంచ సాంఘిక జీవితానికి పునాదిరాయి కాగలిగిందో, ఏరకంగా రైతాంగానికి ఆమోదయోగ్యమైన ప్రాథమిక ధరను చెల్లించటంవలననే వారి సహకారాన్ని పొందవలసివస్తుందో వారు చవిచూశారు కూడ.

తమ దైనందిన జీవితానికి కావలసిన ఆహార వస్తాదిని నిత్యావసరాలకై పెట్టుబడీదారి విధానంమీద ఎంతగా తాము ఆధారపడవలసివచ్చిందో గుర్తించటానికి రైతులకు చాలకాలం బట్టింది. పెట్టుబడీదారి ఆర్థిక విధానం వారితో సహకరించినప్పుడే వారి వ్యవసాయం లాభదాయకమైన వృత్తి కాగలదని తెల్సుకోవడానికి కూడ చాలకాలం బట్టింది. త్వరత్వరగా పెంపొందుతున్న ప్రపంచ రవాణ విధానం, పరిశ్రమల ఆధిక్యత, భీమా ప్రణాళికల ఆధిపత్యం, బ్యాంకింగ్ విధానం, మార్కెటింగ్ విధానం ఇవన్నీ కలసి ఎలా వారి జీవన విధానానికి పెనవేసుకుపోయిన ఉరిత్రాళ్ళు అవుతున్నవో వారు అర్థంచేసుకోలేదు. ఈ ప్రధాన పరిశ్రమమీద అతడు ఎలా నానాటికి ఆధారపడిపోతున్నాడో అతడు గుర్తించలేకపోయాడు. పరిశ్రమాభివృద్ధికి ఆధునిక యంత్ర రవాణాభివృద్ధికి వ్యాపార ఋణాభి

వృద్ధికి ధన్యవాదాలు. దాని ఫలితంగా పారిశ్రామిక వ్యాపార వైజ్ఞానిక వర్గాలు దిన దినాభివృద్ధి చెందుతున్న ప్రపంచ సంపదలో పెచ్చు భాగస్వామ్యాన్ని కాజేస్తుంటే పెట్టుబడిదారీ విధానం కల్పించిన ప్రయోజనాలకు తమ శ్రమ ఫలితంలో అధిక భాగాన్ని పోగొట్టుకుంటూ ప్రపంచసంపదలో తక్కువ లేదా తరిగిపోతున్న భాగాన్ని పొందటంతో రైతులు సంతృప్తి చెందుతున్నారు. రైతాంగ ఆర్థిక విధానం అభివృద్ధి దాయకమని లాభరహితమని పెట్టుబడిదారుల ప్రచారాన్ని ఒక సత్యంగా వారు ఒప్పుకుంటున్నారు. అందువల్లనే వారి తక్కువ ఆదాయాలు వారి యొక్క అభివృద్ధి నిరోధకమైన సాధనాలయొక్క, ఉత్పత్తి విధానాల యొక్క సహజ ఫలితమని వారు భావిస్తున్నారు. అంతేగాక, జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో వ్యవస్థలను పెంపొందించుకోవలసిన అవసరాన్ని వారు గుర్తించలేకపోయారు. ఆర్థికమాంద్యం రాకముందు భారత బాల్కన్ దేశాలలోని రైతులు పెట్టుబడిదారీ విధానపుదాడులను ఎదుర్కొని ఆత్మరక్షణ చేసుకోవడానికి తమ్మితాము సంఘటిత పర్చుకోవాలనే విషయాన్ని గుర్తించారు. అయితే 1929–34 మధ్య వచ్చిన ప్రపంచ ఆర్థికమాంద్యం, ప్రపంచంలోని అత్యధిక రైతాంగానికి వినాశకరమైంది. అంతేగాక వ్యవసాయ వస్తువుల క్రయవిక్రయాలు సల్పుతున్న వ్యాపారస్తులకు కూడ వినాశదాయకమైందే. వ్యవసాయ వస్తువుల ధరలు తలక్రిందై పోయినవి. తత్ఫలితంగా రైతుల ఋణాలు రెండింతలై నాయి. ప్రపంచంలో చాల ప్రాంతాలలో ఋణాలు తీర్చగలిగినశక్తి పూర్తిగా లేకపోయింది. రైతులు భూములు వదులుకోవలసిన ప్రమాదం ఏర్పడటం, అందువలన నిరుద్యోగాన్ని వారు ఎదుర్కొవలసి రావడం జరిగింది. ఈ విధంగా వారు ఆర్థికవి నాశోన్ముఖులుగా చేయబడినపుడు ప్రపంచ సాంఘిక ఆర్థిక విధానంలో వారి అసహాయస్థితిని గూర్చి వారు గట్టిగా ఆలోచించ ప్రారంభించారు. ఎంత ఆలస్యమైనా ప్రపంచ మార్కెట్లు ఏ విధంగా వారి జీవితంతో చెలగాటలాడుతున్నవో వారు గుర్తించ గలిగారు. ప్రపంచ ఆర్థిక జీవితంమీద వారికున్న మృదులభావాన్ని అట్టి పెట్టుకోవడానికి కావలసిన ఆత్మరక్షణావశ్యకతను కూడ వారు గుర్తించారు.

యుద్ధ సమయాలలో వ్యవసాయేతర వర్గాల వారు చాల వ్యవసాయ వస్తువులకు ప్రత్యేకంగా హెచ్చు ధరలు చెల్లించవలసి వచ్చింది. కొన్ని దేశాలలో కొన్ని సందర్భాలలో కరువు ధరలను కూడ చెల్లించాల్సి వచ్చింది. వ్యవసాయ వస్తువుల నిల్వలు అత్యధికంగా నాశనం కావడాన్ని గుర్తించిన తరువాత, విస్తారంగా సారవంతమైన భూములు నాశనమైన పిదప రసాయినిక ఎరువుల ఉత్పత్తి పడిపోయిన అనంతరం, యుద్ధానంతరం ఎలాగ ఆహార వస్తోత్పత్తి పడిపోనుందో ప్రపంచ రాజ్యాంగ వేత్తలు ముందే వూహించారు. అందువల్ల యుద్ధానంతర ఆహారోత్పత్తిని అభివృద్ధి పొందించటానికి ప్రత్యేక విధానాలను అనుసరిస్తేతప్ప; ప్రపంచ సాంఘిక జీవితాన్ని దెబ్బగొట్టే విధంగా శ్రామిక ప్రజల్ని ఆకలి దప్పులలో, చాలని తనంలో ముంచివేసే విధంగా ఆహార ధరలు ఆకాశాన్నంటుతాయే మోనసే భాయానికి వారు గురయ్యారు. తత్ఫలితంగా వారు వ్యవసాయం మీద, వ్యవసాయ ధరల మీద ప్రపంచ మార్కెట్టుకు కంట్రోలును తిరిగి పొందే దానికి అనువైన విధానాలను అవలంబించాలని తద్వారా ప్రపంచంలో అత్యధికోత్పత్తికి హామి యివ్వాలని కోరారు.

కానీ రైతులు మాత్రం వారి ఉత్పత్తిని ఇంక పెంపొందించేట్లయితే యుద్ధకాలపు అధిక ధరలు వదలి పెట్టబడితే, మరలా వారు ప్రథమ ప్రపంచ యుద్ధానంతరం వచ్చిన ఆర్థిక మాంద్యంలాంటి దారుణానికి తిరిగి ఆహుతికావలసి వస్తుందనే భయంతో వ్యవసాయోత్పత్తిని పెంచడానికి అనుసరించబడిన పెట్టుబడి దారీ విధానాన్ని సహజంగా సందేహించారు. అమెరికా, ఇంగ్లాండ్, స్కాండి నేవియా, బెనిలక్స్ దేశాలలో యుద్ధానంతరం కనీసం కొన్ని సంవత్సరాలకైనా గిట్టుబాటు ధరలిచ్చే హామి లివ్వాలని వాస్తవానికి నిర్బంధించారు కూడ. అప్పటి ధరలలో నూటికి 80 వంతులు, యుద్ధానంతరం, కనీసం రెండేండ్ల వరకైనా హామి చేయడానికి అవసరమైన శాసనాన్ని అమెరికన్ ప్రభుత్వం అమలుపరిచేట్లు చేయడంలోనూ; వ్యవసాయం ప్రారంభించటానికి రెండు సంవత్సరాలకు ముందే పంటలు ధరలు నిర్ణయించేట్లు బ్రిటీషు ప్రభుత్వం కూడ ఒక శాసనం చేసేట్లు కూడా వారు చేయగలిగారు. స్వీడన్ డెన్మార్కు హాలెండ్ దేశాలలోనె గాక ఇంగ్లండులో కూడ వ్యవసాయోత్పత్తులు

నిరంతరాభివృద్ధి చెందటానికి అనువుగా, వ్యవసాయ కూలీలకూ రైతులకు దినదినాభివృద్ధి చెందుతున్న జీవన ప్రమాణానికే గాక, తదితర యోగ్యతా ప్రమాణాలకు కూడ అర్హమైన విధంగా వ్యవసాయోత్పత్తులకు ధరలు నిర్ణయించడమనే ఒకవి నూతన మహోన్నత సూత్రాన్ని ఆ ప్రభుత్వాలు ఆమోదించవలసి వచ్చింది.

తాము సృష్టించిన ఏ అధిక వ్యవసాయోత్పత్తి అయినా మరొక ఆర్థిక మాంద్యాన్ని తీసుకురాదని వ్యవసాయ ధరలను తగ్గింపదని వారిని దివాళా తీయించదని ప్రపంచ రైతాంగానికి హామీ నివ్వడానికై ప్రపంచ ప్రజలకు చాలినన్ని ఆహార వస్తూత్పత్తులు అందజేయాలంటే 1939 ఉత్పత్తి స్థాయికి రెండింతలకు పైగా ప్రపంచ ఆహార వస్తూత్పత్తులను పెంపొందించాలని, అందువల్ల వ్యవసాయ విధానంలో అధికోత్పత్తి అవుతుందని భయంలేదని, ఉత్పత్తి అంతా ప్రయోజనకరంగా అనుభవించబడే వేద ప్రజల ఆహార వినిమయానికి సహాయపడటం, వ్యవసాయోత్పత్తికి స్థిరమైన ధరలు యివ్వడం, ఆ ధరలు సహేతుకమై గిట్టుబాటుగా వుండేట్లు చూడడం, మొదలైన విధానాలను ఆ దేశాల ప్రభుత్వాలను అనుసరించేట్లు చేయాలని విస్మరించబడిన ఆహార ని పుణుల సలహాలను వినిమయదారీ వర్గాలు ఆమోదించినవి. అందువల్ల ప్రవర్ధమానమైన ఉత్పత్తి, స్థిరమైన ధరలు, వ్యవసాయదారులకు పరిపూర్ణోద్యోగం—వినిమయదారు లందరికీ సరిపడు ఆహార వస్తూత్పత్తుల సరఫరా, ఉత్పత్తిదారులకు హెచ్చు గిట్టుబాటు ధరలు — ప్రజలందరికీ ఆహార వస్తూత్పత్తుల హెచ్చు సరఫరా, ఈ రెండు సూత్రాలను సమ్మేళనం గావించటానికి అనువైన ఒక ప్రపంచ వ్యవస్థను వారు కోరారు.

ఆహార వ్యవసాయ సంఘం :

ఒక సంఘాన్ని స్థాపించుకునేందుకు ఆత్మరక్షణ చేసుకునేందుకు అనువుగా ఆర్థిక మాంద్యం రైతాంగాన్ని కళ్ళుతెరిపిస్తున్న సమయంలో, రెండు ప్రపంచయుద్ధాలు వ్యవసాయ ప్రజల్ని వారినాయకుల్ని, ఆర్థిక శాస్త్రవేత్తల్ని శాంతి సమయంలో మాదిరిగానే యుద్ధ సమయంలో కూడ సహజ ఆర్థిక భద్రత నిమిత్తం రైతాంగ సహకారం మీద వారా

ధార పడవలసిన ఆవస్యకతను గుర్తింపచేసినవి. ఇలాగ ఉభయ పక్షాలు పరస్పరంగా ఆధారపడవలసిన మానసిక జాగృతిని అనుసరించక తప్పింది కాదు. అవి రెండూ పరస్పరత లేకుండా విడిగా బ్రతుకటం అసాధ్యమని గుర్తించినవి. హాట్ స్ప్రింగ్ సమావేశంలో పరస్పర సహకార ఆవస్యకతను గురించి ఒక సన్నిహిత అభిప్రాయానికి రావడం జరిగింది. తత్ఫలితంగా ఆహార వ్యవసాయ సంఘం ఉద్భవించింది.

ఆహార వ్యవసాయ సంఘం మొట్ట మొదటిసారిగా వ్యవసాయ మంత్రులను, వ్యవసాయ నిపుణులను తదితర శాస్త్రకారులను, వ్యవసాయ స్థితి గతుల మీద శ్రద్ధనుచూపించే ఆర్థిక వేత్తలను, అందరినీ వ్యవసాయార్థిక వేదిక మీద, ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయాభివృద్ధి నిమిత్తం, పెంచు ఆదాయాల నిమిత్తం సమీకరించింది. ఆ వేదికను వ్యవసాయ వేదికగా సృష్టించి అది ప్రపంచ వ్యాప్తమైన ఐక్యతకు ఆయా వ్యక్తుల మధ్య ప్రాతిపదికలను కల్పించింది. ఈ రోజు ఆహార వ్యవసాయ సంఘం, వివిధ దేశాలలో అవసరమైన వ్యవసాయోద్యమాలకు దోహదం కల్పిస్తూ ప్రపంచ రైతాంగపు భావాలను, దానితో సంబంధమున్న వివిధ దేశాలు, వ్యవసాయదారులు అర్థం చేసుకునేట్లుగానేకాకుండా ప్రపంచ రైతాంగానికి సంబంధించిన ఈ సంఘాన్ని చైతన్యవంతంగా వుండే నిమిత్తం తమకు తోచిన విరాళాన్ని ముట్టచెబుతున్నారు.

ఇప్పటికప్పుడే ఆహార వ్యవసాయ సంఘం ఉత్సాహపూరితమైన, ఒకరి మీద ఒకరు ఆధారపడవలసిన, భావాలనుగురించి ముఖ్యంగా గతంలోవలె సమృద్ధికరంగా వుత్పత్తిని పెంచు ఫలితాన్నిపొందే టందుకు, పెంచు సామాజిక సౌలభ్యాల కొరకు, తదితర శ్రామిక వర్గాలతో సమానంగా అవకాశాలను పొందేందుకు సంబంధించిన భావాలను వ్యవసాయదారుల ముందు పెట్టింది. ఇంతేకాకుండా చక్కని ప్రజాస్వామికాశయాలను, సమృద్ధికరమైన మంచి వ్యవసాయోత్పత్తిని మంచి పద్ధతితో నిల్వచేసి ప్రజలందరికీ తోడ్పడే వ్యవసాయ సంపదని, ఉత్పత్తిని గురించిన భోగట్టాను కూడ వ్యవసాయదారుల కందించిదది.

ఉత్పత్తి విషయంలో, ధరల విషయంలో, అమ్మకం విషయంలో, ప్రధానోత్పత్తుల పంపిణీ విషయంలో ప్రపంచమంతటావున్న రైతాంగం ప్రపంచవ్యాప్తంగా ఒడంబడికలు చేసుకోవాల్సిన ఆవస్యకతను రైతాంగం గుర్తించేట్లు ఆహార వ్యవసాయ సంఘం ఎంతో తోడ్పడింది. ప్రపంచ రాజకీయవేత్తలు ప్లాను ప్రకారంగా విధులను నిర్వహించేందుకు, ఆహారోత్పత్తిని విస్తృతం చేసేందుకు, తగ్గించేందుకు, భద్రపరిచేందుకు, తిరిగి వాటిని సమంగా న్యాయమైన ధరలకు అటు ఉత్పత్తిదారులకు ఇటు వినిమయదారులకు నష్టంలేని రీతిగా ప్రజలందరికీ సరఫరాచేసే నిమిత్తం, ప్రపంచ ఆహార బోర్డును స్థాపించవలసిన అవసరాన్ని వారు గుర్తించి, వారి దృష్టిని దాని వైపు కేంద్రీకరించేందుకు ఆహార వ్యవసాయ సంఘం తోడ్పడింది. ప్రపంచ గోధుమ ఒడంబడిక అది సాధించిన మొట్ట మొదటి విజయం. 1950 డిసెంబరు లోపుగానే దాన్ని అన్ని దేశాలు పునర్ముద్రించి ఆమోదించడం జరిగింది.

మరొక క్రొత్త సూత్రాన్ని కూడా ఇది ఆమోదించింది. అధికంగా ఆహారాన్ని ఉత్పత్తిచేస్తున్న దేశాలు అలాగే ఉత్పత్తిని సాధ్యమైనంత హెచ్చుగా చేస్తుండాలి. భాగ్యవంతమైన దేశాలు తమ దేశాలలోనూ ఇతర దేశాలలోనూ వున్న అదనపు ఆహారాన్ని సేకరించి ప్రత్యేకంగా తక్కువ ధరలకు, అన్ని బడుగు దేశాలకు అందుబాటయ్యేట్లు చెయ్యాలి. భాగ్యవంతమైన దేశాలలో వినిమయదారులు చెల్లిస్తున్న ధరలకంటే తక్కువగా వుండాలి. ఇలా వుంటేనే నిరుపేద వినిమయదారుల కొనుగోలుకు అందుబాటులోవుండి పేదదేశాలలోవున్న విలక్షణ మానవ జీవితాన్నిగడుపుతున్న నిరుపేద ప్రజానీకం జీవనప్రమాణాన్ని వృద్ధి చేసుకునేందుకు, తోడ్పడ గలదు. వాస్తవానికి ఎంతో అభ్యుదయమైన విప్లవాత్మకమైన ఆశయం ఇదేనని చెప్పవచ్చు. ఒక రకమైనటువంటి దేశాలనుంచి మరో రకమైన దేశాలకు అదనపు ఉత్పత్తిని పంపుతుండే సందర్భంలో ధనికవాద ధోరణితో నడుస్తున్న వ్యాపారాన్ని పరిశీలిస్తే ఆ విధానం వ్యాపారస్తుల్ని దిగుమతి చేసుకుంటున్న దేశాలలోని ఉత్పత్తిదారుల్ని నాశనం చేసేందుకే తోడ్పడుతుంది. ఈ రోజు ధనిక వాద ధోరణితో నడుస్తున్న మార్కెట్లు వాని ధరలు ఫలితంగా అనేక దేశాల

లోని నిరుపేద ప్రజలు ప్రపంచమంతటా విధిలేక పడిపోయిన భోజన ప్రమాణానికి, చాలీచాలని చింపిరి పాతలకు పాల్పడవలసిన దురవస్థ ఎందుకు కలుగుతుందంటే జీవితావసర వస్తుపులకు ఒక వైపున వారు పెచ్చు ధరను చెల్లించే స్థితిలో లేకపోవడం, ఇంకో వైపున భోగలాల సత్వానికి సంబంధించిన ప్రపంచ ఉత్పత్తి సంపదలు అభివృద్ధి కాకపోవడమో లేక దాచబడటమో లేక ఉత్పత్తి జరిగిన మెటనే తగుమైన విలువను చెల్లించే అవసరపడిన మార్కెట్లు లభించకనో ఆ వస్తు సంపదను నాశనం చేయడం జరుగుతుంది. ఈ ఆహార వ్యవసాయ సంఘం ప్రపంచానికి పట్టుకొన్న ధనిక వాద జబ్బును నయంచేసే ఒక సూత్రం. ఒక మారు ఈ సూత్రం అమలులో పెట్టబడితే రైతులు తమ సుభిక్షమైన పంటను గురించి ఎన్నడూ భయపడవలసిన పనిలేదు. ఉత్పత్తి దారులు వ్యాపారస్థులు మార్కెట్ల అవసరం వెతకవలసిన పనిలేదు. ఉత్పత్తి సంపదను ఎక్కడైనాసరే పరిమితం చేసుకోవలసిన అవసరంగానీ లేక ఉత్పత్తిదారులకు వారి గిట్టుబాటైన ధరలు లభించడం లేదని నాశనం చేసుకోవడం జరుగదు. ఉత్పత్తిచేయబడినదంతా సక్రమమైన వినియోగంలో పెట్టుకోవచ్చు. జాతిమత వర్గదేశాలకు సంబంధించిన ఆర్థిక స్థితిగతులతో నిమిత్తం లేకుండా, ప్రపంచంలోని ప్రజలందరూ నిరంతరాయంగా కడుపునిండా తిండి తిని, మంటినిండా బట్ట కట్టుకొని ఇంకా ఇతరమైన అవసరాలను పొందుకునేందుకు ఉత్పత్తికి సంబంధించిన అదనం ఎక్కడ వున్నప్పటికీ, అది సద్వినియోగం చేయడానికి అవకాశంవుంది. ఈ విధంగా ప్రజాస్వామికాయుతమైన సామ్య వాద భావాన్ని ప్రపంచ రైతాంగం సాధించుకునేటందుకే ఇప్పుడు ఆహార వ్యవసాయ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రపంచంలోని వివిధ ప్రభుత్వాలు, వ్యవసాయ రంగంలోని వివిధ నాయకులు ఈ ఆశయాన్ని తక్షణ లక్ష్యంగా ఆమోదించుకోవాల్సి వుంది. యదార్థానికి 20 వ శతాబ్దపు ప్రజాస్వామ్యంతో ఇదొక అమూల్యమైన అవకాశం.

వారి ధ్యేయమైన, నాణ్యమైన పెచ్చు ఉత్పత్తిని సాధించటానికి వ్యవసాయ యంత్రాలతో రసాయనిక ఎరువులతో నిర్మాణాత్మకమైన ఉత్పత్తిని విస్తృతంగా సాగించేదానికి, ప్రపంచ సహకారం ద్వారా,

పశుసంరక్షణ - అభివృద్ధి - తదితర వ్యవసాయాభివృద్ధి – ఇంకా నిల్వలకు సంబంధించిన పరిశ్రమలను కొనసాగించటానికి ఆహార వ్యవసాయ సంఘం కృషి చేస్తుంది. ప్రపంచంలోని వివిధ ప్రదేశాలలో వున్న కౌలుదారీ విధానాన్ని కూడా అది పరిశీలిస్తున్నది. భూస్వామ్య బెడద నుంచి రైతులను రక్షించాలనే ఉద్దేశ్యంతో, ఆర్థిక సంబంధమైన కొళ్ళను కూడా అది పరిశీలిస్తుంది. అంతేగాక, అది సాధ్యమైనంతవరకు, భూఖండాల సమీకరణకు కూడా ప్రయత్నిస్తుంది. అది సహకార వ్యవసాయాన్ని మార్కెటింగ్‌ను సహకార పద్ధతి మీద పారిశ్రామిక అభివృద్ధినిగురించి కూడ యోచిస్తుంది. అది సాంకేతికంగా రైతాంగ జనావళిలో ఆలోచించే దానికి అవకాశాలుండేట్లు అభివృద్ధిని సాధించడానికి వున్న అవకాశాల్ని కూడా పరిశీలిస్తుంది. అన్ని ప్రధాన వ్యవసాయ వృత్తులకూ ప్రపంచ మందంతటావున్న ధరలను మార్కెట్ సౌలభ్యాలను కూడా అది పరిశీలిస్తుంది. అతి జాగ్రత్తగా ప్రపంచ వ్యాప్తంగా వస్తూత్పత్తికి సంబంధించిన ఒడంబడికను అభివృద్ధి చేసుకుని, తద్వారా ప్రపంచ రైతాంగం ప్రపంచ మార్కెట్ల పోకడ మీద మంచి అదుపు సంపాదించి ఆ విధంగా, సున్నితమై, సంఘటితమై, మోస పూరితమై వున్న పపంచ మార్కెట్లకు తానే ఆధిపత్యం వహించే అవకాశాలను కూడా అది ఆలోచిస్తుంది. ఇలా ఆహార వ్యవసాయ సంఘం నిర్మాణాత్మకమైన ప్రజాస్వామిక విప్లవ శక్తితో ప్రపంచ రైతాంగ పరంగా వారు పురోగమించి పని చేసేందుకు అది అమోఘమైన కృషి చేస్తుంది.

అంతర్జాతీయ ఆహార ఉత్పత్తిదార్ల సంఘం :

అయితే అటువంటి ప్రభుత్వ సంబంధమైన సంస్థ ఒక్కటే దాని మహోన్నత ఆశయాలను ప్రచారం చేసుకునే విషయంలోనూ లక్ష్యాలను సాధించుకునే విషయంలోనూ ప్రపంచ రైతాంగం మధ్య చాలదు. రైతు ఒక చక్కని స్థాయిని చేరుకుని ప్రపంచ పౌరసత్వాల్లో సంపూర్ణ భాగస్వామ్యాన్ని సముపార్జించుకునే స్థాయికి పోవాలంటే ఇదొక్కటే అంత వెచ్చగా తోడ్పడలేదు. కానీ స్థబ్దతలో వున్న రైతాంగానికి వారి నాయకులకు ఒక ఆశయ స్వరూపాన్ని కల్పించి కొందరి ప్రజలకు

ఆ ఆశయం మేరకు, స్వల్పంగా సౌకర్యాలను కల్గించ గలిగింది కాబట్టి రైతుల కౌలుదార్ల ఉద్యమాన్ని జాతీయ అంతర్జాతీయ రంగాలలో, వారికి ప్రపంచ రాజకీయాలతో సంబంధాలు కల్పించేందుకు ప్రపంచం ప్రజాస్వామిక నాటకంలో చైతన్యవంతమైన ప్రముఖ పాత్రను నిర్వహింప చేసేందుకు, భవిష్యత్తులో సంపూర్ణ ప్రజాస్వామిక విధానంలో ఎక్కువ పాల్గొని అధికార భాగస్వామ్యాన్ని పొందేందుకు మరొక విశిష్టమైన ఉద్యమావశ్యకత అవసరం ఎంతైనా మిగిలివుంది. అందువల్ల 1946 లో ప్రపంచ వ్యవసాయదారుల లండన్ సభలో అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదార్ల సంఘం ఉద్భవించింది. అది పుట్టినప్పటి నుంచీ రైతులను కౌలుదార్లను చైతన్య వంతులుగాచేసి వివిధ దేశాలలో జాతీయ ఐక్య సంఘటనలలో వారు చేరడానికి కృషి చేయడమే గాక, వార్షిక సమావేశాలలో వారు కూడా పాల్గొనే ప్రోత్సాహాన్నిచ్చి ప్రపంచ రైతుల మధ్య స్నేహ సన్నిహితత్వాలు నెలకొల్పేందుకు కృషి చేస్తుంది. వ్యవసాయ ఆహార సంఘ ఆదర్శాలను కూడా అది ప్రచారం చేస్తుంది. పాశ్చాత్య దేశాలలోని ధనిక తత్వం గలిగిన రైతుల్ని ప్రజాస్వామిక యుతమైన సామ్యవాద సారాంశాన్ని అర్థం వేసుకునేందుకు తోడ్పడుతుంది కూడ. అదెలాగంటే, లాభం కోసరం ఉత్పత్తికాక, వినియోగం కోసరమే ఉత్పత్తి అని వారు గ్రహించేట్లు చేయడం వలన ప్రపంచ ప్రజలలోని ప్రతి ఒక్కరూ తగుమైన ధరలను వినిమయ సందర్భంలో, అదనపు ఉత్పత్తికి చెల్లించే సూత్రానికి వారు క్రమేణ బద్దులౌతున్నారు.

ఈ విధంగా సుదీర్ఘకాలానంతరం స్వల్పమైన అవకాశాలను ఆధారంగా చేసుకుని పారిశ్రామిక కార్మికులతోపాటు ప్రపంచ రైతాంగంతమ వ్యూహ యుక్తమైన ధోరణిలో ఆర్థిక సమత్వాన్ని పొందగల్గుతున్నారు. కార్మికులకు రక్షణగా అంతర్జాతీయ కూలి సంఘం వుండి జీవితంలో అభ్యుదయకరంగా మానవ లక్షణాలను సాధించుకునేదానికి పారిశ్రామిక రంగంలో ప్రజాస్వామ్యయుతమైన భాగస్వామ్యాన్ని పొందాలనే ఆశయాలను వారెలాగైతే కలిగివున్నారో, ఆదే మాదిరిగా ఈనాడు రైతుల సమస్యనుగురించి ఆలోచించేదానికి ఆహార వ్యవసాయ సంఘం వుంది.

కార్మికులకు ప్రపంచ ట్రేడ్ యూనియన్లు వుంటే, రైతులకు అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘం వుంది.

తాము చేస్తున్న కష్టానికి తగినంత మెచ్చు ఫలితాన్ని రాబట్టుకుని సుఖపడేందుకు, ధనికవాద దోపిడీని అరి కట్టుకునేందుకు, రైతులు కాలు దార్లు, ప్రధానంగా చక్కని మార్గాలను తమ మధ్య సహకారతత్వాన్ని పెంపొందించుకొనుటద్వారా వెతకవలసి వుంది. హాలెండ్, డెన్మార్క్, ఐర్లండ్, ఫ్రాన్సు, స్వీడన్, నార్వే, కెనడా, అమెరికా దేశాలలోని కాలు రైతాంగం సహకార సంఘాలలో ఇమిడి వున్నది. ఒకవైపున ప్రపంచంలోని వివిధ దేశాలలో పారిశ్రామిక సహకార సంఘాలు కొంచంగానే అభివృద్ధిని సాధించిగలిగితే, వ్యవసాయ సహకార సంఘాలు తగినంత అభివృద్ధినిపొంది ఇంకా మెచ్చు అభివృద్ధిని ఆద్యతనభావిలో సాధించేదానికి హామీ యిచ్చినవి. ఎందుకనంటే రైతులలో నిర్మాణానికి సూచనలకు పెత్తనానికి సంబంధించిన సాహసాలు, జవ సత్వాలున్నవి. ప్రపంచమందంతటా 20 వ శతాబ్దపు రైతాంగ ఉద్యమాల నిర్మాణాత్మక ఆశయమే రైతాంగ సహకారోద్యమం. ఇండియా, ఆఫ్రికా, ఇండోనీషియా, బర్మాలలో రైతాంగోద్యమాలు అభివృద్ధికి ఎలా దృష్టిని కేంద్రీకరించి పనిచేస్తున్నవో అదే మాదిరిగా ఆహార వ్యవసాయ సంఘం, అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదార్ల సంఘం పనిచేస్తున్నవి.

అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదార్ల సంఘం, 1946 మే మాసంలో పుట్టినప్పటినుంచీ దినదిన ప్రవర్ధమానమౌతున్నది. అం.వ్య.ఉ. సంఘ నిర్మాణానికి సంబంధించిన సూత్రాలను ఏర్పరిచే సందర్భంలో నేను కూడా లండన్ సమావేశంలో నా భాగాన్ని పంచుకున్నానని చెప్పటానికి సంతోషిస్తున్నాను. యదార్థానికి ఆధునిక భారత రైతాంగోద్యమాన్ని స్థాపించిన ఒక భారత రైతు 1946 లో ప్రపంచరైతుల కాలు దార్ల సమ్మేళనంలో పాల్గొనటం శుభదాయకం. అంతర్జాతీయ కార్య నిర్వాహక వర్గానికి సంబంధించిన 7 గురు సభ్యుల్లో ఒకడినిగా నన్నెన్ను కున్నారు.

ఆ లండన్ సమావేశమే మిశ్రమ భావాలను రేకెత్తించింది. చరిత్రలో మొట్టమొదటిసారిగా ప్రపంచంలోని 30 దేశాల రైతాంగం ఒక సమావేశంలో కలుసుకొని ఎంతో దూరదృష్టితో గొప్ప రాజకీయ మేత్తలవలె తమ సమస్యలగురించి ఆలోచించుకునే అవకాశం కలిగినందుకు నాకెంతో ఆనందం కలిగింది. అన్ని పశ్చిమ దేశాలలోని విద్యాధికులు సోషలిష్టులు, కమ్యూనిష్టులు, రైతుల్ని మూఢుల్నిగా భావించి వారిని సంఘటితపర్చటం అసాధ్యమని ప్రకటించిన జోస్యాన్ని రైతులు కాలు దార్లు ఇంతటితో బ్రద్దలు చేయగలిగారు. రైతాంగం తాము కేవలం జాతీయ మనస్తత్వం కలిగిన వారమనే గాక అంతర్జాతీయ దృక్పథం కలవారమని ప్రదర్శిస్తున్నారు. నిర్మాణాత్మకంగా కార్మికులు ఆలోచిస్తున్నట్లుగానే వారుకూడ నిర్మాణాత్మక కార్యకలాపాలపట్ల హెచ్చుగా దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తమ హక్కుల్ని సంరక్షించుకునేదానికి నిర్ణీతమైన సుస్పష్టమైన చర్యలు తీసుకునేదానికి ప్రపంచంలోని అన్ని దేశాలనుంచి రైతాంగం అమిత ఉత్సాహంతో వస్తున్న సందర్భంలో నా హృదయం, ఆ దృశ్యంచూచి నపుడు ఆనందంతో ఓలలాడింది. ఇంతటితో ప్రపంచ కౌన్సిళ్ళ దృష్టిలో రైతాంగం చేతకాని వారమనే వాదం రద్దైపోయింది.

అదే సందర్భంగా, వివిధ దేశాల రైతు కౌలుదార్ల ప్రతినిధుల సమ్మేళనమైన ఆ సమావేశానికి పరస్పరంగా రాజకీయ ఆర్థికసంబంధమైన సమస్యల్ని సుహృద్భావంతో ఒకరినొకరు అర్థం చేసికొనేట్లుగా వ్యక్తీకరించే అవకాశం కొన్ని దేశాలలోని రైతాంగ ప్రతినిధులకు సంఘాలకు కలిగినందుకు నాకా సందర్భంలో కొంత కష్టం కనుపించింది. ఆయా దేశాలలోని కొంతమంది నిజమైన ప్రజాస్వామిక ధోరణిలో సమానత్వాన్ని అవగాహన చేసుకోలేక వారింకా ధనికవాద మార్కెట్ల దోపిడీని అరికట్టుకునేదానికి తమ పాత భావాలతోనే వుండి అంత సుముఖంగాలేరు. యదార్థానికి చైతన్యవంతమైన సామ్యవాద ఆలోచనకు వారిలో చాలమంది అసూయతో విముఖులుగా వుంటున్నారు. ఏదేమైనప్పటికీ వారంతా ధనికవాద ఆర్థిక విధానానికి దాసులుగా వున్నప్పటికి ప్రపంచ మార్కెట్ల దోపిడీనుంచి రైతాంగాన్ని రక్షించుకోవాలని ధరల

స్థిరీకరణను సాధించుకోవాలని న్యాయమైన ధరలు రైతులకు ముడుతుండా లని వ్యవసాయ కూలీల జీవన ప్రమాణాలస్థాయి పెరగాలనీ, విస్తృతార్థిక విధానం రావాలని, కోరుకుంటున్న ఈ ఆశయాలన్నింటినీ వారామో దించారు. వారు కూడ అన్ని రకాలప్రజలు వర్గాలు, రాజకీయ హక్కులు-బహుమతులు—ఆర్థిక సామాజిక సౌకర్యాలు సౌలభ్యాలు, పొందుతున్నట్లే తాము కూడా పొందాలని డిమాండ్ చేయసాగుదలు పెట్టారు. మొత్తం మీద ప్రపంచ రైతాంగానికి ఒక సంస్థ రూపేణా సంఘటిత పడే మార్గ మొకటి దొరికింది. దీని తొలిశాఖలు ధనిక వాదాన్ని బ్రద్దలు గొడు తున్నాయి. రైతులు కౌలుదార్ల విస్తృత ఆర్థిక విధాన ధోరణికి సంబం ధించిన ఆ కాంక్ష నేడో రేపో ధనిక వాదాన్ని సమూలంగా దహించి వేస్తుంది. సుదీర్ఘ కాలానంతరం ప్రపంచ రైతాంగం పురోగమిస్తుంది. అది విధిగా జరిగే ఒక విప్లవాత్మకమైన పురోగమనం. ధనిక వాదం దహించుకు పోయి ప్రజా స్వామ్యవాద రైతు కూలి ప్రజ అన్ని దేశాలలోనూ, యావత్ప్ర పంచంలోనూ కామన్ వెల్తు స్థాపించుకు నేంత వరకూ ఆ విప్లవ ధోరణి పురోగమిస్తూనే వుంటుంది.

—: సమాప్తి :—

౭౧౪౬।

